శ్రీ:

# పాణ్డవోద్యోగమ్

## (లఘుటీకతో)

తెలుగు మూలము : తిరుపతివేంకట కవులు.

దాదాపు నూట పదిహేనేళ్ళ నుండి తెలుగు ప్రజలను

ఆనందపరుస్తున్న ప్రఖ్యాతమైన తెలుగునాటకానికి

**మా అమ్మ జోగాంబగారి స్మృతిచిహ్నముగా చేసిన సంస్కృతానువాదము.**

సంస్కృత సాహిత్యాభిమానులకు, విశేషించి ఆంధ్రులకు ,

వినయముతో అందించిన కానుక .

**14.11.2015.**

అనువాదకుడు

**బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్**

ఆంధ్ర బ్యాంక్  విశ్రాంతాధికారి

పటేల్ నగర్, బాపట్ల,

గుంటూరు జిల్లా - ఆంధ్ర ప్రదేశ్.

చరవాణి : 94402 60163

శ్రీ:

# పాణ్డవోద్యోగమ్

(లఘుటీకయా సహ)

తెలుగు మూలమ్ :: తిరుపతివేంకటేశ్వరకవీ (యుగళకవీ)

శతాధికవత్సరైః తెలుగుప్రజాః రంజయతః ప్రఖ్యాతస్య తెలుగునాటకస్య

అస్మాకం మాతృదేవ్యాః జోగాంబాయాః స్మృతిచిహ్న మితి

కృతః సంస్కృతానువాదః .

సంస్కృత సాహిత్యాభిమానిభ్యః విశేషతః ఆంధ్రలోకేభ్యః

సవినయ మర్పిత ముపాయనమ్ .

14.11.2015.

అనువాదకః

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారీ.

పటేల్ నగరమ్ , బాపట్ల ,

(గర్తపురీ) గుంటూరు మణ్డలమ్ - ఆంధ్రప్రదేశః 522101

చరవాణీ : 94402 60163

అనువాదే తత్ర తత్ర కానిచిత్ స్వల్పాని
మూలవ్యతిరిక్తపరివర్తనాని సంతి.
విజ్ఞాః క్షమధ్వమ్.

- * -

కారకానాం చ క్రియాపదప్రయోగానాం  చ
సాంప్రదాయార్థం యథాతథం న ప్రదర్శయస్,
కేవలం ఆంధ్రభాషాయాం భావ మలిఖమ్.

- * -

మమ అన్యై ర్గ్రంథైః సహ
గ్రంథో ఽయం చ మమం జగద్వేదికాయాం (వెబ్ సైట్) నిక్షిప్తః
www.vyshnavikrishnamemorial.in
ఇత్యత్ర పశ్యత.

- * -

*అనువాదంలో కొన్ని చోట్ల*

*మూలాతిరిక్తాలైన*

*చిన్న చిన్న మార్పులు చేర్పులు చేసాను .*

*విజ్ఞులు క్షమించాలి .*

*- * -*

*ఈ టీకలో సంస్కృతవిభక్తులకు, క్రియాప్రయోగాలకు,*

*వాటి సంప్రదాయార్థం యథాతథంగా చెప్పక,*

*కేవలం తెలుగులో వాటి భావం మాత్రమే చెప్పాను.*

- * -

**నా ఇతరగ్రంథాలతోపాటు ఈ రచనను కూడ**

**నా జగద్వేదికలో (వెబ్ సైట్) ఉంచాను.**

**www.vyshnavikrishnamemorial.in లో చూడండి.**

- * -

# చరిత్ర

ఈ నాటకాన్ని ఎప్పుడో పాతికేళ్ళనాడు (1991 చివరలో) వ్రాసాను. అది కూడా అనుకోకుండ. నా వేణీసంహారనాటకం అనువాదాన్ని మొదటిసారిగా విన్న శ్రోత ఐన శ్రీ కోగంటి సీతారామాచార్యులు గారు (వీరిప్పుడు కీర్తిశేషులు), అదే సందర్భంలో ఏదో ప్రసక్తి వచ్చి, తాము వ్రాసిన కీచకవధం అనే సంస్కృతనాటకాన్ని ఒకసారి చదివి వినిపించారు. అది వ్రాతపుస్తకమే, ముద్రితం కాదు. నాకిప్పుడు సరిగా గుర్తు లేదుగాని, బహుశః అసంపూర్ణమేమో కూడ. ఎందుకో ఒకనాటకాన్ని సంస్కృతంలో వ్రాద్దామని నాకు ఉబలాటం తన్నుకొని వచ్చింది. ఆచార్యులుగారితో ఆ మాట ఏమీ చెప్పలేదుగాని, ఆనాడే ఇంటికి రాగానే ఆ విషయాన్ని గురించి ఆలోచించి, చివరకు తిరుపతికవుల పాండవవిజయనాటకాన్ని సంస్కృతంలోనికి అనువదించి చూద్దామని నిర్ణయించుకొన్నాను.

నాకా, సంస్కృతభాష మీద పట్టు తక్కువ. వ్యాకరణం మొదలే రాదు. కేవలం కతిపయగ్రంథపఠనమాత్రమే నా చదువంతా. తిరుపతివెంకటకవుల పద్యాలేమో ఆబాలగోపాలరంజనాలైన రసగుళికలు. ఇక నాబోటివాడికి ఆ అనువాదం ఎంతవరకు సాధ్యం? ఐనా చేతనైనంతలో అనువాదాన్ని పూర్తిచేసి, పూర్తి ఐన మరునాడు ఆచార్యులుగారికి ఆ పుస్తకం చూపాను. ఆయన ఒకింత అచ్చెరువే పడ్డారు - రచన బాగుందనికాదు- నా సాహసానికి! మొత్తం నాటకాన్ని శ్రద్ధగా విని, రెండుమూడు చోట్ల నడక కుంటుపడ్డట్లు అనిపించిందని, అక్కడ వృత్తాలను మార్చుమని సూచించారు. అలానే మార్చాను.

కొన్ని నెలల తరువాత పాండవోద్యోగాన్ని అనువదించి దానినికూడ ఆచార్యులుగారికే చూపాను. ఆయనకు ఈ సారి నవ్వు వచ్చింది. ఐనా మొత్తం విన్నారు. “మరొకసారి విని ఏమైన మార్పులో చేర్పులో ఉంటే చూద్దాం లే.”

అన్నారు. ఆ పైన ఏవేవో అడ్డంకులు వచ్చి నాలుగైదేళ్ళదాక ఆయనను కలవటం కుదరలేదు. కాని, దురదృష్టవశాత్, అలా కలిసిన కొద్ది దినాలకే వారు అస్వస్థులై మరణించారు.

ఆ తరువాత దానిని, అంటే పాండవోద్యోగాన్ని, గుంటూరులోనే సంస్కృతాధ్యాపకులైన శ్రీ కె. డి. ఎస్. శాస్త్రిగారికి చూపుదామని ప్రయత్నించాను. ఆయన కూడ కొంత విన్నారుగాని, వెంటనే ఆయనకు, నాకుకూడ, ఏదో అవాంతరం వచ్చింది. దానితో నా రచనావ్యాసంగము, విద్యావ్యాసంగము కూడ అటకెక్కాయి. అప్పటినుండి దాదాపు పాతిక సంవత్సరాలదాకా, అంటే 2014 లో నేను ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగం నుండి విరమించుకొనేదాక, కలమే పట్టలేదు.

2014 లో నేను బాపట్లలో ఉండగా, మా అమ్మగారి మరణం, నా ఉద్యోగవిరమణం, వెంటవెంటనే జరిగాయి. అప్పుడు నా దృష్టి మరల చదువు మీదకు, రచన మీదకు, మళ్ళింది. మా అమ్మగారి స్మృతిగా మొదట శ్రీకాళహస్తీశ్వరశతకాన్ని, తరువాత దాశరథిశతకాన్ని, సంస్కృతంలోనికి అనువదించాను. శ్రీహర్షుడి నాగానందనాటకానిని తెలుగులోనికి అనువదించాను. ఆ తరువాత, మునుపు వ్రాసిన నాటకాలను ఒకసారి చూద్దామని బుద్ధి పుట్టి వాటిని బయటకు తీసాను. నాకు తోచిన స్వల్పమైన మార్పులు చేసి, లఘుటీకను కూడ వ్రాసాను . ఇదీ ఈ గ్రంథం చరిత్ర!

సంస్కృతసాహిత్యాభిమానులైన ఆంధ్రులకు ఇది యథాశక్తి సమర్పించిన కానుక. సహృదయులు దీనిని ఏ మాత్రం ఆదరించినా నా సాహసం ధన్యమే, నేను అదృష్టవంతుడనే. దీనిని మా అమ్మ జోగమ్మగారి స్మృతిగా అంకితం చేస్తున్నందుకు ఎంతో సంతసంగా ఉన్నది.

మార్కండేయప్రసాద్ బాపట్ల. 2015.

| పాణ్డవోద్యోగనాటకే పాత్రసూచికా | | | | |
|---|---|---|---|---|
| సంఖ్యా | పాత్రమ్ | అంకేషు | శ్లోకసంఖ్యా | సర్వే |
| | (నాందీ) | 1 | 1 | 1 |
| 1 | సూత్రధారః | 1 | 3 | 3 |
| 2 | మారిషః | 1 | 2 | 2 |
| 3 | కృష్ణః | 1,2,3,4,5,6 | 12,20,19,16,8,13 | 88 |
| 4 | ధర్మరాజః | 2, 5, 6 | 0,10,0,0,4,9. | 23 |
| 5 | భీమః | 2, 5, 6 | 0,18,0,0,6,2. | 26 |
| 6 | అర్జునః | 1, 2, 5, 6 | 14,6,0,0,10,8 | 38 |
| 7 | నకులః | 2, 5, 6 | 0,5,0,0,0,1. | 6 |
| 8 | సహదేవః | 2, 5, 6 | 0,8,0,0,0,1. | 9 |
| 9 | ద్రౌపదీ | 2 | ----- | --- |
| 10 | సాత్యకిః | 3 | 0,0,2,0,0,0. | 2 |
| 11 | పురోహితః | 3 | 0,0,6,0,0,0. | 6 |
| 12 | ద్వివేదీ | 3 | 0,0,2,0,0,0. | 2 |
| 13 | ధృతరాష్ట్రః | 3 | 0,0,19,0,0,0 | 19 |
| 14 | గాంధారీ | 3 | ----- | --- |
| 15 | భీష్మః | 3, 6 | 0,0,9,0,0,4. | 13 |
| 16 | ద్రోణః | 3, 6 | 0,0,10,0,0,6 | 16 |
| 17 | అశ్వత్థామా | 3 | 0,0,7,0,0,0 | 7 |
| 18 | కర్ణః | 3, 4, 6 | 0,0,7,21,0,4. | 32 |
| 19 | కృపః | 3, 6 | 0,0,2,0,0,0. | 2 |

| పాణ్డవోద్యోగనాటకే పాత్రసూచికా | | | | |
|---|---|---|---|---|
| సంఖ్యా | పాత్రమ్ | అంకేషు | శ్లోకసంఖ్యా | సర్వే |
| 20 | దుర్యోధనః | 1, 3 | 7,0,22,0,0,0. | 29 |
| 21 | దుఃశాసనః | 3 | 0,0,1,0,0,0. | 1 |
| 22 | వికర్ణః | 3 | 0,0,4,0,0,0. | 4 |
| 23 | విదురః | 3 | 0,0,8,0,0,0. | 8 |
| 24 | జమదగ్నిః | 3 | ----- | --- |
| 25 | జాబాలిః | 3 | 0,0,5,0,0,0. | 5 |
| 26 | నారదః | 3 | 0,0,4,0,0,0. | 4 |
| 27 | కుంతీ | 4 | ----- | --- |
| 28 | రాజపురుషః | 5 | ----- | --- |
| 29 | ఫణిహారీ | 5 | 0,0,0,0,4,0. | 4 |
| 30 | ఉలూకః | 5 | 0,0,0,0,10,0. | 10 |
| 31 | రుక్మీ | 5 | 0,0,0,0,2,0. | 2 |
| 32 | యుయుత్సుః | 6 | 0,0,0,0,0,2. | 2 |
| | నేపథ్యే | 2, 4, 5, 6 | 0,2,0,1,3,1. | 7 |
| | సర్వసంఖ్యా | | | 371 |

1)కృష్ణః;, 2) ధర్మరాజః, దుర్యోధనః; 3) భీమః, దుఃశాసనః; 4)అర్జునః, భీష్మః; 5) నకులః, కర్ణః; 6) సహదేవః, ద్రోణః; 7) ధృతరాష్ట్రః, 8) అశ్వత్థామా, రాజపురుషః; 9) వికర్ణః, పురోహితః; 10) విదురః, ఉలూకః; 11) కృపః, యుయుత్సుః; 12)జమదగ్నిః, ద్వివేదీ; 13) నారదః, ఫణిహారీ; 14) జాబాలిః, పురోహితః,15)సాత్యకిః, రుక్మీ; 16) ద్రౌపదీ, గాంధారీ, కుంతీ.(పంచదశభిః పురుషైః, ఏకయా స్త్రియా చ, ఆహత్య షోడశభిః ప్రదర్శనీయమ్.)

| పాణ్డవోద్యోగనాటకే ఛందః సూచీ | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఛందః / అంకః | 1 | 2 | 3 | 4 | 5 | 6 | సర్వే |
| ఆర్యా | 3 | 4 | 8 | 3 | 5 | 4 | 27 |
| అనుష్టుప్ | 5 | 5 | 10 | 6 | 8 | 9 | 43 |
| ఉపజాతిః | 6 | 15 | 29 | 8 | 9 | 13 | 80 |
| వసంతతిలకా | 7 | 15 | 23 | 8 | 6 | 11 | 70 |
| శార్దూలమ్ | 6 | 13 | 21 | 5 | 3 | 4 | 52 |
| స్రగ్ధరా | 3 | 3 | 10 | 2 | 2 | - | 20 |
| మందాక్రాంతా | 1 | 3 | 6 | 4 | 2 | 1 | 17 |
| శిఖరిణీ | 1 | 3 | 2 | - | 3 | 1 | 10 |
| శాలినీ | 3 | 2 | 7 | - | - | 2 | 14 |
| రథోద్ధతా | 2 | - | 2 | 1 | 3 | 2 | 10 |
| వంశస్థం | - | 1 | - | - | - | - | 1 |
| హరిణీ | 1 | - | 4 | - | - | 1 | 6 |
| మాలినీ | - | 3 | 3 | - | 1 | 2 | 9 |
| పృథ్వీ | 1 | 1 | - | - | - | - | 2 |
| ప్రహర్షిణీ | - | 1 | 2 | 1 | 3 | 1 | 8 |
| రుచిరమ్ | - | - | - | - | 1 | - | 1 |
| భుజంగ ప్రయాతం | - | - | - | - | 1 | - | 1 |
| సర్వే | 39 | 69 | 127 | 38 | 47 | 51 | 371 |

## ముఖపత్రమ్

ప్రారంభవామనతయా ఉనను మేయదైర్ఘ్యమ్,
బ్రహ్మాణ్డభాణ్డపరిధిక్రమణైకదక్షమ్,
ఆవిష్కృతం బలిసద స్యఘమర్ది విష్ణో -
స్త్రైవిక్రమం దిశతు రూపమనంతభూతిమ్. 1

ప్రారంభ- వామనతయా, అనను మేయ-దైర్ఘ్యం = మొదట కనిపించిన
పొట్టితనంతో(దానినిబట్టి), తెలియరానంతటి పొడవైనదీ,
బ్రహ్మాండ-భాండ-పరిధి-క్రమణ-ఏక-దక్షం = విశ్వమంతా చుట్టిరాగలిగినదీ,
బలి-సదసి, ఆవిష్కృతం = బలి సభలో వెలువరించబడినదీ, ఐన,
అఘ-మర్ది-విష్ణోః, త్రైవిక్రమం, రూపమ్ = పాపాలను పోగొట్టే విష్ణువు యొక్క
(వామనావతారం నాటి) త్రివిక్రమరూపం,
అనంత-భూతిం, దిశతు = అంతులేని ఐశ్వర్యాన్ని ఇస్తుంది గాక!.

దృష్ట్వా రాజగృహం సురత్నఖచితైః కుడ్యైస్తలైః స్ఫాటికై-
ర్యుక్తం, శిల్పకళాప్రవీణ రచితం, దుష్ప్రాప మన్యై ర్జనైః ,
మత్వా ఉఉత్మానమపి ప్రభుం, తదుచితం నిర్మాతుమిచ్ఛన్ గృహం,
సాకాంక్షం సికతాగృహం రచయితుం యత్నం కరోత్యర్భకః 2

శిల్ప-కళా-ప్రవీణ-రచితం = = ప్రవీణులైన శిల్పులు కట్టినదీ,
స్ఫాటికైః , సు-రత్న-ఖచితైః,కుడ్యైః, తలైః, యుక్తం, = స్ఫటికమయాలై, రత్నాలు
పొదిగిన = గోడలూ, నేలలూ, ఉన్నదీ,
అన్యైః, జనైః, దుష్ప్రాపమ్ = ఇతరులకు పొందరానిదీ, ఐన
రాజ-గృహం, దృష్ట్వా, = రాజభవనాన్ని చూసి,

అర్భకః, ఆత్మానం, అపి, ప్రభుం, మత్వా = బాలుడు, తనను కూడ రాజునుగా (సమర్థునిగా) అనుకొని,తత్-ఉచితం, గృహం, నిర్మాతుం, ఇచ్ఛన్ = అందుకు తగిన ఇంటినికట్టుకోవాలని అనుకొంటూ,

స-ఆకాంక్షం, సికతా-గృహం, రచయితుం, యత్నం, కరోతి = ఎంతో ఆశతో ఇసుక గూటిని కట్టటానికి ప్రయత్నం చేస్తున్నాడు/చేస్తాడు.

కౌశేయహేమమణిభూషణ పత్రభంగై-
రాప్నోతు నామ రమణీ రమణీయవేషమ్,
అంగైక భూషణతయాఽపి నిజైర్విలాసై-
స్తన్వీ ధ్రువం వహతి కామపి రమ్యశోభామ్. 3

రమణీ = స్త్రీ,

కౌశేయ-హేమ-మణి-భూషణ-పత్ర-భంగైః = పట్టు బట్టలు, బంగరు నగలు రత్నభూషణాలు, ముఖలేపనాలతో,

రమణీయ-వేషం, ఆప్నోతు, నామ = అందమైన రూపాన్ని పొందవచ్చు గాక.

తన్వీ, అంగ-ఏక-భూషణతయా, అపి, నిజైః, విలాసైః = అందమైన దేహంగల స్త్రీ, తన అవయవాలే అలంకారాలుగా, తన విలాసాలతోనే

కామ్, అపి, రమ్య-శోభాం, ధ్రువం, వహతి = ఒకానొక రమణీయమైన అందాన్ని తప్పక ధరిస్తుంది (పొందుతుంది).

కావ్యేస్మిన్ పరిపాలితాఖిలజగత్, కృష్ణః కథానాయక-
స్సర్వేషామ్ హృదయంగమో రసవరో వీరో రసఃప్రాయశః,
వేదవ్యాసమహర్షిశేఖరకృతా ద్గాథా మహాభారతా-
దానందం రసికో లభేత కవితావ్యాపారపారీణధీః 4

అస్మిన్,కావ్యే = ఈ కావ్యంలో,

కథా-నాయకః, పరిపాలిత-అఖిల-జగత్, కృష్ణః = కథానాయకుడు, లోకాలన్నిటినీ కాపాడే కృష్ణుడు.

రసః, ప్రాయశః, సర్వేషాం, హృదయంగమః, రస-వరః, వీరః = రసము, తరచుగా అందరికీ మనోహరమూ,రసాలలో ఉత్తమమూ , ఐన వీరము.

గాథా, వేదవ్యాస-మహర్షి-శేఖర-కృతాత్, మహా-భారతాత్.= కథా వస్తువు, వ్యాసమహర్షి వ్రాసిన మహాభారతము నుండి.

కవితా-వ్యాపార-పారీణ-ధీః, రసికః, ఆనందం, లభేత = కవిత్వములో దిట్టలైన రసికుడు  ఆనందాన్ని(పొందాలి ) పొందును గాక.

# పాణ్డవోద్యోగే

## * నాన్దీ *

ధర్మజ్ఞో రిపుభీమ-
శ్చార్జునకీర్తి శ్చ విశ్వరూపధరః
పాపయమో జ్ఞానగురు-
ర్దేవో వః పార్థసారథిః పాతు. 1

ధర్మజ్ఞః, రిపు-భీమః, అర్జున-కీర్తిః = ధర్మము తెలిసిన వాడు, శత్రువులకు భయంకరుడు, స్వచ్ఛమైనకీర్తి ఉన్న వాడు,

పాప-యమః, జ్ఞాన-గురుః = పాపాలకు యముడిలాంటి వాడు, , జ్ఞానవిషయంలో గురువు,

విశ్వ-రూప-ధరః, పార్థసారథిః, దేవః, వః, పాతు = విశ్వరూపాన్ని ధరించినవాడు, అర్జునుడికి సారథి, ఐన భగవంతుడు, మిమ్మల్ని రక్షించాలి.

*ఛందస్సు : ఆర్య. ఇందులో ఒక రకాన్ని గీతి అంటారు. ఈ రెండిటికీ ఉత్తరార్ధంలో మూడో గణం దగ్గర మాత్రమే తేడా ఉంటుంది. కాని సౌలభ్యంకోసం నేను అంతటా ఆర్య అనే వాడతాను. గమనించాలి.*

*లక్షణం : దాదాపుగా మన తెలుగు కందానికి దగ్గరగా ఉంటుంది. 2, 4 పాదాల చివర గురువు. ఇందులో 4 మాత్రల గణాలు ఉంటాయి.*

*1, 3 పాదాలలో 12 మాత్రలు. 2 వ పాదం లో 18 మాత్రలు. 4 వ పాదం లో 15 మాత్రలు . 2, 4 పాదాలలో 3 వ గణం జగణమో, నలమో కావాలి. నలం ఐతే, మొదటి లఘువుతో పదం విరగాలి. బేసి చోట జగణం ఉండకూడదు. నాలుగో పాదం లో 3 వ గణం గనక, జగణమూ నలమూ కాక, ఒక లఘువే ఉంటే అది ఆర్య. కాకపోతే గీతి. పై శ్లోకం గీతి. ఉపగీతి, ఆది విపుల, మధ్య విపుల, మహా*

*విపుల, ముఖచపల, జఘన చపల మొదలైన భేదాలు కూడా ఉంటాయి. వివరాలు ఛందోగ్రంథాలలో. )*

*(నాటకంలో ప్రారంభపద్యాన్ని నాంది అంటారు. ఒక్కొక్కసారి నాంది ఒక్క పద్యంతో మాత్రమే కాక చాల పద్యాలతో కూడ ఉండచ్చు.*

*మన వ్యవహారంలో, ఏదైన పని మొదలుపెట్టారు అనటానికి "నాంది పలికారు" అని అంటూ ఉంటారు. అలాగే నాటకంలో చివరి పద్యాన్ని భరతవాక్యం అంటారు. దాంతో నాటకం ముగుస్తుంది. దానిని కథానాయకుడు గాని, ఏదైనా ప్రముఖ పాత్ర గాని, పఠిస్తారు. దీన్ని బట్టే, ఎవరైనా ఏదైనా పనిని ముగించారు అనే అర్థంలో "భరత వాక్యం పలికారు." అనే నానుడి కూడా వాడుకలోనికి వచ్చింది. నాంది లక్షణం ప్రకారం, ఇందులో ధర్మ, భీమ, అర్జున, యమ, గురు,పార్థసారథి, విశ్వరూప, అనే మాటలు నాటకవస్తువును సూచిస్తున్నా యి. కొత్తతరం పాఠకులకోసం ఈ స్వల్పవివరణలు.)*

**( నాన్ద్యన్తే ప్రవిశతి సూత్రధారః )**

**(నాందీ-అంత్యే, సూత్రధారః, ప్రవిశతి = నాంది తరువాత సూత్రధారుడు ప్రవేశిస్తాడు. )**

*(నాటకం లో ప్రదర్శనను నడిపే వాడిని సూత్రధారుడు అంటారు. ఇప్పటి చలచిత్రాలకు నిర్దేశకుడిలాగా అన్న మాట. మారిషుడు ఇతనికి సహాయకుడు. నాంది ఐన తరువాత, సూత్రధారుడు నటితోనో మారిషుడితోనో కలిసి, ప్రస్తావనను నడుపుతాడు. ప్రస్తావన గురించి వివరణ 6 వ శ్లోకానికి టీక తరువాత ఉంది, చూడండి.)*

**సూత్రధారః** మారిష! ఇత ఆగచ్ఛ.

**మారిష, ఇతః, ఆగచ్ఛ= మారిషా! ఇటు రా.**

**మారిషః** **(ప్రవిశ్య)** అయమాగతః. కిమాజ్ఞాపయతి భవాన్?

**(ప్రవిశ్య = ప్రవేశించి )**

**అయం, ఆగతః. భవాన్, కిం, ఆజ్ఞాపయతి?= ఇదిగో! వచ్చాను. ఏమి చేయమంటారు?.**

**సూత్రధారః** అపి సర్వాణి పాత్రాణి సన్నద్ధాని!

పాత్రాణి సర్వాణి అపి సన్నద్ధాని? = **పాత్రలు అన్నీ సిద్ధంగానే ఉన్నాయి గదా!**

***నటులంతా సిద్ధంగా ఉన్నారు గదా! అని అర్థం.***

**మారిషః** ఆర్య! సర్వం సంసిద్ధ మేవ, కింతు, ఏకోఽస్మాక మస్మ
త్ప్రతియోగినాం వంచనయాఽఽకృష్టో భూత్వా, అస్మాన్
త్యక్త్వా, గతః.

**ఆర్య, సర్వం, సంసిద్ధం, ఏవ, కింతు = అయ్యా! అంతా సిద్ధమే, కాని, అస్మాకం, ఏకః, అస్మత్-ప్రతియోగినాం, వంచనయా, ఆకృష్టః, భూత్వా = మనలో ఒకడు మన శత్రువుల వంచనకు లోబడి,**

**అస్మాన్, త్యక్త్వా, గతః = మనలను వదలి వెళ్ళాడు.)**

**సూత్రధారః** **(ఉద్విగ్నః )** కోను సః?

**(ఉద్విగ్నః = ఉద్వేగంతో )**

**కః,ను, సః=ఉద్వేగముతో- ఎవడు వాడు?**

**మారిషః** నాపరో, భవతో మాతుల ఏవ.

**న, అపరః, భవతః, మాతులః, ఏవ = వేరే వాడు గాదు, మీ మేనమామే.**

**సూత్రధారః** **(ఆత్మగతమ్)** అరే! విరోధిన్! కియదనూహ్య మాచరః !

**(ఆత్మగతం = తనలో తాను )**

**అరే, విరోధిన్! , కియత్, అనూహ్యం, ఆచరః = ఓరీ, విరోధీ! ఎంత ఊహించని పని చేసావురా!**

**యాన్తం చ పాణ్డుతనయాన్ నిజభాగినేయాన్,**

శల్యం యథా కురునృపోऽకురుత స్వకీయమ్,
మన్మాతులం హ్యకురుథా స్త్వమపి త్వదీయమ్,
సంసేవ్య తం ప్రణతిభి ర్నుతిభిః ప్రసన్నమ్. 2

నిజ-భాగినేయాన్, పాండు-తనయాన్, యాంతం, చ, శల్యమ్ = తన మేనల్లుళ్ళైన పాండవుల దగ్గరకు పోయే శల్యుడిని,

కురు-నృపః యథా స్వకీయమ్, అకురుత, తథా, త్వం, అపి = దుర్యోధనుడు ఎట్లైతే తన వాడినిగా చేసుకున్నాడో, అలాగే, నీవు కూడ,

మత్-మాతులం, సంసేవ్య, ప్రణతిభిః, నుతిభిః , ప్రసన్నం,తం = నా మేనమామను సేవించి. నమస్కారాలతో పొగడ్తలతో ప్రసన్నుడైన ఆయనను,

త్వదీయం , అకురుథాః, హి = నీ వాడినిగా చేసుకొన్నావు గదా!

ఛందస్సు *: వసంతతిలక. దీనికే సింహోన్నత అని కూడా పేరు.*

*లక్షణం: త భ జ జ గ గ .*

*( భారత యుద్ధమప్పుడు మద్రదేశానికి రాజు శల్యుడు. ఇతని చెల్లెలు మాద్రి పాండురాజు రెండవ భార్య. ఆమె కవల కొడుకులే నకులుడు, సహదేవుడు. కాబట్టి శల్యుడు పాండవులకు మేనమామ ఔతాడు. యుద్ధంలో మేనల్లుళ్ళకు సాయపడటానికని సైన్యాన్ని తీసుకొని వస్తూ ఉండగా, దుర్యోధనుడు మారువేషంలో వెళ్ళి అతనికి మార్గమధ్యంలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తూ, తగిన సమయంలో బయటపడి, శల్యుడు తనవైపు వచ్చేట్లు మాట తీసుకొన్నాడు . శల్యుడు తర్వాత ధర్మరాజును కలిసినప్పుడు, యుద్ధంలో శల్యుడిని కర్ణుడికి సారథిగా ఉండుమంటారనీ, అప్పుడు కర్ణుణ్ణి నిరుత్సాహుణ్ణి చెయ్యాలనీ, ధర్మరాజు అతని దగ్గర మాట తీసుకొన్నాడు. ఇట్లా శల్యుడి కథ అంతః శత్రువులకు ఉదాహరణగా నిలిచింది. కాని శల్యుడు మిగిలిన సమయంలో యుద్ధం మాత్రం భీకరంగానే చేసాడు. )*

**(ఆలోచ్య, సశిరః కంపమ్)** తథా సంఘటయిష్యామి, యథా అవసరే ప్రాప్తే, స తవాంత శ్శల్యాయమానో భూత్వా హాని మేవ కరిష్యతి. **(ప్రకాశమ్)** మారిష! తేన వినాఽపి, అస్మాకం నాటకప్రయోగో న కుంఠితో భవతి. అన్యేచ కేచన సంతి యే తస్య భూమికామ్ వోఢుమ్ సమర్థాః. తథాఽపి, తాదృశస్తు న సులభోఽస్మాకమ్. భవతు, కిం కుర్మః కాలగతేః ? కస్మిన్ కాలే కిం భవిష్యతీతి వేత్తుం కేన శక్యతే? సర్వం చ కాలేన సంవిధీయతే.

**(ఆలోచ్య, స-శిరః-కంపమ్ = ఆలోచించి, తల పంకిస్తూ )**

**అవసరే , ప్రాప్తే, సః, తవ, అంతః-శల్యాయమానః, భూత్వా = సమయం వచ్చినప్పుడు, అతడు నీకు అంతశ్శత్రువై,**

**హానిం, ఏవ, కరిష్యతి, యథా,తథా, సంఘటయిష్యామి = కీడే చేసే విధంగా పన్నుతాను.**

**(ప్రకాశమ్ = పైకి )**

**తేన, వినా, అపి, అస్మాకం, నాటక-ప్రయోగః, కుంఠితః,న, భవతి. = అతడు లేకున్నా, మన నాటకప్రదర్శన దెబ్బ తినదు.**

**తస్య, భూమికాం, వోఢుం, యే, సమర్థాః, అన్యే, చ, కేచన, సంతి = అతని పాత్రను ధరించే సమర్థులు ఇంక కొందరు కూడ ఉన్నారు.**

**తథా-అపి, తాదృశః, తు, అస్మాకం, న, సులభః = అట్లైనప్పటికీ, అలాంటివాడు మాత్రం మనకు తేలికగా దొరకడు.**

**భవతు, కాల-గతేః, కిం, కుర్మః = కానీ, కాలగతికి ఏం చేస్తాం?**

**కస్మిన్, కాలే, కిం, భవతి, ఇతి, వేత్తుం, కేన, శక్యతే? = ఎప్పుడు ఏమి జరుగుతుందో అనేది తెలుసుకొనటానికి ఎవడికి శక్యం?**

**సర్వం, చ, కాలేన, సంవిధీయతే = అంతా కాలమే చేస్తుంటుంది.)**

**మారిషః** తథైవ యథోక్తంభవతా. కాలస్సర్వదా కామపి పరివృత్తిం ఘటయత్యేవ. పశ్యతు భవాన్.

**యథా, ఉక్తం, భవతా, తథా, ఏవ = మీరు చెప్పినట్లే,**

**కాలః, సర్వదా, కామ్, అపి, పరివృత్తిం, ఘటయతి, ఏవ.= కాలం ఎప్పుడూ ఏదో ఒక మార్పును తెస్తూనే ఉంటుంది.**

**భవాన్ పశ్యతు = మీరు చూడండి.**

**శాంతాధునా భీమధనంజయప్రభా,**
**వనే విశోభా స్సహదేవభూరుహాః**
**సంగ్రామకాల స్సముపస్థితో౽ప్యయమ్.**
**సర్వంత్విదం కాలజధర్మమూలకమ్.** 3

**అధునా, భీమ-ధనంజయ-ప్రభా, శాంతా = ఇప్పుడు, భయంకరమైన అగ్ని ప్రభలు చల్లబడ్డాయి.**

***వర్షకాలం దాటింది గాబట్టి అగ్ని మునుపటి అంత వేడిగా అనిపించటంలేదు.***

**వనే,సహదేవ-భూరుహాః,వి-శోభాః= అడవిలో సహదేవవృక్షాలు,శోభాహీనమైనావి. (సహదేవా అంటే చిట్టాముటి చెట్టు అని కోశం.నాకు దీని పూర్తి కాలం తెలియదు.)**

**అయం,సంగ్రామ-కాలః,సముపస్థితః,అపి= యుద్ధసమయము ఇదే వచ్చింది కూడ**

***యుద్ధానికి అనువైన శరత్కాలము అని అర్థం.***

ఇదం సర్వం తు, కాలజ-ధర్మ-మూలకమ్. = **ఇదంతా మరి, కాలం వల్ల పుట్టిన లక్షణాల మూలంగానే.**

**ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవంశం- త త జ ర . 2 వ పాదం వంశస్థం – జ త జ ర .**

**సూత్రధారః** సుష్ఠూక్తవాన్ శరత్కాలజన్యాని ప్రకృతిపరివర్తనాని. కాలః

సర్వకారణ మితి విజ్ఞా స్సర్వే ఏకవాక్యతయా అంగీకుర్వంతి.

**శరత్-కాల జన్యాని, ప్రకృతి-పరివర్తితాని, సుష్ఠు, ఉక్తవాన్ = శరత్కాలం లో కలిగే మార్పులను, బాగా చెప్పావు.**

**కాలః, సర్వ-కారణం, ఇతి = కాలం అన్నిటికి కారణం అని సర్వే, విజ్ఞాః, ఏక-వాక్యతయా, అంగీకుర్వంతి = పండితులందరూ ఏకగ్రీవంగా ఒప్పుకుంటారు.**

**కాలాత్ సదా విచరతః ఖలు సూర్యచంద్రౌ,**
**కాలాత్ శ్రియో వ్యపగతాశ్చ పునర్భవంతి.**
**హేతుం జగత్ప్రభవవర్ధన నాశనానామ్,**
**కాలం న లంఘయతి కోఽపి కయాఽపి శక్త్యా 4**

**సూర్య-చంద్రౌ, కాలాత్, ఖలు, సదా, విచరతః, = సూర్యచంద్రులు కాలాన్నిబట్టి కదా ఎప్పుడూ నడుస్తూ ఉంటారు!**

**కాలాత్, వ్యపగతాః, చ, శ్రియః, పునః, భవంతి = కాలంవలననే, పోయిన సంపదలు గూడ మళ్ళీ వస్తాయి!**

**జగత్-ప్రభవ-వర్ధన-నాశనానాం, హేతుమ్, కాలమ్ = లోకాల పుట్టుక, పెరుగుదల, నాశనాలకు కారణమైన కాలమును**

**కః,అపి, కయా, అపి, శక్త్యా, న, లంఘయతి = ఎవడు గూడ, ఏ శక్తి తో గూడ దాటలేడు.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .***

అలం విస్తరేణ ప్రసంగస్య.ప్రకృత మనుసరణీయమ్.**(విచింత్య)**
అద్య మమ మాతులో వైరిపక్షం ప్రవిశ్యాపి, ప్రయోజ్యం
నాటకం పాణ్డవోద్యోగ మితి స్వీయయా ప్రవర్తనయైవ
అసూచయత్. యద్యపి, ఏతన్నాటకనిర్వహణధురీణో మమ

శ్యాలకో మురళిధరః. త్వం గత్వా తం శీఘ్ర మానయ, యావ
దహ మేతన్నాటకస్య రచయిత్రో స్తిరుపతి వేంకటకవ్యో ర్గురుం
పూజ్యం చర్లబ్రహ్మయ్యశాస్త్రి పణ్డితాఖణ్డలమారాధ్య తస్య
ప్రసాద మప్యాసాద్య ఆగమిష్యామి.

విస్తరేణ, ప్రసంగేన,అలం. ప్రకృతం, అనుసరణీయం = అధిక ప్రసంగం వద్దు. ఇప్పటి సంగతి చూడాలి.

(విచింత్య = ఆలోచించి )

అద్య, మమ, మాతులః వైరి-పక్షం, ప్రవిశ్య , అపి = ఇవ్వాళ, నా మేనమామ, శత్రుపక్షంలో చేరి కూడ,

ప్రయోజ్యం,నాటకం, పాండవోద్యోగం, ఇతి = వేయవలసిన నాటకము పాండవోద్యోగము, అని

స్వీయయా, ప్రవర్తనయా, ఏవ, అసూచయత్. = తన ప్రవర్తనతోనే సూచించాడు.

యది, అపి ,ఏతత్-నాటక-నిర్వహణ-ధురీణః, మమ శ్యాలకః, మురళిధరః= ఐనా, ఈ నాటకాన్ని నిర్వహించే సమర్థుడు నా బావమరది మురళిధరుడు.

త్వం, గత్వా, తం, శీఘ్రం, ఆనయ. యావత్, అహం = నీవు పోయి, అతనిని త్వరగా తీసికొనిరా. ఇంతలో  నేను,

ఏతత్-నాటకస్య, రచయిత్రోః, తిరుపతివేంకటకవ్యోః, గురుం = ఈ నాటకరచయిత లైన తిరుపతివేంకటకవుల గురువైన

పూజ్యం,  చర్ల-బ్రహ్మయ్యశాస్త్రి- పండిత-ఆఖండలం, ఆరాధ్య =  పూజ్యులు చర్లబ్రహ్మయాశాస్త్రిపండితుడిని పూజించి,

తస్య, ప్రసాదం, అపి, ఆసాద్య , ఆగమిష్యామి = ఆయన అనుగ్రహాన్ని  కూడ అందుకొని  వస్తాను.

*(ఈ పాండవోద్యోగనాటకాన్ని వ్రాసిన జంటకవులు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి (1870-*

*1950), దివాకర్ల తిరుపతి శాస్త్రి (1872-1920) . గోదావరి జిల్లా వాసులు. తెలుగునాట పేరుమోగిన శతావధానులు, కవులు. ఆ కాలంలో వీళ్ళ శిష్యుడు కాని కవి లేడన్నంత పేరుపొందినవారు. వీరి వ్యాకరణశాస్త్రగురువు చర్ల బ్రహ్మయ్య శాస్త్రి. వీరు వ్రాసిన నాటకాలలో అధికభాగం రచన తిరుపతిశాస్త్రిగారిదే అని అంటారు.గోదావరి జిల్లా కడియెద్ద గ్రామ నివాసి. గ్రంథకర్తల గురించి ఈ మాత్రమైనా తెలిస్తే మంచిది .)*

**మారిషః** యథాఽఽజ్ఞాపయతి భవాన్. **( నిష్క్రాంతః )**

**భవాన్, యథా, ఆజ్ఞాపయతి = మీరు ఆజ్ఞాపించినట్లే.**

**( నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు. )**

**సూత్రధారః** **(అంజలిం బద్ధ్వా)**

**ఆశిషైవ నిజాన్ శిష్యాన్ విద్యాయుక్తాన్ కరోతి యః**
**తం చర్ల వంశజం వందే కృపాళుం బ్రహ్మశాస్త్రిణమ్.** 5

**(అంజలిమ్, బద్ధ్వా = దోసిలి పట్టి )**

**యః, నిజాన్, శిష్యాన్, ఆశిషా, ఏవ, విద్యా-యుక్తాన్, కరోతి = ఎవరు తన శిష్యులను, ఆశీర్వాదంతో నే విద్యావంతులను చేస్తాడో,**
**కృపాళుం, తం, బ్రహ్మశాస్త్రిణం, వందే = దయాళువైన ఆ బ్రహ్మయ్యశాస్త్రికి నమస్కరిస్తున్నాను.**

*ఛందస్సు : అనుష్టుప్పు .*

*మళ్ళీ ఇందులో పథ్యావక్త్రం మొదలైన భేదాలున్నాయి. అంతట నేను అనుష్టుప్పు అనే వాడుతాను. గమనించాలి.*

*లక్షణం: ప్రతి పాదం లో ఎనిమిది అక్షరాలు. ఐదవ అక్షరం, అన్ని పాదాలలోనూ లఘువే. మొదటి మూడు అక్షరాలూ ఒకేసారి లఘువులుగా ఉండకూడదు.*

*రెండు, మూడు అక్షరాలు కూడా ఒకేసారి లఘువులుగా ఉండకూడదు. రెండు, నాలుగు పాదాలలో మొదటి మూడక్షరాలు గనుక జగణం ఐతే నాల్గవ అక్షరం గురువు కారాదు. ఆరవది అన్నిటా గురువే. ఏడవది బేసిపాదాలలో గురువు, సరిపాదాలలో లఘువు. ఎనిమిదవది అంటే, చివరి అక్షరం అన్నిటా గురువే. లయ ముఖ్యం.*

ఆర్య మిశ్రాః ! రసజ్ఞసామాజికాః !

ఆర్యమిశ్రాః!, రసజ్ఞ సామాజికాః! = పెద్దలారా! రసజ్ఞప్రేక్షకులారా!

యుష్మాన్ తోషయితుమ్ యత్నం కరిష్యామో యథామతి.
క్షమధ్వం కృపయా దోషాన్ గుణైకగ్రాహిమానసైః 6
(నిష్క్రాంతః)

యుష్మాన్, తోషయితుమ్ యథా-మతి, యత్నం,కరిష్యామః = మిమ్ము సంతోషపెట్టడానికి, చేతైనంతవరకు ప్రయత్నం చేస్తాం.

గుణ-ఏక-గ్రాహి-మానసైః, దోషాన్, కృపయా, క్షమధ్వమ్. = మంచిని మాత్రమే చూసే మనసులతో, తప్పులను దయతో క్షమించండి.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)

*(ఈ శ్లోకం మూలం లోది కాదు. పాఠకులకు లేదా వీక్షకులకు అనువాదకుడి విన్నపం.)*

-*- ఇతి ప్రస్తావనా -*-

( ఇతి, ప్రస్తావనా = ఇది ప్రస్తావన. *ఇతి= ఈ విధంగా,ముగింపు సూచకం.* )

*( ప్రస్తావన అనేది నాటకంలో నాంది తరువాత భాగం. ఇందులో సూత్రధారుడు మొదలైన వాళ్ళు కథను గురించి ప్రసంగించి, కథా ప్రారంభ సూచన చేసి వెళ్ళిపోతారు. వెంటనే పాత్రలు రంగస్థలం మీదికి వస్తాయి. ఇక ప్రధాన నాటకం*

*ప్రదర్శన ప్రారంభమౌతుంది. నాటకంలో ఒక్కొక్క భాగానికి అంకం అని పేరు. మిగిలిన వివరాలకు లక్షణగ్రంథాలు చూడండి . యువపాఠకుల కోసం ఈ చిన్న వివరణ. పండితులు క్షమించాలి.)*

## పాణ్డవోద్యోగే

### అథ

### ప్రథమోఽఙ్కః

(పాణ్డవోద్యోగే, అథ, ప్రథమః, అంకః = పాండవోద్యోగంలో, ఇక, మొదటి అంకము.)

(తతః ప్రవిశత్యర్జునః)

(తతః, , అర్జునః, ప్రవిశతి = ఆ తర్వాత, అర్జునుడు ప్రవేశిస్తాడు )

అర్జునః (ఆత్మగతమ్)

పాంచాల స్స్వపురోహితం కరిపురం సంధాతు మప్రేషయత్,
దుర్మార్గో హి సుయోధనో న కురుతే సంధిం స భంక్తా పునః.
శంకే యుద్ధ మవార్యమేవ, సకలం కృష్ణో విధాతుం క్షమః
తస్యారాతియమస్య సంగరకృతే సాహాయ్యమభ్యర్థయే 7

(ఆత్మగతమ్ = తనలో తాను )

సంధాతుం,పాంచాలః, స్వ-పురోహితం, కరిపురం, అప్రేషయత్ = సంధికోసమని ద్రుపదుడు తనపురోహితుణ్ణి ,హస్తిపురానికి పంపాడు.

*(పంచాల/పాంచాల దేశపు రాజు పాంచాలుడు, ద్రుపదుడు. పాండవుల అజ్ఞాతవాసం తర్వాత అభిమన్యుడు, ఉత్తరల పెళ్ళి కాగానే శ్రీకృష్ణుడి సూచన మేరకు, పాండవులకు వాళ్ళ రాజ్యభాగం ఇప్పించమని కోరుతూ ద్రుపదుడు తన పురోహితుణ్ణి ధృతరాష్ట్రుడి దగ్గరకు పంపుతాడు. ధృతరాష్ట్రుడు ఏదీ తేల్చకుండా, 'పాండవుల దగ్గరకు నేను నా మనిషిని పంపుతాలే.' అని ఆ పురోహితుణ్ణి తిప్పి పంపాడు. హస్తిపురాన్నే కరిపురం అనీ నాగపురం అనీ అంటారు. )*

సః, సుయోధనః, దుర్మార్గః, హి! సంధిం, న,కురుతే.పునః,భంక్తా= ఆ దుర్యోధనుడు దుర్మార్గుడు గదా! సంధిని చేసుకోడు. పైగా చెడగొట్టుతాడు.

యుద్ధం, అ-వార్యం, ఏవ. శంకే = యుద్ధం తప్పదనే అనుకొంటున్నాను.

సకలం, విధాతుం, క్షమః, కృష్ణః. = అంతా నడపే సమర్థుడు కృష్ణుడే.

సంగర-కృతే, అరాతి-యమస్య, తస్య, సాహాయ్యం, అభ్యర్థయే = యుద్ధానికి, శత్రువులపాలిటి యముడైన ఆయన సాయాన్ని అడుగుతాను.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి . యతిస్థానం చెప్పకపోతే, పాదాంతంలో యతి అని అర్థం.*

(పరిక్రమ్య, పురస్తాదాలోక్య, ప్రకాశమ్)

(పరిక్రమ్య, పురస్తాత్, ఆలోక్య, ప్రకాశమ్= ముందుకు నడచి, ఎదుట చూచి, పైకి)

సేయం ద్వారవతీ, త ఏవ నిచయా ఆరాచ్చరంతో గవామ్,
ప్రాకారః స చ దృశ్యతే, త దభితః ఖేయంచ, తే యాదవాః ,
రథ్యా స్తాః, యదుముఖ్యగేహనివహో౽యం,సింధురైః సైంధవై-
రాకీర్ణం తదిదం ససంభ్రమజనం సౌధం ప్రభో శ్చక్రిణః 8

సా, ఇయం, ద్వారవతీ. తే, ఏవ, గవాం, నిచయాః, ఆరాత్, చరంతః = అదుగో, ఇదే ద్వారక. అవే ఆవుల మందలు చుట్టుపక్కల తిరుగుతున్నాయి.

*ద్వారకా నగరానికి మరొక పేరు ద్వారవతి.*

సః, ప్రాకారః, చ, దృశ్యతే, అభితః, తత్, ఖేయం, చ = అదుగో, కోటగోడగూడ కనబడుతున్నది. చుట్టూ, అదిగో అగడ్త గూడ.

తే, యాదవాః, తాః, రథ్యాః. = అరుగో యాదవులు. అవే వీధులు.

అయం,యదు-ముఖ్య-గేహ-నివహః=ఇదే యాదవప్రముఖుల ఇళ్ళ సముదాయం.

సైంధవైః, సింధురైః, ఆకీర్ణం స-సంభ్రమ-జనం = గుర్రాలు, ఏనుగులతో నిండినది, జనం హడావుడిగాతిరుగుతూ ఉన్నదీ, ఐన

ప్రభోః, చక్రిణః, సౌధం, తత్, ఇదం = స్వామి కృష్ణుని మేడ, అదుగో ఇదే!

*చక్రం తాల్చిన వాడు చక్రి , అంటే కృష్ణుడు.*

ఛందస్సు : శార్దూలం .   లక్షణం : మ స జ స త త గ .   12 తర్వాత యతి.

( ప్రవేశం నాటయిత్వా, పరిశీల్య, సాశ్చర్యం)

( ప్రవేశమ్, నాటయిత్వా, పరిశీల్య, స-ఆశ్చర్యమ్ = ప్రవేశం  నటించి, పరిశీలించి, ఆశ్చర్యంతో )

కిమిదం! చిత్రం!

ఇదం కిం, చిత్రం = ఇది ఏమిటీ, వింత!

దుర్యోధనో ఽయ మస్మ త్పూర్వం, స్వీకర్తుమాగతః కృష్ణమ్.

నో వేత్తీవ జడాత్మా,  తం స్నిగ్ధం పార్థ పక్షపాతీతి .          9

అయం, దుర్యోధనః = ఇడుగో, దుర్యోధనుడు!

అస్మత్, పూర్వం, కృష్ణం, స్వీకర్తుం, ఆగతః = మాకంటే ముందే, కృష్ణుణ్ణి తమవాడిగా చేసుకోటానికి వచ్చాడే!

జడ-ఆత్మా, స్నిగ్ధం, తం  పార్థపక్షపాతీ, ఇతి =ఈ మూఢుడు, స్నేహశీలి ఐన ఆయనను, పాండవపక్షపాతి అని

వేత్తి, నో, ఇవ = తెలుసుకొన్నట్లు లేడు.  *(పృథ కొడుకులు పార్థులు. పాణ్డుడి కొడుకులు కాబట్టి వాళ్ళే  పాండవులు.)*

*ఛందస్సు : ఆర్య (గీతి ) )*

న పార్థపక్షపాతీ, పున ర్ధర్మ పక్షపాతీ ఖలు స మహాత్మా!

సః, మహా-ఆత్మా, పార్థ-పక్ష-పాతీ, న. పునః, ధర్మ-పక్ష-పాతీ ఖలు! = ఆ మహానుభావుడు పాండవపక్షపాతికాడు. మరి, ధర్మపక్షపాతి గదా!

(నిరూప్య)

పద్మాక్షః శేషశాయీ త్రిభువనజనతైకార్చితో దీనపాలః
శ్రీవత్సాంకో రమేశో మనసిజజనకః కృష్ణనామా ధరణ్యాం,
శశ్వన్నిర్నిద్ర ఏష స్వపితి కిము దివైవాద్య? తచ్ఛీర్షదేశే
పీఠే దుర్యోధనోఽసౌ మణిగణరుచివిభ్రాజిభూషో నిషణ్ణః 10

(నిరూప్య = బాగా చూచి, నిశ్చయించుకొని )

పద్మ-అక్షః = తామరల వంటి కన్నులు ఉన్నవాడూ,

శేష-శాయీ = శేషుడనే నాగుని మీద శయనించేవాడూ,

త్రి-భువన-జనతా-ఏక-అర్చితః = ముల్లోకాలలోని ప్రజలచేత ప్రధానంగా పూజించబడే వాడూ,

దీన-పాలః = దీనులను కాచే వాడూ,

శ్రీవత్స-అంకః = శ్రీవత్సం అనే మచ్చ ఉన్నవాడూ
(*విష్ణువు బొడ్డు దగ్గర ఉన్న మచ్చకు శ్రీవత్సం అని పేరు.* ),

రమా-ఈశః = లక్ష్మికి భర్త ఐనవాడూ,

మనసిజ-జనకః = మన్మథునికి తండ్రి ఐనవాడూ (*అంటే విష్ణువు),*

ధరణ్యాం = భూమి మీద, కృష్ణ-నామా = కృష్ణుడు అనే పేరుతో ఉన్నాడు.
*అంటే, కృష్ణుడు సాక్షాత్తూ విష్ణువే అని.*

శశ్వత్-నిః-నిద్రః, ఏషః = ఎప్పుడూ (నిర్నిద్రుడై) జాగరూకుడై ఉండే ఇతడు,

అద్య, దివా, ఏవ, స్వపితి, కిము? = ఈ నాడు, పగలే నిద్రిస్తున్నాడేమిటో మరి !

తత్-శీర్ష-దేశే, పీఠే = ఆయన తల వైపున ఆసనంలో,

మణి-గణ-రుచి-విభ్రాజి-భూషః, దుర్యోధనః = ఎన్నో రత్నాల కాంతులతో మెరిసిపోయే అలంకారాలు ధరించిన దుర్యోధనుడు,

అసౌ, నిషణ్ణః = ఇడుగో, కూర్చొని ఉన్నాడు!

*(యుద్ధంలో తమకు సాయపడుమని అందరు రాజులకూ దూతలద్వారా మాత్రమే తెలియపరచినప్పటికీ, శల్యుడినీ, కృష్ణుడినీమాత్రం దుర్యోధనుడు స్వయంగానే కలిసాడు. అతను కృష్ణుడి దగ్గరకు చేరిననాడే అర్జునుడు కూడ అదేపని మీద ద్వారకకు చేరాడు. )*

*ఛందస్సు . స్రగ్ధర. లక్షణ: మ ర భ న య య య. 7, 7 ల తర్వాత యతులు.*

(తతో యథోక్తం ప్రవిశతః కృష్ణదుర్యోధనౌ)

(తతః, యథా, ఉక్తం, కృష్ణ-దుర్యోధనౌ, ప్రవిశతః = అంతట, చెప్పిన ప్రకారంగా కృష్ణుడు, దుర్యోధనుడు, ప్రవేశిస్తారు)

కృష్ణః (నిద్రాం నాటయన్నాత్మగతమ్)

(నిద్రాం, నాటయస్, ఆత్మగతం = నిద్ర నటిస్తూ, తనలో)

ఏష కౌరవపతి స్సమాగతో
యాచితుం రణసహాయతాం మమ,
నాగతః ప్రియసఖస్తు ఫల్గున-
స్తద్భవిష్యతి మమానురోధకమ్. 11

మమ, రణ-సహాయకతాం, యాచితుం ఏషః, కౌరవ-పతిః, సమాగతః = నా యుద్ధసహాయాన్ని కోరటానికి, ఇడుగో,దుర్యోధనుడు వచ్చాడు.

ప్రియ-సఖః, ఫల్గునః, తు, న, ఆగతః = నా ప్రియమిత్రుడు అర్జునుడేమో, రాలేదు.

తత్,మమ, అనురోధకం,భవిష్యతి = కాబట్టి/అది, నాకు మొగమోటమి కానున్నది.

*(అర్జునుడు, ఫల్గునుడు, కిరీటి, శ్వేతవాహనుడు, బీభత్సుడు, విజయుడు, సవ్యసాచి, ధనంజయుడు, పార్థుడు, పాణ్డవమధ్యముడు, జయుడు, కృష్ణుడు -*

*ఇవన్ని అర్జునుడికి పేర్లుగా వాడుతారు. తెలుగులో కర్రి, క్రీడి, వివ్వచ్చుడు, కవ్వడి అనే పేర్లు కూడా ఉన్నాయి. )*

*ఛందస్సు : రథోద్ధత . లక్షణం : ర న ర ల గ .*

అర్జునః (సమీపం గత్వా, భక్త్యా)

బ్రహ్మాదిదైవతకిరీటమణిప్రభాభి-

రాశ్లిష్టనైజరుచి యత్పదపద్మపీఠమ్,

నత్వా తదంఘ్రియుగళం భవపావనాయ,

మత్పూర్వజన్మదురితాన్యపనోదయామి, 12

(సమీపం, గత్వా, భక్త్యా= దగ్గరకు వెళ్ళి, భక్తితో)

యత్-పద-పద్మ-పీఠం = ఎవని పాదపాద్మాల పీట,

బ్రహ్మ- ఆది-దైవత-కిరీట-మణి-ప్రభాభిః, ఆశ్లిష్ట-నైజ-రుచి = బ్రహ్మాదిదేవతల కిరీటపుమణుల కాంతులతో కలిసిన తనకాంతులు గలిగినదో,

*బ్రహ్మాదులు తమ తలలు కృష్ణుడి పాదాలమీద మోపి నమస్కరిస్తారని అర్థం.*

భవ-పావనాయ, తత్-అంఘ్రి-యుగళం, నత్వా = నా జన్మ పావనం కావటానికి, ఆయన పాదాల జంటకు నమస్కరించి,

మత్-పూర్వ-జన్మ-దురితాని, అపనోదయామి = నా పూర్వజన్మల పాపాలను తొలగించుకొంటాను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

దుర్యోధన: (అర్జునం పరీక్ష్య, ఆత్మగతమ్)

విజ్ఞాయాప్యత్ర కార్యం మమ యదుపతినా ప్రాప్త ఏవాయ, మేతౌ

మైత్ర్యా దేహైకభిన్నా వితి జనకథనం జ్ఞాతపూర్వం మమాపి,

కుంతీపుత్రః సుభద్రాపతిరితి విజయో ముఖ్యబంధు ర్యదూనాం,

త్యక్ష్యత్యేనం కథంవా నరకరిపురసౌ?మాం కథం వాఽఽ ద్రియేత?13

(అర్జునం, పరీక్ష్య, ఆత్మగతం = అర్జునుణ్ణి పరిశీలనగా చూసి, తనలో )

అత్ర. యదు-పతినా, మమ, కార్యం, విజ్ఞాయ, అపి, అయం, ప్రాప్తః, ఏవ = ఇక్కడ కృష్ణునితో నా పని ఏమిటో తెలిసి కూడ, ఇతడు రానే వచ్చాడే!
మైత్ర్యా, ఏతౌ, దేహ-ఏక-భిన్నౌ, ఇతి, జన-కథనం. = వీళ్ళ స్నేహంవలన, వీళ్ళకు శరీరాలు మాత్రమే వేరు అని జనం అంటూ ఉంటారు.
మమ, అపి, జ్ఞాత-పూర్వం = (అది) నాకు కూడ ముందే తెలిసిన విషయమే.
కుంతీ-పుత్రః, సుభద్రా-పతిః, ఇతి, విజయః, యదూనాం, ముఖ్య-బంధుః = కుంతి కొడుకని, సుభద్ర భర్త అని, అర్జునుడు యాదవులకు ముఖ్యమైన చుట్టం.
అసౌ, నరక-రిపుః, ఏనం, కథం, త్యక్ష్యతి వా! మాం, కథం, వా, ఆద్రియేత = ఈ కృష్ణుడు ఇతడిని ఎట్లా వదలివేస్తాడు? నన్నెట్లా ఆదరిస్తాడు? *ఆదరించడుగదా! నరకుడికి రిపువు అంటే శత్రువు, కృష్ణుడు.*
*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

బంధుత్వస్య కిం, యత్కించిన్మమాప్యస్త్యేవ. అథవా,
ప్రథమమాగతం మాం తిరస్కరోతి చేత్, జనాః పక్షపాతిత్వ
మారోపయిష్యం త్యాత్మనీ త్య ప్యనేన శంకితవ్యం. భవతు,
సర్వ మధునైవ జ్ఞాయతే.

బంధుత్వస్య , కిం! మమ, అపి, యత్-కిం, చిత్, అస్తి, ఏవ = బంధుత్వాని కేమి! నాకు కూడ ఏ కొద్దిగానో ఉన్నదే.
*(పైన చెప్పినట్లు, కృష్ణుడి మేనత్త కుంతి. ఆమె కొడుకు కాబట్టి అర్జునుడు కృష్ణుడికి సాక్షాత్తూ మేనబావ. పైగా, కృష్ణుడి చెల్లెలు సుభద్ర అర్జునుడి భార్య కావటంతో వట్టి మేనబావ కాస్తా బావమరదిగా కూడా ఐనాడు. ఇక మేనరికపు చుట్టరికం లేకపోయినా, దుర్యోధనుడి కూతురు లక్షణ, కృష్ణుడి కొడుకు*

*సాంబుడికి భార్య. కాబట్టి వాళ్ళు- అంటే కృష్ణుడు,దుర్యోధనుడు, ఇద్దరూ - వియ్యంకులు. అదీ దుర్యోధనుడు అనుకొనే చుట్టరికం.)*

అథవా, ప్రథమం, ఆగతం, మాం, తిరస్కరోతి చేత్ = ఒకవేళ, ముందువచ్చిన నన్ను కాదంటే,

జనాః, ఆత్మని, పక్షపాతిత్వం, ఆరోపయిష్యంతి, ఇతి అపి అనేన శంకితవ్యం = జనం తనకు పక్షపాతిత్వం ఆరోపిస్తారనైనా ఇతడు జంకవలసినదే.

భవతు, సర్వం, అధునా, ఏవ, జ్ఞాయతే = కానీ, అంతా ఇప్పుడే తెలిసిపోతుంది.

కృష్ణః (ఆత్మగతమ్)

సఖా మే భావుకః పార్థః
సాహాయ్యార్థీ సమాగతః
ఆయాతే ఽస్మిన్ మనో హృష్టం,
చింతా వ్యపగతా మమ 14

(ఉద్బుధ్య,నిద్రాలస్యం నాటయన్,అర్జునాభిముఖముత్థాయ)

(ఆత్మగతమ్ = తనలో తాను )

మే, సఖా, భావుకః, పార్థః, సాహాయ్య-అర్థీ, సమాగతః = నా మిత్రుడు, బావ ఐన అర్జునుడు నా సాయంకోసం వచ్చాడు.

అస్మిన్, ఆయాతే, మమ మనః, హృష్టం = ఇతడు వచ్చాడని, నా మనసు సంతోషపడ్డది.

మమ, చింతా, వ్యపగతా = (రాలేదేమో అనే ) నా దిగులు పోయింది.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

( ఉద్బుధ్య, నిద్రా-ఆలస్యం, నాటయన్ ,అర్జున-అభిముఖం, ఉత్థాయ = మేలుకొని, నిద్రమత్తు నటిస్తూ, అర్జునుని వైపు మళ్ళుతూ లేచి)

*( ఇట్లాటిచోట్ల , నటిస్తూ అనో, నటించి అనో, సూచన ఇస్తే గనుక, అది, ఆ*

*భావాన్ని ప్రదర్శించుమని ఆ నటుడికి సూచన. అంతేగాని ఆ పాత్ర లేదా వ్యక్తి, తనకు   లేని భావమో,దొంగ భావమో ప్రదర్శిస్తున్నాడని అర్థం గాదు. ఒక్కొక్కసారి కొన్ని పాత్రలు మనసులో లేని భావాన్ని కృతకంగా ప్రదర్శించవలసి వస్తుంది. అప్పుడు కూడా నటించి, నటిస్తూ అనే సూచించినా, ఆ సూచనలోనే, అది కృతకమనో, తెచ్చిపెట్టుకున్నదనో అర్థం ఇచ్చే మాటలు ఉంటాయి. ఇట్లాంటివి పాత తరం పాఠకులకు కొత్తగాదు గాని కొత్తతరం వాళ్ళకు కొత్తే, అందుకని, కొద్దిగా వివరం  వ్రాయవలసి వచ్చింది.)*

కుతోన్వత్ర ప్రాప్తస్త్వ ? మపి కుశలీ ధర్మతనయః ?
ప్రియౌ సౌమ్యౌ కచ్చిన్నకుల సహదేవౌచ సుఖినౌ?
గదాచణ్డః కచ్చిత్ప్రతిశమితకోపః  పవనజో
యథాభ్రాత్రాదేశం చరతి నితరాం శాంత ఇవ సః ? 15

త్వం, కుతః, ను, అత్ర, ప్రాప్తః? = నీవు ఎక్కడినుండి ఇక్కడకు వచ్చావు?
ధర్మతనయః, అపి, కుశలీ? =  ధర్మరాజు క్షేమమేనా!
సౌమ్యౌ, ప్రియౌ, నకుల-సహదేవౌ, చ, కచ్చిత్, సుఖినః = మంచివాళ్ళు, నాకు ఇష్టులు ఐన నకులసహదేవులు సుఖులే కదా!
గదా-చండః, సః, పవనజః, ప్రతిశమిత-కోపః = గదతో భయంకరగా ఉండే ఆ భీముడు, కోపాని అణచుకొని,
యథా-భ్రాతృ-ఆదేశం, నితరాం, శాంతః, ఇవ, కచ్చిత్, చరతి? = అన్న ఆనతి మేరకు, ఎంతో శాంతుడిలాగానే ఉంటున్నాడా!

*(ధర్మతనయుడు అంటే యమధర్మరాజు కొడుకు, ధర్మరాజు. అలానే వాయువు కొడుకు భీముడు, ఇంద్రుడి కొడుకు అర్జునుడు, అశ్వినీ దేవతల కొడుకులు నకులసహదేవులు, సూర్యుడి కొడుకు కర్ణుడు . )*

*ఛందస్సు : శిఖరిణి   లక్షణం  :  య మ న స భ ల గ .  6 తర్వాత యతి.*

**అర్జునః** వాసుదేవ! ఉపప్లావ్యా దాగతో ఽహమ్. సర్వేచ తవ కృపయా కుశలిన ఏవ.

అహం, ఉపప్లావ్యాత్, ఆగతః = నేను ఉపప్లావ్యంనుండి వచ్చాను.

*(యుద్ధసన్నాహాలు చేసుకొనే సమయంలో పాండవులు ఉన్న నగరం పేరు ఉపప్లావ్యం. అది పాంచాలదేశంలో ఉంది.)*

తవ, కృపయా, సర్వే చ, కుశలినః, ఏవ = నీ దయవల్ల అందరుగూడ క్షేమమే.

కృష్ణః (పార్శ్వతో నివర్త్య, దుర్యోధనమ్ దృష్ట్వా, సగౌరవమ్)

(పార్శ్వతః, నివర్త్య, దుర్యోధనం, దృష్ట్వా, స-గౌరవం = పక్కకు తిరిగి, దుర్యోధనుణ్ణి చూసి, గౌరవంతో )

గాంధారేయ!కదాఽఽగతో సి? సుఖినః కచ్చిత్సుతాః సోదరాః?
త్వద్వాల్లభ్యపదం సఖా కిము సుఖీ కర్ణోఽన్యవీరైః సహ?
త్వత్తేజఃపరివర్ధనా స్తవ హితాః ద్రోణాదిభూదేవతాః
త్వద్వంశోన్నతికాంక్షిణః కుశలినో భీష్మాదయః కింను తే ? 16

గాంధారేయ, కదా, ఆగతః, అసి = దుర్యోధనా! నీవెప్పుడు వచ్చావు?

సుతాః, సోదరాః, కచ్చిత్, సుఖినః ? = కొడుకులు, తమ్ముళ్ళు, అంతా క్షేమమేనా!

త్వత్-వాల్లభ్య-పదం, సఖా, కర్ణః, అన్య-వీరైః,సహ,కిము,సుఖీ?= నీ అభిమానానికి నెలవైన మిత్రుడు కర్ణుడు, మిగిలిన వీరులతోపాటు బాగున్నాడా!

త్వత్-తేజః-పరివర్ధనాః, తవ, హితాః, ద్రోణ-ఆది-భూ-దేవతాః = నీ తేజస్సును పెంచేవాళ్ళూ, నీ మేలు కోరుకొనే వాళ్ళూ ఐన ద్రోణాది బ్రాహ్మణులు,

త్వత్-వంశ-ఉన్నతి-కాంక్షిణః, భీష్మ-ఆదయః, తే, కుశలినః కిం ను? = నీ వంశం ఎక్కి రావాలని కోరే భీష్ముడు మొదలైన వాళ్ళందరూ క్షేమంగా ఉన్నారా!

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

*( గాంధారి కొడుకు గాంధారేయుడు, దుర్యోధనుడు. కుంతి కొడుకు కౌంతేయుడు.*

*శంతనుడి కొడుకు శాంతనవుడు. వీటిని అపత్యార్థ తద్ధితాలు అంటారు, తండ్రిని బట్టి, తల్లిని బట్టి, పూర్వులను బట్టి, వచ్చే పేర్లు . భారతంలో ఇలాంటివి కుప్పలు తెప్పలుగా వస్తాయి. గాంగేయుడు, భారద్వాజుడు, గౌతముడు, వైచిత్రవీర్యుడు, వార్ష్ణేయుడు, వాసుదేవుడు, ధార్తరాష్ట్రుడు, సాత్యకి,సాత్యవతేయుడు మొదలైనవి. ఇవి కాక వంశాన్ని బట్టీ, దేశాన్ని బట్టీ వచ్చే పేర్లు కొన్ని ఉంటాయి . వృష్ణి వంశం వాడు వార్ష్ణేయుడు. కురు వంశం వాడు కౌరవుడు. మద్ర దేశపు రాజు మాద్రుడు. మగధ రాజు మాగధుడు. అవంతి రాజు ఆవంతికుడు. త్రిగర్త రాజు త్రిగర్తుడు/త్రైగర్తుడు. చేది రాజు చైద్యుడు. )*

సేవానతాఖిల నృపాలకిరీటరత్న-
రాజ్యంశురంజిత నిజాంఘ్రియుగస్య రాజన్!
అత్రాగతిస్తు తవ జాతు న హేతుహీనా,
తత్కథ్యతాం యదభవ ద్భవతశ్శ్రమో ఒయమ్. 17
(తద్బ్రూహి యేన విహితో భవతః శ్రమో ఒయమ్)

రాజన్ ! అత్ర = రాజా! ఇక్కడికి,

సేవా-ఆనత-అఖిల-నృ-పాల-కిరీట-రత్న-రాజి-అంశు-రంజిత-నిజ-అంఘ్రి-యుగస్య, తవ, ఆగతిః, తు = సేవించటానికి వచ్చి నమస్కరించే రాజుల కిరీటాల మణుల కాంతులతో పాదాలు మెరుస్తూ ఉండే నీ రాక మాత్రం,

హేతు-హీనా, జాతు, న = అకారణం కానే కాదు.

తత్, భవతః, అయం, శ్రమః, యత్, అభవత్, తత్, కథ్యతాం = కాబట్టి, నీవు ఇంత శ్రమ తీసుకొన్న కారణం ఏమిటో చెప్పు.

(భవతః, అయం, శ్రమః, యేన, విహితః, తత్, బ్రూహి = నీకు ఈ శ్రమ దేనివలన కలిగిందో/కలిగించబడ్డదో, దానిని చెప్పు.)

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధన:** (ఆత్మగతమ్)అయమర్జున మేకయా రీత్యా ఉఉ ద్రియతే, మా మన్యధా సంభావయతీవ.అస్తు,లోకాచారతో మమాగమనో ద్దేశం వదామి. (ప్రకాశం) అహం చిరపూర్వమేవాగతః .

(ఆత్మగతమ్ = తనలో తాను )

అయం, అర్జునం, ఏకయా, రీత్యా, ఆద్రియతే = ఇతడు, అర్జునుడిని ఒకరకంగా ఆదరిస్తున్నాడు.

మాం, అన్యథా, సంభావయతి, ఇవ = నన్ను మరొక లాగా గౌరవిస్తున్నట్లున్నాడు.

అస్తు, లోక-ఆచారతః, మమ, ఆగమన-ఉద్దేశం, ప్రకటీకరోమి = కానీ, లోకాచారం ప్రకారం, నా రాక ఎందుకో చెపుతాను.

(ప్రకాశమ్ = పైకి )

అహం, చిర-పూర్వం, ఏవ, ఆగతః = నేను చాలసేపటి క్రితమే వచ్చాను.

*ఇక్కడ దుర్యోధనుడు తెలివిగా, తాను ముందుగా వచ్చిన విషయాన్ని పేర్కొంటున్నాడు.*

వర్తిష్యతే నను రణః కురుపాణ్డవానామ్!
వర్యం భవంత ముభయో రపి తుల్య బంధుమ్,
క్షేమావహంచ తవ యోగ మవేక్ష్య కృష్ణ!
ప్రాప్తావుభౌ రణ సహాయకతార్థినౌ త్వామ్. 18

కృష్ణ! కురు-పాండవానాం, రణః, వర్తిష్యతే, న,ను! = కృష్ణా!కురుపాండవుల యుద్ధము కాబోతున్నది గదా!

ఉభయోః, అపి, తుల్య-బంధుం, వర్యం, భవంతం = నీవు మా ఇద్దరికీ సమానబంధువువనీ, నీవు కోరదగ్గవాడవనీ,

తవ, యోగం, క్షేమ-ఆవహం, చ, అవేక్ష్య = నీ కలయిక మాకు క్షేమకరమనీ, భావించి,

**రణ-సహాయకతా-అర్థినౌ, ఉభౌ, త్వాం, ప్రాప్తౌ = యుద్ధసహాయం కోరుతూ ఇద్దరం నీ ఒద్దకు వచ్చాము.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**సమాగతో౽హం ప్రథమం భవంతం**
**ద్వయో స్సమానం జయలాభకాంక్షీ,**
**తదర్హసి త్వం భవితుం మదీయః ,**
**పూర్వాగతం ధర్మవిదో భజంతే. 19**

**ద్వయోః, సమానం, భవంతం = ఇద్దరికీ సమానబంధువైన నీ దగ్గరకు,**
**జయ-లాభ-కాంక్షీ, అహం, ప్రథమం, సమాగతః = గెలుపు కోరుతూ, నేను ముందుగా వచ్చాను.**
**తత్, త్వం, మదీయం, భవితుం, అర్హసి = కనుక, నువ్వు నా వాడవు కావాలి.**
**ధర్మ-విదః, పూర్వ-ఆగతం, భజంతే = ధర్మం తెలిసినవాళ్ళు ముందుగా వచ్చినవాళ్ళనే చేరతారు.**

***ఛందస్సు : ఉపజాతి . 1, 2,3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ .***

**కృష్ణః** **(సస్మితమ్)** కురుకణ్ఠీరవ! యుక్తియుక్తముక్తం త్వయా. సర్వథా౽హం యువయో రుభయో రపి సాహాయ్యం కర్తు మర్హామ్యేవ. అథ పౌర్వాపర్య మాలోచయామః

**( స-స్మితమ్ = చిరునవ్వుతో )**
**కురు-కంఠీరవ! భవతా, యుక్తి-యుక్తం, ఉక్తం = కురువర్యా! సహేతుకంగా మాట్లాడావు.**
**సర్వథా, అహం, యువయోః, సాహాయ్యం, కర్తుం, అర్హామి, ఏవ = అన్నివిధాలా, నేను మీ ఇద్దరకూ సాయం చేయవలసిన వాడనే.**

అథ, పౌర్వాపర్యం, ఆలోచయామః= ఇక, ముందువెనుకల మాట చూసుకొందాం.

*పూర్వం అంటే ముందు/ది, అపరం అంటే వెనుక/ది. వాటి విచారణ పౌర్వాపర్యం.*

ఆయాతః ప్రథమం భవాన్, ప్రథమతో దృష్టస్తు పార్థో మయా,
బాంధవ్యం సమమేవ వాం,ప్రజతు మే సాహ్యం యువాం ద్వా వపి,
వక్ష్యే సైన్యవిభాజనం చ యువయో, ర్యద్రోచతే గృహ్యతామ్
తత్; బాలః ప్రథమం వృణోత్వితియతః పార్థో వృణోత్వగ్రతః 20

భవాన్, ప్రథమం, ఆయాతః. = నీవు ముందుగా వచ్చావు.

మయా, ప్రథమతః, దృష్టః,తు, పార్థః = నేనుముందుగా చూసినదేమో అర్జునుడిని.

బాంధవ్యం, సమం, ఏవ, వాం. = చుట్టరికం మీ ఇద్దరికీ సమానమే. మే, సాహ్యం, యువాం, ద్వౌ, అపి, ప్రజతు = కాబట్టి, నా సాయం ఇద్దరికీ చెందాలి.

సైన్య-విభాజనం, చ, వక్ష్యే. = నా సేనావిభాగంకూడ చెపుతున్నాను.

యువయోః,యత్,రోచతే, తత్,గృహ్యతాం= మీ ఇద్దరకు ఏది నచ్చితే అది తీసుకోండి.

బాలః, ప్రథమం, వృణోతు, ఇతి, యతః, అగ్రతః, పార్థః, వృణోతు = చిన్నవాడు ముందు కోరుకోవాలంటారుగాబట్టి అర్జునుడు ముందుగా కోరుకోవాలి.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం: మ స జ స త త గ. 12 తర్వాత యతి .*

**దుర్యోధనః** (ఆత్మగతమ్) కామపి కుయుక్తి మూహమానేనా ప్యనేన
యత్కిమపి సాహాయ్యం కర్తవ్యమేవాభవత్. భవతు, తదేవ
మే పర్యాప్తం,

(ఆత్మగతమ్ = తనలో)

అనేన, కాం, అపి, కుయుక్తిం, ఊహమానేన, అపి = ఇతడు ఏదో వక్రోపాయాన్ని పన్నినప్పటికీ,

యత్, కిం, అపి, సాహాయ్యం, కర్తవ్యం, ఏవ, అభవత్. = ఏ కొద్దిగో సాయం

చేయవలసి వచ్చింది.

భవతు, మే, తత్, ఏవ, పర్యాప్తం = కానీ! నాకదే చాలు.

అయం న సౌమ్యః , కపటీ స్వభావతో,
నైవం విధశ్శత్రుభయంకరో హలీ,
గదాగురుర్మే మదభీష్టదాయకః,-
స మాం వ్రజిష్యత్యవధీర్య పాణ్డవాన్. 21

అయం, సౌమ్యః, న. స్వభావతః, కపటీ = ఇతడు మంచివాడు కాడు. సహజంగానే మాయగాడు.

శత్రు-భయంకరః, హలీ, ఏవం-విధః, న = అరిభయంకరుడైన బలరాముడు, ఈలాటి వాడు గాడు.

సః, మే, గదా-గురుః, మత్-అభీష్ట-దాయకః = ఆయన నాకు గదాయుద్ధ గురువు, నాకు కావలసింది ఇస్తాడు.

పాండవాన్, అవధీర్య, మాం, వ్రజిష్యతి = ఆయన పాండవులను కాదని నా వైపే వస్తాడు.

*(హలం అంటే నాగలి. దానిని ధరించేవాడు హలి, బలరాముడు. అలానే ముసలం అంటే రోకలి, దాన్ని ధరించేవాడు కాబట్టి బలరాముడికి ముసలి అనేపేరు కూడా ఉంది. ఈ ముసలి మన తెలుగు ముసలి గాదు . భీముడు, దుర్యోధనుడు ఇద్దరూ బలరాముడి దగ్గర గదాయుద్ధం నేర్చుకొన్నారట. కృష్ణుడు చతురుడు, టక్కరి. బలరాముడు ముక్కుసూటి మనిషి, బోళా వాడు, కోపం ఎక్కువ. )*

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు వంశస్థం – జ త జ ర , 2 వ పాదం ఇంద్రవంశం – త త జ ర .*

**(ప్రకాశం)** వాసుదేవ! యథేచ్ఛసి తథైవ కురు.

యథా, ఇచ్ఛసి, తథా, ఏవ, కురు = నీవు ఎలా అనుకొంటే అలానే చెయ్యి.)

**కృష్ణః** అర్జున! కో ఽభిప్రాయ స్తవ?

**అర్జున, తవ, అభిప్రాయః, కః = అర్జునా! నీ అభిప్రాయం ఏమిటి?**

**అర్జునః** సర్వధర్మస్వరూపస్య తవ, కిం నామ పరై ర్వక్తవ్యమ్?

**సర్వ-ధర్మ-స్వరూపస్య, తవ, పరైః, వక్తవ్యం, కిం,నామ!= ధర్మస్వరూపుడైన నీకు ఒకరు చెప్పేదేమిటి?**

**దుర్యోధనః** **(విహస్య)** కృష్ణ! యావచ్ఛక్తి ప్రయత్నతః , అర్జునస్యాస్మిన్ భాగం సృష్ట్వా చ, తదుపరి ప్రథమవరణావకాశం చ తస్మై ఏవ దత్వా ఽపి, 'కో ఽభిప్రాయస్తవే'తి పృచ్ఛసి. ఏవం చేత్, కిం కస్యాభిప్రాయేణాపి?

**(విహస్య = నవ్వి )**

**కృష్ణ = కృష్ణా!**

**యావత్-శక్తి, ప్రయత్నతః, అస్మిన్, అర్జునస్య, భాగం, సృష్ట్వా,చ = శక్తికొద్ది పాటుపడి, ఇందులోఅర్జునుడికి భాగం కల్పించీ,**

**తత్, ఉపరి, ప్రథమ-వరణ-అవకాశం, చ, తస్మై, ఏవ, దత్వా, అపి = పైపెచ్చు ముందుగా కోరుకొనే అవకాశాన్నీ అతనికే ఇచ్చీ,**

**తవ, అభిప్రాయః, కః, ఇతి పృచ్ఛసి = నీ అభిప్రాయమేమిటని అడుగుతున్నావే!**

**ఏవం, చేత్, కస్య, అపి, అభిప్రాయేణ, అపి, కిం ? = ఇట్లైతే, ఎవరి అభిప్రాయంతో మాత్రం ఏమి పని?**

**కృష్ణః** కురు రాజ! నైవమ్.

**కురు-రాజ! ఏవం, న = కురురాజా! అట్లా కాదు.**

**అగ్రజస్య విధేయో ఽయం, స్వతంత్ర స్త్వంతు నిర్ణయే,**
**అస్య ప్రష్టు మభిప్రాయం, తస్మాదావశ్యకం నను!** 22

**అయం, అగ్రజస్య, విధేయః = ఇతడు అన్నకు విధేయుడు.**

**త్వం, తు, నిర్ణయే, స్వతంత్రః = నీవా, నిర్ణయం తీసుకొనే స్వతంత్రుడవు.**
**తస్మాత్, అస్య, అభిప్రాయం, ప్రష్టుం, ఆవశ్యకం, నను! = అందుకని, ఇతని అభిప్రాయం అడగడం తప్పనిసరి గదూ!**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

యద్యావామ్ యథేచ్ఛం భాగౌ విధాయ, వ్రియతా మితి
కథయామశ్చేత్, యస్మిన్ కస్మిన్న ప్యనేన వృతే, పశ్చా
ద్ధర్మజస్య తన్నరోచతే చేత్, 'వాసుదేవో బంధురప్యస్మా
నవంచయ' తి వక్ష్యతి. తదా 'సర్వధా తవానుజస్య ప్రబోధ్యైవ
తథా కృత' మితి వక్తు మవకాశం ప్రాప్తు మేవం కర్తవ్యం
మమ. అస్త్విదం, ప్రకృత మాలోచయామః .

**యది, ఆవాం, యథేచ్ఛం, భాగౌ, విధాయ = మనం గనుక ఇష్టం వచ్చినట్లు భాగాలు వేసుకొని,**
**వ్రియతాం, ఇతి, కథయావః, చేత్ = "కోరుకో", అని అన్నట్లైతే గనుక,**
**అనేన, యస్మిన్ కస్మిన్ అపి , వృతే = ఇతడు ఏదో ఒకటి కోరుకొంటే,**
**పశ్చాత్, తత్, ధర్మజస్య, రోచతే న చేత్ = తర్వాత, అది, ధర్మరాజుకు నచ్చకపోతే,**
**బంధుః, అపి, వాసుదేవః, అస్మాన్, అవంచయత్, ఇతి, వక్ష్యతి = 'చుట్టమై ఉండీ కృష్ణుడు మమ్మల్ని మోసగించాడు' అని అంటాడు.**
**తదా, సర్వధా, తవ, అనుజస్య, ప్రబోధ్య, ఏవ, తథా, కృతం = అప్పుడు, "అన్నివిధాలా మీ తమ్ముడికి చెప్పే అలా చేసాం."**
**ఇతి, వక్తుమ్, అవకాశం, ప్రాప్తుం, మమ, ఏవం, కర్తవ్యం = అని చెప్పే అవకాశం ఉంచుకోవటానికి, నాకు ఇట్లా చెయ్యాల్సి వచ్చింది.**
**ఇదం, అస్తు, ప్రకృతం, ఆలోచయామః = ఇది సరే, ఇప్పటి సంగతి చూద్దాం.)**

**నారాయణాఖ్య యాదవ**

వీరాశ్శతశత మితా మయా తుల్యాః ,
తానేకతశ్చ సర్వా,
నేకం మామేకతశ్చ జానీతమ్. 23

నారాయణ-ఆఖ్య-యాదవ-వీరాః,మయా, తుల్యాః,శత-శత-మితాః = నారాయణులు అనే పేరున్న యాదవవీరులు,నాతో సమానులైనవాళ్ళు, పదివేలమంది ఉన్నారు.
*(ఈ పదివేల మంది యాదవవీరుల సేనకే నారాయణగోపాలబలం అని పేరు. యుద్ధంలో త్రిగర్తులతో కలిసి, వీళ్ళు చాల సార్లు కృష్ణార్జునలను ఎదుర్కొన్నారు. వీళ్ళ సంఖ్య మూలభారతంలో పది కోట్లు. )*

తాస్, సర్వాన్, ఏకతః, చ, మాం, ఏకం, ఏకతః, చ, జానీతం = వాళ్ళందరూ ఒక్కవైపు, నేనొక్కడనూ ఒక్కవైపు, అని తెలుసుకోండి.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

అన్యచ్చ,
యోత్స్యంతే తే, నైవ యోద్ధాస్మ్యహం తు,
త్యక్త్వా శస్త్రం కేవలమ్ ప్రేక్షమాణః ,
యద్యత్కార్యం కర్తుమీశే యువాభ్యామ్,
యుద్ధాదన్యం తద్యథాబుద్ధి కుర్వే. 24

(అన్యత్, చ= ఇంకొకటి గూడ.

తే, యోత్స్యంతే, అహం, తు,న, ఏవ, యోద్ధా = వాళ్ళు యుద్ధంచేస్తారు. నేనైతే పోరాడనే పోరాడను.

శస్త్రం త్యక్త్వా, కేవలం ప్రేక్షమాణః = ఆయుధం పట్టకుండ , ఊరక చూస్తుంటాను.

యుద్ధాత్, అన్యం, యువాభ్యాం,యత్, యత్, కార్యం, కర్తుం, ఈశే = యుద్ధం తప్ప, మీకు ఏదేది చేయగలనో

**తత్, యథా-బుద్ధి, కుర్వే = దానిని, చేతైనంతవరకు చేస్తాను.**

***ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.***

**దుర్యోధన:** **(ఆత్మగతమ్)** అహో! కియాన్ మాయావీ కృష్ణోఽయం!
సర్వాంచ సేనా మర్జునాయ ప్రదిత్సు రేవ మారచయతి.
మూఢో ఽపి కథమేనం వృణోత్యస్మిన్ నియమే సతి?

**(ఆత్మగతమ్ = తనలో తాను.)**

**(అహో! అయం, కృష్ణః, కియాన్, మాయావీ ! = ఆహా! ఈ కృష్ణుడు, ఎంతటి మోసగాడు!**

**సర్వాం, సేనాం, చ, అర్జునాయ, ప్రదిత్సుః, ఏవం, ఆరచయతి = మొత్తం సైన్యాన్ని అర్జునుడికిద్దామని ఇట్లా పన్నుతున్నాడు.**

**అస్మిన్, నియమే,సతి, మూఢః,అపి,ఏనం,కథం,వృణోతి = ఈ నియమం ఉండగా, ఎంత మూఢుడు మాత్రం, ఇతణ్ణి ఎలా కోరుకొంటాడు?**

**శస్త్రత్యాగీ నైవ యోద్ధా కిలాయం!**
**కో లాభోఽస్మా దత్ర యుద్ధార్థినే స్యాత్?**
**ఈదృగ్వృత్తిం కో వృణీతే నిరర్థం?**
**తూష్ణీం పశ్యన్ సంగరే కిం కరోతి? 25**

**అయం, శస్త్ర-త్యాగీ, న, ఏవ, యోద్ధా, కిల! = ఇతడు ఆయుధం పట్టడు, యుద్ధమే చెయ్యడట!**

**యుద్ధ-అర్థినే, అత్ర,అస్మాత్, కః, లాభః = ఇందులో, యుద్ధం చేసేవాడికి ఇతని వల్ల ఏమిటి లాభం?**

**నిరర్థం,ఈదృక్-వృత్తిం,కః,వృణీతే = పనికిమాలిన ఇలాంటి వాడిని ఎవడు కోరుకుంటాడు?**

**సంగరే, తూష్ణీం, పశ్యన్, కిం, కరోతి = యుద్ధంలో, ఊరకే చూసేవాడు ఏం చేస్తాడు?**

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

*ఇక్కడ మూలంలో, "కంచి గరుడసేవ " అన్న పదబంధాన్ని వాడారు.*

*"నిష్ఫలశ్రమం" అనే అర్థంలో దానిని తెలుగులో వాడుతారు. అదే అర్థంలో దానిని అలానే అనువదిస్తే అందం రాకపోగా ఎబ్బెట్టుగా ఉంటుందని, నేను దానిని వదలివేసాను. 'కస్మాదేషా కాంచికాతార్క్ష్యసేవా' అని కాని, 'కస్మాత్ కాంచీ-తార్క్ష్యసేవా వృథైషా' అనికాని, ఇంకొకలాగా కాని, సంస్కృతంలోవ్రాస్తే,అది ఎలా ఉంటుందో చెప్పాలా! )*

(ఆలోచ్య) యద్యపి, పరమ మాప్తమ్ కృష్ణం హిత్వా, కిమన్య
మపేక్షతే ఽర్జునః ? నాపేక్షతే చేత్,కృష్ణస్య కపటోపాయో
మమైవోపకారకో భవిష్యతి.

(ఆలోచ్య = ఆలోచించుకొని )

యద్యపి, అర్జునః, పరమం, ఆప్తం, కృష్ణం, హిత్వా, అన్యం, అపేక్షతే, కిం ? = ఐనా, అర్జునుడు మిక్కిలి ఆప్తుడైన కృష్ణుడిని వదలి, వేరేదానిని కోరతాడా!

న, అపేక్షతే, చేత్ = కోరకపోతే కనుక,

కృష్ణస్య,కపట-ఉపాయః, మమ,ఏవ,ఉపకారకః,భవిష్యతి= కృష్ణుడి మాయోపాయం నాకే మేలు చేస్తుంది.

అర్జునః    కృష్ణ! అపి వృణోమి!

కృష్ణ! అపి వృణోమి! = కృష్ణా! కోరుకొనేదా !

కృష్ణః    వ్రియతాం. కింతు నాంతత స్త్వ మశృణో ర్మమ వచాంసి.
పునర్వక్ష్యామి శృణు.

వ్రియతాం. కిం,తు, మమ, వచాంసి, అంతతః, న, అశృణోః = కోరుకోవచ్చు. కాని, నా మాటలు చివరదాక నీవు వినలేదు.

పునః, వక్ష్యామి, శృణు = మళ్ళీ చెపుతా, విను.

తూష్ణీం స్థాస్యామి పశ్యన్నివ సమరవిధేర్దూరతో న్యస్తశస్త్రః
కర్తుం శక్నోమి యద్య త్సమరశిరసి తత్తత్కరిష్యామ్యయోద్ధా,
పశ్చాన్మాం గర్హసే చేత్, వినయవినమితః ప్రార్థయిష్యే, మయాదౌ
ప్రోక్తం సత్యం, వృణీష్వేప్సిత మితరమిహాదాతు మస్యాధికారః 26

న్యస్త-శస్త్రః, సమర-విధేః, దూరతః, పశ్యన్, ఇవ, తూష్ణీం, స్థాస్యామి = ఆయుధం పట్టక, యుద్ధపు పనులకు దూరంగా, ప్రేక్షకుడిలాగా ఊరకే ఉంటా.

సమర-శిరసి, అ-యోద్ధా, యత్,యత్, కర్తుమ్, శక్నోమి, తత్,తత్, కరిష్యామి= యుద్ధంలో పోరాడకుండా ఏమేం చేయగలనో అది చేస్తా.

పశ్చాత్, మాం, గర్హసే చేత్, వినయ-వినమితః, ప్రార్థయిష్యే = తరువాత నన్ను నిందిస్తే గనక, వినయంగా తలవంచి వేడుకొంటా.

మయా, ఆదౌ, సత్యం, ఉక్తం. = నేను మొదట్లోనే నిజం చెప్పేసా.

ఈప్సితం, వృణీష్వ = నీ ఇష్టమైనదానిని కోరుకో.

ఇహ,ఇతరం,ఆదాతుం, అధికారః, అస్య = దీనిలో మిగిలిన దానిని తీసుకొనే అధికారం ఇతడిది *(దుర్యోధనుడిది.)*

*ఛందస్సు: స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

దుర్యోధన: (ఆత్మగతమ్) వంచితః ఖల్వహం!

(ఆత్మగతమ్ = తనలో )

అహమ్!, వంచితః, ఖలు = నేను మోసపోయాను గదా!

*సైన్యం అంతా పోతుందే! అని .*

యోద్ధుంసమర్థో ఽపి వివర్జితాహవో,
హయో యథా బద్ధపదో భవత్యయమ్.
నూనం భవిష్యత్యయమేవ శేషితో
మహ్యం, హసిష్యంతి చ మాం యతో జనాః . 27

అయం, యోద్ధుం, సమర్థః, అపి, వివర్జిత-ఆహవః = ఈ కృష్ణుడు పోరాడగలవాడేగాని, యుద్ధం వదలివేసినవాడు కావటంతో,
బద్ధ-పదః, హయః, యథా, భవతి = కాళ్ళు కట్టివేసిన గుర్రం లాగా ఐనాడు.
నూనం, అయం, ఏవ, మమ, శేషితః, భవతి = తప్పక, ఇతడే నాకు మిగలనూ మిగులుతాడు. *సైన్యాన్ని అర్జునుడు ముందుగా కోరుకొంటాడు గాబట్టి.*
యతః, జనాః, మాం, హసిష్యంతి చ = దానితో జనం నన్ను చూసి నవ్వనూ నవ్వుతారు.

*ఇక్కడ మూలంలో, 'వట్టి గొడ్డు తాకట్టు' అనే చక్కని అచ్చ తెనుగు పదబంధాన్ని వాడారు. ఆ భావానికి సరిగా 'భవత్యయం శుష్కగవా మివాధిః ' అని అందామనుకొన్నాను. కాని, నాకది నచ్చలేదు.*

*అయం, శుష్క-గవామ్, ఆధిః, ఇవ, భవతి = ఇతడు, వట్టిపోయిన ఆవుల తాకట్టు లాగా ఔతున్నాడు. అని అర్థం.*

*ఎండిపోయిన ఆవులను తాకట్టు పెట్టుకొంటే వాటికి మేత దండుగే కాని పాలు దొరకవుగదా! అలాగే, ఇతడు యుద్ధం చేయడు గనుక ఇతడి వలన లాభం ఉండదని భావం.పై పాఠంకంటె ఇదే బాగుందనుకొన్న వాళ్ళు దీనినే తీసుకోవచ్చు.*

*ఛందస్సు : ఉపజాతి . లక్షణం : 1, 3, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర . 2 వ పాదం వంశస్థం – జ త జ ర .*

**అర్జునః** అయం వృణోమి.

అయం, వృణోమి = ఇదుగో, కోరుకొంటున్నాను.

వాసుదేవ వస మద్రథే రణే,
భాసమాన ఇవ భానుమాన్ దివి.
భూషయన్న్ప త మరీన్న్ప శల్యయన్,
ఇష్టమేవ తవ శస్త్ర వర్జనమ్. 28

వాసుదేవ, దివి, భాసమానః, భానుమాన్, ఇవ, రణే, మత్-రథే, వస = కృష్ణా!, అకాశంలో వెలిగే సూర్యుడిలాగా, యుద్ధమప్పుడు నీవు నా రథంలో ఉండు.

తం, భూషయస్, చ, అరీస్, శల్యయస్, చ = నీవు ఆ రథానికి వన్నె తెస్తుంటావు, శత్రువులకు గుబులు పుట్టిస్తుంటావు.

తవ, శస్త్ర-వర్జనం, ఇష్టం, ఏవ = నీవు ఆయుధం పట్టకపోవటం నాకిష్టమే.

*ఛందస్సు: రథోద్ధత. లక్షణం : ర న ర ల గ .*

**దుర్యోధన:** **(సహర్షమాత్మగతమ్)** కృష్ణస్య కపటోపాయ స్సర్వధా మమ లాభాయైవ.

(సహర్షం, ఆత్మ గతం = పొంగిపోతూ, తనలో)

కృష్ణస్య, కపట-ఉపాయః, సర్వధా,మమ, లాభాయ,ఏవ = కృష్ణుని మాయోపాయం అన్నిరకాలా నా మంచి కే ఐంది..

కిం స్యందనే బహువిధాః ప్రతిమా న సంతి?
తాస్వస్తు నామ దివిషత్పరిషత్సమస్తా
తాభిః కిమస్తి సమరే రథభూషికాభిః
కృష్ణో ఽపి ఫల్గున రథస్య తథా ఽస్తు భూషా. 29

స్యందనే, బహు-విధాః, ప్రతిమాః, సంతి, న, కిం? = రథంలో రకరకాల బొమ్మలు ఉండవా!

తాసు, దివిషత్-పరిషత్, సమస్తా, అస్తు, నామ = వాటిలో దేవతల గుంపు మొత్తం ఉండవచ్చుగాక!

సమరే, తాభిః, రథ-భూషికాభిః, కిం, అస్తి ! = యుద్ధంలో ఆ రథాలంకారాలతో ఏం ఒరుగుతుంది?

తథా, కృష్ణః, అపి, ఫల్గున-రథస్య, భూషా, అస్తు = అదేవిధంగా, కృష్ణుడుగూడ అర్జునుడి రథానికి అలంకారప్రాయంగా ఉండనీ.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(ప్రకాశమ్) పరిశేషన్యాయేన , అవశిష్టం మయా గృహీతమ్,
అప్యహం గచ్ఛాని!

(ప్రకాశమ్ = ప్రకాశంగా)

పరిశేష-న్యాయేన, అవశిష్టం, మయా, గృహీతం. అహం, అపి గచ్ఛాని ! = ఒకరికి పోయేది పోగా మిగిలిందే మిగిలినవాళ్ళ భాగం అనే సూత్రం ప్రకారం, మిగిలింది నేను తీసుకున్నాను. నేను వెళ్ళేదా!

కృష్ణః శుభమస్తు, గమ్యతామ్.

శుభం,అస్తు, గమ్యతాం = మంచిది, వెళ్ళు.

దుర్యోధన: (నిష్క్రాంతః )

(నిష్క్రాంతః = వెళ్ళిపోతాడు.)

కృష్ణః (అర్జునం ఆస్ఫాల్య, సస్మితమ్) కిమిదం!

(అర్జునం, ఆస్ఫాల్య, స-స్మితం = అర్జునుడిని తట్టి, చిరునవ్వుతో )

కిం, ఇదం ! = ఏమిటిది!

యోద్ధాఽస్మి నాహమితి పార్థ! యథార్థముక్తమ్,
గోపాలమేవ మవృణోర్హి నిరస్త మేకమ్,
బాలోఽభవో బత! బహూన్ సమరప్రచణ్డా-
నాదత్త యాదవవరాన్ స సుయోధనస్తు 30

పార్థ, అహం, న యోద్ధా, అస్మి, ఇతి, యథా-అర్థం, ఉక్తం = అర్జునా! 'నేను యుద్ధం చేయను' అని నిజమే చెప్పాను.

నిః-అస్త్రం, ఏకం,గోపాలం, ఏవమ్,అవృణోః, హి = ఆయుధం పట్టని ఒక గొల్లడిని కోరుకున్నావుగదా ఇలా !

బత! బాలః, అభవః = అయ్యో! అమాయికుడివైపోయావే!

సః, సుయోధనః, తు, సమర-ప్రచండాన్, బహూన్, యాదవ-వరాన్, ఆదత్త = ఆ దుర్యోధనుడేమో, మహాయోధులైన యదువర్యుల నెందరనో తీసేసుకున్నాడు!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ . )*

**అర్జునః** (సానందమ్) వార్ష్ణేయ! తవ యుద్ధం కో వాంఛతి!

(స-ఆనందం = ఆనందంతో )

వార్ష్ణేయ, తవ,యుద్ధం, కః,వాంఛతి?=కృష్ణా! నీ యుద్ధం ఎవరు కోరుకొంటున్నారు!

ఆసీనో భవ మద్రథే తు తదలం, సంచూర్ణయిష్యామ్యరీన్.
సర్వే మాం జయినం విదంతు,సమరం త్యక్త్వా యశో దేహి మే
సత్కీర్తిః కథమస్తు మే యది యుధి త్వం సాయుధో వర్తసే!
తారాణా మివ భా రవౌ సముదితే త్వత్సన్నిధౌ మద్బలం. 31

మత్-రథే, ఆసీనః, తు, భవ, తత్, అలం. అరీన్, సంచూర్ణయిష్యామి= నా రథంలో కూర్చోవటం ఐతే కూర్చో! అది చాలు. శత్రువులను పిండి చేసేస్తాను.

సర్వే, మాం, జయినం, విదంతు = అందరూ, నేనే గెలిచాననుకోవాలి.

సమరం, త్యక్త్వా, మే, యశో, దేహి= యుద్ధం మానేసి, గెలిచిన కీర్తిని నాకు ఇవ్వు.

త్వం, యుధి, స-ఆయుధో, వర్తసే, యది, మమ, సత్-కీర్తిః, కథం, అస్తు ? = నీవు యుద్ధంలో ఆయుధం పట్టి నిలిస్తే, నాకు గొప్పపేరు ఎట్లా వస్తుంది?

త్వత్-సన్నిధౌ, మత్-బలం, రవౌ, సముదితే, తారాణాం, భా, ఇవ = నీ ముందు నా బలం, సూర్యుడు ఉదయిస్తే చుక్కల వెలుగులాగా ఔతుంది.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

కిం యాదవానా మయుతై రనేకై-
ర్లక్షై రపి, త్వం రిపుషు స్థితశ్చేత్?
త్వన్మూల మస్మద్విజయం విదిత్వా,
త్యక్తాయుధం చావృణవం భవంతమ్. 32

త్వం, రిపుషు, స్థితః, చేత్ = నీవే కనుక మా శత్రువులపక్షం లోఉన్నట్లైతే, యాదవానాం, అనేకైః, అయుతైః, లక్షైః, అపి, కిం? = ఎన్ని పదివేల, లక్షల యాదవవీరులు ఉన్నా ఏం లాభం?

అస్మత్-విజయం, త్వత్-మూలం, విదిత్వా = మా గెలుపుకు నీవే మూలం, అని తెలుసుకొనే,

త్యక్త-ఆయుధం, చ, భవంతం, అవృణవం = ఆయుధం వదిలివేసినవాడవైనా నిన్నే కోరుకున్నాను.

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .*

అథ గోపాల ఏవాసి నామ!
**గోపాల ఇతి కిం హీనో?**
**గోపాలస్త్వం యదు ప్రభో!**
**గోపాలత్వమ్ తవావశ్యం,**
**గోపాలత్వందదాతు నః** 33

అథ, గోపాలః, ఏవ, అసి నామ= పోనీ, గోపాలుడివే అనుకో!

గోపాలః, ఇతి, కిం,హీనః ? యదు-ప్రభో! త్వం,గోపాలః = గోపాలుడంటే మాత్రం తక్కువా! కృష్ణా! నీవు నిజంగా భూమికే రక్షకుడవు.

తవ, గోపాలత్వం, నః, గోపాలత్వం, అవశ్యం, దదాతు = నీ ఆ గోపాలత్వమే మాకు తప్పక భూపాలత్వాన్ని ఇస్తుంది.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*(గో అంటే ఆవు అనీ, భూమి అనీ, కన్ను అనీ, శబ్దం అనీ, కిరణం అనీ, స్వర్గం అనీ, చాలా అర్థాలు ఉన్నాయి. ఈ నానార్థాల మీద ఆధారపడి, గోశబ్దాన్ని రకరాల అర్థాలలో ప్రయోగించిన శ్లోకం ఒకటి సంస్కృత భారతంలో కర్ణపర్వం చివర ఉన్నది)*

**కృష్ణః** తుష్టో ఽస్మి తవ విశ్వాసేన, భక్త్యా చ.

**మాం త్వద్రథస్థ మహితాస్తవ నాద్రియంతే,**
**తత్త్వద్విరోధిహననైకధురం వహ త్వమ్.**
**త్వత్సారథిత్వమధిగమ్య భవిష్యదాజౌ**
**వక్ష్యామ్యహం విజయసారథినామధేయమ్.** 34

**(తవ, విశ్వాసేన, భక్త్యా చ, తుష్టః, అస్మి= నీ నమ్మకానికీ, భక్తికీ, సంతోషించా.**

**త్వత్-రథస్థం, మాం, తవ, అహితాః. న, ఆద్రియంతే = నీరథంలో ఉన్న నన్ను నీశత్రువులు నిరాదరిస్తారు.**
**త్వం, తత్-త్వత్-విరోధి-హనన-ఏక-ధురం, వహ = నీవు, ఆ నీ శత్రువులనుచంపే భారం నీ మీద వేసుకో.**
**భవిష్యత్-ఆజౌ, త్వత్-సారథిత్వం, అధిగమ్య, అహం = రాబోయే యుద్ధంలో నీ సారథినై, నేను,**
**విజయ-సారథి-నామధేయం, వక్ష్యామి = పార్థసారథి అనే పేరు పొందుతాను.**
***పార్థుడికి/విజయుడికి సారథి కాబట్టి కృష్ణుణ్ణి పార్థసారథి, విజయసారథి అని అంటారు.***
***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**అర్జునః** **(మహతా హర్షేణ)** దేవ! యన్మయా చిరాయ వాంఛితమ్
తదేవ త్వయా ఽను గృహీతమ్!

**భక్తో బంధుస్స్వకో ఽ హంతవా ఽ స్మా-**
**న్మాముద్ధర్తుం సర్వ భారస్త్వదీయః**
**త్రాతా త్వం మే సర్వలోకస్య గోప్తా**
**కో వా ధన్యో భాగ్యశాలీ మదన్యః** 35

(మహతా, హర్షేణ= చాల సంతోషంతో )

దేవ! యత్, మయా, చిరాయ, వాంఛితమ్, తత్, ఏవ, త్వయా, అనుగృహీతమ్ = స్వామీ! ఏది నేను ఎప్పటినుండో కోరుకొన్నానో, అదే నీవు దయచేసావు.

అహం, తవ, భక్తః, బంధుః, సేవకః = నేను నీ భక్తుడను, బంధువును, సేవకుడిని.

అస్మాత్, మాం, ఉద్ధర్తుం, సర్వ-భారం, త్వదీయః = కాబట్టి, నన్ను ఉద్ధరించే బాధ్యత అంతా నీదే.

సర్వ-లోకస్య, గోప్తా, త్వం, మే, త్రాతా = లోకాన్నంతటినీ రక్షించే నీవు నాకు రక్షకుడివైనావు.

మత్-అన్యః, ధన్యః, భాగ్య-శాలీ, కః, వా = నేను తప్ప అదృష్టవంతుడు, ధన్యుడూ ఇంకెవడు?

ఛందస్సు : శాలిని. లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.

అహో! స్మరణమాత్రేణ వివశో భవామి.

యంతా శౌరిర్నిగమనిచయః ప్రాభవం స్తౌతి యస్య,
స్వారాట్పుత్రో భవతి రథిక స్తస్య భక్తః కిరీటీ
దేవైర్దత్తా హయరథదరాః, వహ్నిదత్తం ధనుస్తు
ప్రాప్తాన్యస్త్రా ణ్యలికనయనాత్, సంగరే కః ప్రతీపః 36

అహో!, స్మరణ-మాత్రేణ, వివశః, భవామి = ఆహా! తలుచుకొంటేనే మైమరచిపోతున్నాను!

యస్య, ప్రాభవం, నిగమ-నిచయః, స్తౌతి, శౌరిః, యంతా = ఎవరి మహిమను వేదాలే వర్ణిస్తాయో ఆ కృష్ణుడు సారథి !

తస్య, భక్తః, స్వారాట్-పుత్రః, కిరీటీ, రథికః భవతి = ఆయన భక్తుడూ, ఇంద్రుడి

**కొడుకూ ఐన కిరీటి రథికుడు!**

**హయ-రథ-దరాః, దేవైః, దత్తాః, = గుర్రాలూ, రథమూ, శంఖమూ దేవతలిచ్చినవి !**

**ధనుః, తు, వహ్ని-దత్తమ్ = ఇక విల్లైతే, అగ్నిదేవుడిచ్చింది!**

**అస్త్రాణి, అలిక-నయనాత్, ప్రాప్తాని.= అస్త్రాలు శివుడిచ్చినవి!**

**సంగరే, కః, ప్రతీపః ?= యుద్ధంలో ఎవడు ఎదుట నిలవగలిగే వాడు?**

***(నివాతకవచులు, కాలకేయులు అనే రాక్షసులను చంపినందుకు మెచ్చి, దేవతలు అర్జునుడికి రథం, గుర్రాలు, దేవదత్తం అనే శంఖం ఇచ్చారు. ఇంద్రుడు ఒక కిరీటాన్ని ఇచ్చాడు.ఖాండవప్రస్థం అనే అడవిని కాల్చటానికి అగ్నిదేవుడికి సాయం చేసినప్పుడు ఆయన అర్జునుడికి గాండీవం అనే ధనుస్సును ఇచ్చాడు. శివుడు అర్జునుడిని పరీక్షించి, మెచ్చి పాశుపతం అనే గొప్ప అస్త్రాన్ని ఇచ్చాడు. మిగిలిన దిక్పాలకులు కూడ చాలా అస్త్రాలను ఇచ్చారు. )***

***ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4, 6 ల తర్వాత యతులు***

అగ్రజో భవదాగమనం ప్రతీక్షమాణ స్తదేహి గచ్ఛావః .

**అగ్రజః, భవత్-ఆగమనం, ప్రతీక్షమాణః, తత్, ఏహి, గచ్ఛావః = అన్న నీ రాకకోసంఎదురుచూస్తున్నాడు. కనుక, రా పోదాం.**

**కృష్ణః** గచ్ఛావః. అపి జానాసి సుయోధనో ఽధునా క్వ గత ఇతి?

**గచ్ఛావః. సుయోధనః, అధునా, క్వ గతః, ఇతి అపి జానాసి ? = పోదాం. దుర్యోధనుడు ఇప్పుడు ఎక్కడికి వెళ్ళాడో తెలుసా!**

**అర్జునః** తత్ర భవంతం బలరామం ద్రష్టు మితి తర్కయామి.

**తత్రభవంతం, బలరామం, ద్రష్టుం, ఇతి, తర్కయామి = పూజ్యుడు బలరాముణ్ణి చూడడానికి అని అనుకుంటా.**

**కృష్ణః:** తత్రైవ. అర్జున! త్వమపి తం దృష్ట్వా కస్మాత్ సాహాయ్యం నాభ్యర్థయసే?

తత్ర, ఏవ. త్వం, అపి, తం దృష్ట్వా, సాహాయ్యం కస్మాత్, న, అభ్యర్థయసే?= అక్కడికే. నీవుగూడ ఆయనను కలిసి సహాయం అడగవెందుకు?

**అర్జునః** కృష్ణ! మమ హృదయాంతర్గతాభిప్రాయం వక్ష్యామి, శృణు.

**త్వమసి జగతాం జేతా, శక్త స్తథాఽహ మపి స్వయం,**
**ప్రథితయశస స్సర్వా కీర్తి స్తవైవ భవిష్యతి.**
**ఇతి మమ పురా చింతాఽఽసీ త్సా గతా ఽద్య వరాత్తవ.**
**త్వదధిగమితా ద్దీర్ఘాభీష్టా త్సురేంద్ర ఇవాఽస్మ్యహమ్.** 37

మమ, హృదయ-అంతః-గత-అభిప్రాయం, వక్ష్యామి. శృణు = నా మనసులో ఉన్న మాట చెపుతా, విను.

త్వం, జగతాం, జేతా, అసి, స్వయం, అహం, తథా, శక్తః, అపి = నీవు లోకాలనే గెలువగలవు. స్వయంగా నేనూ అంత మేటినే ఐనా,
కీర్తిః, సర్వా, ప్రథిత-యశసః, తవ, ఏవ, భవిష్యతి, ఇతి = కీర్తి అంతా - ఇప్పటికే పేరుమోసి ఉన్న నీకే పోతుందేమో అని
మమ. పురా, చింతా, ఆసీత్ = నాకు మునుపు ఒక దిగులు ఉండేది.
అద్య, తవ, వరాత్, సా, గతా = నేడు నీవు ఇచ్చిన వరంతో, ఆ దిగులు పోయింది.
త్వత్-అధిగమితాత్, దీర్ఘ-అభీష్టాత్, అహం, సుర-ఇంద్రః, ఇవ, అస్మి= నీవు తీర్చిన ఆ చిరకాలవాంఛతో, నాకు ఇంద్రపదవి దక్కినట్లు ఉంది.
*ఛందస్సు : హరిణి. లక్షణం : న స మ ర స ల గ . 6, 4 ల తర్వాత యతులు.*

అన్యచ్చ,
**బలాభిరామో బలరామదేవో**
**భవానివ త్యక్ష్యతి నైవ యుద్ధమ్.**
**తస్మిన్ రణస్థే రిపుదంతి సింహే,**

**కథం ప్రసార్యేత యశో మమోర్వ్యామ్? 38**

**అన్యత్, చ = ఇంకోటి గూడా.**

**బలరామ-దేవః, బల-అభిరామః = బలరాముడు నిజంగా బలరాముడే. బలమే ఆయనకు శోభ.**

**భవాన్, ఇవ, యుద్ధం, న, త్యక్ష్యతి, ఏవ = నీలాగా యుద్ధం మానడు గాక మానడు .**

**రిపు-దంతి-సింహో, తస్మిన్, రణస్థే = ఆయన శత్రువులకు, ఏనుగుల పాలిటి సింహం లాంటి వాడు. ఆయనే యుద్ధంలో ఉంటే,**

**మమ, ఉర్వ్యాం, యశః, కథం, ప్రసార్యేత?= నాకు లోకంలో పేరెట్లా పైకి వస్తుంది?**

***ఛందస్సు : ఉపజాతి . లక్షణం : 1, 2, 4 పాదాలు ఉపేంద్రవజ్ర - జ త జ గ గ , 3 వ పాదం ఇంద్రవజ్ర - త త జ గ గ .***

**కృష్ణః** (విహస్య) యది స శత్రూణామ్ పక్షం గత శ్చేత్? తదా నామ కిం నాస్మాకమ్ సంగరో దుర్భరః ?

**(విహస్య = నవ్వి )**

**యది, సః, శత్రూణాం, పక్షం, గతః, చేత్! = ఒకవేళ, ఆయన శత్రువులవైపు చేరితే! తదా, నామ , అస్మాకం, సంగరః, దుర్భరః, నను! = అప్పుడు మరి, మనకు యుద్ధం దుర్భరం కాదా!**

**అర్జునః** భవతు నామ! తవానుగ్రహో ఽలం తారయితుమ్.

**భవతు నామ, తారయితుం, తవ, అనుగ్రహః, అలం = కావచ్చుగాక, దాటడానికి, నీ దయ చాలు.**

**కృష్ణః** శ్లాఘ్యేన తవ ధైర్యేణ మయి భక్త్యాచ ప్రీతో ఽస్మి. అథ యథార్థంజానీహి.

శ్లాఘ్యేన, తవ, ధైర్యేణ, మయి, భక్త్యా, చ, ప్రీతః, అస్మి = మెచ్చదగ్గ నీ ధైర్యానికి, నా పట్ల భక్తికీ, నాకు సంతోషంగా ఉంది.

అథ, యథా-అర్థం, జానీహి.= ఇక ఉన్న విషయం తెలుసుకో (విను).

స న వ్రజతి పాణ్డవాన్, వ్రజతి ధార్తరాష్ట్రా న్న వా,
పుర్వైవ విదితం మయా విజయ! తస్య యద్వాంఛితమ్,
న తస్య యువయో రణస్త్వభిమత శ్శమమ్ వాంఛతి.
తథైవ మమ చేప్సితమ్ మనసి, ధర్మజస్యాపి తత్ 39

సః, పాండవాన్, న, వ్రజతి, న, ధార్తరాష్ట్రాన్, వా = ఆయన పాండవులతోనూ చేరడు, కౌరవులతోనూ చేరడు.

తస్య, వాంఛితం, యత్, మయా, పురా, ఏవ, విదితం = ఆయన కోరిక ఏమిటో నాకు మునుపే తెలుసు.

యువయో, రణః, తు, తస్య, న, అభిమతః. శమం, వాంఛతి = మీ యుద్ధమే ఆయనకు ఇష్టం లేదు. మీ మధ్య శాంతిని కోరుతున్నాడు.

మమ, ఈప్సితం, చ, తథా, ఏవ. ధర్మజస్య, మనసి, అపి, తత్. = నా కోరికా అదే, ధర్మరాజు ఉద్దేశమూ అదే.

*(బలరాముడు యుద్ధంలో ఏ పక్షానా చేరలేదు. దుర్యోధనుడిమీద అభిమానం ఉన్నా, కృష్ణుణ్ణి కాదని కౌరవులను చేరలేకా, దుర్యోధనుడికి వ్యతిరేకంగా పోరటం ఇష్టం లేకా, తీర్థయాత్రలకు వెళ్ళాడు . అలా వెళ్ళినవాడు, యుద్ధం లో 18 వ నాడు భీమదుర్యోధనుల గదా యుద్ధం మొదలయ్యే సమయానికి అక్కడికి వచ్చాడు . కృష్ణుడి బావమరది, రుక్మి అనే విదర్భ రాజు కూడా బలరాముడిలాగే యుద్ధంలో చేరలేదు. ఈ రకంగా, కృష్ణుడి అన్న, బావమరది ఇద్దరూ యుద్ధంలో పాలుగొనలేదు. ఐతే, కొన్నేళ్ళ తర్వాత, ఒక జూదం ఆటలో మాటా మాటా పెరిగి, కోపంతో బలరాముడు రుక్మిని చంపేసాడు !)*

ఛందస్సు : పృథ్వి . లక్షణం : జ స జ స య ల గ . 8 తర్వాత యతి.

తదావాంచ తత్సిద్ధయే యతిష్యావహే. గచ్ఛ.

తత్, ఆవాంచ, తత్-సిద్ధయే, యతిష్యావహే, గచ్ఛ = కాబట్టి, మనంగూడ, దాన్ని సాధించడానికి ప్రయత్నిద్దాం, పద.

(ఉభౌ నిష్క్రాంతౌ .)

( యవనికా పతతి.)

(ఉభౌ, నిష్క్రాంతౌ. యవనికా, పతతి = ఇద్దరూ నిష్క్రమిస్తారు. )

(యవనికా, పతతి = తెర పడుతుంది. )

మార్కణ్డేయప్రసాదస్య పాణ్డవోద్యోగనాటకే

శ్రీకృష్ణవరణంనామ వ్యతీతో ఽఙ్కో ఽయమాదిమః

ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవోద్యోగనాటకస్య సంస్కృతానువాదే

ప్రథమోఽఙ్కః

మార్కండేయప్రసాదస్య, పాండవోద్యోగనాటకే = మార్కండేయప్రసాద్ వ్రాసిన పాండవోద్యోగనాటకంలో,

శ్రీకృష్ణవరణం నామ, అయం,ఆదిమః, అంకః, వ్యతీతః = శ్రీకృష్ణవరణం అనే పేరున్న ఈ మొదటి అంకం ముగిసింది.

ఇతి, తిరుపతివేంకటకవ్యోః, పాణ్డవోద్యోగ-నాటకస్య, సంస్కృత-అనువాదే = ఇది తిరుపతివేంకటకవుల పాండవోద్యోగనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో ప్రథమః, అంకః = మొదటి అంకము.

*(మూలనాటకంలో అంకాలకు పేర్లు పెట్టలేదు. అనువాదంలో నేను కల్పించి పెట్టాను. )*

-*-

# పాణ్డవోద్యోగే

## అథ

## ద్వితీయో ఽఙ్కః

(పాణ్డవోద్యోగ-నాటకే,అథ,ద్వితీయ-అంకః=పాండవోద్యోగంలో,ఇక రెండవ అంకము)

**(తతః ప్రవిశంతి పాణ్డవాః కృష్ణో ద్రౌపదీ చ)**

**(తతః, పాణ్డవాః, కృష్ణః, ద్రౌపదీ, చ, ప్రవిశంతి = తరువాత పాండవులు, కృష్ణుడు, ద్రౌపది ప్రవేశిస్తారు)**

**కృష్ణః** మహారాజ! అజాతశత్రో!

**మదశక్య మపి తవేష్టం**

**సంపాదయితుం యతే సవినయమహమ్.**

**జ్ఞాపయ తవ మతి,**

**మఖిలక్ష్మాపాలకిరీటరత్నరక్తపద!** 40

**(మహారాజ! అజాతశత్రో! = మహారాజా!, అజాతశత్రూ!**

**అఖిల-క్ష్మా-పాల-కిరీట-రక్త-పద! = అందరు రాజుల కిరీటాలలోని రత్నాల కాంతులతో ఎర్రబడ్డపాదాలవాడా!**

***అందరురాజులూ వచ్చి నమస్కరించేవాడా-అని అర్థం.***

**మత్-అ-శక్యం, అపి = నావలన కానిదైనప్పటికి,**

**అహం, తవ, ఇష్టం, సంపాదయితుం, స-వినయం, యతే = నేను నీవు కోరినదానిని సాధించటానికి వినయంతో ప్రయత్నిస్తాను.**

**తవ, మతిం, జ్ఞాపయ = నీ ఉద్దేశం తెలియజెప్పు.**

***ఛందస్సు : ఆర్య (గీతి. )***

**ధర్మరాజః** వసుదేవ నందన! తవ సంబోధనం భావికార్యస్య సూచకం

భవతి వా, పునరధునా, వానప్రస్థో ఽహం త న్నార్హామి. కిం
నామ తవావిజ్ఞాతమ్?

వసుదేవ-నందన! = కృష్ణా!

తవ, సంబోధనం, భావి-కార్య-సూచకం, భవతి, వా= నీ పిలుపు జరగబోయే దానిని సూచిస్తుందేమో కాని,

అధునా, పునః, వానప్రస్థః, అహం, తత్, న, అర్హామి = ఇప్పుడైతే, వానప్రస్థుడనైన నేను దానికి అర్హుడను కాను .

తవ, అవిజ్ఞాతం, కిం నామ = నీకు  తెలియనిది అంటూ ఏముంది?

*(గృహస్థాశ్రమం వదిలి అడవులకు పోయినవాణ్ణి వానప్రస్థుడు అంటారు. కాని ఇక్కడ కేవలం "ఇంకా రాజ్యాన్ని పొందకుండా ఇప్పటిదాకా అడవులలో ఉన్నవాడు" అనే  లాక్షణికమైన అర్థం. )*

పుత్రస్నేహవశాత్మనా ఽఽన్ధనృపతి ర్భ్రాతు స్సుతేభ్యోఽపి వో
రాజ్యాంశం స న దాస్యతీతి భవత శ్చా గ్రే ఽవద త్సంజయః,
లుబ్ధో భావివినాశనం కురునృపో జ్ఞాతుం న శక్త, స్తతో
మన్యే ఘోరరణం స్వబంధుహననం ప్రాప్తం కథంవార్యతే?  41

సః, అంధ-నృపతిః, పుత్ర-స్నేహ-వశ-ఆత్మనా = ఆ ధృతరాష్ట్రుడు  పుత్రప్రేమకు లోబడ్డ మనసుతో,

భ్రాతుః, సుతేభ్యః, అపి, వః =   తన తమ్ముడి కొడుకులే ఐన మీకు,

రాజ్య- అంశం, న, దాస్యతి, ఇతి = రాజ్యభాగం ఇవ్వడు , అని

సంజయః, భవతః, చ, అగ్రే, అవదత్ = సంజయుడు నీ ఎదుటనే  చెప్పాడు.

లుబ్ధః, కురు-నృపః, భావి-వినాశనం, జ్ఞాతుమ్, న శక్తః = లుబ్ధుడైన దుర్యోధనుడేమో రాబోయే చేటు తెలుసుకోలేడు.

తతః, ఘోర-రణం, స్వ-బంధు-హననం, ప్రాప్తం, మన్యే. = కాబట్టి, సొంత

బంధువులనే చంపుకునే ఘోరయుద్ధం వచ్చిపడ్డదని అనుకొంటా.

కథం, వార్యతే? = ఇది ఎలా తప్పించబడుతుంది?

*(ధృతరాష్ట్రుడు పుట్టుగుడ్డి. కనుక అతడు అంధరాజు. సంజయుడు అనేవాడు సూతజాతివాడు. ధృతరాష్ట్రుడి సహాయకుడు, నమ్మినబంటు. కర్ణుడు, కీచకుడు లాగా భారతంలో ప్రముఖులైన సూతులలో ఒకడు. ధృతరాష్ట్రుడు పంపిస్తే పాండవుల దగ్గరకు ఒకసారి రాయబారిగా వచ్చాడు. ఎంతో మాటకారి . ఈ మాటకారి అనే పదం వైరిసమాసం. )*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

జయాపజయౌ దైవాధీనావితిచ, సాక్షాద్దైవం త్వమస్మాన్
పాలయసీతి చ జానామ్యపి,

జయ-అపజయౌ, దైవ-అధీనౌ, ఇతి, చ = గెలుపోటములు దైవాధీనాలనీ,

సాక్షాత్, దైవం, త్వం, అస్మాన్, పాలయసి, ఇతి, చ, జానామి, అపి = సాక్షాత్తూ ఆ దైవమైన నీవు మమ్ము కాపాడుతున్నావనీ నాకు తెలుసు. కానీ,

వినా రాజ్ఞాం నాశం వ్యథిత సుతపత్నీవిలపనైః,
సుహృద్బంధూనాం వా హనన మవని ర్నైవ సులభా.
అలం రాజ్యై ర్భోగై, ర్నను రిపుభయా ద్వచ్మ్యహ మిదమ్,
ప్రజా సౌఖ్యం ముఖ్యం మమ, రుధిర భుక్తౌ నచ రుచిః 42

వ్యథిత-సుత-పత్నీ-విలపనైః, రాజ్ఞామ్ , నాశం, = ఆలుబిడ్డలు అల్లాడి ఏడ్చేట్లు రాజులందరూ చావటమునూ,

సుహృత్-బంధూనాం, నిధనం, వా, వినా = మిత్రులనూ, బంధువులనూ చంపటమునూ, లేకుండ,

అవనిః, న, సులభా, ఏవ = భూమి (రాజ్యము) సులభంగా దక్కనే దక్కదు.

రాజ్యైః, భోగైః, అలం = రాజ్యాలూ వద్దు, భోగాలూ వద్దు.

**అహం,ఇదం,న, రిపు-భయాత్, తు, వచ్మి = నేనిది శత్రుభయంతో చెప్పటం లేదు.**

**మమ, ప్రజా-సౌఖ్యం, ముఖ్యం. = నాకు ప్రజల సుఖం ముఖ్యం.**

**రుధిర-భుక్తౌ, రుచిః, న, చ = నెత్తుటికూటి మీద ఆశ లేదు.**

***ఛందస్సు: శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 4, 6 ల తర్వాత యతులు.***

**కృష్ణః** మహారాజ! కస్మాదయ మసమయ విషాదః ? రుధిరభుక్తే ర్ఋతే కింభిక్షాన్నం భోక్తుం యుక్తం క్షత్రియాణామ్? తథాపి, త్వదభిమతకార్యనిర్వహణ మేవాస్మాకం పరమవిధి స్త ద్విస్పష్టం కథయ.

**మహారాజ!, అయం, అ-సమయ-విషాదః, కస్మాత్?= మహారాజా! ఈ అకాలదుఃఖం ఎందుకు?**

**క్షత్రియాణాం, రుధిర-భుక్తేః,ఋతే, భిక్షా-అన్నం,భోక్తుం,యుక్తం,కిం?= క్షత్రియులకు నెత్తుటికూడు గాక బిచ్చపుకూడు తినడం బాగుంటుందా?**

**తథా, అపి, అస్మాకం, త్వత్-అభిమత-కార్య-నిర్వహణం, ఏవ, పరమ-విధిః = ఐనాసరే, మాకు నీవు కోరినపనిని సాధించటమే ముఖ్యవిధి.**

**తత్, విస్పష్టం, కథయ = కాబట్టి బాగా స్పష్టంగా తెలియజెప్పు.**

**ద్రౌపదీ.** కిమస్తి కథయితుమ్? సంజయో ఉ_వదత్ ఖలు, 'న తే రాజ్యభాగం తవ దాస్యంతి, రాజ్యార్థం యుద్ధా త్తవ యత్ర కుత్ర వృష్ణిషు వా అంధకేషు వా భిక్షాటన మేవ వర' మితి! తథా భిక్షాం చరన్, మధ్యే మధ్యే వనాని గత్వా, మునిభి స్సార్థం ధర్మశాస్త్రప్రసంగైః కాలక్షేపం కర్తుమేవేచ్ఛత్యయం మహారాజ శ్శాంతికాంక్షీ.

**కథయితుం, కిం, అస్తి? = చెప్పటానికేముంది?**

**''తే, తవ, రాజ్యభాగం, న, దాస్యంతి, రాజ్య-అర్థం, యుద్ధాత్ = 'వాళ్ళు నీకు**

రాజ్యభాగం ఇవ్వరు, రాజ్యంకోసం యుద్ధం చేయటంకంటె,

వృష్ణిషు వా, అంధకేషు వా, యత్ర కుత్ర వా = వృష్ణిదేశంలోనో, అంధకదేశంలోనో, ఇంకెక్కడన్నైనా,

భిక్షాటనమ్, ఏవ, తవ, వరం = = బిచ్చమెత్తుకోవటమే నీకు మంచిది'

ఇతి, సంజయః, అవదత్, ఖలు! = అని సంజయుడు చెప్పాడు గదా!

తథా, భిక్షాం, చరన్ = అలా బిచ్చమెత్తుకొంటూ,

మధ్యే, మధ్యే, వనాని, గత్వా = మధ్యమధ్యలో అడవులకు పోయి,

మునిభిః, సార్థం, ధర్మ-శాస్త్ర-ప్రసంగైః, కాల-క్షేపం, కర్తుం, ఏవ = మునులతోపాటు ధర్మశాస్త్రప్రసంగాలతో కాలం గడపటానికే

శాంతి-కాంక్షీ, అయం, మహారాజః, ఇచ్ఛతి = శాంతికాముకులైన ఈ మహారాజు గారు కోరుకొంటున్నారు.

*(కొద్దికాలం క్రితం ధృతరాష్ట్రుడి రాయబారిగా ధర్మరాజు దగ్గరకు వచ్చిన సంజయుడు, ధర్మరాజును పొగుడుతూ, ' నీ నడవడికి, రాజ్యం కోసం బంధువులను చంపటం కంటే, వృష్ణి రాజ్యంలోగానీ, అంధకరాజ్యంలో గాన్ని బిచ్చం ఎత్తుకున్నా మేలే.' అంటాడు.అదీ ద్రౌపది ఇప్పుడు ఎత్తిపొడుస్తున్నది.)*

**కృష్ణః** భవతి! ద్రుపదరాజపుత్రి! యద్వివక్షతి మహారాజ స్తత్సర్వ ముచ్యతామ్. **(ధర్మజం ప్రతి )** దేవ! సంజయవాక్యం మయా ఉపి శ్రుతమేవ.

భవతి! ద్రుపద-రాజ-పుత్రి! = అమ్మా! ద్రౌపదీ!

మహారాజః, యత్, వివక్షితుం,ఇచ్ఛతి= మహారాజుగారు ఏది చెప్ప దలచుకొంటున్నారో,

తత్, సర్వం, ఉచ్యతాం = దానిని మొత్తం చెప్పనీ.

దేవ!, సంజయ-వాక్యం, మయా, అపి, శ్రుతం, ఏవ = మహారాజా! సంజయుడి

మాట నేను గూడా విన్నదే .

'విలసతి తవ శాంతిః , కౌరవాణాంతు కోపః ,
తవ భవతు  యవాగూః  పాయసం స్వాదు తేషామ్,
వసతిరపి వనే వో, రాజ్యసౌఖ్యాని  తేషామ్'
ఇతి ఖలు నృప! సార స్సంజయస్యాపి దౌత్యే!           43

'తవ, శాంతిః, విలసతి, కౌరవాణాం, తు, కోపః, విలసతి. = నీకు శాంతి బలే బాగుంటుంది, కౌరవులకు మాత్రం కోపం బాగుంటుంది.

తవ, యవాగూః, భవతు, తేషామ్, స్వాదు, పాయసం,  భవతు = నీకు గంజి కావాలి, వాళ్ళకేమో తీయని పరమాన్నం కావాలి.

వః, వసతిః, అపి, వనే. తేషాం, తు, రాజ్య-సౌఖ్యాని = మీకు నివాసం కూడ అడవిలో ఉండాలి ! వాళ్ళకైతే రాజ్యసుఖాలు ఉండాలి!'

ఇతి,ఖలు, సంజయస్య, దౌత్యే,అపి, సారః = ఇదే గదా సంజయుడి రాయబారంలో సారం మాత్రం!

*ఛందస్సు : మాలిని .  లక్షణం:  న  న మ య య .  8 తర్వాత యతి.*

ఆయుష్యారోగ్య విత్తాని స్యు రస్మాక, మృణస్తవ,
ఇత్యాశీర్వచసా సామ్య మేతి దౌత్య మిదం ఖలు!           44

ఇదం, దౌత్యం = ఈ రాయబారం,

అస్మాకం, ఆయుష్య-ఆరోగ్య-విత్తాని, స్యుః, తవ, ఋణః = 'మాకు ఆయురారోగ్య సంపదలు కావాలి, మీకు అప్పులు కావాలి.'

ఇతి,ఆశీర్వచసా, సామ్యం, ఏతి,ఖలు= అనే ఆశీర్వచనానికి సాటి వస్తూ ఉందిగదా!

*ఛందస్సు : అనుష్టుప్పు.*

అహో! కిమమీ శూన్యహస్తాః  శుష్కప్రియాశ్చ!

అహో, కిం, అమీ, శూన్య-హస్తాః, శుష్క-ప్రియాః చ = ఆహా! ఏమిటో ఈ

వట్టిచేతులూ, ఇచ్ఛకాలూనూ!

న దదాత్యపి రాజ్య మర్ధ, మీష-
ద్భృతి మాత్రంచ న దాతు మిచ్ఛతీవ!
సుగుణో ధృతరాష్ట్రభూమిపాలః ,
క ఇవాస్య ప్రతిబోధనాయ దక్షః! 45

అర్ధం, రాజ్యం, న, దదాతి, అపి = సగం రాజ్యం ఇవ్వకపోయినా,
ఈషత్, భృతి-మాత్రం, చ, దాతుం, న, ఇచ్ఛతి, ఇవ = ఏదో తిండికి సరిపడ ఐనా ఇవ్వదలచుకొన్నట్లు లేడు.
ధృతరాష్ట్ర-భూమి-పాలః, సుగుణః = ధృతరాష్ట్రమహారాజు గుణవంతుడు.
అస్య, ప్రతిబోధనాయ,దక్షః, కః, ఇవ?= ఆయనకు తెలియచెప్పగలవాడుఎవడని?
*ఛందస్సు: వైతాళీయం లేక ఔపచ్ఛందసికం అనే ఉపజాతి(శిశులీల) .*
*లక్షణం: బేసి పాదాలు—స స జ గ గ ,సరి పాదాలు—స భ ర య.*

సర్వధాఽయం సందేశః , 'అహం తవ నయనే అంగులీం
నిధాస్యామి, తత్ప్రతి త్వం తవాంగులీం మమ వక్త్రే నిధేహి '
ఇతివదస్తి. ఏవం సత్యపి తవ మనో యుద్ధవిముఖ మేవ.
భవతు, తవ నిశ్చయం వ్యక్తీకురు.

సర్వధా, అయం, సందేశః,= అన్నిరకాలుగా గూడ, ఈ సంజయుడి సందేశం,
అహం, తవ, నేత్రే, అంగులీం, ధాస్యామి = 'నేను నీ కంట్లో వేలు పెడతాను...'
తత్-ప్రతి, త్వం, తవ, అంగులీమ్, మమ, వక్త్రే, నిధేహి, ఇతివత్, అస్తి = ' దానికి మారుగా నువ్వు నా నోట్లో వేలు పెట్టు.' అని అన్నట్లు ఉంది.
ఏవం, సతి, అపి, తవ మనః, యుద్ధ-విముఖం,ఏవ = ఇలా ఉన్నాగూడ, నీ మనస్సు యుద్ధానికి మొగ్గడం లేదు.
భవతు, తవ, నిశ్చయం, వ్యక్తీకురు = కానీ, నీ నిశ్చయం స్పష్టపరచు.

**ధర్మరాజః** కృష్ణ! త్వయోక్తం సర్వం సత్యమేవ. యద్యపి, బాహ్లీక
గాంగేయసోమదత్తకృపద్రోణాదీనాం సమక్షం పుత్రశతపరివృత
స్త్వయా బోధితశ్చేత్,పితృజ్యేష్ఠ స్సంధి మంగీకరిష్యతీతి మన్యే.
ప్రసీదతు భవాన్. దౌత్య మేతత్ బహుప్రయోజనం.పశ్య.

కృష్ణ, త్వయా, ఉక్తం, సర్వం, సత్యం, ఏవ, యద్యపి = కృష్ణా! నీవన్నదంతా నిజమే. ఐనప్పటికి,

**పుత్ర-శత-పరివృతః, పితృజ్యేష్ఠః = నూరుగురు కొడుకులతో కలిసి ఉన్న మా పెదనాన్న,**

**బాహ్లీక-గాంగేయ-సోమదత్త-కృప-ద్రోణ-ఆదీనాం,సమక్షం = బాహ్లీకుడు, భీష్ముడు, సోమదత్తుడు, కృపుడు, ద్రోణుడు- వీరందరి ఎదుట,**

**త్వయా, బోధితః, చేత్, సంధిం, అంగీకరిష్యతి, ఇతి, మన్యే = నీవు చెపితే గనుక, సంధికి ఒప్పుకొంటాడనుకుంటా.**

**భవాన్, ప్రసీదతు = నీవు దయచూపు**

***దయచేసి ఏమీ అనుకోవద్దు. అని అర్థం.***

**ఏతత్, దౌత్యం, బహు-ప్రయోజనం, పశ్య = ఈ దౌత్యం వల్ల చాలా లాభాలున్నాయి. చూడు.**

***(బాహ్లీకుడు, సోమదత్తుడు కురు వంశపు పెద్దలు. భీష్ముడి పెదతండ్రి బాహ్లీకుడు. అతడి కొడుకు సోమదత్తుడు. అతడి కొడుకు భూరిశ్రవస్సు . కృపుడు కురువంశపు రాజకుమారులకు బాల్యంలో ధనుర్విద్యా గురువు. తర్వాత ఆ పదవిని ద్రోణుడికి ఇచ్చాడు భీష్ముడు . ఈ పెద్దలందరూ యుద్ధంలో పాల్గొన్నారు, శత్రువులను బెంబేలెత్తించారు. )***

**సంధిస్తు తై రభిమతోఽథ న వా, హృదో న-**
**శ్శంకాపగచ్ఛతి, జనా వశగా భవేయుః ,**

నింద్యా భవంతి రిపవో, జనమాన్యతా తే,

కీర్తిశ్చ నో భువి, విదంతి నృపా మతిం నః 46

త్రైః, సంధిః, తు, అభిమతః, అథ, న,వా = వాళ్ళకు సంధి ఐతే ఇష్టం కానీ,కాకపోనీ.

నః, హృదః, శంకా, అపగచ్ఛతి = మన మనసులోని అనుమానం తీరిపోతుంది

జనాః, వశగాః, భవేయుః = , ప్రజలు మనకు అనుకూలురు ఔతారు.

రిపవః, నింద్యాః, భవంతి = శత్రువులు నిందపాలౌతారు.

తే,జన-మాన్యతా = నిన్ను జనం మెచ్చుకొంటారు( =నీకు జనం మెప్పు వస్తుంది.)

నః, భువి, కీర్తిః, చ. = మాకు లోకంలో కీర్తి వస్తుంది.

నృపాః, నః, మతిం, విందంతి = రాజులందరు, మా ఉద్దేశాన్ని అర్థం చేసుకొంటారు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

తస్మా దస్మా నేతదాపత్సముద్రం తారయితుం కర్ణధారో భవ.

తస్మాత్, అస్మాన్,ఏతత్-ఆపత్-సముద్రం, తారయితుం = అందువల్ల, మమ్ము ఈ ఆపత్సముద్రాన్ని దాటించటానికి,

కర్ణధారః, భవ = నీవే మాకు ఓడసరంగువుగా ఉండాలి .

సంధిం విధాయ కురు వా కురువంశ రక్షామ్,

తాన్ సానుగాన్ శమయ వా ఖల ధార్తరాష్ట్రాన్.

నిక్షిప్యతే భవతి కార్యయుగస్య భారో ,

లప్స్యామహే వయ మతో ధరణీం యశో వా . 47

సంధిం, విధాయ, కురు-వంశ-రక్షాం, కురు, వా = సంధి చేసి కురువంశాన్ని కాపాడనైనా కాపాడు.

స-అనుగాన్, తాన్, ఖల-ధార్తరాష్ట్రాన్, శమయ, వా = అనుచరులతోసహా ఆ పాడు కౌరవులను చంపించనైనా చంపించు.

భవతి, కార్య-యుగస్య, భారః, నిక్షిప్యతే = నీ మీద రెండు పనుల బరువు

పెడుతున్నాను.

అతః, వయం, ధరణీం, వా, యశః, వా, లప్స్యామహే = దీనివలన, మాకు రాజ్యమో కీర్తో రానీ !

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

సర్వధర్మస్వరూపస్య తవ, అస్మాదృశానా ముపదేశ
స్త్వనావశ్యక ఏవ. యద్యపి, శృణ్విదమ్.

సర్వ-ధర్మ-స్వరూపస్య, తవ = అఖిలధర్మస్వరూపుడవైన నీకు

అస్మాదృశానాం, ఉపదేశః తు, అనావశ్యకః, ఏవ = మాబోటి వాళ్ళ ఉపదేశం ఐతే అవసరం లేదు.

యది, అపి, ఇదం, శృణు. = ఐనా, ఇది విను.

**యది తే సంధి మీహంతే,**
**పంచాధికశతం వయమ్.**
**న చేత్ , తే శతమేవ స్యుః ,**
**వయం పంచైవ సోదరాః .** 48

తే, సంధిం, ఈహంతే, యది, వయం,పంచ-అధిక-శతం, సోదరాః = వాళ్ళు సంధిని కోరుకొంటే గనుక, మేము నూటైదుగురం సోదరులం.

న చేత్, తే, శతం, ఏవ, స్యుః, వయం, పంచ, ఏవ, సోదరాః = కాదంటే, వాళ్ళు నూరుగురేఅన్నదమ్ములు, మేము ఐదుగురమే అన్నదమ్ములం.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

కృష్ణః తథా సంఘటనమే వ దుర్ఘటమ్, సంఘటితమేవ చేత్
సర్వేషాం భద్ర మేవ నను !

తథా, సంఘటనం, ఏవ, దుర్ఘటం = అట్లా జరగటమే కష్టం గాని,

సంఘటితం,ఏవ, చేత్, సర్వేషాం, భద్రం, ఏవ,నను! =ే జరిగితే గనుక, అందరకూ

మంచిదే గదా!

యుష్మాకం తై స్సంధి మిచ్ఛంతి సర్వే,
దుష్టాస్తే న త్వాదృశా ధార్తరాష్ట్రాః ,
గత్వా వాక్యాత్ తే, దురుల్లంఘనీయాత్ ,
తత్రైతాం తే క్షాంతి మావిష్కరిష్యే. 49

సర్వే, యుష్మాకం, తైః, సంధిం, ఇచ్ఛంతి = అందరూ మీకు వాళ్ళతో సంధినే కోరుతున్నారు.

తే, ధార్తరాష్ట్రాః, త్వాదృశాః, న. దుష్టాః = ఆ కౌరవులు నీలాటి వాళ్ళు కారు. దుర్మార్గులు.

దురుల్లంఘనీయాత్, తే, వాక్యాత్, గత్వా = కాదనగూడని నీ మాట మేరకు నేను పోయి,

తత్ర, తే, ఏతాం, క్షాంతిం, ఆవిష్కరిష్యే = అక్కడ నీ ఈ క్షమాగుణాన్ని అందరికీ వెల్లడిచేస్తాను.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

**ధర్మరాజః** (ఆలోచ్య) పాపాత్మనాం ధార్తరాష్ట్రాణాం సకాశం భవాదృశ
మేకాకినం ప్రేషయితుం న క్షేమావహమితి శంకే.
త్రిలోకాధిపత్య మపి పాణ్డవానాం న తవ క్షేమేణ సమం నను!

(ఆలోచ్య = ఆలోచించుకొని)

పాప-ఆత్మనాం, ధార్తరాష్ట్రాణాం, సకాశం భవాదృశం, ఏకాకినం, ప్రేషయితుం= పాపులైన కౌరవుల దగ్గరకు నీలాటివాడిని ఒంటరిగా పంపటం

క్షేమ-ఆవహం, న, ఇతి, శంకే = క్షేమం కాదని సందేహిస్తున్నాను.

త్రిలోక-ఆధిపత్యం, అపి, పాండవానాం, తవ, క్షేమేణ, న, సమం, నను! =

మూడులోకాలనూ ఏలటమైనా సరే, మాకు నీ క్షేమంతో సమానం కాదు గదా!

కృష్ణః (విహస్య) మహారాజ! కదాపి మా చింతయైవమ్.

తే కౌరవా అన్య మహీధవాశ్చ,

చ్ఛాయాం మమ ప్రాప్తు మపీశతే కిం?

ప్రజ్వాల్య మత్క్రోధ మహోగ్రవహ్నిం,

కే నామ గచ్ఛంతి సుఖం సజీవాః 50

(విహస్య = పెద్దగా నవ్వి )

మహారాజ!, ఏవం, కదా, అపి, మా, చింతయ = మహారాజా! అలా ఎప్పుడూ అనుకోకు.

తే, కౌరవాః, అన్య-మహీధవాః చ, మమ, ఛాయాం, అపి, ప్రాప్తుం, ఈశతే,కిం?= ఆ కౌరవులూ, ఇతరరాజులూ కలిసి నా నీడనైనా తొక్కగలరా?

మత్-క్రోధ-మహా-ఉగ్ర-వహ్నిమ్, ప్రజ్వాల్య ్= నా కోపం అనే మహాగ్నిని రగులుకొలిపి,

కే నామ, స-జీవాః, సుఖం, గచ్ఛంతి? = ఎవరు మాత్రం బతికి సుఖంగా పోగలరు?

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .*

సుయోధనో దుష్టజనానురోధనో

న న్యాయ్యమార్గానుగతః ఖలః ఖలు!

సంధిః కథం వాస్త్వితి సంశయాద్వృతే

న కాపి శంకా హృది వర్తతే మమ 51

(సుయోధనః, దుష్ట-జన-అనురోధనః = దుర్యోధనుడు దుర్మార్గులు చెప్పినట్లు వినేవాడు.

న్యాయ్య-మార్గ-అనుగతః న, ఖలః, ఖలు!= ధర్మమార్గంలో పోడు. చెడ్డవాడుగదా!

సంధిః, కథం, అస్తు, వా, ఇతి సంశయాత్, ఋతే= సంధి ఎట్లా ఔతుందా అనే అనుమానం తప్ప,

మమ, హృది, కా, అపి, శంకా, న వర్తతే= నా మనసులో ఏ జంకూ లేదు.

*ఛందస్సు : ఉపజాతి . లక్షణం: 1, 4 పాదాలు వంశస్థం – జ త జ ర , 2, 3 పాదాలు ఇంద్రవంశం – త త జ ర .*

**ధర్మరాజః** కస్మాదపి తవ భయస్య నైవావకాశ ఇతి సత్య మపి,
దూతేఽపి త్వయి తే నికృష్టచరితా దౌష్ట్యం కరిష్యంతి చేత్,
కర్తవ్యో యది వా భవిష్యతి తదా తద్రోధ యత్నస్తవ,
సాహాయ్యాయ నయస్వ సాత్యకి మితః స్సాకం త్వయా,తత్ర తే
సాహ్యం స్యాత్ కృతవర్మణో యదువిభో స్తత్పక్షగస్యాపి చ 52

(తవ, కస్మాత్, అపి, భయస్య, అవకాశః, న ఏవ, ఇతి సత్యం, అపి = నీకు ఎవ్వడివల్లా భయమే ఉండని మాట నిజమే ఐనా,

దూతే, అపి, త్వయి, తే, నికృష్ట-చరితాః, దౌష్ట్యం, కరిష్యంతి చేత్ = దూతవైన నీపట్లగూడా ఆ పాపాత్ములు ఏమైన పాపపు పని చేయబోతే గనుక,

తదా, తవ, తత్-రోధ-యత్నః, కర్తవ్యః, భవిష్యతి యది వా= అప్పుడు నీకు వాళ్ళను వారించే ప్రయత్నం చేయవలసి రావచ్చునేమో!

సాహాయ్యాయ, ఇతః, త్వయా, సాకం, సాత్యకిం, నయస్వ = సహాయంగా ఉండటానికి ఇక్కడినుండి నీతోపాటు సాత్యకిని తీసుకొని పో.

తత్ర, తత్-పక్షగస్యాపి, యదు-విభోః, కృతవర్మణః,తే,సాహ్యం,స్యాత్= అక్కడ, వాళ్ళ పక్షంలో ఉన్నాగూడ, యాదవవీరుడుగాబట్టి కృతవర్మ సాయం నీకు ఉంటుంది.

*యాదవులలో సత్యకుడు అనేవాడి కొడుకు యుయుధానుడు. ఇతనినే సాత్యకి అంటారు. ఇతడు అర్జునుడి శిష్యుడు. యుద్ధంలో పాండవులవైపు ఉన్నాడు.*

*కృతవర్మ యాదవులలో భోజులు అనే వర్గానికి చెందినవాడు. ఇతడు దుర్యోధనుడి వైపు ఉన్నాడు. భారతయుద్ధంలో చావకుండా మిగిలిన వాళ్ళలో వీళ్ళిద్దరూ ఉన్నారు . కాని, ముప్పది ఆరేళ్ళ తర్వాత, ఒక ఉత్సవంలో, చిన్న తగాదా వల్ల కోపంతో సాత్యకి కృతవర్మను నరికేసాడు.)*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**భీమః** (సామర్షమ్) అథ తావత్ కేన పణేన సంధిః ?

**(స-అమర్షమ్ = కోపంతో)**

**అథ, తావత్, సంధిః, కేన, పణేన ? = ఇంతకు సంధి ఏ కట్టుబాట్లతో?**

**ద్రౌపదీ.** (సోత్ప్రాసమ్) పంచభిర్గ్రామైః కిల!

**(స- ఉత్ప్రాసం=ఎకసక్కెముగా )**

**పంచభిః, గ్రామైః, కిల! = ఐదూళ్ళతో నట!**

*(మూల సంస్కృతభారతం ప్రకారం అవిస్థలం, వృకస్థలం, మాకంది, వారణావతం అనే వాటితో పాటు ఇంకొక ఊరిని కలిపి ఐదూళ్ళను ఇమ్మని అడిగినట్లు ఉంది. )*

**భీమః** (ఆత్మగతమ్) అహో! కాలవైపరీత్యమ్!

సర్వే యైః కరదీకృతా నృపతయ స్తేభ్యో యథాఽల్పాం భృతిం
గ్రామాన్ యచ్ఛతి పంచ కశ్చన లఘుః పాణ్డోః సుతేభ్యోపి నః,
నాయం క్షత్రియ వీరజీవనవిధి ర్దైన్యస్య కాష్ఠా పరా ,
కిం కుర్యా మిహ మంత్రరుద్ధభుజగోహం భ్రాతృవాగ్యంత్రితః!53

*(ఆత్మగతమ్ = తనలో)*

**అహో!, కాల-వైపరీత్యం = ఆహా! కాలం ఎంత ఎదురుతిరిగింది?**

**యైః, సర్వే, నృపతయః, కరదీకృతాః, తేభ్యః, పాండోః, సుతేభ్యః, నః, అపి = అందరు రాజులచేత కప్పాలు గట్టించుకొన్న పాండవులకు మాకు గూడ,**

అల్పాం, భృతిం, యథా, కః, చ,న, లఘుః, పంచ, గ్రామాస్, యచ్ఛతి = ఏదో భరణం ఇచ్చినట్లు ఎవడో అల్పుడు ఐదు ఊళ్ళను ఇస్తున్నాడు!

అయం, క్షత్రియ-వీర-జీవన-విధిః, న. దైన్యస్య, పరా, కాష్ఠా = ఇది వీరక్షత్రియులకు తగిన బతుకు గాదు. దైన్యానికి పరకాష్ఠ.

భ్రాతృ-వాక్-యంత్రితః, అహం, మంత్ర-రుద్ధ-భుజగః = అన్నగారి మాటకు లోబడ్డ నేను, మంత్రానికి కట్టుబడ్డపాములాగా ఐనాను.

ఇహ, కిం, కుర్యాం? = ఈ విషయంలో నేను ఏమి చేసేది?

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

(వివశః , సక్రోధమ్, ప్రకాశమ్) రే! దుష్టాః! ధార్తరాష్ట్రాః!
కృష్ణో గచ్ఛతు నామ, ప్రేషయతు వా ధర్మాత్మజస్సంధయే,
సంధిం వాంఛథ నామ యూయమపివా,సంత్యజ్య యుద్ధోద్యమం
సర్వోర్వీపతినాశవారణఫలం దౌత్యం పర వర్తతాం,
మృత్యుం వో గదయా కదాచిదనయా ప్రాభంజని ర్ధాస్యతి. 54

(వి-వశః, స-క్రోధం = ఒళ్ళుమరచి, కోపంతో )

( రే, దుష్టాః, ధార్తరాష్ట్రాః = ఒరే దుష్టకౌరవులారా!

ధర్మాత్మజః, సంధయే, ప్రేషయతు వా. కృష్ణః, గచ్ఛతు, వా = సంధి కోసం ధర్మరాజు పంపితే పంపనీ, కృష్ణుడు పోతే పోనీ.

యుద్ధ-ఉద్యమం, సంత్యజ్య, యూయం, అపి వా, సంధిం, వాంఛథ,నామ!= యుద్ధ ప్రయత్నం మాని మీరు కూడా సంధినే కావాలనుకొన్న సరే,

సర్వ-ఉర్వీ-పతి-నాశ-వారణ-ఫలం, పరం, దౌత్యం,వర్తతాం = రాజులందరిచావు తప్పించే ఫలితంతో మాత్రమే ఈ రాయబారం జరిగేది!

అనయా, గదయా, కదాచిత్, వః, మృత్యుం, ప్రాభంజనిః, ధాస్యతి = ఈ గదతో మీ

చావు మాత్రం ఎప్పటికైనా భీముడు విధిస్తాడు.

*ప్రభంజనుడు అంటే వాయువు. వాయువు కొడుకు ప్రాభంజని, భీముడు.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ద్రౌపదీ.** కిమకాలకోపో௨యం పార్థమధ్యమస్య, సభాయాం పరైః
పరామృష్టాం మాం దృష్ట్వా ప్యనాథా మివ కృతవతః!
ఏవమేవ, అసమర్థానాం నిష్పౌరుషాణాం చ, పరోక్ష ఏవ
సమధికాః ప్రగల్భాలాపా జాయంతే!

**సభాయాం, పరైః, పరామృష్టాం, మాం,దృష్ట్వా, అపి = సభలో శత్రువులు అవమానించిన నన్ను చూసి కూడ,**

**అనాథాం, ఇవ, కృతవతః, పార్థ-మధ్యమస్య= అనాథను లాగ చేసిన భీమునికి,**

**అయం, అకాల-కోపః, కిం! = ఈ అకాలకోపం ఏమిటో!**

**ఏవం, ఏవ. నిష్పౌరుషాణాం,అసమర్థానాం = ఇంతే. పౌరుషం లేని అసమర్థులకు పరోక్షే, ఏవ, సమధికాః, ప్రగల్భ-ఆలాపాః, జాయంతే = చాటునసే కోతలు ఎక్కువ ఔతూ ఉంటాయి.**

*సాధారణంగా పాండవమధ్యముడు, పార్థమధ్యముడు అనే మాటలు అర్జునుడికి వాడతారు. ఐదుగురిలో మూడవవాడు/మధ్యవాడు కాబట్టి. కాని, మధ్యముడు / పార్థమధ్యముడు అనే పేరు భీముడికి కూడ వాడతారు. పృథ అంటే కుంతి కొడుకులు ముగ్గురిలో మధ్యవాడు అనే అర్థంలో.* తెలుగు భారతంలో నన్నయ, సంస్కృతనాటకాలలో భాసుడు, *అలా మధ్యముడు అనే వాడారు. )*

**భీమః** **(దృష్ట్వా)** కిం నామ? న సంతి తే ௨త్ర? ద్రుపదపుత్రి!
కోపాంధకారా దదృష్ట్వైవ మవదమ్. **(నిశ్శ్వస్య)** దేవి! సత్యం!
వయ మసమర్థా ఏవ.

(దృష్ట్వా = చూసి )

**కిం, నామ! తే, అత్ర, సంతి, న? = ఏమిటి? వాళ్ళు ఇక్కడ లేరా!**

**కోప-అంధకారాత్, అదృష్ట్వా,ఏవం,అవదం = కోపంతో కన్నుగానక అలా అన్నాను.**

*(ద్రౌపది పాంచాలరాజు ద్రుపదుడి కూతురు. ఆమె పేరు కృష్ణ . కానీ ద్రౌపది అని బాగా వాడుక.)*

**(నిఃశ్వస్య = నిట్టూర్చి )**

**దేవి, సత్యం, వయం, అసమర్థాః, ఏవ = దేవీ! నిజం ! మేం అసమర్థులమే.)**

**కృష్టా మేకేన కేశై ర్ని ఖిలనృపతిభిః ప్రేక్ష్యమాణాం వయం త్వాం,**
**కిం నాపశ్యామ తూష్ణీం కురుసదసి తదా ఉఽకృష్యమాణాంబరాం చ?**
**అస్మన్ని ష్పౌరుషత్వం ప్రకటయతి తదే, వాధునా కర్ణశూలైః**
**నానాధిక్షేపవాక్యైః కి ? మసమయవిదః పాణ్డవా వాక్యశూరాః 55**

**(తదా, కురు-సదసి, అఖిల-నృపతిభిః, ప్రేక్ష్యమాణాం, త్వాం, ఏకేన = అప్పుడు కురుసభలో, రాజులందరు చూస్తూ ఉండగా, నిన్నొకడు,**

**కేశైః, కృష్టాం, కృష్యమాణ-అంబరాం, చ, వయం, తూష్ణీం, అపశ్యం, కిం, న? = జుట్టుపట్టుకొని ఈడ్చినా, చీర లాగినా కూడా మేము ఊరక చూస్తూ ఉండ లేదా ?**

**తత్, ఏవ, అస్మత్-నిష్పౌరుషత్వం, ప్రకటయతి = అదే మా పౌరుషహీనతను చాటుతున్నది.**

**అధునా, కర్ణ-శూలైః, నానా- అధిక్షేప-వాక్యైః, కిం? = ఇప్పుడు చెవులకు ములుకుల వంటి పెక్కు ఎత్తిపొడుపులతో ఏం పని?**

**పాండవాః, అ-సమయ-విదః, వాక్య-శూరాః = పాండవులు అదను తెలియని వాళ్ళు, కోతలరాయుళ్ళు.**

*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ధర్మరాజః** శాంతిం వహతమ్, క్షత్రియ దంపతి! భవితవ్య మవశ్యం

భవతి.

క్షత్రియ-దంపతి!, శాంతిం, వహతం, భవితవ్యం, అవశ్యం, భవతి = క్షత్రియ దంపతులారా! శాంతించండి. కానున్నది కాకమానదు.

**భీమః** కః కాలః శాంతో భూత్వా! (గదా దూరేణ క్షిపతి.)

శాంతః, భూత్వా, కః, కాలః = శాంతుడనై ఎంత కాలమైంది!

( గదాం, దూరేణ, క్షిపతి = గదను దూరంగా విసురుతాడు.)

*( ఆంతరంగికమందిరంలో చర్చలు జరుపుతున్నప్పుడు భీముడి దగ్గర గద ఎందుకు ఉంటుంది? రంజనకోసం కల్పించబోయే ముందరి సన్నివేశానికి అనువుగా కవులు ఈ విధంగా వ్రాసి ఉంటారు.)*

**కృష్ణః** ఆర్య! ధర్మతనూజ! సంజయస్య వాక్యాన్యశృణవమ్. తవ నిశ్చయం , అశృణవమ్. అథ గత్వా త్వదభిమతం సాధయితుం యతిష్యే. కిం తు-

సంజయస్య, వాక్యాని, అశృణవం, తవ, నిశ్చయం, అశృణవం = సంజయుడి మాటలూ విన్నాను, నీ నిశ్చయమూ విన్నాను.

అథ, గత్వా, త్వత్-అభిమతం, సాధయితుం, యతిష్యే. కిం, తు = ఇక పోయి, నీ కోరినపని సాధించటానికి ప్రయత్నిస్తా. కానీ,

ఆర్యేతరాశ్చ కృపణా ఇతి ధార్తరాష్ట్రాన్
జానా, స్యనిశ్చిత ఫలం చ మదీయ దౌత్యమ్.
భ్రాంతా మతిస్తవ తథాపి, పరమ్ కృపాళో-
ర్భ్రాంతో యథా భవతి కర్దమమగ్న దంతీ. 56

(ధార్తరాష్ట్రాన్, ఆర్య-తరాః, కృపణాః, చ, ఇతి, జానాసి= అమర్యాదులగాను, క్రూరులగాను, నీవు కౌరవులను ఎరుగుదువు.

మదీయ-దౌత్యం, అ-నిశ్చిత-ఫలం,చ, జానాసి = నా రాయబారంవలన ప్రయోజనం

అనిశ్చితమే అనీ నీకు తెలుసు.

తథా, అపి, పరం, కృపాళోః, తవ, మతిః = ఐనా, దయాళువవైన నీ మనసు,

కర్దమ-మగ్న-దంతీ, భ్రాంతః,యథా, భ్రాంతా,= బురదలో చిక్కుకొన్న ఏనుగు గజిబిజి పడ్డట్లు గజిబిజి పడుతున్నది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

లబ్ధ్వా ద్యూతే కపటవిజయం త్వయ్యమాయిన్యనర్థమ్,
కృత్వౌద్ధత్యా త్సదసి సమదా భ్రాతృదారేష్వకార్యమ్,
కర్తారో వో విపినవసతే స్తత్ర చ క్లేశయంతో
యే దాయాదా స్తవ హి దయసే తే, ష్వకోపీ కియా న్స్వం! 57

యే, తవ, దాయాదాః = ఏ నీ దాయాదులు,

అమాయిని, త్వయి, న-అర్థం, ద్యూతే, కపట-విజయం, లబ్ధ్వా = అమాయికుడవైన నీమీద తగని రీతిలో, జూదంలో దొంగ గెలుపు గెలిచి,

సమదాః, ఔద్ధత్యాత్, సదసి, భ్రాతృ-దారేషు, అకార్యం, కృత్వా = పొగరెక్కి, మిడిసిపాటుతో, సభలో అన్నభార్యకు చేయరానిపని చేసి,

వః, విపిన-వసతిం, కర్తారః = మీకు వనవాసం పట్టించినవాళ్ళో,

తత్ర, చ, క్లేశయంతః, హి= అక్కడ కూడ ఇబ్బందులు పెట్టేవాళ్ళో,

తేషు, దయసే = వాళ్ళమీద జాలిపడతావే!

కియాన్, అ-కోపీ, త్వమ్! = ఎంత శాంతుడవయ్యా!

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు*

విక్రమరహితానాం రాజ్ఞా మాపదో భవంతీతిచ, ఆపన్నా
అదృష్టదూరా ఇతిచ, అదృష్టహీనా దుష్ప్రాపభాగ్యా ఇతిచ
వృద్ధ నీతి వాక్యాన్యపి స్మర.

విక్రమ-రహితానామ్, రాజ్ఞామ్, ఆపదః, భవంతి, ఇతి, చ = పరాక్రమం లేని

రాజులకు ఆపదలు మూడుతాయనీ,

ఆపన్నాః, అదృష్ట-దూరాః, ఇతి, చ = ఆపదలలో ఉన్న వాళ్ళకు అదృష్టం పట్టదనీ,

అదృష్ట-హీనాః దుష్ప్రాప-భాగ్యాః, ఇతి, చ = అదృష్టం లేని వాళ్ళకు సంపదలు దుర్లభాలనీ,

వృద్ధ-నీతి-వాక్యాని, అపి, స్మర = చెప్పే పెద్దల నీతివాక్యాలైనా తలుచుకో.)

దుష్టాన్ రిపూ న్తా నవధీర్య ధీర!
కృతప్రయత్నో భవ సంగరాయ.
మత్తేభమేదో గ్రహణైక కాంక్షీ
కణ్ఠీరవో నాత్తి తృణం కదాపి 58

ధీర!, తాన్, దుష్టాన్, రిపూన్, అవధీర్య, సంగరాయ, కృత-ప్రయత్నః, భవ = ధైర్య శాలీ! ఆ పాడు శత్రువులను పట్టించుకోక, యుద్ధానికి ప్రయత్నాలు చేసుకో.

మత్త-ఇభ-మేదః-గ్రహణ-ఏక-కాంక్షీ, కణ్ఠీరవః = మదగజపు కొవ్వునుమాత్రమే తినగోరే సింహం,

కదా, అపి, తృణం, న అత్తి = ఎప్పుటికీ గడ్డి మేయదు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర - త త జ గ గ , 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

మానీ శక్తః పరాధృష్యో;
నిస్తేజాః పరిభూయతే;
స్పృష్టుం బిభ్యద్భి రగ్నిం తు,
భస్మాక్రాంతం పదా జనైః. 59

**మానీ, శక్తః, పర-అధృష్యః = అభిమానవంతుడూ సమర్థుడూ ఐనవాడు ఇతరులకు బెదిరించరానివాడుగా ఉంటాడు.**

**నిస్తేజాః, పరిభూయతే = నిస్తేజంగా ఉన్నవాడూ పరాభవం పాలౌతాడు. ఎలాగంటే,**

**అగ్నిం, స్ప్రష్టుమ్, చ, బిభ్యద్భిః, జనైః = నిప్పునేమో తాకటానికి కూడా భయపడే జనులచేత,**

**భస్మ, పదా, ఆక్రాంతం = బూడిద, కాలితో తొక్కబడుతుంది. .**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**ధర్మరాజః** కృష్ణ! శత్రవస్తు బలసంపన్నాః. నాస్మాకం తర్హి తాదృగ్బల సంపత్తిః. జేష్యామో వా న వేతి సందిగ్ధతాయాః, రణజయ సుఖం వైకల్పికమ్.తస్మాత్, నిశ్చితసుఖం సంధి మేవ వయ మర్హామః .

**(కృష్ణ!, శత్రవః, తు, బల-సంపన్నాః = శత్రువులా, బలవంతులు,**

**అస్మాకం, తర్హి, తాదృక్-బల-సంపత్తిః, న = మనకా, అంత బలసంపద లేదు.**

**జేష్యామః, వా, న, వా, ఇతి, సందిగ్ధతాయాః = గెలుస్తామో లేదో అనేది సందేహం గాబట్టి,**

**రణ-జయ-సుఖం, వైకల్పికం = యుద్ధంలో గెలుపు ద్వారా సుఖించటం అనేది జరగవచ్చు, జరగక పోవచ్చు.**

**తస్మాత్, నిశ్చిత-సుఖం, సంధిం, ఏవ, వయం, అర్హామః = కాబట్టి, నిశ్చయంగా సుఖాన్ని ఇచ్చేది గనుక, సంధే మనకు తగినది.**

**కృష్ణః** యుధిష్ఠిర! తవ చ తవ సోదరాణాం చ ప్రతాపా నవిజ్ఞాయైవం వదసీవ.

**చత్వార స్తవసహజా స్త్రినేత్రతుల్యాః ,**
**రుష్టా న్సాన్ క ఇవ రుణద్ధి యుద్ధరంగే?**

శత్రుస్త్రీనయనజదుఃఖబాష్పధారా-

సంపాతై శ్శమయ భవత్పరాభవాగ్నిమ్. 60

యుధిష్ఠిర! = ధర్మజా!

తవ చ, తవ, సోదరాణాంచ, ప్రతాపాన్, అ-విజ్ఞాయ, ఏవమ్, వదసి, ఇవ = , నీ ప్రతాపమూ, నీ సోదరుల ప్రతాపమూ తెలియక ఇట్లా మాట్లాడుతున్నట్లున్నావు.

తవ, సహజాః, చత్వారః, త్రి-నేత్ర-తుల్యాః = నీ తమ్ములు నలుగురూ శివుడంతటి వాళ్ళు.

తాన్, రుష్టాన్, యుద్ధ-రంగే, కః, ఇవ, రుణద్ధి? = వాళ్ళకే కోపం వస్తే, యుద్ధం లో వాళ్ళను అడ్డగించగలవాడెవడని?

భవత్-పరాభవ-అగ్నిం = నీ పరాభవాగ్నిని,

శత్రు-స్త్రీ-నయనజ-బాష్ప-ధారా-సంపాతైః, శమయ = శత్రుభార్యల కన్నీటి ధారలతో చల్లార్చు.

*ఛందస్సు : ప్రహర్షిణి . లక్షణం : మ న జ ర గ . 3 తర్వాత యతి.*

సర్వమేతత్ భవితవ్యానుకూలోపదేశవాక్యమేవ, న పున స్తవ వాంఛాయాః అన్యథాకరణమ్. యద్యపి,

ఏతత్, సర్వం, భవితవ్య-అనుకూల-ఉపదేశ-వాక్యం, ఏవ = ఇదంతా భవిష్యత్తుకు తగ్గ ఉపదేశమే తప్ప,

తవ వాంఛాయాః, అన్యధాకరణం, న, పునః = నీ ఆలోచనకు భిన్నంగా పోవడం కాదు సుమా!

గంతవ్యం మమ సర్వధా కరిపురం, కావాపి సంధేః కథా,

సన్నాహం ద్విషతాం, బలాదికమపి ద్రష్టుం తతః శక్యతే,

తత్రత్యా గురవో వచాంసి భవతాం శ్రోష్యంతి, తేషామపి;

జ్ఞాత్వా తత్ప్రతివాక్యమస్య, భవతాం శంకా చ నిర్మూల్యతే. 61

సర్వధా,మమ, కరిపురం, గంతవ్యం =ఎలాగైనా, నేను హస్తినాపురం పో వలసిందే.

సంధేః, కథా, కా, వా, అపి = సంధి విషయం ఏమైనా,

తతః, ద్విషతాం, సన్నాహమ్, బల-ఆదికం, అపి, ద్రష్టుం, శక్యతే = దానితో,

శత్రువుల సన్నాహాన్ని, బలసంపత్తి మొదలైనదానిని, చూడడానికి వీలౌతుంది.

తత్రత్యః, గురవః, భవతాం, వచాంసి, తేషాం, వచాంసి, అపి, శ్రోష్యంతి = అక్కడున్న

పెద్దలు, మీ మాటలనూ, కౌరవుల మాటలనూ గూడ వింటారు.

అస్య, తత్-ప్రతి-వాక్యం, జ్ఞాత్వా , భవతాం, శంకా, చ, నిర్మూల్యతే = దీనికి వాళ్ళ

సమాధానం ఏమిటో తెలుసుకొని, మీ మనసులో ఉన్న అనుమానమూ

సమూలంగా తొలగిపోతుంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

భీమః (ఉచ్చైః ) నను భోః! యాదవముఖ్య! పాణ్డవదూత!
యుద్ధం యుద్ధమితి ప్రజల్ప్య కురు మా కస్యాపి యుద్ధాదరం,
తత్రస్థేషు వదత్సు కింకిమపివా, క్రుద్ధో న భూయా వృథా.
సంధిం సాధయ, తద్విధేహి యతతే యత్ప్రాప్తయే ధర్మజః,
తస్యైవేప్సిత మస్మదీప్సిత మపి, క్షేమం చ తస్యైవ నః 62

( ఉచ్చైః = బిగ్గరగా)

నను, భోః! యాదవ-ముఖ్యః, పాండవ-దూత! = ఏమోయ్! యాదవముఖ్యా!

పాండవ దూతా!

యుద్ధం, యుద్ధం, ఇతి, ప్రజల్ప్య, కస్య, అపి, యుద్ధ-ఆదరం, మా, కురు= యుద్ధం,

యుద్ధం అంటూ మాటమాటకూవదరి, ఎవ్వడికీ యుద్ధాసక్తి పుట్టించకు.

తత్రస్థేషు,కిం, కిం, అపి, వదత్సు, వా, వృథా, క్రుద్ధః, న, భూయాః = అక్కడున్న

వాళ్ళు ఎవరు ఏమేమి అన్నా సరే, అనవసరంగా కోప పడవద్దు.

సంధిం, సాధయ = సంధి కుదుర్చుకో.

ధర్మజః, యత్-ప్రాప్తయే, యతతే , తత్, విధేహి = ధర్మరాజు దేని కోసం చూస్తున్నాడో, అది చేయి.

తస్య, ఈప్సితం, ఏవ, అస్మత్-ఈప్సితం, అపి, తస్య, క్షేమం, ఏవ, నః, క్షేమం = ఆయన కోరికే మాకోరికా, ఆయన క్షేమమే మా క్షేమమునూ.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

ఆబాల్యపాణ్డవద్వేషీ, తాతలాలితః , క్రూరపరాక్రమో,
దురుద్యోగో,దుర్మానీచ స నీచ సుయోధనో మర్తుమ
ప్యంగీకరోతి నతు సంధయేఽస్మాభిః. నాజ్ఞాతం తస్య నైజం తే.

ఆబాల్య-పాండవ-ద్వేషీ, తాత-లాలితః = బాల్యంనుండీ మమ్ము ద్వేషించేవాడు, తండ్రి గారాబం మరిగినవాడు,

క్రూర-పరాక్రమః, దురుద్యోగః, దుర్మానీ, చ = క్రూరబలం గలవాడూ, పాడుపనులకు మొగ్గేవాడూ, దురభిమాని కూడఐన,

సః, నీచ-సుయోధనః = ఆ నీచదుర్యోధనుడు,

మర్తుం, అపి, అంగీకరోతి, అస్మాభిః, సంధయే, న,తు, అంగీకరోతి = చావటానికైనా ఒప్పుకొంటాడు గాని, మాతో సంధికి మాత్రం ఒప్పుకోడు.

తస్య, నైజం, తే, న, అ-జ్ఞాతమ్ = వాడి స్వభావం నీకు తెలియనిది కాదు.

**కులే కులే నాశయితుం స్వకం కులం**
**క్షుద్రా అజాయంత నృపబ్రువాః పురా.**
**అమీ ప్రభూతా ధృతరాష్ట్రసూనవో**
**వినాశనార్థం భరతాన్వయేధునా.** 63

పురా, కులే కులే, స్వకం, కులం, నాశయితుం = పూర్వం, ప్రతి కులంలో తమ

**కులాన్ని నాశనంచేయటానికి,**

**నృప-బ్రువాః, క్షుద్రాః, అజాయంత = రాజాధములు పుట్టారు.**

**అధునా, భరత-అన్వయే = ఈనాడు, మా భరతకులంలో,**

**వినాశన-అర్థం, అమీ, ధృతరాష్ట్ర-సూనవః, ప్రభూతాః = దానిని నాశనం చేయటానికి, ఈ ధృతరాష్ట్రుడి కొడుకులు పుట్టారు.**

***మూలభారతంలో ఇక్కడ భీముడు దాదాపు ఇరవై మంది వంశనాశకులైన రాజులను వాళ్ళ వంశాలతో సహా ఏకరువు పెట్టాడు.***

**ఛందస్సు : ఉపజాతి . లక్షణం: 1, 3, 4 పాదాలు వంశస్థం – జ త జ ర ,**

**2 వ పాదం ఇంద్రవంశం- త త జ ర.**

తత్ కథంచి త్క్రైశ్చిత్ప్రయత్నై రపి చతురుపాయానామ్
చతుర్థేన వినా అన్యై స్తం సంధయే అంగీకారయ.

**తత్, కథం చిత్, కైః, చిత్, ప్రయత్నైః, అపి = అందుకని, ఎలాగైనా, ఏప్రయత్నాలు చేసి ఐనా సరే,**

**చతుః-ఉపాయానాం, చతుర్థేన, వినా,అన్యైః = నాలుగు మార్గాలలో నాలుగవది (దండోపాయం) తప్ప, మిగిలినవాటిని ఉపయోగించి**

**తం, సంధయే, అంగీకారయ = వాడిని సంధికి ఒప్పించు.**

***(రాజనీతి ఉపాయాలు నాలుగు . సామము, భేదము, దానము, దండము. శత్రువుమీదికి దాడికి వెళ్ళడం దండోపాయం. వివరాలు శుక్రనీతి, అర్థశాస్త్రం లాంటి గ్రంథాలలో.)***

**కృష్ణః** (విహస్య) కిం భీమసేన ఏవ భాషతే ఏవం?
**సుప్తో ఽసి కిం? కింను భయార్తచేతాః ?**
**కిం వా ఽద్య న ప్రోక్తన భీమసేనః ?**
**ప్రశాంతతా త్వయ్యధునైవ దృష్టా**

దృష్టాపురా నైవ న వా శ్రుతా యా. 64

(విహస్య = నవ్వి )

భీమసేన, ఏవ, కిం, ఏవం, భాషతే? = భీముడేనా ఇట్లా మాట్లాడేది?

సుప్తః, అసి కిం?, భయ-ఆర్త-చేతాః, అసి కిం ను? = నిద్ర పోతున్నావా? భయంతో మనసేమైనా బెంబేలుపడి పోయిందా?

అద్య, ప్రాక్తన-భీమసేనః, కిం, న, వా ? = లేదా, ఇప్పుడు నీవు మునుపటి భీమసేనుడవు కావా?

పురా,యా,శాంతతా,త్వయి,న, దృష్టా,న, శ్రుతా, వా, అధునా,ఏవ,దృష్టా= ఇంతకు ముందు నీలో కనిగాని వినిగాని ఎరుగని శాంతత ఈ నాడే కనబడుతుంది!

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

ఊరూ ప్రభేత్స్యామి సుయోధనస్య,
పాస్యామి దుశ్శాసనశోణితం చ,
ఇతి ప్రతిజ్ఞాయ తదా ప్రగల్భః
కిం మృష్టభోజి న్నధునా బిభేషి? 65

సుయోధనస్య, ఊరూ, ప్రభేత్స్యామి =దుర్యోధనుడి తొడలు విరుగ కొడతాను, దుశ్శాసన-శోణితం, పాస్యామి, ఇతి = దుశ్శాసనుడి రక్తం త్రాగుతాను, అని తదా, ప్రగల్భః, ప్రతిజ్ఞాయ = అప్పుడు ఎచ్చులకు ప్రతిజ్ఞలు చేసి, అధునా, బిభేషి కిం, మృష్టభోజిన్! = ఇప్పుడు భయపడుతున్నావా ఏమిటి, భోజనప్రియా! *(ఎన్నో పేర్లుండగా, ఈ మృష్టభోజి - బాగామెక్కేవాడు - అని కొత్త మాట అనడం, భీముణ్ణి బాగా ఉడికించాలని.)*

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3 వ పాదం*

*ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .)*

**ద్రౌపదీ.** భగినీవత్సల! శతం భాషితుమ్ సుకరమ్, కింతు, ఏకమ్ నిర్వర్తయితుమ్ దుష్కరమ్ నను!

**భగినీ-వత్సల!, శతం, భాషితుం, సుకరం= అన్నా! నూరు మాట్లాడడం సులభం, ఏకం, నిర్వర్తయితుం, దుష్కరం, నను! = ఒక్కటి** చేయాలన్నా కష్టం గదా!

**కృష్ణః** సత్యం, మానవతి!

**భారాన్ గురూన్ వోఢు మశక్త ఏకో**
**యథా ఽపసర్ప త్యవకాశ మాప్త్వా,**
**తథా ప్రగల్భో బహుధా తదోక్త్వా**
**భీమో ఽపి యుద్ధా దధునా బిభేతి.** **66**

**మానవతి, సత్యం = పౌరుషవంతురాలా! నిజమే,**

**గురూన్, భారాన్, వోఢుం, అశక్తః= పెద్ద బరువులు మోయలేనివాడు**
**యథా, అవకాశం, ఆప్త్వా, ఏకః, అపసర్పతి ఎట్లా సందు చూసుకొని ఒక్కడే ప్రక్కకు జారుకుంటాడో,**
**తథా, భీమః అపి, ప్రగల్భః, తదా,బహుధా, ఉక్త్వా = అలానే, భీముడు గూడ, ఎచ్చులమారి ఐ, అప్పుడు ఎన్నెన్నో రకాలుగా పలికి,**
**అధునా యుద్ధాత్, బిభేతి = ఇప్పుడు యుద్ధానికి భయపడుతున్నాడు.**
***(ఈ మాటకే భీముడికి ఒళ్ళు మండింది.)***
***ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర- జ త జ గ గ .***

**ధర్మరాజః** **(ఆత్మగతమ్)** కథంచిదపి శమితం భీమకోపానలమయం మహాత్మా స్వయమేవ సంధుక్షతే. తద్వారయామి.

(జనాంతికమ్) వాసుదేవ! .

(ఆత్మగతం = తనలో తాను )

కథం, చిత్, అపి, శమితం, భీమ-కోప-అనలం = ఏదో ఒక విధంగా చల్లబడ్డ (చల్లబరచిన) భీముడి కోపాగ్నిని

అయం, మహాత్మా, స్వయం, ఏవ, సంధుక్షతే. = ఈ మహానుభావుడు తానే రగిలిస్తున్నాడే!

తత్, వారయామి = కాబట్టి వద్దని వారిస్తాను.

(జనాంతికం = కృష్ణుడికి ఒక్కడికే వినబడేటట్లు )

వాసుదేవ = కృష్ణా!

బద్ధః కరీవ మనసి వ్యథయా కథంచిత్,
వైరం విహాయ పరిశాంత ఇవాస్తి యస్తమ్,
ఉద్వేజితం పరుషవాక్సృణిభిః కరోషి.
యత్నః కథం ఫలతి న స్సతు కోపిత శ్చేత్? 67

యః, బద్ధః, కరీ, ఇవ, మనసి, వ్యథయా = ఎవడైతే పట్టుబడ్డ ఏనుగులాగా మనసులో రగిలిపోతూ,

కథం, చిత్, వైరం, విహాయ, పరిశాంతః, ఇవ,అస్తి,తం = ఏదో విధంగా శత్రుత్వాన్ని మరచి శాంతుడైనట్లుగా ఉన్నాడో, వాడిని,

పరుష-వాక్-సృణిభిః, ఉద్వేజితం, కరోషి. = పోటుమాటలనే అంకుశాలతో మళ్ళీ రెచ్చగొడుతున్నావు!

సః, తు, కోపితః, చేత్, నః, యత్నః, కథం, ఫలతి? = వాడికే కనుక కోపం తెప్పిస్తే, ఇక మన సంధిప్రయత్నం ఎట్లా ఫలిస్తుంది?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

కృష్ణః (జనాంతికమ్) భీమస్యాస్య కోప ఇవ శమో న శోభతే.

తదేవం ప్రసజ్యతే. న యథార్థమ్.

**(జనాంతికమ్ = ధర్మరాజుకు ఒక్కడికే వినబడేటట్లు )**

**అస్య, భీమస్య, కోపః,ఇవ, శమః, న, శోభతే.= ఈ భీముడికి కోపం బాగున్నట్లుగా శాంతత బాగుండదు.**

**తత్, ఏవం, ప్రసజ్యతే, న యథా-అర్థం = అందుకని ఇలా మాట్లాడుతున్నా గాని, నిజంగా (రెచ్చగొట్టడం) గాదు.**

***(ఈ రెచ్చగొట్టటం మూలభారతంలో ఉన్నదే కాని, అక్కడ ఇంత పురాణం లేదు.)***

**ద్రౌపదీ.** **(జనాంతికమ్)** భ్రాతర్దీనశరణ్య! పాంచాలీ పరాభవక్లేశవ్యథాభాగస్వామీ వృకోదరకోపాగ్ని రేవ ప్రశాంతశ్చేత్, అథ ద్రౌపదీ గతిహీనైవ.

**(జనాంతికమ్ = కృష్ణుడికి ఒక్కడికే వినబడేటట్లు )**

**భ్రాతః, దీన-శరణ్య! = అన్నా! దీనపాలనా!**

**పాంచాలీ-పరాభవ-క్లేశ-వ్యథా-భాగ-స్వామీ = నా అవమానాలకూ కష్టాలకూ కలిగే బాధల్లో పాలు పంచుకొనే**

**వృకోదర-కోప-అగ్నిః,ఏవ,ప్రశాంతః,చేత్= భీముడి కోపమే కనుక చల్లారిందంటే,**

**అథ,ద్రౌపదీ,గతి-హీనా,ఏవ = ఇక ఈ ద్రౌపది దిక్కులేనిదే సుమా!**

***(వృకం అంటే తోడేలు. తోడేలు లాగా ఎంత తిన్నా ఇంకా తినగలిగే వాడు కాబట్టి వృకోదరుడు . తోడేలు కడుపు వాడు అని అర్థం. కాని మరొక వివరణ బాగా ఉంటుంది. మనకందరికీ కడుపులో ఆకలి పుట్టించే జఠరాగ్ని వరి గింజ కొన అంత ఉంటుందట . భీముడికి మాత్రం అది బొటనవేలి కణుపు అంత ఉంటుందట. వృకం అంటే బొటనవేలి కణుపు . అంత గొప్ప ఆకలి ఉన్నవాడు వృకోదరుడు. )***

**భీమః** **(సోత్ప్రాసమ్)** భోః! సంధివిధానధౌరేయ! యదునందన! కిం భణసి? 'భీమో ఽపి యుద్ధా దధునా బిభేతి' ఇతి! సత్య

మేవ. జన్మనైవ శూరకులభూషణం త్వం మా మధిక్షేప్తు

మర్హస్యేవ!

(స-ఉత్ప్రాసం = ఎకసక్కెంగా )

భోః! సంధి-విధాన-ధౌరేయ! యదు-నందన! కిం, భణసి? = ఒహో సంధి కుదిర్చే మొనగాడా! యాదవుడా! ఏమంటున్నావు?

భీమః, అపి, అధునా, యుద్ధాత్, బిభేతి , ఇతి? = 'భీముడు కూడ ఇప్పుడు యుద్ధానికి భయపడుతున్నాడు' అనేనా!

సత్యం, ఏవ = నిజమే,

జన్మనా,ఏవ,శూర-కుల-భూషణం,త్వం,మాం,అధిక్షేప్తుం,అర్హసి ఏవ= పుట్టుకతోనే శూరకులాలంకారానివి, నీవు, నన్ను ఎగతాళి చేయదగిన వాడవే!)

*(శూర అంటే వీరుడని అర్థం. కులం అంటే, వంశం అనీ, గుంపు అనీ కూడా. ఐతే, కృష్ణుడు శూరుడనే వాడి వంశంలో పుట్టాడు. దాన్ని బట్టి, శూరవంశంలో పుట్టటంతో శూరవంశభూషణానివే కాని , శౌర్యాన్ని బట్టి శూరకులభూషణుడివి కావని ఎగతాళి.)*

స్తన్యం దాతుముపాగతాపి మహిళా బాల్యే మయా కిం హతా?

కిం హత్వా వృషభం మయా ఘనయశో వీరేషు సంపాదితం?

కింవా౽హం విముఖీకృతో మహిళయా యుద్ధే జరాజీర్ణయా?

కిం వా గోషు మయా సదా విచరితం,శౌర్యం కథం మే భవేత్68

బాల్యే, స్తన్యం, దాతుం, ఉపాగతా, అపి, మహిళా, మయా, కిం, హతా? = నేనేమైన నీ లాగా, బాల్యంలో పాలివ్వటానికి వచ్చిన స్త్రీని చంపానా?

*పూతన అనే రాక్షస స్త్రీని చంపిన దానికి ఎగతాళి.*

వృషభం, హత్వా, వీరేషు, ఘన-యశః, మయా, కిం, సంపాదితం,వా? = ఎద్దును చంపి, వీరులందరిలో పెద్ద పేరేమన్నా సంపాదించానా?

*ఎద్దు రూపంలో వచ్చి దాడి చేసిన వృషభాసురుదిని కృష్ణుడు చంపినదానికి గేలి.*

యుద్ధే, జరా-జీర్ణయా, మహిళయా, అహం, విముఖీకృతః, కిం, వా ? = లేక యుద్ధం లో ఒక ముసలిదానికి భయపడి తిరుగుముఖం పట్టానా?

*నరకాసురుడి తల్లి తల విరియబోసుకొని యుద్ధరంగంలో కృష్ణుడికెదురుగా నిలిస్తే, కృష్ణుడు వెనుకకు తగ్గాడనీ, ఆ సందులో నరకుడు తప్పించుకొన్నాడనీ, కథ.*

మయా, సదా, గోషు, కిం, విచరితం, వా? = లేక, నేనేమైన ఎప్పుడూ ఆవులుకాస్తూ తిరిగానా?

మే, శౌర్యం, కథం, భవేత్ ? = నాకు శౌర్యం ఎట్లా ఉంటుంది ?

*ఛందస్సు : శార్దూలం . లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** **(ఆత్మగతమ్)** అయం జాయతే భీమమనశ్చతుష్పథే క్రోధన్యగ్రోధాంకురః. సమయానుకూలవచనరచనా దోహదేన ప్రభూతం వర్ధయామి. **(ప్రకాశమ్)** కస్మాన్ను కోపో ఉ యం తే, యథావదుక్తే? ఉద్ధతం, ప్రగల్భవచనాన్యనేకా న్యనిశం ఉక్త్వాచోక్త్వాచ, కార్యాచరణావసరే యుద్ధ భీత్యా గదాం దూరం విక్షిప్య శాంతివచనై స్సంధయే ప్రబోధయసీతి తథా అవదమ్. కిం న యుజ్యతే?

(ఆత్మగతమ్ = తనలో తాను )

భీమ-మనః-చతుష్పథే, క్రోధ-న్యగ్రోధ-అంకురః, అయం, జాయతే = భీముడి మనస్సు అనే కూడలిలో కోపం అనే మర్రిమొలక, ఇదుగో మొలుస్తున్నది!

సమయ-అనుకూల-వచన-రచనా-దోహదేన, ప్రభూతం,వర్ధయామి= సమయానికి తగిన మాటలు అనే దోహదంతో బాగా పెంచుతాను.

*(మొక్కలు బాగా ఎదగటానికి చేసే పోషణచర్యలను దోహదాలు అంటారు . మన తెలుగు కావ్యాలలో కవులు వీటిని తెగ వర్ణించి వదలిపెట్టారు.)*

(ప్రకాశమ్ = పైకి)

యథావత్, ఉక్తే, తే, అయం, కోపః, కస్మాత్, ను? = ఉన్నది ఉన్నట్లు అంటే, నీకీ కోపం ఎందుకయ్యా!

ఉద్ధతం, ప్రగల్భ-వచనాని, అనేకాని, అనిశం, ఉక్త్వా, చ, ఉక్త్వా చ = రెచ్చిపోయి, ఎచ్చులమారి మాటలెన్నో అదేపనిగా అనీ అనీ,

కార్య-ఆచరణ-అవసరే, యుద్ధ-భీత్యా, గదాం, దూరం, విక్షిప్య = తీరా క్రియకు వచ్చేటప్పటికి, యుద్ధానికి భయపడి, గద దూరంగా పారవేసి,

శాంతి-వచనైః, సంధిం, ప్రబోధయసి, ఇతి, తథా, అవదం. యుజ్యతే,న,కిం?= శాంతి శాంతి అంటూ సంధిని బోధిస్తున్నావని, అట్లా అన్నాను. ఏం తప్పా?

**భీమః** అహో! పరాభిప్రాయానభిజ్ఞ! యుద్ధ భయాదేవ సంధి
మంగీకరోమి వా, అగ్రజాజ్ఞాభయాదేవ వా ఇతి వేత్తుం న
ప్రభవసి ఖలు!

అహో, పర-అభిప్రాయ-న-అభిజ్ఞ! = ఓహో! ఎదుటివాళ్ళ ఉద్దేశాలు ఏమీ అర్థం కానివాడా !

యుద్ధ-భయాత్, ఏవ, సంధిం, అంగీకరోమి, వా = యుద్ధానికి భయపడే సంధికి ఒప్పుకొంటున్నానో,

అగ్రజ-ఆజ్ఞా-భయాత్, ఏవ, వా, ఇతి, వేత్తుం, న, ప్రభవసి, ఖలు! = అన్న ఆనతికి భయపడే ఒప్పుకొంటున్నానో అని తెలుసుకోలేక పోయావు గదా!

శ్రీ స్సర్వా క్షయమేతు వా, బహువిధాః క్లేశాః భవంత్వేవ వా,
సూర్యో నశ్యతు వా, విధుః పతతు వా, శుష్యంతు వా సాగరాః,
అద్యైవ ప్రళయో ఽపి సంభవతు వా, నిర్దహ్యతాం వా జగత్,
సర్వత్ర ప్రథమోక్తిపాలనపరా స్సర్వే వయ పాణ్డవాః 69

సర్వా, శ్రీః, క్షయం ఏతు వా = ఉన్న సంపద మొత్తం పోనీ గాక!

**బహు-విధాః, క్లేశాః, భవంతు, ఏవ, వా = రకరకాల కష్టాలు వస్తే రానీ గాక!**

**సూర్యః, నశ్యతు వా; విధుః, పతతు, వా = సూర్యుడే నశించనీ గాక! చంద్రుడే రాలిపడిపోనీ గాక!**

**సాగరాః, శుష్యంతు, వా = సముద్రాలు ఎండిపోతేపోనీ గాక!**

**అద్య, ఏవ, ప్రళయః ,అపి, సంభవతు వా; జగత్, నిర్దహ్యతాం, వా = ఈ నాడే ప్రళయం వస్తే రానీ గాక! లోకం మాడిపోతే పోనీ గాక!**

**వయం, పాణ్డవాః, సర్వత్ర, ప్రథమ-ఉక్తి-పాలనా-పరాః = మా పాండవులం అందరం, అన్నిటా(మొదటి) పెద్దవాడి మాటలను పాటించటానికే కట్టుబడతాము.**

***అంటే, 'మేము, మాలో పెద్దవాడైన ధర్మరాజు మాటను మీరము.' అని అర్థం.***

***ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .***

**కృష్ణః** వాయుజ! 'సుయోధనస్యోరూ భేత్స్యామీ' తిచ, 'దుశ్శాసనస్య హృదయం భిత్త్వా రుధిరమ్ పాస్యామీ' తి చ కిం న త్వయా ప్రథమ ముక్తమ్?

**వాయుజ! = భీమా!**

**సుయోధనస్య,ఊరూ, భేత్స్యామి,ఇతి,చ= దుర్యోధనుడి తొడలు విరుగ కొడతాననీ, దుశ్శాసనస్య, హృదయం, భిత్త్వా, రుధిరం, పాస్యామి, ఇతి, చ= దుశ్శాసనుడి గుండె చీల్చి రక్తం తాగుతా ననీ,**

**త్వయా, ప్రథమం, ఉక్తం, కిం, న? = నీవు ముందు అనలేదా!**

**భీమః** **(సావష్టంభమ్)** సాక్షాదుక్తమేవ!

**(స-అవష్టంభం = బింకంగా)**

**సాక్షాత్, ఉక్తం,ఏవ = స్వయంగా అన్నాను! ( = అనబడినది)**

**కృష్ణః** **(సస్మితమ్)**ఏవం తర్హి, న సర్వే తు పాణ్డవాః , పున ర్భీమా దన్యే ఏవ ప్రథమోక్తిపాలనపరాః

( స-స్మితం = చిరునవ్వుతో)

ఏవం, తర్హి = అలా ఐతే,

పాణ్డవాః, సర్వే, తు, న = పాండవులందరూ మాత్రం కాదు,

పునః, భీమాత్, అన్యే, ఏవ, ప్రథమ-ఉక్తి-పాలనా-పరాః = మరి భీముడు తప్ప మిగిలినవాళ్ళే ముందు అన్నమాటకు కట్టుబడేవాళ్ళు.

*(ఇక్కడ ప్రథమ అనే మాటను బట్టి శ్లేష . ప్రథమస్య+ఉక్తి అని తత్పురుషసమాసం చేస్తే కనుక, ప్రథమ అంటే మొదటివాడు అనీ, ప్రథమోక్తి అంటే 'పెద్దవాడి మాట' అని ఒక అర్థం వస్తుంది. మరోరకంగా, ప్రథమా+ఉక్తి అని కర్మధారయసమాసం చేస్తే కనుక, ప్రథమోక్తి అంటే ' ముందు అన్న మాట' లేక ' మొదట అన్న మాట' అని ఇంకొక అర్థం వస్తుంది. ఈ విధంగా, ప్రథమోక్తి అన్న మాటకు రెండు రకాల అర్థాలు వస్తాయి. భీముడన్నది మొదటి ఉద్దేశంతో. కృష్ణుడు భీముడిని ఉడికించాలని రెండో అర్థంతో మాట్లాడాడు. ఇది ఇంతకు ముందు భీముడు శూర అనే మాటను పట్టుకొని కృష్ణుడిని ఎగతాళి చేసినట్లు. తెలుగుమూలంలో ఇక్కడ 'అన్న మాట' అనేపదం ఉన్నది. దీనికి 'అన్నగారి మాట' అనీ చెప్పవచ్చు, 'అనిన మాట' అనీ చెప్పవచ్చు. ఆ అచ్చతెలుగు మాట ఇక్కడ సంస్కృతంలో కుదరదు.*

*ప్రథమ శబ్దంమీద ఇలాంటి శ్లేష వేయటానికి నాకు దిక్కు చూపింది, ' ప్రథమధనా దంధకరిపోః' అన్న ఆదిశంకరుల సౌందర్యలహరిలోని ప్రయోగం . శంకరా! నమస్కారం! )*

**భీమః** గోపాలకులీన! విజ్ఞమ్మన్య! ప్రథమోక్తిపాలనం నామ
కిమిత్యపి న జానాసీవ!

గోపాల-కులీన! విజ్ఞమ్మన్య! = పశువుల కాపరీ! నిన్ను నీవు పెద్ద పండితుడనని అనుకొంటున్నావు! ( = అనుకొంటున్నవాడా!)

**ప్రథమ-ఉక్తి-పాలనం, నామ, కిం,ఇతి,అపి, న, జానాసి,ఇవ = నేనన్న ‘ ప్రథమోక్తి పాలనం’ అంటే అర్థం ఏమిటో కూడ నీకు తెలిసినట్లు లేదే?**

**ప్రతార్య ఘోషేషు సదా వ్రజాంగనాః**
**గృహే గృహే ధూర్తలఘుప్రవర్తనైః**
**అవర్తథాస్త్వమ్ నవనీత చోరకః**
**మదుక్తిబోధప్రతిభా ఉ_స్తి కింతవ? 70**

**త్వం, సదా, ఘోషేషు, గృహే, గృహే, వ్రజ-అంగనాః, ప్రతార్య = నీవు, ఎప్పుడూ గొల్ల పల్లెల్లో ఇంటింటా గోపికలను మాయ చేస్తూ,**

**నవనీత-చోరకః, ధూర్త-లఘు-ప్రవర్తనైః, అవర్తథాః = వెన్న కాజేస్తూ అల్లరిచిల్లరిగా లేకి ప్రవర్తనతో తిరిగినవాడవు!**

***ఇది కూడా కృష్ణుడు చిన్నప్పుడు వ్రేపల్లెలో చేసిన వెన్న దొంగతనాల గురించీ, వ్రేపల్లెలోని యువతులతో చేసిన రాసనృత్యాల గురించీ ఎగతాళి.***

**తవ, మత్-ఉక్తి-బోధ-ప్రతిభా, అస్తి, కిం ? = అలాంటి నీకు, నామాటలకు అర్థం తెలుసుకొనేటంత తెలివి ఉంటుందా!**

***(అంటే, ఇక్కడ, భీముడి ఉద్దేశంలో ప్రథమోక్తి అంటే తమలో పెద్దవాడి మాట అనగా ధర్మరాజు మాట అని అర్థం. కృష్ణుడు కావాలని దానికి ‘మొదట భీముడు అన్నమాట’ అనే అర్థం తీసి భీముడిని ఆట పట్టిస్తున్నాడు. అందుకు రోషం వచ్చి భీముడు కృష్ణుడిని తిడుతున్నాడు . ఐతే, ఇక్కడ మూలంలో, భీముడు కృష్ణుడిని - ‘వెర్రి గొల్లనికి నీకు విద్యల గోల ఏల?’ అని అధిక్షేపించినట్లు వ్రాసారు. ఒక మాటకు పెడ అర్థం తీసినందుకు కోపించేటప్పుడు విద్యల ప్రసక్తి రావటానికి తగ్గ ప్రక్రమం, నాకు ఈ సందర్భంలో ఉన్న మూలసంభాషణలో కనబడలేదు. కాబట్టి, విద్యలు అన్నదాన్ని వదలి, ‘మదుక్తిబోధప్రతిభా’ అని తీసుకొని, కొంత స్పష్టమైన ప్రక్రమం చూపటానికి ప్రయత్నించాను. నేను పొరబడితే క్షంతవ్యుడను.***

*ఛందస్సు : వంశస్థం .    లక్షణం : జ త జ ర .*

విధేయా ధర్మజస్యామీ
వయమాజ్ఞానుసారిణః
న చే త్త్వామ్ ద్రౌపదీశోక-
శాంతయే కో ఽర్థయిష్యతే! 71

అమీ, వయం, ధర్మజస్య, విధేయాః, ఆజ్ఞ-అనుసారిణః = ఈ మేమంతా, మా అన్నకు విధేయులం, ఆయన మాటనుబట్టి పోయే వాళ్ళం.

న, చేత్, ద్రౌపదీ-శోక-శాంతయే, త్వామ్, కః, అర్థయిష్యతి ? = లేకపోతే, ద్రౌపది శోకం తీర్చటానికి నిన్నెవ్వడు అడుగుకొంటాడు?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**అర్జునః** **(ఆత్మగతమ్)** అతిక్రాంత మర్యాదో వర్తతే ఖలు హాస్యవ్యాపారః! **(ప్రకాశమ్)** అగ్రజ! భీమసేన! సుయోధనేన మయా చ సమకాల ఏవ సాహాయ్యాయ ప్రార్థితోపి, కేనాపి మిషేణ తమపయాప్య, యో ఽస్మాకమ్ సాహ్యమ్ దాతు మాగత స్త మస్మ త్పక్షపాతినమ్, శ్రేయః కాంక్షిణ మేవం దురుక్తిభి రపరక్తమ్ కరోషి! సఏవార్థనీయోనామాస్మాకమ్.

( ఆత్మగతమ్ = తనలో తాను )

హాస్య-వ్యాపారః, అతిక్రాంత-మర్యాదః,వర్తతే, ఖలు! = నవ్వులాట మరీ మర్యాదను దాటిపోతున్నదే!

( ప్రకాశమ్ = పైకి )

అగ్రజ! భీమసేన! = అన్నా! భీమసేనా!

సుయోధనేన, మయా, చ, సమ-కాలే, ఏవ, సాహాయ్యాయ. ప్రార్థితః, అపి = దుర్యోధనుడూ నేనూ ఒకే సమయంలో వెళ్ళి సహాయం అడిగినప్పటికీ,

తం, కేన, అపి, మిషేణ, అపయాప్య = అతడిని ఏదో వంకమీద తప్పించి పంపి , అస్మాకం, సాహ్యం, దాతుం, యః, ఆగతః, తం, అస్మత్-పక్షపాతినం = మనకు సాయం చేయడానికి వచ్చినవాడిని, మనలను అభిమానించే వాడిని, దురుక్తిభిః, అపరక్తం, కరోషి = అనగూడని మాటలతో, అతడికి మనమీద వెగటు పుట్టిస్తున్నావు.

అస్మాకం, అర్థనీయః, సః. ఏవ = మనం అడుగుకోవలసినవాడు ఆయనే!

సఖా బంధు ర్మాన్య స్సదయహృదయో ఉస్మాసు నిరతం,
కథం నిందార్హోయం? న భవసి నిజార్థార్జనచణః!
పరీహాసస్యార్హ స్త్వయి న కిమసౌ మాతులసుతో?
వద త్యస్మి న్నేవం, సుహృది తవ రోషః కిముచితః ? 72

అయం, సఖా, బంధుః, మాన్యః = ఈయన మనకు మిత్రుడు, చుట్టము,మాన్యుడు. నిరతం, అస్మాసు, సదయ-హృదయః= ఎప్పుడూ మనమీద దయతో ఉంటాడు.

నిందా-అర్హః, కథం = నిందార్హుడెట్లా ఔతాడు? *( = ఎందుకు నిందిస్తున్నావు?)*

నిజ-అర్థ-ఆర్జనచణః, న, భవసి = నీ పనిని సాధించుకోవటంలో ఎన్నిక కెక్కిన వాడవు కావు సుమా!

అసౌ, మాతుల-సుతః, త్వయి, పరీహాసస్య, అర్హః, న, కిం? = ఈయన మనకు మేనమామ కొడుకు. నీతో నవ్వులాటకు తగడా?

అస్మిన్, సుహృది, ఏవం, వదతి, తవ, రోషః, కిం ఉచితః ? = మన మిత్రుడు ఇట్లా (చతురుగా ఏదో) అంటే మాత్రం నీవు కోపగించుకోవచ్చునా!? *(పాండవుల తల్లి కుంతి, కృష్ణుడి తండ్రి వసుదేవుడికి చెల్లెలు. అదీ ఈ మేనరికపు చుట్టరికం.)*

*ఛందస్సు: శిఖరిణి . లక్షణం: య మ న స భ ల గ . 4, 6 ల తర్వాత యతి.*

**భీమః** అర్జున! బాల స్త్వమ్. న కిం దేశకాలపాత్రాణి
పరిహాసానామపి?

అర్జున!, త్వం, బాలః. = అర్జునా! నీకు తెలియదు.( = నీవు తెలియనివాడవు.)
పరిహాసానాం, అపి, దేశ-కాల-పాత్రాణి, సంతి, కిం, న? = నవ్వులాటకైతే మాత్రం, ఎక్కడో, ఎప్పుడో, ఎవరితో, అని ఉండదా ?

ఏకో஽హం నృహనం బకం నరభుజం దోర్భ్యాం హిడింబం వనే,
మత్స్యేష్వప్యచిరాద్ధతా నను మయా దుష్టా శ్శతం కీచకాః!
యుక్తం కిం, రణభీరు రిత్యవిమృశన్ మామేష సంభాషతే?
భీతిర్నామ నిరూప్యతే ఖలు జరాసంధస్య హంతుర్మమ ! 73

అహం, ఏకః, నరభుజం, బకం, నృహనం = నేను ఒక్కడనే, మనుష్యులను తినే బకాసురుడిని చంపాను.
వనే, దోర్భ్యాం, హిడింబం, నృహనం= అడవిలో, వట్టిచేతులతో (నిరాయుధుడుగా) హిడింబాసురుదిని చంపాను,
అచిరాత్, మత్స్యేషు, దుష్టాః, శతం, కీచకాః హతాః, న,ను! = ఈ మధ్యనే మత్స్యదేశంలో దుష్టకీచకులను నూరుగురనూ కలిపి చంపలేదూ?
అవిమృశన్, ఏషః, మాం, రణ-భీరుః, ఇతి, సంభాషతే, యుక్తం, కిం ? = ఇదేదీ చూడకుండా, ఇతడు నన్ను "యుద్ధానికి బెదరేవాడు" అని అంటాడే! అలా అనటం తగునా?
జరాసంధస్య, హంతుః, మమ, భీతిః, నామ, నిరూప్యతే, ఖలు ! = జరాసంధుడిని చంపిన నాకు, భయం అనేది ఉందని అంటాడూ! ( = చూపబడుతున్నది గదా!)
*(ఏకచక్రపురంలో ఉండగా, ఆ ఊరివాళ్ళను తింటూ ఉన్న బకుడు అనే రాక్షసుడిని భీముడు ఒంటరిగా పోయి చంపి వచ్చాడు. లక్క ఇల్లు వదిలి వచ్చి రాత్రివేళ అడవిలో ఉన్నప్పుడు హిడింబుడు అనే రాక్షసుడిని భీముడు చంపి, వాడి చెల్లెలు హిడింబను పెళ్ళి చేసుకొన్నాడు. హిడింబ కొడుకే ఘటోత్కచుడు. వాడి కొడుకు అంజనపర్వుడు. విరాట నగరంలో ఉండగా, ద్రౌపదిని వేధించిన కీచకుడు*

*అనే పేరున్న సింహబలుడిని భీముడు ఒక్కడే చంపాడు. రాజసూయయాగానికి ముందు కృష్ణార్జునులతో కలిసివెళ్ళి, మగధరాజు జరాసంధుడిని మల్లయుద్ధంలో భీముడొక్కడే చంపాడు. )*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

తత్రాప్యేష వా యోగ్యో మాం పరిహసితుమ్?

**తత్ర, అపి, ఏషః, వా, మాం, పరిహసితుం, యోగ్యః ? = అందులోనూ, ఇతడా, నన్ను ఎగతాళి చేయదగిన వాడు!**

**యేనా౽౽జాత మజాతియోగ్యవిధినా ఘోషేషు గోపాలకైః**
**సాకం గోగణపాలనే విచరితం తేనాపి కష్టాత్మనా,**
**శౌర్యంనామ న జానతా వ్రజవధూధూర్తేన , వీరాగ్రణీః**
**సామీరస్య జగత్ప్రసిద్ధ మపి మే శౌర్యం కథ జ్ఞాయతే? 74**

**ఆ-జాతం, అ-జాతి-యోగ్య-విధినా, ఘోషేషు, గోపాలకైః,సాకం = పుట్టుకనుండీ, క్షత్రియులకు ఏమాత్రం తగని రీతిలో, గొల్లపల్లెల్లో ఉంటూ, పసుల కాపరులతో యేన, గో-గణ-పాలనే, విచరితం = ఆవుల మందలు కాస్తూ తిరిగినవాడు, శౌర్యం, నామ, న, జానతా = శౌర్యం అంటే ఏమిటో కూడా తెలియని వాడు, వ్రజ-వధూ-ధూర్తేన = గోపస్త్రీలతో వెకిలిగా తిరిగినవాడు, ఐన కష్ట-ఆత్మనా, తేన, అపి = ఆ వెకలి బుద్ధి వాడికి కూడా , జగత్-ప్రసిద్ధం అపి-సామీరస్య, మే, శౌర్యం, కథం, జ్ఞాయతే ? = జగమెరిగిన ఈ భీముడి శౌర్యం ఏమిటో మాత్రం ఎట్లా తెలుస్తుంది లే ?** *ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**నకులః** **(ఆత్మగతమ్)** అగ్రజః కస్మాన్ను మాధవే మాననీయే
అమాన్యే ఇవ మాన్యేతరై ర్వచనై రతీవానాదరం కరోతి.
**(ప్రకాశమ్)** అగ్రజ!ప్రకృతమన్య చ్చ, వర్తమానమన్యచ్చ భవతి

(ఆత్మగతమ్ = తనలో)

కస్మాత్, ను, అగ్రజః, మాననీయే, మాధవే = ఎందుకో మా అన్న, పూజ్యుడైన కృష్ణుడిపట్ల,

అ-మాన్యే, ఇవ, మాన్య-ఇతరైః, వచనైః, అతీవ, న-ఆదరం,కరోతి= ఏ అల్పుడిపట్లో చేసినట్లు, అగౌరవపు మాటలతో చాలా అమర్యాద పరుస్తున్నాడు!

(ప్రకాశమ్ = పైకి)

అగ్రజ!, ప్రకృతం, అన్యత్ చ, వర్తమానం, అన్యత్ చ, భవతి = అన్నా! జరగవలసిన పని ఒకటైతే, జరుగుతూ ఉన్న పని ఇంకొకటౌతున్నది!

పితుః  పరోక్షం సదయ స్సదైవ
సంరక్షకో ఽ స్మాక మయం విపద్భ్యః
తస్యోక్తి రేకా పరిహాసమాత్రా
పూజ్యస్య కిం నో తవ మర్షణీయా?                    75

(పితుః, పరోక్షం, సదా-ఏవ, అయం, స-దయః = మన తండ్రి మరణించిన తర్వాత, ఈ దయామయుడు,

అస్మాకం, విపద్భ్యః, సంరక్షకః =ఎప్పుడూ మనలను అప్పదలనుండి కాపాడుతూ ఉన్నవాడు.

తస్య, పూజ్యస్య, ఏకా, పరిహాస-మాత్రా, ఉక్తిః, తవ, కిం,నో, మర్షణీయా?= అలాంటి పూజ్యుడు ఏదో ఒక హాస్యపు మాట అంటే,అది నీకు సహించరానిదైందా?

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం  ఉపేంద్రవజ్ర - జ త జ గ గ ,  2, 3, 4, పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

అథవా
దేవః పరాత్పర ఇతి స్ఫుట మస్య తత్త్వం
జ్ఞాత్వాగ్రజ శ్చ జననీ చ సదార్చతోఽముం

**పశ్య న్నచైత దపి, కర్ణకఠోరవాక్యైః**

**స్త్వం గర్హసే ముహు రమాయికకోపవేగీ 76**

**(అథ,వా= అది కాకపోయినా,**

**పరాత్పరః, దేవః ఇతి, అస్య, తత్వం, స్ఫుటం, జ్ఞాత్వా = ఈయన పరాత్పరుడైన భగవంతుడని తెలుసుకొని**

**జననీ, అగ్రజః, చ, అముం, సదా, అర్చతః = అమ్మా, అన్నా ఈయనను ఎప్పుడూ పూజిస్తుంటారు!**

**ఏతత్, అపి, న, పశ్యస్, త్వం, అ-మాయిక-కోప-వేగీ = ఈ సంగతి కూడా చూడకుండ, నీవు, బోళాతనపు కోపంతో**

**కర్ణ-కఠోర-వాక్యైః, ముహుః , గర్హసే = వినగూడని మాటలతో ఈయనను తెగ నిందిస్తున్నావే!**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**భీమః** అనుజ! కిమేతైర్వాక్యైః? సర్వేచ యూాయ మేన మర్చయథ నామ.

**అనుజ! ఏతైః, వాక్యైః, కిం? యూయం, సర్వే, చ, ఏనం, అర్చయథ, నామ! = తమ్ముడూ!ఎందుకీ మాటలు? మీరందరూ ఇతడిని పూజిస్తే పూజించండి గాక!**

**మాత్రాసహాపగమితాస్ కురుభి ర్విపన్నా-**

**నగ్నే ర్భయా జ్జతుగృహే కిమసా వరక్షత్?**

**అస్మా న్వనేషు వసత స్సహభార్యయైవ**

**క్లేశాకులా నపి తదా కి మపాలయ ద్వా? 77**

**కురుభిః, మాత్రా, సహ, అపగమితాస్, విపన్నాన్ = కౌరవులు మనలను తల్లితో సహ వెళ్ళగొట్టగా, ఆపదలోపడ్డ మనలను,**

జతు-గృహే, అగ్నేః, భయాత్, అసౌ, అరక్షత్, కిం?= లక్క ఇంట్లో అగ్నిబారినుండి ఈయన కాపాడాడా ఏమిటీ?

భార్యయా, సహ, ఏవ, వనేషు, వసతః, క్లేశ-ఆకులాన్,అస్మాన్ = భార్యతోపాటు అడవులలో నివసిస్తూ కష్టాలు పడుతూ ఉంటే మనలను,

తదా, అపాలయత్, కిం, వా ? = అప్పుడు మాత్రం (ఈయన) కాపాడాడా ?

*(లక్క ఇంటికి నిప్పు పెట్టి భీముడు తన తల్లినీ అన్నదమ్ములనూ భుజాలమీద ఎత్తుకొని అడవిలోకి తీసుకొనివెళ్ళి కాపాడాడు.)*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ . 12 తర్వాత యతి.*

**సహదేవః** అగ్రజ! కస్మా దిదానీ మయ మప్రకృతః ప్రసంగః ? పూర్వత్ర
కదాచన, అయ మస్మాక ముపకారం నాకరోదేవ వా!

అగ్రజ! ఇదానీం, అయం, అ-ప్రస్తుత-ప్రసంగః, కస్మాత్ ? = అన్నా! ఇప్పుడీ అసందర్భప్రసంగం ఎందుకు?

పూర్వత్ర, కదా,చ,న, అయం, అస్మాకం, ఉపకారం, న, అకరోత్, ఏవ,వా = ఇంతకు ముందు ఎప్పుడూ ఈయన మనకు ఉపకారం చేయకనేపోవచ్చుగాక.

సహాయ ఏవాయ మిహాగతో ఽధునా.
న మర్షయస్ తత్పరిహాస భాషణమ్ ,
కస్మా ద్వృథాంతఃకలహం విధాస్యసి?
జ్ఞాతం యదీదం న హసంతి కిం పరే? 78

అధునా, అయం, సహాయః ఏవ, ఆగతః = ఇప్పుడు ఈయన సాయం చేద్దామనే వచ్చాడు గదా!

తత్-పరిహాస-భాషణం, న,మర్షయస్= ఆయన అన్న నవ్వులాట మాటను సైచక, కస్మాత్, వృథ, అంతః-కలహం, విధాస్యసి ? = ఎందుకు అనవసరంగా అంతః కలహం పెట్టుకొంటున్నావు?

ఇదం, జ్ఞాతం యది, పరే, హసంతి, న, కిం ? = ఇది గనుక తెలిస్తే, శత్రువులు నవ్వరా?

*ఛందస్సు : ఉపజాతి. 1, 2 పాదాలు వంశస్థం- జ త జ ర , 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ ర .*

అథ వా- యథార్థ మప్యాలోచయ.

అథ, వా, యథా-అర్థం, అపి, ఆలోచయ = కాకపోయినా, ఉన్నవిషయమే చూడు-

గాంగేయస్య పితామహస్య చ, గురో ర్ద్రోణస్య, రాజ్ఞాం పురః
పశ్యంతో రిపుభి స్సద స్యవమతాం భార్యాం యదామీ వయం,
కిం నారక్షదసౌ స్వయం కరుణయా మానం తదీయం తదా?
త్వాం తాదృక్పరమోపకా ర్యయ మతః కిం గర్హితుం నార్హతి?79

పితామహస్య, గాంగేయస్య, చ, గురోః, ద్రోణస్య, చ, రాజ్ఞామ్, చ, పురః = తాత భీష్ముడు, గురువు ద్రోణుడు, రాజులందరూ చూస్తుండగా, వాళ్ళ ఎదుట, సదసి, రిపుభిః, అవమతాం, భార్యాం, అమీ, వయం, యదా, పశ్యంతః = కొలువులో శత్రువులు అవమానించిన భార్యను మనమంతా ఊరక చూస్తూ ఉంటే, తదా, అసౌ, స్వయం, కరుణయా, తదీయం, మానం, కిం, న, అరక్షత్?= అప్పుడు ఈయన తానే స్వయంగా దయదలచి ఆమె మర్యాదను కాపాడలేదా? తాదృక్-పరమ-ఉపకారీ, అయం, అతః, త్వాం, గర్హితుం, కిం, న, అర్హతి ? = అంత మహోపకారి ఐన ఈయన నిన్ను ఇక తిట్టటానికి మాత్రం తగడా ఏమిటి ?

*(జూదంలో పాండవులు ఓడిన తర్వాత, వాళ్ళను ఉడికించటానికి దుర్యోధనుడు దుశ్శాసనుడిచేత ద్రౌపదిని కొలువు లోనికి ఈడ్చి తెప్పించి అతనిచేత ఆమె చీరలు లాగించాడు . ధర్మానికి కట్టుబడి పాండవులు ఏమీ అడ్డగించే పని చేయలేదు. అప్పుడు ఆమె కృష్ణుడిని తలుచుకొంటే, కృష్ణుడు ఆమెకు తరగని చీరలు ఇచ్చాడు.)*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**భీమః** ధిక్! కనీయసాప్యేవం దుశ్శ్రవ మధిక్షిప్యమాణస్య కస్మాన్మమ జీవనమ్! **(సహసా గదామాదాయ)**

ధిక్, కనీయసా,అపి, ఏవం, దుశ్శ్రవం, అదిక్షిప్యమాణస్య, మమ,జీవనం,కస్మాత్?= ఛీ! చిన్నవాడిచే గూడ ఇంత దుర్భరంగా తిట్లు తింటున్న నా బతుకెందుకు?

*[ధిక్ అనే అవ్యయం నిందార్థంలో వాడుతారు. విడిగా వాడినప్పుడు గాక, ఏదైన విషయాన్ని ఉద్దేశించినప్పుడు ఇది ద్వితీయ మీదనే వస్తుంది. అంటే, 'ధిక్ మమ బుద్ధిమ్' అన్న దానికి, "నా బుద్ధి పాడుగాను!" అని అర్థం.. ఈ ధిక్ అనే మాటకు, 'నింద యగుగాక!' అని సంప్రదాయార్థం చెపుతూ ఉంటారు. కాని, తెలుగు నుడికారానికి సరిపోయేటట్లు 'పాడుగాను!' అంటే బాగుంటుందని, నా ఉద్దేశం. ఇటుపైన మూడవ అంకంలో కూడ ఇలాగే వ్రాసాను.]*

(సహసా, గదాం, ఆదాయ = చర్రున గదను లాక్కొని)

భార్యాం కృష్టాం ద్విషద్భి ర్గురుజనసదసి ప్రేక్షమాణో పి తూష్ణీం,
ధృత్వా త్వాం స్వీయ హస్తే, తవ దురపగమం దుర్యశో యో విధత్తే,
శీర్షం నిర్భిద్య తస్య, ప్రతికృతిరివ, తే హాపయిత్వా కళంకం,
గత్వా యోగ్యం యథేచ్ఛం కమపి భవ యశోరాజినీ వీరయోగ్యే! 80

వీర-యోగ్యే! = వీరులకుతగిన ఓ గదా!

గురు-జన-సదసి, ద్విషద్భిః, భార్యాం, కృష్టాం, తూష్ణీం, ప్రేక్షమాణః,అపి = పెద్దలు ఉన్న కొలువులో శత్రువులు తన భార్యను ఈడ్చినా, ఊరక చూస్తూ ఉండికూడా, త్వాం, స్వీయ-హస్తే, ధృత్వా, యః,తవ, దుః-అపగమమ్, దుః-యశః,విధత్తే=నిన్ను తన చేతిలో ఉంచుకొని, ఎవడు నీకు చెరగని చెడ్డపేరు తెస్తున్నాడో,

తస్య, శీర్షం,ప్రతికృతిః, ఇవ, నిః-భిద్య = వాడి తలను, వాడిమీద ప్రతీకారం అన్నట్లుగా, బద్దలు చేసి,

**తే, కళంకం, హాపయిత్వా = నీ అపకీర్తిని పోగొట్టుకొని,**

**యథా-ఇచ్ఛం, కం,అపి , యోగ్యం, గత్వా, యశః-రాజినీ, భవ = నీ ఇష్టం వచ్చినట్లుఏ యోగ్యుడినో చేరి, మంచి పేరు తెచ్చుకొని వెలిగిపో.**

***ఈ గద, ఖాండవవనదాహం తర్వాత పాండవులకు తాను కట్టి ఇచ్చిన సభాభవనంతో పాటు మయుడు భీముడికి ఇచ్చినది.***

***ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.***

**ద్రౌపదీ.** **(భీమం కరే గృహీత్వా)** ఆర్యపుత్ర! శామ్యతు భవాన్. ఆత్మహననం వా శత్రు హననం వా తదైవ కర్తవ్య మాసీత్. కస్మాదద్య నిష్కారణప్రాణత్యాగః? పరిహాసస్య కిం న దేశకాలపాత్రాణి సంతీతి భవతా సుష్ఠూక్తమ్. సర్వోప్యేష దోష శ్శారే రపాత్రపరిహాసస్యైవ,న పున స్తవ.అన్యచ్చ, ఆత్మహత్యయా ప్రాణత్యాగేన మాం దీనాం మందభాగ్యాం కిం కరిష్యసి? త్వదన్యః కోనామ మత్ప్రీత్యై మత్పరాభవానలం శమయతి? యది శక్తాశ్చేత్, పంచాపి యూయం తాన్ కౌరవ హతకాన్ హత్వా, సర్వాంగదహనం మమ పరాభవదహనం శమయత. న చేత్, సమరమరణేన,వీరస్వర్గం వా వ్రజత,కిం ప్రయోజనం దుర్మరణేనానేన స్వయంకృతేన? **(ధర్మజం ప్రతి)** మహారాజ! అజాతశత్రో!తదా కాననే భగినీభావ మపి న గణయిత్వా బలాత్కారేణ మాం గృహీతవంతం సైంధవ మివ సుయోధనాదీన్ బద్ధ్వా ఆనేతుమపి తవానుజస్యానుజ్ఞాం దేహి.

**( భీమం, కరే, గృహీత్వా = భీముణ్ణి చేయి పట్టుకొని ఆపి )**

**ఆర్యపుత్ర! భవాన్, శామ్యతు=నాథా! శాంతించు.**

ఆత్మ-హననం, వా, శత్రు-హననం, వా, తదా, ఏవ, కర్తవ్యం, ఆసీత్ = నిన్ను చంపుకోవటమో శత్రువులనుచంపటమో ఆనాడే చేసి ఉండవలసింది.

అద్య, నిష్కారణ-ప్రాణ-త్యాగః, కస్మాత్ ? = ఇప్పుడు ఈ అకారణంగా ప్రాణాలు వదలటం ఎందుకు?

పరిహాసస్య, దేశ-కాల-పాత్రాణి, కిం, న, సంతి, ఇతి, త్వయా, సుష్ఠు, ఉక్తం = 'ఎగతాళికి స్థలం, సందర్భం,వ్యక్తి,అని ఉండవా' అని నీవు బాగా అన్నావు.

ఏషః, దోషః, సర్వః, అపి, శౌరేః, అ-పాత్ర-పరిహాసస్య, ఏవ = ఈ తప్పంతా కృష్ణుడు చేసిన అపాత్రపరిహాసానిదే.

తవ, న పునః = నీది మాత్రంకాదు.

అన్యత్ చ = ఇంకొకటి కూడా.

ఆత్మ-హత్యయా, ప్రాణ-త్యాగేన, దీనామ్,మంద-భాగ్యామ్, మాం, కిం, కరిష్యసి? = ఆత్మహత్యతో మరణించి, దిక్కులేని దురదృష్టవంతురాలిని నన్ను, ఏమి చేస్తావు?

త్వత్-అన్యః, కః, నామ, మత్-ప్రీత్యై, మత్-పరాభవ-అనలం, శమయతి ? = నీవు తప్ప మరెవరు నాకు సంతోషం కల్గించటానికి నా పరాభవాగ్నిని చల్లారుస్తారు?

యది, శక్తాః,చేత్, యూయం, పంచ,అపి, తాన్, కౌరవ-హతకాన్, హత్వా= చేతనైన వాళ్ళైతే మీ ఐదుగురూ ఆ కౌరవాధములను చంపి,

సర్వ-అంగ-దహనమ్, మమ, పరాభవ-దహనమ్,శమయత= ఒళ్లంతా దహిస్తున్న నా అవమానాగ్నిని చల్లార్చండి.

న, చేత్, సమర-మరణేన, వీర-స్వర్గమ్, వ్రజత,వా = కాదంటే, యుద్ధంలో చావుతో వీరస్వర్గానికైనా పోండి.

స్వయం-కృతేన, అనేన, దుర్మరణేన, ప్రయోజనం, కిం ? = చేజేతుల తెచ్చుకొనే ఈ దిక్కుమాలిన చావుతో ఏం లాభం?

(ధర్మజం, ప్రతి = ధర్మరాజుతో )

మహారాజ! అజాతశత్రో ! = మహారాజా! అజాతశత్రూ!

తదా, కాననే, భగినీ-భావం, అపి, న, గణయిత్వా = ఆనాడు అడవిలో, చెల్లెలి వరుసనుగూడ లెక్కచేయక,

మాం, బలాత్కారేణ, గృహీతవంతం, సైంధవం, ఇవ = నన్ను బలవంతంగా అపహరించిన సైంధవుడిని చేసినట్లు

సుయోధన–ఆదీన్, బద్ధ్వా, ఆనేతుం, అపి, తవ, అనుజస్య, అనుజ్ఞాం, దేహి = కౌరవులను కట్టివేసి తేవటానికైనా నీ తమ్ముడికి అనుమతి ఇవ్వు.

*(పాండవులు వనవాసం చేస్తూ ద్వైతవనంలో ఉండగా ఒకనాడు దుర్యోధనుడి బావ, సింధు దేశపు రాజు ఐన జయద్రథుడు/సైంధవుడు ఒంటరిగా ఉన్న ద్రౌపదిని బలవంతంగా ఎత్తుకొనివెళ్ళాడు. భీమార్జునులు వాడిని చితకగొట్టి వదిలారు. )*

**భీమః** పాంచాలి! మా నివారయ మాం.

పాంచాలి! మాం, మా, నివారయ = ద్రౌపదీ, నన్ను ఆపవద్దు.

> శాంత్యర్థీ ధర్మరాజః కథమపి సమరం నాయ మంగీకరోతి,
> త్వం దుఃఖార్తా సదా నః పరివదసి పరాభూతి ముద్ఘుష్య ఘోరాం,
> హైన్యా దస్మా దసహ్యా దసుభరణభవా ద్దుర్దశాయా మముష్యాం,
> దుఃఖం వా స్యాత్ సుఖం వా, మృతిరుచితతరా మానినః క్షాత్రభాజః 81

శాంతి-అర్థీ, అయం, ధర్మరాజః, కథం, అపి, సమరం, న, అంగీకరోతి = సంధి కావాలనుకొనే ఈ ధర్మరాజా, ఏలాగునా యుద్ధానికి ఒప్పుకోడు.

త్వం, సదా, ఘోరాం, పరాభూతిం, ఉద్ఘుష్య, దుఃఖ-ఆర్తా, నః, పరివదసి = నీవా, ఎప్పుడూ నీ ఘోరపరాభవాన్ని చాటుకొని ఏడుస్తూ మమ్ము ఎత్తిపొడుస్తుంటావు.

అముష్యాం, దుర్దశాయాం, అసు-భరణ-భవాత్, అ-సహ్యాత్, అస్మాత్, హైన్యాత్ = ఈలాంటి దుర్దశలో ప్రాణాలు నిలుపుకోవటంవల్ల వచ్చే భరించలేని ఈ నీచతకంటె,

దుఃఖం,స్యాత్ వా, సుఖం, స్యాత్, వా = దుఃఖం రానీ, సుఖం రానీ,

క్షాత్ర-భాజః, మానినః, మృతిః, ఉచితతరా = క్షాత్రం ఉన్న అభిమానవంతుడికి చావే ఇంకా మంచిది.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**ధర్మరాజః** (భీమ ముపసర్ప్య)అనుజ!భీమసేన!త్వం కస్మా దాత్మహత్యా
మీహసే! వాసుదేవ! నఖలావ్యమాత్రం కుఠారదుర్భేద్య మకరోః
ఖలు! పాంచాలి! భీమక్రోధానలశుష్కేంధనాయమానవచనా
న్యేవ భణసి ఖలు! సహదేవకుమార! బాధితస్యా ప్యన్యాన్
కిమ ప్యవదత స్తవైవ కిం గురుష్వపరాధః?

(భీమం, ఉపసర్ప్య= భీముణ్ణి సమీపించి)

అనుజ! భీమసేన! త్వం, కస్మాత్, ఆత్మ-హత్యాం, ఈహసే ? = తమ్ముడూ! భీమా! నీవెందుకు ఆత్మహత్య చేసుకోవటం?

వాసుదేవ! నఖ-లావ్య-మాత్రం, కుఠార-దుర్భేద్యం, అకరోః, ఖలు ! = కృష్ణా! గోటితో తెగే దానిని, గొడ్డళ్ళకుకూడ అలవి గానట్లు చేసావు కదా!

పాంచాలి! = ద్రౌపదీ!

భీమ-క్రోధ-అనల-శుష్క-ఇంధనాయమాన-వచనాని,ఏవ, భణసి,ఖలు! = భీముని కోపాగ్నికి ఎండుకట్టెల లాంటి మాటలు మాట్లాడావు కదా!

సహదేవ-కుమార! = నాయనా సహదేవా!

బాధితస్య,అపి,అన్యాన్,కిం,అపి,అవదతః, తవ,ఏవ,కిం, గురుషు,అపరాధః?= బాధ పడ్డా కూడా ఇతరులను ఏమీ అనని నీవేనా పెద్దల పట్ల అపరాధం చేశావు?

(భీమాద్గదామాదాయ)

భార్యా యస్య పరైస్సదస్యవమతా, జ్ఞాత్యాశ్రయాంబా కృతా,
సోదర్యా స్సహభార్యయా వనభువి క్లేశైర్భృశం పీడితాః

**త్యక్త్వా ద్యూతపరస్య తస్య చ శిరః క్షత్రబ్రువస్యాపి మే,**

**కస్మా ద్భీమమనాగసం తు కురుషే లక్ష్యం తవైనం గదే! 82**

**(భీమాత్, గదాం, ఆదాయ = భీముని దగ్గర నుండి గదను తీసుకొని )**

**గదే! = ఓ గదా!**

**యస్య, భార్యా, సదసి, పరైః, అవమతా = ఎవడి భార్య సభలో శత్రువులచేతిలో అవమానపడిందో,**

**యస్య, అంబా, జ్ఞాతి-ఆశ్రయా, కృతా = ఎవడి తల్లి దాయాదుల ఇంట్లో తలదాచుకోవలసి వచ్చిందో,**

***పాండవులు అడవులకు పోయేటప్పుడు కుంతిని విదురుడి ఇంట వదలి వెళ్ళారు.***

**యస్య,భార్యయా సహ, సోదర్యాః, వన-భువి, క్లేశైః, భృశం, పీడితాః = ఎవడి భార్య, తమ్ముళ్ళు, అడవుల్లో నానా కష్టాలూ పడి బాధ పెట్టబడ్డారో,**

**ద్యూత-పరస్య, క్షత్ర-బ్రువస్య, తస్య, మే, శిరః, అపి, త్యక్త్వా = ఆ జూదరిని, క్షత్రియాధముడను ఐన నా తలను వదలిపెట్టి,**

**న-ఆగసం, ఏనం, భీమం, తవ, లక్ష్యం, కస్మాత్, కురుషే ? = ఏ పాపమూ చేయని ఈ భీముడిని ఎందుకు నీకు గురిగా చేసుకొంటావు?**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.***

**కృష్ణః** **(ఆత్మగతమ్)** అతివర్తతే సన్నివేశః. తద్భీమం యథా పూర్వం కరిష్యామి. **(జనాంతికం ధర్మజం ప్రతి)** యుధిష్ఠిర! కో ఽయం భ్రమ స్తవాపి? పశ్యైష ప్రసన్న కరోమి భీమం. **(భీమం ప్రతి )**వాయునందన! పరమశాంతస్య, స్వభావగంభీరస్య, సహిష్ణో, రప్రకటీకృతఖేదస్య తవాగ్రజస్యాపి మనఃఖేద మకారయః ఖలు! ద్రౌపదీ శోకనిర్వాపణప్రధానాధార స్త్వమేవైవమ్ సాహసం కరోషి చేత్,

(ఆత్మగతమ్ = తనలో )

సన్నివేశః, అతివర్తతే. తత్, భీమం, యథా-పూర్వం, కరిష్యామి = సన్నివేశం చేయి దాటి పోతున్నది. కాబట్టి భీముడిని ఎప్పటిలాగే చేస్తాను.

(జనాంతికమ్, ధర్మజమ్, ప్రతి = ఒక్కడికే వినబడేటట్లు, ధర్మరాజుతో )

యుధిష్ఠిర! తవ, అపి, అయం, భ్రమః, కః = ధర్మజా! నీకు గూడ ఈ వెర్రి ఏమిటి?

ఏషః, భీమం, ప్రసన్నం, కరోమి,పశ్య= ఇదుగో భీముడిని శాంతపరుస్తా చూడు!

(భీమమ్, ప్రతి = భీముడితో )

వాయు-నందన! = భీమా!

పరమ-శాంతస్య, స్వభావ-గంభీరస్య = ఎంతో శాంతుడూ, లోతుమననసువాడూ, సహిష్ణోః, అ-ప్రకటీకృత-ఖేదస్య = ఓర్పుగలవాడూ, తన బాధను ఎప్పుడూ బయట పెట్టని వాడూ ఐన

తవ, అగ్రజస్య, అపి, మనః-ఖేదం, అకారయః ఖలు! = నీ అన్నకుకూడా మనసు నొచ్చుకొనేటట్లు చేసావే!

ద్రౌపదీ-శోక-నిర్వాపణ-ప్రధాన-ఆధారః, త్వం, ఏవ, ఏవం, సాహసం, కరోషి చేత్ = ద్రౌపది శోకం తీర్చే ముఖ్యుడివి నీవే ఇలా తొందరపడితే,

ఆచార్యభీష్మకృపకర్ణగిరిప్రపూర్ణే
కౌరవ్యసైన్యజలధౌ నితరా మగాధే,
త్వత్సైన్యపోత మవతార్య సుఖేన నీత్వా
క స్త్వామృతే గమయితుం జయతీర మీశః? 83

నితరాం, అగాధే, ఆచార్య-భీష్మ-కృప-కర్ణ-గిరి-ప్రపూర్ణే = అతి లోతైనదీ, భీష్మద్రోణకృపకర్ణులనే కొండలతో నిండినదీ, ఐన

కౌరవ్య-సైన్య-జలధౌ = కౌరవసైన్యం అనే సముద్రంలోనికి

త్వత్-సైన్య-పోతం, అవతార్య, సుఖేన, నీత్వా = నీ సైన్యం అనే ఓడను దించి,

క్షేమంగా నడపి,

జయ-తీరం, గమయితుం, త్వాం, ఋతే, కః, ఈశః ? = గెలుపు గట్టుకు చేర్చటానికి, నీవు తప్ప ఇంకొక మొనగాడు ఎవడు/ఏడి?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

భ్రాతుర్నిశమ్య వచనం యదభాషథాస్త్వం
శ్రుత్వా త, దేవ మవదం నను విస్మితోఽహమ్.
కేనామ తే భుజబలిన్ న విదంతి శౌర్యం!
ప్రాప్తోఽప్యయం ప్రకటనావసర శ్చ తస్య. 84

భ్రాతుః, వచనం, నిశమ్య, త్వం, యత్, అభాషథాః, తత్. శ్రుత్వా = మీ అన్న మాటలు విన్నతర్వాత నీవు అన్న మాటలను విని,

విస్మితః, అహం, ఏవం , అవదం నను! = ఆశ్చర్యపడి నేనట్లా అన్నాను సుమా!

భుజ-బలిన్!, తవ, శౌర్యం, కే, నామ, న, విదంతి ? = బాహుబలశాలీ! నీ పరాక్రమం ఎవరికి మాత్రం తెలియదు?

తస్య, ప్రకటన-అవసరః చ, అయం, ప్రాప్తః = ఆ పరాక్రమాన్ని చూపవలసిన సందర్భం కూడ, ఇదుగో రానే వచ్చింది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

అన్యచ్చ, ఆదితోఽపి కౌరవాణాం దుష్టచేష్టానా త్వమేవ
లక్ష్యబిందుః .

అన్యత్ చ, ఆదితః, అపి, కౌరవాణాం, దుష్ట-చేష్టానాం, లక్ష్య-బిందుః, త్వం, ఏవ = ఇంకొకటి. మొదటినుండీ, కౌరవుల పాడు పనులకు అన్నిటికీ గురి నీవే గదా!

'భీమే నష్టే సులభవిజయంప్రాప్నువామే' తి బుద్ధ్వా,
తేషాం ద్వేష స్త్వయి నను సదా నిష్ఠితో బాల్యతో ఽపి,
బద్ధ్వా పాశైః శయిత మురగై ర్దంశయిత్వా ఽక్షిపన్ యే

నద్యాం త్వాం, తైః కథమివ పరైః సంధిమే వేహసే త్వమ్? 85

భీమే, నష్టే, సులభ-విజయం, ప్రాప్నువామ, ఇతి బుద్ధ్వా = భీముడొక్కడు చనిపోతే, సులభంగా గెలవవచ్చు గదా అనే ఆలోచనతో,

బాల్యతః, అపి,తేషాం, ద్వేషం, త్వయి, నిష్ఠితః, నను! = చిన్నప్పటినుండీ వాళ్ళ ద్వేషం అంతా నీ మీదనే నిలచి ఉన్నది గదా!

శయితం, ఉరగైః, దంశయిత్వా, పాశైః, బద్ధ్వా, నద్యాం, యే, ఆక్షిపన్ = నిన్ను, నిద్రిస్తున్న వాణ్ణి పాములతో కరపించి, తాళ్ళతో కట్టి నదిలోకి ఎవరు విసరివేసారో,

తైః, పరైః, త్వం, సంధిం, ఏవ, కథం, ఇవ, ఈహసే ? = అట్లాంటి శత్రువులతో సంధే కావాలని ఎట్లా అనుకొంటున్నావయ్యా!

*ఛందస్సు : మందాక్రాంత . మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

*(చిన్నప్పుడు, భీముణ్ణి చంపటానికి కౌరవులు అతడికి విషాన్నం పెట్టారు. పాములతో కరపించారు. నిద్రిస్తున్న వాడిని కట్టివేసి నదిలోనికి విసిరారు. తంతే పోయి బూరెలబుట్టలో పడ్డట్టు, అలా నదిలో పడ్డ భీముడు నాగలోకం చేరి అక్కడ నాగరసాయనం తాగి పదివేల ఏనుగుల బలం సంపాదించాడు. ఈ నాగలోకం కథ కొన్ని ప్రతులలోనే ఉన్నది, అది వేరే సంగతి. )*

ఏతావ ద్దౌష్ట్య మపి తేషాం విస్మృత్య కథ సంధిం విధాతుం
మాం ప్రచోదయసీతి నావగచ్ఛామి.

తేషాం, ఏతావత్, దౌష్ట్యం,అపి,విస్మృత్య=వాళ్ళ అంత దుర్మార్గాన్ని కూడా మరచి, సంధిమ్, విధాతుం, మాం, కథం, ప్రచోదయసి, ఇతి, న, అవగచ్ఛామి = సంధి చేయుమని నన్నెలా ప్రేరేపిస్తున్నావో నాకైతే అర్థమే కావటం లేదు.

**భీమః** **(శాంతః)** కృష్ణ! కస్మాన్మాం పునః పునరపి ప్రలాపయసి?

**(శాంతః= చల్లబడి)**

కృష్ణ! కస్మాత్, పునః, పునః, అపి, మాం, ప్రలాపయసి? = కృష్ణా! ఎందుకు నాచేత

మళ్ళీ మళ్ళీ వాగిస్తావు?

యస్మా దపశ్య మవదన్ రిపుకృష్టభార్యాం,
యస్మా దసహ్య మసహే వనవాసఖేదం,
యస్మా దభూవ మహ మన్యనృపస్య భృత్యః
తస్మా, త్ప్రయత్నశమితోఽ నురుణధ్మి సంధిమ్ 86

రిపు-కృష్ట-భార్యాం, అవదన్, యస్మాత్, అపశ్యం = పగవాళ్ళు ఈడ్చిన భార్యను కూడా మాట్లాడకుండ చూస్తూ దేనివలన ఉన్నానో,

అసహ్యం, వన-వాస-ఖేదం, యస్మాత్, అసహే = భరించరాని వనవాసకష్టాన్ని కూడా దేనివలన భరించానో,

అహం, అన్య-నృపస్య, భృత్యః, యస్మాత్, అభూవం = నేను మరొక రాజుకు సేవకుడిగా కూడా దేనివలన ఉన్నానో,

తస్మాత్, ప్రయత్న-శమితః, సంధిం, అనురుణధ్మి = దానివలననే, బలవంతంగా శాంతపడి సంధికి ఒప్పుకొంటున్నా.

*(ఇక్కడ 'యస్మాత్, తస్మాత్' అనే మాటలకు, 'దేనివలననో',దానివలన' అనే కాకుండా 'ఎవనివలననో,' వానివలన' అని కూడా అర్థం చెప్పవచ్చు. అప్పుడు, ' ఏ ధర్మరాజువలన అవన్నీ చేసానో ,ఆ ధర్మరాజువలననే సంధికి సరే అన్నాను.' అని భీముడి మాటలకు అర్థం చెప్పవచ్చు. )*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యద్యపి, సంధిప్రస్తావే ఆంబికేయ మేవం వద.
అంధే త్వయి త్వదనుజో ఽ పి జనప్రియత్వాత్
పాణ్డు ర్నృపో ఽ భవదిహామరణం పితా నః
అస్మాక మర్థ మధునా ఽపి విభజ్య రాజ్యం
దత్వా సుఖం వస తనూజశుభాని శృణ్వన్. 87

యద్యపి, సంధి-ప్రస్తావే, ఆంబికేయం, ఏవం, వద = ఐనా గానీ, సంధిమాటలప్పుడు ధృతరాష్ట్రుడితో ఇట్లా చెప్పు.

త్వయి, అంధే = నీవు అంధుడవు గావటంతో ( సతి సప్తమి),
త్వత్-అనుజః, అపి, జన-ప్రియత్వాత్ = నీకంటె చిన్నవాడైనా, ప్రజలకు నచ్చినవాడవటంతో,
నః, పితా, పాణ్డుః, ఆమరణం, ఇహ, నృపః, అభవత్ = మా తండ్రి పాండువు, తాను చనిపోయేటంత వరకు ఈ రాజ్యానికి రాజుగా ఉన్నాడు.
అధునా, అపి, అస్మాకం, అర్థం, రాజ్యం, విభజ్య, దత్వా = ఇప్పుడు గూడ మాకు సగం రాజ్యం పంచి ఇచ్చి,
తనూజ-శుభాని, శృణ్వన్, సుఖం, వస = నీ కొడుకుల శుభాలన్నీ వింటూ హాయిగా బతుకు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

> యద్యేవం కర్తుం నాంగీకరోషి చేత్,
> పయఃప్రాయాన్ కృత్వా తవ శత సుతాన్ మద్భుజ గదా
> భుజంగ్యాః , పశ్యత్సు క్షితిపతిషు దాస్యామి భృతయే,
> అహమ్ కాన్శ్చిత్ గ్రామాన్, తవసుతవధూభ్యో, యది ధృతౌ
> యువాభ్యాం చ; జ్ఞాస్య స్యపహసితకృష్ణాగ్రహఫలమ్.     88

యది,ఏవం, కర్తుం, న, అంగీకరోషి, చేత్ = ఒకవేళ ఇలా చేయటానికి ఒప్పుకోకపోయావు - అనుకో-

తవ, శత-సుతాన్, మత్-భుజ-గదా-భుజంగ్యాః, పయః-ప్రాయాన్, కృత్వా = నీ నూరుగురు కొడుకులను నా చేతిలోని గద అనే పాముకు పాలుగా చేసి,

తవ, సుత-వధూభ్యః, యది, ధృతౌ, యువాభ్యాం, చ, భృతయే= నీ కోడళ్ళకును, (అప్పటికి) బతికి ఉంటే మీ ఇద్దరికిని, తిండికోసమని,

కాస్, చిత్, గ్రామాస్, పశ్యత్సు, క్షితి-పతిషు, అహం, దాస్యామి = కొన్ని ఊళ్ళను రాజులందరి సమక్షంలో నేనే ఇస్తాను.

అపహసిత-కృష్ణా-ఆగ్రహ-ఫలం, జ్ఞాస్యసి = మీరు ఎగతాళి చేసిన ద్రౌపదికి కలిగిన పట్టుదల ఫలితం ఏమిటో నీవు అప్పుడు తెలుసుకొంటావు.

*(ఆగ్రహం అనే మాటకు 'పట్టుదల' అని అర్థం. కాని తెలుగులో 'కోపం' అనే అర్థంలో తరచుగా వాడుతారు.)*

*ఛందస్సు: శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 4, 6 ల తర్వాత యతులు.*

**ద్రౌపదీ.** నాథ! కార్తికరాకాశీతకిరణకిరణసదృశైరేతైస్తవ వచనైర్మమ మనోవ్యథా నిర్వాపితేవైవ.

నాథ! కార్తిక-రాకా-శీతకిరణ-కిరణ-సదృశైః, ఏతైః, తవ, వచనైః = నాథా! కార్తికపౌర్ణమి నాటి చంద్రుని కిరణాలవంటి ఈ నీ మాటలవలన,

మమ, మనః-వ్యథా, నిర్వాపితా, ఏవ, ఇవ = నా మనసులో బాధ మొత్తం తీరి పోయినట్లే అనిపిస్తున్నది.

**భీమః** వీరపత్ని! యాజ్ఞసేని!
**రణహతభర్తృక కౌరవ-**
**కాంతానాం కనకసూత్ర పాతేన,**
**తవ హర్షబాష్ప పాతో ఽ**
**ప్యచిరేణ భవిష్యతీతి విశ్వసిహి.** 89

వీరపత్ని! యాజ్ఞసేని! = వీరపత్నీ! ద్రౌపదీ!

రణ-హత-భర్తృక-కౌరవ-కాంతానాం, కనక-సూత్ర-పాతేన = యుద్ధంలో మగళ్ళు

చచ్చిన కౌరవస్త్రీల పసుపుతాళ్ళు తెగి పడటంతో పాటే,

*[బంగారం అనే అర్థాన్ని ఇచ్చే కనకం మొదలైన మాటలకు, రాత్రి అనే అర్థం ఇచ్చే నిశ మొదలైన మాటలకు, "పసపు / పసుపు" అని అర్థం కూడ వస్తుంది.]*

తవ, హర్ష-బాష్ప-పాతః, అపి, అచిరేణ, భవిష్యతి,ఇతి, విశ్వసిహి = నీకు ఆనంద బాష్పాలు రాలి పడటం గూడా త్వరలోనే జరగ బోతుందని నమ్ము!

*ఛందస్సు : ఆర్య (గీతి)*

**కృష్ణః** **(ఆత్మగతమ్)** ఇదానీం నామ , సముత్పాటితాలానో
మదవారణః ప్రశాంతః. **(ప్రకాశమ్)** అర్జున! నకుల సహదేవౌ!
అపి యూయంచ కిమపి సందేశయితు మిచ్ఛథ?

(ఆత్మగతమ్ = తనలో)

సముత్పాటిత-ఆలానః, మద-వారణః, అధునా, నామ, ప్రశాంతః!= కట్టుకొయ్యను పెరుకుకొన్న మదపుటేనుగు, ఇప్పుడూ నెమ్మదించింది!

( ప్రకాశమ్ = పైకి )

అర్జున! నకుల-సహదేవౌ! =అర్జునా! నకులా! సహదేవా!

యూయం, చ, కిమ్, అపి, సందేశయితుం, అపి, ఇచ్ఛథ?= మీరు గూడ ఏమైన సందేశం చెప్పి పంపాలనుకొటున్నారా!

**అర్జునః** యావద్వాచ్యం ధర్మజేనోదితం తత్,
దూతస్సాక్షా ద్దైవమూర్తి స్త్వమేవ
నాన్యం వాచ్యం దేవ! సర్వాధికారః
సంధిం యుద్ధం వా విధాతు తవైవ. 90

దేవ! యావత్, వాచ్యం, తత్, ధర్మజేన, ఉదితం = దేవా ! ఎంత చెప్పాలో అదంతా ధర్మరాజు చెప్పనే చెప్పాడు.

దైవ-మూర్తిః, సాక్షాత్, త్వం, దూతః = భగవంతుడి రూపానిపైన నీవే స్వయంగా

దూతవు.

అన్యం, న వాచ్యం = మరేదీ చెప్పవలసింది లేదు.

సంధిం, యుద్ధం,వా, విధాతుం, సర్వ-అధికారః, తవ, ఏవ = సంధినైనా యుద్ధాన్నైనా కుదర్చటానికి పూర్తి అధికారం నీకే.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తరవాత యతి.*

తథాపి మనుష్యసహజాహంయుతయా, యత్కించి
దనుపదేశధియా మయోచ్యమానం శ్రోతు మర్హసి.

తథా, అపి = అలా ఐనప్పటికి,

మనుష్య-సహజ-అహంయుతయా = సహజంగా మనిషికుండే అహంకారం కారణంగా

న-ఉపదేశధియా, మయా, ఉచ్యమానం, యత్, కించిత్, శ్రోతుం, అర్హసి = ఉపదేశిస్తున్నట్లు కాక నేను చెప్పే ఏ కొంచెమో విను. )

కే వా త్యజంతి తరుణీ మచిరానుభూతామ్?
కే నామ సర్వధరణీంచ చిరానుభూతామ్?
దైవాద్వినా సురపతేరపి నాతిగమ్యాత్?
దుర్యోధనస్య విషయేపిచ నాపవాదః 91

సుర-పతేః, అపి, న, అతిగమ్యాత్, దైవాత్, వినా = ఇంద్రుడికైనా దాటరాని దైవంవలన తప్ప,

అచిర-అనుభూతాం, తరుణీం, కే, వా, త్యజంతి ? = కొద్ది కాలమే అనుభవించిన యువతిని ఎవరు వదలుకొంటారు?

చిర-అనుభూతాం, సర్వ-ధరణీం చ, కే నామ, త్యజంతి ? = ఎంతో కాలం అనుభవించిన రాజ్యాన్ని గూడ ఎవరు మాత్రం వదలుకొంటారు?

దుర్యోధనస్య, విషయే, అపి, చ, న, అపవాదః = దుర్యోధనుడి విషయంలో గూడ

అంతే, ఈ నియమం వర్తించక పోవటం ఉండదు.

*ఛందస్సు : వసంతతిలక . త భ జ జ గ గ .*

తత్రాపి శకునిమాయాజాలప్రవిష్టశ్చ, కర్ణప్రతాపవిశ్వాసీ చ,
భీష్మద్రోణకృపాశ్వత్థామాదిదుర్జయవీరవర్గపరిపాలిత శ్చ,
నిజకపటోపాయానుకూలీకృతతాతలాలిత శ్చ, స కథం
త్యజతి?

తత్ర, అపి, శకుని-మాయా-జాల-ప్రవిష్టః, చ = అందునా, శకుని మాయల వలలో చిక్కుకున్నవాడు,

కర్ణ-ప్రతాప-విశ్వాసీ, చ = కర్ణుడి పరాక్రమం మీద నమ్మకం ఉన్నవాడూ,

భీష్మ-ద్రోణ-కృప-అశ్వత్థామ-ఆది-దుర్జయ-వీర-పరిపాలితః,చ=భీష్ముడు, ద్రోణుడు, కృపుడు, అశ్వత్థామ మొదలైన అజేయమహావీరుల రక్షణలో ఉన్నవాడు,

నిజ-కపట-ఉపాయ-అనుకూలిత-తాత-లాలితః,చ=తన కపటాలోచనలకు అన్నిటికీ అనుకూలుడైన తండ్రి గారాబం గలవాడు,

సః, కథం, త్యజతి? = వాడెలా వదలుతాడు?

"మహీ న సూచ్యగ్రసమాపి దీయతే
తవే" తి వార్తాం సమదేశయత్ ఖలు!
గ్రామాన్ కథం పంచ స నః ప్రదాస్యతి?
జ్ఞాత్వాపి కస్మాదిదమద్య లాఘవమ్? 92

సూచీ-అగ్ర-సమా, మహీ, అపి, తవ, న దీయతే, ఇతి = 'సూదిమొన అంత నేల గూడ నీకీయను' అని

వార్తాం, సమదేశయత్, ఖలు! = (సంజయుడి ద్వారా) సందేశం పంపాడు గదా!

*( 'వాడి ములు మోపినంతైన వసుధ నీసగ ననుచు సూచించె గద సంజయుని మొగమున.' అని ఇక్కడ మూలనాటకంలో ఉన్నది. కాని, 'సూది మొన అంత*

*భూమిని కూడ ఈయను.' అని సంజయుని ద్వారా ధృతరాష్ట్రుడుగాని, దుర్యోధనుడుగాని, ఎవరూ వార్తను పంప లేదు. ఆ మాటను, తరువాత ఎప్పుడో కృష్ణుడి దౌత్యం సమయంలో, కృష్ణుడితో దుర్యోధనుడు అన్నాడు. రంజనకోసం కవులు ఇలా ఇక్కడే వ్రాసారు.)*

సః, నః, పంచ, గ్రామాన్, కథం, దాస్యతి ? = *అలాటి వాడు* మనకు ఐదూళ్ళను ఎలా ఇస్తాడు?

జ్ఞాత్వా, అపి, అద్య, ఇదం, లాఘవం, కస్మాత్ ? = తెలిసిగూడా, ఇప్పుడు ఈ *(అడుక్కొనే)* చిన్నతనం ఎందుకు?

*ఛందస్సు : ఉపజాతి. 1, 2 పాదాలు వంశస్థం – జ త జ ర , 3, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర .*

అయం తు మమాభిప్రాయః. భవతు, సభాయాం పితామహం
చ ద్రోణాచార్యం చోద్దిశ్య, మమ వచనా దేవం బ్రూహి.

అయం తు, మమ, అభిప్రాయః = ఇది నా అభిప్రాయం మాత్రమే.

భవతు, సభాయాం, పితామహం, చ, ద్రోణ-ఆచార్యం, చ, ఉద్దిశ్య = సరే, కురుసభలో, తాత భీష్ముడికీ, గురువు ద్రోణుడికీ,

మమ, వచనాత్, ఏవం, బ్రూహి = నా మాటగా ఇలా చెప్పు.

సూతాన్వయిప్రణయవర్ధితగోత్రవైరో
దుర్యోధనః, కిముచిత స్తదనుగ్రహో వః !
యూయం చ తం ప్రతినయధ్వ మధర్మమార్గాత్,
భీతో ౕస్మి గాణ్డివధరో ౕపి రణా ద్భవద్భ్యః 93

దుర్యోధనః, సూత-అన్వయి-ప్రణయ-వర్ధిత-గోత్ర-వైరః = దుర్యోధనుడు, సూతుడైన కర్ణుడి స్నేహం వలన కుటుంబవైరం పెంచుకొన్నవాడు.

తత్-అనుగ్రహః, వః, ఉచితః కిం? = వాడిపట్ల అనుగ్రహం మీకు తగునా!

యూయం, చ, తం, అ-ధర్మ-మార్గాత్, ప్రతినయధ్వం = మీరు గూడ వాడిని అధర్మమార్గంనుండి మళ్ళించండి.

గాండివ-ధరః, అపి, భవద్భ్యః, రణాత్, భీతః, అస్మి = నాకు గాండీవం ఉన్నప్పటికీ కూడ, మీతో యుద్ధం అంటే భయపడుతున్నాను.

యది స భవద్భిశ్చ అనునేతుం న శక్యశ్చేత్,
**అపచరితం పౌత్రై రితి,**
**శిష్యై రపరాద్ధ మితి చ న విచింత్య ,**
**అస్మా ననుమన్యధ్వం,**
**విశిఖై స్తస్యోద్ధతిం వినేష్యామః** 94
ఇతి.

యది, సః, భవద్భిః చ, అనునేతుం, న, శక్యః, చేత్ = ఒకవేళ వాడు మీకుగూడ నచ్చజెప్పటానికి లొంగకపోతే గనుక,

పౌత్రైః, అపచరితం, ఇతి, శిష్యైః, అపరాద్ధమ్, ఇతి చ, న, విచింత్య = మనుమలే అపచారం చేశారే అనీ, శిష్యులే అపరాధం చేశారే అనీ, మీరు అనుకోకుండా,

అస్మాన్, అనుమన్యధ్వం = మమ్ము అనుమతించండి.

తస్య,ఉద్ధతిం,విశిఖైః,వినేష్యామః=వాడి పొగరును బాణాలతో మేము పోగొట్టుతాం.

*ఛందస్సు : ఆర్య (గీతి) .*

ఇతి = అని చెప్పు .

**కృష్ణః** **(సశిరఃకంపమ్)**సమద శాత్రవఫణాధర నకుల! నకుల! క స్తవాభిప్రాయః ?

(స-శిరః-కంపమ్ = తల పంకిస్తూ)

(సమద-శాత్రవ-ఫణాధర-నకుల! నకుల! = పొగరెక్కిన శత్రువులనే పాముల పాలిటి ముంగిస లాంటి నకులా!

తవ, అభిప్రాయః, కః = నీ ఉద్దేశం ఏమిటి?

*( నకులం అంటే సంస్కృతంలో ముంగిస అని అర్థం. ఈ మాటకు ఉన్న ఈ అర్థం మీద, భట్టనారాయణుడి వేణీసంహారనాటకంలో రెండో అంకంలో ఒక శ్లేషచమత్కారం ఉంది.)*

**నకులః** జనార్దన!

**న రాజ్య కాంక్షా వసతాం వనే నః,**
**తేషాం న దుర్బుద్ధి రియం తదాసీత్,**
**నిర్వర్తితే ఽస్మత్సమయే ఽర్థ రాజ్యే**
**వృతే ఽద్య తేషా మభవ ద్దురాశా.** **95**

(జనార్దన = కృష్ణా!

వనే,వసతాం,నః,రాజ్య-కాంక్షా,న = అడవులలో ఉండగా మనకు రాజ్యకాంక్ష లేదు.
తదా,తేషాం, ఇయం,దుః-బుద్ధిః, న,ఆసీత్= అప్పుడు వాళ్ళకూ ఈ దుర్బుద్ధి లేదు.
అస్మత్-సమయే, నిర్వర్తితే, అర్థ-రాజ్యే, వృతే = మన నియమం చెల్లించి, అర్థరాజ్యం అడగగానే,
తేషాం, అద్య, దురాశా, అభవత్ = వాళ్ళకు ఇప్పుడు (మన *భాగం ఎగగొట్టాలనే*) దురాశ పుట్టింది.
ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .

తథాపి

**తథావిధ మహంయవస్తు సమదేశయన్నామ తే**
**సునిశ్చితసుఖా త్కథం వ్యపనయంతి సామ్నః కురూన్?**
**విరాటనగరేపురార్జునశరాహతాంగా భృశం,**

స్వయం కురుపితామహ శ్శరగురు ర్జనా శ్చేతరే?      96

(తథా, అపి = అట్లా ఐనప్పటికీ,

అహంయవః, తు, తథా-విధం, సమదేశయస్, నామ = అహంకారులు గాబట్టి ఆవిధంగా-సంజయునిద్వారా- మనకు సందేశం వాళ్ళు పంపితే పంపారు గాక! స్వయం, కురు-పితామహః, శర-గురుః, ఇతరే, జనాః, చ = సాక్షాత్తూ భీష్ముడూ, ద్రోణుడూ, ఇంకా ఇతరులూ

పురా,విరాట-నగరే, భృశం, అర్జున-శర-ఆహతాంగాః = మునుపు, విరాటనగరంలో అర్జునుడి బాణాలకు బాగా దెబ్బతిన్న దేహాల వాళ్ళు! వాళ్ళంతా,

సు-నిశ్చిత-సుఖాత్, సామ్నః, కురూన్, కథం, వ్యపనయంతి ? = తప్పక సుఖాన్ని ఇచ్చే సామమార్గంనుండి కౌరవులను ఎలా పక్కకు మళ్ళిస్తారు?

ఛందస్సు *: పృథ్వి . లక్షణం: జ స జ స య ల గ , 8 తర్వాత యతి.*

*(పాండవులు విరాటనగరంలో ఉండగా వారిని గుర్తించి బయట పెట్టాలని దుర్యోధనుడు విరాటుడి గోవులను రెండు చోట్ల దాడిచేసి పట్టుకొన్నాడు. దక్షిణంవైపు సుశర్మ వెళ్ళాడు. ఉత్తరంవైపు దుర్యోధనుడు తన బలమంతటితోటీ వెళ్ళాడు. అప్పటికి తమ గడువు తీరింది గాబట్టి అర్జునుడు బయటకు వచ్చి ఉత్తరాన కౌరవులనందరినీ ఓడించి గోవులను మళ్ళించుకొని వెళ్ళాడు. )*

సమరా ద్విశంకితుం కిం వయంనామ శక్తిసాధనహీనాః? ధర్మజం చాపధారిణం కోనామ అతిక్రామతి? అన్యే పాణ్డవాశ్చ, విరాట ద్రుపద ధృష్టద్యుమ్న సాత్యకి కాశిపతి చేదిరాజాది ప్రధాన యోధాశ్చ,విశేషత శ్చక్రరక్షక స్స్వం చ సర్వేపి విఖ్యాత విక్రమా ఏవ. ధర్మతనయో యుద్ధవిముఖ ఇతి యావ త్తే భావయంతి తావ త్తే వీరాలాపానేవ భాషంతే. తత్, సంధయే

యతమాన ఏవ యుద్ధాయ చ బుద్ధిం వర్ధయ.

సమరాత్, విశంకితుం, వయం, నామ, శక్తి-సాధన-విహీనాః, కిం? = యుద్ధానికి వెనుకంజ వేయటానికి, మనం మాత్రం శక్తి సాధనాలు లేని వాళ్ళమా?

ధర్మజం, చాప-ధారిణం, కః, అతిక్రామతి ? = ధర్మరాజు విల్లు పట్టితే ఆయనను దాటిపోగల వాడెవడు?

అన్యే, పాండవాః, చ, = మిగిలిన పాండవులూ ,

విరాట-ద్రుపద-ధృష్టద్యుమ్న-సాత్యకి-చేదిరాజ-ఆది-ప్రధాన-యోధాః,చ=విరాటుడు, ద్రుపదుడు,ధృష్టద్యుమ్నుడు,సాత్యకి, ధృష్టకేతువు మొదలైన ముఖ్యయోధులు,

*[చేదిరాజు అంటే చేదిదేశపు రాజు, అప్పుడు ధృష్టకేతుడు . ఇతడు శిశుపాలుడి కొడుకు .శిశుపాలుడి తరువాత చేదిదేశానికి రాజైనాడు.]*,

విశేషతః, చక్రరక్షకః, త్వం, చ, సర్వే, విఖ్యాత-విక్రమాః, ఏవ = ప్రత్యేకించి చక్రరక్షకుడవైన నీవూ. అందరూ, పేరుమోసిన శౌర్యవంతులే.

ధర్మ-తనయః, యుద్ధ-విముఖః, ఇతి, యావత్, తే, భావయంతి = ధర్మరాజు యుద్ధానికి ఇష్టపడడని ఎంతకాలం వాళ్ళు అనుకొంటారో,

తావత్, తే, వీర-ఆలాపాన్, ఏవ, భాషంతే = అంతకాలం వాళ్ళు బీరాలే పలుకుతూ ఉంటారు.

తత్, సంధయే, యతమానః, ఏవ, యుద్ధాయ, బుద్ధిం, చ, వర్ధయ = అందుకని, సంధికి ప్రయత్నిస్తూనే, యుద్ధానికి ఆలోచనను కూడ పెంచుతూనే ఉండు.

వయమపి సమరాయ ప్రస్థితా స్సంధయేవా,
యది న విదధతే తే సంధి మేతత్క్షణేన,
యుధి కురుజనకణ్ఠాః పార్థ శస్త్రై ర్విదీర్ణాః
బహుళరుధిరధారా నూతనా ఉద్వమంతు. 97

వయం, అపి, సమరాయ, సంధయే, వా, ప్రస్థితాః = మనం కూడా యుద్ధానికనీ,

సంధికనీ, రెండిటికీ సిద్ధమయ్యే బయలుదేరాము.

యది, తే, ఏతత్-పణేన, సంధిం, న, విదధతే = ఒకవేళ, వాళ్ళు గనుక ఈ (ఐదూళ్ళ) నియమంతో సంధి చేసుకోకపోతే,

యుధి, పార్థ-శస్త్రైః, విదీర్ణాః, కురు-జన-కంఠాః = యుద్ధంలో పాండవుల అస్త్రాలకు తెగిపడి, కౌరవుల కంఠాలు

బహుళ-రుధిర-ధారాః, నూతనాః, ఉద్వమంతు = ఎడతెగని కొత్తనెత్తుటి ధారలను కక్కుతాయి.

*[ఈ ఐదు ఊళ్ళూ ఇవి . అవిస్థలం, వృకస్థలం, మాకంది, వారణావతం, ఇంకేదైనా ఒక నగరం.]*

*ఛందస్సు : మాలిని. లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.*

(నేపథ్యే కోలాహలః . అనంతరమ్ )

మురశాసన దేవ తే రథో౽యం,
తురగై ర్వాయుజవై ర్విభాతి సజ్జః.
తవ ఘోషయతీహ యానవేళాం
కకుబాచుంబి రవైః ప్రయాణభేరీ. 98

(నేపథ్యే, కలకలః. తత్-అనంతరమ్ = తెరలో కలకలం. ఆ తర్వాత )

దేవ! మురశాసన! తే, రథః, అయం. వాయు-జవైః, తురగైః, సజ్జః, విభాతి = దేవా! కృష్ణా! నీ రథం ఇదుగో! గాలిలాగా పరుగెత్తే గుర్రాలతో సిద్ధంగా ఉంది.

ఇహ, ప్రయాణ-భేరీ, కకుప్-ఆచుంబి-రవైః, తవ, యాన-వేళాం,ఘోషయతి=ఇక్కడ ప్రయాణభేరి,దిక్కులనుతాకే తన శబ్దాలతో,నీ ప్రయాణవేళను చాటుతున్నది .

*( మురుడు అనే రాక్షసుణ్ణి చంపాడు గాబట్టి కృష్ణుణ్ణి మురారి, మరహరుడు, మురవైరి, మురాంతకుడు, మురశాసనుడు, మురరిపుడు అని అంటారు. ఈ మురుడు, నరకుడి అనుచరుడు.)*

**కృష్ణః** (నేపథ్యే దృష్ట్వా)ఏష ఆగత ఏవ. **(సహదేవం ప్రతి)** సహదేవ!
బుద్ధిమతస్తవ కా మతిః ?

**(నేపథ్యే, దృష్ట్వా=తెరలోకి చూసి)**

**ఏషః ఆగతః, ఏవ = ఇదిగో వచ్చేస్తున్నాను.**

**(సహదేవమ్, ప్రతి = సహదేవుడితో )**

**సహదేవ! బుద్ధిమతః, తవ, మతిః, కా?= సహదేవా! బుద్ధిమంతుడివైన నీ అభిప్రాయం ఏమిటి?**

**సహదేవః** **పృష్టం త్వయా మద్గురుణేతి చాస్మిన్**
**పృష్టస్య వక్తుం నియతం మమేతి,**
**వక్ష్యామి కించిత్ , యది వచ్మ్యయుక్తం,**
**దోషం మమార్యాః కృపయా క్షమంతు. 99**

**మత్-గురుణా, త్వయా, పృష్టః, ఇతి చ = నాకంటె పెద్దవాడవు నీవు అడిగావనీ, అస్మిన్, పృష్టస్య, మమ, వక్తుం, నియతం, ఇతి = అడిగితే నాకు చెప్పక తప్పదు గాబట్టీ,**

**కిం, చిత్, వక్ష్యామి = ఏదో చెపుతాను.**

**యది , అ-యుక్తం, వచ్మి, మమ, దోషం, ఆర్యాః, కృపయా, క్షమంతు = ఒకవేళ తప్పు మాట్లాడితే, పెద్దలు దయతో నా తప్పును క్షమించాలి.**

***ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .***

**ఏతే వదంత్యపి సమాంశకథాం బహూక్తైః ,**
**భాగః కథం భవతి నో రిపుభి ర్జితానామ్?**
**ద్యూతే తదైవ విభవ స్ససమస్తరాజ్యో**
**దుర్యోధనేన విజితో నను ధర్మజస్య! 100**

**ఏతే, బహు-ఉక్తైః, సమ-అంశ-కథాం, వదంతి, అపి = వీళ్ళంతా రకరకాల**

మాటలతో మన అర్ధరాజ్యం మాట చెపుతున్నారు గాని,

రిపుభిః, జితానాం, నః, భాగః, కథం, భవతి ? = పగవాళ్ళచేతిలో ఓడిపోయిన మనకు రాజ్యభాగం ఎలా ఉంటుంది?

ద్యూతే, స-సమస్త-రాజ్యః, ధర్మజస్య, విభవః = జూదంలో సమస్తరాజ్యంతో సహా ధర్మరాజుకున్న సంపద అంతా

దుర్యోధనేన, తదా, ఏవ, విజితః న,ను ! = దుర్యోధనుడిచేత ఆనాడే గెలుచుకొన బడలేదా?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యద్వా, మాయాద్యూతజయో యథార్థవిజయః కథం భవతీ
త్యాశంకితవ్యం చేత్,

యద్వా, 'మాయా-ద్యూత-జయః, యథార్థ-విజయః, కథం, భవతి ?' = పోనీ, ' మాయ జూదంలో గెలుపు నిజమైన గెలుపెట్లా ఔతుందీ? '

ఇతి, ఆశంకితవ్యం, చేత్ = అని శంకించవచ్చును గదా, అంటే,

క్షత్రై ర ప్యభిమానిభి స్సమయవాగ్భంగః కథం సహ్యతే ?
భూపాః కింన నలాదయశ్చ?విజితై ర్ద్యూతేషు కిం తైః కృతమ్?
కస్మాత్ క్రీడతు యో బిభేత్యపజయాత్? ద్వాభ్యాం కథం శక్యతే
ప్రాప్తుం ద్యూతజయం? 'కథం జిత' మితి ప్రశ్నో న యుక్తోధునా. 101

అభిమానిభిః,క్షత్రైః, అపి,సమయ-వాక్-భంగః,కథం,సహ్యతే?=అభిమానవంతులైన క్షత్రియులుగూడ ఒప్పందపు నియమాన్ని భంగపరచటాన్ని ఎలా సహిస్తారు?

నల-ఆదయః,చ,భూపాః,కిం,న? =నలుడూ మొదలైన వాళ్ళంతా రాజులు గారా!

ద్యూతేషు, విజితైః, తైః, కిం, కృతం ? = జూదాలలో ఓడిపోయి, వాళ్ళేం చేసారు?

*వాళ్ళు పందెపు నియమాలను పాటించలేదా! మనమూ అంతే. అని భావం.*

ద్యూత-జయం, ద్వాభ్యాం, ప్రాప్తుం, కథం శక్యతే ? = జూదంలో గెలుపు ఇద్దరికీ

రావడం ఎలా సాధ్యం?

కథం, జితం, ఇతి, ప్రశ్నః, అధునా, న యుక్తః = ఎలా గెలిచారూ అన్న ప్రశ్న ఇప్పుడు పనికిరాదు.

*ఆ వివాదమేదో అప్పుడే చూసుకోవలసింది.,* అని భావం.

*ఛందస్సు: మత్తేభం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

*( నలుడు అనేవాడు నిషధదేశపు రాజు, వీరసేనుడి కొడుకు. విదర్భ రాజకుమారి దమయంతిని స్వయంవరంలో భార్యగా పొందాడు. మహాదాత, సత్యనిష్ఠుడు, అందగాడు. హరిశ్చంద్రుడు, నలుడు, పురుకుత్సుడు, పురూరవుడు, సగరుడు, కార్తవీర్యుడు అనే ఆరుగురు ప్రాచీనభారతచక్రవర్తులలో నలుడు ఒకడు. కలిదోషానికి గురై, ఆ ప్రభావంతో, తన దాయాది ఐన పుష్కరుడితో జూదమాడి, అందులో రాజ్యాన్ని పోగొట్టుకొని, భార్య దమయంతితోపాటు అడవులపాలైనాడు. కథ భారతంలో ప్రసిద్ధం. హర్షుడి నైషధకావ్యంతో పూర్వభాగకథ ఇంకా ప్రసిద్ధం. )*

అథవా, పాంచాలీవరరూపేణ, ఆంబికేయేనై వాస్మాకం
రాజ్యం పునర్దత్త మితి వక్తవ్యం చేత్,

అథ,వా, పాంచాలీ-వర-రూపేణ = లేదా, ద్రౌపదికి ఇచ్చిన వరం రూపంలో ఆంబికేయేన,ఏవ,అస్మాకం,రాజ్యం, పునః, దత్తం,ఇతి,వక్తవ్యం,చేత్ = ధృతరాష్ట్రుడే మన రాజ్యం మనకు తిరిగి ఇచ్చాడు అని చెప్పవచ్చు గదా అంటే,

*(అంబిక కొడుకు కాబట్టి ధృతరాష్ట్రుడు ఆంబికేయుడు. అలాగే, అంబాలిక కొడుకు కాబట్టి పాండురాజు ఆంబాలికేయుడు. )*

పశ్యత్సు సర్వనృపతి ష్వదదాత్ స రాజ్యం,
తస్మై తదీయ సుత క్లిష్ట పరాభవాయై ;
భార్యార్జితం చ కిము న త్యజతో హ్రియా యౌ
క్షత్రౌ చ ; గాణ్డివగదాభరణౌ చ వీరౌ (ధరశ్చ గదాధరశ్చ) 102

సః, తదీయ-సుత-క్లీ ప్త-పరాభవాయ్తె, తస్త్మై = ఆ ధృతరాష్ట్రుడు, తన కొడుకులు పరాభవించిన ద్రౌపదికి,

సర్వ-నృపతిషు, పశ్యత్సు, రాజ్యం, అదదాత్ = రాజులందరి ఎదుటా రాజ్యం ఇచ్చాడు.

యౌ, క్షత్రౌ, గాండివ-గదా-ఆభరణౌ, చ, వీరౌ = క్షత్రియులూ, గదనూ గాండీవాన్నీ పట్టిన వాళ్ళూ ఐన వీరులు,

భార్యా-ఆర్జితం చ, హ్రియా, కిము,న, త్యజత? = భార్య సంపాదించిన దానిని, సిగ్గుపడి వదిలేయకుండ ఉంటారా?

*గాండివం పట్టినవాడు అంటే అర్జునుడు, గద పట్టిన వాడు అంటే భీముడు.*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

అతః, భాగయాచనం త్యక్త్వా, పరాక్రమప్రదర్శనఫలం
సమర మేవానుసరామః

అతః, భాగ-యాచనం, త్యక్త్వా = అందుకని, భాగం అడగటం మానివేసి,

పరాక్రమ-ప్రదర్శన-ఫలం, సమరం, ఏవ, అనుసరామః = పరాక్రమం చూపగా ఫలితాన్ని ఇచ్చే యుద్ధపు బాట పట్టుదాం.

ఏకో రాజా స్త్వితి న నియమో, భూరియం వీర భోజ్యా,
యుద్ధం కార్యం, భవతు విజయో క్షత్రవంద్యా మృతి ర్వా.
రాజ్యం భోజ్య విజితరిపుభి, ర్నిర్జితై స్స్వర్గసౌఖ్యం,
నాభ్యాం ద్వాభ్యా మపర ముచిత విద్యతే క్షత్రియాణామ్. 103

ఏకః, రాజా, అస్తు, ఇతి, నియమః, న = ఎవడో ఒకానొకడు రాజు కావాలని నియమం లేదు.

ఇయం, భూః, వీర-భోజ్యా = ఈ రాజ్యం వీరుల సొత్తు.

యుద్ధం, కార్యం, విజయః, క్షత్ర-వంద్యా, మృతిః వా, భవతు = యుద్ధమే

చేయదగ్గది. గెలుపే రానీ, లేదా క్షత్రియులంతా మెచ్చే చావే రానీ.

విజిత-రిపుభిః, రాజ్యం, భోజ్యం, నిర్జితైః, స్వర్గ-సౌఖ్యం, భోజ్యం = శత్రువులను గెలిస్తే, రాజ్యం అనుభవించచ్చు, ఓడితే వీరస్వర్గం అనుభవించ వచ్చు.

ఆభ్యాం, ద్వాభ్యాం, అపరం, క్షత్రియాణాం, ఉచితం, న విద్యతే = ఈ రెండు తప్ప మరొకటి , క్షత్రియులకు తగింది లేదు.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4,6 ల తర్వాత యతులు.*

**కృష్ణః** **(సహదేవ మాస్ఫాల్య)** సాధు, సహదేవ సాధు. కనీయానపి శ్లాఘ్యం మమ సమ్మతం వచోఽ వదః

(సహదేవం, ఆస్ఫాల్య = సహదేవుడిని – మెచ్చుకోలుగా - చరచి)

సహదేవ, సాధు, సాధు. = = సహదేవా! బలే బలే!

కనీయాన్, అపి, శ్లాఘ్యం, మమ, సమ్మతం, వచః, అవదః = చిన్నవాడవైనా, మెచ్చదగినట్లు, నాకు నచ్చినట్లు, మాట్లాడావు.

**సహదేవః** వాసుదేవ! దుర్యోధన స్సంధి మంగీకరిష్యతి వా నవేతి త్వం చ మమ సోదరా శ్చ భృశం శంకమానా అపి, స నిస్సందేహ మంగీకరిష్యతి. భవతు,ధర్మవర్తనా భూత్వా మమ పూర్వజాః యశస్వినో భవంతు.

వాసుదేవ! దుర్యోధనః, సంధిం, అంగీకరిష్యతి వా, న వా, ఇతి = కృష్ణా! దుర్యోధనుడు సంధికి ఒప్పుకుంటాడా లేదా అని

త్వం, చ, మమ, సోదరాః, చ, భృశం, శంకమానాః, అపి = నీవూ, మా అన్నలూ తెగ సందేహిస్తున్నారు గానీ,

సః, నిః-సందేహం, అంగీకరిష్యతి = వాడు తప్పక ఒప్పుకుంటాడు.

భవతు, మమ, పూర్వజాః, ధర్మ-వర్తనాః, భూత్వా, యశస్వినః, భవంతు = సరే, మా అన్నలు ధర్మంప్రకారం నడుచుకొని కీర్తిని సంపాదించుకోనీ.

**సంధాతు మిచ్ఛంత్యపినామ తా నమీ**
**కదాపి యోద్ధు కురుభి ర్విధి ర్మే,**
**న చేత్, కథం శామ్యతి నో మనోవ్యథా?**
**కృష్ణాచ ధార్ష్యేన కథం చరిష్యతి? 104**

**అమీ, తాస్, సంధాతుం, ఇచ్ఛంతి, అపి,నామ = వీళ్ళంతా వాళ్ళతో సంధి చేసుకోవటానికి ఇష్టపడితే పడతారు గాక!**

**కురుభిః, కదా, అపి, యోద్ధుం, మే, విధిః = కౌరవులతో ఎప్పటికైనా యుద్ధం చేయటం నా కర్తవ్యం.**

**న, చేత్, నః, మనః-వ్యథా, కథం, శామ్యతి ? = లేకపోతే, మా మనసులోబాధ ఎలా తీరుతుంది?**

**కృష్ణా, చ, ధార్ష్యేన, కథం, చరిష్యతి ? = ద్రౌపది మాత్రం నిబ్బరంగా ఎలా తిరుగుతుంది?**

***ఛందస్సు : ఉపజాతి. 1, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ గ గ . 2,3 పాదాలు ఇంద్రవంశం – జ త జ గ గ .***

**ద్రౌపదీ.** భ్రాత ర్దీనశరణ్య! ఇదం స్త్రీవిరవణం చాకర్ణయ. వైతానవహ్ని - సంభూతా, ద్రుపదరాజస్య దుహితా, ధృష్టద్యుమ్నస్య భగినీ, స్వయంవరసమయపరాజితసర్వక్షత్రియవీరాణాం పంచానాం శూరాణాం కులసతీ, విశేషత స్తవ వాత్సల్యస్య పాత్రం భూత్వా ఽపి, అహం, కులపాంసనే నైకేన, అస్పర్శార్హకాలే, సదస్యాకృష్య వస్త్రాపహారేణ పరాభూతా. దుస్సహం వనవాసం చ, దుష్కర మజ్ఞాతవాసం చ అకరవమ్. ఏతత్క్లేశపరంపరా సహనఫలం ధార్తరాష్ట్రనాశన వినా నేతర మిచ్ఛామి. కిం బహునా? ఏతేషా వీరవర్యాణాం పౌరుషోద్దీపనాయ నను

దుశ్శాసనకరకర్షార్ధచ్ఛిన్నానేతాన్ కేశా నసంయమ్య
యథాభూతాన్ వహామి! దైవప్రాతికూల్యా దిదానీమపి
నాసన్నో మమ పూజాపరిపాకః .

భ్రాతః, దీన-శరణ్య! ఇదం, స్త్రీ, విరవణం, చ, ఆకర్ణయ = అన్నా! దీనరక్షణా! ఈ ఆడ గోడును గూడ విను.

వైతాన-వహ్ని-సంభూతా, ద్రుపద-రాజస్య, దుహితా = యజ్ఞకుండంలో అగ్నిలో పుట్టిన దానను, ద్రుపదమహారాజుకు కూతురిని,

ధృష్టద్యుమ్నస్య, భగినీ = ధృష్టద్యుమ్నుని చెల్లెలిని,

*(ద్రోణుడి చేతిలో పరాభవానికి గురైన ద్రుపదుడు, తనకు, ద్రోణుణ్ణి చంపే కొడుకూ, అర్జునుడికి భార్య అయ్యే కూతురూ కావాలని యజ్ఞం చేస్తే,ఆ యాగపు అగ్ని గుండంలో నుండి ధృష్టద్యుమ్నుడు, ద్రౌపది, పుట్టారు. )*

స్వయంవర-సమయ-పరాజిత-సర్వ-క్షత్రియ-వీరాణాం, పంచానాం, శూరాణాం, కుల-సతీ = స్వయంవరమప్పుడు క్షత్రియులందరినీ గెలిచిన ఐదుగురు వీరులకు భార్యనై,

*(ద్రౌపది స్వయంవరం అప్పుడు పాండవులు బ్రాహ్మణ రూపాలలో ఉన్నారు. అర్జునుడు మత్స్యయంత్రం కొట్టి ద్రౌపదిని గెలుచుకొన్న తర్వాత రాజులందరూ ద్రుపదుడి మీదికి దాడికి సిద్ధమైనారు. అప్పుడు భీముడూ అర్జునుడూ నిలబడి అందరినీ గెలిచారు. ముఖ్యంగా భీముడు శల్యుడిని,అర్జునుడు కర్ణుడిని ఓడించారు. నాటకంలోమాత్రం, ఐదుగురూ గెలిచారు అని సామాన్యంగా చెప్పారు.)*

విశేషతః, తవ, వాత్సల్యస్య, పాత్రం, భూత్వా, అపి, అహం = అన్నిటినీ మించి నీ వాత్సల్యం నాకు ఉండి కూడా,నేను,

అ-స్పర్శ-అర్హ-కాలే, ఏకేన, కుల-పాంసనేన, సదసి, ఆకృష్య = అంటరానప్పుడు, ఒక కొంపచెరుపుడుగాడు నన్ను సభలోకి ఈడ్చి,

వస్త్ర-అపహారేణ, పరాభూతా = చీరలు లాగి అవమానిస్తే, ఆ అవమానం పడ్డాను.

దుః-సహం, వన-వాసం చ, దుః-కరం, అ-జ్ఞాత-వాసం, చ, అకరవం = భరించరాని వనవాసాన్నీ, ఎంతో కష్టమైన అజ్ఞాతవాసాన్నీ కూడా చేసాను.

ఏతత్-క్లేశ-పరంపరా-సహన-ఫలం = ఈ కష్టాలన్నీ సహించినందుకు ఫలితంగా,

ధార్తరాష్ట్ర-నాశనం,వినా, ఇతరం, న, ఇచ్ఛామి= కౌరవుల నాశనం తప్ప మరొకటి కోరను.

కిం,బహునా? ఏతేషాం,వీర-వర్యాణాం,పౌరుష-ఉద్దీపనాయ,న,ను!= అంతెందుకు? ఈ వీరవర్యులకు పౌరుషం రగులుకొనాలి, అని కాదూ-

దుశ్శాసన-కర-కర్ష-అర్ధ-ఛిన్నాన్, ఏతాన్, కేశాన్ = దుశ్శాసనుడు పట్టి లాగితే తెగి మిగిలిన ఈ జుట్టును

అ-సంయమ్య,యథా-భూతాన్, వహామి = ముడవకుండ, ఉన్నవాటిని ఉన్నట్లే ఉంచుకొంటున్నాను!

దైవ-ప్రాతికూల్యాత్, ఇదానీం అపి, మమ, పూజా-పరిపాకః, న, ఆసన్నః = దైవం అనుకూలించక, ఇప్పటికికూడా, నా పూజలు పండలేదు.

*దుశ్శాసనుడు లాగినప్పుడు విడివడ్డ తన జుట్టును ద్రౌపది, కౌరవులమీద పంతంతో, వాళ్ళందరూ యుద్ధంలో చచ్చే వరకు అలానే ఉంచుకొన్నదని జానపదుల కథ. మూలభారతంలో మాత్రం అది లేదు. ఈ విడివడ్డ జుట్టును, కౌరవసంహారం తర్వాత భీముడు తనచేతులతో మళ్ళీ ముడిచే కల్పనను ఆధారం చేసుకొన్నదే భట్టనారాయణుడి ప్రసిద్ధమైన వేణీసంహారనాటకం. ఆ కల్పనను ఈ కవులు కూడ అనుసరించి ఈ మాట వ్రాసారు. )*

కృష్ణః భద్రే! అలం ఖేదేన.

**తవ చ తవ పతీనాం చాగతో హర్షకాలో**

**న చిరసమయసహ్యా స్తే పురే వానుతాపః**

రుదదరివనితానాం దుఃఖబాష్పప్రపాతైః

సహ, తవ తు భవిష్యత్యేవ హర్షాశ్రుపాతః. 105

తవ,చ, తవ, పతీనాం, చ, హర్ష-కాలః, ఆగతః = నీకు, నీ భర్తలకు, సంతోషకాలం వచ్చింది.

తే, అనుతాపః, పురా, ఇవ, చిర-సమయ-సహ్యః, న = నీ బాధ, ఇంతకు ముందు లాగ ఎంతో ఎక్కువ కాలం సహించవలసి లేదు.

రుదత్-అరి-వనితానాం, దుఃఖ-బాష్ప-ప్రపాతైః, సహ = ఏడుస్తూ ఉన్న శత్రుభార్యల దుఃఖాశ్రువులు రాలటంతో పాటుగా,

తవ, తు, హర్ష-అశ్రు-పాతః, భవిష్యతి, ఏవ = నీకు మాత్రం ఆనందబాష్పాలు రాలటం జరిగే తీరుతుంది.

*ఛందస్సు : మాలిని . లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.*

(నేపథ్యే)

మురశాసన దేవ తే రథోఽయమ్,

తురగై ర్వాయుజవై ర్విభాతి సజ్జః .

తవ ఘోషయతీహ యానవేళామ్

కకుబాచుంబిరవైః ప్రయాణభేరీ. 106

( నేపథ్యే = తెరలో)

దేవ! ముర-శాసన! తే, రథః, అయం. వాయు-జవైః, సజ్జః, విభాతి = దేవా! కృష్ణా! నీ రథం ఇదుగో! గాలిలాగా పరుగెత్తే గుర్రాలతో సిద్ధంగా ఉంది.

*కృష్ణుడి రథానికి, సుగ్రీవం, శైబ్యం, మేఘపుష్పం, వలాహకం అనే నాలుగు గుర్రాలు ఉంటాయి.*

ఇహ, ప్రయాణ-భేరీ = ఇక్కడ ప్రయాణభేరి,

కకుప్-ఆచుంబి-రవైః, తవ, యాన-వేళాం, ఘోషయతి = దిక్కులను తాకే తన శబ్దాలతో, నీ ప్రయాణవేళను చాటుతున్నది.

*( మురుడు అనే రాక్షసుణ్ణి చంపాడు గాబట్టి కృష్ణుడు మురశాసనుడు, మురారి, మురహరుడు, మురవైరి, మురాంతకుడు ఐనాడు.0*

*ఛందస్సు : వైతాళీయం అనే ఉపజాతి (శిశులీల) .*

*లక్షణం : బేసి పాదాలు : స స జ గ గ , సరిపాదాలు . స భ ర య .*

కృష్ణః మహారాజ! ఆసన్నః ప్రయాణముహూర్తః. అనుమతి ర్దీయతామ్.(ఉత్తిష్ఠతి)

(సర్వేచోత్థాయానుగచ్ఛంతి )

మహారాజ! ప్రయాణ-ముహూర్తః, ఆసన్నః, అనుమతిః, దీయతాం = మహారాజా! ప్రయాణానికి వేళ ఐంది. నాకు అనుమతి ఇవ్వండి.

(ఉత్తిష్ఠతి = లేస్తాడు.)

(సర్వే చ, ఉత్థాయ, అనుగచ్ఛంతి = అందరూ లేచి సాగనంపుతారు.)

ధర్మరాజః (ఆత్మగతమ్) హే! అస్మత్కులదేవతాః! మయి కృపయా అస్మద్వంశస్య శుభం కురుత.

(ఆత్మగతం = స్వగతంగా)

హే, అస్మత్-కుల-దేవతాః! = ఓ మా ఇలవేల్పులారా!

మయి, కృపయా, అస్మత్-వంశస్య, శుభం, కురుత = నామీద దయతో, మా వంశానికి మేలు చేయండి.)

దక్షం కృపాళు ముభయత్ర సమానబంధుం
విశ్వావనక్షమ మము వసుదేవసూనుమ్,
సంధి విధాతు ముభయోః , రణవారణాయ,
సంప్రేషయామి. కృపయా భవతానుకూలాః . 107

ఉభయోః, సంధిం, విధాతుం, రణ-వారణాయ = మా ఇరుతెగలకూ సంధి కుదుర్చటానికి, యుద్ధాన్ని ఆపటానికి,

దక్షం, కృపాళుం, ఉభయత్ర, సమాన-బంధుం, విశ్వ-అవన-క్షమం = నేర్పరీ, దయాళువూ, ఇరుపక్షాలకూ సమానబంధువూ,లోకాలను కావగలిగినవాడూ,ఐన

అముం, వసుదేవ-సూనుం, ప్రేషయామి. = ఈ కృష్ణుడిని పంపిస్తున్నాను.

కృపయా, అనుకూలాః, భవత = దయతో అనుకూలురు కండి .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**(ప్రకాశమ్)** వాసుదేవ! కార్యసాధనక్షమస్య, విదితసర్వ
వృత్తాంతస్య చ, కింనామాహమ్ తే వక్ష్యామి!

( ప్రకాశమ్ = పైకి )

వాసుదేవ! కార్య-సాధన-క్షమస్య = కృష్ణా! పని చక్కబెట్టే నేర్పరివీ,

విదిత-సర్వ-వృత్తాంతస్య, చ, తే = అందరివీ, అన్ని విషయాలూ, తెలిసినవాడవు ఐన నీకు,

అహం,కిం,నామ, వదామి ? = నేనేం చెప్పేది!

శక్త స్త్వం కిమపి సుఖం
కర్తు మకర్తుం తథాన్యధాకర్తుమ్.
యద్రోచయసే కురుతత్,
కే నామ తవాత్ర తత్ర నాత్మీయాః ! 108

( సర్వే నిష్క్రాంతాః . )

( యవనికా పతతి )

త్వం, కిం, అపి, సుఖం, కర్తుం, అ-కర్తుం, అన్యధా-కర్తుం, శక్తః = నీవు, దేనినైనా సులభంగా చేయటానికీ, చేయక మానటానికీ, మార్చటానికీ, సమర్థుడవు.

యత్, రోచయసే, తత్, కురు = నీకేది నచ్చితే అది చేయి.

అత్ర, తత్ర, కే, నామ, తవ, న, ఆత్మీయాః = ఇక్కడా, అక్కడా గూడా ఎవరు మాత్రం నీకు కావలసిన వాళ్ళు గారు!

(సర్వే, నిష్క్రాంతాః = అందరూ నిష్క్రమిస్తారు. )

( యవనికా , పతతి = తెర పడుతుంది.)

మార్కణ్డేయప్రసాదస్య పాణ్డవోద్యోగ నాటకే,

కృష్ణప్రయాణసంజ్ఞో౽జ్కో ద్వితీయో౽య మవర్తత.

ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవోద్యోగనాటకస్య సంస్కృతానువాదే ద్వితీయాఙ్కః

మార్కణ్డేయప్రసాదస్య, పాణ్డవోద్యోగనాటకే = మార్కండేయప్రసాద్ వ్రాసిన పాండవోద్యోగ నాటకంలో ,

కృష్ణ-ప్రయాణ-సంజ్ఞః, అయం, ద్వితీయః, అంకః, అవర్తత = కృష్ణప్రయాణం అనే పేరున్న ఈ రెండవ అంకం ఐపోయింది.

ఇతి, తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవోద్యోగ-నాటకస్య, సంస్కృత-అనువాదే, ద్వితీయ-అంకః = ఇది తిరుపతివేంకటకవుల పాండవోద్యోగనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో రెండవ అంకం.)

-*-

# పాణ్డవోద్యోగే

### అథ

## తృతీయో ఽఙ్కః

### తదాదౌ విష్కంభః

**(పాణ్డవోద్యోగ-నాటకే, అథ, తృతీయ-అంకః = పాండవోద్యోగనాటకంలో ఇక , మూడవ అంకం. )**

**( తత్-ఆదౌ, విష్కంభః = దానికి మొదట, విష్కంభం. )**

***( విష్కంభం అంటే, నాటకంలో ఒక అంకానికీ ముందు ఉండి, జరిగిన లేక జరగబోయే కథను తెలిపే గ్రంథభాగం. బాలభారతంలాంటి సంస్కృత నాటకాలలోనూ, గయోపాఖ్యానంలాంటి తెలుగునాటకాలలోనూ, మొదటి అంకానికి ముందు విష్కంభం కనబడుతుంది. అది క్వాచిత్కమైన విశేషం.)***

**(తతః ప్రవిశతి వృద్ధపురోహితః)**

**పురోహితః** శ్రీకృష్ణస్య స్వాగతగౌరవం నిర్వర్తయితుం ధృతరాష్ట్రేణాహమేవ నియుక్తోఽపి, మమ ద్వితీయపుత్రం త్రివేదినమప్రేషయమ్. జ్యేష్ఠో ద్వివేదీ రాజాగారఏవ నియుక్తః. అత్ర గృహే అహం చ కనీయాన్ చతుర్వేదీ చ కృష్ణసందర్శనలాలసాగతాన్ మునిజనా నతిథీన్ పరిచరావః. అహం నామ పరమాప్తో ధృతరాష్ట్రస్య.

**(తతః, వృద్ధ-పురోహితః, ప్రవిశతి= ఆ తరువాత ఒక ముసలి పురోహితుడు రంగం మీదికి వస్తాడు.)**

**శ్రీకృష్ణస్య,స్వాగత-గౌరవం,నిర్వర్తయితుం = కృష్ణుడికి ఎదురువోయి తీసుకొని వచ్చే మర్యాదలు చేయటానికి**

**ధృతరాష్ట్రేణ,అహం,ఏవ,నియుక్తః, అపి = ధృతరాష్ట్రుడు నన్నే నియమించినా,**

మమ, ద్వితీయ-పుత్రం, త్రివేదినం, అప్రేషయం = నా రెండవ కొడుకు త్రివేదిని పంపించాను.

జ్యేష్ఠః, ద్వివేదీ, రాజ-అగారే, ఏవ, నియుక్తః = పెద్దవాడు ద్వివేదిని రాజమందిరం లోనే ఉండుమన్నాను.

అహం, చ, కనీయాన్, చతుర్వేదీ, చ, అత్ర, గృహే =నేనూ, చిన్నవాడు చతుర్వేది, ఇక్కడ ఇంట్లో

కృష్ణ-సందర్శన-లాలసా-ఆగతాన్, మునీన్, అతిథీన్, పరిచరావః = కృష్ణుడిని చూడాలనే కోరికతో వచ్చిన మునులనూ అతిథులనూ సేవిస్తున్నాము,

అహం,నామ, ధృతరాష్ట్రస్య, పరమ-ఆప్తః = నేనంటే మరి, ధృతరాష్ట్రుడికి ఎంతో ఆప్తుడను.

పురా పితా మే జననీవిహీనః
స సత్యవత్యా కిల పాలితో ఽభూత్ ,
సంపాలితో ఽస్మ్యంబికయా తథా ఽహం,
మిత్రం వయస్యశ్చ మమాంబికేయః 109

పురా, జననీ-విహీనః, మే, పితా, సః, సత్యవత్యా, పాలితః, అభూత్, కిల! = పూర్వం, తల్లిలేని మా తండ్రిని , సత్యవతి పెంచిందట.

అహం, అంబికయా, తథా. సంపాలితః, అస్మి = నేనూ అంబిక దగ్గర అలాగే పెరిగాను.

ఆంబికేయః, మమ, మిత్రం, వయస్యః, చ = ధృతరాష్ట్రుడు నాకు మిత్రుడు, నా యీడు వాడే.

*ఛందస్సు : ఉపజాతి .1, 2 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

*(సత్యవతి అంటే, శంతనుడికి భార్య, భీష్ముడికి తల్లి, ధృతరాష్ట్రుడికి నాయనమ్మ.*

*అంబిక అంటే, విచిత్రవీర్యుడి పెద్ద భార్య, ధృతరాష్ట్రుడికి తల్లి . విచిత్రవీర్యుడి రెండవ భార్య ఐన అంబిక పాండురాజుకు తల్లి . )*

అధునైవ ధృతరాష్ట్రో మాం ద్రష్టుమిచ్ఛతీతి వార్తా. శౌరిదౌత్యస్య
పుత్రా నంగీకారయితుం కీదృశాః ప్రయత్నాః కర్తవ్యాః
ఇత్యాలోచయితుం భవితవ్యం.

అధునా ఏవ, ధృతరాష్ట్రః, మాం, ద్రష్టుం, ఇచ్ఛతి, ఇతి, వార్తా = ఇప్పుడే ధృతరాష్ట్రుడు నన్ను రమ్మంటున్నాడని వార్త వచ్చింది.

శౌరి-దౌత్యస్య, పుత్రాన్, అంగీకారయితుమ్ = కృష్ణుడి సందేశానికి కొడుకులను ఒప్పించటానికి,

కీదృశాః, ప్రయత్నాః, కర్తవ్యాః, ఇతి, ఆలోచయితుం, భవితవ్యం = ఏమేం చేయాలా అని ఆలోచించటానికే ఐ ఉంటుంది.

స్నేహేన మంత్రయితుమాహ్వయతే నృపో మాం
యుక్తం న గంతు మిహ పూజ్యమునీన్ విహాయ
కుర్వే ను కిం! భవతు తద్యదవశ్యభావి,
కిం వా విధాస్యతి ఖలో ధృతరాష్ట్రసూనుః! 110

స్నేహేన, నృపః, మాం, మంత్రయితుం, ఆహ్వయతే = మా స్నేహంకొద్దీ రాజు నన్ను సంప్రదించటానికి రమ్మంటున్నాడు.

ఇహ, పూజ్య-మునీన్. విహాయ, గంతుం, న, యుక్తం = పూజ్యులైన మునులను ఇక్కడ వదలిపెట్టి పోవటం బాగుండదు.

కిం, ను, కుర్వే! = ఏం చేసేదబ్బా!

యత్, అవశ్య-భావి, తత్, భవతు = సరే, జరిగేదేదో జరగనీ.

ఖలః, ధృతరాష్ట్ర-సూనుః, కిం, విధాస్యతి వా! = ఆ పాడు దుర్యోధనుడు, ఏంచేస్తాడో ఇంతకూ!

సర్వే చ గాంధారేయాః అగణిత గురుజనవాక్యా, నిర్మర్యాదా, అవినీతా శ్చ. న జాతు పితృవాక్యం శృణ్వంతి. ధిక్! దురాశా మేషామ్! తే పాణ్డవాః యాచకా ఇవ పంచ గ్రామా నేవ కిల యాచంతే! కథం న దాతవ్యాః?అథవా సాక్షాత్ పరాత్పరః కృష్ణ ఏవ దూతో భూత్వాగచ్ఛదితి దాస్యతి వా! **(విచింత్య)** నైవమ్. ఆశైశవాజ్ఞానామ్యేనం.నాస్య గురురితి వా,దైవమితి వా. ఉపరి-

**గాంధారేయాః, సర్వే చ, = ఈ ధృతరాష్ట్రుడి కొడుకులు అందరూ,**

**అగణిత-గురు-జన-వాక్యాః, నిర్మర్యాదాః, అవినీతాః, చ = పెద్దలమాట లెక్క చేయని వాళ్ళూ, మర్యాదలేనివాళ్ళూ, పొగరుబోతులునూ.**

**పితృ-వాక్యం, న జాతు , శృణ్వంతి = తండ్రిమాట, వినరుగాక వినరు.**

**ధిక్! ఏషాం, దురాశాం = ఛీ! వీళ్ళ దురాశ పాడుగాను!**

***[ధిక్ అనే అవ్యయాన్ని నిందార్థంలో వాడుతారు. విడిగా వాడినప్పుడుగాక, ఏదైన విషయాన్ని ఉద్దేశించినప్పుడు ఇది ద్వితీయ మీదనే వస్తుంది. ఈ ధిక్ అనే మాటకు, 'నింద యగుగాక!' అని సంప్రదాయార్థం చెపుతూ ఉంటారు. కాని, తెలుగు నుడికారానికి సరిపోయేటట్లు 'పాడుగాను! అంటే బాగుంటుందని, ఆ అర్థం వ్రాసాను.]***

**తే, పాండవాః, యాచకాః, ఇవ, పంచ-గ్రామాన్, ఏవ, యాచంతే, కిల! = ఆ పాండవులు బిచ్చగాళ్ళ లాగా ఐదూళ్ళు మాత్రమే అడుగుతున్నారట !**

**కథం, న, దాతవ్యాః ? = (ఎట్లా) ఎందుకు ఈయగూడదు?**

**అథవా, సాక్షాత్, పరాత్పరః, కృష్ణః, ఏవ, దూతః, భూత్వా, ఆగచ్ఛత్, ఇతి= ఒకవేళ, సాక్షాత్తూ పరమాత్మ ఐన శ్రీకృష్ణుడే రాయబారిగా వచ్చాడు,అని,**

**దాస్యతి,వా! = ఇస్తే ఇస్తాడేమో!**

**( విచింత్య = ఆలోచించి )**

న ఏవం. ఆశైశవాత్, జానామి = అహ౯, కాదు. వీడిని చిన్నప్పటినుండి ఎరుగుదును.

అస్య, గురుః,ఇతి,వా,దైవం,ఇతి,వా,న= వీడికి గురువనీ లేదు, దైవమనీ లేదు.

ఉపరి = పై పెచ్చు -

**తత్ర సుయోధనపోతో యత్ర నయతి కర్ణ కర్ణధారః సః.**

**తత్రైవాకర్షంతి చ తత్సోదరరజ్జవ శ్చ తం నిత్యమ్. 111**

సుయోధన-పోతః, సః కర్ణ-కర్ణధారః, యత్ర, నయతి, తత్ర = దుర్యోధనుడనే నౌక, ఆ కర్ణుడనే సరంగు ఎటు తిప్పితే అటు పోతుంది.

తత్-సోదర-రజ్జవః,చ, తం, నిత్యం, తత్ర, ఏవ, ఆకర్షంతి = వాడి తమ్ముళ్ళనే పలుపు తాళ్ళు కూడ , దాన్ని ఎప్పుడూ అటే లాగుతవి.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

దానవ్రతినః కర్ణస్యాపి కి మేతన్మౌఢ్యమ్?రాధేయ! సహజాన్యపి కవచకుణ్డలాని నికృత్య దత్తవాన్! త్వం చ సుయోధనశ్చ కాయాభ్యామేవ భిన్నౌ, తత్, త్వమేవ అభ్యర్థ్యమాన ఇతి మత్వా, పంచ గ్రామాన్ దాపయ.

దాన-వ్రతినః, కర్ణస్య, అపి,ఏతత్, మౌఢ్యం, కిం? = దానవ్రతం పట్టిన కర్ణుడికిగూడ ఈ మొప్పెతనం ఏమిటో!

రాధేయ! సహజాని, కవచ-కుండలాని, అపి, నికృత్య, దత్తవాన్! = కర్ణా! ఒంట బుట్టిన కవచమూ, కుండలాలూ గూడ ఒలిచి మరీ దానం ఇచ్చావే!

త్వం, చ, సుయోధనః, చ, కాయాభ్యాం, ఏవ, భిన్నౌ = నీకూ దుర్యోధనుడికీ శరీరాలేగా వేరు!

తత్, త్వం ఏవ, అభ్యర్థ్యమానః, ఇతి , మత్వా = కాబట్టి, నిన్నే అడుగుతున్నాడు అని అనుకొని,

పంచ, గ్రామాన్, దాపయ = ఆ ఐదూళ్ళూ ఇప్పించు.

దేవేంద్రాయ బలిం యయాచ ధరణీం విష్ణుః పురా వామనః

ప్రాప్తః పాణ్డవరాజ్యభాగమధునా త్వాం యాచితుం దానినమ్,

యాచ్ఞా మస్య జగత్పతే శ్చ కురు మా మోఘాం, ప్రయచ్ఛేప్సితం,

(విచింత్య)

సా ఉఽస్తాం భాగకథా,యథాగతమసౌ గచ్ఛత్వలం త త్త్వయి. 112

పురా, విష్ణుః, వామనః, దేవేంద్రాయ, బలిం, ధరణీం, యయాచ = పూర్వం విష్ణువు వామనుడై, ఇంద్రుడికోసమని బలిని కొంతభూమి నిమ్మని యాచించాడు.

*( బలి స్వర్గాన్ని ఆక్రమించి దేవతలను తరిమేసినప్పుడు, విష్ణువు అదితికీ కశ్యపుడికీ వామనుడిగా పుట్టి, బలిని మూడడుగుల నేలను దానం అడిగి, ఒక అడుగుతో అధోలోకాలనూ, మరొక అడుగుతో ఊర్ధ్వలోకాలనూ ఆక్రమించి, మూడవ అడుగుగా బలి తలను తొక్కి అతణ్ణి పాతాళానికి పంపాడు. ఇదీ ఈ పురోహితుడు ప్రస్తావించిన పురాణకథ. )*

అధునా, పాణ్డవ-రాజ్య-భాగం, యాచితుం,దానినం, త్వాం, ప్రాప్తః = ఇప్పుడు, పాణ్డవుల రాజ్యభాగం యాచించటానికి, దానవ్రతుడివైన నీ దగ్గరకు వచ్చాడు.

జగత్పతేః, అస్య, చ, యాఙ్చాం, మోఘాం, మా, కురు.= లోకేశ్వరుడైన ఈ కృష్ణుని వేడికోలును సైతం నిష్ఫలంగా చెయ్యకు.

ఈప్సితం, ప్రయచ్ఛ = అడిగింది ఇవ్వు.

(విచింత్య= ఆలోచించి)

సా, భాగ-కథా, ఆస్తాం. = ఆ భాగం కథ అది అలా ఉండనీ,

అసౌ , యథా-ఆగతం, గచ్ఛతు = కృష్ణుడు వచ్చినవాడు వచ్చినట్లు తిరిగిపోనీ,

త్వయి, తత్, అలం = నీ విషయంలో అదే చాలు (అదే గొప్ప).

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

సర్వమిదం భరతవంశవిపత్కారణం శకునిహతకమూలక
మేవ.

**ఇదం, భరత-వంశ-విపత్-కారణం, సర్వం, శకుని-హతక-మూలకం, ఏవ = భరత వంశానికి వచ్చిన ఈ చేటుకు కారణం అంతా ఆ శకుని గాడి వల్లనే.**

**(నేపథ్యే శబ్దః)**

**పురోహితః** **(కర్ణం దత్వా)** కోపి ద్వారి శబ్దాయతే! భోః ! కస్తత్ర? శబ్దం మా కురు.మార్గాయాసా దత్ర మునిజనా విశ్రామ్యంతి**(పునరాకర్ణ్య)** ద్వివేదిన ఇవ స్వరః! వత్స! ద్వివేదిన్! నైతేన ద్వారేణ ప్రవేష్టుం శక్యతే, పాణిద్వారేణాగచ్ఛ.

**(నేపథ్యే, శబ్దః = లోపల చప్పుడౌతుంది.)**

**( కర్ణం, దత్వా = చెవి ఒగ్గి )**

**కః అపి, ద్వారి, శబ్దాయతే =ఎవరో వాకిటిలో పిలుస్తున్నారు.**

**భోః!, కః, తత్ర? శబ్దం, మా, కురు= ఓయ్! ఎవరయ్యా అక్కడ! చప్పుడు చెయ్యకు.**

**అత్ర, మార్గ-ఆయాసాత్, ముని-జనాః, విశ్రామ్యంతి = ఇక్కడ ప్రయాణంతో అలసిన మునులు విశ్రమించి ఉన్నారు.**

**( పునః, ఆకర్ణ్య = మళ్ళీ విని )**

**ద్వివేదినః, స్వరః, ఇవ= ద్వివేది గొంతు లాగ ఉన్నదే!**

**వత్స!, ద్వివేదిన్! ఏతేన, ద్వారేణ, ప్రవేష్టుం, న శక్యతే.= నాయనా, ద్వివేదీ! ఈ వాకిటినుండి రావటానికి వీలు లేదు.**

**పాణి-ద్వారేణ, ఆగచ్ఛ = పెరటి వాకిటిలోనుండి రా.**

**ద్వివేదీ:** **(ప్రవిశ్య)** తాతపాదాః! ప్రణతో ఽస్మి.

**( ప్రవిశ్య = ప్రవేశించి)**

**తాతపాదాః! ప్రణతః అస్మి = నాన్నగారూ! నమస్కారం.**

**పురోహితః** సుఖీ భవ. వత్స! అపి త్రివేదీ శ్రీకృష్ణం యథావిధి సగౌరవం రాజసౌధ మానయత్? కా వార్తా స్తత్ర?

**సుఖీ, భవ.= సుఖంగా ఉండు.**

**వత్స!త్రివేదీ,శ్రీకృష్ణం,యథావిధి,స-గౌరవం,రాజ-సౌధం,అపి,ఆనయత్= అబ్బాయ్! త్రివేది శ్రీకృష్ణుడిని పద్ధతి ప్రకారం గౌరవంగా రాజమందిరానికి చేర్చాడు గదా!**

**తత్ర, వార్తాః, కాః ? = అక్కడి విశేషాలేమిటి?**

**ద్వివేదీ.** ఆనయత్, ఇదానీంతు న కాపి విశేష వార్తా.

**ఉత్కణ్ఠ పౌరవనితాకరకీర్ణలాజ-**
**పుష్పాక్షతాన్వితశిరాః, హరిధీరగామీ,**
**అర్ఘ్యాద్యవాప్య విధివద్విహితం తదర్హైః,**
**కృష్ణోగమత్ సవిదురో ధృతరాష్ట్రసౌధమ్.** 113

**ఆనయత్, ఇదానీం తు, విశేష-వార్తా, కా అపి న = తీసుకొని వచ్చాడు. ఇప్పటికైతే చెప్పుకోదగ్గ విశేషమేమీ లేదు.**

**ఉత్కణ్ఠ-పౌర-వనితా-కర-కీర్ణ-లాజ-పుష్ప-అక్షత-అన్విత-శిరాః = ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న పౌరస్త్రీలు చల్లిన పూలు, అక్షతలు, పేలాలు తన తలమీద పడగా,**

**కృష్ణః,హరి-ధీర-గామీ = కృష్ణుడు, సింహంలాగా గంభీరంగా నడుస్తూ,**

**విధివత్, తత్-అర్హైః, విహితం, అర్ఘ్య-ఆది, అవాప్య= పద్ధతి ప్రకారం, అందుకు తగ్గవాళ్ళు తనకు అర్పించిన అర్ఘ్యాన్ని స్వీకరించి,**

**స-విదురః, ధృతరాష్ట్ర-సౌధం, అగమత్ = విదురుడితో కలిసి ధృతరాష్ట్రుడి మందిరానికి వెళ్ళాడు.**

**ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .**

**పురోహితః** తదను?

**తత్-అను ? = దాని తర్వాత?**

**ద్వివేదీ.** తత్రత్యైరభిగతః సముచితాసనోపవేశితః కంచిత్కాలం

ఇష్టగోష్ఠీపూర్వక మభిభాష్య,

**తత్రత్యైః, అభిగతః, సముచిత-ఆసన-ఉపవేశితః = అక్కడివాళ్ళు ఎదురువచ్చి తగిన పీఠంమీద కూర్చోబెట్టగా కూర్చున్నాడు.**

**కం, చిత్, కాలం, ఇష్ట-గోష్ఠీ-పూర్వకం, అభిభాష్య = కొంచెం సేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడి,**

**గచ్ఛామి రాజన్ విదురస్య గేహ మి-**
**త్యాపృచ్ఛ్య సర్వాన్ నృపదంపతీ చ తౌ**
**ద్రష్టుం పృథాం పుత్రవియోగకర్శితాం**
**క్షత్తుర్నివాసం సహ తేన సోఽగమత్. 114**

**రాజన్!, విదురస్య, గేహం,గచ్ఛామి,ఇతి = 'రాజా! విదురుడి ఇంటికి వెళ్తాను'అని, తౌ, నృప-దంపతీ, సర్వాన్ చ, ఆపృచ్ఛ్య, సః = రాజదంపతులనూ మిగిలిన వాళ్ళనందరినీ వీడ్కొని, ఆయన (కృష్ణుడు),**

**పుత్ర-వియోగ-కర్శితాం, పృథాం, ద్రష్టుం= కొడుకులు దూరమై దిగులు పడుతున్న కుంతిని చూడ్డానికి,**

**క్షత్తుః, నివాసం, తేన,సహ,అగమత్= విదురుడి ఇంటికి,ఆయనతో కలిసి వెళ్ళాడు.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**పురోహితః** నిష్కాసితసుతాయాః జ్ఞాతిగృహాశ్రితాయాః కుంత్యాః ఇదమేవ ప్రథమం నయనపర్వ. తతః ?

**నిష్కాసిత-సుతాయాః , జ్ఞాతి-గృహ-ఆశ్రితాయాః, కుంత్యాః = కొడుకులు ప్రవాసం పోయి, దాయాదుల ఇంట్లోచేరి ఉన్న కుంతికి**

**ఇదం, ఏవ, ప్రథమమ్, నయన-పర్వ. తతః = ఇదే మొదటిదైన కన్నుల పండుగ . తర్వాత ఏమైంది?**

**ద్వివేదీ.** తతో దుర్యోధనమందిరం గత్వా, తత్రైవ భోజనం నిర్వర్తయితుం ప్రార్థితో ఽపి, 'శత్రుగృహభోజనం అనిర్వర్తిత కార్యాణాం దూతానాం అనుచిత' మితి సమాధాయ పునరపి విదురస్య గేహమేవాగచ్ఛత్. తదాహ మత్రాగతః .

**తతః, దుర్యోధన-మందిరం, గత్వా = తర్వాత, దుర్యోధనుడి ఇంటికి వెళ్ళి,**

**తత్ర ఏవ, భోజనం, నిర్వర్తయితుం, ప్రార్థితః, అపి = అక్కడే భోజనం చెయ్యమని వాళ్ళు కోరినప్పటికీ,**

**అ-నిర్వర్తిత-కార్యాణాం, దూతానాం = వచ్చిన పని పూర్తి కాకుండనే, దూతలకు**

**శత్రు-గృహ-భోజనం, అనుచితం, ఇతి, సమాధాయ = శత్రువుల ఇళ్ళలో భోజనం చేయడం తగదని సమాధానం చెప్పి,**

**పునః, అపి, విదురస్య, గేహం, ఏవ, అగచ్ఛత్ = మళ్ళీ విదురుడి ఇంటికే వెళ్ళాడు.**

**తదా, అహం, అత్ర, ఆగతః = అప్పుడు నేనిటు వచ్చాను.**

**పురోహితః** శ్రీకృష్ణ గమనకాలే దుర్యోధనః కథం వ్యాపృతః?

**శ్రీకృష్ణ-గమన-కాలే, దుర్యోధనః, కథం,వ్యాపృతః? = కృష్ణుడు వెళ్ళిన సమయంలో, దుర్యోధనుడు ఏం పనిలో ఉన్నాడు?**

**ద్వివేదీ.** కర్ణశకునిసైంధవాదిభిః పరివేష్టితః సమాలోచయతి.

**కర్ణ-శకుని-సైంధవ-ఆదిభిః, పరివేష్టితః, సమాలోచయతి = కర్ణుడు, శకుని, జయద్రథుడు మొదలైనవాళ్ళందరితో కలిసి ఏదో చర్చిస్తూ ఉన్నాడు.)**

**పురోహితః** **(నిశ్శ్వస్య)** తదేవ కృష్ణస్య తిరస్కారస్య కారణమ్. ఉపరి, ప్రారంభాదపి, బలరామస్య కౌరవేషుచ, కృష్ణస్య పార్థేషు చ ప్రీతి రధికా. తస్మాదేవ నను, తస్య వివాహస్య తావంతి

ప్రతిబంధకాన్యభవన్!

(నిఃశ్వస్య = నిట్టూర్చి)

కృష్ణస్య, తిరస్కారస్య, కారణం, తత్, ఏవ = కృష్ణుడి తిరస్కారానికి కారణం అదే. *అలాంటి వాళ్ళతో కలిసి ఉండడమే.*

ఉపరి, ప్రారంభాత్, అపి = పైపెచ్చు, మొదటినుండి గూడా,

బలరామస్య, కౌరవేషు చ,కృష్ణస్య, పార్థేషు చ, ప్రీతిః, అధికా = బలరాముడికి కౌరవుల మీదా, కృష్ణుడికి పాండవుల మీదా, ప్రేమ ఎక్కువ.

తస్మాత్, ఏవ, నను,తస్య, వివాహస్య, తావంతి,ప్రతిబంధకాని,అభవన్!= అందుకే కదా, ఆ పెళ్ళికి అంతంత (*అన్ని*) చిక్కులు వచ్చినయ్!

ఐశ్వర్యహీన ఇతి పార్థసుతం నిరస్య,
సీరీ సుయోధనసుతాయ దదౌ స్వపుత్రీమ్.
యాతా అమీ పరిణయాయ, ఘటోత్కచేన
విద్రావితాః. విజయసూనుసతీ కృతా సా. 115

ఐశ్వర్య-హీనః, ఇతి, పార్థ-సుతం, నిరస్య = రాజ్యసంపద లేనివాడు- అని, అభిమన్యుడిని కాదని,

సీరీ, స్వ-పుత్రీం, సుయోధన-సుతాయ, దదౌ = బలరాముడు తనకూతురిని (*శశిరేఖను*) దుర్యోధనుడి కొడుకుకు ఇచ్చాడు.

ఘటోత్కచేన, పరిణయాయ, యాతాః,అమీ, విద్రావితాః = ఘటోత్కచుడిచేత, పెళ్ళికి తరలివెళ్ళిన వీళ్ళు (*కౌరవులు*), తరిమికొట్టబడ్డారు.

సా, విజయ-సూను-సతీ, కృతా = అ అమ్మాయి అభిమన్యుడికి భార్యగా చేయబడింది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ.*

*మూలభారతంలో లేని కథలలో శశిరేఖాభిమన్యుల కథ ఒకటి. పాండవవిజయ*

*నాటకం ఏడో అంకంలో కూడ ఈ కవులు ఈ విషయాన్ని, శశిరేఖ పేరుతో సహా, ప్రస్తావించారు . సురభి నాటకసమాజం వాళ్ళ మాయాబజార్ నాటకం ద్వారా ఈ కథ తెలుగునాట బాగా వ్యాప్తి చెందింది. ఇక దాదాపు 60 ఏళ్ళ నాటి తెలుగు చలచిత్రం మాయాబజార్ సంగతి అందరికీ తెలిసిందే. )*

**ద్వివేదీ.** తత్పూర్వం సుభద్రామపి సుయోధనాయ ప్రదిత్సో ర్బలరామస్య, కృష్ణ ఏవ ఫల్గునాయ రహసి దదా వితి శ్రుణుమః.

**తత్-పూర్వం, సుభద్రాం, అపి = అంతకు ముందు, సుభద్రను గూడ, బలరామస్య, సుయోధనాయ, ప్రదిత్సోః =బలరాముడు దుర్యోధనుడికి ఈయ దలచుకొంటే,**

**కృష్ణః, ఏవ, రహసి, ఫల్గునాయ, దదౌ, ఇతి, శృణుమః = కృష్ణుడే రహస్యంగా అర్జునుడికిచ్చి చేసాడు, అని వింటాం.**

*(ఇది మూలభారతంలో ఉన్న కథే. కాకపోతే, బలరాముడు దుర్యోధనుడికి ఇవ్వాలనుకొన్నట్లు లేదు గాని, కృష్ణుడు తన అన్న బలరాముడికి తెలియకుండా, ధర్మరాజు అనుమతితో, అర్జునుడు సుభద్రను తీసుకొని పోవటానికి బాగా తోడుపడ్డాడు. ఈ కథ చేమకూర వెంకటకవి విజయవిలాసకావ్యంతో తెలుగుసాహిత్యంలో బాగా వ్యాప్తి పొందింది.)*

**పురోహితః** తథైవ. ఆదితశ్చ కృష్ణః పాణ్డవపక్షపాత్యేవ.

**తథా, ఏవ. ఆదితః చ, కృష్ణః, పాణ్డవ-పక్షపాతీ, ఏవ = అంతే. మొదటినుండీ కృష్ణుడికి పాండవపక్షపాతమే.**

**ద్వివేదీ.** మామనుజ్ఞాపయత. భోజనానంతరం సర్వానేతాన్ మునిజనాన్ సభాభవనం నేతు మహమేవ నియుక్తః .

**మాం, అనుజ్ఞాపయత. = నన్ను అనుమతించండి.**

భోజన-అనంతరమ్, ఏతాన్, మునిజనాన్, సర్వాన్, సభా-భవనమ్, నేతుమ్=
భోజనం తర్వాత ఈ మునులనందరినీ సభకు తీసుకొని పోవడానికి
అహం ఏవ, నియుక్తః = నన్నే నియమించారు.

**పురోహితః** దౌత్యసభైవ నను! భీష్మాదికులవృద్ధై, ర్ద్రోణాద్యాచార్యైః, కర్ణాదిభి
స్సామంతైశ్చ సమన్వితస్య ధృతరాష్ట్రస్య ఇయమేవ పూర్ణసభా
సార్థకా. **(ఆత్మగతమ్)** కిమహంచ గచ్ఛామి! **(ఆలోచ్య)** ఆః!
కిం శ్రోష్యామి, ప్రేక్షిష్యే వా!

దౌత్య-సభా, ఏవ నను! = రాయబారపు సభే గదా!
భీష్మ-ఆది-కుల-వృద్ధైః, ద్రోణ-ఆది-ఆచార్యైః = భీష్ముడు మొదలైన ఇంటిపెద్దలతో,
ద్రోణుడు మొదలైన గురువులతో,
కర్ణ-ఆదిభిః, సామంతైః చ , సమన్వితస్య, ధృతరాష్ట్రస్య = కర్ణుడు మొదలైన
సామంతులందరితో కలిసి కొలువుదీరే ధృతరాష్ట్రుడికి
సార్థకా, పూర్ణ-సభా, ఇయం ఏవ = సార్థకమైన నిండు సభ ఇదొక్కటే.
(ఆత్మగతం=తనలో)
అహం, చ, గచ్ఛామి, కిం ? = నేను గూడ వెళ్ళేదా!
(ఆలోచ్య=ఆలోచించుకొని)
ఆః! శ్రోష్యామి, కిం, వా! ప్రేక్షిష్యే, కిం, వా! = ఆ! వింటానా, చూస్తానా! )

**కృష్ణం దిదృక్షామి మనోజ్ఞ రూపం,**
**తస్యోక్తి మాకర్ణయితుం చ వాంఛా ,**
**అశక్తనేత్రశ్రవణ స్తథాపి,**
**గత్వాప్యహం కిం ను కరోమి తత్ర!** 116

(మనోజ్ఞ-రూపమ్, కృష్ణం, దిదృక్షామి = అందగాడైన కృష్ణుడిని చూడాలనీ ఉంది,
తస్య, ఉక్తిం, ఆకర్ణయితుం, చ, వాంఛా = ఆయన మాటను వినాలనీ ఉంది.

**తథా, అపి. అశక్త-నేత్ర-శ్రవణః, గత్వా, అపి, తత్ర, కిం, కరవాణి ? = ఐనా, కళ్ళూ చెవులూ పనిచేయనివాడను నేను వెళ్ళిమాత్రం అక్కడ ఏమి చేస్తాను?**

***ఛందస్సు : ఉపజాతి. 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .***

**ద్వివేదీ :** అప్యహం గచ్ఛాని! పునరాగత్య సర్వం భవతో నివేదయిష్యామి.

**అహం, అపి గచ్ఛాని ? పునః, ఆగత్య, భవతః, సర్వం, నివేదయిష్యామి = మరి నేను వెళ్ళనా! మళ్ళీ వచ్చి మీకు అంతా చెపుతాను.**

**పురోహితః** గచ్ఛ తాత, భద్రం తే! అహం చ కిం చి ద్విశ్రామ్యామి.

**గచ్ఛ, తాత! భద్రం, తే, అహం, చ, కిం చిత్ , విశ్రామ్యామి = వెళ్ళు నాయనా! శుభం. నేనూ కాస్త విశ్రమిస్తాను.**

**(ఉభౌ నిష్క్రాంతౌ)**

**(ఇతి విష్కంభః)**

**(ఉభౌ నిష్క్రాంతః= ఇద్దరూ నిష్క్రమిస్తారు.)**

**(ఇతి, విష్కంభః = ఇది విష్కంభం.)**

***(విష్కంభం అంటే - అంకాల మొదట ఉండి, జరిగిన లేక జరగబోయే కథను తెలియపరచే భాగం. ఇట్లాంటి భాగాలను అర్థోపక్షేపకాలు అంటారు. ఈ విష్కంభంలో, చిన్నప్పటినుండీ దుర్యోధనాదుల దౌష్ట్యం, దుర్యోధనుడూ అతని తమ్ములూ కర్ణుడిని నమ్ముకొని ఉండడం, మొదటినుండీ బలరాముడు కౌరవులవైపు మొగ్గు చూపటం, కృష్ణుడు పాండవులకు అనుకూలంగా ఉండడం, ఇప్పుడు కృష్ణుడు దూతగా హస్తిపురం వచ్చి ఉండడం, దౌత్యసభ ప్రారంభం కాబోవటం అనే కథా విషయాలు సూచించబడ్డాయి. )***

# పాణ్డవోద్యోగే

## అథ

## తృతీయో ఽఙ్కః

(పాండవోద్యోగనాటకే, అథ, తృతీయ-అంకః = పాండవోద్యోగనాటకంలో ఇక మూడవ అంకం.)

(తతః ప్రవిశంతి సభాయాం గాంధార్యా సహాసీనో ధృతరాష్ట్రో,భీష్మాదయశ్చోపవిష్టాః.)

(తతః, గాంధార్యా సహ, సభాయాం, ఆసీనః, ధృతరాష్ట్రః, భీష్మాదయః చ, ఉపవిష్టాః=అప్పుడు సభలో గాంధారితో కలిసి కూర్చొని ఉన్న ధృతరాష్ట్రుడూ, కూర్చున్న భీష్ముడూ మొదలైన వాళ్ళూ ప్రవేశిస్తారు.)

ధృతరాష్ట్రః (ఆత్మగతమ్)

అప్రేషయ ఖలు సుయోధనమత్ర కృష్ణ-
మానేతు, మార్యజనవంద్య; మసౌ దురాత్మా
పూజ్యార్హపద్ధతిభి రేవ కరో త్యుతాహో
యత్కిం కరో త్యనుచిత పరికోపయన్తమ్. 117

(ఆత్మగతమ్ = తనలో)

ఆర్య-జన-వంద్యం,కృష్ణం, అత్ర, ఆనేతుం = పూజ్యులకే పూజ్యుడైన కృష్ణుణ్ణి ఇక్కడకు తీసుకొని రావడానికి,

సుయోధనం, అప్రేషయం ఖలు! = దుర్యోధనుణ్ణి పంపాను గదా!

అసౌ,దురాత్మా, పూజ్య, అర్హ, పద్ధతిభిః, ఏవ, కరోతి, ఉత ఆహో = ఈ పాపాత్ముడు పూజ్యులకు చేయవలసినట్లే చేస్తాడా, లేక మరి ,

తం, పరికోపయన్, యత్ కిం, అనుచితం కరోతి? = ఆయనకు కోపం తెప్పిస్తూ ఏమైనా చేయగూడనిది చేస్తాడా!

ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .

**(తతః ప్రవిశతి విదురమ్ సాత్యకిం చావలంబ్య కృష్ణః. సర్వే ఉత్తిష్ఠంతి)**

**(తతః, విదురం, సాత్యకిం చ, అవలంబ్య, కృష్ణః, ప్రవిశతి, సర్వే, ఉత్తిష్ఠంతి = తర్వాత సాత్యకి, విదురుడు చేయూతగా కృష్ణుడు ప్రవేశిస్తాడు. అందరూ లేచి నిలుస్తారు.)**

**భీష్మః** (నిర్దిశ్య) వాసుదేవ! తదాసనమధివస త్వమ్.

**( నిర్దిశ్య = చేతితో చూపించి )**

**వాసుదేవ!, త్వం, తత్, ఆసనం, అధివస = కృష్ణా! నీవు ఆ పీఠంమీద కూర్చో!**

**కృష్ణః** కురుపితామహ! ఏతత్సభావిశేషాన్ ద్రష్టుమాగతా అమీ సర్వే.

**బహవో మునయ స్తపోగరిష్ఠా,**
**న భువః కేవల మాగతా దివశ్చ.**
**ఉపవేశ్య సమర్చ్య చాదితస్తాన్**
**నను పశ్చాద్వయమాస్థితా భవేమ!** 118

**కురు-పితామహ! అమీ, సర్వే, ఏతత్-సభా-విశేషాన్, ద్రష్టుం, ఆగతాః = కురు పితామహా! వీరందరు ఈ సభావిశేషాలు చూడటానికి వచ్చారు.**

**కేవలం, భువః, న = భూలోకంనుండే కాదు,**

**దివః, చ, బహవః, తపః-గరిష్ఠాః, మునయః, ఆగతాః = స్వర్గలోకంనుండి కూడ చాలమంది తపస్సంపన్నులైన మునులు వచ్చారు.**

**ఆదితః, తాన్, ఉపవేశ్య, సమర్చ్య చ, నను, వయం, ఆస్థితా, భవేమ! = మొదట వాళ్ళను కూర్చోబెట్టి పూజించి కదా, మనం కూర్చోవాలి!**

***ఛందస్సు : వైతాళీయం లేక ఔపచ్ఛందసికం అనే ఉపజాతి (శిఖలీల.)***

***లక్షణం: బేసి పాదాలు – స స జ గ గ , సరి పాదాలు - స భ ర య .***

**(నారదాదయః ప్రవిశ్యోపవిశంతి. ఇతరేచోపవిశంతి.)**

**(కర్ణదుర్యోధనావేకాసనే ఉపవిశతః)**

(నారద-ఆదయః, ప్రవిశ్య, ఉపవిశంతి, ఇతరే చ, ఉపవిశంతి = నారదాదులు ప్రవేశించి కూర్చుంటారు, మిగతావాళ్ళూ కూర్చుంటారు.)

(కర్ణ-దుర్యోధనౌ, ఏక-ఆసనే, ఉపవిశతః = కర్ణుడూ దుర్యోధనుడూ కలిసి ఒకే పీఠం మీద కూర్చుంటారు.)

**కృష్ణః** (ధృతరాష్ట్రముద్దిశ్య) మహారాజ! పాణ్డురాజాగ్రజ!పాణ్డవానాం చ తవ తనయానాం చ సంధిం విధాయ సర్వక్షత్రియలోక మముం త్రాయస్వేతి త్వామభ్యర్థయితుం పాణ్డవదూతో భూత్వాఽహం తవ సకాశమాగతః .

(ధృతరాష్ట్రం, ఉద్దిశ్య = ధృతరాష్ట్రుడితో )

మహారాజ! పాండురాజ-అగ్రజ! = మహారాజా! ధృతరాష్ట్ర !

పాణ్డవానాం,చ, తవ, తనయానాం చ, సంధిం, విధాయ = పాణ్డవులకూ నీ కొడుకులకూ సంధి చేసి

అముం, సర్వ-క్షత్రియ-లోకం, త్రాయస్వ ఇతి, త్వాం, అభ్యర్థయితుం = ఈ రాజలోకాన్నంతా కాపాడుమని నిన్ను కోరటానికి,

పాణ్డవ-దూతః, భూత్వా, తవ, సకాశం, ఆగతః = పాండవుల దూతగా నీ దగ్గరకు వచ్చాను.

త్వద్భ్రాతృవ్యా అర్థ మిచ్ఛంతి రాజ్యమ్,
యస్మాత్కస్మాత్, రోచతే చేన్న తత్తే
పంచ గ్రామై స్సంధి మిచ్ఛంతి పంచ,
త్వం యద్ధర్మ్యమ్ మన్యసే తాన్ తథాఽవ . 119

త్వత్-భ్రాతృవ్యాః, అర్థం, రాజ్యం, ఇచ్ఛంతి = నీ తమ్ముడి కొడుకులు సగం రాజ్యాన్ని కోరుతున్నారు.

యస్మాత్ కస్మాత్, తత్, తే, రోచతే, న చేత్ = ఏ కారణంచేతైనా నీకది నచ్చకపోతే

గనుక

పంచ, పంచ-గ్రామైః, సంధిం, ఇచ్ఛంతి = ఐదుగురూ ఐదూళ్ళతో సంధి చేసుకొంకుంటాము - అంటున్నారు.

త్వం, యత్, ధర్మ్యం, మన్యసే, తథా, తాన్, అవ = నీవు ఏది ధర్మంగా ఉందనుకొంటావో ఆ రకంగా వాళ్ళను కాపాడు.

*(అవిస్థలం,వృకస్థలం, మాకంది, వారణావతం,ఇంకో ఊరేదైనా. ఇవీ ఆ ఐదూళ్ళు.)*

*ఛందస్సు: శాలిని. లక్షణం: మ త త గ గ . 4 తర్వాత యతి.*

నిజాత్మజా న్వానునయస్వ, పుత్రైః
కిం తై రితి త్వం భవ వా స్వతంత్రః.
కర్తవ్య మేకం, నతు చేత్, భవిష్య-
త్యాజి శ్చ, రాజన్! స్వకులక్షయ శ్చ. 120

రాజన్!,నిజ-ఆత్మజాన్, వా, అనునయస్వ = రాజా! నీ కొడుకులనైనా ఒప్పించుకో.

కిం, తైః, పుత్రైః, ఇతి, త్వం, స్వతంత్రః, వా భవ = ఆ కొడుకులతో ఏం పని లే అని నీవు నీ సొంతంగానైనా ప్రవర్తించు.

ఏకం, కర్తవ్యం, న, తు, చేత్ = ఏదో ఒకటి నీవు చేయాలి. లేదంటే కనుక,

ఆజిః, భవిష్యతి, చ, స్వ-కుల-క్షయః, చ, భవిష్యతి = యుద్ధమూ అవుతుంది, నీ వంశం నాశనమూ అవుతుంది.

*ఛందస్సు : ఉపజాతి. 1 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

అన్యచ్చ,

ధైర్యౌదార్యవివేకశౌర్యనిధయః సర్వే త్వదీయాన్వయే
ధర్మాధర్మవిదశ్చ, సత్యనయవిఖ్యాతాః నృపై స్సంస్తుతాః.
వంశాచార మవేక్ష్య పూర్వచరితం, ప్రాధాన్య మప్యాత్మనః ,

త్రాయస్వాద్య యశః కులస్య విపదో, జ్ఞాత్వా విధేయం విధిం. 121
అన్యత్ చ= ఇంకొకటి కూడా.

త్వదీయ-అన్వయే, సర్వే, ధైర్య-ఔదార్య-వివేక-శౌర్య-నిధయః = మీ వంశంలో వాళ్ళందరు, ధైర్యానికీ, ఔదార్యానికీ, వివేకానికీ, శౌర్యానికీ నిలయాలు.
ధర్మ-అధర్మ-విదః చ = ధర్మమూ అధర్మమూ తెలిసినవాళ్ళూ,
సత్య, నయ-విఖ్యాతాః, నృపైః, సంస్తుతాః = సత్యానికీ నీతికీ పేరెన్నిక గన్నవాళ్ళూ, రాజుల పొగడ్తలు పొందిన వాళ్ళునూ.
వంశ-ఆచారం, పూర్వ-చరితం = మీ వంశాచారాన్నీ, మీ పూర్వుల నడవడినీ,
ఆత్మనః, ప్రాధాన్యం, అపి, అవేక్ష్య = (కుటుంబంలో) నీ ప్రాముఖ్యాన్నీ బాగా చూచుకొని,
విధేయం, విధిం, జ్ఞాత్వా = చేయదగ్గ పని ఏమిటో తెలుసుకొని,
అద్య, కులస్య, యశః, విపదః, త్రాయస్వ = ఇప్పుడు మీ వంశకీర్తిని ఆపద బారినుండి కాచుకో.
*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

అనురక్తప్రకృతయః. పితృహీనా శ్చ పాణ్డవా స్త్వయావశ్యం
పరిగ్రహణీయా శ్చ పాలనీయా శ్చ.

అనురక్త-ప్రకృతయః, పితృ-హీనాః చ, పాండవాః = ప్రజలకు ఇష్టమైనవాళ్ళూ, తండ్రిలేని పిల్లలూ ఐన పాండవులు
త్వయా, అవశ్యం, పరిగ్రహణీయాః, పాలనీయాః చ = నీవు తప్పక చేరదీయ వలసినవాళ్ళూ, రక్షించవలసిన వాళ్ళునూ.

న ఖలు పతితాః పార్థాః , భక్తా స్తవైవ; బహుశ్రుతాః,
జననుతగుణాః, క్షత్రారాధ్యాః, ప్రదర్శితవిక్రమాః,

వినయవినతా దీనా భూత్వా తథావిధవర్తనాః ,

స్వపితృధరణీం యాచంతే త్వాం తవాస్తు న సంశయః. 22

పార్థాః, పతితాః, న ఖలు, తవ ఏవ, భక్తాః = పాండవులు చెడ్డవాళ్ళు కాదు గదా! నీకు భక్తులే.

బహుశ్రుతాః = బాగా విద్యావంతులు..

జన-నుత-గుణాః,క్షత్ర-ఆరాధ్యాః,ప్రదర్శిత-విక్రమాః=వాళ్ళవి ప్రజలు మెచ్చేగుణాలు. రాజులకే ఆరాధనీయులు. తమ పరాక్రమం ఏంటో నిరూపించుకొన్న వాళ్ళు.

తథావిధ-వర్తనాః, దీనాః, వినయ-వినతాః, భూత్వా = అలాంటి వాళ్ళు, దీనులై, వినయంతో నమ్రులై, ,

స్వ-పితృ-ధరణీం, త్వాం యాచంతే = తమ తండ్రి రాజ్యభాగం తమకు ఇమ్మని నిన్ను అడుగుకొంటున్నారు!

తవ, సంశయః, న అస్తు = ఇక నీకు అనుమానం అక్కర లేదు.

*ఛందస్సు: హరిణి . లక్షణం : న స మ ర స ల గ . 6, 4 ల తర్వాత యతులు.*

ఇదం తు సర్వజనాభీష్టం. యద్యేవం న చికీర్షసి చేత్ , తదా త్వాముద్దిశ్య వక్తుం యద్య త్తే పంచ చ పాంచాలీ చ ప్రత్యేకం మమ ద్వారా సమదేశయన్, తత్ ప్రకృతానుపయోగీతి న వదామి.

ఇదమ్, తు, సర్వ-జన-అభీష్టం = ఇదైతే మాత్రం, జనమందరికీ నచ్చింది .

యది, ఏవం, న చికీర్షసి చేత్, తదా = ఒకవేళ నీవు ఇలా చేయదలుచుకొనక పోతేగనుక, అప్పుడు,

తే, పంచ, చ, పాంచాలీ చ, ప్రతి-ఏకం,మమ, ద్వారా = వాళ్ళైదుగురూ, ద్రౌపదీ, ఒక్కొక్కళ్ళు నా ద్వారా

త్వాం, ఉద్దిశ్య, వక్తుం,యత్, యత్, సమదేశయస్, తత్ = నీకు చెప్పుమని పంపిన సందేశం

ప్రకృత-అనుపయోగీ, ఇతి, న వదామి = ప్రస్తుతానికి అక్కరలేదు గదా అని చెప్పటం లేదు.

**ధృతరాష్ట్రః** వాసుదేవ! సర్వం జానన్నపి మాం నిమిత్తం రూపయసి!

వాసుదేవ! సర్వం, జానన్, అపి, మాం, నిమిత్తం, నిరూపయసి! = కృష్ణా! అంతా తెలిసినవాడవై ఉండీ, నా మీద నెపం తేలుస్తున్నావే!

అంధత్వాన్మే మత్ప్రతీభూయ పాణ్డుః
కంచిత్కాల శాసకో ఽభూత్ పృథివ్యాః,
ఏతే పుత్రాః నిర్వహంతే ఽద్య రాజ్యం ,
యస్మా ద్దృగ్భ్యాం వాక్చ తుల్యా ఽభవ న్మే. 123

మే, అంధత్వాత్,, యత్, పాణ్డుః,మత్-ప్రతీభూయ = నా గ్రుడ్డితనంవలన, పాండురాజు నా ప్రతినిధిగా

కం చిత్, కాలం, పృథివ్యాః, శాసకః, అభూత్ = కొంతకాలం రాజ్యపాలకుడిగా ఉన్నాడు.

అద్య, పుత్రకాః, ఏతే, రాజ్యం, నిర్వహంతే = ఇప్పుడు, కొడుకులు వీళ్ళే రాజ్యపాలన చూసుకొంటున్నారు.

యస్మాత్, మే, వాక్, చ, దృగ్భ్యాం, తుల్యా, అభవత్ = ఆకారణంగా, నా మాట గూడా నా చూపుతో సమానమై పోయింది.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

అథ తానా జ్ఞాపయితుమపి,

అథ, తాన్, ఆజ్ఞాపయితుం, అపి = పోనీ, వాళ్ళను శాసించటానికైనా-

పుత్రాః పితౄణాం నితరాం విధేయాః
ఇత్యచ్ఛకీర్తే ర్జనవందితాయాః
ఆదిః కులస్య ప్రభవః కురూణాం
అంత స్త్వయం శాంతనవో మహాత్మా. 124

పుత్రాః, పితౄణాం, నితరాం, విధేయాః, ఇతి = కొడుకులు తండ్రులకు పూర్తిగా విధేయులు – అని,

జన-వందితాయాః,అచ్ఛ-కీర్తేః, = జనమంతా పొగడుకొనే ఈ మంచి కీర్తికి

ఆదిః, కురూణాం, కులస్య, ప్రభవః. అంతః, తు, అయం, మహాత్మా, శాంతనవః = మొదలేమో, మా కౌరవవంశం పుట్టుక. చివరేమో, ఈ మహాత్ముడు భీష్ముడు.

ఛందస్సు : ఇంద్రవజ్ర – త త జ గ గ .

విదురః (జనాంతికమ్)అగ్రజ!హ్యః స్త్వం కృష్ణాగమనశ్రవణహృష్టమనసా 'తస్మై తద్దస్యామి, ఏతద్దస్యామీ' త్యవదో నను! తస్మై ఏవ దత్తా ఇతి భావయన్, ఏతాన్ పంచ గ్రామాన్ దత్వా సమాసన్నం సమరం నివారయ. చింతయ, న పున ర్లభ్యో ఉస్మాక మేతావా నవకాశః.

(జనాంతికమ్ = ధృతరాష్ట్రుడికి ఒక్కడికే వినబడేటట్లు )

అగ్రజ! హ్యః, త్వం, కృష్ణ-ఆగమన-హృష్ట-మనసా = అన్నా! నిన్న, నీవు,కృష్ణుడి రాక విని సంతోషపడ్డ మనసుతో

తస్మై, తత్, దాస్యామి,ఏతత్, దాస్యామి,ఇతి, అవదః నను! = ఆయనకు అది ఇస్తా, ఇది ఇస్తా అన్నావు గదూ!

తస్మై, ఏవ, దత్తాః, ఇతి, భావయన్, ఏతాన్, పంచ, గ్రామాన్, దత్వా = ఆయనకే ఇచ్చినట్లు అనుకొని, ఈ ఐదూళ్ళూ ఇచ్చి,

సమాసన్నం, సమరం, నివారయ = దాపురమైన ఈ యుద్ధాన్ని నివారించు.

చింతయ, ఏతావాన్, అవకాశః, అస్మాకం, పునః, న లభ్యం. = ఆలోచించుకో, ఇంతటి అవకాశం మనకు మరల చిక్కదు.

ధృతరాష్ట్రః (అశృణ్వన్నివ తిష్ఠతి)

(అ-శృణ్వన్, ఇవ, తిష్ఠతి = విననివాడి లాగ ఉంటాడు.)

కృష్ణః (ఆత్మగతమ్) వృద్ధో ఽయ మధునైవ ఆత్మనో వాక్కౌటిల్యం ప్రదర్శయతి. (ప్రకాశమ్) జానామి. తథాపి, జ్యాయానసీతి విజ్ఞాపయామి.

(ఆత్మగతం = తనలో)

అయం, వృద్ధః, అధునా,ఏవ,ఆత్మనః, వాక్-కౌటిల్యం, ప్రదర్శయతి = ఈ ముసలి అప్పుడే తన మాటల టక్కరితనం చూపిస్తున్నాడు.

(ప్రకాశం = పైకి )

జానామి. తథా అపి, జ్యాయాన్, అసి, ఇతి, విజ్ఞాపయామి = తెలుసు, ఐనా, పెద్దవాడవు గదా అని విన్నవిస్తున్నాను.

తాదృగ్వంశోద్భవస్య ప్రధనజితరిపౌ సోదరే పాణ్డురాజే,
సర్వక్ష్మాపాలమౌళిగ్రథితమణివిభాభాసితాంఘ్రే స్తవా ఽపి,
కీదృగ్వా పూర్వజన్మాచరిత మఘు,మహో! యత్ప్రభావా త్త్వతేభ్యః
క్లేశః ప్రాప్తో దురాపః, కథమివ తరసి త్వం నయజ్ఞాధునా తమ్! 125

ప్రధన-జిత-రిపౌ, పాండురాజే, సోదరే = యుద్ధంలో శత్రువులందరను గెలిచిన పాండురాజు తమ్ముడిగా ఉండగా,

సర్వ-క్ష్మా-పాల-మౌళి-గ్రథిత-మణి-విభా-భాసిత-అంఘ్రేః = రాజులందరి కిరీటాల్లోని మణుల కాంతులతో పాదాలు మెరిసి పోయిన నీకు,

తాదృక్-వంశ-ఉద్భవస్య, తవ, అపి = అలాటి గొప్ప వంశంలో పుట్టిన నీకు సైతం,

అహో! పూర్వ-జన్మ-ఆచరితం, అఘం, కీదృక్, వా! = అయ్యో, పూర్వజన్మలలో

చేసుకొన్న పాపం ఎలాంటిదో కదా!

యత్-ప్రభావాత్, సుతేభ్యః, దురాపః, క్లేశః, ప్రాప్తః= దాని ప్రభావంతో, కొడుకులవలన నీకు రారాని కష్టం వచ్చింది.

నయజ్ఞ! అధునా, త్వం, తం, కథం ఇవ, తరసి? = రాజనీతి తెలిసిన ఓ రాజా! ఇప్పుడు నీవు దానిని ఎలా దాటుకొంటావో మరి!

*ఛందస్సు: స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య. 7, 7 ల తర్వాత యతులు.*

> యథాశక్తి ప్రబోధయితుం యతస్వ. కార్యస్య దుర్ఘటత్వాత్
> త్వామేవం పౌనః పున్యేన ప్రార్థయామి. త్వం తైః తవ
> శుశ్రూషా మేవ కారయిష్యసి వా సంగరమేవ కారయిష్యసి
> వా ఇతి త్వయ్యేవ నిష్ఠితమ్ . తే తు, ద్వయో రపి సంసిద్ధా
> ఏవ సంతి.

యథా-శక్తి, ప్రబోధయితుం, యతస్వ. = నీ చేతైనంత చెప్పటానికి ప్రయత్నించు.

కార్యస్య, దుర్ఘటత్వాత్, త్వాం, ఏవం, పౌనఃపున్యేన, ప్రార్థయామి = వ్యవహారం క్లిష్టమైంది కావటంతో, నిన్ను మళ్ళీ మళ్ళీ అడుగుతున్నాను.

త్వం,తైః,తవ,శుశ్రూషాం,ఏవ,కారయిష్యసి,వా,సంగరం,ఏవ,కారయిష్యసి,వా,ఇతి = నీవు వాళ్ళ చేత నీ సేవనే చేయించుకుంటావో, యుద్ధమే చేయిస్తావో, అన్నది

త్వయి, ఏవ, నిష్ఠితం = నీ పట్లనే ఉంది. ( = నీ చేతిలోనే ఉన్నది).

తే, తు, ద్వయోః, అపి, సంసిద్ధాః, ఏవ, సంతి = వాళ్ళు మాత్రం రెండిండికీ బాగా సిద్ధమయ్యే ఉన్నారు.

**ధృతరాష్ట్రః** వాసుదేవ! యావచ్ఛక్తి తవ సమక్షమేవ తాన్
ప్రతిబోధయిష్యామి.

వాసుదేవ! యావత్-శక్తి, తవ, సమక్షమ్, ఏవ, తాన్, ప్రతిబోధయిష్యామి = కృష్ణా! నా శక్తి మేరకు నీ ముందరే వాళ్ళకు నచ్చ జెపుతాను.

**కర్ణ:** నందనందన! యది మహారాజేన అఘుమేవ కృతం వా పుణ్య మేవ కృతం వా, తదప్రకృత మస్మాకం. అధికప్రసంగం ప్రాజ్ఞా నానుమన్యంతే. దూతస్య తే య ద్వక్తవ్యం త ద్వాచయ.

**నందనందన! = కృష్ణా!**

**యది, మహారాజేన, అఘం, ఏవ, కృతం వా, పుణ్యం, ఏవ, కృతం,వా = మహారాజు ఒకవేళ పాపమే చేసాడో, పుణ్యమే చేసాడో!**

**తత్, అస్మాకం, అప్రకృతం = అది మనకు ఇప్పుడనవసరం.**

**ప్రాజ్ఞాః, అధిక-ప్రసంగం, న, అనుమన్యంతే = తెలిసినవాళ్ళు అధికప్రసంగానికి ఒప్పుకోరు.**

**దూతస్య, తే, యత్, వక్తవ్యం, తత్, వాచయ = దూతవైన నీకు, ఏది చెప్పవలసి ఉందో అది చెప్పుకో.**

**భీష్మః** **(సక్రోధమ్)** సూతనందన! ఆస్తాం నందనందనస్య కథా. అస్య అధికప్రసంగస్య తవ నామ కుతో ఽధికారః?

**(స-క్రోధం=కోపంతో)**

**సూతనందన! నందనందనస్య, కథా, ఆస్తాం = కర్ణా! కృష్ణుడి మాట అలా ఉండనీ.**

**అస్య, అధిక-ప్రసంగస్య. తవ నామ, అధికారః, కుతః = ఈ అధిక ప్రసంగానికి, ముందు నీకధికారం ఎక్కడిది?**

**యద్వక్తు ముపక్రాంతం,** ( సాధుని వా ఽసాధుని వా
**తస్మిన్నసమా ప్తఏవ వక్తవ్యే,** ( విషయే త్వసమాప్త ఏవ వక్తవ్యే )
**కిం యుక్తం సదసి గురో**
**రపి తత్ ఖణ్డయితు మేవ మౌద్ధత్యాత్?** **126**

**సదసి,యత్,వక్తుం, ఉపక్రాంతం, తస్మిన్, వక్తవ్యే, అసమాప్తే,ఏవ=సభలో, చెప్పటం మొదలు పెట్టిన విషయం ఇంకా పూర్తి కాకుండానే,**

( సాధుని,వా,అసాధుని,వాక్ వక్తవ్యే,విషయే,తు, అ-సమాప్తే,ఏవ = ఒప్పు గానీ తప్పు కానీ - చెప్పవలసిన విషయమైతే పూర్తి కాకుండనే,)

**ఏవం, ఔద్ధత్యాత్, తత్,ఖణ్డయితుం = ఇట్లా పొగరుతో, దానిని ఖండించటం,**

**గురోః అపి, కిం యుక్తం? = గురువుకైనా తగునా?**

*ఛందస్సు : ఆర్య (గీతి).*

**ద్రోణ:** రాధేయ! కృష్ణో ధృతరాష్ట్రస్య పాపస్య కారణం, పాకమ
ప్యుక్తవానేవ. ఉపరి వక్ష్యతి చ యది వక్తు మావశ్యకం.
అంతరా కస్మా త్తే సాహసమిదం?

**రాధేయ! కృష్ణః, ధృతరాష్ట్రస్య, పాపస్య, కారణం, పాకం,అపి,ఉక్తవాన్, ఏవ= కర్ణా! కృష్ణుడు, ధృతరాష్ట్రుడి పాపానికి కారణమూ, ఫలితమూ కూడ చెప్పాడు.**

**యది, వక్తుం, ఆవశ్యకం, ఉపరి, వక్ష్యతి,చ = చెప్పవలసివస్తే, ఇంకా చెపుతాడు కూడా!**

**అంతరా, తే, ఇదం, సాహసం, కస్మాత్?= మధ్యలో, నీకు ఈ తొందర ఎందుకు?**

*(కాని, మూలంలో పాపానికి కారణం అంటూ ఏమీ చెప్పలేదు. 'ఏ పాపంవలన నీకీ కష్టం వచ్చిందోగదా!' అని అన్నట్లు మాత్రమే ఉన్నది. 'పాకం' నేను చేర్చా.)*

**తిరస్కుర్వన్ పూజ్యాన్ న బల మితరేషాం చ గణయన్,**
**యథాజిహ్వం జల్ప న్నధిపదయితోఽస్మీతి కుమతే!**
**పరిత్యజ్యార్యాణాం గతి మననురూపాం జిగమిషుం**
**ప్రశంసంతి త్వాం కిం న్వహహ! నిపుణోఽయం జన ఇతి?127**

**కుమతే! అధిప-దయితః, అస్మి, ఇతి = దుర్మతీ! రాజుకు కావలసినవాడను గదా అని,**

**పూజ్యాన్, తిరస్కుర్వన్, ఇతరేషాం, బలం, న, గణయన్, చ = పెద్దలను తిరస్కరిస్తూ, ఇతరుల బలాన్ని లెక్కచెయ్యకా,**

యథా-జిహ్వం, జల్పసి! = నోటికి వచ్చినట్లు వాగుతున్నావు!

ఆర్యాణాం, గతిం, పరిత్యజ్య , న-అనురూపం, జిగమిషుం, త్వాం = మర్యాద గలవాళ్ళ పద్ధతి వదిలిపెట్టి, పోరాని విధంలో పోవాలనుకొంటున్న నిన్ను,

అహహ! అయం, జనః, నిపుణః, ఇతి ప్రశంసంతే కిం ? = 'ఓహో! వీడు రా నేర్పరి!' అని మెచ్చుకుంటారా?

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

దుర్యోధన: (సంజ్ఞయా కర్ణమ్ వారయతి)

(కర్ణం,సంజ్ఞయా, వారయతి = కర్ణుణ్ణి, సైగచేసి వారిస్తాడు.)

కర్ణ: (సోత్ప్రాసమ్) కుంభసంభవ! వార్ధక్య నష్టమతినా గాంగేయేన సహా తవాపి మతి ర్నష్టా కిం?

(స-ఉత్ప్రాసం = ఎకసక్కెంగా)

కుంభసంభవ! వార్ధక్య-నష్ట-మతినా, గాంగేయేన, సహా = ద్రోణా! ముసలితనంతో మతిపోయిన భీష్ముడితో పాటు

తవ అపి, మతిః, నష్టా, కిం ? = నీకుకూడ మతి పోయిందా ఏం ?

> తూష్ణీం ద్రష్టుం పురస్తాత్ కమపి పరజనం రాజనిందాప్రగల్భం,
> నాయం ద్రోణో న భీష్మో నచ పునరితరః కోఽపి విశ్వాసహీనః
> బాహ్యంతశ్శుద్ధవృత్తి ర్నృపతిహితరతో రాజభక్తోఽస్మి కర్ణః.
> త్యక్తు ప్రాణానపిస్వాన్ కురుకులవిభవం రక్షితుం బద్ధదీక్షః128

కం,అపి, పర-జనం, రాజ-నిందా-ప్రగల్భం = ఎవడో బయటి వాడిని, మన రాజును నిందిస్తున్నవాడిని,

పురస్తాత్, తూష్ణీం, ద్రష్టుం=ఎదురుగా ఊరకే చూస్తూ ఉండటానికి,

అయం, ద్రోణః న; భీష్మః న; విశ్వాస-హీనః, ఇతరః, కః అపి,న, చ = వీడు ద్రోణుడూ కాడు, భీష్ముడూ కాడు, విశ్వాసంలేని ఇంకోడెవడో ఐనా కాడు.

బాహ్య-అంతః-శుద్ధ-వృత్తిః = బయటా, మనసులో కూడ, కల్మషం లేనివాడను,
నృపతి-హిత-రతః, రాజ-భక్తః, కర్ణః, అస్మి = రాజు మేలు కోరేవాడను, రాజ
భక్తుడను, కర్ణుడను.
కురు-కుల-విభవం, రక్షితుం = కౌరవుల రాజరికాన్ని కాపాడటంకోసం,
స్వాన్, ప్రాణాన్, అపి, త్యక్తుం, బద్ధ-దీక్షః = నా ప్రాణాలనైనా వదలటానికి దీక్ష
పట్టినవాడను నేను.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**ద్రోణ:** తవ చాస్మాకం చ నిఖిల
ధన్వికులస్య చ పురాతనాచార్యః
జానాతి పరశురామో
వృద్ధత్వం తస్య, తవ చ, తారుణ్యమ్. 129

తవ,చ, అస్మాకం,చ, నిఖిల-ధన్వి-కులస్య,చ, పురాతన-ఆచార్యః, పరశురామః=
నీకూ, మాకూ, విల్లుపట్టినవారందరికీ పాత గురువైన పరశురాముడికి,
తస్య, వృద్ధత్వం, తవ, తారుణ్యం, చ, జానాతి = ఆయన ముసలితనమూ, నీ
కుర్రతనమూ రెండూ తెలుసు.

*( అప్పటికే నూరు నూటపాతిక ఏళ్ళ ముందు, అంబ కారణంగా భీష్ముడికీ
పరశురాముడికీ ఇరవైమూడు నాళ్ళు ఘోరయుద్ధం జరిగింది. భీష్ముడు తన
ముసలి గురువుకు ఏమీ తీసిపోలేదుకాని, గెలవటం మాత్రం గెలవలేకపోయాడు.
చివరినాటి ముందురాత్రి కలలో వసువులు కనబడి తనకు ఉపదేశించిన
మోహనాస్త్రం సాయంతో భీస్ముడు పరశురాముణ్ణి గెలిచాడు. ఈ యుద్ధాన్ని
మనసులో పెట్టుకొని ద్రోణుడీ మాట అంటున్నాడు. )*

*ఛందస్సు : ఆర్య (గీతి) .*

**అశ్వత్థామా:** సుయోధనదయాసంప్రాప్తాంగరాజ్యధౌరేయ! రాధేయ!

భీష్మాదీనా మేషా మపి త్వాదృగ్విధసేవకోచితాన్ ధర్మా
నుపదిశసి. న్యాయ పక్షపాతినాం ప్రభుచిత్తానుసరణ
మనావశ్యక మేవ.

సుయోధన-దయా-సంప్రాప్త-అంగ-రాజ్య-ధౌరేయ, రాధేయ!= దుర్యోధనుడి దయతో వచ్చిన అంగరాజ్యాన్ని భరించే కర్ణా!

ఏషాం,భీష్మ-ఆదీనామ్,అపి, త్వాదృక్-విధ-సేవక-ఉచితాన్,ధర్మాన్, ఉపదిశసి=ఈ భీష్మాదులకు కూడా, నీ లాంటి సేవకులకు సరిపడే ధర్మాలు చెపుతున్నావా!

న్యాయ-పక్షపాతినాం, ప్రభు-చిత్త-అనుసరణం, న-ఆవశ్యకం, ఏవ = ధర్మాన్ని అభిమానించే వాళ్ళకు, రాజు మనసు ప్రకారం పోవలసిన పనే లేదు.

*(కౌరవపాండవుల చిన్నప్పుడు, అస్త్రవిద్యాప్రదర్శనం నాడు, కర్ణార్జునుల ద్వంద్వయుద్ధం విషయంలో, కర్ణుడు రాజు కాదు గాబట్టి అర్జునుడితో పోరదగడు అని పెద్దలు తేల్చారు.  అప్పుడు దుర్యోధనుడు తనతండ్రికి చెప్పి, కర్ణుడికి అంగరాజ్యాన్ని ఇచ్చాడు. దాంతో, కర్ణుడికీ, దుర్యోధనుడికీ మైత్రి బలపడ్డది. అర్జునుడికి సాటి ఐన మేటి కర్ణుడే అని భావించే దుర్యోధనుడు అతన్ని తన వైపు నిలిచేటట్లు చేసుకొన్నాడు. కర్ణుడూ అతని నమ్మకాన్ని వమ్ము చెయ్యక, చివరిదాకా తన మిత్రుడితోటే ఉన్నాడు. )*

అకార్యకారీ తవ సాహచర్యా-
దయమ్ నృపో ఽభూ దితి వేద్యతే ఽద్య.
అసంగతం సూతజ జల్పత స్తే
హేతుం వదాకాలికసంభ్రమస్య. 130

తవ, సాహచర్యాత్, అయం, నృపః, అకార్య-కారీ, అభూత్, ఇతి, అద్య, వేద్యతే.= నీ సహవాసంవలన ఈ రాజు చేయరాని పనులు చేసాడని నేడు స్పష్టమౌతూ ఉంది.

సూతజ! అసంగతం, జల్పతః, తే, అకాలిక-సంభ్రమస్య, హేతుం, వద = కర్ణా! అర్థం

లేకుండా వాగుతున్న నీ అనవసరపు హడావుడికి కారణమేమిటో చెప్పు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ ,*

*4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ.*

**వికర్ణ:** గురుపుత్ర! న్యాయపక్షపాతినాం ప్రభుచిత్తానుసరణ
మనావశ్యక మితి యద్వదసి త న్న ప్రయోజ్య మేషు
భీష్మాదిషు. యతః:-

గురుపుత్ర! = గురుపుత్రా!

న్యాయ-పక్షపాతినాం,ప్రభు-చిత్త-అనుసరణం,అనావశ్యకం,ఇతి,యత్,వదసి,తత్ = ధర్మాన్ని అభిమానించేవాళ్ళకు రాజు మనసు ప్రకారం పోవలసిన పని లేదని నీ వంటున్న మాట ,

ఏషు, భీష్మ-ఆదిషు, ప్రయోజ్యం న. యతః = ఈ భీష్మాదులపట్ల పనికిరాదు. ఎందుకంటే,

కృష్టాం దుశ్శాసనేన క్షితిపతిసదసి క్ష్మాపపత్నీ ముదక్యాం
నిర్మర్యాదేన వాసోహరణమపి కృతం వీక్ష్య సర్వైః సహాన్యైః
ఆస్ఫాల్యోరుం వదత్యుద్ధత మిహ వస దాసీతి దుర్యోధనేఽస్మిన్,
నిశ్శంకం,'భూపతే! దుష్కృత మిద' మితి కిం వక్తు మీశా స్తదాఽమీ?131

నిః-మర్యాదేన, దుశ్శాసనేన = మర్యాదను వదలిన దుశ్శాసనుడు,

క్షితి-పతి-సదసి, కృష్టాం, ఉదక్యాం, క్ష్మాప-పత్నీం = రాజసభలోనికీ ఈడ్చితెచ్చిన, రజస్వల ఐ ఉన్న, రాజపత్నిని,

వాసః-హరణం, అపి, కృతం = (*అతడు ఆమెకు*) చేసిన వస్త్రాపహరణాన్ని సైతం,

అన్యైః,సర్వైః సహ, వీక్ష్య = ఇతరులందరతోపాటు చూచి (*అప్పుడు గాని),*

ఊరుం, ఆస్ఫాల్య = తొడ చరచుకొని,

దాసి! ఇహ, వస, ఇతి, అస్మిన్, దుర్యోధనే,ఉద్ధతం, వదతి = 'దాసీ! ఇక్కడ

**కూర్చో!' అని ఈ దుర్యోధనుడు మిడిసిపాటుతో అంటూ ఉండగా (అప్పుడు గాని), తదా, అమీ, నిః-శంకం = అప్పుడు వీళ్ళు (భీష్మాదులు), జంకు లేకుండ, భూపతే, ఇదం, దుష్కృతం, ఇతి, వక్తుం, ఈశాః, కిం ? = 'రాజా! ఇది తప్పు.' అని అనగలిగారా?**

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**అశ్వత్థామా:** భోః! వికర్ణ! కిమశ్లాఘంత పునః సాధు కృత మితి? కానిచి
ద్ధర్మవాక్యాన్యుక్త్వైవ త్వం తేభ్యోప్యభ్యధికో ఽభవో ను?
సర్వస్య తస్య ప్రథమకారణం తవ తాత ఏవ నను! అథవా
కిం ప్రయోజనం దుర్జనానునయప్రయత్నానామ్?

**భోః! వికర్ణ! సాధు, కృతం, ఇతి, అశ్లాఘంత, కిమ్, పునః ? = ఓయీ వికర్ణా! ''బలే చేసారు!'' అని ఏమన్నా పొగిడారా మరి?**

**కాని, చిత్, ధర్మ-వాక్యాని, ఉక్త్వా, ఏవ = ఏవో కొన్ని ధర్మపన్నాలు చెప్పటంతోనే, త్వం, తేభ్యః అపి, అభ్యధికః, అభవః, ను ! = నీవేమైన వాళ్ళను మించి పోయావా?**

**తస్య, సర్వస్య, ప్రథమ-కారణం, తవ, తాతః, ఏవ, నను! = దానికంతటికీ మూలకారణం నీ తండ్రి కాదూ!**

**అథవా, దుర్జన-అనునయ-ప్రయత్నానాం, ప్రయోజనం, కిం ? = కాకపోయినా, దుర్మార్గులకు నచ్చజెప్పాలని ప్రయత్నిస్తే ఏం లాభం?**

***( వికర్ణుడు కౌరవులలో ఒకడని మూలభారతం. కర్ణుడి కొడుకని లోకంలో ప్రచారం. రంజనకోసం కవులు ఈ లోకప్రచారాన్ని గ్రహించారు. కనుకనే, కర్ణుడినిగురించి వికర్ణుడితో, 'నీ తండ్రి' అని అశ్వత్థామచేత అనిపించటం.)***

**మూర్ఖాణా మగణిత ధర్మబోధనానాం
దుష్కార్యాచరణపరాత్మనాం ప్రవృత్తిమ్
రోద్ధుం సజ్జనహృదయైక భావనీయాః**

పర్యాప్తాః కిము విదుషాం (సుధియాం ) హితోపదేశాః? 132

అగణిత-ధర్మ-బోధనానాం,దుః-కార్య-ఆచరణ-పర-ఆత్మనాం,మూర్ఖాణాం = ధర్మోప దేశాలను లెక్క చెయ్యకుండా పాడుపనులమీదే బుద్ధి ఉంచే మూర్ఖులయొక్క ప్రవృత్తిం, రోద్ధుం=పోకడను నిలువరించటానికం,

సత్-జన-హృదయ-ఏక-భావనీయాః = సజ్జనులబుద్ధికి మాత్రమే అర్థమయ్యే, విదుషాం, హిత-ఉపదేశాః, పర్యాప్తాః,కిము? = విద్వాంసులయొక్క హితోపదేశాలు సరిపోతయా?

*ఛందస్సు : ప్రహర్షిణీ. లక్షణం : మ న జ ర గ . 3 తర్వాత యతి.*

తత్, దుర్మార్గనివారణోద్యోగాత్, తూష్ణీంభావ ఏవ విజ్ఞానా
ముచితతరః. “అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫలమశ్నుతే”
ఇతి నన్వార్యోక్తిః?

తత్, దుర్మార్గ-నివారణ-ఉద్యోగాత్= కాబట్టి,దుర్మార్గులను ఆపాలని చూడడంకంటె, విజ్ఞానాం, తూష్ణీం-భావః, ఏవ, ఉచితతరః = సజ్జనులకు ఊరకుండడమే మంచిది. ‘’అతి-ఉత్కటైః, పుణ్య-పాపైః, ఫలం,ఇహైవ,అశ్నుతే”ఇతి, నను,ఆర్య-ఉక్తిః = ' మితి మీరిన పాపానికి గాని, పుణ్యానికి గాని ఫలం, ఈ లోకంలోనే అనుభవిస్తాడు' అని గదా పెద్దల మాట!

గర్విష్ఠైరన్వయఘ్నైః కృత మననుగుణం, మిత్రసంజ్ఞైరమిత్రై-
రున్మత్తైర్మూఢచిత్తై రనుమతమపి యద్యత్పురా తస్య తస్య
విశ్వేషాం కౌరవాణాం భవతి ఫలమిద పశ్య కేనాప్యవార్యం,
సంప్రాప్తాః పాణ్డుపుత్రాః పరిభవకుపితాః క్ల్ప్తయుద్ధప్రయత్నాః 133

పురా, యత్, యత్, న-అనుగుణం = మునుపు , ఏయే తగని పనినైతే, గర్విష్ఠైః, అన్వయఘ్నైః, కృతం = పొగరుబోతులూ, వంశనాశకులూ ఐనవాళ్ళు చేసారో,

ఉన్మత్తైః, మూఢ-చిత్తైః, మిత్ర- సంజ్ఞైః, అమిత్రైః, అనుమతం, అపి = వెర్రెక్కిన వాళ్ళు, మతిలేనివాళు, మిత్రులని పేరుపడ్డ శత్రువులైనవాళ్ళు, ఆమోదించారో,

తస్య, తస్య, ఫలం,విశ్వేషాం, కౌరవాణాం,భవతి = ఆయా పనికి ఫలితం, కౌరవులందరకూ కలుగుతున్నది (*చేసిన, చేయించినవాళ్ళకు మాత్రమే కాదు .).*

ఇదం, పశ్య, కేన అపి, అవార్యం = ఇదుగో చూడు, ఎవ్వడూ ఆపలేనిది!

పరిభవ-కుపితాః, పాండు-పుత్రాః, క్ల్ ప్త-యుద్ధ-ప్రయత్నాః, సంప్రాప్తాః= అవమానాలకు రగిలిపోతూ, పాండవులు యుద్ధానికి సిద్ధమై వచ్చిపడ్డారు!

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతి.*

సుయోధనం సబాంధవం వినాశయితుం ఉపాయా నంగరాజా
దృతే కో ఽపి నాపరో జానాతి. న తు చేత్,

సుయోధనం, స-బాంధవం, వినాశయితుం, ఉపాయాన్ = దుర్యోధనుణ్ణి బంధువులతో సహ నాశనం చేయటానికి ఉపాయాలను

అంగ-రాజాత్, ఋతే, అపరః, కః, అపి, న, జానాతి. న, తు, చేత్ = కర్ణుడు తప్ప ఇంకొకడు ఎరుగడు. కాకపోతే -

కిమపి వదతి శౌరౌ ప్రాప్య సంధి చికీర్షౌ
శమయితుమహితత్వం రక్షితుం కౌరవాన్చ
కులకలహ వినోదీ మత్సరీ సూతజో ఽయ
ప్రతివివదతి కస్మాత్ క్షేమకాంక్షీవ రాజ్ఞః 134

అహితత్వం, శమయితుం, కౌరవాన్, రక్షితుం, చ = పగ పోగొట్టటానికి, కౌరవులను కాపాడటానికి,

సంధిం, చికీర్షౌ, ప్రాప్య, శౌరౌ, కిం, అపి, వదతి = సంధి చేయగోరి వచ్చి, కృష్ణుడు ఏదో చెపుతూ ఉంటే,

మత్సరీ, కుల-కలహ-వినోదీ, అయం, సూతజః = అసూయాపరుడూ, కుటుంబ

కలహంతో సంతోషించేవాడూ ఐన ఈ సూతుడు,

రాజ్ఞః, క్షేమ-కాంక్షీ, ఇవ, ప్రతివివదతి, కస్మాత్ ? = ఏదో రాజు మేలు కోరేవాడిలాగా, ఎదురెక్కి మాట్లాడతాడేం?

*ఛందస్సు : మాలిని . లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి .*

కర్ణ: (సాపహాసమ్) అయి నిరభిమానబ్రాహ్మణకులీన! లక్షణమాత్ర పరిజ్ఞాతధనుర్వేదసార!

(స-అపహాసం = ఎగతాళిగా )

అయి, నిః-అభిమాన-బ్రాహ్మణ-కులీన! = ఓయీ! పౌరుషం లేని బ్రాహ్మణుడా!

లక్షణ-మాత్ర- పరి-జ్ఞాత-ధనుః-వేద-సార! = లక్షణాలవరకు మాత్రమే ధనుర్వేదం సారం తెలిసినవాడా!

కృష్ణోక్తిభి స్సమధిగమ్య రిపూన్ యుయుత్సూన్
దుర్యోధనస్త్యజతు నామ భియాత్మశౌర్యమ్.
కర్ణో బిభేతి న రణాత్; చతురర్ణవాంతా-
ముర్వీం కరోత్యనహితాం కురురాజ భోగ్యాం. 135

కృష్ణ-ఉక్తిభిః, రిపూన్, యుయుత్సూన్, సమధిగమ్య = కృష్ణుడి మాటలనుబట్టి, శత్రువులు పోరగోరుతూ ఉన్నారని తెలుసుకొని,

దుర్యోధనః, భియా, ఆత్మ-శౌర్యం, త్యజతు, నామ = దుర్యోధనుడు భయంతో తన శౌర్యం వదలివేస్తే వదలివేయవచ్చు గాక!

కర్ణః, రణాత్, న, బిభేతి = కర్ణుడు యుద్ధానికి భయపడడు.

చతుః-అర్ణవ-అంతాం, ఉర్వీం, అ-అహితాం = నాలుగు సముద్రాలు ఎల్లలుగా ఉన్న భూమిని, శత్రువులన్నవాళ్ళు లేని దానినిగా,

కురు-రాజ-భోగ్యాం, కరోతి = దుర్యోధనుడు అనుభవించే దానినిగా చేస్తాడు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**అశ్వత్థామా:** (కోపవివశః)అరే అళీకవాచాల! సూతాధమ! అథ కియచ్చిరం వీరాలాపాన్ వక్ష్యసి!

**(కోప-వివశః = కోపంతో ఒళ్ళు తెలియక )**

**అరే, అళీక-వాచాల! సూత-అధమ! = ఒరేయ్! వట్టి వదరుబోతా! సూతుడా!**

**అథ, కియత్-చిరం, వీర-ఆలాపాన్, వక్ష్యసి ? = ఇంక ఎంతకాలం బీరాలు వాగుతావురా!**

**ద్రక్ష్యామః శీఘ్రమేవ, ప్రళయజలధరోద్వాంత నీరంధ్రపాథో**
**ధారారంహః ప్రచండప్రదరచయసృజద్గాణ్డివం స్ఫారయంతమ్,**
**'రే భీరో! కర్ణ! తిష్ఠ' త్యతిపరుషవచోనిష్ఠురం భర్త్సయంతం,**
**ధావంతం పృష్ఠత స్తే త్రినయనజయినం ఫల్గునం ఘోరయుద్ధే 136**

**ఘోర-యుద్ధే = భయంకర యుద్ధంలో,**

**ప్రళయ-జలధర-ఉద్వాంత-నీరంధ్ర-పాథః-రంహః- ప్రచండ-ప్రదర-చయ-సృజత్-గాండివం, స్ఫారయంతం = ప్రళయ మేఘాలు కుమ్మరించే పెనువాన లాగా తీవ్రబాణాలు వదలే గాండీవాన్ని సారిస్తూ ఉన్నవానిని,**

**'రే, భీరో! కర్ణ! తిష్ఠ!' ఇతి, అతి-పరుష-వచః-నిష్ఠురం, భర్త్సయంతం = ఒరే పిరికీ! కర్ణా!ఆగురా!' అని పరుషంగా గద్దిస్తూ ఉన్న వానిని ,**

**తే, పృష్ఠతః, ధావంతం, త్రి-నయన-జయినం, ఫల్గునం = నీ వెంటపడి తరుముతూ ఉన్న వానిని, ఆ శివుడిని సైతం గెలిచిన అర్జునుడిని,**

**శీఘ్రం, ఏవ, ద్రక్ష్యామః = అతిత్వరలోనే చూస్తాం!**

***ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.***

**ధృతరాష్ట్రః** వత్స! అశ్వత్థామన్! కార్యార్థినం వాసుదేవం సమాధాతుం నను సర్వై రస్మాభిః ప్రథమం ప్రయత్నః కర్తవ్యః! కస్మా ద్భవయో రకారణకలహోఽయమ్? రాధేయ! త్వం చ

కార్యసాధనపరో భవ! వృద్ధో ఽహ మిత్యపి యూయం సర్వే మమ వాక్యం శృణుత.(**హస్తౌ ప్రసార్య**) క్వాస్తే సుయోధనః? వత్స! అత్రైహి.

**వత్స! అశ్వత్థామన్! = నాయనా! అశ్వత్థామా!**

**అస్మాభిః, సర్వైః, ప్రథమం,కర్తవ్యః = మనం అంతా, మొదటగా చేయవలసినది, కార్య-అర్థినం, వాసుదేవం, సమాధాతుం, ప్రయత్నః, నను! = పనిమీద వచ్చిన కృష్ణుడికి సమాధానం చెప్పే ప్రయత్నం గదా!**

**యువయోః, అయం, అ-కారణ-కలహః, కస్మాత్? = మీ ఇద్దరికీ అకారణంగా ఈ తగాదా ఎందుకు?**

**రాధేయ! త్వం,చ, కార్య-సాధన-పరః, భవ! = కర్ణా! నువ్వు కూడా పని సాధించే మార్గంలో ఉండు!**

**అహం, వృద్ధః, ఇతి అపి, యూయం, సర్వే, మమ, వాక్యం, శృణుత = నేను పెద్దవాడను అని ఐనా, మీరంతా నా మాట వినండి.**

**( హస్తౌ, ప్రసార్య=చేతులు చాచి )**

**సుయోధనః, క్వ, ఆస్తే? వత్స! అత్ర, ఏహి = సుయోధనుడెక్కడున్నాడు? నాయనా! ఇటు రా!**

**దుర్యోధన:** (**ఆత్మగతమ్**) అయం కానికాన్యపి వ్యర్థవచాం స్యుపదేక్ష్యతి. భవతు, శృణుమః .( **ఉపేత్య**) తాత! అయమస్మి!

**(ఆత్మగతమ్ = తనలో )**

**అయం, కాని,కాని,అపి, వ్యర్థ-వచాంసి, ఉపదేక్ష్యతి. భవతు, శృణుమః! = ఈయన, ఏవేవో పనికిమాలిన మాటలు చెపుతాడు. కానీ, విందాము.**

**( ఉపేత్య=దగ్గరకు వెళ్ళి )**

**తాత! అయం, అస్మి = తండ్రీ! ఇదిగో నేనున్నాను. (=నేను ఇక్కడ!)**

**ధృతరాష్ట్రః** (ఆలింగ్య) తనయ!

జితేంద్రియై స్సంయత చిత్తవృత్తిభిః
ద్రష్టుం మునీంద్రై రపి యం న శక్యతే,
సుదుర్లభ స్స ద్రుహిణేంద్ర వందితః
ప్రాప్తః క్రియార్థీ స్స్వయమేవ తేంతికమ్. 137

(ఆలింగ్య=చేతుల్లోకి తీసుకొని )

తనయ!= కుమారా!

జిత-ఇంద్రియైః, సంయత-చిత్త-వృత్తిభిః, మునీంద్రైః, అపి = ఇంద్రియాలను గెలిచి మనసును కట్టివేసిన గొప్పగొప్పమునులచేత కూడ,

యం, ద్రష్టుం, న, శక్యతే = ఎవనిని చూడ వలనుగాదో,

ద్రుహిణ-ఇంద్ర-వందితః, సు-దుర్లభః, సః = బ్రహ్మేంద్రాదులు కొలిచేవాడూ, ఎవరికీ అందనివాడూ ఐన ఆయనే,

స్వయం, ఏవ,క్రియా-అర్థీ, తే, అంతికం, ప్రాప్తః = తనంతట తాను పనిమీద నీ దగ్గరకు వచ్చాడు.

*ఛందస్సు : ఉపజాతి .*

*1, 3 పాదాలు వంశస్థం – జ త జ ర . 2, 4 పాదాలు ఇంద్రవంశం- త త జ ర .*

తస్మాదస్య మహాత్మనో వచనం న నిరాకుర్వన్ ప్రత్యుత్తరం దేహి.

తస్మాత్, అస్య, మహాత్మనః, వచనం, న నిరాకుర్వన్, ప్రతి-ఉత్తరం,దేహి = కాబట్టి, ఈ మహాత్ముడి మాటను కాదనక, సమాధానం ఇవ్వు.

**దుర్యోధన:** కిం నామ నూతన మధునా! య త్సంజయః పూర్వ మవదత్ తదేవాయం చ వక్ష్యతి. కో న జానాత్యహం తద్విముఖ ఇతి?

అధునా, నూతనం, కిం,నామ! = ఈ నాడు కొత్తగా ఏముంది గనక?

పూర్వం, సంజయః, యత్, అవదత్, అయం, చ, తత్, ఏవ, వక్ష్యతి = మునుపు సంజయుడు ఏమి చెప్పాడో, ఇతడూ అదే చెపుతాడు!

అహం, తత్-విముఖః, ఇతి, కః, న, జానాతి ? = నేను దానికి విముఖుడనని ఎవరికి తెలియదు?

**ధృతరాష్ట్రః** వత్స! నైవమ్. పితామహాచార్యకృపాశ్వత్థామాదయః సర్వే
బాంధవా యోధాశ్చ సంధిమంగీకర్తు మేవానుమన్యంతే.
అన్యచ్చ,

వత్స! న, ఏవం. పితామహ-ఆచార్య-కృప-అశ్వత్థామ-ఆదయః = నాయనా! అట్లా కాదు. భీష్ముడు, ద్రోణుడు, కృపుడు, అశ్వత్థామ, మొదలైన వాళ్ళూ,

బాంధవాః, యోధాః చ, సర్వే = చుట్టాలూ, వీరులూ, అందరూ

సంధిం, అంగీకర్తుం ఏవ, అనుమన్యంతే. = సంధికి ఒప్పుకోవటానికే అనుకూలంగా ఉన్నారు.

అన్యత్, చ = ఇంకో మాట.

పంచగ్రామమితాంశమేవ కిల తే వాంఛంతి దేయో న కిం!
కస్మాత్తే బహుబంధుశాత్రవమిదం? మా తై రణం చింతయ.
విశ్వాసస్తు తవాస్తునామ సుహృదః కర్ణాదికాన్ పశ్యతః ,
నామైకస్య ధనుర్ధరస్యవద యో గాండీవినం యోత్స్యతే.138

తే, పంచ-గ్రామ-మిత-అంశం, ఏవ, వాంఛంతి, కిల! దేయః, న,కిం ? = వాళ్ళు ఐదూళ్ళభాగం మాత్రమే అడుగుతున్నారట గదా! ఇవ్వగూడదా!

*(అవిస్థలం,వృకస్థలం, మాకంది, వారణావతం, ఇంకో ఊరేదైనా,అవే ఆ ఐదూళ్ళు.)*

తే, ఇదం, బహు-బంధు-శాత్రవం, కస్మాత్?= ఇంతమంది ఐనవాళ్ళతో నీకీ విరోధం ఎందుకు?

**త్రైః, రణం, మా చింతయ = వాళ్ళతో యుద్ధం అన్న మాట ఆలోచించకు.**

**కర్ణ-ఆదికాన్, సుహృదః, పశ్యతః,తవ, విశ్వాసః తు, అస్తు నామ! = కర్ణుడు లాంటి మిత్రులను చూసుకోని,నీకు నమ్మకమైతే ఉండవచ్చు లే కాని,**

**గాండీవినం, యః,యోత్స్యతే, ఏకస్య, ధనుర్ధరస్య, నామ, వద = అర్జునుడిని ఎవడు ఎదిరిస్తాడో, ఆ ఒక్క విలుకాడి పేరు చెప్పు.**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.***

**గాంధారీ:** పుత్ర! శృణు తవ పితుర్వచనమ్. ఏతావతో మహా
సామ్రాజ్యాధిపతే స్తే పంచ గ్రామైః కింనామ హీయతే?
వృద్ధవాక్యం మా తిరస్కురు. ఇదమపి జానీహి. చిరకాలాత్
కురువంశేస్మిన్ రాజ్యం కనిష్ఠ ఏవాధిగచ్ఛతి. యయాతి
ర్నిజతనయానాం యదుమ్ దుర్మద ఇతి విహాయ
కనీయాంస మపి పూరుమేవ నృపతిమకరోత్. తవ ప్రపితా
మహానాం దేవాపిబాహ్లికశంతనూనాం, రోగీతి దేవాపిశ్చ,
ప్రజావ్యతిరిక్త ఇతి బాహ్లికశ్చ నిరస్తౌ యతః కనిష్ఠ శ్శంతను
రేవ రాజాభూత్. తదను దేవవ్రతే పరిత్యక్తరాజ్యే, తవ కనిష్ఠ
పితామహో విచిత్రవీర్యో రాజ్యం ప్రాప్తవాన్. పశ్చాత్ తవ పితు
స్సమక్షం తవ పితృవ్యః పాణ్డురాజో నరపతిపదం ప్రాప్త ఇతి
తవాపి విదితమేవ. త్వమపి సుష్ఠు విచార్య, లోభం త్యక్త్వా
పాణ్డవైః సార్థం రాజ్య ముపభుంక్ష్వ. ఆవాం వృద్ధౌ మా
నిరాశ్రయౌ కురు. యథావృద్ధవాక్యం చరన్ సుఖీ భవ.

**పుత్ర!తవ, పితుః, వచనమ్, శృణు= అబ్బాయీ! నీ తండ్రి మాట విను.**

**ఏతావతః,మహా-సామ్రాజ్య-అధిపతేః,తే ,పంచ-గ్రామైః, కిం,నామ, హీయతే?=ఇంత గొప్ప సామ్రాజ్యాధిపతికి నీకు, ఐదూళ్ళతో ఏం పోతుంది గనక !**

వృద్ధ-వాక్యమ్, మా, తిరస్కురు = పెద్దల మాటను కాదనవద్దు.

ఇదం, అపి, జానీహి. = ఇది కూడ తెలుసుకో.

చిర-కాలాత్, అస్మిన్, కురు-వంశే, రాజ్యమ్, కనిష్ఠః, ఏవ, అధిగచ్ఛతి= చాల కాలంనుండి, ఈ కురువంశంలో చిన్నవాడే రాజ్యానికి వస్తున్నాడు.

యయాతిః, నిజ-తనయానామ్, యదుమ్,దుర్మదః, ఇతి, విహాయ = యయాతి, తనకొడుకులలో యదువును పొగరుబోతని వదలివేసి,

కనీయాంసం, అపి, పూరుం, ఏవ, నృపతిం, అకరోత్ = చిన్నవాడినైనా పూరువునే రాజుగా చేశాడు.

*(యయాతి చంద్రవంశంలో ఆరవతరం రాజు. తన మామ శుక్రుడి శాపం వల్ల అకాలవార్ధక్యం వచ్చి, తన పుత్రులలో ఎవరైనా ఆ ముసలితనం తీసుకొని తన యౌవనాన్ని ఇస్తారేమోనని అడిగితే, చిన్నవాడైన పూరువు తప్ప మిగిలిన వాళ్ళెవరూ ఒప్పుకోలేదు. దానితో, యయాతి తనతర్వాత పూరువునే రాజుగా చేశాడు. ఆ వంశం పూరువంశంగా ప్రసిద్ధి చెందింది.)*

తవ, ప్రపితామహానామ్, దేవాపి-బాహ్లిక-శంతనూనామ్= నీ ముత్తాతలు దేవాపి, శంతనుడు, బాహ్లికుడు, వీళ్ళలో,

రోగీ, ఇతి, దేవాపిః, చ, ప్రజా-వ్యతిరిక్తః, ఇతి, బాహ్లికః, చ, నిరస్తౌ = రోగి అని దేవాపినీ, ప్రజలు ఒప్పుకోలేదని బాహ్లికుడినీ, తిరస్కరించారు.

యతః, కనిష్ఠః, శ్శంతనుః ఏవ, రాజా, అభూత్. = అందుచేత, చిన్నవాడైన శంతనుడే రాజైనాడు.

తత్-అను, దేవవ్రతే, పరిత్యక్త-రాజ్యే = తరువాత, దేవవ్రతుడు రాజ్యం వదలుకోగా,

తవ, కనిష్ఠ-పితామహః, విచిత్రవీర్యః, రాజ్యమ్, ప్రాప్తవాన్ = నీ చిన్న తాత విచిత్రవీర్యుడు రాజ్యం చేసాడు.

పశ్చాత్, తవ, పితుః, స్సమక్షమ్ = తర్వాత, నీ తండ్రి కళ్ళ ముందరే

తవ, పితృవ్యః, పాణ్డురాజః, నర-పతి-పదం, ప్రాప్తః,ఇతి,తవ,అపి,విదితం,ఏవ = నీ పినతండ్రి పాండురాజు రాజుగా ఐనాడని నీకు కూడ తెలిసిందే.

త్వమ్, అపి, సుష్ఠు, విచార్య, లోభమ్, త్యక్త్వా = నీవు కూడ బాగా ఆలోచించి, లోభం వదలిపెట్టి,

పాణ్డవైః,సార్ధమ్,రాజ్యం,ఉపభుంక్ష్వ= పాండవులతో కలిసి రాజ్యాన్ని అనుభవించు.

వృద్ధౌ, ఆవాం, నిః-ఆశ్రయౌ, మా, కురు. = ముసలివాళ్ళను మా ఇద్దరను, నిలువ నీడ లేకుండా చెయ్యకు.

యథా-వృద్ధ-వాక్యమ్, చరన్, సుఖీ, భవ = పెద్దలమాట చొప్పున నడచుకొంటూ హాయిగా ఉండు.్

**ధృతరాష్ట్రః** సుయోధన! అన్యచ్చ శృణు.

**లోకస్తుత్యో ధర్మజో ధర్మభూమిః**
**పుణ్యాచారః సత్యభాషావిభూషః**
**స క్రుద్ధశ్చేత్, ద్రాగ్వినంక్ష్యంతి లోకాః.**
**తస్మాద్యుద్ధం త్యజ్యతాం త్వత్సుఖాయ.** 139

సుయోధన! అన్యత్, చ, శృణు = సుయోధనా! మరొక మాట గూడ విను.

ధర్మజః, లోక-స్తుత్యః = ధర్మరాజు, జనం మెచ్చుకొనేవాడు,

ధర్మ-భూమిః, పుణ్య-ఆచారః, సత్య-భాషా-విభూషః = ధర్మానికి నిలయం. సదాచారుడు. సత్యవాక్కు అలంకారంగా ఉన్నవాడు.

సః, క్రుద్ధః చేత్, లోకాః, ద్రాక్, వినన్క్ష్యంతి.= అతడే కనుక కోపిస్తే, దెబ్బకు లోకాలే నాశనమౌతాయి.

తస్మాత్, త్వత్-సుఖాయ, యుద్ధం, త్యజ్యతాం = కాబట్టి, నీ మేలుకోసమని, యుద్ధం మాట వదలిపెట్టు.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

(జనాంతికమ్) తవ మాతుర్వాక్యం చ సత్య మేవ.

అస్మద్వంశే తనయ సుచిరాత్ జ్యేష్ఠజాతా న భూపాః,

నాపిజ్యేష్ఠో నృపతిరభవ చ్ఛంతను ర్లోకమాన్యః

తస్మాత్పశ్చాన్మమ జనయితా, తత్పరోక్షం చ పాణ్డుః,

తస్యామ్ శ్రేణ్యాం స భవతి నృపః పాణ్డవో ధర్మరాజః 140

(జనాంతికం = ఒక్కడికే వినబడేటట్లు)

తవ. మాతుః, వాక్యం, చ, సత్యం, ఏవ = నీ తల్లి మాటగూడ నిజమే.

తనయ! అస్మత్-వంశే, సుచిరాత్, జ్యేష్ఠ-జాతాః, న, భూపాః = అబ్బాయ్! మన వంశంలో, చాలకాలం నుండి, పెద్దకొడుకులు రాజులు కాలేదు.

జ్యేష్ఠః, న, అపి, లోక-మాన్యః, శంతనుః, నృపతిః, అభవత్ = పెద్దవాడు కాకపోయినా, జనం మెచ్చిన శంతనుడు రాజైనాడు.

తస్మాత్, పశ్చాత్, మమ, జనయితా, తత్-పరోక్షం, చ, పాణ్డుః = ఆయన తరువాత మాతండ్రి, ఆయన తర్వాత పాణ్డురాజు, రాజులైనారు.

*వీళ్ళంతా చిన్న సంతానమే.*

తస్యాం, శ్రేణ్యాం, పాణ్డవః, సః, ధర్మరాజః, నృపః, భవతి = అదే వరుసలో, పాణ్డురాజు కొడుకైన ధర్మరాజే రాజు అవుతాడు.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తర్వాత యతులు.*

అనేన పరంపరాగతాచారేణ, అహం చ యుధిష్ఠిర మేవ

రాజపదార్హం భావయామి. త్వం తూర్ణం నిస్సందేహం సంధి

మంగీకురుష్వ. న చేత్, సమరపర్యవసానరూపేణ బంధునాశ

రాజ్యభ్రంశాదీన్ మహతః క్లేశా ననుభవిష్యసి.

**అనేన, పరంపరా-ఆగత-ఆచారేణ, అహం, చ = ఎప్పటినుండో వస్తున్న ఈ ఆచారాన్నిబట్టి, నేను కూడ,**
**యుధిష్ఠిరం, ఏవ, రాజ-పద-అర్హం, భావయామి = ధర్మరాజునే రాజ్యార్హుడినిగా అనుకొంటున్నాను.**
**త్వం, తూర్ణం, నిః-సందేహం, సంధిం, అంగీకురుష్వ = నువ్వు తొందరగా, ఏ మాత్రం అనుమానించకుండ, సంధికి ఒప్పుకో.**
**న చేత్, సమర-పర్యవసాన-రూపేణ = కాదంటే గనక, యుద్ధ ఫలితంగా, బంధు-నాశ-రాజ్య-భ్రంశ-ఆదీస్, మహతః, క్లేశాస్, అనుభవిష్యసి= బంధువులు నశించటం, రాజ్యం పోవటం, మొదలైన పెద్ద పెద్ద కష్టాలు అనుభవిస్తావు.**

**గాంధారీ:** కుమార! తే సదా ధర్మవర్ధనా ఏవ. అత ఏవ స్వీయభాగమేవ వాంఛంతి న సర్వ మపి రాజ్యం. వనవాసాజ్ఞాతవాసౌ సమయానుసారం నిర్వర్త్య, స్వీయరాజ్యభాగాయ యోద్ధుం శక్తా అపి సామమార్గప్రియాః పంచగ్రామసంధిం విధాతుం వాసుదేవ మప్రేషయన్. తాదృశానాం ధార్మికాణాం పురతః స్థాతుం ఫాలాక్షో ఽపి న శక్ష్యతి. ఆచార్యాదయః పితామహాదయ శ్చ సర్వే న్యాయైకపక్షపాతినః. ఉపరి,కృష్ణో ఽపి తేషాం పక్షే స్థితః. తస్మాత్ త్వమ్ సంధిమేవ విధాయ, సానుజం సపరివార సుఖీ భూత్వా, పాణ్డవై స్సహ నిష్కణ్టకం రాజ్యసుఖా న్యనుభవ.

**కుమార! తే, సదా, ధర్మ-వర్తనాః ఏవ. అతః ఏవ, స్వీయ-భాగమ్, ఏవ, వాంఛంతి, సర్వం , రాజ్యం, అపి న = నాయనా!వాళ్ళు ఎప్పుడూ ధర్మంగా పోయే వాళ్ళే. కాబట్టే, తమ భాగాన్ని మాత్రమే అడుగుతున్నారు గాని రాజ్యం మొత్తాన్ని గాదు.**

వన-వాస-అ-జ్ఞాత-వాసౌ, సమయ-అనుసారమ్, నిర్వర్త్య = వనవాసమూ, అజ్ఞాతవాసమూ నియమం ప్రకారం చెల్లించి,

స్వీయ-రాజ్య-భాగాయ, యోద్ధుమ్, శక్తాః, అపి = తమ రాజ్యభాగంకోసం యుద్ధం చేయగలిగి ఉండి కూడ,

సామ-మార్గ-ప్రియాః = మంచిగా ఉండడానికి ఇష్టపడి,

పంచ-గ్రామ-సంధిమ్, విధాతుమ్, వాసుదేవం, అప్రేషయస్ = ఐదూళ్ళతో సంధి చేసుకోవటానికి కృష్ణుదిని పంపారు.

తాదృశానామ్, ధార్మికాణామ్, పురతః, ఫాలాక్షః అపి, స్థాతుం,న, శక్ష్యతి = అట్లాంటి ధర్మపరుల ముందు పరమేశ్వరుడైనా నిలువలేడు..

ఆచార్య-ఆదయః,పితామహ-ఆదయః,చ,సర్వే,న్యాయ-ఏక-పక్షపాతినః.= ద్రోణుడు మొదలైన వాళ్ళు,భీష్ముడు మొదలైనవాళ్ళు, అందరూ ధర్మం వైపే మొగ్గుతారు.

ఉపరి, కృష్ణః, అపి, తేషామ్, పక్షే, స్థితః = పైగా, కృష్ణుడు గూడ వాళ్ళ వైపు ఉన్నాడు.

తస్మాత్, త్వమ్, సంధిం, ఏవ, విధాయ = అందువలన, నీవు సంధినే చేసుకొని,

స-అనుజమ్, స-పరివారమ్, సుఖీ, భూత్వా = తమ్ముళ్ళతో పరివారంతో సుఖంగా ఉండి,

పాణ్డవైః , సహ, నిః-కణ్టకమ్, రాజ్య-సుఖాని-అనుభవ = పాణ్డవులతో కలిసి ఎదురులేకుండా రాజ్యసుఖాలను అనుభవించు.

**దుర్యోధన:** పితరౌ! వక్తవ్య మితి చ, యువా ముపదేష్టు మర్హథ ఇతి చ ఉపదిశతః. . యద్యపి,

పితరౌ! వక్తవ్యం, ఇతి, చ, యువాం, ఉపదేష్టుం, అర్హథః, ఇతి, చ, ఉపదిశతః.= తల్లీ! తండ్రీ! చెప్పాల్సింది గాబట్టీ, మీరు చెప్పదగ్గవారు గాబట్టీ, మీరు చెపుతున్నారు.

యది, అపి = అలా ఐనాగాని,

**పంచ త్వం నో ఽర్పయ గ్రామాస్,**

**యుధ్య స్వైవం న చే దితి,**

**పరై రుక్తే ప్రదిత్సు శ్చేత్,**

**కి మన్యో ఽస్మి పరాజితాత్?** 141

**త్వం, నః, పంచ, గ్రామాస్, అర్పయ న, చేత్, యుద్ధ్యస్వ ఇతి, పరైః, ఉక్తే = 'నీవు మాకు ఐదూళ్ళను ఇవ్వు. లేదంటే యుద్ధానికి రా.' అని శత్రువులు అంటే, ప్రదిత్సుః, చేత్, పరాజితాత్, అన్యః , అస్మి కిం ? = నేను ఇవ్వాలనుకొంటే గనుక, వాళ్ళకు ఓడిపోయినవాడను గాక మరేమౌతాను ?**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

అథవా, వృద్ధవాక్యానుపాలనార్థ మహం దాస్యామి నామ!

**అథ వా, వృద్ధ-వాక్య-పాలన-అర్థం, అహం, దాస్యామి, నామ = ఒకవేళ పెద్దలమాట మేరకు నేను ఇస్తే ఇస్తాను గాక!**

**అస్మాకమ్ కథ మాబా**

**ల్యాచరితపరస్పరాపకారాణామ్,**

**అధునా భవతి స్నేహో?**

**బాహ్యప్రణయా ద్వినాంతరాద్వేషాత్?** 142

**ఆ-బాల్య-ఆచరిత-పరస్పర-అపకారాణాం, అస్మాకం = చిన్నప్పటినుండి ఒకరికొకరం హాని చేసుకొని ఉన్న మాకు,**

**అధునా, స్నేహః, కథం, భవతి? = ఇప్పుడు మైత్రి ఎలా కుదురుతుంది?**

**బాహ్య-ప్రణయాత్, ఆంతరాత్, ద్వేషాత్, వినా = బయటి ప్రేమలూ, లోపలి పగలూ తప్ప?**

***ఛందస్సు : ఆర్య (గీతి).***

స్వప్నేపి మా చింతయతమ్ తే బలినో భూత్వా అస్మాన్

జేష్యంతీతి.

తే, బలినః, భూత్వా, అస్మాన్, జేష్యంతి, ఇతి = వాళ్ళేదో బలవంతులై మమ్ములన గెలుస్తారు- అని,

స్వప్నే, అపి, మా, చింతయతమ్ = కలలో గూడ మీరు అనుకోవద్దు.

శక్తాశ్చే త్కులయోగ్యమార్గ మపి తే కస్మా త్త్యజం త్యాహవం?
పశ్యంతః పరమర్శితాం నిజసతీం తూష్ణీం పురాసన్ కథమ్?
సంధిం తై రభిమానశౌర్యమమతాహ్రీదర్పహీనైః కథం
కుర్వే?మాం న హసంతి కిం నృపతయః సర్వే,కరిష్యే యది?143

శక్తాః చేత్ = చేతనైన వాళ్ళే ఐతే,

కుల-యోగ్య-మార్గమ్, అపి, ఆహవం, కస్మాత్, త్యజంతి?= మన కులానికి తగిన విధానమే ఐనప్పటికి, యుద్ధాన్ని ఎందుకు వదలివేస్తున్నారు?

పురా, పర-మర్శితాం, నిజ-సతీం, పశ్యంతః, కథం, తూష్ణీం, ఆసన్ ? = మునుపు, శత్రువులు పరాభవించిన తమభార్యను చూస్తూ ఎందుకు ఊరకే ఉన్నారు?

అభిమాన-శౌర్య-మమతా-హ్రీ-దర్ప-హీనైః, తైః, సంధిం, కథం, కుర్వే? = పౌరుషం, పరాక్రమం, అనురాగం, సిగ్గు, రాజసం, లేని వాళ్ళతో సంధి ఎలా చేసుకొనేది?

కరిష్యే, యది, నృపతయః, సర్వే, మాం, హసంతి, కిం,న? = ఒకవేళ చేసుకొంటే, రాజులందరు నన్ను జూసి నవ్వరా!

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

కిం వయం నామ శక్తిహీనా అసహాయా వా?
రాధేయేన సహ స్థితే మయి రణే సర్వై స్సహ భ్రాతృభిః,
యోద్ధుం సర్వసుపర్వసైన్యసహితః శక్రోపి శక్నోతి కిం?
భ్రాంతిం మా వహ కౌరవాన్ జితరిపూన్ జేష్యంతి పార్థా ఇతి.
క్షత్రా ధర్మమిషేణ యాంతి విపినం కిం శౌర్యవంతో యది? 44

వయం, నామ, శక్తి-హీనాః, అ-సహాయాః, వా, కిం ? = మేమేమన్న చేతగానివాళ్ళమా! లేక చేదోడు లేనివాళ్ళమా ఏం?

రాధేయేన, సహ, భ్రాతృభిః, సర్వైః, సహ, మయి, రణే, స్థితే = కర్ణుడితో, నా తమ్ముళ్ళందరతో కలిసి నేను గనుక యుద్ధంలో నిలిస్తే,
సర్వ-సుపర్వ-సైన్య-సహితః, శక్రః, అపి, యోద్ధుం, శక్నోతి,కిం? = మొత్తం దేవ సైన్యాలతో వచ్చిన ఇంద్రుడైనా సరే, పోరగలడా?
జిత-రిపూన్, కౌరవాన్, పార్థాః, జేష్యంతి ఇతి, భ్రాంతిం, మా, వహ = శత్రువులను గెలిచిన మమ్ములను, పాండవులు గెలుస్తారని భ్రమ పడవద్దు.
శౌర్యవంతః, యది, క్షత్రాః, ధర్మ-మిషేణ, విపినం, యాంతి, కిం ? = శౌర్యవంతులే ఐతే- క్షత్రియులన్నవాళ్ళు, ధర్మం అనే వంక మీద అడవులకు పోతారా?
*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

అపి చ,

భ్రాతుః సుతేభ్యో మమ రాజ్యభాగం
దేహీతి వక్షీ,హ తవానుజః కః
యమో ను! వాయుర్ను! సురేశ్వరో ను!
దస్రౌ ను! సాక్షాత్ వద కింను పాణ్డుః ! 145

అపి, చ = ఇంకా,

మమ,భ్రాతుః, సుతేభ్యః, రాజ్య-భాగం, దేహి, ఇతి, వక్షి = "నా సోదరుడి కొడుకులకు రాజ్యభాగం ఇవ్వు." అని నాకు చెపుతున్నావు!
ఇహ, తవ, అనుజః, కః ? = ఇందులో నీ తమ్ముడు ఎవరు?
యమః ను! వాయుః, ను ! సుర-ఈశ్వరః, ను ! దస్రౌ, ను! = యముడా!

వాయువా! ఇంద్రుడా! అశ్వినీదేవతలా!

సాక్షాత్, పాణ్డుః,కిం,ను! వద = మరి స్వయంగా పాణ్డురాజేనా! చెప్పు.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 3 వ పాదం ఉపేంద్రవజ్ర - జ త జ గ గ .*

*(కిందముడు అనే ముని శాపంవలన, పాండురాజు తన భార్యలకు దూరంగా ఉండవలసి రావటంతో, అతను తన భార్య కుంతిని వేరెవరి ద్వారానైనా సంతానాన్ని పొంది కులాన్ని ఉద్ధరించమని కోరాడు. కుంతి, తనకు చిన్నప్పుడు దుర్వాసుడు ఇచ్చిన మంత్రం ప్రభావంతో యముదిని, వాయువును, ఇంద్రుదిన, ఆరాధించి ధర్మరాజ్‌ను, భీముడిని, అర్జునుడిని, కొడుకులుగా పొందింది. మాద్రి కూడా అదే మంత్రం ద్వారా అశ్వినీ దేవతలను ఆరాధించి నకులుడు సహదేవుడు అనే కవల కొడుకులను పొందింది. ఇలా, భర్త ఉండగా వేరే వాళ్ళద్వారా పొందిన సంతానాన్ని క్షేత్రజులు అంటారు. ఆ కాలంలో ఆ ఆచారం ధర్మసమ్మతం. ఈ క్షేత్ర బీజ చర్చ భారతంలో చాలచోట్ల కనిపిస్తుంది.*

**గాంధారీ:** వత్స! కస్మా దయ మప్రస్తుత ప్రసంగ స్తే?లతా మాకృష్య
కుంజం సర్వం చ మా ధును. యది ధర్మశాస్త్రానుసారం
తేషాం రాజ్యభాగార్హతా నాస్తీతి మన్యసే చేత్, తవాభిప్రాయం
సమర్థాభి ర్యుక్తిభి స్సమర్థయ , సదస్యా నేతానంగీకారయ.

వత్స!, తే, అయం, అ-ప్రస్తుత-ప్రసంగః, కస్మాత్? = నాయనా! నీకీ అసందర్భ ప్రసంగం ఎందుకు?

లతాం, ఆకృష్య, కుంజం, సర్వం, మా, ధును = తీగ లాగి పొదంతా కదల్చకు.

యది,ధర్మ-శాస్త్ర-అనుసారం,తేషాం, రాజ్య-భాగ-అర్హతా,న,అస్తి,ఇతి,మన్యసే,చేత్= ఒకవేళ, ధర్మశాస్త్రం ప్రకారం వాళ్ళకు రాజ్యభాగం రాదు అని నీ వనుకొంటే గనుక,

తవ, అభిప్రాయం, సమర్థాభిః, యుక్తిభిః, సమర్థయ= నీ ఉద్దేశాన్ని సరైన

**అంశాలతో నిరూపించు,**

**ఏతాన్, సదస్యాన్, అంగీకారయ = ఈ సభ్యులను ఒప్పించు.**

**జమదగ్ని:** **(జనాంతికమ్)** జాబాలే! అపి పశ్యసి చాతుర్య మస్యాః! యది పాణ్డవాన్ కుణ్డా ఇత్యాక్షిపతి చేత్, ఆత్మనస్తనయానపి గోలకా ఇతి వదంతీతి తనూజ మస్మాత్ ప్రసంగాదేవ నివారయతి. భవతు, సభామధ్యే పతివ్రతాపరామర్శః కస్మాదస్మాకమ్?

**(జనాంతికమ్ = ఒక్కడికే వినబడేటట్లు)**

**జాబాలే! అస్యాః, చాతుర్యం,అపి,పశ్యసి!= జాబాలీ! ఈమె నేర్పు చూస్తున్నావుగా!**

**యది, పాణ్డవాన్, కుణ్డాః, ఇతి, ఆక్షిపతి, చేత్ = పాణ్డవులను గనుక, అన్య క్షేత్రజులని ఆక్షేపిస్తే,**

**ఆత్మనః, తనయాన్, అపి, గోళకాః, ఇతి, వదంతి, ఇతి = తన కొడుకులను సైతం విధవాపుత్రులు అని అంటారని,**

**తనూజం, అస్మాత్, ప్రసంగాత్, ఏవ, నివారయతి = కొడుకును ఆ మాటే మాన్పిస్తున్నది.**

**భవతు, సభా-మధ్యే, పతివ్రతా-పరామర్శః, అస్మాకం, కస్మాత్? = పోనీ, సభలో పతివ్రతలను అవమానించటం మనకెందుకు?**

***(స్త్రీకి భర్త ఉండగానే మరొక పురుషుని వలన కలిగిన సంతానాన్ని అన్యక్షేత్రజులు లేదా కుండులు అంటారు. భర్త మరణించిన స్త్రీకి కలిగిన సంతానాన్ని వైధవేయులు లేదా గోళకులు అంటారు. తరువాత వాక్యంలో స్పష్టమౌతుంది.)***

**జాబాలిః** ఏవం. పురా గాంధార్యా వైధవ్య యోగోస్తీతి కార్తాంతికవచనా ద్భీత స్తత్పితా గాంధారరాజః ప్రథమ మిమా మేకస్మై అజపోతాయ దత్వా వివాహవిధిం నిర్వర్త్య, తదను, ధృతరాష్ట్రాయ దదావితి శుశ్రుమ. సర్వత్ర మహాత్మనాం

చరిత్రాణి విచిత్రాణి, కురూణాం తు విచిత్రతరం.

(ఏవం. పురా, గాంధార్యాః, వైధవ్య-యోగః, అస్తి, ఇతి, కార్తాంతిక-వచనాత్-భీతః= అంతే.పూర్వం గాంధారికి వైధవ్యయోగం ఉందన్న జ్యోతిషికుల మాటకు భయపడి,

తత్-పితా, గాంధార-రాజః = ఈమె తండ్రి గాంధార రాజు,

ప్రథమం, ఇమాం, ఏకస్మై, అజ-పోతాయ, దత్వా, వివాహ-విధిం, నిర్వర్త్య=ముందు ఈమెను ఒక మేక పోతు కిచ్చి పెళ్ళితంతు జరిపి,

తదను, ధృతరాష్ట్రాయ, దదౌ, ఇతి, శుశ్రుమ = తర్వాత ధృతరాష్ట్రుడికి ఇచ్చాడని విన్నాం.

*కాని, ఈ గాంధారి, మేకపోతుల కథ మూలభారతంలో లేదు.*

సర్వత్ర-మహా-ఆత్మనామ్, చరిత్రాణి, విచిత్రాణి, కురూణాం తు, విచిత్రతరం= అన్ని చోట్లా మహాత్ముల చరిత్రలే విచిత్రాలు. కౌరవులదైతే ఇంక కొంత విచిత్రం.

**దుర్యోధన:** జనని! త్వం ధర్మశాస్త్ర మితి వదసి. తథా చేత్, రాజ్యం జ్యేష్ఠ కుటుంబభాక్, న కనిష్ఠకుటుంబగం. పూర్వం పితుః ప్రమాదాత్ కథంచిత్ తే రాజ్య మలభంత. తస్మాదేవాధునా తే మాం విభీషయంతి. కేవల మధర్మ్య మిదమ్. యథా త్వ మవదో, ధర్మ ఏవ జయతి చేత్, మమైవ జయో భవతి. **(ఆలోచ్య)** యద్యపి, కస్మాన్మమేయం ధర్మశాస్త్రచర్చా?సమర విజయో వా సమరమరణం వా భవతు. శృణు మమ నిశ్చయమ్.

జనని! త్వమ్,ధర్మ-శాస్త్రం, ఇతి, వదసి.= అమ్మా! నువ్వు ధర్మశాస్త్రం అని అంటున్నావు.

తథా చేత్, రాజ్యమ్, జ్యేష్ఠ-కుటుంబ-భాక్ = అట్లైతే రాజ్యం పెద్దవాడి కుటుంబానికి వచ్చేదే కాని,

న, కనిష్ఠ-కుటుంబగం =  చిన్నవాడి కుటుంబానికి పోయేది కాదు.

పూర్వమ్, పితుః  ప్రమాదాత్, కథం చిత్, తే, రాజ్యం, అలభంత.= మొదటిలో, మా తండ్రి పొరబాటు వలన ఎలానో వాళ్ళకు రాజ్యం వచ్చింది.

తస్మాత్ ఏవ, అధునా, తే, మాం, విభీషయంతి =  అందుకనే ఇప్పుడు వాళ్ళు నన్ను బెదరిస్తున్నారు.

ఇదం,  కేవలం, అధర్మ్యం. = ఇది కేవలం అధర్మం.

యథా,  త్వం, అవదః, ధర్మః,  ఏవ, జయతి, చేత్, మమ, ఏవ, జయః,  భవతి = నీవు అన్నట్లు, ధర్మమే గెలిచేటట్లైతే, నాదే గెలుపౌతుంది.

(ఆలోచ్య =ఆలోచించుకొని)

యది, అపి, మమ, ఇయమ్, ధర్మ-శాస్త్ర- చర్చా, కస్మాత్?  = ఐనా, నాకీ ధర్మశాస్త్ర చర్చ ఎందుకు?

సమర-విజయః వా, సమర-మరణం వా, భవతు. = యుద్ధంలో గెలుపో, యుద్ధంలో చావో రానీ. అంతే.

మమ-నిశ్చయమ్, శృణు =  నా నిర్ణయం విను.

యది యుధి రిపూన్ జేష్యామ శ్చే ద్ధరాం పరిపాలయే,
సహసహచరై ర్మిత్రైః పుత్రై ర్నిజైః సహజైః సహ,
యది విమతయో జేష్యం త్యస్మాన్, తదాపి యశోన్వితో
నృపకులనుతం వీరస్వర్గం వ్రజామి సహైవ తైః 146

యది,యుధి,రిపూన్,జేష్యామః,చేత్= ఒకవేళ యుద్ధంలో శత్రువులను గెలుస్తామా, నిజైః,సహచరైః, మిత్రైః, సహజైః,పుత్రైః, సహ, ధరాం, పరిపాలయే = నా అనుచరులు, మిత్రులు,తమ్ముళ్ళు, కొడుకులతో కలిసి రాజ్యాన్ని ఏలుకొంటాను.

యది, అస్మాన్,విమతయః, జేష్యంతి, తదా, అపి = ఒకవేళ, మమ్మే  శత్రువులు గెలుస్తారా- అప్పుడు గూడ,

**యశః-అన్వితః, తైః, సహ, ఏవ, నృప-కుల-నుతం, వీర-స్వర్గం, వ్రజామి = కీర్తిని పొంది, వాళ్ళందరితో పాటే కలిసి, రాజులంతా కోరుకొనే వీరస్వర్గానికి పోతాను.**

***ఛందస్సు : హరిణి . లక్షణం : న స మ ర స ల గ . 6 తర్వాత యతి.***

కింతు వీరపురుషానర్హ మశ్లాఘాపాత్రం పంథాన మనుసర్తుం
నోత్సహే.

**కింతు,వీర-పురుష-అనర్హం,అ-శ్లాఘా-పాత్రం,పంథానం,అనుసర్తుం,తు,న,ఉత్సహే= కాని,వీరులకు తగనిది, మెచ్చరానిది, ఐన పద్ధతిని అనుసరించటానికి మాత్రం ఇష్టపడను.**

**శౌరిప్రగల్భవచనాకులయో ర్వచో వాం**
**గృహ్ణామి నాహమితి మా వహ కోప మంబ!**
**ఇచ్ఛామి శాశ్వతమిదం మమ రాజరాజ**
**స్థానం, తథాస్త్వితి వ ద్రైష నమస్కరోమి.** 147

**అంబ!శౌరి-ప్రగల్భ-వచన-ఆకులయోః, వాం, వచః = అమ్మా! కృష్ణుడి ఎచ్చులకు కలవరపడుతున్న మీ మాటను,**

**అహం, న గృహ్ణామి ఇతి, కోపం, మా వహ= నేను వినటం లేదు అని, కోపపడకు.**

**మమ,ఇదం, రాజరాజ-స్థానం, శాశ్వతం, ఇచ్ఛామి. = నా ఈ రాజరాజపదవి శాశ్వతంగా ఉండాలని నా కోరిక.**

**తథా అస్తు ఇతి, వద. = అలాగే కావాలని అను.**

**ఏషః, నంస్కరోమి = ఇదిగో నమస్కరిస్తున్నాను.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**ధృతరాష్ట్రః** వత్స! త్వం తు యుద్ధాయైవ కృతనిశ్చయోసి. ఆక్రాంత పుచ్ఛానా మివ నాగానాం, పాణ్డవానా మనివార్యవిజృంభణం నిధ్యాయ మమ హృదయం శకలీభవతీవ.

వత్స!, త్వం తు, యుద్ధాయ ఏవ, కృత-నిశ్చయః అసి=నాయనా! నీవేమో యుద్ధానికే నిర్ణయించుకొని ఉన్నావు.
ఆక్రాంత-పుచ్ఛానాం, నాగానాం ఇవ = తోకతొక్కిన పాములవంటి
పాండవానాం, అనివార్య-విజృంభణం, నిధ్యాయ, = పాండవుల ఎదురులేని విజృంభణం తలుచుకొని,
మమ, హృదయం, శకలీభవతి ఇవ = నాకు గుండె ముక్కలౌతున్నట్లుంది.)

వేదవ్యాసో మాతృవాక్యాత్తపస్వీ
వంశం క్షీణం స వ్యవాస్థాపయ న్నః
సర్వం త్యక్త్వాప్యేష భీష్మోభ్యరక్షత్
కస్మాద్ జ్ఞాతిద్వేషత స్త్వం ఛినత్సి? 148

మాతృ-వాక్యాత్,సః, వేదవ్యాసః,తపస్వీ = తన తల్లి మాట మేరకు, ఆ మహర్షి వ్యాసుడేమో,
క్షీణం, నః,వంశం,వ్యవాస్థాపయత్= క్షీణించిన మన వంశాన్ని నిలబెట్టాడు.
ఏషః, భీష్మః, సర్వం, త్యక్త్వా, అపి, అభ్యరక్షత్ = ఈ భీష్ముడేమో, తాను అంతా వదలుకొని కూడ, జాగ్రత్తతో (వంశాన్ని) కాపాడాడు.
జ్ఞాతి-ద్వేషతః, త్వం, కస్మాత్, ఛినత్సి? = దాయాదుల మీద ద్వేషం కారణంగా, నీవెందుకు (వంశాన్ని) తెంచుతావు /నాశనం చేస్తావు ?

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

*బ్రహ్మచర్యవ్రతం పట్టిన భీష్ముడు పెళ్ళి మానుకోగా, అతని సవతి తమ్ముళ్ళు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు మరణించటంతో కురువంశం నశించే అపాయం వచ్చింది. అప్పుడు సత్యవతీ, భీష్ముడూ ఆలోచించి, నియోగం అనే దేవరన్యాయం ప్రకారం, వ్యాసుడి ద్వారా అంబిక, అంబాలికలు సంతానాన్ని పొందాలని నిర్ణయించారు. అప్పుడు అంబికకు ధృతరాష్ట్రుడు, అంబాలికకు*

*పాండురాజు, అంబిక దాసికి విదురుడూ జన్మించారు. భీష్ముడు మాత్రం రాజ్యానికి వంశానికీ రక్షకుడిగా మాత్రమే ఉన్నాడు. భర్త మరణించిన స్త్రీ, తన భర్త సోదరులు లేక దాయాదుల ద్వారా సంతానాన్ని పొందటాన్ని నియోగం లేక దేవరన్యాయం అంటారు. ఇది కలియుగంలో నిషిద్ధం. దేవరుడు అంటే మరది అని అర్థం. కాని వైదికపరిభాషలో దీనికి విశాలమైన అర్థం ఉంది.*

**గాంధారీ:** జాత! త్వత్పంచానా హిడింబజరాసంధకీచకభీమసేనానాం,
ఏకతమేన తదన్యానాం సర్వేషాం మృత్యుర్భవతీతి
గురుశాపో ఽస్తీతి శ్రుతం. యదా హిడింబాదయ స్త్రయో
భీమేన నిహతా స్తదారభ్య మమ మన స్త్వాం ప్రతి భీమాత్
బిభేత్యేవ. అత స్సంధాయ త్వ మాత్మానం త్రాయస్వ , అస్మా
నపి భవిష్యదాపదః సంరక్ష .

**జాత! హిడింబ-జరాసంధ-కీచక-భీమసేనానాం, త్వత్-పంచానాం= అబ్బాయీ! హిడింబుడు, జరాసంధుడు, కీచకుడు, భీముడు, నీతో ఐదుగురు. వీరిలో ఏకతమేన, తత్-అన్యానాం సర్వేషాం, మృత్యుః, భవతి,ఇతి = ఒక్కడి చేత మిగిలిన వాళ్ళందరకు చావు ఉంటుందని**

**గురు-శాపః, అస్తి ఇతి శ్రుతం = గురువు శాపం ఉందని విన్నాము.**

**హిడింబ-ఆదయః, త్రయః, భీమేన, యదా, నిహతాః, తత్-ఆరభ్య = హిడింబుడు వాళ్ళు ముగ్గురూ ఎప్పుడు భీముడి చేతిలో చచ్చారో, అప్పటినుండి,**

**మమ, మనః, త్వాం ప్రతి, భీమాత్, బిభేతి, ఏవ = నా మనసు నీ విషయంలో భీముడంటే భయపడుతూనే ఉన్నది.**

*( ఈ ఐదుగురూ ఒకే లగ్నంలో పుట్టటం, వాళ్ళకు ఒకే గురువు ఉండటం,వాళ్ళలో ఒక్కడిచేతిలో మిగిలిన వాళ్ళకు చావు రావటం, ఇదంతా జానపదభారతాల కల్పనే.మూలభారతంలో లేదు. రంజనకోసం దీన్ని కవులు గ్రహించి ఉంటారు.)*

**అతః, సంధాయ, త్వం, ఆత్మానం, త్రాయస్వ. = అందుకని, సంధిచేసుకొని నిన్ను నీవు కాపాడుకో,**

**అస్మాన్ అపి, భవిష్యత్-ఆపదః, సంరక్ష = మమ్ములనుకూడ రాబోయే ఆపడ నుండి రక్షించు.**

**దుర్యోధన:** అంబ! సుఖం అస్థాత్వా కస్మాదేవం అమంగళవాక్యాని వదథః?

**అంబ! సుఖం, అ-స్థాత్వా, ఏవం, అమంగళ-వాక్యాని, కస్మాత్, వదథః = అమ్మా! హాయిగా ఉండక, ఇలా అమంగళపు మాటలు ఎందుకు మాట్లాడతారు?**

**న కాఽపి హాని ర్భరతాన్వయస్య.**
**కథం ద్విపక్షౌ సమరే మ్రియేతే?**
**మృతిర్భవేచ్చేద్గురుశాపవాక్యాత్,**
**కృతేపి సంధౌ కిము వారణీయా? 149**

**భరత-అన్వయస్య, కా,అపి, హానిః, న. = భరత వంశానికి ఏ కీడూ రాదు. సమరే, ద్వి-పక్షౌ, కథం,మ్రియేతే? = యుద్ధంలో రెండు పక్షాలూ ఎట్లా చస్తాయి? గురు-శాప-వాక్యాత్, మృతిః, భవేత్ చేత్, సంధౌ, కృతే,అపి, వారణీయా, కిం? = గురువు శాపంవలన చావు వచ్చేటట్లైతే, సంధి చేస్తే మాత్రం ఆగుతుందా ఏమిటి? పైన చెప్పినట్లు, *ఈ గురుశాపకథ జానపదభారతాల కల్పనమే.***

**ఛందస్సు : ఉపేంద్రవజ్ర . లక్షణం : జ త జ గ గ .**

యువాం నిర్హేతుకభియా పాణ్డవానాం శౌర్యమతీవాధికం
మత్వా శంకితహృదయావివ. శృణుతమ్.

**యువాం, నిర్హేతుక-భియా, = మీరిద్దరు, అకారణభయంతో, పాణ్డవానాం,శౌర్యం, అతీవ, అధికం, మత్వా, శంకిత-హృదయౌ,ఇవ.శృణుతం = పాణ్డవుల పరాక్రమాన్ని అతిగా ఊహించుకొని, జంకుతున్నట్లున్నారు. వినండి.**

ఏతావానహ మిత్యయుక్తమపి మే వక్తుం సభాయాం స్వయం,
సందేహం యువయో ర్నివారయితుమే వైతద్వచో వచ్మ్యహం,
ద్రోణం, శాంతనవం, కృపం, గురుసుతం, కర్ణం యథా మన్యసే
మాం మన్యస్వ తతోఽధికం భుజబలే శౌర్యేఽస్త్రశస్త్రేషు చ. 150

అహం, ఏతావాన్ ఇతి, స్వయం, సభాయాం, వక్తుం, మే, అయుక్తం, అపి = 'నేనింతటివాడను' అని నాకు నేనే సభలో చెప్పుకొనటం నాకు తగనిదైనా గాని-
యువయోః, సందేహం, నివారయితుం, ఏవ, అహం, ఏతత్, వచః, వచ్మి = మీ అనుమానం పోగొట్టటానికి మాత్రమే నేనీ మాటను చెపుతున్నాను.
భుజ-బలే,శౌర్యే,అస్త్ర-శస్త్రేషు,చ=బాహుబలంలో,శౌర్యంలో,అస్త్రశస్త్ర నైపుణ్యంలోనూ,
ద్రోణం, శాంతనవం, కృపం, గురు-సుతం, కర్ణం,యథా,మన్యసే= ద్రోణుడిని, భీష్ముడిని, కృపుడిని, అశ్వత్థామనూ, కర్ణుడిని, ఎలా అనుకొంటావో,
మాం, తతః, అధికం, మన్యస్వ = నన్ను అంతకంటె ఎక్కువ అని అనుకో.
*మూలభారతంలో ఐతే ఇక్కడ దుర్యోధనుడు తనకున్న జలస్తంభనాది విద్యలను కూడ చెప్పుకొంటాడు.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

యువాం తస్య బాలిశస్య సంజయస్య వచనాని శ్రుత్వా
తదారభ్య తేషాం దేవా అపి సహాయా భవిష్యంతీతి వదథః.
అసంగత మిదం. కామక్రోధాదీనాం గీర్వాణాః కదాపి న
భూమయః. తథా వర్తంతే చేత్, తేషాం దేవత్వస్యైవ నాశో
భవతి. తత్ , తే చ మానుషా ఏవ, వయం చ మానుషా ఏవ.
అస్మాకం పరాక్రమబలసహాయసంపత్తి స్తదీయాయా
విస్పష్టం భూయిష్ఠ మధికతరా. అస్మాకమేవ విజయః.
భవితవ్యమ్ మయా పూర్వమేవ నిశ్చితం. తదాకర్ణ్య

నిశ్చింతం తిష్ఠతమ్.

యువామ్, తస్య, బాలిశస్య, సంజయస్య, వచనాని, శ్రుత్వా,తత్-ఆరభ్య = మీరు, ఆ మూర్ఖుడు సంజయుడి మాటలు విని, అది మొదలుకొని,

తేషామ్, దేవాః అపి,సహాయాః, భవిష్యంతి, ఇతి, వదథః = వాళ్ళకు దేవతలు గూడ తోడౌతారని అంటున్నారు.

ఇదం, అ-సంగతం. గీర్వాణాః, కామ-క్రోధ-ఆదీనామ్, భూమయః, కదా, అపి, న = ఇది అసమంజసం. దేవతలు కామక్రోధాలకు నెలవులు ఎప్పుడూ కానేకారు.

తథా, వర్తంతే, చేత్, తేషామ్, దేవత్వస్య, ఏవ, నాశః, భవతి. = అట్లా ప్రవర్తిస్తే, వాళ్ళ దేవత్వానికే చేటు వస్తుంది.

తత్ , తే, చ, మానుషాః, ఏవ, వయం, చ, మానుషాః, ఏవ = కాబట్టి, పాండవులూ మానవులే, మేమూ మానవులమే.

అస్మాకమ్, పరాక్రమ-బల-సహాయ-సంపత్తిః = మా పరాక్రమం, సైన్యం, సహాయకులూ

తదీయాయాః,విస్పష్టం, భూయిష్ఠం, అధికతరా = వాళ్ళకున్నదానికంటె, స్పష్టంగా చాలా ఎక్కువ.

విజయః,అస్మాకం, ఏవ. = గెలుపు మాకే.

భవితవ్యమ్, మయా, పూర్వం, ఏవ, నిశ్చితమ్.= కాబోయేది నేనెప్పుడో నిర్ణయించేసాను.

తత్, ఆకర్ణ్య, నిశ్చింతమ్, తిష్ఠతమ్. అది విని, దిగులుపడకుండ ఉండండి.

పార్థాన్ నిహత్య సమరే సబలం సకృష్ణం,
స్వాస్థ్యం వ్రజామి నచిరేణ సహానుజాతైః
గోభూసువర్ణమణివాహనగేహదాన-
సంతోషితద్విజవరైః క్రతుభిర్యజిష్యే. 151

అచిరేణ,సమరే, స-కృష్ణం, స-బలం, పార్థాన్, నిహత్య = తొందరలోనే యుద్ధంలో కృష్ణుడితో సహా, సైన్యాలతో సహా, పాండవులను చంపి,

అనుజాతైః, సహ, స్వాస్థ్యం, వ్రజామి = నా తమ్ములతో కలిసి సుఖంగా ఉంటాను.

గో-భూ-సువర్ణ-మణి-వాహన-గేహ-దాన-సంతోషిత-ద్విజ-వర్గైః=ఆవులు,భూమి, బంగారం,రత్నాలు,వాహనాలు,ఇళ్ళు-వీటి దానాలతో బ్రాహ్మణులుసంతసించేటట్లు,

క్రతుభిః, యజిష్యే = ఎన్నో యజ్ఞాలు చేస్తాను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*ఇక్కడ స్వాస్థ్యం అనే మాటకు (స్వాస్థ్యం =) సుఖం అనీ, (స్వాస్స్యం -) స్వర్గంలో ఉండటం అనీ రెండర్థాలున్నాయి. ఇదే మాటమీద ఇదే శ్లేషను భట్టనారాయణుడు తన వేణీసంహారనాటకం ప్రస్తావనలో వాడి ఉన్నాడు . బహుశః దానినే ఈ కవులు అనుసరించి ఉంటారు . ఈ మాట వినగానే, స్వర్గానికి పోవటం అనే భావం స్ఫురించి, ధృతరాష్ట్రుడు, ఇదేమిటిరా అమంగళం అని, ఇట్లా అనుకొంటున్నాడు. తరువాత వాక్యం చూడండి. )*

**ధృతరాష్ట్రః** **(ఆత్మగతమ్)** ప్రతిహతమమంగళమ్. వాగ్దేవీ చ భావికాలానుసారిణీ వర్తతే నామ!

(ఆత్మగతమ్ = తనలో )

అ-మంగళం, ప్రతిహతం = కీడు నశించాలి!

వాక్-దేవీ, చ, భావి-కాల-అనుసారిణీ, వర్తతే, నామ!= వాగ్దేవతగూడ భవిష్యత్తును బట్టే పలుకుతుందేమో!

*( "ప్రతిహతమ్ అమంగళమ్" : ఈ మాట, ఈ అర్థం లో, ఈ "క్త" ప్రత్యయ ప్రయోగంతోటే, సంస్కృతనాటకాలలో చాలా సామాన్యంగా వాడుతుంటారు.* దానికి అక్షరార్థం "అశుభం దెబ్బకొట్టబడినది /నశించింది /ఆగిపోయింది." అని. ఏదైనా

*అవాచ్యపు మాటగానీ, అపశకునం గానీ తగిలినప్పుడు దానివల్ల రాబోయే కీడు ఆగాలని ఆశిస్తూ ఈ మాట అంటుంటారు. తుమ్మినప్పుడు గనక "చిరంజీవ" అన్నట్లన్న మాట!.*

*"శాంతమ్ పాపమ్" అనే సంస్కృత పదబంధాన్ని "పాపము శమించుగాక!" అని అనువదించినట్లే, మన తెలుగు కవులు సాధారణంగా ఈ పదబంధాన్ని, "అమంగళము ప్రతిహత మగును గాక!" అని అనువదిస్తూ ఉంటారు. భావం మాత్రం, " ఏ కీడూ/చెడూ రాకుండుగాక!" అనే.)*

**కర్ణ:** (హసిత్వా) గాంధారరాజనందిని!

**మునిజనజనకత్వాత్, నైజ భీరుస్వభావాత్,**
**సమరవిరమణా యోద్బోధయే న్నామ రాజా,**
**కథమివ భవతి త్వం, క్షత్రియస్యాత్మజాతా,**
**నృపకులవిపరీతం భాషసే పుత్రమేవమ్? 152**

**(హసిత్వా=నవ్వి.)**

**గాంధార-రాజ-నందిని!= ! గాంధారరాజతనయా!**

**ముని-జన-జనకత్వాత్, నైజ-భీరు-స్వభావాత్ = తన తండ్రి ముని ఐన కారణంగా, సహజంగానే భయపడే స్వభావం ఉండడంతో,**

**రాజా, సమర-విరమణాయ, ఉద్బోధయేత్, నామ! = రాజు ధృతరాష్ట్రుడు, యుద్ధం వద్దని చెపితే చెపుతాడు గాక!**

**భవతి! క్షత్రియస్య-ఆత్మజాతా, త్వం = అమ్మా! క్షత్రియుడి కూతురవైన నీవు, పుత్రం, నృప-కుల-విపరీతం, ఏవం, కథం, ఇవ, భాషసే? = కొడుకుకు , క్షత్రియ కులానికి తగని రీతిలో ఈ విధంగా, ఎలా చెప్పగలుగుతున్నావు?**

*వేదవ్యాసుడివలన అంబికకు పుట్టినవాడు ధృతరాష్ట్రుడు. అందుకే 'తండ్రి ముని*

*కాబట్టి ' అని ధృతరాష్ట్రుడినిగురించి కర్ణుడు అంటున్నాడు.*

*ఛందస్సు : మాలిని . లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.*

**ధృతరాష్ట్రః** **(ఆత్మగతమ్)** అనేన సూతజేన మైత్ర్యైవ మమ కులస్య హాని రీదృశీ.**(ప్రకాశం, సక్రోధమ్)**రే కురుకులకాంతార దవానలాభిధేయ, రాధేయ! అతో౽పి కింనామ కారయితుం ప్రవర్తసే!

**( ఆత్మగతం=తనలో)**

**అనేన, సూతజేన, మైత్రీ, ఏవ, మమ, కులస్య, ఈదృశీ, హానిః = ఈ సూతుడితో స్నేహమే నా కొంపకింతటి చేటు.**

**(ప్రకాశం, స-క్రోధం=పైకి, కోపంగా)**

**రే! రాధేయ!కురు-కుల-కాంతార-దవ-అనల-అభిధేయ! = ఒరేయ్! కర్ణా! మా కౌరవకులం అనే అడవికి దావాగ్నిగా చెప్పదగిన వాడా!**

**అతః,అపి,కిం,కారయితుం,ప్రవర్తసే?= ఇంకా ఏం చేయించాలని చూస్తున్నావురా!**

**త్వం హేతు ర్మత్సుతానా మకలుషమనసాం పాణ్డవానాం చ భేదే**
**మాయాద్యూతే చ కృష్ణావసనవినయనే పాణ్డవానాం ప్రవాసే,**
**దూతే కృష్ణేద్య సంధిం విఘటయసి నృపం వాదయన్ దుష్ప్రలాపాన్,**
**యద్యత్ కుర్యాః కురుష్వ,త్వయి ఖలు నిహితం భాగధేయం కురూణాం!153**

**అ-కలుష-మనసాం, మత్-సుతానాం, పాణ్డవానాం, చ, భేదే, త్వం, హేతుః= నిర్మల మనస్కులైన నా కొడుకులకూ పాండవులకూ వచ్చిన వైరం పట్ల నీవు కారణం.**

**మాయా-ద్యూతే చ, కృష్ణా-వసన-వినయనే, పాణ్డవానాం, ప్రవాసే = తప్పుడు జూదం పట్ల, ద్రౌపది చీరలు ఒలవటం పట్ల,పాండవుల ప్రవాసం పట్ల, నీవు కారణం.**

**అద్య, కృష్ణే, దూతే = ఇప్పుడు, కృష్ణుడు దూతగా వస్తే,**

**నృపం, దుః-ప్రలాపాన్, వాదయన్, సంధిం, విఘటయసి = రాజుచేత అడ్డదిడ్డంగా**

**మాట్లాడిస్తూ సంధిని చెడగొడుతున్నావు.**

**యత్, యత్, కుర్యాః, కురుష్వ. = ఏమేం చేస్తావో చేయి!**

**కురూణాం, భాగధేయం, త్వయి, నిహితం, ఖలు! = మా కౌరవుల బతుకు/భాగ్యం నీ చేతిలో బడ్డది గదరా!**

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

**గాంధారీ:** మహారాజ! అస్మత్తనయ మనుశాసితు మశక్తా వయం, కిం ప్రయోజన మన్యదూషణేన? యద్యపి, పాణ్డవమధ్యమం జేష్యామీతి కర్ణస్య ప్రతిక్షణ వీరాలాపా ఏవ దుర్యోధనస్య ఈదృశస్య సాహసస్య కారణమ్.

**మహారాజ! వయం,అస్మత్-తనయం, అనుశాసితుం, అశక్తాః.= మహారాజా! మనం మన వబిడ్డను అదుపు చేయజాలని వాళ్ళం.**

**అన్య-దూషణేన, ప్రయోజనం కిం?= బయటి వాళ్ళను తిడితే ఏం లాభం?**

**యది,అపి,పాణ్డవ-మధ్యమం, జేష్యామి,ఇతి, కర్ణస్య, ప్రతి-క్షణా-వీర-ఆలాపాః ఏవ= ఐనా గానీ, "నేను అర్జునుడిని గెలుస్తాను." అని ఎప్పుడూ కర్ణుడు కొట్టే డంబాలే, దుర్యోధనస్య, ఈదృశస్య, సాహసస్య, కారణం= = దుర్యోధనుడికి ఇంత తెగింపుకు కారణం.**

**వికర్ణ:** కురుకులేశ్వర! తవ తనయేన మైత్ర్యాః ఫలం రాధేయస్య సముచితమేవ బిరుదం ప్రాదదాః.

**కురు-కుల-ఈశ్వర!, తవ, తనయేన. మైత్ర్యాః, ఫలం = కౌరవరాజా! నీ కొడుకుతో స్నేహం చేసినందుకు ఫలితంగా**

**రాధేయస్య,సముచితం, బిరుదం ఏవ, ప్రాదదాః= కర్ణుడికి తగిన బిరుదే ఇచ్చావు!**

**అస్మత్కుటుంబమపి సర్వమపాలయస్త్వం**
**ప్రేమ్ణా త్వదీయ తనయై స్సమమేవ రాజన్!**

పృచ్ఛా మ్యయుక్త మపి తే వచనై ర్విరోద్ధుం,
యత్త్వయ్యజానతి కృతం వద త త్కదా కైః? 154

రాజన్! = రాజా!

అస్మత్-కుటుంబం, సర్వం, అపి = మా కుటుంబాన్ని అంతతిని కూడ,

త్వం, త్వదీయ-తనయైః, సమం, ఏవ, ప్రేమ్ణా, అపాలయః = నీవు నీ కొడుకులతో పాటే ప్రేమగా పెంచావు.

తే, వచనైః, విరోద్ధుమ్, అయుక్తం అపి, పృచ్ఛామి = నీ మాటలకు ఎదురు చెప్పటం బాగుండదు గాని, ఐనా అడుగుతున్నాను,

త్వయి, అజానతి, కైః, కదా, యత్, కృతం, తత్, వద = నీకు తెలియకుండ, ఎవరు ఎప్పుడు ఏం చేసారో అది చెప్పు.

*మూలభారతం ప్రకారం వికర్ణుడు నూరుగురు కౌరవులలో ఒకడు. కానీ, లోకంలో కర్ణుడి కొడుకని కథలు ఉన్నాయి. ఈ కవులు కూడా జనరంజకమైన జనశ్రుతిని ఆధారంగా చేసుకొని, వికర్ణుడి కర్ణుడి కొడుకుగానే చెప్పారు.*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యది పాణ్డవేషు తవ తావద్యథార్థ వాత్సల్య మేవాస్తి చేత్,

యది, తవ, పాణ్డవేషు, తావత్, యథార్థ-వాత్సల్యం, ఏవ, అస్తి, చేత్ = ఒకవేళ నీకు పాణ్డవులమీద అంతటి నిజమైన ప్రేమ ఉంటే,

కస్మా న్నిందసి నః పరా నధిప! తా నాహూయ పార్థా నితః,
సర్వం రాజ్యమపి ప్రదాతు మధునా కిం న స్వతంత్రో భవాన్?
కస్మా త్త్వాఘుణహస్తసర్వహననన్యాయావలంబీ, వద-
స్యుచ్చై రాత్మజనే ష్వమీషు సదసి శ్రుణ్వత్సు శుష్కప్రియాన్?155

పరాన్, నః, కస్మాత్, నిందసి ? = బయటివాళ్ళను మమ్ము నిందిస్తావెందుకు?

తాన్, పార్థాన్, ఇతః, ఆహూయ = ఆ పాండవులను ఇటు పిలిచి ,

సర్వం, రాజ్యం అపి, ప్రదాతుం, అధునా, భవాన్, స్వతంత్రః, న, కిం ? = మొత్తం రాజ్యం ఇవ్వడానికి సైతం నీవు ఇప్పుడు స్వతంత్రుడవు కాదా!

ప్రాఘుణ-హస్త-సర్ప-హనన-న్యాయ-అవలంబీ = అతిథిచేత పామును చంపించటం అన్న రీతిన పోతూ,

సదసి, అమీషు, ఆత్మ-జనేషు, శ్రుణ్వత్సు = కొలువులో మీ వాళ్ళందరు వింటూ ఉండగా,

ఉచ్చైః, శుష్క-ప్రియం, కస్మాత్, భాషసే = తెగ ఇచ్చకాలాడతావెందుకు?

*ఛందస్సు: శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

యద్యపి,

**పృథాత్మజానాం జితసర్వభూభుజాం**

**దృష్ట్వా శ్రియం, మత్సరమోహితాత్మభిః ,**

**సర్వా న్నికారాన్ తవ సూనుభిః కృతాన్**

**సూతాత్మజే పాతయితుం కి మర్హసి?** 156

(యది, అపి = ఐనా, )

జిత-సర్వ-భూ-భుజాం, పృథా-ఆత్మజానాం, శ్రియం, దృష్ట్వా= రాజులను అందరను గెలిచిన పాణ్డవుల సంపదను జూసి,

మత్సర-మోహిత-ఆత్మభిః, తవ, సూనుభిః, కృతాన్, నికారాన్, సర్వాన్ = కుళ్ళుతో ఒళ్ళు మరిచి, నీ కొడుకులు వాళ్ళకు చేసిన చెరుపులను అన్నిటిని,

సూత-ఆత్మజే, పాతయితుం, అర్హసి,కిం?=కర్ణుడి మీద పడవేయటం నీకు తగునా?

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం వంశస్థం - జ త జ ర . , మిగిలిన పాదాలు ఇంద్రవంశం - త త జ ర .*

**దుర్యోధన:** కుమార! వికర్ణ! వార్ధక్య నష్టమతిప్రాభవస్యాస్య మహారాజస్య వచసాం ఖిద్యసే! **(ధృతరాష్ట్రమ్ ప్రతి)** తాత! మమ బహిః

ప్రాణస్య కర్ణస్య దూషణ మన్యం సాక్షా న్మమ దూషణ మన్యం
కిం? యది పునరప్యేకదా ఏతాదృశాని దుశ్శ్రవాణి వచాంసి
వక్ష్యసి చేత్,

**కుమార! వికర్ణ! = అబ్బాయీ, వికర్ణా!**

**వార్ధక్య-నష్ట-మతి-ప్రాభవస్య,అస్య,మహా-రాజస్య,వచసాం,ఖిద్యసే!=ముసలితనంతో మతిచెడ్డ ఈ మహారాజు మాటలకు బాధపడతావా!**

**(ధృతరాష్ట్రం ప్రతి=ధృతరాష్ట్రుడిని ఉద్దేశించి)**

**తాత! = తండ్రీ!**

**మమ, బహిః-ప్రాణస్య,కర్ణస్య,దూషణం,అన్యం,మమ,దూషణం,అన్యం,కిం?= నాకు బహిఃప్రాణమైన కర్ణుడిని తిట్టటం ఒకటీ, నన్ను తిట్టటం మరొకటా?**

**యది, పునః అపి, ఏకదా, ఏతాదృశాని, దుః-శ్రవాణి, వచాంసి, వక్ష్యసి,చేత్ =మళ్ళీ ఒకసారి ఇలాంటి వినరాని మాటలు గనుక మాట్లాడావో –**

***బహిఃప్రాణం అంటే తన శరీరానికి బయట ఉన్న ప్రాణం అని అర్థం. ప్రాణంతో సమానంగా ప్రేమించే వ్యక్తి విషయంలో ఈ మాట వాడతారు.***

**అంబికావంశ శాఖాయా-**
**స్త్వమేవైకో భవిష్యసి,**
**వ్రజిష్యంతి భువం పార్థాః ,**
**పూర్యతే తే మనోరథః** 157

**(అంబికా-వంశ-శాఖాయాః, త్వం, ఏకః, ఏవ,భవిష్యసి = అంబిక సంతానానికీ, వాళ్ళ సంతానానికీ అంతటికీ నీవు ఒక్కడవే మిగులుతావు.**

**పార్థాః, భువం, వ్రజిష్యంతి. తే, మనోరథః, పూర్యతే = పాణ్డవులు రాజ్యమూ చిక్కించుకుంటారు, నీ కోరికా తీరుతుంది.**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**కర్ణ:** (కర్ణౌ పిధాయ) శాంతం పాపమ్! సఖే! అస్య మహారాజస్య వచనేభ్యో మమ మనో దుష్యతీతి కిం, ఏవంవిధాని అశ్లీలాని భాషసే? చిరకాలదృఢమైత్ర్యాపి కర్ణస్య హృదయం వేత్తుం న శక్తః ఖలు!

**(కర్ణౌ, పిధాయ = చెవులు మూసుకొని)**

**పాపమ్, శాంతమ్. సఖే! = కీడు తొలగిపోవాలి! మిత్రమా!**

**అస్య, మహా-రాజస్య, వచనేభ్యః, మమ, మనః, దుష్యతి, ఇతి, కిం = ఈ మహారాజు మాటలకు నా మనస్సు చెదురుతుంది- అనా,**

**ఏవం-విధాని, అశ్లీలాని, భాషసే! = ఇట్లాటి అమంగళాలు మాట్లాడుతూ ఉన్నావు!**

**చిర-కాల-దృఢ-మైత్ర్యా, అపి, కర్ణస్య, హృదయం, వేత్తుమ్, శక్తః, న, ఖలు! = చాల కాలం గాఢస్నేహం చేసి గూడా కర్ణుడి మనసు తెలుసుకోలేకపోయావు గదా!**

**ఏకీభూతైః సలిలనిధిభిః సప్తభి ర్ఘూర్ణితై ర్వా,**
**మేరౌ దీర్ణే, నభసి వినతే, భూతలేవావనమ్రే,**
**యోద్ధుం తిష్ఠత్యపి పురహరే, పాణ్డవానాం వినాశో**
**యావత్కర్ణః శ్వసితి సధను ర్నిశ్చితస్తావదేవ! 158**

**సప్తభిః, సలిలనిధిభిః, ఘూర్ణితైః, ఏకీభూతే, వా = ఏడు సముద్రాలూ అల్లకల్లోలమై తెరలి ఒక్కటైనా గానీ,**

**మేరౌ,దీర్ణే, నభసి , వినతే వా, భూతలే , అవనమ్రే వా = మేరు పర్వతం నెరియలైనా గానీ, ఆకాశం వంగినా గానీ, భూమి కుంగినా గానీ,**

**పుర-హరే, యోద్ధుం, తిష్ఠతి అపి= శివుడే యుద్ధానికి వచ్చి నిలిచినా గానీ,**

**యావత్, కర్ణః, సధనుః, శ్వసితి, తావత్, పాణ్డవానాం, వినాశః, నిశ్చితః,ఏవ= ఎంత వరకు కర్ణుడు బతికి విల్లుపట్టి ఉంటాడో, అంతవరకూ, పాండవుల చావు తప్పదు గాక తప్పదు.**

*(మన పురాణాల ప్రకారం మేరువు అనేది దేవతల పర్వతం. అది స్వర్ణమయం. అదే భూమికి ఆధారం. అది ఎప్పటికీ చలించదు. దానిచుట్టూనే సూర్యచంద్రులు భ్రమిస్తూ ఉంటారు.)*

ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తర్వాత యతులు.

ధృతరాష్ట్రః (నిశ్వస్య, జనాంతికమ్) దేవి!

కౌంతేయదత్తకబళేన భరస్వ దేహం
వార్ధక్య ఇత్యలిఖదేవ విధి ర్ముఖే మే
హస్తావలంబమపి దాతు మశక్తపిత్రోః,
ఏకం చ శేషయతి నైష సుతం దురాత్మా 159
(మూర్ఛితః )

(నిః-శ్వస్య, జనాంతికం = నిట్టూర్చి, గాంధారికే వినబడేటట్లు )

దేవి! = గాంధారీ!

వార్ధక్యే, కౌంతేయ-దత్త--కబళేన, దేహం, భరస్వ.ఇతి = ముసలితనంలో, కుంతి కొడుకులు పడవేసిన ముద్దతో మేను నిలుపుకో - అని,

విధిః, మే, ముఖే, అలిఖత్ ఏవ = బ్రహ్మ నా ముఖాన వ్రాయనే వ్రాసాడు.

అశక్త-పిత్రోః, హస్త-అవలంబం, దాతుం అపి = ఉడిగిపోయిన తల్లిదండ్రులకు చేయూత ఇవ్వటానికైనా,

ఏకం, సుతం చ, ఏషః, దురాత్మా, శేషయతి, న = ఒక్క కొడుకును సైతం, ఈ దుర్మార్గుడు మిగులనీయడు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

(మూర్ఛితః= స్పృహ తప్పి పడిపోతాడు.)

గాంధారీ: (వసనాంచలేన వీజయంతీ) వత్స! దుర్యోధన! శతవృద్ధయో

రావయోః కింనామ కామ్యమ్? సర్వో ఉప్యస్మదుపదేశ స్తవ

క్షేమాయైవ నను! యుష్మాకమభ్యుదయా నవలంబ్య కానిచి

ద్దినాని జీవితు మిచ్ఛంతౌ పితరా వధునైవ గతాసూ కురుథ?

**(మోహముపగతా)**

**(వసన-అంచలేన, వీజయంతీ = చీర కొంగుతో విసురుతూ )**

**వత్స!దుర్యోధన! = నాయనా , దుర్యోధనా!**

**శత-వృద్ధయోః, ఆవయోః, కామ్యం, కిం,నామ,కావ్యం?= నూరేళ్ళు నిండిన ముసలి వాళ్ళకు మాకేం కావాలి!**

**అస్మత్-ఉపదేశః, సర్వః, తవ, క్షేమాయ, ఏవ, నను! = మేం చెప్పేదంతా మీ మేలుకే గాదా!**

**యుష్మాకం, అభ్యుదయాన్, అవలంబ్య= మీ అభివృద్ధిని ఆదరువుగా చేసుకొని కాని, చిత్, దినాని, జీవితుం, ఇచ్ఛంతౌ, పితరౌ = కొన్ని నాళ్ళు బ్రదుకగోరే తల్లిదండ్రులను**

**అధునా, ఏవ, గతాసూన్, కురుథ? = ఇప్పుడే చంపివేస్తున్నారా!**

**(మోహం, ఉపగతా=మూర్ఛిల్లుతుంది.)**

**విదురః** సుయోధన! త్వం న శ్రోష్యసీతి జ్ఞాత్వాపి, ఉపదేశ వ్యాజేన ,

మమ అంతస్తాపం చ కించి దుపశమయామి.

**సుయోధన! త్వం, న శ్రోష్యసి ఇతి, జ్ఞాత్వా, అపి = దుర్యోధనా! నీవు వినవని తెలిసి కూడ,**

**ఉపదేశ-వ్యాజేన, మమ, అంతః-తాపం, చ, కిం, చిత్, ఉపశమయామి = ఏదో చెప్పానన్న వంకతో నా మనసులోని బాధ గూడ కొంత తగ్గించుకొంటాను.**

మాతుః పితుశ్చ సుతరాం నతు సమ్మతం యత్
తత్కర్తు మిచ్ఛసి వయోభవగర్వమౌఢ్యాత్.
శ్రోతుం కిమర్హసి వచః కలుషం ఖలానా?
జానాసి నో హితమహో! గురుభిస్తవోక్తమ్. 160

వయః-భవ-గర్వ-మౌఢ్యాత్ = నీ వయసు తెచ్చిన గర్వంతో వచ్చిన అజ్ఞానంవలన, మాతుః, పితుః, చ, సుతరాం, న, సమ్మతం, యత్, తత్, కర్తుం, ఇచ్ఛసి = తల్లికీ తండ్రికీ ఏమాత్రం ఇష్టంలేని పని చేయాలనుకొంటున్నావు.

ఖలానాం, కలుషం, వచః, శ్రోతుం, అర్హసి, కిం ? = దుర్మార్గుల పాపపు మాట నీవు వినవచ్చా?

అహో! తవ, గురుభిః, ఉక్తం, హితం, న, జానాసి! = అయ్యో! నీకు పెద్దవాళ్ళు చెప్పే మంచి మాటలుగూడ తెలుసుకోలేక పోతున్నావే!

*ఛందస్సు: వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ.*

గురూక్తిపాలనమాస్తాం. సభాయాం కార్యాకార్యవిచారణే
క్రియమాణే, బహూనాం యత్ సమ్మతం తత్ కరణీయ మితి
శుక్రాచార్యోక్తనీతి మపి పాలయ.

గురు-ఉక్తి-పాలనం, ఆస్తాం = పెద్దవాళ్ళ మాటలు పాటించటం అలా ఉండనీ.

కార్య-అకార్య-విచారణే, సభాయాం,క్రియమాణే, = ఏది చేయవచ్చో ఏది చేయ గూడదో అనే చర్చ సభలో నడుస్తున్నప్పుడు

బహూనాం, యత్,సమ్మతం, తత్, కరణీయం = = ఎక్కువమందికి ఏది నచ్చితే అది చెయ్యాలి,

ఇతి, శుక్ర-ఆచార్య-ఉక్త-నీతిం, అపి, పాలయ = అని, శుక్రుడు చెప్పిన నీతినైనా పాటించు.

*శుక్రుడు రాక్షసులకు గురువు. భృగువంశంవాడు. దేవతల గురువైన బృహస్పతికి*

*ప్రత్యర్థి. రాజనీతిలో దిట్ట. ఇతని పేరిటనే శుక్రనీతి అనే ఒక రాజనీతిశాస్త్ర గ్రంథం ఉంది.*

**తవ ఖలు జనా స్సర్వే కృష్ణాదృతే సదసిస్థితాః**
**భువనవిదితం తేషాం  వృత్తం, తవాపి చ వర్తనమ్,**
**ఇహ బహుజనాః, యుక్తాయుక్తమ్ విచార్య వదంతి యత్,**
**విదధతి చ యత్ సర్వేషాం వః సుఖాయ,కురుష్వ తత్. 161**

**కృష్ణాత్  ఋతే, సదసి, స్థితాః, సర్వే, తవ, జనాః, ఖలు ! = కృష్ణుడు తప్ప , సభలో ఉన్నవాళ్ళంతా నీ వాళ్ళేగా!**

**తేషాం, వృత్తం, తవ, వర్తనం , అపి, చ, వర్తనం, భువన-విదితం = పాణ్డవుల నడవడీ, నీ నడవడీ గూడా లోకమంతా తెలిసిందే.**

**ఇహ,యుక్త-అయుక్తం,విచార్య,బహు-జనాః, యత్,వదంతి, యత్,విదధతి, చ = ఈసభలో మంచీ చెడూ చర్చించి, ఎక్కువమంది ఏం చెపుతారో, ఏం నిర్ణయిస్తారో, సర్వేషాం, వః, సుఖాయ, తత్, కురుష్వ =  మీ అందరికీ మేలయ్యేటట్లు అది చేయి.**

***ఛందస్సు: హరిణి.  లక్షణం:  న స మ ర స ల గ .  6, 4 ల తర్వాత యతులు.***

తస్మాత్ సర్వేషాం శుభం భవతి.  అపరముప్యుపాయం శృణు,
యేన, తవ మనోరథసిద్ధి ర్భవతి సంఘువినాశ శ్చ వార్యతే.
ఇదం తత్. పూర్వం ద్వయోః పక్షయోః కలహే ప్రవృత్తే, ఏకస్మా
త్పక్షా దేకం వీరం నిరూప్య, తయో స్తులారణం ఘటయిత్వా,
తజ్జయాపజయావధికృత్య ఉభయోః పక్షయోరపి
జయాపజయౌ నిర్ణయంతి స్మ. తథైవ  వయం చ కుర్మః.

**తస్మాత్, సర్వేషామ్, శుభం, భవతి = దానివల్ల, అందరికీ  మంచి జరుగుతుంది.**
**అపరం, ఉపాయం అపి, శ్రుణు = ఇంకొక ఉపాయాన్ని కూడ విను.**

యేన, తవ, మనోరథ-సిద్ధిః, భవతి, సంఘు-వినాశః,చ,వార్యతే,తత్,ఇదం = దానితో నీ కోరికా నెరవేరుతుంది, ప్రజల చావూ తప్పుతుంది. అది ఇదీ.

పూర్వం, ద్వయోః, పక్షయోః, కలహే, ప్రవృత్తే = ఒకప్పుడు, ఏ రెండు పక్షాలకైనా పోట్లాట సంభవిస్తే,

ఏకస్మాత్,పక్షాత్,ఏకం,వీరం, నిరూప్య, తయోః,తులా-రణం,ఘటయిత్వా= ఒక్కొక్క పక్షంనుండి ఒక్కొక్క వీరుడిని ఎన్నుకొని, వాళ్ళకు ద్వంద్వయుద్ధం ఏర్పాటు చేసి,

తత్-జయ-అపజయౌ, అధికృత్య = అందులో గెలుపోటములను బట్టి,

ఉభయోః, పక్షయోః, జయ-అపజయౌ అపి, నిర్ణయంతి స్మ= ఆ రెండు పక్షాల గెలుపూ ఓటమీ తేల్చుతారు.

వయం, చ, తథా, ఏవ, కుర్మః = మనం కూడా అలానే చేద్దాం.

బీభత్సుం యుధి జేష్యతీతి నను తే కర్ణే మహాన్ ప్రత్యయః !
తస్మా దద్య తయోర్ద్వయో ర్వయమపి ద్వంద్వం విధాయాహవమ్,
తస్మిన్నేవ జితస్య పక్ష మనయో ర్మన్యామహే చే జ్జితం,
సంగ్రామ స్తు నివార్యతే, భవతి తద్రాష్ట్రస్య భద్రం మహత్. 162

బీభత్సుమ్,యుధి, జేష్యతి,ఇతి, నను, తే, కర్ణే, మహాన్, ప్రత్యయః! = అర్జునుడిని యుద్ధంలో గెలుస్తాడని గదూ, నీకు కర్ణునిమీద గొప్ప నమ్మకం !

తస్మాత్, అద్య,వయమ్,అపి,తయోః,ద్వయోః,ద్వంద్వం,ఆహవం,విధాయ= కాబట్టి, ఇప్పుడు మనం కూడ వాళ్ళిద్దరికి సరిపోరు పెట్టించి,

తస్మిన్, ఏవ, అనయోః, జితస్య, పక్షం, జితం, మన్యామహే, చేత్ = దానిలోనే, వీళ్ళిద్దరిలో ఓడిపోయిన వాడి పక్షం ఓడిపోయినట్లు మనం ఎంచుకొంటే గనుక,

సంగ్రామః, తు, నివార్యతే = యుద్ధం అనేది మాత్రం ఆగిపోతుంది,

తత్, రాష్ట్రస్య, మహత్, భద్రం, భవతి = అది దేశానికి ఎంతో మేలు ఔతుంది.

*ఛందస్సు: శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

భీష్మః సుయోధన! శ్రోతు కుశల శ్చేత్, విదురస్య వచనాన్యేతాని శ్రేష్ఠాని. తత్రాపి, తులారణాభిప్రాయస్తు పరం సముచితః .

కథం చేత్-

**కర్ణస్య వాంఛా యుధి జేతు మర్జునమ్,**
**తేనైవ తం జేతు మపీప్సితమ్ తవ.**
**ద్వయోః ఫలమ్ దాస్యతి వామ్ తులారణో**
**నృపాశ్చ జీవంతి సదారదారకాః** 163

**(సుయోధన! = దుర్యోధనా!**
**శ్రోతుమ్, కుశలః, చేత్, ఏతాని, విదురస్య, వచనాని, శ్రేష్ఠాని. = నీవు వినటం నేర్చినవాడవైతే గనక, ఈ విదురుడి మాటలు ఉత్తమమైనవి.**
**తత్ర, అపి, తులా-రణ-అభిప్రాయః, తు, పరం, సముచితః. కథం, చేత్ = అందులోనూ. సరిపోరు మాట మరీ బాగుంది. ఎలాగంటే,**

**యుధి, అర్జునం, జేతుం, కర్ణస్య, వాంఛా. = యుద్ధం లో అర్జునుడిని గెలువటం అనేది కర్ణుడి కోరిక.**
**తేన, ఏవ, తం, జేతుం, తవ, ఈప్సితం, అపి = ఆ కర్ణుడితోటే ఆ అర్జునుడిని గెలవాలని నీ కోరిక గూడ.**
**తులా-రణః,వాం,ద్వయోః,ఫలం,దాస్యతి=సరిపోరు,మీ ఇద్దరికీ ఫలితాన్ని ఇస్తుంది.**
**నృపాః, చ, స-దార-దారకాః, జీవంతి = రాజులుగూడా పెళ్ళాం పిల్లలతో కలిసి బతుకుతారు.**
***ఛందస్సు: ఉపజాతి. 1, 2 పాదాలు ఇంద్రవంశం—త త జ ర. 3, 4 పాదాలు వంశస్థం – జ త జ ర .***

తదాస్తామ్,

**కదా జాతాః కదా వృద్ధాః**
**యుద్ధేషు గతయౌవనాః !**
**కస్మాన్ను యుద్ధ మస్మాకం**
**జరతాం దైవసేవినామ్?** 164

**తత్, ఆస్తాం = అది అలా ఉండనీ.**

**కదా, జాతాః,కదా, వృద్ధాః, యుద్ధేషు,గత-యౌవనాః = ఎప్పుడు పుట్టాం! ఎప్పుడు పెరిగాం! యుద్ధాల్లో మా వయసంతా ఐపోయింది.**

**దైవ-సేవినాం, జరతాం, అస్మాకం, యుద్ధం, కస్మాత్, ను! = దేవుణ్ణి కొలుచుకొంటూ ఉండే ముసలివాళ్ళకు మాకు యుద్ధమెందుకు?**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**దుర్యోధన:** పితామహా! యది త్వం న జరఠోపి, కిం వయం త్వాం యుద్ధే సహాయ ఇత్యగణయామ ? తులారణే మధ్యమపాణ్డవ స్యైకస్య హననాత్ కిం నః ప్రయోజనమ్? కిమధునా నామ సర్వ రాజ్యం న హస్తగత మస్మాకమ్?

**పితామహా! యది, త్వం, న, జరఠః అపి = తాతా! నీవు ముసలివాడవు కాకపోతే నైనా మాత్రం**

**త్వాం, యుద్ధే, సహాయః, ఇతి, వయం, అగణయామ, కిం? = నిన్ను యుద్ధంలో సాయపడేవాడని మేము అనుకొన్నామా ఏంటి?**

**తులా-రణే, మధ్యమ-పాణ్డవస్య, ఏకస్య, హననాత్, నః, కిం, ప్రయోజనం? = సరి పోరులో అర్జునుడిని ఒక్కడిని చంపినంత మాత్రాన మాకు ఏమిటి లాభం?**

**అధునా, నామ, సర్వం, రాజ్యం, అస్మాకం, హస్త-గతం, న, కిం? = ఇప్పుడు మాత్రం, రాజ్యమంతా మా కైవసంలో లేదా!**

చత్వారో నిహతేర్జునేపి "చతురో గ్రామాన్ ప్రయచ్ఛే" తి కిం
యాచిష్యంతి న? 'దీయతా'మితి తదా యూయం న కిం వక్ష్యథ?
రాజ్య ద్యూతజిత చ సంప్రతి పునర్హర్తు యతంతే న కిం ?
కస్మాదేవ మహార్దికాని వచనాన్యాభాషసే సంసది? 165

అర్జునే, నిహతే అపి, చత్వారః = అర్జునుడు చస్తే మాత్రం, మిగిలిన నలుగురూ,
చతురః, గ్రామాన్, ప్రయచ్ఛ, ఇతి, యాచిష్యంతి, కిం, న?= "నాలుగూళ్ళివ్వు." అని
అడగరా?

దీయతాం, ఇతి, తదా, యూయం, వక్ష్యథ, కిం,న?= "ఇవ్వాలి" అని అప్పుడు
మీరంతా చెప్పరా?

ద్యూత-జితం చ, రాజ్యం = జూదంలో మేం గెలుచుకొన్న రాజ్యాన్ని
సంప్రతి, పునః హర్తుమ్, యతంతే, కిం, న? = ఇప్పుడు మళ్ళీ గుంజుకోవాలని
చూడటం లేదా వాళ్ళు?

కస్మాత్, సదసి, ఏవం, అ-హార్దికాని, వచనాని, ఆభాషసే ? = ఎందుకు కొలువులో
ఇలా ఇచ్చకాలు మాట్లాడతావు?

*ఛందస్సు: శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

అపిచ,
నైకోర్జునో నః కృతవిప్రకారః
పంచాహితాస్తే మమ బాల్యతో ఉపి,
పంచ మ్రియంతాం యది చేన్మ్రియంతాం,
భవంతు చేత్ పంచ భవంతు జీవైః 166

అపి చ = ఇంకను,

అర్జునః, ఏకః, కృత-విప్రకారః, న = అర్జునుడొక్కడే మాకు కీడు చేసినవాడు కాడు.

**బాల్యతః అపి, మమ, తే, పంచ, అహితాః = చిన్నప్పటినుండి నాకు వాళ్ళు ఐదుగురూ శత్రువులే.**

**యది, మ్రియంతాం, చేత్, పంచ, మ్రియంతామ్ = చస్తే, ఐదుగురూ చావాలి.**

**భవంతు, చేత్, పంచ, జీవైః, భవంతు = ఉంటే ఐదుగురూ ప్రాణాలతో ఉండాలి.**

***ఛందస్సు: ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ. 4 వ పాదం ఉపేంద్రవజ్ర- జ త జ గ గ.***

**ద్రోణ:** **(హసిత్వా)** సుయోధన! కియాన్ బాలస్త్వం! కర్ణః
ఫల్గునం తులారణే అజయ దిత్యేవ మన్యసే! కిం నామ
జానాసి ఫల్గునస్య శౌర్యమ్?

**(హసిత్వా=నవ్వి )**

**సుయోధన! త్వం, కియాస్, బాలః! = దుర్యోధన! నీవు ఎంత వెర్రివాడవు!**

**కర్ణః, తులా-రణే, ఫల్గునం, అజయత్, ఇతి, ఏవ, మన్యసే! == కర్ణుడు సరిపోరులో అర్జునుడిని గెలిచాడనే అనుకుంటున్నావే!**

**ఫల్గునస్య,శౌర్యం, కిం,నామ, జానాసి?= అర్జునుడి పరాక్రమం ఏం తెలుసు నీకు?**

**అలభత జితాద్యుద్ధే శంభో స్స పాశుపతం మహత్,**
**దివి సురరిపూన్ జిత్వా జిష్ణో రుపావిశదాసనే,**
**అకురుత నృపాన్ సర్వాన్ జిత్వా ఉగ్రజం నృపసూయినమ్,**
**న ఖలు విజయం జేతా కర్ణో వృథైవ తవాశయః** 167

**శంభోః, యుద్ధే, జితాత్, మహత్, పాశుపతం, అలభత = శివుణ్ణి యుద్ధంలో గెలిచి ఆయననుండి గొప్ప పాశుపతాన్ని సాధించాడు.**

**సుర-రిపూన్, జిత్వా, దివి, జిష్ణోః, ఆసనే, ఉపావిశత్ = రాక్షసులను గెలిచి, స్వర్గంలో ఇంద్రుడి పీఠంమీద కూర్చున్నాడు.**

**నృపాన్, సర్వాన్, జిత్వా, అగ్రజం, నృపసూయినం, అకురుత = రాజులనందరినీ**

గెలిచి, తన అన్న చేత రాజసూయం చేయించాడు.

కర్ణః, విజయం, న, జేతా, ఖలు! తవ, ఆశయః, వృథా, ఏవ = కర్ణుడు అర్జునుణ్ణి గెలవనే లేడు సుమా! నీ ఆశ వట్టిదే!

*మూలనాటకంలో ఇక్కడ అశ్వమేధం చేయించినట్లు వ్రాసారు. కాని అశ్వమేధం జరిగింది ఎప్పుడు? యుద్ధం ముగిసి, ధర్మరాజుకు రాజ్యాభిషేకం జరిగిన తర్వాత కదా! యుద్ధంకంటె ముందు ధర్మరాజు చేసినదీ, ఆ పై కథకంతటికీ కారణమైనదీ రాజసూయయాగమే. కాబట్టి, అనువాదంలో ఈ స్వల్పమైన మార్పును చేసాను.*

*ఛందస్సు: హరిణి. లక్షణం: న స మ ర స ల గ . 6,4 ల తర్వాత యతులు.*

తేనైకేన వయం సర్వే
మత్స్యగోగ్రహణే పురా,
కాం గతిం ప్రాపితా రాజన్!
కింను తద్విస్మృతం త్వయా? 168

రాజన్! పురా, మత్స్య-గో-గ్రహణే = రాజా! మునుపు విరాటుడి ఆవులను పట్టుకొన్నప్పుడు,

తేన, ఏకేన, వయం, సర్వే, కాం, గతిం,ప్రాపితాః? = వాడి ఒక్కడిచేత మనమంతా ఏ గతి పట్టాం?

తత్, త్వయా, విస్మృతం, కింను? = అది నీవు మరచిపోయావా ఏమిటి?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*విరాటనగరానికి ఉత్తరదిశలో విరాటుడి ఆవులను కౌరవులు పట్టుకొన్నప్పుడు, అర్జునుడొక్కడే యుద్ధానికి వచ్చి, భీష్ముడిని, ద్రోణుడిని, కృపుడిని, అశ్వత్థామనూ, కర్ణుడిని, దుర్యోధనుడిని - అందరను ఓడించి ఆవులను మళ్ళించుకొని పోయాడు. ఆ యుద్ధాన్నే ఇక్కడ ద్రోణుడు ప్రస్తావించేది.*

**దుర్యోధన:** ఆచార్య! సర్వజ్ఞో భవానప్యేవం భాషతే చేత్ కిమితి విజ్ఞాపయామి?

**ఆచార్య! సర్వజ్ఞః, భవాన్, అపి, ఏవం, భాషతే, చేత్, కిం, ఇతి, విజ్ఞాపయామి? = గురువుగారూ! అన్నీ తెలిసిన మీరే ఇలా అంటే ఇంకేమని విన్నవించేది?**

**ఏవం భవాన్ వదతి పాణ్డవపక్షపాతాత్,**
**కిం ఫల్గున స్తు భవతో ఽప్యధిక? స్తదాస్తామ్;**
**కస్మా దతీతసమరస్య కథా ఽధునా నః ?**
**ఈదృఙ్మతే భవతి , హంత! కిమాచరామి! 169**

**భవాన్, పాణ్డవ-పక్షపాతాత్, ఏవం , వదతి = మీరు పాండవుల మీది అభిమానంతో ఇట్లా అంటున్నారు.**

**ఫల్గునః తు, భవతః అపి, అధికః కిం? = అర్జునుడు మాత్రం మీకంటే గొప్పవాడా! తత్, ఆస్తామ్ = అది అలా ఉండనీ.**

**అతీత-సమరస్య, కథా, నః, అధునా,కస్మాత్? = గడచిపోయిన యుద్ధం విషయం మన కిప్పుడెందుకు?**

**హంత! భవతి, ఈదృక్-మతే,కిం, ఆచరామి? = ఆహా! మీరు ఈ అభిప్రాయంతో ఉంటే నేనేం చేసేది?**

*( ఈ శ్లోకానికి మూలమైన "పాండవపక్షపాతము భవన్మతమున్.... " అనే పద్యాన్ని శ్రీకృష్ణావతారం అనే చలచిత్రంలో వాడుకొన్నారు. దీనిలోని ఎన్నో మంచి పద్యాలను వాడుకొన్నట్లే ఈ పద్యాన్ని వాడుకోవచ్చు సరే కాని, "ఆఖండల నందనుండు తమకంటె...." అన్నచోట, 'ఆఖండలనందనుండు ' అనే మాటకు దుర్యోధనపాత్రధారిచేత చేయించిన ఆంగికాభినయంమాత్రం రసికుల నోట 'అయ్యో!' అనిపించకపోదు. చూస్తేకాని ఆ సొంపు మీకు తెలియదు!*

*ఛందస్సు: వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

'పాణ్డవై సంధేహీ'తి బోధనాత్, 'సర్వం తేభ్యో దత్వా వనాని
గచ్ఛతే' త్యస్మాన్ వక్తుమేవ భవాదృశానాం యుక్తమ్. యది
అనుల్లంఘనీయాయా భవతః ఆజ్ఞాయాః సంధి మేవ కుర్వే
నామ!

పాణ్డవైః, సంధేహి, ఇతి, బోధనాత్, = పాణ్డవులతో సంధి చేసుకొమ్మని చెప్పటం కంటే,

సర్వం, తేభ్యః, దత్వా, వనాని, గచ్ఛత, ఇతి = 'మొత్తం వాళ్ళకు ఇచ్చి, అడవులకు పొండి.' అని

అస్మాన్, వక్తుమ్, ఏవ, భవాదృశానాం, యుక్తమ్ = మాకు చెప్పటమే మీలాటి వాళ్ళకు బాగుంటుంది.

న-ఉల్లంఘనీయాయాః, భవతః, ఆజ్ఞాయాః, సంధిం, కుర్వే నామ! = మీరగూడని మీ ఆజ్ఞ చొప్పున సంధి చేసుకొంటానే అనుకోండి!

ఉభౌ స్వతంత్రౌ కథమేకమేవ
దేశం నృపౌ పాలయతస్సుఖేన?
యోజ్యౌ తరూ కిం తరుణేతరౌ ద్వౌ?
కిమేకకోశేఽసియుగో నిధేయః? 170

స్వతంత్రౌ, ఉభౌ, నృపౌ, ఏకం, ఏవ, దేశం, కథం, సుఖేన, పాలయతః? = స్వతంత్రులైన ఇద్దరు రాజులు, ఒకేదేశాన్ని ఇబ్బంది లేకుండా ఎట్లా ఏలుతారు?

ద్వౌ, తరుణ-ఇతరౌ, తరూ, యోజ్యౌ, కిం? = రెండు ముదిరిన చెట్లు అంటు కట్టదగినవేనా?

ఏక-కోశే, అసి-యుగః, నిధేయః, కిం? = ఒక్క ఒరలో కత్తుల జంట పెట్టవచ్చా?

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర- జ త జ గ గ , 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

**ద్రోణ** సుయోధన! న వయం యుష్మాసు చ పాణ్డవేషు చ
భిన్నాభిప్రాయాః. విజ్ఞాతభీమార్జున విక్రమా ఏవం వదామః.

**సుయోధన! = దుర్యోధన!**

**వయం, యుష్మాసు చ, పాణ్డవేషు, చ, భిన్న-అభిప్రాయాః, న.= మేము మీ పట్ల, పాణ్డవులపట్ల, వేరు వేరు ఉద్దేశాలతో లేము.**

**విజ్ఞాత-భీమ-అర్జున-విక్రమాః, ఏవం, వదామః = భీమార్జునల పరాక్రమం తెలుసు గాబట్టి ఇట్లా చెపుతున్నాము.**

**స్థవిరా న వయం జిజీవిషార్తా**
**సమరేణాలమితి ప్రబోధయామః.**
**సుచిరాదనుభూతసర్వభోగా-**
**స్తవ సౌఖ్యాయ వదామ ఏవ రాజన్ !** 171

**రాజన్! స్థవిరాః, వయం = రాజా! ముసలి వాళ్ళమైన మేము,**

**జిజీవిషా-ఆర్తా, సమరేణ, అలం, ఇతి, ప్రబోధయామః, న = బ్రదుకాలి అనే కోరికవలన తపనతో యుద్ధం వద్దని చెప్పటం లేదు.**

**సుచిరాత్, అనుభూత-సర్వ-భోగాః = ఎంతోకాలంపాటు అన్ని భోగాలనూ అనుభవించచిన మేము,**

**తవ, సౌఖ్యాయ ఏవ, వదామః = నీ సుఖం కోసమే చెపుతున్నాము.**

***ఛందస్సు: వైతాళీయం అనే ఉపజాతి (శిశులీల).***

***లక్షణం: బేసి పాదాలు – స స జ గ గ , సరి పాదాలు – స భ ర య.***

**దుర్యోధన:** **(అంజలింబద్ధ్వా సవినయమ్)** ధనుర్నిగమపారావార
కుంభసంభవ! కుంభసంభవ!

**ధనుః-నిగమ-పారావార-కుంభసంభవ! కుంభసంభవ! = ఆచార్యా! ధనుర్వేదం అనే సముద్రానికి అగస్త్యుడిలాంటి వాడా!**

*(ఒకప్పుడు దేవతలు కోరితే అగస్త్యుడు సముద్రంలోని నీళ్ళన్ని తాగాడట. ఎవరికైనా ఒక విషయం మీద అనంతమైన అవగాహన ఉంటే వాళ్ళు ఆ విషయాన్ని, అగస్త్యుడు సముద్రాన్ని తాగినట్లు తాగేసాడు అంటారు.)*

సర్వే యూాయం వదథ గురవో మత్సుఖాయేతి జానే.
మానీ శూరః కథమివ పరై ర్నిస్త్రపై స్సందధామి?
మృత్యుర్నిత్యః ఖలు కథమపి క్వాపి కస్యాపి జంతోః !
కస్మాద్భీతిః ? కిమున మరణమ్ మానినో మానహానిః? 172

యూాయం, సర్వే, గురవః, మత్-సుఖాయ, వదథ, ఇతి, జానే = మీ పెద్దవాళ్ళందరూ నా సుఖంకోసం చెపుతున్నారని నాకు తెలుసు.

మానీ, శూరః, నిస్త్రపైః, పరైః, కథం, ఇవ, సందధామి ? = అభిమానవంతుడను, శూరుడను ఐన నేను, సిగ్గుమాలిన శత్రువులతో సంధి ఎలా చేసుకొనేది?

కస్య, అపి, జంతోః, క్వ, అపి, కథం, అపి, మృతుః, నిత్యః, ఖలు! = ఏ ప్రాణికైనా, ఎక్కడో ఒకచోట ఏదో ఒకరకంగా, చావు తప్పదు గదా!

భీతిః, కస్మాత్? = భయం దేనికి ?

మానినః, మాన-హానిః, మరణం, కిము న? = అభిమానవంతుడికి మానహాని మాత్రం చావు గాదా!

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తర్వాత యతులు.*

కో వేత్తి మరిష్యామో
జేష్యామో వా రిపూన్? యదీచ్ఛసి చేత్,
ఆగత్య రణే స్థిత్వా
జహి శత్రూ, నేష తే నమస్కారః 173
( ప్రణమతి )

మరిష్యామః, వా!, రిపూన్, జేష్యామః, వా!, కః, వేత్తి? = చస్తామో! లేదా,

శత్రువులను గెలుస్తామో! ఎవరికి తెలుసు?

యది, ఇచ్ఛసి, చేత్, ఆగత్య, రణే, స్థిత్వా, శత్రూన్, జహి = ఇష్టముంటే గనుక వచ్చి, యుద్ధంలో నిలబడి, శత్రువులను చంపు.

ఏషః, తే, నమస్కారః = ఇదే నీకు నా నమస్కారం.

*ఛందస్సు : ఆర్య (గీతి) )*

( ప్రణమతి = నమస్కరిస్తాడు)

కర్ణ: (సహసా దుర్యోధనం పశ్చాదాకర్షన్) వయస్య! మిత్రస్య మమాపి లజ్జావహం కరోషి.బ్రాహ్మణ ఇతి వా గురురితి వా నమస్కర్తు మర్హసి నామ! కింతు-

( సహసా, దుర్యోధనం, పశ్చాత్, ఆకర్షన్= గభాలున దుర్యోధనుణ్ణి వెనక్కు లాగుతూ )

వయస్య! మిత్రస్య, మమ, అపి, లజ్జా-ఆవహం, కరోషి = నీ మిత్రుడినైన నాకు కూడ సిగ్గయ్యే పని చేస్తున్నావు!

బ్రాహ్మణః, ఇతి, వా, గురుః, ఇతి, వా, నమస్కర్తుం, అర్హసి, నామ = బ్రాహ్మణుడు అనిగాని, గురువు అనిగాని, నీవు నమస్కరించవచ్చునేమో కాని,

ఏకో విప్రః 'సహాయో భవ యుధి కృపయే' త్యర్థనీయస్త్వయా కిం?
కింన్వర్థం క్షత్రియాణా మిద? మథ నిహతం మన్యసే మాం సఖాయం ?
నేక్షిత్వా కర్ణమేనం రణభువిపతిత, ద్దైన్య మేత త్కృత స్తే ?
పశ్చా ద్దైన్యం వ్రజే ర్వా! లఘుభి రపి పరైః సంధిమేవాశ్రయే ర్వా! 174

ఏకః, విప్రః,త్వయా,కృపయా, యుధి, సహాయః, భవ,ఇతి, అర్థనీయః,కిం? = ఒక బ్రాహ్మణుడు,నీచేత, 'దయ ఉంచి యుద్ధంలో సహాయపడు'అని, కోరదగినవాడా!

క్షత్రియాణాం, ఇదం, అర్హం, కిం ను? = క్షత్రియులకు ఇది బాగుంటుందా!

సఖాయం, మాం, నిహతం, అథ మన్యసే = మిత్రుడనైన నన్ను చచ్చిన వాడినిగా ఎంచుతున్నావా ఇక!

ఏనం, కర్ణం, రణ-భువి, పతితం, న ఈక్షిత్వా = ఈ కర్ణుడు యుద్ధంలో చచ్చి పడిపోవడం చూడకుండనే

తే, ఏతత్, దైన్యం, కుతః = నీకీ దైన్యం ఎందుకు ?

పశ్చాత్, దైన్యం ,వ్రజేః, వా, లఘుభిః, అపి, పరైః, సంధిం, ఏవ, ఆశ్రయేః, వా!= ఆ తర్వాత, దైన్యమే చూపిస్తావో, అల్పులైనప్పటికీ శత్రువులతో సంధినే ఆశ్రయిస్తావో!

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

**అశ్వత్థామా:** **(ఉద్రిక్తః, సామర్షమ్)** రే సూతచణ్డాల! తథా చేత్, అయ మధునైవ పతసి. **(యఇతి కర్ణం ప్రతి లంఘితు మిచ్ఛతి)**

**(ఉద్రిక్తః, స-అమర్షం= ఉద్రేకంతో, కోపంతో)**

**రే! సూత-చండాల! తథా, చేత్, అయం, అధునా ఏవ, పతసి! = ఒరేయ్! నీచసూతుడా! అట్లైతే, ఇదుగో ఇప్పుడే పడిపోతున్నావు!**

**( ఇతి, కర్ణం, ప్రతి, లంఘితుం, ఇచ్ఛతి = అని కర్ణుడి మీదికి దూకబోతాడు.)**

**కృష్ణః** **(నిరుధ్య)** త్రిదివసేనానీసమధామన్! అశ్వత్థామన్! కోపం మా వహ.సమరచక్ర పరివర్తనం సర్వం స్వయమేక ఏవ నిర్వర్తయితు మిచ్ఛతః కర్ణస్య మనోరథ ఏవ పూర్యతాం.

**( నిరుధ్య = అడ్డగించి ఆపి )**

**త్రిదివ-సేనానీ-సమ-ధామన్! అశ్వత్థామన్! = కుమారస్వామి అంతటి పరాక్రమం గల అశ్వత్థామా!**

**కోపం, మా ,వహ = కోపపడకు.**

**సమర-చక్ర-పరివర్తనం, సర్వం,స్వయం,ఏకః,ఏవ,నిర్వర్తయితుమ్,ఇచ్ఛతః= యుద్ధ చక్రం తిప్పటం మొత్తాన్ని తానొక్కడే స్వయంగా చేయగోరుతున్న**

కర్ణస్య, మనోరథః, ఏవ, పూర్యతామ్= కర్ణుడి కోరికే తీరనీ.

రాజ్ఞోఽయం దయితోఽస్య, సేవకసుహృద్ధర్మౌ సమం దర్శయ-
న్నేవం వాక్పటుతాం ప్రదర్శయతు వా, కస్మాన్ను రోష స్తవ!
యూయం యాత తదైవ యోద్ధు మమునా రాజ్ఞా యదా ప్రార్థితాః ,
యద్వాఽఽకర్ణవధం పరిత్యజతవాఽఽద్యంతం చవా సంగరమ్. 175

అయం, అస్య, రాజ్ఞః, దయితః = ఇతడు ఈ రాజుకు ఇష్టమైనవాడు.

సేవక-సుహృత్-ధర్మౌ, సమం, దర్శయన్= సేవకుడి ధర్మమూ,మిత్రుడి ధర్మమూ, రెండూ ఒకేసారి చూపిస్తూ,

ఏవం,వాక్-పటుతాం, ప్రదర్శయతు,వా= ఇలా మాటల పస చూపించనీ కాక !

తవ, కస్మాత్, ను, రోషః! = నీ కెందుకు, రోషం?

అమునా, రాజ్ఞా, యదా, ప్రార్థితాః, తదా, ఏవ, యూయం, యోద్ధుం, యాత = ఈ రాజు ఎప్పుడు ప్రార్థిస్తాడో, అప్పుడే మీరు యుద్ధానికి వెళ్ళండి.

యత్, వా,ఆ-కర్ణ-వధం, వా, ఆది-అంతం, చ, వా, సంగరం, పరిత్యజత = లేదంటే, కర్ణుడి చావు దాకనో, మొత్తానికి యుద్ధం అంతటినో వదలివేయండి.

*ఛందస్సు: శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కర్ణ:** కృష్ణ! మా నివారయ. ఆగచ్ఛతు. కిం కరిష్యతీతి పశ్యామః.

కృష్ణ! మా, నివారయ, ఆగచ్ఛతు = కృష్ణా! ఆపకు. రానీ.

కిం, కరిష్యతి, ఇతి, పశ్యామః = ఏం చేస్తాడో చూద్దాం.

**అశ్వత్థామా:** కిం కరిష్యామీతి?ఏతేన ముష్టిఘాతేన తవ శిరఃశకలీకరిష్యామి.

(కృష్ణ ముల్లంఘ్య కర్ణం ప్రతి ధావితుం సంనహ్యతి )

కిం, కరిష్యామి, ఇతి? = ఏం చేస్తాననా!

ఏతేన, ముష్టి-ఘాతేన, తవ, శిరః, శకలీకరిష్యామి = ఈ గ్రుద్దుకు నీ తల ముక్కలు చేస్తాను.

**(కృష్ణం, ఉల్లంఘ్య, కర్ణం, ప్రతి, ధావితుం, ఇచ్ఛతి = కృష్ణుడిని తప్పించుకొని కర్ణుడి వైపు ఉరకబోతాడు.)**

**దుర్యోధన:** **(ఆగత్య నివార్య)** సోదర! శామ్య, శామ్య. కోయ మసమయోద్వేగ స్తవ?

**(ఆగత్య, నివార్య = వచ్చి, నివారించి)**

**సోదర! శామ్య! శామ్య! కః, తవ, అయం, అ-సమయ-ఉద్వేగః = తమ్ముడూ! శాంతించు, శాంతించు. ఏంటి, నీ కీ అకాలావేశం?**

**కోపజ్వాలా శమయ దయయా, రక్షణీయా వయం తే**
**శత్రూన్ లక్ష్యీకురు తవ శరక్రోధయో ర్వైర్యవార్య!**
**నాన్యోన్యం నః కలహ ఉచిత, స్త్వద్బలోహం హి జేష్యా-**
**మ్యాధారస్త్వం నను రిపకులప్రాభవోన్మూలనే మే** 176

**దయయా, కోప-జ్వాలాం, శమయ. వయం, తే, కృపయా, రక్షణీయాః = దయతో నీ కోపాగ్నిని చల్లార్చు. మేమంతా నీవు కాపాడవలసిన వాళ్ళము.**

**వైరి-అవార్య! తవ, శర-క్రోధయోః, శత్రూన్, లక్ష్యీకురు = శత్రువులకు ఆపరానివాడివైన నీవు, నీ బాణాలకూ, కోపానికీ, శత్రువులను గురిచెయ్యి.**
**నః,అన్య-అన్యమ్,కలహః, ఉచితః, న.= మనలో మనకు పరస్పర కలహం తగదు.**
**త్వత్-బలః, అహం, హి జేష్యామి! = నీవే నా బలమై ఉండి కదా నేను గెలుస్తాను!**
**రిపు-కుల-ప్రాభవ-ఉన్మూలనే, మే, అధారః, త్వం, న, ను! = శత్రువుల ఐశ్వర్యాన్ని నిర్మూలించటంలో, నాకు ఆధారం నీవు కాదూ!**

***ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4, 6 ల తర్వాత యతులు.***

**అశ్వత్థామా:** **(సతిరస్కారమ్)** అహో! మూఢ దుర్యోధన! గౌరవహీన! ఏతావతాపి నిర్లజ్జః మా మనునయసి!

( స-తిరస్కారం = లెక్క చేయక )

అహో! మూఢ-దుర్యోధన! గౌరవ-హీన!= ఓహో! తెలివితక్కువ దుర్యోధనా! గౌరవం తెలియని వాడా!

ఏతావతా, అపి, నిః-లజ్జః, మామ్, అనునయసి? = ఇంత జరిగినా, సిగ్గులేక, నన్ను బుజ్జగిస్తావా!

సాహాయ్యాయ రణే కిము ద్విజవరో నాభ్యర్థనీయో గురుః?
కిం జానాసి  న పూజ్యపూజనవిధిం? మూఢా మతిస్తే కిము?
సూతోऽసౌ ను నియామకస్తవ? నృప స్త్వం, వారితోఽనేన చే-
దాచార్యాంఘ్రినమస్కృతిం చ కుమతే!కిం త్యక్తు మేవార్హసి177

ద్విజ-వరః, గురుః, రణే, సాహాయ్యాయ, అభ్యర్థనీయః, న,కిం? = బ్రాహ్మణుడూ, గురువూ ఐనవాడు, యుద్ధంలో సాయంకోసం అడగదగ్గవాడుకాడా!

పూజ్య-పూజన-విధిం, కిం,న, జానాసి? = పూజ్యులను గౌరవించే పద్ధతి తెలియదా ఏమిటీ నీకు?

తవ, నియామకః, అసౌ, సూతః, ను!= నీకు నియామకుడు, ఈ సూతుడి కొడుకా?

కుమతే! అనేన, వారితః, చేత్  = దుష్టుడా! వీడు వద్దని ఆపితేగనుక,

ఆచార్య-అంఘ్రి-నమస్కృతిం,చ,త్యక్తుం, ఏవ, అర్హసి,కిం?= గురువుగారి పాదాలకు నమస్కారం చేయడం గూడ మానుకొంటావా!

*ఛందస్సు: శార్దూలం.  లక్షణం: మ స జ స త త గ .  12  తర్వాత యతి.*

**ద్రోణ:** వత్స! కస్మాద్రాజదూషణమ్?

వత్స! కస్మాత్ , రాజ-దూషణం? = నాయనా! ఎందుకు రాజనింద?

ఆశ్రితానామ్ మహీశస్య
ఖలస్యాప్యపరాధినః ,
ఉచితస్తు పరిత్యాగో,

**నోచితం దూషణం పునః.** **178**

**మహీ-ఈశస్య,ఖలస్య,అపరాధినః, అపి=రాజు చెడ్డవాడైనా సరే, తప్పు చేసినా సరే, ఆశ్రితానాం, పరి-త్యాగః, ఉచితః = అతడి ఆశ్రితులకు అతదిని వదలివేయటమైనా బాగుంటుంది గాని,**

**దూషణం, పునః, న, ఉచితమ్ = నిందించటం మాత్రం బాగుండదు.**

**ఛందస్సు : అనుష్టుప్పు.**

**కృష్ణః** ఆచార్య! కిం పరిత్యాగో ఽపినామ యుక్తః ?

**ఆచార్య! పరిత్యాగః, అపి నామ, యుక్తః కిం?= ఆచార్యా! వదలివేయటం మాత్రం బాగుంటుందా ఏం?**

**కర్ణ:** **(సావజ్ఞమ్)** కిమేతాదృశానాం పరిత్యాగేన వా, పరిగ్రహణేన వా? సఖే! కురుపతే!

**(స-అవజ్ఞమ్ = హేళనగా)**

**ఏతాదృశానాం, పరిత్యాగేన, వా, కిం, పరిగ్రహణేన, వా, కిం? = ఇట్లాటివాళ్ళ వదలివేయటంవలన ఏమి లాభం, చేపట్టటంతో మాత్రం ఏమి లాభం?**

**నామత్వస్య మహ ద్ధనుర్గురు రితి ప్రాప్తం కథంచి త్పురా,**
**వైఫల్యం యది సంభవిష్యతి రణే పూర్వాప్రవిష్టేఽధునా,**
**సాకల్యేన విపద్యతే బిరుదమిత్యాలోచ్య వక్త్యాహవ-**
**త్యాగాయైవ మయం మిషం, త్యజ భయం,యుద్ధం క్వచామీ క్వచ? 179**

**(అస్య, పురా, కథం, చిత్, ధనుః-గురుః,ఇతి, మహత్,నామ,తు,ప్రాప్తం= ఈయనకు ఇంతకుముందు ఎలాగో ఒకలాగ, చాపాచార్యుడని పెద్ద పేరు మాత్రం వచ్చింది.**
***దేవతల గురువైన బృహస్పతికి గురువు అని పేరు స్థిరపడిపోయింది. భారతంలో కూడా, ఎందరు ధానుష్కులున్నా, ద్రోణుడికొక్కడికే శరగురువు అని పేరు వచ్చింది.అనేకదేశాల రాజకుమారులు ఆయన దగ్గర ధనుర్వేదం నేర్చుకోవటమే***

*దానికి కారణం. చివరకు, తన చావుకు కారకుడని తెలిసినా, ధృష్టద్యుమ్నుడికి కూడా హృదయపూర్వకంగా విద్యను నేర్పిన ఆచార్యుడు అతడు.*

పూర్వ-అ-ప్రవిష్టే, రణే, అధునా, యది, వైఫల్యం, సంభవిష్యతి= ఇంతకు ముందు చేసి ఎరగని యుద్ధంలో, ఇప్పుడు గనుక ఏదైనా వైఫల్యం జరిగితే,

బిరుదం, సాకల్యేన, విపద్యతే, ఇతి, ఆలోచ్య = తన బిరుదు సమూలంగా దెబ్బ తింటుందని ఆలోచించుకొని,

ఆహవ-త్యాగాయ, అయం, ఏవం,మిషం, వక్తి = యుద్ధం వదలిపెట్టటానికి ఈయన ఇలా వంక చెపుతున్నాడు (*రాజును వదలిపెట్టటం మంచిదని*) .

భయం, త్యజ. యుద్ధం, క్వ, చ, అమీ, క్వ, చ = భయపడకు, యుద్ధమెక్కడ! వీళ్ళెక్కడ!

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అశ్వత్థామా:** అరే దురహంకారపరిభవిష్యమాణభరతకులభాగధేయ! రాధేయ!

అరే! దుః-అహంకార-పరిభవిష్యమాణ-భరత-కుల-భాగధేయ! రాధేయ! = ఒరేయ్! నీ పొగరుతో భరతవంశపు భాగ్యాన్ని చెడగొడుతున్నవాడా! కర్ణా!)

అభ్యర్థితాస్తవ నృపేణ యదా తదైవ
యోత్స్యామహే, ఖల! న జల్ప వృథా బహు త్వమ్,
ఆగచ్ఛతం జనక, మాతుల! తే జయంతు,
రాజైష యాస్ భజతి, తత్పటిమానమీక్షే. 180
(గంతు ముద్యుక్తః )

తవ, నృపేణ, యదా, అభ్యర్థితాః, వయం, తదా, ఏవ, యోత్స్యామహే, ఖలు! = నీ రాజు ఎప్పుడు కోరితే మేము అప్పుడే పోరుతాము లే!

త్వం, వృథా, బహు, న, జల్ప = నువ్వు ఊరకే ఎక్కువగా వాగకు.

**జనక! మాతుల! ఆగచ్ఛతం = తండ్రీ! మామా! రండి.**

**ఏషః, రాజా, యాన్, భజతి, తే, జయంతు = ఈ రాజు ఎవరిని ఆశ్రయిస్తున్నాడో, వాళ్ళే గెలుస్తారు లే.**

**తత్-పటిమానం,ఈక్షే = వాళ్ళ శక్తి ఏమిటో చూస్తా.**

*ఛందస్సు: వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

**( గంతుం, ఉద్యుక్తః = పోబోతాడు.)**

**కృష్ణః** **(రుద్ధ్వా, ఉపవేశ్య)** ఆచార్య పుత్ర! ముహూర్తం సహస్వ, సర్వేఽపి గచ్ఛామః **(దుర్యోధనముద్దిశ్య)** సుయోధన! తవ సభాంగణం క్రమేణ రణాంగణ మివ పరివర్తతే! సర్వేషు సత్స్వేవ మమాపి వచనాన్యాకర్ణయ.

**(రుద్ధ్వా, ఉపవేశ్య = ఆపి, కూర్చోబెట్టి )**

**ఆచార్య-పుత్ర! ముహూర్తం, సహస్వ. సర్వే, అపి, గచ్ఛామః = అశ్వత్థామా! కొంచెం సేపు ఓర్చుకో, అందరము పోదాము.**

**( దుర్యోధనం, ఉద్దిశ్య = దుర్యోధనుడితో )**

**సుయోధన! తవ, సభా-అంగణం,క్రమేణ,రణ-అంగణం,ఇవ,పరివర్తతే= సుయోధనా! నీ సభారంగం రానురాను యుద్ధరంగంగా మారుతూ ఉంది.**

**సర్వేషు, సత్సు, ఏవ, మమ, అపి,వచనాని, ఆకర్ణయ = అందరూ ఉన్నప్పుడే, నా మాటలు గూడ విను.**

> **శక్తావాఽథ నవాఽసహంత నికృతిం పార్థాః కృతామాత్మనాం,**
> **వృత్తం వృత్త మివాస్తు, దూత మధునా మాం సంధయే ఽప్రేషయన్**
> **త్వం సంధిం విదధాసి వా, తవ సుతాన్ భ్రాతౄన్ ప్రజాః రక్షితుం,**
> **యుద్ధం వా విభవాన్వయక్షయకరం, రాజన్ వద స్పష్టశః** 181

**ఆత్మనాం,కృతాం, నికృతిం, పార్థాః, శక్తాః, వా, అథ న వా, అసహంత= చేతనైన**

వాళ్ళో చేతకానివాళ్ళో, పాండవులు, తమకు చేసిన కీడును అంతటినీ సహించారు.
వృత్తం, వృత్తం, ఇవ, అస్తు = గతం గతం లాగే ఉండనీ. (జరిగిందేదో జరిగింది, దాన్ని అట్లా ఉండనీ.)
అధునా, మాం, దూతం, సంధయే, అప్రేషయస్ = ఇప్పుడు నన్ను దూతగా సంధికోసమని పంపారు.
తవ,సుతాన్, భ్రాతౄన్, ప్రజాః,రక్షితుం, త్వం,సంధిం,విదధాసి,వా= నీ కొడుకులను, తమ్ముళ్ళను, ప్రజలను కాపాడుకోవటానికి,నీవు సంధినే చేసుకొంటావో,
విభవ-అన్వయ-క్షయ-కరం, యుద్ధం, విదధాసి, వా = సంపద, వంశం, అంతా నశించేటట్లు యుద్ధమే చేసుకొంటావో,
రాజన్! స్పష్టశః, వద = రాజా! స్పష్టంగా చెప్పు.
*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

రోషో యస్య న విద్యతే యతమతే ర్నో ఽజాతశత్రుః స్వయం
సత్యం కుప్యతి చే, న్మహీ విచలితా, క్షుబ్ధా శ్చ సప్తాబ్ధయః
కర్ణానా మయుతం చ నశ్యతితరా మేతాదృశానాం రణే,
మధ్యస్థస్య వచాంసి విశ్వసిహి మే, లోకాన్ విపన్నా నవ. 182

యత-మతేః,యస్య, రోషః, న, విద్యతే = మనసును అదుపులో ఉంచుకొన్న ఎవడికైతే *( ఏ అజాతశత్రువుకైతే)* కోపమే ఉండదో,
సః, అజాతశత్రుః, స్వయం, సత్యం, కుప్యతి, చేత్ = ఆ ధర్మరాజే గనుక స్వయంగా నిజంగా కోపగించుకొన్నట్లైతే,
*ధర్మరాజుకు (అతడి దృష్టిలో) శత్రువన్నవాడే పుట్టలేదట. అందుకే అతనికి అజాతశత్రువు అని పేరు వచ్చింది.*
మహీ, విచలితా, సప్త, అబ్ధయః, చ, క్షుబ్ధాః = భూమి కదిలినట్లే, ఏడు సముద్రాలూ అల్లకల్లోలమైనట్లే.

*మన పురాణాల ప్రకారం, ఈ భూమి ఏడు ద్వీపాలుగా ఉంది. ఒక్కొక్క ద్వీపం చుట్టూ ఒక మహాసముద్రం చొప్పున భూమి మీద ఏడు సముద్రాలు ఉన్నాయి. అవి లవణ, ఇక్షురస, సురా, సర్పిః, దధి, క్షీర, జల సముద్రాలు.*

*సప్త సముద్రాలకు ఆవల అని మనం జానపదకథలలో వింటూ ఉంటాం కదా!*

ఏతాదృశానాం, కర్ణానాం, అయుతం, చ, రణే, నశ్యతితరాం = ఇట్లాంటి కర్ణులు పదివేలమంది యుద్ధానికి వచ్చినా సరే, చచ్చి ఊరుకుంటారు.

మధ్యస్థస్య, మే, వచాంసి, విశ్వసిహి. విపన్నాన్, లోకాన్, అవ = తటస్థుడనైన నా మాటలు విను. కీడుమూడి ఉన్న ప్రజలను కాపాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

> గాణ్డీవీ హనుమద్ధ్వజే నిజరథే స్థిత్వా మయా చోదితై-
> ర్యుక్తే శ్వేతహయై రవార్య విశిఖో విస్ఫారయన్ గాణ్డివమ్,
> సైన్యం ద్రావయతి త్వదీయ మభితో భీతం యదాజౌ తదా
> సంధిత్సో రుదతో ఽపి తే విరవణాన్యేకో ఽపి న శ్రోష్యతి. 183

మయా, చోదితైః, శ్వేత-హయైః, యుక్తే, హనుమత్-ధ్వజే, నిజ-రథే, స్థిత్వా = నేను నడిపే తెల్లగుర్రాలూ, ఆంజనేయుడి పతాకా, ఉన్న తనరథంలో నిలబడి,

గాణ్డివం, విస్ఫారయన్, గాణ్డీవీ, అ-వార్య-విశిఖః = గాండీవం సారిస్తూ, అర్జునుడు, తిరుగులేని బాణాలతో,

ఆజౌ,భీతం, త్వదీయం, సైన్యం, అభితః, ద్రావయతి,యదా, తదా= యుద్ధరంగంలో బెదరి పోతున్న నీ సైన్యాన్ని అన్నివైపులా తరుముతున్నప్పుడు,

సంధిత్సోః, తే, రుదతః, అపి, విరవణాని, ఏకః, అపి, న, శ్రోష్యతి = సంధి చేసుకొందామని నీవు ఏడ్చినా, నీ మొత్తుకోళ్ళు ఒక్కడైనా చెవిని పెట్టడు.

*దేవతలకు అలవిగాని కాలకేయులను, నివాతకవచులను అర్జునుడు చంపినందుకు మెచ్చి అతనికి దేవతలు రథం, శంఖం, తెల్ల గుర్రాలు ఇచ్చారు.*

*ఖాండవాన్ని కాల్చటానికి సాయపడ్డందుకు అగ్నిదేవుడు అర్జునుడికి గాండీవాన్ని ఇచ్చాడు. భీముడి మీది ప్రేమతో ఆంజనేయుడు , తాను అర్జునుడి రథం జెండా మీద ఉంటానని చెప్పాడు.*

*శ్రీకృష్ణరాయబారం అనే చలచిత్రంలో, ఈ శ్లోకానికి మూలమైన "జెండాపై కపిరాజు..." అనే పద్యాన్ని గూడ వాడుకొన్నారు. అది బాగానే ఉంది కాని, 'ఒక్కండుస్' అన్న చోట, అదీ ఈ పద్యమూ దీని తరువాత పద్యమూ కూడ ఐపోయిన తరువాత మరీ, ' ఒక్కండుస్, ఒక్కండుస్ ' అని రెట్టిస్తూ 'కృష్ణపాత్రధారుడిచేత చేయించిన ఆంగికాభినయం మాత్రం రసికులకు ఒకింత నవ్వు పుట్టించక మానదు. మీరే చూసి నిర్ణయించుకొనండి.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

> కృష్ణాం దృష్టవతా ఉ౽త్మనా సదసి తే కృష్టాంబరాం వ్యాహృతం
> నిర్వోఢుం, తవ సోదరస్య హృదయం భిత్త్వా సమక్షం తవ,
> కోష్ణం తద్రుధిరం పిబత్యనిలజే, సంధాస్యథ స్విన్ను? ని-
> ర్భిన్నే తద్గదయా త్వదూరుయుగళే కిం స్విన్ను సంధాస్యథ? 184

తే, సదసి, కృష్ట-అంబరాం, కృష్ణాం, దృష్టవతా = నీ కొలువులో చీరలు ఒలువబడిన ద్రౌపదిని చూసిన,

ఆత్మనా, వ్యాహృతం, నిర్వోఢుమ్ = తాను అన్న మాట నెరవేర్చటానికని,

తవ,సమక్షమ్ అనిలజే = నీ కళ్ళముందు, భీముడు,

తవ,సోదరస్య,హృదయం,భిత్త్వా,కోష్ణం,తత్-రుధిరం,పిబతి = నీ తమ్ముడి గుండె చీల్చి, అతని వెచ్చటి నెత్తురు తాగుతుంటే,

సంధాస్యథ, స్విత్, ను! = (అప్పుడు) మీరు సంధి చేసుకొంటారేమో!

తత్-గదయా, త్వత్-ఊరు-యుగళే, నిః-భిన్నే, వా = ఆ భీముడిగద దెబ్బకు నీ రెండు తొడలు విరిగిపోతే,

**సంధాస్యథ, కిం, స్విత్, ను! = (అపుడు) మీరు సంధిచేసుకొంటారేమో!**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.***

***181 నుండి 184 వరకు ఉన్న ఈ నాలుగు శ్లోకాలకు మూలనాటకంలో ఉన్న నాలుగు పద్యాలూ, అంటే, 1. చెల్లియొ చెల్లకో..., 2. అలుగుటయే యెరుంగని..., 3. జెండా పై కపిరాజు..., 4. సంతోషంబున సంధి... అనేవి, ఒకప్పుడు నిరక్షరాస్యుల నోళ్ళలో కూడా నానుతూ ఉండేవి. మా చిన్నప్పుడు–అంటే 50,55 ఏళ్ళకు ముందు- పొలాలలో గేదెలను కాసే పిల్లలు సైతం వీటిని పాడుకోవటం మేము స్వయంగా చూసాము. వాటికున్న ప్రాచుర్యం అంతటిది. )***

**దుర్యోధన:** **(ఆత్మగతమ్)** నిర్మర్యాదం జల్పతి. ప్రథమతో ఽస్య మద మపనేష్యామి, తదా పాణ్డవాః స్వయమేవ నిస్తేజస్కా భవిష్యంతి.

**(ఆత్మగతం=తనలో)**

**నిః-మర్యాదం, జల్పతి. = మర్యాద లేకుండ వదురుతున్నాడు.**

**ప్రథమతః, అస్య, మదం, అపనేష్యామి. = ముందు వీడి మదం అణచుతాను.**

**తదా, పాణ్డవాః, స్వయం, ఏవ, నిః-తేజస్కాః, భవిష్యంతి = అప్పుడు పాణ్డవులు తమంతట తామే నీరుగారిపోతారు.**

**భీష్మః** వత్స! సుయోధన! న కేవల మస్మాకం, విశేషతః పున స్సమస్త జగతామపి బంధో రస్య కృష్ణస్య వచాంస్యపి పాలయ.

**వత్స! సుయోధన! = నాయనా! సుయోధనా!**

**అస్మాకం, కేవలం, న, విశేషతః, పునః, సమస్త-జగతామ్, అపి, బంధోః = మనకు మాత్రమే కాక, మరీ ముఖ్యంగా లోకాలన్నిటికీ కూడా చుట్టమైన**

**అస్య, కృష్ణస్య, వచాంసి, అపి, పాలయ = ఈ కృష్ణుడి మాటలైనా విను.**

**పూర్వం విపన్నో బహుబాంధవో ఽపి**

శ్రుత్వా వచః సూతసుతస్య మూఢః.
విపద్యసే ఽద్యాశ్రుత కృష్ణవాక్య-
స్సనోదరస్త్వం బహుబోధితో ఽపి 185

బహు-బాంధవః, అపి,అజ్ఞః,త్వం= ఎంతో బలగం ఉండి కూడా, తెలివిమాలిన నీవు, కర్ణస్య, వచః, శృత్వా, పూర్వం, విపన్నః = ఈ కర్ణుడి మాట విని మునుపు చెడిపోయావు.

బహు-బోధితః, అపి= ఎంతమంది తెలియచెప్పినా,

అ-శ్రుత-కృష్ణ-వాక్యః, స-నోదరః, త్వం, అద్య, విపద్యసే = కృష్ణుడి మాటలు వినక, తమ్ముళ్ళతో సహా, ఇప్పుడు చెడిపోతున్నావు.

*ఛందస్సు: ఉపజాతి. 1, 2 పాదాలు ఇంద్రవజ్ర–త త జ గ గ . 3, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

యస్యాభవ ద్భువి భవో భువనావనాయ
శృణ్వస్య యాదవపతేరపి వాక్యమేతత్,
అస్మాదృతే సమమతేః కురుపాణ్డవానాం,
శ్రేయోఽభిలాషిణ మిహాన్య మహం న మన్యే 186

భువి, యస్య, భవః, భువన-అవనాయ, అభవత్= ఈ లోకంలో ఎవని పుట్టుకే లోకరక్షణంకోసం ఐనదో,

అస్య, యాదవ-పతేః, అపి, ఏతత్, వాక్యం, శృణు = ఆ యదుపతి (కృష్ణుడు) చెప్పే ఈ మాటనైనా విను.

కురు-పాణ్డవానాం, సమ-మతేః, అస్మాత్, ఋతే = కౌరవపాండవులకు సమబుద్ధి ఐన ఈయన తప్ప,

ఇహ, అన్యం, శ్రేయః-అభిలాషిణం, అహం, న మన్యే = ఇక్కడ మరొకడిని శ్రేయోభిలాషినిగా అనుకోను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధన:** (సాభ్యసూయమ్) పితామహ! కో నామ హేతుర్యుష్మాకం
సర్వేషా మేతావతో నిరాదరభావస్య, మాత్సర్యస్య చ కర్ణే?

**(స-అభ్యసూయం = అసహనం తో )**

**పితామహ! = తాతా!**

**యుష్మాకం, సర్వేషాం, కర్ణే, ఏతావతః, నిః-ఆదర-భావస్య, మాత్సర్యస్య, చ = మీకందరకు, కర్ణుడి మీద ఇంత అనాదరానికీ , ఈర్ష్యకూ**

**హేతుః, కః, నామ? = కారణం ఏమిటీ అని?**

**బంధుషు మదన్నభుక్షు చ,**
**'సంధిః సామే' తి** బోధయత్సు భియా ,
**స్నిగ్ధో** ఉనుసరన్ **మాం మమ**
హిత స్తు కర్ణో, న తత్సమా అన్యే 187

**బంధుషు,మత్-అన్న-భుక్షు, చ = బంధువులూ, నా తిండి తినేవాళ్ళూ, అందరూ, భియా,సంధిః,సామ, ఇతి,బోధయత్సు = 'సంధి,సామం' అని ఎక్కువెపుతూ ఉంటే, స్నిగ్ధః, మాం, అనుసరన్, కర్ణః,తు, మమ, హితః = స్నేహంగలవాడై నన్ను అనుసరిస్తూ ఉన్న కర్ణుడు మాత్రం నాకు హితుడు.**

**అన్యే, తత్-సమాః, న = మిగిలినవాళ్ళు** అతనికి సాటి **కారు.**

*ఛందస్సు : ఆర్య (గీతి)*

కిం సూతసుతో ఉపి దాసీసుతా చ్చ న్యూనతరః?
**అస్మత్పితృప్రతినిధి ర్వహతి ప్రభుత్వమ్**
**దాసీసుతః ప్రియపృథాతనయ శ్చిరాయ,**
**సూతాత్మజో ఉద్య కురువంశ హితైకకాంక్షీ**
**దుర్యోధనప్రతినిధి ర్వహతు ప్రభుత్వమ్.** 188

**సూత-సుతః, అపి, దాసీ-సుతాత్, చ, న్యూనతరః, కిం? = సూతుడి కొడుకైతే మాత్రం దాసి దాని కొడుకు కంటే తక్కువ వాడా?**

**ప్రియ-పృథా-తనయః, దాసీ-సుతః = పాండవపక్షపాతి ఐన దాసీసుతుడు**
***(విదురుడు అని భావం)***
**అస్మత్-పితృ-ప్రతినిధిః, చిరాయ, ప్రభుత్వం, వహతి = మా తండ్రి ప్రతినిధిగా, ఎప్పటినుండో ప్రభుత్వం నడపుతున్నాడు.**
***ఇది విదురుడికి ఎత్తిపొడుపన్న మాట.***
**అద్య, కురు-వంశ-హిత-ఏక-కాంక్షీ, సూత-ఆత్మజః = ఇప్పుడు, కురువంశం మేలు తప్ప ఇంకేమీ కోరని సూతసుతుడు కర్ణుడు,**
**దుర్యోధన-ప్రతినిధిః, ప్రభుత్వమ్, వహతు = దుర్యోధనుడి ప్రతినిధిగా ప్రభుత్వం నడపుతాడు.**
***ఛందస్సు: వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .***

**కృప:** కురురాజ! తవ ప్రభుత్వ త్వం సూతాత్మజాయైవ వా
దేహి, కస్మైచిదన్యస్మై వా దేహి. కింతు, 'మదన్నభుక్త్వే'తి
సావజ్ఞ వక్తుం సాక్షాద్రాజాపి నార్హసి! తవ పరిపాలనే వసామ
ఇతి నన్వస్మాదృశానాం ఏవంవిధాని నిష్ఠురవచనాని ప్రాప్తాని !
భవతు నామ ! కియచ్చిరమిదం చ!

**కురు-రాజ! = కురురాజా!**
**తవ-ప్రభుత్వం, త్వం, సూత-సుతాయ, ఏవ, దేహి, వా = నీ ప్రభుత్వానిని నీవు సూతుడి కొడుకుకే ఇచ్చుకో కాక,**
**కస్మై, చిత్, అన్యస్మై, దేహి, వా =** లేక **మరొకడికే ఇచ్చుకో కాక!**
**కిం, తు, సాక్షాత్, రాజా, అపి = కాని, ఎంత నీవు రాజువైనా,**

'మత్-అన్న-భుక్షు ' , ఇతి, స-అవజ్ఞమ్, వక్తుమ్, న, అర్హసి = 'నా తిండి తినే వాళ్ళూ' అని తిరస్కారంగా అనదగవు.

తవ, పరిపాలనే, వసామః, ఇతి, నను = నీ పాలనలో ఉంటున్నామని కదా,

అస్మాదృశానామ్, ఏవం-విధాని, నిష్ఠుర-వచనాని, ప్రాప్తాని! = మా లాంటి వాళ్ళకు ఇట్లాంటి సూటిపోటి మాటలు వచ్చినవి!

భవతు, నామ, కియత్, చిరం, ఇదం, చ! = కానీ లే! ఇంకెన్నాళ్ళు, ఇది మాత్రం? )

తీర్ణాయుషాం రణ ఉపాగత ఏవ; కిం న
యోత్స్యామహే వయమపి త్వదభీష్టసిద్ధ్యై?
రాజ్ఞే రణేష్వనుపయుక్తమిద శరీరం
కః సోఢు మిచ్ఛతి వచాంసి చ నిష్ఠురాణి? 189

తీర్ణ-ఆయుషాం, రణః, ఉపాగతః, ఏవ = చావు మూడిన వాళ్ళకు యుద్ధం రానే వచ్చింది.

వయం, అపి, త్వత్-అభీష్ట-సిద్ధ్యై, యోత్స్యామహే, కిం, న? = మేం మాత్రం నీ కోరిక తీర్చటానికని యుద్ధం చేయమా ఏం?

రాజ్ఞే, రణేషు, న-ఉపయుక్తం, ఇదం, శరీరం = రాజు కోసమని యుద్ధాలలో ఉపయోగించని ఈ శరీరాన్ని,

నిష్ఠురాణి, వచాంసి, చ = సూటిపోటి మాటలనూ

కః, సోఢుం, ఇచ్ఛతి? = ఎవడు భరించాలనుకొంటాడు?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

క్వ గతం తవ శ్రుత! యుద్ధసన్నద్ధస్య బలవతాం సాహాయ్య
మభ్యర్థయితు మర్హత స్తవైవ కి ముచితాన్యేతాని వాక్యాని?
బుద్ధౌ కర్మానుసారిణ్యాం తవ నామ కో దోషః?

తవ, శ్రుతం, క్వ, గతం? = నీ చదువెక్కడికి పోయింది?

యుద్ధ-సన్నద్ధస్య, బలవతాం, సాహాయ్యమ్, అభ్యర్థయితుమ్, అర్హతః= యుద్ధానికి సిద్ధమై, బలవంతుల సాయం అడగవలసిన

తవ, ఏవ, ఏతాని, వచనాని, ఉచితాని కిం? = నీకేనా, ఈ మాటలు తగినవి?

బుద్ధౌ,కర్మ-అనుసారిణ్యాం, తవ,నామ, కః,దోషః?= బుద్ధి, కర్మను బట్టి పోతూ ఉండగా, తప్పు ఏముంటుందిలే !

శుద్ధక్షత్రియవంశజస్య నృపతే సూతస్య స్సేవా కుతః
ప్రాప్తం తే? కులవృద్ధమ ప్యవినయా ద్భీష్మం ను కిం నిందసి?
ద్రోణం కిం ను తృణీకరోషి ససుతం సాహ్యాయ నాభ్యర్థయన్?
ఏతేభ్యోఽపి విశిష్ట ఏష ఇతి కిం రాధేయ మాలంబసే? 190

శుద్ధ-క్షత్రియ-వంశజస్య, తే, సూతస్య, సేవా, కుతః, ప్రాప్తం?= మంచి రాజవంశంలో పుట్టిన నీకు సూతుడి సేవ ఎక్కడినుండి వచ్చి పడ్డది?

అవినయాత్, కుల-వృద్ధం, అపి, భీష్మం, నిందసి కిం? = పొగరెక్కి, ఇంటి పెద్ద అని గూడ చూడకుండా, భీష్ముడిని నిందిస్తావా!

సాహ్యాయ, న, అభ్యర్థయన్, ద్రోణం, స-సుతమ్, తృణీకరోషి, కిం? = సాయం కోసం వేడుకోకుండ, ద్రోణుడిని, ఆయన కొడుకునూ, తీసి పారవేస్తావా!

ఏతేభ్యః, అపి, ఏషః, విశిష్టః, ఇతి, కిం, రాధేయం, ఆలంబసే! = 'వీళ్ళందరికంటె వీడు ఎక్కువ వాడు', అని అనుకొనా ఏం, కర్ణుడిని పట్టుకొని ప్రేలాడుతున్నావు!

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**నారద:** సుయోధన! అనిరాకరణీయాని కృపాచార్యస్య వాక్యాని. తవ పితు రంధత్వా, ద్దాసీసుతో ఽపి గుణవరిష్ఠో విదురో రాజ్యస్య శాసకో ఽభవత్. కథమన్యస్యాధునా శాసితు మవకాశో భవతి? అథ భవతు నామ వా,

సుయోధన! = దుర్యోధన!

కృపాచార్యస్య, వాక్యాని, అ-నిరాకరణీయాని = కృపాచార్యుడి మాటలేమీ తోసి పారవేయవలసినవి కాదు.

తవ, పితుః, అంధత్వాత్ = నీ తండ్రి అంధుడు కావటంతో,

దాసీ-సుతః, అపి, గుణ-వరిష్ఠః, విదురః = దాసి కొడుకే ఐనా గుణాల్లో మిన్న ఐన విదురుడు

రాజ్యస్య, శాసకః, అభవత్ = రాజ్యాన్ని శాసించాడు.

శాసితుమ్, అధునా, అన్యస్య, అవకాశః, కథం, భవతి? = శాసించటానికి ఇప్పుడు మరొకడికి అవకాశం ఎలా వస్తుంది?

అథ, భవతు, నామ, వా = *ఒకవేళ*, వస్తుంది గాక !

అనుజాః కిము తే న సంత్యనేకే,
గుణినః పాణ్డుసుతాశ్చ శౌర్యవంతః?
న కదాపి పదం ప్రశాస్తి కర్ణః
కురువంశప్రభవే ష్వమీషు సత్సు. 191

తే, న-ఏకే, అనుజాః, సంతి, న కిం? = నీకు ఎంతోమంది మంది తమ్ముళ్ళు లేరా?

గుణినః, శౌర్యవంతః , చ, పాణ్డు-సుతాః, సంతి న కిం? = గుణవంతులూ, ప్రతాపవంతులూ, ఐన పాండవులు లేరా!

కురు-వంశ-ప్రభవేషు,అమీషు,సత్సు= కురువంశంలో పుట్టిన వీరందరూ ఉండగా,

కదా,అపి, కర్ణః, పదం, న, ప్రశాస్తి = ఎప్పటికీ కర్ణుడు రాజ్యం పాలించలేడు.

*ఛందస్సు : వైతాలీయం అనే ఉపజాతి (శిశులీల).*

*లక్షణం : బేసి పాదాలు : స స జ గ గ , సరి పాదాలు : స భ ర య.*

బహుశాపదగ్ధేనానేన కర్ణేన మైత్ర్యాః ఫలం భీష్మాదిభి
ర్విరోధం వినా నాన్యత్. శృణు కథం శప్తోఽయ మితి.

బహు-శాప-దగ్ధేన, అనేన, కర్ణేన, మైత్ర్యాః, ఫలం = ఎన్నో శాపాలతో కునారిల్లిన

ఈ కర్ణుడితో స్నేహానికి ఫలితం,

భీష్మ-ఆదిభిః, విరోధం, వినా, అన్యత్, న = పెద్దలైన భీష్మాదుల్తో వైరం తప్ప వేరే ఏమీ లేదు.

అయం, కథం, శప్తః, ఇతి, శృణు = వీడికి ఎలా శాపాలు పెట్టారో అనేది విను.

ఛన్నో 'ద్విజో ౾ హ' మితి భార్గవ మేత్య తస్మాత్,
అస్త్రాణ్యవాప్య సఫలో ౾పి, సురేంద్రతంత్రా-
దంతే ప్రకాశితనిజాన్వయ ఏష తేన
'నాస్త్రాణ్యమూని సమరే స్మరసీ' తి శప్తః. 192

ఏషః,ఛన్నః,భార్గవ-రామం,ఏత్య =వీడు, మారువేషం ధరించి పరశురాముడిని చేరి,

అహం, ద్విజః, ఇతి, ఉక్త్వా= 'నేను బ్రాహ్మణుడను' అని చెప్పుకొని,

తస్మాత్, అస్త్రాణి, అవాప్య, సఫలః, అపి= *ఆయననుండి* అస్త్రాలను పొంది సఫలుడై కూడ,

సురేంద్ర-తంత్రాత్,అంతే, ప్రకాశిత-నిజ-అన్వయః = ఇంద్రుడి పన్నుగడవలన చివరలో తన కులం బయటపడి,

అమూని, అస్త్రాణి, సమరే, న, స్మరసి, ఇతి, తేన, ఏషః, శప్తః = 'ఈ అస్త్రాలను యుద్ధంలో గుర్తు తెచ్చుకోలేవు' అని ఆయననుండి వీడు శాపం పడ్డాడు.

*లక్షణం: వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

*( అర్జునుడిని మించాలనే కోరికతో కర్ణుడు ద్రోణుడిని బ్రహ్మాస్త్రం ఉపదేశించుమని అడిగాడట. మనస్సు అదుపులో ఉంచుకొన్న బ్రాహ్మణక్షత్రియులకు తప్ప వేరే వాళ్ళకు దాన్ని ఉపదేశించగూడదని ద్రోణుడు తిరస్కరించాడట. అప్పుడు కర్ణుడు మహేంద్రగిరి దగ్గర ఉన్న పరశురాముడిని చేరుకొని,తనను బ్రాహ్మణుడిగా చెప్పుకొని ధనుర్విద్య నేర్చుకొన్నాడు. కాని, ఇంద్రుడి పన్నాగంతో ఆ గుట్టు బయటపడి, పరశురాముడికి కోపం వచ్చి, ' మోసం చేసి అసత్యంతో నా దగ్గర*

*విద్య నేర్చుకొన్నావు గాబట్టి నీకా విద్య యుద్ధంలో అవసరమైనప్పుడు గుర్తుకు రాదు. ' అని కర్ణుడికి శాపం పెట్టాడు.)*

అన్యచ్చ,

**బాల్యే ఽభ్యాసం కుర్వతానేన బాణై-**

**ర్బ్రహ్మస్వాయాం హోమధేన్వా హతాయాం,**

**'మజ్జత్యాజౌ త్వద్రథాంగో భువీ' తి**

**స్వామీ తస్యా శ్చాశప ద్దుఃఖితో ఽముమ్.** 193

**(అన్యత్, చ = ఇంకొకటి కూడ.**

**బాల్యే, అనేన, బాణైః, అభ్యాసం, కుర్వతా = చిన్నప్పుడు బాణాలతో అభ్యాసం చేస్తూ ఉన్న వీనిచేత,**

**బ్రహ్మస్వాయాం, హోమ-ధేన్వాం, హతాయాం = ఒక బ్రాహ్మణుడి హోమధేనువు చంపబడగా,**

**దుఃఖితః, తస్యాః, స్వామీ, చ = దుఃఖపడ్డ ఆ ఆవు యజమానిగూడ,**

**ఆజౌ, తే, రథ-అంగః, భువి, మజ్జతి, ఇతి, అముం, అశపత్ = 'యుద్ధంలో నీ రథం చక్రం నేలలో దిగబడుతుంది' అని వీడికి శాపం పెట్టాడు.**

*ఛందస్సు : శాలిని. లక్షణం: మ త త గ గ . 4 తర్వాత యతి.*

*( పేరేమిటో తెలియదుగాని, ఈ విప్రుడు ఒక ముఖ్యుడు. ఒకప్పుడు కర్ణుడు బాణాలు వేయటం సాధనచేస్తూ ఉండగా అవి తగిలి ఒక బ్రాహ్మణుడి హోమ ధేనువు చచ్చింది, ఆ ఆవు యజమాని అలిగి కర్ణుడిని, "నీ ప్రబలప్రత్యర్థితో యుద్ధంలో ఉండగా నీ రథచక్రం కుంగి వాడి చేతిలో చస్తావు." అని శపించాడు. అలానే రథం కుంగి కర్ణుడు అర్జునుడి చేతిలో చచ్చాడు.)*

అస్మాకం ప్రభుణా దేవేంద్రేణ చ నిజసూనువిజయలాభ
లోభినా యాచనాదైన్య మప్యంగీకుర్వతా, అస్య సహజకవచ
కుణ్డలాన్యపహృత్య, దంష్ట్రాహీనభుజంగసదృశీకృతస్య, అస్య
కర్ణస్య యథార్థసామర్థ్య మధునాపి న జానాసీవ. తదాస్తామ్.

**అస్మాకం, ప్రభుణా, దేవేంద్రేణ చ = మా రాజు ఇంద్రుడు గూడ,**

**నిజ-సూను-విజయ-లాభ-లోభినా=తన కొడుకు అర్జునుడి గెలుపును పొందే ఆసతో,**

**యాచనా-దైన్యం,అపి,అంగీకుర్వతా=యాచించుకొనే దీనత్వానిని కూడ ఒప్పుకొని,**

**అస్య, సహజ-కవచ-కుండలాని, అపహృత్య= వీడి పుట్టు కవచాన్నీ, పుట్టు కుండలాలనూ, కాజేసి,**

**దంష్ట్రా-హీన-భుజంగ-సదృశీకృతస్య, అస్య, యథా-అర్థ-సామర్థ్యమ్ = కోరలు లేని పాములాగా చేసిన వీడి నిజమైన శక్తిని**

**అధునా, అపి , న జానాసి, ఇవ. = ఇప్పటికి కూడ తెలిసికొన్నట్లు లేవు.**

**తత్, ఆస్తామ్ = అది అలా ఉండనీ.**

***( ఇక్కడ కూడ ఇంద్రుడి ఎత్తుగడ ఉన్నది. అర్జునుడికి గెలుపు కలగాలంటే కర్ణుడి శక్తి తగ్గాలి గాబట్టి, కర్ణుడి ఒంటిమీద ఉన్న సహజమైన కవచాన్ని కుండలాలనూ కాజేయ్యాలని ఇంద్రుడు బ్రాహ్మణుడి వేషంతో కర్ణుడి దగ్గరకు వెళ్ళి కవచాన్నీ కుండలాలనూ దానం అడిగాడు. సూర్యుడు ఆ విషయమై అంతకు ముందే తనను ఎచ్చరించి ఉన్నప్పటికీ, బ్రాహ్మణులకు అడిగినది లేదనకుండా ఇచ్చే నియమం ఉన్న కర్ణుడు వాటిని ఒలిచి ఇచ్చేసాడు. దానితో కర్ణుడి రక్షణశక్తి సాధారణమై పోయింది. ఆ సందర్భంలోనే కర్ణుడిని మెచ్చుకొని ఇంద్రుడు, అతడు అడిగిన ప్రకారం అతనికి, తాను కోరుకొన్న ఒక్క శత్రువును మాత్రమే చంపగల ఒక శక్తి ఆయుధాన్ని ఇచ్చాడు. అర్జునుడి మీద వేయాలని అనుకొంటూ కర్ణుడు దానిని***

*దాచుకొన్నప్పటికీ, ఒక నాడు తప్పక, ఘటోత్కచునిపై వేయవలసి వచ్చింది.)*

**కస్యాపి కేన చ కథంచి దహం కదాపి**

**సత్యం, యథామతి యతే కలహం విధాతుమ్**

**సర్వే వదంతి కలహప్రియసంజ్ఞయా మాం,**

**సో ఽహం వదామి న రణో ఽస్త్వితి చింతయైతత్ .      194**

**సత్యం, అహం, కదా, అపి, కస్య, అపి, కేన, చ, కథం,చిత్ = నిజంగా, నేను ఎప్పుడైనా, ఎవడికైనా, ఎవడితోనైనా, ఎలాగైనా,**

**కలహం, విధాతుం, యథా-మతి, యతే = పోరు పెట్టటానికే చేతనైనంతగా ప్రయత్నిస్తాను.**

**సర్వే, మాం, కలహ-ప్రియ-సంజ్ఞయా, వదంతి = అందరూ నన్ను 'కలహప్రియుడు' అనే పేరుతో చెప్పుకొంటారు.**

**సః,అహం,రణః, న,అస్తు ఇతి, వదామి= అలాంటి నేను, "యుద్ధం వద్దు" అని చెపుతున్నాను.**

**ఏతత్, చింతయ= దీనినిగురించి ఆలోచించు.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .***

**భీష్మః** (**ఆత్మగతమ్**) పితా తు జాత్యంధ ఏవ, పుత్రస్తు దుర్మదాంధః. ఉభయోరపి ప్రథమ ఏవ వరమ్. (**ప్రకాశమ్**) దుర్యోధన! త్వం అనునయవాక్యైర్నానుసేయ ఏవ.

**(ఆత్మగతం=తనలో)**

**పితా, తు, జాతి-అంధః, పుత్రః, తు, దుః-మద-అంధః= తండ్రేమో పుట్టుకతోనే** చూపులేక కాననివాడు. కొడుకేమో **పొగరుతో కన్ను**గాననివాడు.

**ఉభయోః, అపి, ప్రథమః, ఏవ, వరం = ఇద్దరిలోను మొదటివాడే నయం.**

**( ప్రకాశమ్ = పైకి )**

దుర్యోధన! త్వం, అనునయ-వాక్యైః, న, అనునేయః, ఏవ = దుర్యోధనా! నువ్వు మంచిమాటలతో దారికి వచ్చేవాడివి కానేకావు.

ప్రభవసి నహి వేత్తుం, సర్వరాజ్యం మమేదం,
మయి న భజతి, పాణ్డు స్త్వత్పితా వా మహీశః,
ఇహ సతి మయి , యూయం పాణ్డవా వా భువః కే?
రణ ఇతి చ కథం వో? భుఙ్క్త రాజ్యం మదుక్తేః 195

వేత్తుమ్, ప్రభవసి, న హి! ఇదం, సర్వ-రాజ్యమ్, మమ = నీవు తెలుసుకోలేక పోతున్నావు. ఈ రాజ్యం అంతా నాది.

మయి, న, భజతి, పాణ్డుః, త్వత్-పితా , వా, మహీ-ఈశః = నేను తీసుకోకుండా ఉంటే, పాండురాజో, నీ తండ్రో, రాజు ఔతారు.

ఇహ, మయి, సతి= = ఇక్కడ నేనుండగా,

భువః, యూయం, వా, పాణ్డావాః, వా, కే ? రణః,ఇతి,చ,కథం? = రాజ్యానికి మీరు గాని, పాండవులు గాని ఎవరు? మీకు యుద్ధం అని మాత్రం ఎలా?

మత్-ఉక్తేః, రాజ్యం, భుఙ్క్త = నా మాట ప్రకారం, రాజ్యాన్ని పాలించుకొండి.

*ఛందస్సు : మాలిని. లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.*

విదురః తాత! గాంగేయ!

సృష్టే ర్విధానే జగతః పితామహో
యథాధికారీ భరణే వినాశనే,
పితామహ స్త్వం చ తథైవ కౌరవాన్
అస్మాన్ సమస్తా నధినేతు మర్హసి. 196

తాత! గాంగేయ! = తండ్రీ! భీష్మా!

జగతః, సృష్టేః, విధానే, భరణే, వినాశనే= లోకాన్ని సృష్టి చేయటంలో,

పోషించటంలో, నాశనం చేయటంలో,

పితామహః, యథా, అధికారీ = బ్రహ్మ ఎట్లా అధికారో,

తథా, పితామహః, త్వం, చ = అట్లా, పితామహుడవైన నీవు కూడ,

అస్మాన్, కౌరవాన్, సమస్తాన్, అధినేతుమ్, అర్హసి = మన కురువంశం వాళ్ళను అందరనూ అదుపు చేయ దగినవాడవు.

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఇంద్రవంశం - త త జ ర , 2, 3 పాదాలు వంశస్థం - జ త జ ర .*

అహం చ ధృతరాష్ట్రశ్చ
త్వయైవ స్థాపితౌ పదే,
వాక్యా త్తే ఽద్యాపగచ్ఛావ,
స్త్వాం రోద్ధుం కే ఽ ధికారిణః? 197

(అహం చ, ధృతరాష్ట్రః చ, త్వయా, ఏవ, పదే, స్థాపితౌ = నేనూ, ధృతరాష్ట్రుడును, నీవు నిలిపితేనే ఈ పదవుల్లో ఉన్నాం.

అద్య, తే, వాక్యాత్, అపగచ్ఛావః. = నేడు నీమాటనుబట్టి తొలగిపోతాం.

త్వామ్, రోద్ధుమ్, అధికారిణః, కే? = నిన్ను అడ్డుకోవటానికి అధికారం ఉన్న వాళ్ళు ఎవరు?

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**ద్రోణ:** సుయోధన! శృణ్విదమ్. మమ యుష్మాసు చ పాణ్డవేషు చ సమదృష్టి రేవ. నాహ మాత్మలాభాయ సంధయే త్వాం చోదయామి.

సుయోధన! మమ, యుష్మాసు చ, పాణ్డవేషు, చ, సమ-దృష్టిః, ఏవ= దుర్యోధనా! నాకు మీపట్ల, పాణ్డవులపట్ల కూడ, ఒకటే భావన.

అహం, ఆత్మ-లాభాయ, త్వాం, సంధయే, న, చోదయామి = నేను, నా లాభం కోసం

నిన్ను సంధికి ప్రోత్సహించటం లేదు.

యుష్మాకం తు పితామహస్య వచనం క్షేమావహం సర్వదా
స్వార్థార్థీ న పున ర్వదామ్యహమిదం ద్వేషేణ రాగేణ వా
భీష్మో౽యం స్వయమేవ సర్వమకరోన్మహ్యం,తతోమే౽ధునా
పార్థాణాం తవ వా౽౽శ్రయో న భృతయే కర్తవ్య ఇత్యూహ్యతాం. 198

యుష్మాకం, తు, పితామహస్య, వచనం, సర్వదా, క్షేమ-ఆహావం = మీకు మాత్రం, మీ తాత మాట ఎప్పుడూ మేలు చేసేదే.

అహం, పునః, స్వార్థ-అర్థీ, ద్వేషేణ, రాగేణ, వా, ఇదం, న, వదామి = మరి నేను, నా లాభం కోసమో, ద్వేషంతోనో, ప్రేమతోనో, దీనిని చెప్పటం లేదు.

అయం, భీష్మః, స్వయం, ఏవ, మహ్యం, సర్వం, అకరోత్ = ఈ భీష్ముడు తానే నాకు కాలిసినది అంతా చేసాడు.

తతః, మే, అధునా, భృతయే = కాబట్టి, నాకు ఇప్పుడు బ్రతుకు తెరువు కోసం, పార్థాణాం,ఆశ్రయః,వా, తవ, ఆశ్రయః,వా = పాండవులను చేరటంగాని, నిన్ను చేరటం గాని,

న,కర్తవ్యః, ఇతి, ఊహ్యతాం= చేయనక్కర లేదని అర్థం చేసుకో.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

సర్వే మమైవ శిష్యాః,
సర్వేషాం బాల్యతో ౽హ మేవ గురుః
సర్వేష్వవిశేషేష్వపి
విజయో ౽శ్వత్థామవన్మమాభాతి 199

సర్వే, మమ, ఏవ, శిష్యాః = మీరంతా నా శిష్యులే.

సర్వేషాం, బాల్యతః, అహం, ఏవ, గురుః = అందరికీ చిన్నప్పటినుండి నేనే గురువును.

సర్వేషు, అ-విశేషేషు, అపి = అందరూ నాకు భేదం లేని సమానులే ఐనప్పటికీ, విజయః, మమ, అశ్వత్థామవత్, ఆభాతి = అర్జునుడు నాకు అశ్వత్థామ లాగా అనిపిస్తాడు.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

సంబంధ భేదాన్మయి చాథ భీష్మే
పృథగ్విచారో భవ మా కదాపి
యత్రైష భీష్మో ౨ స్త్యహమస్మి తత్ర
యత్రాస్తి ధర్మో విజయశ్చ తత్ర 200

సంబంధ-భేదాత్= సంబంధంలోని భేదానిని బట్టి ( *నేను గురువునని, ఆయన తాత అని, మాకు నీతో ఉన్న సంబంధం వేరు గదా అనుకొని),*

మయి, చ, అథ, భీష్మే = నా పట్ల గానీ భీష్ముని పట్ల గానీ,

కదా అపి, పృథక్-విచారః, మా, భవ = ఎప్పుడుగూడ వేరే ఉద్దేశంతో ఉండకు.

యత్ర, ఏషః, భీష్మః, అస్తి, తత్ర, అహం, అస్మి = ఎక్కడ ఈ భీష్ముడు ఉంటాడో, అక్కడ నేనూ ఉంటాను.

యత్ర, ధర్మః, అస్తి, తత్ర, విజయః, చ = ఎక్కడ ధర్మం ఉంటుందో, గెలుపు కూడ అక్కడే ఉంటుంది.

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**జమదగ్ని:** దుర్యోధన! మా విపద్యస్వ వృథా దురహంకారా, ద్యద్దుర్గుణా దేవ పురా యయాతిగరుత్మదాదయః పురాణా మహాంతోపి పరాభూతి మగమన్.

దుర్యోధన! దురహంకారాత్, వృథా, మా, విపద్యస్వ.= దుర్యోధనా! దురహంకారంతో అనవసరంగా చేటు తెచ్చుకోకు.

యత్-దుః-గుణాత్, ఏవ, పురా = ఆ దుర్గుణంవలననే, మునుపు,
యయాతి-గరుత్మత్-ఆదయః, మహాంతః, పురాణాః, అపి, పరాభూతిం, అగమన్=
యయాతి,గరుత్మంతుడు,మొదలైన గొప్ప పూర్వులు సైతం,పరాభవం పాలైనారు.
*( ఈ సందర్భంలో మూలభారతంలో, దుర్యోధనుడికి కణ్వుడు గరుత్మంతుడి కథనూ, నారదుడు గాలవుడి కథనూ చెప్పినట్లు ఉంది. )*

ధిక్కరోషి కులదేశికం కృపం,
కుంభజం తవ గురుం, తదాత్మజమ్,
మాతరం చ , పితరం, పితామహం;
కిం త్వమేవ తవ శాసకః స్వయమ్? 201

కుల-దేశికం, కృపం, తవ, గురుం, కుంభజం, తత్-ఆత్మజమ్ = కులగురువైన కృపుడిని, నీ ఆచార్యుడైన ద్రోణుడిని, ఆయన కొడుకును,
మాతరం, పితరం, పితామహం, చ, ధిక్కరోషి ! = నీ తల్లినీ, తండ్రినీ, తాతనుగూడ ఎదిరిస్తున్నావు!
తవ, స్వయమ్, త్వం, ఏవ, శాసకః, కిం? = నీకు నీవే నియామకుడవా ఏమిటి?
*ఛందస్సు : రథోద్ధత . లక్షణం : ర న ర ల గ .*

ఆలంబ్య సూత తనయం కుమతిం దురాత్మా
నైషా శృణోషి వచనం త్వయి వత్సలానామ్
సర్వం న కిం తవ పితామహదత్తభిక్షా?
రాజ్యం కుత స్తవ స చే ద్యది రాజ్యకాంక్షీ? 202

దురాత్మా, కుమతిం, సూత-తనయం, ఆలంబ్య = నీవు దుర్మార్గుడవై, దుర్మార్గుడైన సూతుడి కొడుకును పట్టుకొని వేలాడుతూ,
త్వయి, వత్సలానామ్, ఏషాం, వచనం, శృణోషి = నీ మీద ప్రేమ ఉన్న వీళ్ళ మాటలు వినటం లేదు నీవు.

తవ, సర్వం, పితామహ-దత్త-భిక్షా, న, కిం? = నీకు మొత్తం, నీ తాత పెట్టిన బిచ్చం కాదా!

యది, సః, రాజ్య-కాంక్షీ, చేత్, తవ, రాజ్యం, కుతః =ఒకవేళ ఆయనే రాజ్యం కావాలనుకొంటే, నీకు రాజ్యం ఎక్కడిది?

*ఛందస్సు : వసంతతిలక . త భ జ జ గ గ .*

(భీష్మం ప్రతి)భాగీరథీనందన! సర్వా చ భూమి రియం తవైవ,

నైషాం నిర్మర్యాదానాం.

(భీష్మం, ప్రతి = భీష్ముడితో)

భాగీరథీ-నందన! ఇయం, భూమిః, సర్వా, చ, తవ, ఏవ. ఏతేషాం, నిర్మర్యాదానాం, న = భీష్మా! ఈ రాజ్యం అంతాగూడ నీదే. ఈ పలుగులది కాదు.

జానీమస్త్వా మచలమనసం త్యక్తసర్వం విరక్తం,

కస్మాత్ క్షాంతి స్తవ వద ఖలేష్వేషు నిర్గౌరవేషు?

రాజ్యం, యస్మిన్ ప్రభవతి తవ ప్రత్యయో దేహి తస్మై,

ఆదేశం తే వ్యపగమయితు కో ఽత్ర పర్యాప్తధైర్యః? 203

త్వాం, విరక్తం, త్యక్త-సర్వం, అచల-మనసం, జానీమః = నీవు విరక్తుడవనీ, అంతా వదిలివేసావనీ, నీ మనసు అచంచలమనీ మాకు తెలుసు.

నిః-గౌరవేషు, ఏషు, ఖలేషు, తవ, క్షాంతిః, కస్మాత్, వద = మర్యాద లేని ఈ నీచుల పట్ల నీవు ఎందుకు క్షమ చూపిస్తావు, చెప్పు?

తవ, యస్మిన్, ప్రత్యయః, ప్రభవతి, తస్మై, రాజ్యం,దేహి= నీకు ఎవడిమీద నమ్మకం ఉన్నదో వాడికి రాజ్యం ఇవ్వు.

అత్ర, తే, ఆదేశం, వ్యపగమయితుమ్, పర్యాప్త-ధైర్యః, కః = ఇక్కడ, నీ ఆజ్ఞను తోసివేసేటంత ధైర్యం చాలినవాడు ఎవడు?

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4,6 తర్వాత యతులు.*

కర్ణ: (విహస్య) జమదగ్ని మునిసత్తమ! శుద్ధ శ్రోత్రియాణాం యుష్మాకం చ కస్మాదేష రాజకార్యప్రసంగః?కింనామ! భూమి రియం సర్వా చ భీష్మస్య? కథం, దాపయ ప్రత్యయితస్య!

(విహస్య = నవ్వి)

జమదగ్ని-ముని-సత్తమ! = జమదగ్ని మునివర్యా!

శుద్ధ-శ్రోత్రియాణాం, యుష్మాకం, చ, ఏషః, రాజ-కార్య-ప్రసంగః,కస్మాత్?= వేదాలు వల్లించుకొనే మీకుకూడ ఈ రాజకార్యాలలో జోక్యం ఎందుకు?

కిం, నామ! ఇయం, భూమిః, సర్వా, చ, భీష్మస్య! = ఏమిటీ! ఈ భూమి అంతా భీష్ముడిదా!

కథం, ప్రత్యయితస్య, దాపయ! = ఎలా (ఇప్పిస్తావో)! నమ్మకం ఉన్నవాడికి, ఇప్పించు!

ఆచక్షతే కలహ మూలమితి ప్రజా మాం,
ఆపాణ్డవాంత మియ మస్తు మమైవ నిందా ,
కస్యాపి వాక్య మధునా న శృణోతి రాజా,
కేనాపి వా కిమపి వోక్త మహ బిభర్మి. 204

కలహ-మూలం, ఇతి, ప్రజాః, మాం, ఆచక్షతే = ఈ కలహానికి మూలం నేనే అని, జనం నా గురించి చెప్పుకొంటున్నారు.

ఆ-పాణ్డవ-అంతం, ఇయం, నిందా, మమ, ఏవ, అస్తు = పాణ్డవులు చచ్చేదాక, ఈ నిందను నాకే ఉండనీ.

అధునా,రాజా,కస్య,అపి,వాక్యం,న,శృణోతి=ఇప్పుడు రాజు ఎవ్వరి మాటా వినడు.

కేన, అపి వా, కిం, అపి, వా, ఉక్తం, అహం, బిభర్మి! = ఎవరైనా సరే, ఏమైనా సరే, అన్నా, నేను భరిస్తాను!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**జమదగ్ని:** రే బాలిశ! కిం నామ! శుద్ధశ్రోత్రియా వయం?

**యద్యస్థాస్యది హాస్మాకం రామః పరశుభీకరః,**

**అజ్ఞాపయిష్యదేవాస్మత్- శుద్ధశ్రోత్రియతాం తవ.** 205

**రే! బాలిశ! కిం, నామ! వయం, శుద్ధ-శ్రోత్రియాః! = ఒరే మూర్ఖా! ఏమిటీ? మేం వేదాలు వల్లించుకొనే వాళ్ళమా?**

**పరశు-భీకరః, అస్మాకం, రామః, యది, ఇహ, అస్థాస్యత్ = చేతిలో గండ్రగొడ్డలితో గుండెలు జలదరింపజేసే మా రాముడు గనక ఇక్కడ ఉండి ఉన్నట్లైతే, అస్మత్-శుద్ధ-శ్రోత్రియతాం, తవ, అజ్ఞాపయిష్యత్, ఏవ = మా వేదాలు వల్లించుకోవటం అంటే ఏమిటో, నీకు తెలియజెప్ప ఉండేవాడు.**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**భీష్మః** మహర్షే! క్షమధ్వమ్! కిం నామ భవతస్తనయోఽ త్ర నాస్తీతి? కో ఽయం శిష్యపరమాణుః? యద్యపి, నికృష్టై ర్నః ప్రసంగో న యుక్త ఇతి నన్వహమ్ జోష మస్మి! !

**మహా-ఋషే! క్షమధ్వమ్. = మహర్షీ! మన్నించండి.**

**భవత్-తనయః, అత్ర, న, అస్తి, ఇతి, కిం, నామ? అయం, శిష్య-పరమాణుః,కః = మీ కుమారుడు ఇక్కడ లేడు అని ఏముంది? ఈ శిష్యపరమాణువు ఎవరు?**

***(నేను మీ కొడుకులాంటి వాడను కానా! అని భావం .)***

**యది-అపి, నికృష్టైః,నః, ప్రసంగః,యుక్తః,న, ఇతి,నను! అహం, జోషమ్,అస్మి!=ఐనా గానీ, నీచులతో మాట్లాడడం మనకు బాగుండదని కదా నేను ఊరకున్నాను!**

**జమదగ్ని:** రథకారకులీన! కేనాపి కిమ ప్యుక్తం త్వం ఖలు బిభృషే! ఇద ముచ్యతే! బిభృష్వ.

**(రథకార-కులీన! = సూతా!**

కేన, అపి, కిం, అపి, ఉక్తం, త్వం, ఖలు, బిభృషే! ఇదం, ఉచ్యతే.బిభృష్వ= ఎవరు ఏమన్నా నీవు భరిస్తావేం? ఇదిగో, అంటున్నాను, భరించుకో!

ఏకారిఘ్నా శక్తి రింద్రేణ దత్తా
తుభ్య, హన్యా త్ఫల్గునాదన్య మేకమ్,
అస్త్రం భూత్వా ఖాణ్డవే తేన దగ్ధే
త్వాం ప్రాప్తో ఽహిః స్యాత్ స లక్ష్యాపరాద్ధః. 206

ఇంద్రేణ, తుభ్యం,దత్తా, ఏక-అరి-ఘ్నా,శక్తిః = ఇంద్రుడు నీకిచ్చిన, ఒక్క శత్రువును మాత్రమే చంపగలిగిన, ఆ శక్తిబాణం,

ఫల్గునాత్, అన్యం, ఏకం, హన్యాత్ = అర్జునుడినితప్ప ఇంకొకడిని చంపుతుంది!

తేన, ఖాండవే, దగ్ధే, అస్త్రం, భూత్వా, త్వాం, ప్రాప్తః, అహిః = ఆ అర్జునుడు ఖాండవ వనాన్ని కాల్చినప్పుడు, అస్త్రంగా మారి నీదగ్గర చేరిన పాము (నాగాస్త్రం) , లక్ష్య-అపరాద్ధః, స్యాత్ = గురి తప్పిపోతుంది!

*( అర్జునుడు అగ్నిదేవుడిచేత ఖాండవనాన్ని దహింపజేసేటప్పుడు, అశ్వసేనుడు అనే సర్పం తన తల్లిని ఎత్తుకొని తప్పించుకొని ఎగిరిపోతుంటే, అర్జునుడు వాడి తోకను నరికాడు. ఆ తోకతో పాటు వాడి తల్లి కూడా కింద మంటలలో పడి కాలి పోయింది. ఆ పగ మనసులో ఉంచుకొని ఆ సర్పం కర్ణుడి దగ్గరకు వెళ్ళి తనను ఒక అస్త్రంగా అర్జునుడి మీద వేస్తే అర్జునుణ్ణి చంపుతానని చెప్పింది. దానిని కర్ణుడు చాలా శ్రద్ధగా దాచి ఉంచి, చివరి యుద్ధంలో అర్జునుడి మీద వేసాడు గాని, హడావుడిలో సరిగా గురి కుదరకపోవటంవలన, ఆ కుదరకపోవటానినిగురించి శల్యుడి సణుగుడివలన, రథాన్ని నేలలోకి తొక్కిపట్టిన కృష్ణుడి చాతుర్యంవలన, అది తప్పిపోయింది.*

*కాని, మూలభారతంలో, ఈ రాయబారపు సభలో కర్ణుడి మిడిసిపాటు గానీ,* అశ్వత్థామ కోపం గాని, *ఈ ఋషుల శాపాలు గానీ లేవు. రంజనం కోసం కవులు*

*కల్పించారు. కొందరు ఋషులు దుర్యోధనుడికి హితం చెపుతూ కొన్ని పూర్వగాథలను చెప్పటం మాత్రం విస్తరంగా ఉన్నది.)*

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

**కర్ణ:** **(ఆత్మగతమ్)** ధిక్ కష్టమ్! అస్య వృద్ధతాపసస్య వచనా
ద్విజయవిజయసాధనే ద్వే అపి వ్యర్థే భవిష్యతః కింను!
**(ఆలోచ్య)** మహర్షేరపి నిష్కారణపక్షపాతసంజాతక్రోధదూషిత
మనసో వాక్యం మోఘమేవ భవతి. **(ప్రకాశం,దుర్యోధనం ప్రతి)**
వయస్య! కిం బిభేషి త్వ మస్య మునేర్వచసః? ఆబాల్య
మీదృశాని వచాంసి బహూని బహుభిరుక్తాని. యది తాన్యేవ
సత్య మఫలిష్యన్ తర్హి, అహం చిర పూర్వ మేవ నాభవిష్యమ్.

**(ఆత్మగతం=తనలో తాను)**

**ధిక్! కష్టం!= అయ్యో! ఎంతపనైంది!**

**అస్య, వృద్ధ-తాపసస్య, వచనాత్ = ఈ ముసలి ముని మాటవలన,**

**విజయ-విజయ-సాధనే, ద్వే, అపి, వ్యర్థే, భవిష్యతః, కిం,ను! = అర్జునుడిని గెలిచే నా రెండు సాధనాలూ వ్యర్థమై పోతాయేమో కదా!**

**(ఆలోచ్య=ఆలోచించుకొని)**

**మహా-ఋషేః, అపి= మహర్షి (మాట) ఐనా సరే,**

**నిః-కారణ, పక్షపాత, సంజాత, క్రోధ, దూషిత, మనసః, వాక్యం= అకారణంగా, పక్ష పాతంవలన వచ్చిన కోపంతో మలినపడ్డ మనసు ఉన్నవాడి మాట,**

**మోఘం, ఏవ, భవతి= = వట్టిపోక తప్పదు.**

**(ప్రకాశం, దుర్యోధనం, ప్రతి = పైకి, దుర్యోధనుడితో)**

**వయస్య! అస్య, మునేః, వచసః, బిభేషి, కిం? = మిత్రమా! ఈ ముని అన్న మాటకు భయపడుతున్నావా ఏం?**

ఆ-బాల్యం,ఈదృశాని, వచాంసి,బహూని, బహుభిః, ఉక్తాని= నా చిన్నప్పటినుండి, ఇలాంటి మాటలు, ఎన్నెన్నో, ఎందరెందరో అన్నారు.

యది, తాని, ఏవ,సత్యమ్, అఫలిష్యన్, తర్హి = ఒకవేళ ఆ మాటలే గనుక నిజంగా ఫలించి ఉంటే,

అహం, చిర-పూర్వమ్, ఏవ, న, అభవిష్యమ్ = నేను చాల కాలం క్రితమే, లేకపోయి ఉండేవాడిని.

దుర్యోధన: (సవినయమ్) ఋషివర! కిమపరాద్ధమస్మాభిః ?

తపో న భగ్నం భవతాం , న యూయ-
మస్మాభిరీష చ్చ పరావమృష్టాః .
మాధ్యస్థ్యకార్యాయ న చార్థితా వా,
కస్మా న్ను నిష్కారణమేష రోషః 207

(స-వినయమ్ = వినయంతో)

ఋషి-వర! అస్మాభిః, అపరాద్ధమ్, కిం? = ఋషివర్యా! మా తప్పు ఏమిటి?

భవతాం, తపః, న, భగ్నమ్ = మేం మీ తపస్సు చెడగొట్టనూ లేదు.

అస్మాభిః, యూయం, ఈషత్, చ, న, పరావమృష్టాః = మిమ్మల్ని ఏమాత్రం అవమానపరచనూ లేదు.

మాధ్యస్థ్య-కార్యాయ, న, చ, అర్థితాః, వా= మధ్యవర్తిత్వం చేయడానికి మిమ్ములను కోరనూ లేదు.

నిః-కారణం, ఏషః, రోషః, కస్మాత్, ను! = ఏ కారణమూ లేకుండానే *(మా మీద)* ఈ కోపం ఎందుకు మరి?

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

దుశ్శాసన: (జనాంతికమ్) అగ్రజ! సర్వేచామీ ఋషయో దురాగ్రహేణ

శపంతి.భీష్మాదయస్తు, పాణ్డవపక్షపాతా దవిచారితధర్మాధర్మా
వదంతి. యది త్వం తేషాం వచనం నాంగీకరోషి చేత్, తే త్వాం
బద్ధ్వా, కృష్ణాయార్పయితు మిచ్ఛంతీ త్యవగమ్యతే .

(జనాంతికం = ఒక్క దుర్యోధనుడికి మాత్రమే వినిపించేటట్లు)

అగ్రజ! అమీ, సర్వే చ, ఋషయః, దురాగ్రహేణ, శపంతి=అన్నా! ఈ మునులందరూ మొండిపట్టుదలతో శపిస్తున్నారు.

*( ఆగ్రహం అనే మాటను మనం ' కోపం ' అనే అర్థంలో తెలుగులో వాడుతున్నాం గానీ, ఆ మాటకు అర్థం ' పట్టుదల ' అని .)*

భీష్మ-ఆదయః, తు, పాణ్డవ-పక్షపాతాత్= తాత మొదలైన వాళ్ళేమో, పాండవుల మీది అభిమానంతో,

అవిచారిత-ధర్మ-అధర్మాః, వదంతి=ధర్మమూ అధర్మమూ అని చూడకుండా మాట్లాడుతున్నారు.

యది, త్వం, తేషా, వచనం, న అంగీకరోషి, చేత్ = నీవు వాళ్ళ మాటకు ఒప్పుకోక పోతే గనక,

త్వాం, బద్ధ్వా, కృష్ణాయ, అర్పయితుం, ఇచ్ఛంతి,ఇతి,అవగమ్యతే= నిన్ను కట్టివేసి కృష్ణుడికి అప్పగించగోరుతున్నారనిఅర్థమౌతున్నది.

అయుక్తం యుక్తం వా కిమపి కలయంతో బహుమతం,
తవానిష్టం కర్తుం వ్యవసితహృదో ఽమీ జరఠకాః,
సభాయా నిష్క్రాంతో న తు భవసి చే ద్ధాని రధునా,
గమిష్యామో యావ న్న పరిగతసంజ్ఞో ఽయ మధిపః 208

యుక్తం, అయుక్తం, వా, కిం, అపి, బహు-మతం, కలయంతః= = తగిందో తగందో, ఏదో ఒకటి , అధికుల అభిప్రాయం అని తెలుస్తూ,

అమీ, జరఠకాః, తవ, అనిష్టం, కర్తుమ్, వ్యవసిత-హృదః = ఈ ముసలివాళ్ళంతా,

నీకు హాని చేయాలని మనసులో నిశ్చయించుకొని ఉన్నారు.

అధునా, సభాయాః, నిః-క్రాంతః, న భవసి , చేత్, తు, హానిః = ఇప్పుడు సభనుండి వెళ్ళిపోకపోతే గనుక మాత్రం, కీడు జరుగుతుంది.

అయం, అధిపః, యావత్, న, పరిగత-సంజ్ఞః, గమిష్యామః = ఈ రాజు మూర్ఛ తేరే లోపలనే వెళ్ళిపోదాం.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి .*

**దుర్యోధన:** **(ఆత్మగతమ్)** సాధు, సహోదర! సమయోచిత ముపాదిశః!

**(కర్ణ దుశ్శాసనాభ్యాంసహ నిష్క్రాంతః )**

**(ఆత్మగతం=తనలో తాను)**

**సాధు, సహోదర! సమయ-ఉచితమ్, ఉప-అదిశః= భలే తమ్ముడూ! సమయనికి తగినదానిని చెప్పావు!**

**(కర్ణ-దుశ్శాసనాభ్యాం, సహ, నిష్క్రాంతః = కర్ణదశ్శాసనులతోపాటు వెళ్ళిపోతాడు)**

**ధృతరాష్ట్రః** **(లబ్ధసంజ్ఞః )** హంత దురాత్మన్ ! యద్భవతీత్యహం బిభేమి తదేవాచరసి!**(ఇతి భయేన వేపతే)**

**(లబ్ధ-సంజ్ఞః = తెలివిలోకి వచ్చి)**

**హంత! దురాత్మన్! = అమ్మో! దుర్మార్గుడా!**

**యత్, భవతి, ఇతి, అహం, బిభేమి, తత్, ఏవ, ఆచరసి! = ఏది జరుగుతుందని నేను భయపడుతున్నానో అదే చేస్తున్నావా!**

**(ఇతి, భయేన, వేపతే = అని భయంతో వణుకుతుంటాడు)**

**విదురః** మహారాజ! అలం భయేన, న కించిదప్యత్యాహితమ్. సభాసదాం వచనాన్యసహమానః సుయోధన స్సభాయా నిష్క్రాంతః.

**మహారాజ! భయేన, అలం. కిం, చిత్, అపి, అతి-ఆహితం, న = మహారాజా!**

భయపడవద్దు. ఏమీ అపాయం రాలేదు.

సభా-సదాం,వచనాని, అ-సహమానః, సుయోధనః,సభాయాః, నిష్క్రాంతః= సభ్యుల మాటలు సహించలేక, సుయోధనుడు సభ నుండి వెళ్ళిపోయాడు.

**ధృతరాష్ట్రః** తన్నామ! దుర్యోధనః కృష్ణం సంయమితు మారభతేతి చ, స తాన్ రోద్ధుం విశ్వరూప ప్రాదర్శయదితి చ స్వప్నే మయా దృష్టం.

తత్. నామ! = అదా!

దుర్యోధనః, కృష్ణమ్, సంయమితుమ్, ఆరభత, ఇతిచ, = దుర్యోధనుడు కృష్ణుణ్ణి బంధించబోయాడని,

సః, తాన్, రోద్ధుమ్, విశ్వ-రూపమ్, ప్ర-అదర్శయత్ , ఇతి, చ = ఆయన వాళ్ళను అడ్డగించటానికి విశ్వరూపం చూపించాడని,

మయా, స్వప్నే, దృష్టమ్ = నాకు కల వచ్చింది.(=నా చేత కలలో చూడబడినది.)

**విదురః** సాంప్రత తు తన్నాభవత్. కిం ను వా భవిష్యతి? కదాచి ద్భావికథా తథా స్వప్నైః సూచ్యతే.

సాంప్రతం,తు, తత్, న, అభవత్. = ఇప్పటికైతే అది జరగలేదు.

కిం,ను, భవిష్యతి, వా! = ఏం జరగబోతుందో మరి!

కదా, చిత్, భావి-కథా, తథా, స్వప్నైః, సూచ్యతే = ఒక్కొక్కసారి జరగబోయేది అలా కలలద్వారా సూచించబడుతూఉంటుంది.

*( ఈ కల వ్యవహారం కూడ మూలభారతంలో లేదు. నాటకీయత కోసం, దృశ్యం పండటం కోసం, కవులు కల్పించారు. కాని, ముందునాడు దుర్యోధనుడు తనసభకు రాబోయే కృష్ణుడిని కట్టివేస్తానని అనటం, దానికి ధృతరాష్ట్రుడు, భీష్ముడు మందలించటం మాత్రం మూలంలో ఉన్నవే. )*

**కృష్ణః** మహారాజ! అలం చింతయిత్వా, కథం తాదృశం భవతి?

భవతు వా, కింనామ శంకాస్పదం మమ?

**మహారాజ! చింతయిత్వా, అలం = మహారాజా! చింతించకు.**

**తాదృశం, కథం, భవతి? = అలాంటిది ఎలా జరుగుతుంది?**

**భవతు, వా, మమ, శంకా-ఆస్పదం, నామ, కిం ? = జరిగితే మాత్రం, నాకు భయమన్న మాట ఏమిటి?**

**శృణోతు వా నైవ శృణోతు వా ఽథ,**

**కిమస్య యుక్తో ను సభానిరాసః?**

**దుర్యోధనో బాఢ మపక్వ బుద్ధి-**

**రిత్యేవ ఖేదో మమ భూప! నాన్యః** 209

**శృణోతు,వా, అథ,న,ఏవ,శృణోతు,వా=వినవచ్చు గాక,లేక వినకనేపోవచ్చు గాక!**

**సభా-నిరాసః, అస్య, యుక్తః, ను! = సభను ధిక్కరించటం వీనికి తగునా!**

**భూప! దుర్యోధనః, బాఢం, అ-పక్వ-బుద్ధిః, ఇతి,ఏవ, మమ,ఖేదః, న,అన్యః= రాజా! దుర్యోధనుడు మరీ బుద్ధితక్కువవాడే, అనే నాబాధ గాని, వేరే ఏమీ లేదు.**

***ఛందస్సు : ఉపజాతి . లక్షణం : 1, 2 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .***

**గాంధారీ.** **(సంజ్ఞాం లబ్ధ్వా)** నాథ! కో ఽయం కోలాహలః?

**(సంజ్ఞాం ,లబ్ధ్వా= స్పృహలోనికి వచ్చి)**

**నాథ! కః, అయం, కోలాహలః ? = నాథా! ఏమిటి ఈ గొడవ?**

**ధృతరాష్ట్రః** పుత్రసంజ్ఞితస్య అస్మాకం దౌర్భాగ్యస్య విచేష్టితమ్.

**పుత్ర- సంజ్ఞితస్య, అస్మాకం, దౌర్భాగ్యస్య, విచేష్టితమ్ = కొడుకు అనే పేరుతో ఉన్న మన దురదృష్టం చేసిన పని.**

**భీష్మః** ఆంబికేయ! నానుశోచ. ఆసన్నః ఖలు కలికాలః. . యుద్ధం చ జననాశనం చ న వార్య మితి మన్యే.

**ఆంబికేయ! న, అనుశోచ. = ధృతరాష్ట్రా! బాధపడకు.**

**కలి-కాలః, ఆసన్నః, ఖలు! = కలికాలం దగ్గరైంది కదా!**

**యుద్ధం, చ, జన-నాశనం చ, న, వార్యం,ఇతి,మన్యే= యుద్ధమూ, జననాశనమూ, తప్పదనుకొంటాను.**

ధృతరాష్ట్రః దేవి! పునరప్యేకదా తమాహూయ బోధయసి చేత్, శృణోతి స్విన్ను!

**దేవి! పునః, అపి, ఏకదా, తం, ఆహూయ, బోధయసి, చేత్, శృణోతి, స్విత్, ను! = దేవీ! మళ్ళీ ఒకసారి వానిని పిలిచి, నువ్వు చెపితే వింటాడేమో మరి!**

గాంధారీ. మహారాజ!కుపుత్రరాజ్యప్రదానస్య ఫలమాదితశ్చానుభవామః. వయమేవ కారణం తస్య దుశ్చేష్టితానామ్. రాజ్యప్రదానం తు సుకరం, న పునర్దుష్టకార్యనివర్తనం తావత్ సుకరం. జనాపహాసపాత్రం భవామః ఖలు! భవతు, యథాశక్తి బోధయామి.

**మహా-రాజ! కు-పుత్ర-రాజ్య-ప్రదానస్య, ఫలం, ఆదితః, చ, అనుభవామః = చెడ్డ కొడుకుకు రాజ్యం ఇచ్చినందుకు ఫలితం మొదటినుండీ అనుభవిస్తూనే ఉన్నాం.**

**తస్య, దుః-చేష్టితానామ్, కారణమ్, వయమ్, ఏవ = వాడి పాడు పనులన్నింటికీ మనమే కారణం.**

**రాజ్య-ప్రదానం, తు, సుకరం. = రాజ్యం చేతికివ్వటం సులభం.**

**పునః, దుష్ట-కార్య-నివర్తనం, తావత్,సుకరమ్, న = కాని, పాడుపనులనుండి మానిపించటం దానంత సులభం కాదు.**

**జన-అపహాస-పాత్రం, భవామః, ఖలు!= ప్రజలచేత నగుబాట్ల పాలౌతున్నాం గదా!**

**భవతు, యథా-శక్తి, బోధయామి= కానీ, చేతనైనంత చెపుతా.**

**ధృతరాష్ట్రః** విదుర! త్వం గత్వా 'తవ మాతా ద్రష్టు మిచ్ఛతీ' త్యుక్త్వా

సుయోధన మానయ.

**విదుర! త్వం, గత్వా = విదురా! నీవు పోయి,**

**తవ, మాతా. ద్రష్టుం,ఇచ్ఛతి, ఇతి, ఉక్త్వా = 'మీ అమ్మ నిన్ను చూడాలంటున్నది.' అని చెప్పి,**

**సుయోధనం, ఆనయ. = దుర్యోధనుడిని తీసుకొని రా.**

**విదురః** యదాజ్ఞాపయతి మహారాజః. (నిష్క్రమ్య దుర్యోధనేన సహ ప్రవిశతి)

**మహా-రాజః, యత్, ఆజ్ఞాపయతి = మహారాజు గారి ఆనతి ప్రకారమే.**

**( నిష్క్రమ్య, దుర్యోధనేన, సహ, ప్రవిశతి = బయటకు వెళ్ళి, దుర్యోధనుడితో కలిసి తిరిగి వస్తాడు . )**

**దుర్యోధన:** (ప్రణమ్య) అంబ! అభివాదయే. కిమాహ్వానప్రయోజనమ్?

**(ప్రణమ్య=నమస్కరించి)**

**అంబ! అభివాదయే. ఆహ్వాన-ప్రయోజనం, కిం? = అమ్మా! నమస్కారం. పిలిపించిన పని ఏమిటి?**

**గాంధారీ.** వత్స!దుర్యోధన!మమోపదేశః పిష్టపేషణప్రాయ ఏవేతి జానత్యపి, పుత్రమమకారేణ బ్రవీమి.కోయం దురాగ్రహస్తవ? గాంగేయాదయః సర్వే ఽపి తవ శ్రేయఃకాంక్షిణ ఏవ. యది స్వకీయానా మేతేషా మేవ న సంమత శ్చే దన్యేషాం కథం భవసి? సచ్ఛిద్రజాలేన మత్స్యా ఇవ క్రోధరాగాదిదూషిత మనసా రాజ్ఞా వైరిణశ్చ న నిగ్రహణీయాః. ఐశ్వర్య మదృష్టైక సాధ్యం, న తు బుద్ధిసాధ్యమ్. తవ శత్రవః కామక్రోధాదయ ఏవ, నతు పాణ్డవాః. తతో యాన్ పాణ్డవాన్ త్వం శత్రవ ఇతి మన్యసే తైస్సహ సర్వరాజ్యముపభుంక్ష్వ. అథ వా యథా తై

ర్ధితం పంచగ్రామానపి దత్వా కుటుంబకలహం నివారయ,
యదర్థ మేవ తవ తాత శ్చ పితామహ శ్చ తేషాం రాజ్యార్ధ
మపి దాతు మిచ్ఛంతి. యది సంగ్రామ ఏవ భవిష్యతి చే,
దమీ శాంతనవద్రోణకృపాదయః పాణ్డవప్రీత్యావిష్టహృదయా
యావచ్ఛక్తి న యోత్స్యంతే. తస్మాత్సంధిం కురుష్వ.
బంధువినాశం చ స్వవినాశం చ నివారయ.

**(వత్స! దుర్యోధన! = నాయనా, దుర్యోధనా!**
**మమ , ఉపదేశః, పిష్ట-పేషణ-ప్రాయః, ఏవ, ఇతి, జానతే, అపి= నేను చెప్పేది నిష్ప్రయోజనమే అని తెలిసినా, *(పిష్టపేషణం అంటే, నూరిన/పిసికిన దానినే మళ్ళీ నూరటం/పిసకటం, అంటే ఉపయోగం లేని పని అని అర్థం.)***
**పుత్ర-మమకారేణ, బ్రవీమి = కడుపుతీపి కొద్దీ చెపుతున్నాను.**
**కః, అయం, దుః-ఆగ్రహః, తవ? = ఏమిటి ఈ మొండి పట్టుదల నీకు?**
**గాంగేయ-ఆదయః, సర్వే, అపి, తవ, శ్రేయః-కాంక్షిణః, ఏవ = భీష్ముడు మొదలైన వాళ్ళంతా, నీ శ్రేయోభిలాషులే.**
**యది, స్వకీయానామ్, ఏతేషామ్, ఏవ, న, సంమతః, చేత్ = నీ వాళ్ళైన వీళ్ళకే సమ్మతుడవు కాకపోతే,**
**అన్యేషాం, కథం, భవసి? = బయటివాళ్ళకు ఎలా అవుతావు?**
**స-ఛిద్ర-జాలేన, మత్స్యాః, ఇవ = చిల్లులు పడ్డ వలకు చేపలలాగా,**
**క్రోధ-రాగ-ఆది-దూషిత-మనసా, రాజ్ఞా, వైరిణః, చ, న, నిగ్రహణీయాః= కోపం, పక్షపాతం మొదలైనవాటితో మనసు మలినమైన రాజులకు శత్రువులుకూడ చిక్కరు.**
**ఐశ్వర్యమ్, అదృష్ట-ఏక-సాధ్యం, న, తు, బుద్ధి-సాధ్యమ్.= సంపద అదృష్టాన్నిబట్టి మాత్రమే వస్తుంది. మన బుద్ధిని బట్టి రాదు.**
**తవ, శత్రవః, కామ-క్రోధ-ఆదయః,ఏవ. పాణ్డవాః, తు, న, =నీ శత్రువులు**

కామక్రోధాదులే కాని, పాండవులు మాత్రం గాదు.

తతః, యాన్, పాణ్డవాన్, త్వం, శత్రవః, ఇతి, మన్యసే = కాబట్టి, ఏ పాండవులను నీవు శత్రువులనుకొంటున్నావో,

తైః, సహ, సర్వ-రాజ్యమ్, ఉపభుంక్ష్వ = వాళ్ళతో కలిసి మొత్తం రాజ్యాన్ని అనుభవించు.

అథ, వా, యథా, తైః, అర్థితం = కాదంటే, వాళ్ళడిగినట్లుగా,

పంచ-గ్రామాన్, అపి, దత్వా, కుటుంబ-కలహం,నివారయ = ఐదూళ్ళైనా ఇచ్చి కుటుంబకలహాన్ని తప్పించు.

యత్-అర్థం, ఏవ = దానికోసమే ( *కుటుంబకలహనివారణంకోసమే.*)

తవ, తాతః, చ, పితామహః, చ, తేషాం, రాజ్య-అర్థం, అపి, దాతుమ్, ఇచ్ఛంతి = నీ తండ్రి, తాత, వాళ్ళకు సగం రాజ్యం ఐనాసరే ఇవ్వాలనుకొంటున్నారు.

యది, సంగ్రామః,ఏవ, భవిష్యతి, చేత్ = ఒకవేళ యుద్ధమే గనుక జరిగేటట్లైతే,

పాణ్డవ-ప్రీతి-ఆవిష్ట-హృదయాః ,అమీ, శాంతనవ-ద్రోణ-కృపాదయః, = పాండవుల వైపు మనసు మొగ్గిన ఈ భీష్మద్రోణకృపాదులు

యావత్-శక్తి,న, యోత్స్యంతే = తమ శక్తిమేరకు పోరరు.

తస్మాత్, సంధిం, కురుష్వ. = కాబట్టి, సంధి చేసుకో.

బంధు-వినాశం, చ, స్వ-వినాశం, చ, నివారయ = బంధువుల చావూ, నీ చావూ కూడ తప్పించుకో.

**దుర్యోధన:** మాతః! ఐశ్వర్యమదృష్టసాధ్యం చేత్, కిం వినాశస్తు బుద్ధిసాధ్యో ను?కస్మాదియం చింతా తే?

మాతః!ఐశ్వర్యం,అదృష్ట-సాధ్యం, చేత్,వినాశః,తు, బుద్ధి-సాధ్యః, కిం,ను! = అమ్మా! సంపద అదృష్టాన్నిబట్టి వచ్చేదైతే, చావు మాత్రం బుద్ధినిబట్టి వస్తుందా ఏమిటి?

కస్మాత్, తే, ఇయం, చింతా? = ఎందుకు నీకీ దిగులు ?

అస్మాస్వేకే కురుకులధరాః పాణ్డవా వా వయం వా,
ధూర్తం సూనుం జనని! కృపయా మాం క్షమస్వాన్వయఘ్నం
మాతుర్వాక్యం హితమపి న తే శృణ్వతో లుబ్ధబుద్ధే-
ర్నిర్బంధాశీర్వచన మధునా దేహి మే సంగరాయ. 210
( నిష్క్రాంతః )

(కురు-కుల-ధరాః, అస్మాసు, ఏకే. పాండవాః, వా, వయం,వా = కురుకులాన్ని నిలబెట్టేది మాలో ఒకరే. పాండవులో, లేక మేమో.

జనని! అన్వయఘ్నం, ధూర్తం, సూనుమ్, మాం, కృపయా, క్షమస్వ = అమ్మా! వంశనాశకుడను, ధూర్తుడను ఐన నీ కొడుకును, నన్ను దయతో క్షమించు.

*(ఇక్కడ, క్షమస్వ-అన్వయఘ్నం అనికాని, క్షమ,స్వ-అన్వయ-ఘ్నం అని కాని.)*

హితమ్, అపి, మాతుః, తే, వాక్యమ్, న, శృణ్వతః, లుబ్ధ-బుద్ధేః, మే = నాకు మేలు చేసేదైనా, తల్లివైన నీ మాట వినని లుబ్ధుడినైన నాకు,

అధునా, సంగరాయ, నిర్బంధ-ఆశీః, వచనం, దేహి = ఇప్పుడు యుద్ధానికి బలవంతపు దీవెన ఇవ్వు.

*( ఈ బలవంతపు దీవెన సంగతి ఎట్లా ఉన్నా, మూలభారతంలో గాంధారి దీవెన మాత్రం ఆదర్శమైన దీవెన. యుద్ధానికి పోతూ ఆశీస్సులకోసం వచ్చిన కొడుకును ఆమె, ' యతో ధర్మస్తతో జయః ' ఎటు ధర్మముంటే అటు గెలుపు, అని ఆశీర్వదించింది. )*

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4,6 ల తర్వాత యతులు.*

(నిష్క్రాంతః = వెళ్ళిపోతాడు.)

విదురః మహారాజ!

త్యక్త్వా సభాం తవ సుతః పునరప్యగచ్ఛత్,
కృష్ణం ప్రయాపయ, విసర్జయ సర్వ సభ్యాన్,

స్వం మందిరం త్వమపి గచ్ఛ, న శక్య మస్తి

కిం చిచ్చ  కర్తు మిహ , భావి భవత్యవశ్యమ్ 211

(మహా-రాజ! = మహారాజా!

( తవ, సుతః, సభాం, త్యక్త్వా, పునః, అపి, అగచ్ఛత్ = నీ కొడుకు సభను వదలి మళ్ళీ వెళ్ళిపోయాడు.

కృష్ణం, ప్రయాపయ. = కృష్ణుడిని సాగనంపు.

సర్వ-సభ్యాన్, విసర్జయ = సభ్యులందరినీ పంపించివేయి.

త్వం, అపి, స్వం, మందిరమ్, గచ్ఛ =  నీవు కూడ నీ మందిరానికి వెళ్ళు.

ఇహ, కర్తుమ్, శక్యమ్, కిం, చిత్, చ, న, అస్తి = ఇందులో చేయగలిగింది ఇంత గూడ లేదు.

భావి, అవశ్యమ్, భవతి = జరిగేది తప్పక జరుగుతుంది.

*ఛందస్సు: వసంతతిలక.  లక్షణం: త భ జ జ గ గ.*

ధృతరాష్ట్రః జనార్దన! ఇత ఆగచ్ఛ. (ఆలింగ్య)

భుక్తవా నహా మతుల్య వైభవం,

కా గతి ర్భవిష్యతి మమాధునా?

కిం శతాత్మజపితు శ్చ పాణ్డవైః

కారయిష్యసి మమౌర్ధ్వదైహికమ్? 212

జనార్దన! ఇతః, ఆగచ్ఛ. = కృష్ణా! ఇటు రా!

(ఆలింగ్య = కౌగిలించుకొని)

అహమ్, అతుల్య-వైభవమ్, భుక్తవాన్. = నేను సాటిలేని వైభవాన్ని అనుభవించిన వాడిని.

అధునా. మమ, గతిః, కా, భవిష్యతి? = ఇప్పుడు నా గతి ఏమౌతుంది?

శత-ఆత్మజ-పితుః, మమ, చ = నూరుగురు కొడుకుల తండ్రికి, నాకుగూడ,

ఔర్ధ్వదైహికమ్, పాండవైః, కారయిష్యసి. కిం? = పారలౌకికక్రియలు పాండవులచేత చేయిస్తావా!

*ఛందస్సు : రథోద్ధత . లక్షణం : ర న ర ల గ .*

*(మరణించిన వ్యక్తులకు పరలోకంలో ఉత్తమగతులు కలగాలని వాళ్ళ కొడుకులు చేసే కర్మలను అపరక్రియలు/ ఔర్ధ్వదైహికక్రియలు/ పారలౌకికక్రియలు అంటారు.)*

న తావదావా పృథయా తుల్యౌ పుత్రానుశాసనే. సర్వం
చ తవ ప్రత్యక్షమేవ నను ప్రవృత్తమ్! కిం కుర్యా మహ
మశక్తః! శృణు మమ విజ్ఞాపనమ్.

పుత్ర-అనుశాసనే, ఆవామ్, పృథయా, తుల్యౌ, న, తావత్ = కొడుకులను చక్కదిద్దటంలో మేమిద్దరమూ కుంతికి సాటి కానే కాము.

సర్వం, చ, తవ, ప్రత్యక్షం, ఏవ, నను, ప్రవృత్తమ్ = అంతా నీ కళ్ళ ఎదుటే కదా జరిగింది!

అశక్తః, అహమ్, కిం, కుర్యామ్ = చెల్లనివాడిని, నేనేం చేసేది?

మమ, విజ్ఞాపనమ్, శృణు = నా విన్నపం విను.

'యద్యావాం శతపుత్రిణావపి వయస్యస్మిన్ భవిష్యద్రణే
నిశ్శేషం నిహతేషు సూనుషు, గృహం పిణ్డార్థినౌ తే గతౌ,
అస్మాభిర్నికృతిం కృతాం తవ పురా విస్మృత్య సంరక్ష నౌ,
మాం మా ఉధిక్షిప కుంతి దీన' మితి మద్వాక్యం పృథాయా వద. 213

ఆవాం,శత-పుత్రిణౌ, అపి = మేం నూరుగురు కొడుకులున్నవాళ్ళమైనా,

భవిష్యత్-రణే, సూనుషు, నిశ్శేషం, నిహతేషు= కాబోయే యుద్ధంలో ఆ కొడుకులు ఒక్కడూ మిగలకుండా చావగా,

అస్మిన్, వయసి, పిణ్డ-అర్థినౌ, యది, తే, గృహం, గతౌ = మేమీ వయసులో ఒక ముద్దకోసం నీ ఇంటికి వస్తే గనక,

పురా, అస్మాభిః, తవ, కృతాం, నిష్కృతిం, విస్మృత్య, నౌ, సంరక్ష = మునుపు మేము నీకు చేసిన అపకారాన్ని మరచి మమ్మిలను కాపాడు.

కుంతి! దీనం, మాం, మా, అధిక్షిప = కుంతీ! దీనుడనైన నన్ను దెప్పిపొడవవద్దు.

ఇతి, మత్-వాక్యం, పృథాయాః, వద = అని నా మాటగా కుంతికి చెప్పు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ .*

**కృష్ణః** మహారాజ! మైవం వద. ప్రత్యుత కదాచిత్ , కుంత్యా ఏవ గ్రాసార్థిన్యా స్తవ గృహాంగణే నిరీక్షితు మావశ్యకం భవిష్యతి వా ను ! కిం ను తవ తనయా అపి అశక్తాః?అసహాయా వా?

మహా-రాజ! ఏవం, మా, వద. = మహారాజా! అట్లా అనకు.

ప్రత్యుత, కదా,చిత్, గ్రాసార్థిన్యాః, కుంత్యాః, ఏవ= నీవు అన్నదానికి మారు, ఒకవేళ, తిండికోసమని కుంతికే

తవ, గృహ-అంగణే, నిరీక్షితుమ్, ఆవశ్యకమ్, భవతి, వా, ను! = నీ ఇంటి ముంగిట కాచుకొని ఉండవలసి రావచ్చేమో!

తవ, తనయాః, అపి, అ-శక్తాః, అ-సహాయాః, వా, కిం,ను! = నీ కొడుకులు మాత్రం, చేతగానివాళ్ళో, బలగం లేని వాళ్ళోనా ఏం?

సామాన్యః కింను కర్ణః! కృపకలశభవద్రౌణిభీష్మాశ్చ సర్వే,
యోత్స్యంతే కింన శత్రూన్,తవసుతమవితుం?క్వాపి యాస్యంత్యమీ కిం?
రోద్ధుం యత్నా నకుర్వన్ బహుజనమరణం పక్షపాతాదిపైవం,
శత్రూణాం దుర్నిరీక్ష్యాన్ కథమివ సమరే శక్యతే జేతు మేతాన్? 214

కర్ణః, సామాన్యః, కిం, ను! = కర్ణుడు సామాన్యుడా ఏం?

కృప-కలశ-భవ-ద్రౌణి-భీష్మాః, చ, సర్వే = కృపుడు, ద్రోణుడు, ఆయన కొడుకు

అశ్వత్థామ, భీష్ముడు, వీళ్ళంతా
తవ, సుతం, అవితుం, శత్రూన్, యోత్స్యంతే,కిం న? = నీ కొడుకును కాయటానికి శత్రువులతో పోరాడరా ఏం?
అమీ, క్వ, అపి, యాస్యంతి, కిం? = వీళ్ళు ఎక్కడకన్న పోతారా ఏమిటి?
పక్ష-పాతాత్, ఇవ = ఏదో పక్షపాతం ఉన్నట్లు,
బహు-జన-మరణం, రోద్ధుమ్, ఏవం,యత్నాన్, అకుర్వన్ = జనం చావకుండా చేయటానికి ఇట్లా ప్రయత్నాలు చేశారంతే.
శత్రూణాం, దుః-నిరీక్ష్యాన్, ఏతాన్, సమరే, జేతుమ్,కథం,ఇవ, శక్యతే?= శత్రువులు తేరిపార చూడజాలని వీళ్ళను, యుద్ధంలో గెలవటం ఎలా వీలౌతుంది ?
*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

**ధృతరాష్ట్రః** వాసుదేవ! త్వయి చక్రరక్షకే సతి, కింనామ పాండవానాం
హైన్యమ్! రాజపిణ్డభయాదేతే యోత్స్యంతే నామ!

వాసుదేవ! త్వయి, చక్ర-రక్షకే, సతి, పాండవానాం, కిం, నామ, హైన్యం! = కృష్ణా! నీవు చక్రరక్షకుడవై ఉండగా, పాండవులకు ఏం తక్కువన్నమాట!
*( సైన్యాన్ని గానీ, దేశాన్ని గాని రక్షించేవాణ్ణి చక్రరక్షకుడు అంటారు. )*
రాజ-పిణ్డ-భయాత్, ఏతే, యోత్స్యంతే, నామ ! = రాజు తిండి తిన్న భయానికి వీళ్ళు పోరాడితే పోరాడతారు గాక!

శనై ర్విమోక్ష్యంతి శరాన్ ప్రయత్నాత్.
కో న్వేషు పార్థాన్సు నిహంతుకామః?
కో నామ తేషూగ్రరణోపలబ్ధాన్,
త్యక్త్వత్యహత్వా శతధార్తరాష్ట్రాన్? 215

ప్రయత్నాత్, శనైః, శరాన్, విమోక్ష్యంతి = వీళ్ళు బలవంతంగా, ఏదో జారుబాటుగా బాణాలు వదులుతారు.

ఏషు,పార్థాన్, నిహంతుకామః,తు, కః,నామ!= ఇటు ఉన్న వీరిలో, పాండవులను చంపాలని కోరుకొనే వాళ్ళెవరని!

తేషు, ఉగ్ర-రణ-ఉప-లబ్ధాన్, శత-ధార్తరాష్ట్రాన్ = అటు ఉన్న వారిలో, ఘోరయుద్ధంలో చేతికి చిక్కితే, నూరుగురు కౌరవులనూ

అ-హత్వా, కః, నామ, త్యక్ష్యతి = చంపకుండ ఎవడు వదలుతాడని!

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఉపేంద్రవజ్ర - జ త జ గ గ , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

కృష్ణః మహారాజ! యది త్వం పుత్రం శాసితుం న శక్త శ్చేత్,

మహారాజ! యది, త్వం, పుత్రం, శాసితుమ్, శక్తః, న, చేత్ = మహారాజా! ఒకవేళ, నీవు కొడుకును అదుపు చేయటానికి చేతనైన వాడవు కాకపోతే,

ఏతావాన్ ఖలు దుర్మదస్తవ సుతో దుర్మంత్రితంత్రోఽసకృత్,
కస్మా చ్ఛాసన మస్య దుష్టమపి తే గ్రాహ్యం విపత్కారి యత్,
విజ్ఞోఽపి త్వ మవిజ్ఞవ ద్విచరితుం తావత్కిమ ద్యాగతమ్?
నిర్మర్యాద మముం త్యజాఽథ జహివా, హేయం జనశ్రేయసే. 216

(అ-సకృత్, దుః-మంత్రి-తంత్రః, తవ, సుతః = చీటికీమాటికీ చెడు మంత్రుల చేతులలో చిక్కే నీ కొడుకు,

ఏతావాన్, దుర్మదః, ఖలు! = ఇంతటి పొగరుబోతు గదా!

అస్య, శాసనం, యత్, విపత్-కారి, దుష్టం, అపి, కస్మాత్, తే, గ్రాహ్యమ్ ? = వీడి మాట, చెరుపు చేసేదీ చెడ్డదీ ఐనప్పుడు, దానిని నీవు పాటించటం దేనికి?

త్వం, విజ్ఞః, అపి = నీవు, అన్నీ తెలిసిన వాడవైనా,

అ-విజ్ఞవత్, విచరితుమ్, అద్య, కిం, తావత్, ఆగతమ్ ? = ఏమీ తెలియనివాడి లాగా ప్రవర్తించటానికి, ఇప్పుడేమంత వచ్చి పడ్డది?

నిః-మర్యాదం, హేయం, అముం= పద్ధతి లేనివాడూ, పనికిరానివాడూ ఐన వీడిని,

జన-శ్రేయసే, త్యజ, అథ, జహి,వా= లోకక్షేమం కోసం, వదలివేయి, లేదా, చంపు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

ధృతరాష్ట్రః (అశృణ్వన్నివ తూష్ణీం తిష్ఠతి )

(అ-శృణ్వన్, ఇవ, తూష్ణీమ్, తిష్ఠతి = విననివాడిలాగా, ఊరక ఉంటాడు.)

భీష్మః (జనాంతికమ్) వార్ష్ణేయ!

అస్మాభి స్సర్వ శక్త్యా హితమితి కథితం, బోధితం, తర్జితం చ,
క్షుద్రో దుర్యోధనో న త్యజతి నిజమతిం, నాదృతం త్వద్వచో ఽపి,
కిం కుర్మః క్షత్రియాణా మఘు మకృతవతామప్యపాయః సహైభిః,
మగ్నాయాం నావి వార్ధౌ, సహకుమతిజనైః సజ్జనానామపీవ. 217

( జనాంతికం = కృష్ణుడికి ఒక్కడికే వినబడేటట్లు )

( వార్ష్ణేయ! = కృష్ణా!

అస్మాభిః, సర్వ-శక్త్యా, హితం, ఇతి, కథితం, బోధితం, తర్జితం, చ = మేమందరం, చేతైనంతవరకు, మేలు అని చెప్పాము, వివరించాము, బెదరించాం కూడ.

క్షుద్రః, దుర్యోధనః, నిజ-మతిం, న త్యజతి = నీచుడు ఈ దుర్యోధనుడు, తన ఉద్దేశం వదలుకోవటం లేదు.

త్వత్-వచః, అపి, న, ఆదృతం = వీడు నీ మాటనూ లెక్క చేయలేదు.

కిం, కుర్మః! = ఏం చేస్తాం!

వార్ధౌ, నావి, మగ్నాయాం = సముద్రంలో ఓడ మునిగినప్పుడు

కుమతి-జనైః, సహ, సజ్జనానాం, అపి, వినాశః,ఇవ = చెడ్డవాళ్ళతో పాటు మంచి వాళ్ళకు గూడ చావు వచ్చినట్లు,

అఘం, అ-కృతవతామ్, క్షత్రియాణామ్,అపి, ఏభిః, సహ, వినాశః= పాపం చేయని క్షత్రియులకు కూడ, వీళ్ళతోపాటు చేటు వస్తున్నది.

ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య. 7,7 ల తర్వాత యతులు.

అనుల్లంఘనీయా ననుకా లగతిః ! రణశకునాని చ అసంఖ్యం
దృశ్యంతే. అస్మా ననుమన్యస్వ. ధర్మమార్గ మనపక్రామయ
న్నేతద్రణవ్యవహారం నిర్వర్తయ.

కాల-గతిః, న-ఉల్లంఘనీయా, నను! = కాలపు పోకడ మీరలేనిది గదా!

రణ-శకునాని,చ, అ-సంఖ్యమ్,దృశ్యంతే.= యుద్ధశకునాలు గూడ లెక్కలేనన్ని కనిపిస్తున్నవి.

అస్మాన్, అనుమన్యస్వ = మాకు అనుమతి ఇవ్వు.

ధర్మ-మార్గం, న-అపక్రామయన్,ఏతత్-రణ-వ్యవహారం,నిర్వర్తయ= ధర్మమార్గాన్ని మీరనీయక ఈ యుద్ధవ్యవహారాన్ని నడపించు.

సాత్యకి: (ససంభ్రమం నిష్క్రమ్య,పునః ప్రవిశ్య,కృష్ణంప్రతి జనాంతికమ్)

అగ్రజ! జ్ఞాతం య ద్దుర్యోధన స్సహచరైస్సహ కర్తు ముద్యతః.
ఏతస్యాం సభాయామేవ త్వాం సంయమితుం యతంతే!
పశ్య, తత్సూచనం తేషాం హస్తేషు రజ్జవశ్చ. త్వయా
జాగరూకేణ స్థాతవ్యమ్.

(స-సంభ్రమమ్, నిష్క్రమ్య, పునః, ప్రవిశ్య, కృష్ణం, ప్రతి, జనాంతికమ్ = హడావిడిగా బయటకు వెళ్ళి, మళ్ళీ వచ్చి, కృష్ణుడొక్కడితో)

అగ్రజ! దుర్యోధనః, సహ-చరైః, సహ,యత్, కర్తుమ్. ఉద్యతః, జ్ఞాతమ్ = అన్నా! దుర్యోధనుడు తనవాళ్ళతో కలిసి ఏం చేయాలని చూస్తున్నాడో తెలిసింది.

ఏతస్యాం, సభాయామ్, ఏవ, త్వాం, సంయమితుమ్, యతంతే = ఈ సభలోనే నిన్ను కట్టివేయాలని చూస్తున్నారు.

పశ్య, తత్-సూచనమ్, తేషాం, హస్తేషు, రజ్జవః చ. = చూడు, దానికి సూచనగా వాళ్ళ చేతుల్లో తాళ్ళు కూడ ఉన్నాయి!

త్వయా, జాగరూకేణ, స్థాతవ్యమ్ = నీవు జాగ్రత్తగా ఉండాలి!

**కృష్ణః** (అలక్ష్యభావేన) భవతు నామ! అలం శంకయా. ఏతే మమ కిం కర్తు మపి న శక్తాః.

( అ-లక్ష్య-భావేన = నిర్లక్ష్యంగా )

భవతు, నామ! శంకయా, అలం. ఏతే, మమ, కిం, కర్తుమ్, అపి, న శక్తాః = కావచ్చు గాక! భయం వద్దు. వీళ్ళు నాకేమీ చేయలేరు.

**సాత్యకి:** తథాపి, నోపేక్షితవ్యమ్.

ఏకో ఽల మహ మత్తెభ్యః,
కృతవర్మా దళాయ చ,
హత్వా ఽమూనద్య పార్థేభ్యః
ప్రదదామాఖిలాం భువమ్ . 218

తథా, అపి, న, ఉపేక్షితవ్యమ్ = ఐనా సరే, ఉపేక్షించగూడదు.

అత్ర, ఏభ్యః, అహం, ఏకః, అలమ్= ఇక్కడ వీళ్ళను ఆపడానికి నేను చాలు. కృతవర్మా, దళాయ, చ = సైన్యాన్ని ఆపడానికి కృతవర్మ సరిపోతాడు. అద్య, అమూన్, హత్వా, భువమ్, అఖిలామ్, పార్థేభ్యః, ప్రదదామ = ఇప్పుడు వీళ్ళను చంపి, రాజ్యాన్ని అంతటినీ పాండవులకు ఇద్దాము.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

భీష్మాదయశ్చ ఏతదంగీకరిష్యంత్యేవ. కిం మన్యసే!

భీష్మ-ఆదయః, చ, ఏతత్, అంగీకరిష్యంతి, ఏవ. కిం, మన్యసే = భీష్ముడూ వాళ్ళూ కూడా దీనికి ఒప్పుకొనేవాళ్ళే. ఏమంటావు?

**కృష్ణః** నైతే మయా వా త్వయా వా హంతవ్యాః.తస్మాత్ త్వం తూష్ణీం పశ్యన్ తిష్ఠ. తథా కరోమి, యథా తే స్వయమేవ విద్రవంతి.

ఏతే, మయా, వా, త్వయా, వా, న, హంతవ్యాః = వీళ్ళు నాచేత  గాని, నీచేత గాని చావవలసిన వాళ్ళు కారు.

తస్మాత్, త్వమ్, తూష్ణీమ్, పశ్యన్, తిష్ఠ.= కాబట్టి, నీవ ఊరక చూస్తూ ఉండు.

తే, స్వయం,ఏవ, విద్రవంతి,యథా,తథా,కరోమి = వాళ్ళకు వాళ్ళే పారిపోయేటట్లు చేస్తాను.

సాత్యకి: (సన్నద్ధః స్థితః)

(తతః ప్రవిశంతి దుర్యోధనాదయః  పాశహస్తాః )

( సన్నద్ధః, స్థితః = సిద్ధంగా ఉంటాడు.)

( తతః, సుయోధన- ఆదయః, పాశ-హస్తాః,ప్రవిశంతి = తర్వాత దుర్యోధనుడు మొదలైన వాళ్ళు, చేతులలో త్రాళ్ళతో ప్రవేశిస్తారు.)

భీష్మః (దృష్ట్వా, ఆత్మగతమ్) అహో! ధార్తరాష్ట్రో ఽయం ఆత్మనా
పురా నిశ్చితం దుస్తంత్రం ప్రవర్తయతి! భవతు, యస్య
పాపాలోచనస్య ఫలం  స ఏవ వ్రజతి.

**కర్ణసౌబలసుయోధనాదయః**
**లక్షశో ఽపి నృపకోటిభి స్సహ,**
**కిం హరే స్త్రిజగదీశ్వరస్య తే**
**పాదధూళి మపి జేతు మీశతే.** 219

అహో!అయం, ధార్తరాష్ట్రః,ఆత్మనా,పురా,నిశ్చితం,దుస్తంత్రమ్,ప్రవర్తయతి= అయ్యో! ఈ దుర్యోధనుడు మునుపు తాననుకొన్న కుట్రను జరిపిస్తున్నాడు.

*(ముందునాడు, దుర్యోధనుడు కృష్ణుణ్ణి సభలోనే బంధిస్తాననటం, దానికి ధృతరాష్ట్రుడు, భీష్ముడు దుర్యోధనుణ్ణి మందలించటం జరిగినవి. )*

భవతు, యస్య, పాప-ఆలోచనస్య, ఫలమ్, సః, ఏవ, వ్రజతి  = కానీ, ఎవడి పాపపు ఆలోచన ఫలితాన్ని వాడే అనుభవిస్తాడు.

కర్ణ-సౌబల-సుయోధన-ఆదయః, తే, లక్షశః, అపి = కర్ణుడు, శకుని, దుర్యోధనుడు, వాళ్ళు లక్షలకొద్ది ఐనా,

నృప-కోటిభిః, సహ = కోట్ల రాజులతో కలిసి ఐనా సరే,

త్రి-జగత్-ఈశ్వరస్య, హరేః, పాద-ధూళిమ్, అపి, జేతుం, ఈశతే, కిం? = అన్ని లోకాలకూ ఏలిక ఐన కృష్ణుడి కాలి దుమ్మునైనా గెలువగలరా!

*ఛందస్సు : రథోద్ధత. లక్షణం : ర న ర ల గ .*

**సాత్యకి:** హే! విదురగాంగేయకృపద్రోణాది నీతివిదః!

మదోద్ధతాన్ పశ్యత కౌరవానమూన్

కృష్ణం ప్రవృత్తాన్ యమితుం దురాసదం,

తదుగ్రరోషానలకీటకాయితాః

నంక్ష్యంతి సర్వే భవతాం వినిందతాం. 220

( దుర్యోధనాదయః పృథక్పృథక్ నిష్క్రాంతాః )

హే! విదుర-గాంగేయ-కృప-ద్రోణ-ఆది-నీతి-విదః!= ఓ విదురభీష్మకృపద్రోణాది నీతివిదులారా!

దురాసదమ్, కృష్ణమ్, యమితుమ్, ప్రవృత్తాన్ = చేరటానికైనా వీలుగాని కృష్ణుడిని బంధించటానికి చూస్తున్న ,

మద-ఉద్ధతాన్, అమూన్, కౌరవాన్, పశ్యత = పొగరుతో మిడిసిపడుతున్న ఈ కౌరవులను చూడండి!

భవతాం, వినిందతామ్ = మీరంతా తిట్టుతూ ఉండగా,

తత్-ఉగ్ర-రోష-అనల-కీటకాయితాః, సర్వే, నంక్ష్యంతి = భయంకరమైన ఆయన కోపాగ్నికి పురుగుల లాగా అయి, అందరూ నశించిపోతారు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 3 పాదాలు వంశస్థం - జ త జ ర, 2, 4 పాదాలు ఇంద్రవంశం - త త జ ర.*

*( ఇక్కడ మూలనాటకంలోని పద్యంలో, ' అదె కనుగొండు దుర్మదులహంకృతి శాలులు కౌరవుల్, సుదుర్మదులయి, యగ్గిపై నురికి మ్రగ్గెడి కీటములట్టు...' అని ఉన్నది. 'దుర్మదులు ' అని అన్న తరువాత మరల 'సుదుర్మదులయి' అనటం ఏమంత బాగ లేదని నా భావన.' మొదలే దుర్మదులు, ఇప్పుడు ఇంకా కడు దుర్మదులై...' అని అర్థం చెప్పవచ్చుగాని, దాని సొంపు కనబడతూనే ఉంది గదా!)*

విదురః (నిరూప్య, సంభ్రాంతః ) మహారాజ! వైచిత్రవీర్య!

కంసాంతకం, సమదచేదినృపాలకాలం,
రక్షోహరం, సుబలసూతసుతోక్తిమత్తాః,
నాశార్థిన స్తవ సుతా సదసి గ్రహీతుం
కుర్వంతి యత్న, మధునైవ హతం కులం నః . 221

(నిరూప్య, సంభ్రాంతః = పరిశీలనగా చూసి తెలుసుకొని, సంభ్రమంగా )
మహా-రాజ! వైచిత్రవీర్య! = మహారాజా! ధృతరాష్ట్రా!
*(వైచిత్రవీర్యుడు = విచిత్రవీర్యుడి కొడుకు.)*

సుబల-సూత-సుత-ఉక్తి-మత్తాః,నాశ-అర్థినః, తవ, సుతాః = శకునికర్ణుల మాటలతో మత్తెక్కి చేటు కోరుకొంటున్న నీ కొడుకులు,
కంస-అంతకం = కంసుడిని చంపినవాడిని,
స-మద-చేది-నృ-పాల-కాలం= మదించిన శిశుపాలుడి పాలిటి యముడైన వాడిని,
రక్షః-హరమ్ = రాక్షసులను చంపినవాడిని, కృష్ణుడిని,
సదసి, గ్రహీతుమ్ = కొలువులో బంధించాలని,
యత్నమ్, కుర్వంతి = ప్రయత్నం చేస్తున్నారు.

నః, కులమ్, అధునా, ఏవ, హతమ్ = మన వంశం ఈ వేళే నశించిపోయింది.

*ఛందస్సు: వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

*( కృష్ణుడు తన మేనమామ కంసుడి పిలుపు మేరకు అన్న బలరాముడితో కలిసి ధనుర్యాగాన్ని చూడటానికని వెళ్ళి, అక్కడ కంసుడు కుట్రతో ఏర్పాటు చేసిన మల్లయుద్ధపు పోటీలలో పాలుగొని, చివరకు కంసుడిని చంపి, రాజ్యాన్ని అతడి తండ్రి ఉగ్రసేనుడికి ఇచ్చాడు.*

*పాండవుల రాజసూయంలో, కృష్ణుడికి అగ్రపూజ ఇచ్చే విషయమై విభేదించి శిశుపాలుడు కృష్ణుడినీ, పాండవులనూ, భీష్ముడినీ దుర్భాషలాడి, కృష్ణుడి చేతిలో చచ్చాడు.*

*మూలంలో రాక్షసప్రసక్తి లేకుండ, 'ద్విషత్సింహాన్' అని సాధారణంగా ఉన్నది. దానికి నేను 'రక్షోహరమ్' అని అన్నాను.*

*పసితనంనుండి, తనను చంపటానికి కంసుడు పంపిన రాక్షసులను - పూతన, తృణావర్తుడు,శకటాసురుడు,కేశి,బకుడు,అఘుడు మొదలైన వాళ్ళను - చాల మందిని కృష్ణుడు చంపాడు. పెద్ద ఐన తరువాత కూడ, మురుడు, నరకుడు మొదలైన రాక్షసులను చంపాడు. )*

ధృతరాష్ట్రః (నిశ్చేష్టః స్థితః )

(నిః-చేష్టః, స్థితః = కొయ్యబారిపోయి ఉంటాడు.)

కృష్ణః కురుపితామహా! మరున్నదీనందన!

పౌత్రాణాం తవ ధావతాం మయి రుషా శ్లాఘ్యం మహత్ సాహసం,
తేషా మస్తు శుభం, యదీప్సితమహో తల్లభ్యతాం తైః ఫలమ్,
మాం బధ్నాతు సుయోధనః కరగతం, త్వం కించి దాజ్ఞాం ప్రదే-
హ్యాపన్నః కిము గోపకోఽయ మథవాఽన్యోస్తీతి పశ్య స్వయమ్. 222

కురు-పితామహా!, మరుత్-నదీ-నందన!= తాతా! భీష్మా!

రుషా, మయి, ధావతాం, తవ, పౌత్రాణామ్, సాహసం, మహత్, శ్లాఘ్యమ్= కోపంతో నా మీదకు దూకే నీ మనుమల సాహసం గొప్పది, మెచ్చదగ్గది.

తేషామ్, శుభమ్, అస్తు. = వాళ్ళకు మేలు కలగాలి!

అహో! తైః, యత్, ఫలమ్, ఈప్సితమ్, తత్, లభ్యతామ్ = ఆహా!వాళ్ళు కోరుకొన్న ఫలితం వాళ్ళకు దక్కాలి!

సుయోధనః, కర-గతమ్, మాం, బధ్నాతు = దుర్యోధనుడు, తన చేత జిక్కిన నన్ను బంధించుకోనీ!

త్వం, కిం, చిత్, ఆజ్ఞాం, ప్రదేహి. = నీవు కొంచెం ఆజ్ఞ ఇవ్వు,

అయం, గోపకః, ఆపన్నః, కిము! అథ, అన్యః అస్తి, వా! ఇతి, స్వయం, పశ్య = ఈ గోపాలుడు ఆపన్నుడో లేక మరొకడో అనేది నీవే చూడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ధృతరాష్ట్రః** **(సభయం, గద్గదస్వరేణ)** విదుర! త్వం గత్వా, తా నవినీతాన్ సర్వానత్రానయ.

**(స-భయం, గద్గద-స్వరేణ = భయంతో, వచ్చీరాని వణకుతున్నగొంతుతో)**

**విదుర! త్వం, గత్వా, తాన్, అవినీతాన్, సర్వాన్, అత్ర, ఆనయ= విదురా! నీవు పోయి, ఆ పొగరుబోతులనందరినీ ఇక్కడకు తీసుకొని రా!**

**విదురః** **(నిష్క్రమ్య దుర్యోధనాదిభిస్సహ ప్రవిశతి)**

**(నిష్క్రమ్య, దుర్యోధన-ఆదిభిః, సహ, ప్రవిశతి = వెళ్ళిపోయి, దుర్యోధనాదులతో వస్తాడు.)**

**ధృతరాష్ట్రః** దుర్యోధన! కోయం దుర్నయః !

**అనుజైస్సహ మర్తుమీహసే కిం**

**దనుజధ్వంసిహరౌ కరోషి దర్పమ్?**

**కుమతే కుపితే మహామహే ఽస్మిన్,**

**భువనం నంక్ష్యతి  నన్వముం న వేత్సి?** 223

**దుర్యోధన! కః,అయం, దుః-నయః ? = దుర్యోధనా! ఏమిటీ పాడు చేష్ట ?**

**అనుజైః, సహ, మర్తుమ్,ఈహసే, కిం? -తమ్ములతో కలిసి చావాలని కోరుతున్నావా ఏం?**

**దనుజ-ధ్వంసి-హరౌ,దర్పమ్, కరోషి? = రాక్షసులను చంపిన కృష్ణుని మీదే నీ పొగరు చూపిస్తున్నావా? ( ఇక్కడ కాకువు.)**

**కుమతే! అస్మిన్, మహా-మహే, కుపితే= దుర్మార్గుడా! ఈ మహాత్ముడు కోపిస్తే,**

**భువనం, నంక్ష్యతి, న, ను! = లోకం నాశనమైపోదూ!**

**అముమ్, న వేత్సి ! = ఈయనను ఎరుగవా నీవు! ( ఇక్కడ కాకువు.)**

***ఛందస్సు  :  వైతాళీయం అనే ఉపజాతి (శిశులీల) .***

***లక్షణం : బేసి పాదాలు – స స జ గ గ ,  సరి పాదాలు – స భ ర య .***

**విదురః** దుర్యోధనకుమార! మా కురు దుస్సాహసమిదమ్,

ప్రశాంతచిత్తో భూత్వా  కించి దాలోచయ.

**యుద్ధ్వా హరిం కిం న్వభవన్ కియంతో !**

**నాన్యైస్సమో ఽయం, మనసాప్యధృష్యః.**

**సాధారణం మానవ మేవ మత్వా**

**నిగృహ్య కృష్ణం భవ మా విపన్నః.** 224

**(దుర్యోధన-కుమార! = అబ్బాయీ, దుర్యోధనా!**

**ఇదం, దుః-సాహసమ్, మా, కురు.= ఈ తగని సాహసం చేయకు!**

**ప్రశాంత-చిత్తః, భూత్వా, కించిత్, ఆలోచయ =  మనసును  స్తిమితపరచుకొని, కొంచెం ఆలోచించు.**

హరిం, యుద్ధ్వా, కియంతః, కిం, అభవన్, ను! = కృష్ణుడితో పోరి, ఎంతటివాళ్ళు/ ఎంతమంది, ఏమైపోయారు!

మనసా, అపి, అధృష్యః, అయం, అన్యైః, సమః, న = ఆలోచనలలో గూడ ఎవరూ ఎదిరించలేని ఈయన, మిగతావాళ్ళతో సమానుడు కాడు.

సాధారణం, మానవం, ఏవ, మత్వా, కృష్ణం, నిగృహ్య = సామాన్య మానవుడే అని ఎంచుకొని కృష్ణుడితో విరోధించి

విపన్నః, మా, భవ = ఆపదపాలు కావద్దు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

*(కంసుడు, శిశుపాలుడు, జరాసంధుడు, కాలయవనుడు, పౌండ్రకుడు, సాళ్వుడు, నరకుడు మొదలైన మేటి వీరులను కృష్ణుడు చంపటమో,చంపించటమో చేసాడు.)*

కృష్ణః (సస్మితమ్) ధార్తరాష్ట్రాగ్రజ! ఇతః పశ్య.

ఏకాకినం ఖలు జిఘృక్షసి మాం త్వ,మత్ర
లబ్ధో ఽస్మి పక్షివదహమ్, క్వ ను వా వ్రజామి!
ఏహ్యేహి, సర్వసహజై స్స్వహృదా సహాఽహో!
సాధు త్వయా వ్యవసితం, త్యజ మా, గృహాణ!! 225

(సాట్టహాసం రూక్షమాలోకయతే)

(దుర్యోధనాదయః కృష్ణమీక్షితుమశక్తాః నేత్రాణి నిమీల్య వేపంతే)

(స-స్మితమ్=చిరునవ్వుతో)

ధార్తరాష్ట్ర-అగ్రజ! ఇతః, పశ్య!= దుర్యోధనా! ఇటు చూడు!

ఏకాకినం, ఖలు, మాం, త్వం, జిఘృక్షసి! = నేనొక్కడను అని కదా నన్ను నీవు పట్టుకోవాలనుకొంటున్నావు!

అహమ్, అత్ర, పక్షివత్, లబ్ధః, అస్మి, క్వ, వ్రజామి, వా ను! = నేనిక్కడ పిట్ట లాగ చిక్కాను . ఎక్కడకు పోతాను మరి!

ఏహి, సర్వ-సహజైః, సుహృదా, సహ, ఏహి = రా! నీ తమ్ములందరతో, నీ మిత్రుడితో కలిసి, రా!

అహో! త్వయా, సాధు, వ్యవసితమ్, మా, త్యజ, గృహాణ! = భలే! నువ్వు మంచి పనే చేస్తున్నావులే! వదలకు!! పట్టుకో!!!)

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(స-అట్టహాసం, రూక్షం, ఆలోకయతే = వికటంగా నవ్వుతూ కోపంగా చూస్తాడు.)

(దుర్యోధన-ఆదయః, కృష్ణం, ఈక్షితుం, అ-శక్తాః, నేత్రాణి, నిమీల్య, వేపంతే = దుర్యోధనాదులు కృష్ణుడివైపు చూడలేక,కళ్ళు మూసుకొని భయంతో వణకుతుంటారు.)

కృష్ణః దివ్యం చక్షు ర్దీయతే పుణ్యలభ్యం
వీక్షంతాం యే పుణ్యవంతో విశుద్ధాః ,
శుద్ధం సత్యం శాశ్వతం ముక్తిమూలం
రూపం నైజం చైశ్వరం య న్మదీయమ్. 226

(మునయశ్చ , భీష్మాదయశ్చ , ఆనందపారవశ్యం నాటయంతి)

పుణ్య-లభ్యమ్, దివ్యం, చక్షుః, దీయతే = పుణ్యం చేసుకొంటే గాని లభించని దివ్యదృష్టిని ఇస్తున్నాను.

యే, పుణ్యవంతః, విశుద్ధాః = ఎవరు పుణ్యశాలులో, పరిశుద్ధులో, వాళ్ళు, శుద్ధం, సత్యం, శాశ్వతం, ముక్తి-మూలం, నైజం,ఐశ్వరం,చ,యత్= గుణాతీతమూ, సత్యమూ, నిత్యమూ, ముక్తికారణమూ, విభూతిమంతమూ, సహజమూ ఐనదేదో, తత్, మదీయం, రూపం, వీక్షంతామ్ = ఆ నా స్వరూపాన్ని చూడవచ్చు!

*ఛందస్సు : శాలిని. లక్షణం: మ త త గ గ . 4 తర్వాత యతి.*

*( దీనినే సాధారణంగా విశ్వరూపం అంటూ ఉంటారు. ఎవరైనా ఏ విషయంలోనైన అద్భుతప్రతిభను చూపితేనో, ఉచ్చస్థాయిప్రదర్శనను చూపితేనో, బాగా విజృంభిస్తేనో, మండిపడితేనో, ' అబ్బా! విశ్వరూపం చూపించాడురా! ' అంటారు.)*

**(మునయః, చ, భీష్మ-ఆదయః, చ, ఆనంద-పారవశ్యం, నాటయంతి = మునులూ, భీష్మాదులూ, ఆనందంతో పరవశించినట్లు అభినయిస్తారు. ఇది నటులకు సూచన.)**

**ధృతరాష్ట్రః** **(ఆత్మగతమ్)** భగవతా నిజరూపం ప్రదర్శయతా భవితవ్యమ్.

అదర్శనీయం ఖలు తదస్య పాతకినః! యద్యపి,అభ్యర్థయే.

**(ప్రకాశమ్)** వాసుదేవ! పరాత్పర!

**(ఆత్మగతమ్=తనలో తాను)**

**(భగవతా, నిజ-రూపమ్, ప్రదర్శయతా, భవితవ్యమ్ = పరమాత్ముడు తన నిజరూపాన్ని చూపిస్తున్నట్టున్నాడు!**

**అస్య, పాతకినః, తత్, అ-దర్శనీయం, ఖలు! = ఈ పాపికి, అది చూడరానిది గదా!**

**యది, అపి, అభ్యర్థయే = ఐనా, అడుగుతాను!**

**(ప్రకాశమ్ = బయటకు)**

**వాసుదేవ! పరాత్పర! = కృష్ణా! పరమాత్మా!**

**ద్రష్టుం తవ పద మీహే**
**కృపయా మా మనుగృహాణ సర్వేశ!**
**అధునా తవ ప్రసాదాత్,**
**దీనస్య మమాస్తు జన్మ చరితార్థమ్.** 227

**(సర్వేశ! తవ, పదమ్, ద్రష్టుమ్, ఈహే = సర్వేశ్వరా! నీ పాదం దర్శించాలని కోరుకొంటున్నాను.**

**కృపయా, మాం, అనుగృహాణ = దయతో, నన్ను అనుగ్రహించు.**

అధునా, తవ, ప్రసాదాత్, దీనస్య, మమ, జన్మ, చరిత-అర్థం, అస్తు = ఈ వేళ, నీ దయవలన, దీనుడనైన నా జన్మ సఫలం కానీ.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

కృష్ణః పశ్య, తవాపి దివ్యదృష్టిం దదామి.

పశ్య. తవ, అపి, దివ్య-దృష్టిం, దదామి = చూడు, నీకు కూడ దివ్యదృష్టిని ఇస్తున్నాను.

*( అలౌకికవస్తువులను చూడటానికి మనకున్న మాంసనేత్రాలు పనికిరావు. దానికి కావలసిన దృష్టినే దివ్యదృష్టి అంటారు. గీతలో అర్జునుడికి కృష్ణుడు చెప్పినమాట – "న తు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా, దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్. = నన్ను నీకున్న కళ్ళతో మాత్రం చూడలేవు. దివ్యమైన చూపును ఇస్తున్నా, నా ఈశ్వరత్వాన్ని చూడు. ")*

ధృతరాష్ట్రః (పారవశ్యం నాటయిత్వా)

బ్రహ్మా విష్ణు స్త్రినేత్ర శ్శశిదివసకరౌ లోకపాలా స్సమస్తాః ,
దైతేయా ఆదితేయా వసుమరుదనలా భాంతి యే ఽన్యే చ దివ్యాః ,
దృశ్యంతే పాణ్డుపుత్రాః , నృపకులమఖిలం యాదవాః, కౌరవేయాః,
అస్మిన్ పశ్యామి సర్వం, కిమిదమసహజం భీకరం విశ్వరూపమ్? 228

(పారవశ్యం, నాటయిత్వా= మైమరపు నటించి. ఇది నటులకు సూచన.)

అస్మిన్, బ్రహ్మా, విష్ణుః, త్రినేత్రః = ఈ కృష్ణుడిలో - బ్రహ్మ, విష్ణువు, శివుడు, శశి-దివసకరౌ,లోక-పాలాః, సమస్తాః= సూర్యుడు, చంద్రుడు, లోకపాలకులందరూ, దైతేయాః, ఆదితేయాః, వసు, మరుత్, అనలాః = దైత్యులు, దేవతలు, వసువులు, మరుత్తులు, అగ్నులు,

అన్యే, చ, యే,దివ్యాః, భాంతి = ఇంకా ఇతరదివ్యులూ, వెలిగిపోతున్నారు.

*(వీళ్ళంతా వివిధ దేవతా/దివ్య స్వరూపాలు. )*

పాణ్డు-పుత్రాః, యాదవాః, కౌరవేయాః,నృప-కులమ్,అఖిలమ్ = పాణ్డవులూ, యాదవులూ, కౌరవులూ, సమస్తరాజసంఘమూ,

*(వీళ్ళంతా వివిధ భూత సంఘాలు.)*

దృశ్యంతే = కనబడుతున్నారు.

సర్వమ్, అస్మిన్, పశ్యామి = అంతా ఈయనలో చూస్తున్నా !

కిం, ఇదం, విశ్వ-రూపమ్, అసహజమ్, భీకరమ్! = ఏమిటీ ఈ విశ్వరూపం అసామాన్యంగా భీకరంగా ఉంది!

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

(అంజలిం బద్ధ్వా) దేవ! విశ్వరూప!
దివిజైరపి వీక్షితుం న శక్యమ్,
విలయాగ్నిప్రభయా విభా స్యసామ్యమ్
ఉపసంహర విశ్వరూపమేతత్,
కృపయాస్మాస్వధిగచ్ఛ పూర్వరూపమ్. 229

(అంజలిం, బద్ధ్వా= కైమోడ్చి)

( దేవ! విశ్వ-రూప!= స్వామీ! విశ్వరూపధరా!

దివిజైః, అపి, వీక్షితుమ్, న, శక్యం = దేవతలకుకూడ చూడడానికి శక్యం గానిదీ, విలయ-అగ్ని-ప్రభయా, విభాసి = ప్రళయ కాలాగ్నికాంతులతో తేజరిల్లేదీ, అ-సామ్యమ్ = పోలిక లేనిదీ, ఐన

ఏతత్, విశ్వ-రూపం, ఉపసంహర! = ఈ విశ్వరూపాన్ని ముగించు.

అస్మాసు, కృపయా, పూర్వ-రూపం, అధిగచ్ఛ= మా మీద దయతో, నీ మునుపటి

రూపాన్ని ధరించు.

*ఛందస్సు : వైతాళీయంఅనే ఉపజాతి (శిశులీల).*

*లక్షణం: బేసి పాదాలు – స స జ గ గ , సరి పాదాలు – స భ ర య.*

(ఆత్మగతమ్) అహో! మత్ప్రార్థనా మంగీకృత్య భగవాన్
సర్వదృగ్భీషణం విశ్వరూప ముపసమహరత్.

యయా దృష్ట్వా విభుం దృష్ట్వా
మయా తీర్ణో భవాంబుధిః,
పున స్తయైవ, దుష్టం న
ప్రపంచం ద్రష్టు ముత్సహే. 230

(ఆత్మగతమ్ = తనలో)

అహో! భగవాన్, మత్-ప్రార్థనామ్,అంగీకృత్య= ఆహా! భగవానుడు, నా వేడికోలును మన్నించి,

సర్వ-దృక్-భీషణం, విశ్వ-రూపమ్ , ఉపసమహరత్ = అందరి చూపులకు భయం పుట్టించే తన విశ్వరూపాన్ని ఉపసంహరించుకొన్నాడు!

యయా, దృష్ట్యా, విభుం, దృష్ట్వా, మయా, భవ-అంబుధిః, తీర్ణః = ఏ చూపుతో భగవంతుడిని చూసి నేను భవసాగరాన్ని దాటానో,

తయా, ఏవ, పునః, దుష్టం, ప్రపంచమ్, ద్రష్టుమ్, న,ఉత్సహే = దానితోనే మరల పాడు లోకాన్ని చూడాటానికి ఉబలాటపడను.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

(ప్రకాశమ్)
పాపా త్మ్సతా న్మే ద్రుహిణాద్యగమ్యమ్,
దృష్టం మయా దేవ తవ స్వరూపమ్,

ధన్యో ఉ స్మి విశ్వేశ్వర! దివ్యదృష్టి-
ర్దత్తా త్వయా సంప్రియతాం త్వయైవ. 231

(ప్రకాశమ్ = పైకి)

దేవ! పాపాత్, మే, సుతాత్ = దేవా! పాపి ఐన నా కొడుకువలన,
ద్రుహిణ-ఆది-అ-గమ్యమ్, తవ, స్వ-రూపమ్, మయా, దృష్టమ్.=
బ్రహ్మాదులకుకూడా అందని నీ రూపాన్ని నేను చూసాను.
విశ్వేశ్వర! ధన్యః, అస్మి = విశ్వనాథా! నేను ధన్యుడను.
త్వయా, దత్తా, దివ్య-దృష్టిః, త్వయా, ఏవ, సంప్రియతామ్ = నీవు ఇచ్చిన దివ్యదృష్టిని నీవే తీసివేయి.

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం: త త జ గ గ .*

కృష్ణః మహారాజ! యథా వాంఛసి తథైవాస్తు. (భీష్మాదీన్ ప్రతి)
సర్వైర్భవద్భి రసకృత్ప్రతిబోధితో ఉపి
దుర్యోధనో బత! చికీర్షతి యుద్ధ మేవ.
శంకే యమం వ్యవసితం, న హి భావి వార్యం,
కస్మా ద్విలంబ ఇహ మే ఉనుమతో వ్రజామి. 232

(ఉత్తిష్ఠతి, సర్వేచానూత్తిష్ఠంతి. కృష్ణః ప్రయాణోన్ముఖః పరిక్రామతి.)
( దుర్యోధనాదయః ప్రయాపయంత ఇవానుగమ్య నిష్క్రాంతాః )

మహా-రాజ! యథా, వాంఛసి, తథా, ఏవ,అస్తు= మహారాజా! ఎలా కోరుతున్నావో అలానే ఔతుంది.
( భీష్మ-ఆదీన్, ప్రతి = భీష్మాదులతో )

బత! భవద్భిః, సర్వైః, అ-సకృత్, ప్రతిబోధితః, అపి = అయ్యో! మీరందరూ పలుమార్లు వివరించి చెప్పినాగానీ,

దుర్యోధనః, యుద్ధమ్,ఏవ, చికీర్షతి= ఈ దుర్యోధనుడు యుద్ధమే చేయ గోరుతున్నాడు.

యమం, వ్యవసితమ్, శంకే. = యముడు సన్నద్ధుడైనాడని అనుకొంటాను .

భావి, న, వార్యం, హి! = కానున్నది ఆపజాలనిది కదా!

కస్మాత్, మే, ఇహ, విలంబః? = ఎందుకు నాకిక్కడ ఆలస్యం?

అనుమతః, వ్రజామి = అనుమతిస్తే, వెళ్తాను.

*ఛందస్సు : వసనంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(ఉత్తిష్ఠతి. సర్వే, చ. అను-ఉత్తిష్ఠంతి. కృష్ణః, ప్రయాణ-ఉన్ముఖః, పరిక్రామతి = లేస్తాడు. అందరూ వెంబడే లేస్తారు. కృష్ణుడు ప్రయాణ ప్రయత్నంతో నడుస్తాడు.)

(దుర్యోధన-ఆదయః, ప్రయాపయంతః,ఇవ, అనుగమ్య,నిష్క్రాంతాః= దుర్యోధనుడు వాళ్ళు, సాగనంపినట్లుగా వెంట నడచి, నిష్క్రమిస్తారు.)

కృష్ణః (భీష్మద్రోణౌ ప్రతి) మమా నుమతి ర్దీయతామ్.

(భీష్మ-ద్రోణౌ, ప్రతి = భీష్ముడితో, ద్రోణుడితో)

మమ, అనుమతిః, దీయతామ్ = నాకు అనుమతి ఇవ్వండి.

భీష్మః అస్తు. కృష్ణ! ఇదంతు మాం నితాంతం బాధతే.

శాంతాత్మా గురుభక్తః

సత్యాలాపీ గుణాలయో విజయః

తేనాపి భవిష్యతి రణ

ఇత్యస్మాత్ కో విషాదో ఽన్య? 233

అస్తు. కృష్ణ! = అలాగే. కృష్ణా!

ఇదం, తు, మాం, నితాంతమ్, బాధతే = ఇది మాత్రం, నన్ను తెగ బాధిస్తున్నది.

విజయః, శాంత-ఆత్మా, గురు-భక్తః = అర్జునుడు ప్రశాంతమనస్కుడు, గురువులకు భక్తుడు,

సత్య-ఆలాపీ, గుణ-ఆలయః = సత్యవాక్కు, సద్గుణాల కాణాచి.

తేన, అపి, రణః, భవిష్యతి, ఇతి, అస్మాత్, అన్యః, విషాదః, కః? = వాడితో గూడ యుద్ధం చేయవలసి రావటం అనేదానికంటె, వేరే బాధ ఏముంటుంది?

*ఛందస్సు : ఆర్య.*

**ద్రోణ:** శార్ఙ్గధర!

**అహమకరవ మర్జునం ధనుష్మత్-**

**ప్రవర మమానుషశౌర్య మప్రతీపమ్,**

**కథమివ రిపుణేవ తేన యోత్స్యే!**

**మమ తనయో ऽపి న తాదృశః ప్రియో మే.** 234

(శార్ఙ్గధర!= కృష్ణా! *(శార్ఙ్గమనేది కృష్ణుడి ధనుస్సు పేరు.)*

అ-మానుష-శౌర్యం, అర్జునమ్= మానవాతీతశౌర్యవంతుడైన అర్జునుడిని, ధనుష్మత్-ప్రవరమ్, అ-ప్రతీపమ్, అహం, అకరవమ్ = మేటివిలుకానిగా, ఎదురులేనివాడిగా నేను తీర్చిదిద్దాను.

రిపుణా, ఇవ, తేన, కథమ్, యోత్స్యే ? = శత్రువుతో పోరాడినట్లుగా వాడితో నేనెలా యుద్ధం చేసేది?

మమ, తనయః, అపి, మే, తాదృశః, ప్రియః, న = నా కొడుకు కూడ, నాకు వాడంత ఇష్టుడు కాడు.

ఛందస్సు : పుష్పితాగ్ర .

లక్షణం: బేసిపాదాలు – న న ర య, సరి పాదాలు – న జ జ ర గ .

**కృష్ణః** కిం కుర్మః! తత్ర తస్యాప్యయమేవ విషాదః. అనివార్యః ఖలు విధిః! అప్యహం గచ్ఛామి!

**కిం, కుర్మః? తత్ర, తస్య, అపి, అయం, ఏవ, విషాదః. = ఏం చేస్తాం! అక్కడ అతనికీ ఇదే సెంజలి.**

**విధిః, అ-నివార్యః, ఖలు! = దైవం ఆపరానిది గదా!**

**అహం, అపి గచ్ఛామి! = నేను వెళ్ళేదా మరి!**

**ఉభౌ:** అస్తు. గచ్ఛావః పునర్దర్శనాయ. **(నిష్క్రాంతౌ)**

**అస్తు. గచ్ఛావః. పునః-దర్శనాయ = సరే, వెళ్తాము. మళ్ళీ కలుద్దాం.**

**(నిష్క్రాంతౌ = ఇద్దరూ వెళ్ళిపోతారు.)**

**కృష్ణః** **(పరిక్రమ్య)** రాజాన మాసౌధప్రాంత మనుగమ్య కర్ణో ఽయం నిజమందిరం గచ్ఛతి.

తస్మాదయమే వామునా భాషితు ముచితః సమయః

**(పరిక్రమ్య = ముందుకు నడిచి)**

**రాజానం, ఆ-సౌధ-ప్రాంతం, అనుగమ్య = రాజును ఆయన సౌధం దగ్గరదాక సాగనంపి,**

**కర్ణః,అయం, నిజ-మందిరం,గచ్ఛతి.= కర్ణుడు, ఇడుగో తన ఇంటికి పోతున్నాడు.**

**తస్మాత్, అమునా, భాషితుమ్, ఉచితః, సమయః, అయం, ఏవ = కాబట్టి ఇతనితో మాట్లాడడానికి తగిన సమయం ఇదే.**

**(తతః కర్ణః ప్రవిశతి.)**

**( తతః, కర్ణః, ప్రవిశతి = ఆ తర్వాత కర్ణుడు ప్రవేశిస్తాడు.)**

**కృష్ణః** **(సంజ్ఞయాఽఽహూయ)** రాధేయ! ఏకాంతే ముహూర్తమాత్ర కాలం త్వయా సంభాషితు మవకాశం దాస్యసి!

**నిశాముషిత్వా విదురస్య గేహే**

యాస్యామ్యుపప్లావ్య మినోదయే శ్వః
కిం మాం త్వమేవాత్ర సమాగమిష్య-
స్యథాగమిష్యామి గృహం  తవాహమ్!  235

(సంజ్ఞయా, ఆహూయ= సైగచేసి పిలిచి )

రాధేయ! = కర్ణా!

ఏకాంతే, ముహూర్త-మాత్ర-కాలమ్ =  ఒంటరిగా కొంచెం సమయం పాటు

త్వయా, సంభాషితుమ్, అవకాశం, దాస్యసి ! =  నీతో మాట్లాడడానికి అవకాశం ఇస్తావా!  ( *ఇక్కడ కాకుండు.* )

విదురస్య, గేహే, నిశాం, ఉషిత్వా = విదురుడి ఇంట ఈ రాత్రికి ఉండి,

శ్వః, ఇన-ఉదయే, ఉపప్లావ్యం, యాస్యామి = రేపు పొద్దునన్నే ఉపప్లావ్యానికి వెళ్ళిపోతాను.

త్వం, ఏవ, అత్ర, మాం, సమాగమిష్యసి, కిం? = నీవే ఇక్కడ నన్ను కలుసుకొంటావా?

అథ, అహం, తవ, గృహం, ఆగమిష్యామి! =  లేదంటే, నేను నీ ఇంటికి వచ్చేదా!

*ఛందస్సు : ఉపజాతి. 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

కర్ణ: (ఆత్మగతమ్) అయం మమ జన్మరహస్యప్రసంగం కరిష్యతి.
(ప్రకాశమ్) నూనం, తవ ప్రయాణసమయే అహమేవాగత్య
త్వాం ద్రక్ష్యామి.

(ఆత్మగతమ్ = తనలో తాను)

అయం, మమ, జన్మ-రహస్య-ప్రసంగం, కరిష్యతి = ఇతడు నా జన్మ రహస్యం సంగతిని ఎత్తుతాడు.

( ప్రకాశమ్ = పైకి )

నూనం, తవ, ప్రయాణ-సమయే, అహం,ఏవ,ఆగత్య, త్వాం, ద్రక్ష్యామి= తప్పకుండ, నీవు బయలుదేరేటప్పుడు నేనే వచ్చి నిన్ను కలుస్తాను.

కృష్ణః భవతు, తథైవ.

(ఉభౌ నిష్క్రాంతౌ.)

(యవనికా పతతి. )

భవతు, తథా, ఏవ = కానీ, అలాగే.

(ఉభౌ, నిష్క్రాంతౌ. = ఇద్దరూ నిష్క్రమిస్తారు.)

( యవనికా, పతతి = తెర పడుతుంది.)

మార్కణ్డేయప్రసాదస్య పాణ్డవోద్యోగనాటకే

శ్రీకృష్ణదౌత్య నామాఽఙ్క స్తృతీయోఽయమవర్తత.

ఇతి తిరుపతివేంకటకవ్యే: పాణ్డవోద్యోగనాటకస్య సంస్కృతానువాదే తృతీయాఙ్కః

మార్కణ్డేయప్రసాదస్య, పాణ్డవోద్యోగ-నాటకే = మార్కండేయప్రసాద్ వ్రాసిన పాండవోద్యోగనాటకంలో,

శ్రీకృష్ణదౌత్యనామా, అయం, తృతీయః,అంకః, అవర్తత = శ్రీకృష్ణదౌత్యం అనే పేరున్న ఈ మూడవ అంకం ముగిసింది.

ఇతి, శ్రీ తిరుపతివేంకటకవ్యేః, పాణ్డవోద్యోగనాటకస్య, సంస్కృతానువాదే, తృతీయః, అంకః = ఈ విధంగా, శ్రీ తిరుపతి వేంకటకవుల పాండవోద్యోగనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో, మూడవ అంకం ముగిసింది.

-*-

# పాణ్డవోద్యోగే

## అథ

## చతుర్థో ఽఙ్కః

(పాణ్డవోద్యోగే, అథ, చతుర్థ-అంకః = పాండవోద్యోగంలో ఇక నాలుగవ అంకం.)

(తతః ప్రవిశతః కృష్ణ శ్చ కుంతీ చ )

(తతః, కృష్ణః, చ, కుంతీ, చ, ప్రవిశతః = అప్పుడు కృష్ణుడు, కుంతి ప్రవేశిస్తారు.)

కృష్ణః పితృష్వసః! అశ్రావయం నను కౌరవసభాకథావిశేషాన్!

పితృష్వసః! కౌరవ-సభా-కథా-విశేషాన్, అశ్రావయమ్, నను! = అత్తా! కౌరవ సభలో జరిగిన విశేషాలను చెప్పాను కదా!

యుద్ధం నూనం భవిష్య త్యఖిలకురుకులం ప్రాప్తకాలం, సుతా స్తే
జేష్యంత్యేవేతి వక్తుం మమ క ఇవ భవేత్ ప్రత్యయ?, క స్తవాపి ?
భీష్మద్రోణాదియోధాన్ నదహననయనో జేతు మీశోపి శక్తః,
యోద్ధవ్యం వా నవా! త్వం వద తవ హృదయం స్పష్టమిచ్ఛామి వేత్తుమ్. 236

యుద్ధం, నూనం, భవిష్యతి. = యుద్ధం తప్పకుండ జరుగుతుంది.

అఖిల-కురు-కులమ్, ప్రాప్త-కాలమ్. = కురువంశం మొత్తానికీ చేటు మూడింది.

తే, సుతాః, జేష్యంతి, ఏవ, ఇతి, వక్తుమ్, మమ, కః, ఇవ, ప్రత్యయః, భవతి? = నీ కొడుకులే గెలిచి తీరుతారు అని అనటానికి నాకు ఏమని నమ్మకం ఉంటుంది?

తవ, అపి, కః, ప్రత్యయః = నీకు మాత్రం ఏం నమ్మకం?

భీష్మ-ద్రోణ-ఆది-యోధాన్, జేతుమ్, దహన-నయనః,ఈశః,అపి,న,శక్తః= భీష్ముడు, ద్రోణుడు, మొదలైన వీరులను గెలవటానికి,అగ్గికన్ను ఉన్న శివుడైనా చాలడు.

యోద్ధవ్యం, వా, న, వా! త్వం, వద. = యుద్ధం చేయాలా! వద్దా! నీవు చెప్పు.

తవ, హృదయమ్, స్పష్టం, వేత్తుమ్, ఇచ్ఛామి = నీ ఉద్దేశం స్పష్టంగా తెలుసుకో గోరుతున్నాను.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

**కాననేషు గిరికందరేషు వా**

**పౌత్రపుత్రకవధూభి రావస**

**జీవితుం యది సమీహసే సుఖం;**

**ప్రాణవాన్ ఖలు సుఖాని పశ్యతి. 237**

**యది, సుఖం, జీవితుమ్, సమీహసే = నీవు క్షేమంగా బతకగోరుకొంటే గనుక,**

**పౌత్ర-పుత్రక-వధూభిః = మనుమలు, కొడుకులు, కోడళ్ళతో కలిసి**

**కాననేషు, గిరి-కందరేషు, వా, ఆవస. = అడవులలోనో, కొండగుహలలోనో, ఉండండి.**

**ప్రాణవాన్, ఖలు! సుఖాని, పశ్యతి! = ప్రాణంతో ఉన్నవాడు గదా , సుఖాలను అనుభవించగలడు!**

*ఛందస్సు: రథోద్ధత. లక్షణం: ర న ర ల గ .*

**కుంతీ.** దేవకీనందన!తవ జనన్యా వాక్చతురిమాణం సర్వం ప్రదర్శయసి. మయ్యైవ ప్రకటీకారయితు మిచ్ఛసి. న చేత్, కిం త్వం న జానాసి మమాభిప్రాయమ్! గిరికందరేషు వసంతు వా పురమందిరేషు వా, కౌంతేయాః సుక్షత్రియా ఇతి అభిజ్ఞాయంతామ్. కుంతిభోజదుహితుః,పాణ్డురాజస్య పత్న్యాః, పంచానాం శూరాణాం మాతుః,మమ గౌరవం,జ్ఞాతిగేహావాసాత్ గిరికాననివాసేన నాధికం పరిహీయతే. తథాపి, 'నిర్భాగ్య చరిత్రాణాం మాతౄణాం ఉదాహరణీయాం మా న కురుతే' తి మద్వచనేన మత్పుత్రాన్ వద. కార్యాలోచనే పాంచాలీవచన మపి గృహాణేతి ధర్మజం దృఢ ముద్బోధయ.ఇతః పూర్వం మయోపన్యస్తం విదులాచరిత్రం చోదాహృత్య , 'యస్య శౌర్యం

శత్రుజననిరాసాశక్తం తస్య జననీ వంధ్యేతరా న భవతీ' తి తవ మాతా అవదదితి చ తాన్ వద.

దేవకీ-నందన! తవ, జనన్యాః, వాక్-చతురిమాణమ్, సర్వమ్, ప్రదర్శయసి= దేవకీ నందనా! మీ అమ్మ మాటకారితనమంతా చూపిస్తున్నావు!

మయా, ఏవ, ప్రకటీకారయితుమ్, ఇచ్ఛసి. న చేత్, = నా చేతనే బయట పెట్టించాలని అనుకొంటున్నావు. కాకపోతే,
మమ, అభిప్రాయమ్, త్వం, జానాసి, కిం, న! = నా ఉద్దేశం నీకు తెలియదూ?
గిరి-కందరేషు, వసంతు, వా, పుర-మందిరేషు, వా = కొండగుహలలోనే ఉంటారో, ఊరిమేడలలోనే ఉంటారో!
కౌంతేయాః,సుక్షత్రియాః, ఇతి, అభిజ్ఞాయంతామ్= కుంతి కొడుకులు నిక్కమైన క్షత్రియులు అనిపించుకోవాలి.
కుంతిభోజ-దుహితుః, పాణ్డురాజస్య, పత్న్యాః, పంచానామ్, శూరాణాం,మాతుః = కుంతిభోజుడి కూతురిని, పాణ్డురాజు భార్యను, ఐదుగురు వీరులకు తల్లిని ఐన
మమ, గౌరవం = నా గౌరవం,
జ్ఞాతి-గేహ-ఆవాసాత్, గిరి-కానన-నివాసేన, అధికం, న, పరిహీయతే = దాయాదుల ఇంట్లో ఉన్నదానికంటే, కొండ కానలలో ఉంటే ఎక్కువ మాసిపోదు!
తథాపి, నిర్భాగ్య-చరిత్రాణామ్, మాతౄణామ్, ఉదాహరణీయామ్ = ఐనా, దౌర్భాగ్యపు బతుకు బతికిన తల్లులకు ఉదాహరణగా
మామ్, న, కురుత, ఇతి, మత్-వచనేన, మత్-పుత్రాన్, వద = నన్ను చేయ వద్దని నా మాటగా నా బిడ్డలకు చెప్పు.
కార్య-ఆలోచనే, పాంచాలీ-వచనమ్, అపి,గృహాణ, ఇతి = చేయవలసిన పనులనుగూర్చి చర్చలో, ద్రౌపది మాటను గూడ పాటించుమని,
ధర్మజమ్, దృఢమ్, ఉద్బోధయ = ధర్మరాజుకు గట్టిగా నాటుకొనేటట్లు చెప్పు.

ఇతః-పూర్వమ్, మయా, ఉపన్యస్తమ్ = ఇంతకుముందు నేను చెప్పిన విదులా-చరిత్రం, చ, ఉదాహృత్య = విదుల కథను గూడ ఉదాహరణగా చూపించి, యస్య, శౌర్యం, శత్రు-జన-నిరాస-అశక్తం, తస్య, జననీ = ఎవడి శౌర్యం శత్రువులను గెలవటానికి అసమర్థమో, వాడి తల్లి,

వంధ్యా-ఇతరా, న, భవతి, ఇతి, తవ, మాతా, అవదత్, ఇతి, చ = గొడ్రాలికంటె వేరు కాదని మీ అమ్మ అన్నదని కూడ,

తాన్, వద = వాళ్ళకు చెప్పు.

*( మూలభారతంలో ఈ సందర్భంలో కుంతి కృష్ణుడికి చెప్పిన విదులోపాఖ్యానం రసవత్తరం, ఉత్తేజకరం. శత్రువులకు ఓడి, ప్రతీకారానికి వెనుకాడుతున్న సంజయుడు అనే సౌవీరదేశరాజును, అతడి తల్లి విదుల - ప్రేమ, కోపం, పౌరుషం, మందలింపు, ప్రోత్సాహం, ఉత్తేజం, అన్నిటిని కలగలిపి - నిప్పురవ్వలలాంటి మాటలతో ఉపదేశించి, రెచ్చగొట్టి సఫలుణ్ణి చేసిన కథ అది. నాటకాలలో అలాంటివి మొత్తం చెప్పటం కుదరదు గాని, తెలుగు భారతంలో కూడ దానిని తిక్కన వదలిపెట్టాడు. ఆయనే వ్రాస్తే ఎలా ఉండేదో! )*

**కృష్ణః** తథైవ, గమిష్యామ్యహమ్. అనుమన్యస్వ.

తథా, ఏవ. అహం, గమిష్యామి. అనుమన్యస్వ = అలానే. నేను వెళ్తాను, అనుమతించు.

**కుంతీ.** భద్రం తే. (నిష్క్రాంతా)

భద్రం, తే = నీకు శుభం.

(నిష్క్రాంతా = వెళ్ళిపోతుంది.)

**కృష్ణః** (పరిక్రమ్య) క్వాసౌ కర్ణః! నాగతోఽధునాపి?

ఉక్త్వా తు నాన్యథా కర్తా,

నూనం నో ఉత్తరాగమిష్యతి, (నిరూప్య)

అయం సముదితో భాను-,

రయం తస్యాగతః సుతః . 238

( ప్రవిశతి కర్ణః )

( పరిక్రమ్య = కొద్దిగా ముందుకు నడిచి )

క్వ, అసౌ, కర్ణః, అధునా, అపి, న, ఆగతః!= ఎక్కడ ఈ కర్ణుడు! ఇంకా రాలేదే!

ఉక్త్వా, తు, అన్యథా, న , కర్తా. = మాట అని మాత్రం, వేరే రకంగా చేయ్యడు.

నూనం, సః, అత్ర, ఆగమిష్యతి = తప్పక అతడిక్కడికు వస్తాడు.

( నిరూప్య = బాగా గమనించి)

అయం, భానుః, సముదితః, అయం, తస్య, సుతః, ఆగతః = ఇడుగో సూర్యుడూ ఉదయించాడూ, ఇడుగో ఆయన కొడుకూ వచ్చాడు.

*( ఇక్కడ కర్ణుడిని 'సూర్యుడి కొడుకు' అని అనటమే ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగిస్తుంది. నాటకాలలో ఇలాంటివే రసవద్ఘట్టాలు.)*

*ఛందస్సు : అనుష్టుప్పు .*

( కర్ణః, ప్రవిశతి = కర్ణుడు ప్రవేశిస్తాడు . )

**కృష్ణః** **(కర్ణమాలింగ్య)** పైతృష్వస్రీయ! పరమం రహస్య మేకం తవ ఆఖ్యాస్యామి ,అపి సావధానం శ్రోష్యసి!

(కర్ణం, ఆలింగ్య = కర్ణుణ్ణి కౌగిలించుకొని )

పైతృష్వస్రీయ! ఏకం, పరమం, రహస్యం, తవ, ఆఖ్యాస్యామి. = బావా! ఒక గొప్ప రహస్యం నీకు చెపుతాను.

అపి, స-అవధానం, శ్రోష్యసి!= శ్రద్ధగా వింటావూ!

*( పితృష్వసా అంటే మేనత్త . పైతృష్వసేయుడు అంటే, మేనత్త కొడుకు, బావ. ఇందాకటి 'సూర్యుడి కొడుకు' అన్న దానికి తోడు, ఇప్పటి ఈ బావా అన్న*

*పిలుపుకు ప్రేక్షకులు ఇంకా ఉత్కంఠులౌతారు. )*

**కర్ణ:** **(సస్మితమ్)** తవ సంబుద్ధిరేవ ఆఖ్యాతి!. భవతు, వద.

**( స-స్మితమ్= చిరునవ్వుతో )**

**తవ, సంబుద్ధిః,ఏవ,ఆఖ్యాతి. భవతు,వద= నీ పిలుపే చెపుతున్నదిలే! సరే,చెప్పు.**

**కృష్ణః** **వయసి ప్రథమే కుంతీ**

**సూర్యస్య వరా దసూత తనయం త్వామ్,**

**రాధాஉపాలయత,** తతః

**కౌంతేయ స్త్వమసి నైవ రాధేయః** **239**

**ప్రథమే, వయసి, సూర్యస్య, వరాత్, కుంతీ, త్వాం, తనయం,అసూత= బాల్యంలో, సూర్యుడి వరంవలన కుంతి నిన్ను కొడుకునుగా కన్నది.**

**రాధా, త్వాం, అపాలయత = రాధ నిన్ను పెంచింది.**

**తతః,త్వం, కౌంతేయః, అసి, రాధేయః, న, ఏవ = దానివలన, నీవు కుంతికి కొడుకువు. రాధ కొడుకువు కానే కావు.**

***( కుంతికి సూర్యుడి వల్ల కర్ణుడు పుట్టటం అనేది ముందు ముందు కుంతి కర్ణుడితో అనే మాటలలో వివరంగా ఉంటుంది.)***

***ఛందస్సు : ఆర్య (గీతి)***

కానీనస్య చ సహోఢస్య చ, మాతుః పరిణేతైవ పితా భవతీతి విదితసర్వధర్మశాస్త్రస్య తవ నావిదితం నామ. తస్మా ద్యుష్ఠిరాదయ ఇవ త్వం చ పాణ్డవ ఏవ. తదాగత్య తవ భ్రాతృభి స్సహ సుఖం వస. దుర్యోధన స్సంధిం నాంగీకరిష్యతీతి జ్ఞాత్వాపి, తవైత ద్రహస్య మాఖ్యాయ, త్వాం మయా సహ నేతుమేవ మమాగమనోద్దేశ శ్చ.

**కానీనస్య, చ, సహోఢస్య, చ = పెళ్ళికాని స్త్రీకి పుట్టినవాడికీ, పెళ్ళినాటికి**

గర్భవతిగా ఉన్న స్త్రీకి పుట్టిన వాడికీ,

మాతుః, పరిణేతా, ఏవ, పితా, భవతి, ఇతి = ఆ స్త్రీని పెళ్ళాడిన వాడే తండ్రి ఔతాడు అనేది,

విదిత-సర్వ-ధర్మ-శాస్త్రస్య, తవ, న, అ-విదితం,నామ = అన్ని ధర్మశాస్త్రాలూ తెలిసిన నీకు తెలియని విషయం కాదు.

*( ఔరసుడు, స్వయంప్రాప్తుడు, క్షేత్రజుడు, గూఢజుడు, కానీనుడు, పౌనర్భవుడు, దత్తుడు, క్రీతుడు, స్వయందత్తుడు, సహోఢజుడు అని ముఖ్యంగా పది రకాల కొడుకులుంటారు.)*

తస్మాత్, యుధిష్ఠిర-ఆదయః, ఇవ, త్వం, చ, పాణ్డవః, ఏవ = అందువలన, ధర్మరాజువాళ్ళలాగే నీవుకూడ పాండురాజు సంతానానివే.

తత్, ఆగత్య, తవ, భ్రాతృభిః, సహ, సుఖం, వస = కాబట్టి, వచ్చి, నీ తమ్ముళ్ళతో పాటు హాయిగా ఉండు.

దుర్యోధనః, సంధిం, న, అంగీకరిష్యతి, ఇతి, జ్ఞాత్వా, అపి, = దుర్యోధనుడు సంధికి ఒప్పుకోడని తెలిసి కూడ,

తవ, ఏతత్, రహస్యమ్, ఆఖ్యాయ = నీకీ గుట్టు తెలియ జెప్పి

త్వాం, మయా, సహ, నేతుమ్, ఏవ, మమ, ఆగమన-ఉద్దేశః, చ = నిన్ను నాతోపాటు తీసుకొని పోవటమే నా రాకలోని ఆశయం కూడ.

త్వాం సర్వై స్సహ బంధుభి స్తవ కులే స్వీకారయిష్యా మ్యహం,
కుంత్యార్కేణ చ 'సత్యమేత' దితి తే సాక్ష్యం విధాస్యామి చ ,
సేవ్యం ధర్మజభీమఫల్గునయమై స్త్వాం స్థాపయిష్యామి చ
క్ష్మానాథం శశిశుభ్రకీర్తివిమలీభూతాఖిలాశాంతరమ్. 240

సర్వైః, బంధుభిః, సహ, త్వామ్, తవ, కులే, అహం, స్వీకారయిష్యామి = అందరు బంధువులతోపాటే నిన్ను నీ కులం వాళ్ళతో కలుపుకొనేటట్లు నేను చేయిస్తాను.

కుంత్యా, అర్కేణ, చ, ఏతత్, సత్యం, ఇతి, తే, సాక్ష్యం,చ, విధాస్యామి= కుంతితోనూ, సూర్యుడితోనూ, ఇది నిజమని సాక్ష్యం కూడా ఏర్పరుస్తా.

ధర్మజ-భీమ-ఫల్గున-యమైః, సేవ్యమ్ = ధర్మజాదులైదుగురూ సేవించేటట్లు,

శశి-శుభ్ర-కీర్తి-విమలీభూత-అఖిల-ఆశా-అంతరమ్= చంద్రుడిలాంటి తెల్లనికీర్తితో దిక్కులు వెల్లపడేటట్లు,

త్వామ్, క్ష్మా-నాథమ్, స్థాపయిష్యామి,చ = నిన్ను రాజుగా నిలబెడతాను గూడా.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

*(కీర్తి, నవ్వు, తెల్లగా ఉంటాయనీ - అపకీర్తి నల్లగా ఉంటుందనీ - కోపం, తేజస్సూ ఎర్రగా ఉంటాయనీ – కవిసమయాలు . కవిసమయాలు అంటే, కవిత్వంలో కవులు పాటించే సంప్రదాయాలు. కొత్తతరం పాఠకులకోసం ఈ వివరణ.)*

పశ్యాస్మాన్ మాతృపక్షీయాన్,
పాణ్డవా న్స్తవ సోదరాన్.
తత్రాయాహి మయాసార్థం ,
మాతుః ప్రీత్యై భువం వహ . 241

మాతృ-పక్షీయాన్, అస్మాన్, పశ్య. = నీ తల్లివైపు వాళ్ళను మమ్ములను చూడు.

తవ, సోదరాన్, పాణ్డవాన్, పశ్య = నీ తమ్ముళ్ళను పాండవులను చూడు.

మయా, సార్థం, తత్ర, ఆయాహి. = నాతో పాటు అక్కడికి రా.

మాతుః, ప్రీత్యై, భువం, వహ = నీ తల్లి సంతోషపడేటట్లు రాజ్యం ఏలుకో.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

అయాచితలబ్ధ మిదమైశ్వర్యం మా నిరాకురు.
సర్వేషామనుగచ్ఛతాం చ సుహృదా మస్మాదృశానాం, మహీ-
దేవానాం చ జయాశిషః కలయతా, రాజ్యాభిషిక్తే త్వయి;
రాజ్ఞస్తే వ్యజనం గ్రహీష్యతి ముదా ధర్మాత్మజో, వాయుజ-

శ్ఛత్రం వక్ష్యతి, పార్శ్వగౌ చ యమళౌ, యంతా కిరీటీ స్వయమ్. 242

అ-యాచిత-లబ్ధమ్, ఇదం, ఐశ్వర్యమ్, మా, నిరాకురు= అడగకుండ దొరకిన ఈ ఐశ్వర్యాన్ని వద్దనకు.

అస్మాదృశానామ్, సుహృదామ్, సర్వేషామ్,అనుగచ్ఛతామ్ = మాబోటి మిత్రులు అందరూ వెంటరాగా,

మహీ-దేవానాం, చ, జయ-ఆశిషామ్, కలయతామ్ = బ్రాహ్మణులు విజయాశీ ర్వచనాలు పలుకుతూ ఉండగా,

త్వయి, రాజ్య-అభిషిక్తే, రాజ్ఞః, తే = నీవు పట్టాభిషిక్తుడవైనప్పుడు, రాజువైన నీకు,

ధర్మాత్మజః, ముదా, వ్యజనం, గ్రహీష్యతి = ధర్మరాజు ఆనందంగా వీవన వీస్తాడు.

వాయుజః, ఛత్రమ్, వక్ష్యతి = భీముడు గొడుగు పట్టుకొంటాడు.

యమళౌ, పార్శ్వగౌ = నకులసహదేవులు సేవకై పక్కన నిలబడి ఉంటారు.

కిరీటీ, స్వయం,యంతా = *అంతటి* అర్జునుడే స్వయంగా నీ రథం నడపుతాడు .

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

అముం విశేషం చ శృణు.

అగ్నౌ యస్యా జననమభవ ద్యాజ్ఞికే, సర్వభూపా

యస్యాః పాణిగ్రహణసమయే నిర్జితాః ఫల్గునేన,

యస్యాం మోహా త్కృతమియ దసత్, త్వన్నృపేణ త్వయా వా,

తస్యా ష్షష్ఠం మిహిరజ! పతిం కారయిష్యామి చ త్వాం. 243

తస్మాత్ సర్వతోముఖసౌఖ్యావహామ్ తవ పాణ్డవై స్సహ మేళనమ్.

అముం, విశేషం, చ, శృణు = ఈ విశేషం గూడా విను.

యస్యాః, జననమ్, యాజ్ఞికే, అగ్నౌ, అభవత్ = ఏ స్త్రీ యజ్ఞగుండంలో అగ్నినుండి పుట్టిందో,

యస్యాః, పాణి-గ్రహణ-సమయే, సర్వ-భూపాః, ఫల్గునేన, నిర్జితాః = ఏ స్త్రీ వివాహమప్పుడు రాజులందరూ అర్జునుడికి ఓడిపోయారో,

యస్యాం. మోహాత్, త్వత్-నృపేణ, త్వయా, వా, ఇయత్, అసత్, కృతమ్ = ఏ స్త్రీ మీది మోహంతో నీ రాజుగాని నీవుగానీ ఇంత చెట్టపని చేసారో,

మిహిరజ! తస్యాః, త్వామ్, షష్ఠమ్, పతిమ్, కారయిష్యామి , చ = ఓ సూర్యపుత్రా! ఆ స్త్రీకి, నిన్ను ఆరవ భర్తగా చేయిస్తాను కూడా.

తస్మాత్,పాణ్డవైః,సహ,మేళనమ్,తవ,సర్వతః-ముఖ-సౌఖ్య-ఆవహమ్= అందుచేత, పాండవులతో కలవటం అనేది నీకు అన్ని రకాలా  సుఖాలను ఇస్తుంది.

*ఛందస్సు : మందాక్రాంత  .  మ భ న త త గ గ  .  4, 6  ల తర్వాత యతులు.*

**కర్ణ:** వాసుదేవ! మయి సౌహార్ద్రా న్మమ శ్రేయస్కామినా త్వయా ఉఽఽఖ్యాత మిదం రహస్యం తదా కవచకుణ్డలదాననిషేధ ప్రసంగే భగవత స్సూర్యాదేవ కించిదివ జ్ఞాత, మధునా భవత స్సవిస్తరమ్. తథాపి,

వాసుదేవ! మయి, సౌహార్ద్రాత్, మమ, శ్రేయః-కామినా = కృష్ణా! నా మీది ప్రేమతో నా మేలుగోరినవాడపై

త్వయా, ఆఖ్యాతం, ఇదం, రహస్యం = నీవు చెప్పిన ఈ రహస్యం,

తదా, కవచ-కుండల-దాన-నిషేధ-ప్రసంగే =  అప్పుడు, కవచకుండలాలను ఇంద్రుడికి ఇవ్వవద్దని చెప్పేటప్పుడు

సూర్యాత్, భగవతః, ఏవ, కించిత్, ఇవ, జ్ఞాతం. = సూర్యదేవుని ద్వారానే తెలిసీ తెలియనట్లుగా తెలిసింది.

అధునా, భవతః, స-విస్తరమ్, జ్ఞాతం. = ఇప్పుడు నీ ద్వారా వివరంగా తెలిసింది.

తథా, అపి = అలా ఐనా గానీ,

క్షిప్తో జనన్యా శిశురేవ నద్యాం
సూతేన లబ్ధోఽస్మి యదా తదైవ ,
సూతో ఽభవం క్షత్రకులోద్భవో ఽపి,
మాం సూత ఇత్యేవ జనా విదంతి. 244

క్షత్ర-కుల-ఉద్భవః, అపి = రాచకొలంలో పుట్టినవాడనైనా,

శిశుః, ఏవ, జనన్యా, నద్యాం, క్షిప్తః, సూతేన, యదా , లబ్ధః, అస్మి = పసిగుడ్డుగా ఉన్నప్పుడే నా తల్లి నదిలో పారవేస్తే, సూతుడికి ఎప్పుడు దొరికానో,

తదా, ఏవ, సూతః, అభవమ్ = అప్పుడే నేను సూతుడనైనాను.

జనాః, మాం, సూతః, ఇతి, ఏవ, విదంతి = లోకులు నన్ను సూతుడిగా మాత్రమే ఎరుగుదురు.

*(ఈ నదిలో వదిలే విషయంకూడా ముందు ముందు కుంతి మాటలలో స్పష్టంగా తెలుస్తుంది.)*

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .*

సూతగృహిణ్యా స్స్తన్యం
పీత్వా, సూతస్య పిణ్డ మపి భుక్త్వా,
సూతస్త్రీజనితసుతః
కథ మద్య క్షత్రియో ఽహ మితి వక్ష్యే? 245

సూత-గృహిణ్యాః, స్తన్యం, పీత్వా = సూతుడి భార్య పాలు తాగి,

సూతస్య, పిణ్డం, అపి, భుక్త్వా = సూతుడి అన్నం కూడ తిని,

సూత-స్త్రీ-జనిత-సుతః అహమ్ = సూతస్త్రీ ద్వారా కొడుకులను కన్న నేను,

అద్య, అహం, క్షత్రియః, ఇతి, కథం, వక్ష్యే? = ఇప్పుడు , 'నేను క్షత్రియుడను' అని ఎలా చెప్పుకొనేది?

*ఛందస్సు : ఆర్య (గీతి)*

అథవా లోకధర్మరీత్యాపి,
ప్రేమ్ణా మదీయాంగమలం ప్రమార్జితం,
మాత్రా యయా తా మధునా కృతఘ్నవత్,
కథం విమోక్ష్యామి మదేకసంశ్రయాం
క్రియామకృత్వైవ చ పారలౌకికీమ్. 246

అథ, వా, లోక-ధర్మ-రీత్యా, అపి = కాకపోయినా, లోకధర్మాన్ని బట్టి ఐనా గానీ-

యయా, మాత్రా, ప్రేమ్ణా, మదీయ-అంగ-మలం, ప్రమార్జితమ్, తామ్ = ఏ తల్లి వాత్సల్యంతోనా శరీరం మీది మురికిని కడిగిందో, ఆమెను,
మత్-ఏక-సంశ్రయామ్ = నామీదే ఆధారపడి ఉన్నదానిని,
పారలౌకికీం, క్రియామ్, అకృత్వా, ఏవ = ఆమెకు పరలోకక్రియలు చేయకుండనే
కృతఘ్నవత్ = మేలుమరచేవాడిలాగా,
అధునా,కథమ్, విమోక్ష్యామి? = ఇప్పుడు ఎట్లా వదలిపెట్టేది?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

కేషుచిత్త్యక్తలజ్జేషు
బోధయత్స్వపి నామ మాం
ధర్మశృంఖలయా బద్ధమ్
కిం మనోంగీకరోతి మే? 247

( కేషు, చిత్, త్యక్త-లజ్జేషు, మాం, బోధయత్సు, అపి నామ = ఎవరో కొందరు సిగ్గుమాలినవాళ్ళు నాకు ఎక్కజెప్పాలని చూసినా,
ధర్మ-శృంఖలయా, బద్ధం, మమ, మనః, అంగీకరోతి, కిం? = ధర్మం అనే గొలుసుకు కట్టుబడ్డ నా మనసు అందుకు ఒప్పుకొం టుందా!

*ఛందస్సు : అనుష్టుప్పు.*

కృష్ణః కర్ణ! అత ఏవ త్వాం ధర్మవిది త్యవదమ్.
శ్లాఘ్యం వచ స్తవ, న కించి దయుక్త మస్మిన్
కో నామ వక్తి జహి తే స్వజనా నిహేతి?
యై ర్యైః ప్రియై స్సహ వస స్యఖిలై స్త్వదీయై-
స్తై స్తై స్సహైవ తవ సోదరవర్గ మేహి. 248

కర్ణ! అతః, ఏవ, త్వామ్, ధర్మ-విత్-ఇతి-అవదమ్ = కర్ణా! అందుకే నిన్ను ధర్మం తెలిసిన వాడవు అన్నాను.

తవ, వచః, శ్లాఘ్యమ్. అస్మిన్, కించిత్, అ-యుక్తమ్, న = నీవన్న మాట మెచ్చ దగినది. ఇందులో ఇంతగూడ తప్పు లేదు.

తే, స్వ-జనాన్,ఇహ, జహి, ఇతి, కః నామ, వక్తి? = నీ సొంత జనాలను ఇక్కడ వదలివేయుమని ఎవడు మాత్రం అంటాడు ?

ప్రియైః, యైః, యైః, సహ, వససి = నీకు ఇష్టమైనవాళ్ళతో ఎవరెవరితో కలిసి ఉంటున్నావో,

తైః, తైః, త్వదీయైః, అఖిలైః, సహ, ఏవ = ఆయా స్వజనం అందరితో కలిసే

తవ, సోదర-వర్గం, ఏహి = నీ తమ్ముళ్ళతో చేరు.

*ఈ శ్లోకానికి మూలపద్యం మూలనాటకంలో లేదు.*

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

పితేవాధిరథః పార్థైః
సాదరం పరిగృహ్యతామ్.
రాధయా పృథయా యూయమ్
స్యాత ద్వైమాతురా ఇవ. 249

పార్థైః, అధిరథః,పితా, ఇవ, పరిగృహ్యతామ్ = పాండవులు అధిరథుడిని, తమ తండ్రిలాగా ఆదరిస్తారు.

రాధయా, పృథయా, యూయం, ద్వైమాతురాః, ఇవ, స్యాత = రాధతో, కుంతితో, ఇద్దరితో కలిసి మీరంతా ఇద్దరుతల్లుల పిల్లలలాగ ఉండండి.

*ఈ శ్లోకానికి కూడ మూలనాటకంలో పద్యం లేదు.)*

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కర్ణ:** కృష్ణ! నాహం స్వజనపరిత్యాగభీత్యైవం వదామి.

**తిష్ఠంతు నామ పితరౌ సుహృద స్స్వకీయాః**

**దుర్యోధనం మమవిభుం తు కథం జహామి?**

**కామా, ద్భయా దథ వధా, దపి రాజ్య లోభాత్**

**త్యక్ష్యామి చే ద్వద! జనాః కిము మాం క్షమంతే?** **250**

కృష్ణ! అహం, స్వ-జన-పరిత్యాగ-భీత్యా, ఏవం, న, వదామి = కృష్ణా! నేను నావాళ్ళను వదలటానికి భయపడి ఇలా అనటం లేదు.

పితరౌ, సుహృదః, స్వకీయాః, తిష్ఠంతు = తల్లిదండ్రులూ, మిత్రులూ, బంధువులూ అట్లా ఉండనీ.

మమ, విభుమ్, దుర్యోధనం, తు, కథం, జహామి? = నా రాజును దుర్యోధనుడిని ఎలా వదలేది?

కామాత్, అథ, వధాత్, భయాత్, రాజ్య-లోభాత్, అపి, త్యక్ష్యామి, చేత్ = కోరికతోనో, చావంటే భయంతోనో, రాజ్యంమీది ఆశతోనో, నేనతడిని వదలి వేస్తే గనుక,

జనాః, మాం, క్షమంతే కిం? వద = జనం నన్ను క్షమిస్తారా? చెప్పు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

నవా భవతోప్యవిజ్ఞాతం, ఆవయోర్మైత్రీదార్ఢ్యమ్.

మైత్రీం మయా, మమ పరాక్రమ మార్జవం చ
విశ్వస్య యోద్ధుమభికాంక్షతి యో ద్విషద్భ్యః ,
సో ఽసౌ మయా ఽద్య సమయే ఋణమోచనస్య,
త్యాజ్యః కథం ను ? నరకం యది నాహ మీహే. 251

ఆవయోః, మైత్రీ-దార్ఢ్యమ్, భవతః, అపి, అ-విజ్ఞాతం, న,వా = మా ఇద్దరి స్నేహం ఎంత దృఢమైనదో నీకు తెలియనిదీ కాదు.

మయా, మైత్రీమ్, మమ, పరాక్రమమ్, ఆర్జవమ్, చ, విశ్వస్య = నాతో స్నేహాన్ని, నా పరాక్రమాన్ని, నా నిజాయితీనీ నమ్ముకొని,

ద్విషద్భ్యః, యోద్ధుమ్, యః, అభికాంక్షతి = శత్రువులతో యుద్ధం చెయ్యాలని ఎవడు కోరుతున్నాడో,

సః, అసౌ, అద్య, ఋణ-మోక్షణస్య, సమయే = ఆ దుర్యోధనుడిని, ఇప్పుడు , నా ఋణం తీర్చుకొనే సమయంలో,

యది, అహం, నరకమ్, న, ఈహే, కథం, ను, త్యాజ్యః ? = నేనే నరకానికి పోవాలనుకోకపోతే గనుక, ఎలా వదలటం?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

అపి చ, సర్వమిదం లోకాపోహకారణం చ భవిష్యతి. యతః
పార్థే కర్ణభియాఽకరోదిదమితి త్వాం, సూతజో నిస్త్రపం
పార్థోఽస్మీతి వదన్యయావితి జనా మాం , కిం న నిందంతి చ?
ప్రాప్తం యుద్ధ, మిత స్తతోఽపి భవతా మర్తవ్య మేవాధునా
కస్మా ద్వృత్తకళంక మంత్యసమయే లాభం వినై వాచ్యుత!252

అపి, చ, ఇదం, సర్వమ్, లోక-అపోహ-కారణం, చ భవిష్యతి. యతః = పైగా, ఇదంతా ప్రజలకు అపోహకు కారణమౌతుంది గూడ. ఎందువలన అంటే/ఐతే,

పార్థే, కర్ణ-భియా, ఇదమ్,అకరోత్,ఇతి, త్వాం= 'అర్జునుడి విషయంలో కర్ణుడివలన భయంతో ఈ పని చేసాడు.' అని నిన్నూ,

సూతజః, నిః-త్రపమ్ = 'సూతుడి కొడుకైన కర్ణుడు...'

పార్థః, అస్మి, ఇతి వదన్, యయౌ, ఇతి, మాం = 'సిగ్గులేకుండ, నేను కుంతి కొడుకునని చెప్పుకొంటూ వెళ్ళాడు.' అని నన్నూ,

నిందంతి,చ,కిం,న? = తిట్టనుగూడ తిట్టరా?.

యుద్ధమ్, ప్రాప్తమ్. = యుద్ధమా, రానే వచ్చింది.

ఇతః, తతః, భవతా, అపి, అధునా, మర్తవ్యం, ఏవ = ఇటు వైపున్నా, అటువైపున్నా, ఇప్పుడు చావవలసినదే.

అచ్యుత! అంత్య-సమయే, లాభం, వినా, ఏవ, వృత్త-కళంకమ్, కస్మాత్? = కృష్ణా! చివరిదశలో, ఏ లాభమూ లేకుండనే, నడవడికి మచ్చ ఎందుకు?

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ .*

త్రయోదశవర్షాణి సుయోధనస్య నామ్నా సర్వరాజ్యం మహ
మేవ పరిపాలితవాన్. తస్మాద్విషయసుఖేచ్ఛాపి వ్యావృత్తా.

**మమైవైతద్ధితం; కింతు,**
**రాజ్యే లబ్ధే ౭పి వా మయా;**
**శాస్తా సుయోధనో, నాహం;**
**కథం భృత్యో నృపాయతే?** 253

త్రయోదశ-వర్షాణి = పదమూడేళ్ళ పాటు,

సుయోధనస్య, నామ్నా, సర్వ-రాజ్యం, అహం,ఏవ, పరిపాలితవాన్.= దుర్యోధనుడి పేరు మీద మొత్తం రాజ్యాన్ని నేనే పరిపాలించాను.

తస్మాత్, విషయ-సుఖ-ఇచ్ఛా,అపి, వ్యావృత్తా = కాబట్టి ఇంద్రియసుఖాలమీద

కోరిక కూడా తీరి పోయింది.

ఇదం, మమ, ఏవ, హితం. = ఇది -నీవు చెప్పేది- నాకే మేలు చేసేది.

కింతు, మయా, రాజ్యే, లబ్ధే, అపి, వా = కాని, నాకు రాజ్యం దక్కినా,

శాస్తా, సుయోధనః. అహం, న. = దానికి రాజు దుర్యోధనుడే , నేను కాను.

భృత్యః, కథం, నృపాయతే? = బంటు ఎలా రాజుగా ఔతాడు?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

భవితవ్యం చ స్పష్ట మేవ. త్వయి సహాయే పాణ్డవా

ధార్తరాష్ట్రాన్ జేష్యంతి.

**ఆధ్వర్యవే తవ భవిష్యతి యుద్ధ యజ్ఞో**

**జానామి, తస్య పశవో ధృతరాష్ట్ర పుత్రాః ,**

**హోతా ఽర్జునః కురుబలోద్ధతి రాజ్యధారా,**

**స్రు గ్గాణ్డివో, ఽన్య మఖిలం ఘటయిష్యసి త్వమ్** 254

భవితవ్యం, చ, స్పష్టం, ఏవ. = జరగబోయేది కూడ తేటతెల్లమే.

త్వయి, సహాయే, పాండవాః, ధార్తరాష్ట్రాన్, జేష్యంతి = నీవు సహాయుడవై ఉండగా, పాండవులు కౌరవులను గెలుస్తారు.

తవ, ఆధ్వర్యవే, యుద్ధ-యజ్ఞః, భవిష్యతి, జానామి = నీ ఆధ్వర్యవంలో యుద్ధమనే యజ్ఞం జరుగుతుంది, నాకు తెలుసు .

తస్య, ధృతరాష్ట్ర-పుత్రాః. పశవః = ఆ యజ్ఞానికి, కౌరవులే బలిపశువులు.

అర్జునః, హోతా = అర్జునుడే హోత.

కురు-బల-ఉద్ధతిః,ఆజ్య-ధారా= కౌరవసైన్యపు మిడిసిపాటే (ఆహుతుల) ఆజ్యధార.

గాణ్డివః, స్రుక్ = గాండీవమే స్రుక్కు.

అన్యం, అఖిలమ్, త్వం, ఘటయిష్యసి = మిగిలినదంతా నీవు సమకూర్చుతావు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*(స్రుక్కు, స్రువము, అనేవి యజ్ఞంలో ఆహుతులిచ్చే పాత్రలు . ఆహుతులు అగ్ని లో పోసేవాడు హోత. యజ్ఞాన్ని మొత్తాన్ని పర్యవేక్షించే వాడు అధ్వర్యువు. అతని పనే ఆధ్వర్యవం. దీన్నే మనం వాడుకలో, ఆధ్వర్యం అని తప్పుగా వాడుతూ ఉంటాం. కొన్ని యజ్ఞాలలో, మేకలలాంటి పశువులను బలిగా ఇస్తారు. దీన్ని బట్టే, మన వ్యవహారంలో, ఒకడి మేలు కోసం మరొకడు నష్టమో కష్టమో భరించవలసివచ్చినప్పుడు, వాడు బలిపశువైనాడు అనీ, వాడిని బలిపశువుగా చేసారనీ అంటూ ఉంటాం. ఇక్కడ మూలభారతంలో యజ్ఞాన్ని యుద్ధానికి అన్వయించటం చాలా వివరంగా, దాదాపు 23 శ్లోకాలలో ఉంది.)*

నాహమజ్ఞానీ. పాణ్డవా అధర్మభీతా ఇతి చ, కౌరవా ఈర్ష్యాళవ
ఇతి చ జానే.
జ్ఞాత్వాపి  పాణ్డుతనయా ననఘా ననిందం
దుర్యోధనం సదసి తోషయితుం తదాహమ్.
సంస్మృత్య త న్మమ మనః పరితాపతప్తం,
నిద్రాం చ దూరయతి రాత్రిషు మే కదాచిత్.     255

అహం, అజ్ఞానీ, న. = నేనేమీ తెలియని వాడను కాను.

పాణ్డవాః, అ-ధర్మ-భీతాః, ఇతి, చ, కౌరవాః, ఈర్ష్యాళవః, ఇతి,చ,జానే = పాండవులు అధర్మానికి జంకుతారనీ, కౌరవులు అసూయాపరులనీ నాకు తెలుసు.

జ్ఞాత్వా, అపి, తదా, సదసి, దుర్యోధనం, తోషయితుమ్= తెలిసికూడ, అప్పుడు సభలో దుర్యోధనుడిని సంతోషపెట్టటానికి అని,

న-అఘాన్, పాండు-సుతాన్, అనిందమ్ = ఏ పాపమెరగని పాండవులను

తూలనాడాను.

తత్, సంస్మృత్య, పరితాప-తప్తమ్, మమ, మనః = దానిని తలచుకొని,

పశ్చాత్తాపంతో కుమిలిపోయిన నా మనసు ,

కదాచిత్, మే, రాత్రిషు, నిద్రాం, చ, దూరయతి = ఒక్కొక్కసారి నాకు రాత్రులలో

నిద్రను కూడ దూరం చేస్తుంది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

తదాస్తామ్. కథమప్యహం న రాజ్యార్హః . యద్యపి,

**యద్యగ్రజం జ్ఞాస్యతి మాం యుధిష్ఠిరో**

**రాజ్యం పరిత్యక్ష్యతి ధర్మలోలుపః.**

**లోకస్య కిం తన్న మమాపి సమ్మతం.**

**స ఏవ యోగ్యో నను శాసితుం భువం!** 256

తస్మాదేత ద్వృత్తాంత మీషదపి ధర్మజస్య కర్ణం మా ప్రాపయేతి

విజ్ఞాపయామి. అనుమన్యస్వ మాం.

తత్, ఆస్తామ్. = అదట్లా ఉండనీ.

కథమ్, అపి, అహం, రాజ్య-అర్హః, న.= ఎటు వచ్చి, నేను రాజ్యమేలడానికి

తగినవాడను కాను.

యది,అపి = ఐనా కాని,

ధర్మ-లోలుపః, యుధిష్ఠిరః, మాం, అగ్రజమ్, జ్ఞాస్యతి యది = = ధర్మం కోసం

ఆరాటపడే ధర్మరాజు గనుక నేను తనకు అన్నను అని తెలిస్తే,

రాజ్యమ్, పరిత్యక్ష్యతి = రాజ్యం వదలివేస్తాడు *(నాకోసం)* .

లోకస్య, కిం, మమ, అపి, తత్, సమ్మతమ్, న = లోకానికని ఏమిటి, నాకు కూడ

అది నచ్చదు.

**భువమ్, శాసితుమ్, సః, ఏవ, నను,యోగ్యః! = రాజ్యం ఏలటానికి అతడే కదా తగినవాడు!**

***ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .***

**తస్మాత్ = కనుక,**

**ఏతత్,వృత్తాంతమ్,ఈషత్,అపి, ధర్మజస్య,కర్ణం, మా ప్రాపయ,ఇతి,విజ్ఞాపయామి= ఈ వృత్తాంతాన్ని, కొంచెం కూడ, ధర్మరాజు చెవి సోకనీయవద్దని వేడుకొంటున్నా.**

**మాం, అనుమన్యస్వ = నన్ను వెళ్ళడానికి అనుమతించు.**

**కృష్ణః** **(ఆత్మగతమ్)** అహో! దృఢనిశ్చయో ఽస్య! **(ప్రకాశమ్)** వికర్తనతనయ! సర్వం జ్ఞాత్వాఽపి, పూర్వం రావణ ఇవాచరసి. కథంచి దపి సమాధాయ మాం విసర్జయితుం యతమానస్యాపి తవ జయాభిలాషో బాఢ మితి జ్ఞాయత ఏవ. ఇదం చ శృత్వా పునరాలోచయ.

**(ఆత్మగతమ్ = తనలో )**

**అహో! అస్య, దృఢ-నిశ్చయః! = ఆహా! ఏమి ఇతని దృఢనిశ్చయం!**

**( ప్రకాశమ్= పైకి )**

**వికర్తన-తనయ! = సూర్యతనయా!**

**సర్వమ్, జ్ఞాత్వా, అపి, పూర్వమ్, రావణః, ఇవ, ఆచరసి = అంతా తెలిసి కూడ, పూర్వం రావణుడిలాగా చేస్తున్నావు.**

**కథం చి త్, అపి, సమాధాయ, మాం, విసర్జయితుం, యతమానస్య, అపి= ఎలాగో ఒకలాగ సమాధానం చెప్పి నన్ను పంపేయాలని నీవు ప్రయత్నిస్తున్నప్పటికీ, తవ, జయ- అభిలాషః, బాఢం, ఇతి జ్ఞాయతే, ఏవ . = నీకు గెలుపు మీద కోరిక గట్టిగా ఉందని తెలుస్తూనే ఉంది.**

**ఇదం,చ, శృత్వా, పునః, ఆలోచయ = ఇది కూడ విని , మళ్ళీ ఆలోచించు.**

*( ఇక్కడ కవులు కర్ణుడికి రావణుడితో పోలిక పెట్టి చమత్కరించారు గాని, లోకంలో రావణుడికీ, దుర్యోధనుడికీ పోలిక పెడుతూ ఒక నానుడి ఉంది. ‘ ఒకడు తెలిసిన మూర్ఖుడు, అంటే, రావణుడు, మరొకడు తెలియని మూర్ఖుడు, అంటే, దుర్యోధనుడు, అని.)*

సేవాధర్మే నృపపద మహం ప్రాప్తు మర్హామి నేత్యాఽఽ-
క్షేపో యుక్తః కిము? యది మహీం జేష్యసి త్వం నృపాయ,
తస్యా నో వా ప్రభవతు తవ స్వామితా, కిం తు, రాజ్యం
కోవా ఽఽదాతుం కురుపతి రసౌ, య న్మయా దాపితం తే? 257

అహం, సేవాధర్మే = 'నేను సేవాధర్మంలో ఉన్నాను...'

నృప-పదమ్, ప్రాప్తుమ్, న,అర్హామి, ఇతి, ఆక్షేపః, యుక్తః, కిము? = 'రాజపదవి పొందటానికి తగను.' అనే ఆక్షేపం సరైనదేనా?

యది త్వమ్, నృపాయ, మహీం, జేష్యసి,

తస్యాః, స్వామితా, తవ, నో, ప్రభవతు, వా = ఒకవేళ నీవు నీ రాజుకోసం రాజ్యం సంపాదిస్తే, దానిమీద ఆధిపత్యం నీకు కలగదేమో!

కిం,తు, యత్,రాజ్యం, మయా, తే,దాపితం = కాని, ఏ రాజ్యం నీకు నాచేత ఇప్పించబడినదో,

ఆదాతుమ్,అసౌ,కురు-పతిః, కః,వా?= అది తీసుకోవటానికి ఈ దుర్యోధనుడు ఎవరని?

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4,6 ల తర్వాత యతులు.*

వాగ్భిర్భీతిం తవ జనయితుం జాతు నైష ప్రయత్నః,
యుష్మాన్ సర్వాన్ కథమపి రణే సంహరిష్యంతి పార్థాః
సంఖ్యాతీతై శ్శకుననిచయై సూచ్యతే త ద్భవిష్యత్,
తస్మాన్మోఢ్యం త్యజ తవ,మయాసార్థ మాయాహి పార్థాన్.258

ఏషః, తవ, వాగ్భిః, భీతిమ్, జనయితుమ్, ప్రయత్నః, జాతు, న = ఇది, నీకు మాటలతో బెదరు పుట్టించటానికి చేసే ప్రయత్నం కానే కాదు.

కథం, అపి, రణే, యుష్మాన్, సర్వాన్, పార్థాః, సంహరిష్యంతి = ఎలాగూ, యుద్ధంలో మిమ్మల్నందరినీ పాండవులు చంపుతారు.

సంఖ్యా-అతీతైః, శకున-నిచయైః, తత్, భవిష్యత్,సూచ్యతే = లెక్కకందని శకునాలనుబట్టి, ఆ భవిష్యత్తు తెలుస్తూనే ఉంది.

తస్మాత్, తవ, మౌఢ్యం, త్యజ. మయా , సార్థం, పార్థాన్, ఆయాహి = అందువల్ల, నీ మూఢత్వం వదలిపెట్టు. నాతోపాటు పాండవుల దగ్గరకు రా.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తర్వాత యతులు.*

యుగే ష్వతీతేషు న చేదృశో రణో,
రథీ చ గాణ్డీవిసమః శ్రుతో న వా,
ఏవం తు మాభూత్ కథితం జనై ర్భువి
ప్రాప్యాథ పార్థాన్ జగతాం సుఖం కురు. 259

అతీతేషు, యుగేషు = 'గడచిన యుగాలలో.....,'

ఈదృశః, రణః చ, న, గాణ్డీవి-సమః, రథీ, చ , న శ్రుతః, వా = 'ఇలాంటి యుద్ధం గాని, అర్జునుడి అంతటి రథికుడు గాని, ఉన్నట్లు వినబడనైనా లేదు.'

ఏవం, తు, భువి, జనైః, కథితం, మా భూత్ = ఇలా అని మాత్రం లోకంలో జనులు చెప్పుకోవటం జరగకుండు గాక!

అథ, పార్థాన్, ప్రాప్య, జగతామ్, సుఖం, కురు = ఇక పాండవులను చేరి, లోకాలకు మేలు కలిగించు.

*అంటే, యుద్ధం జరగనూ కూడదూ, అర్జునుడిచేతిలో అందరూ చావనూ కూడదూ. నీవు అటు వస్తే యుద్ధం ఆగి, ప్రజలు సుఖిస్తారు – అని భావం.*

ఛందస్సు : ఉపజాతి. 1, 2 పాదాలు వంశస్థం – జ త జ ర. 3, 4 పాదాలు

ఇంద్రవంశం – త త జ ర.

ఇక్కడ, మూలనాటకంలోని పద్యంలో భావం అస్పష్టంగా ఉంది. 'కృతం, త్రేత, ద్వాపరం గడిచాయి. ఇలాంటి యుద్ధాన్ని కాని, అర్జునుడి వంటి యోధుడిని కాని, ఇంతకు ముందు ఎవరూ ఎక్కడా చూసి ఎరుగరు – అన్న రీతి వెల్లడి ఔతుంది, నీవు ఇటువైపు రా.' అని అర్థం వచ్చే మాటలు అక్కడ ఉన్నా యి. కర్ణుడు పాండవుల వైపు పోతే, అర్జునుడికి అంతటి పేరు రావటం ఏమిటి ? కర్ణుడు పక్షం మారితే, మొదలు యుద్ధమే ఉండేది కాదేమో కదా!

సంస్కృతమూలభారతంలో ఈ సందర్భంలో "న తదా భవితా త్రేతా న కృతం ద్వాపరం న చ." అని నాలుగైదు సార్లు ఉన్న ది. దానికి నీలకంఠవ్యాఖ్యలో, త్రేత మొదలైన పదాలను యుగాల పేర్లగా తీసుకొని, వాటిని యుగధర్మ పరంగా అన్వయించి, 'అర్జునుడు, ఇతరపాండవులు, యుద్ధంలో విజృంభించినప్పుడు, కృతం ఉండదు, త్రేత ఉండదు, ద్వాపరం ఉండదు. అనగా కౌరవులకు కృతయుగకామ్యమైన మోక్షం దక్కదు, అప్పటికే వాళ్లకు ధర్మభ్రంశం ఉండనే ఉన్న ది గనుక త్రేతాప్రధానకామ్యమైన ధర్మ మూ దక్కదు, పైగా ద్వాపరప్రధానకామ్యమైన అర్థకామాలు కూడ దక్కవు, ఎందుకంటే వాళ్ళకు యుద్ధంలో మరణం తప్పదు గనుక.' అని చెప్పారు. ఇది కూడ కొంత అస్పష్టంగానే ఉన్న ది. క్షత్రియోచితమైన యుద్ధమరణం పొందినవాడికి ధర్మం దూరం కావడమేమిటి? ''ఉండదు' అని మూలంలో స్పష్టంగా ఉన్న దానికి, తెలుగు నాటకంలో కాలపరంగా 'అరిగె, జరిగె' అని భూతార్థంలో ఎందుకు వ్రాసారో! ఒకవేళ ఈ కృతత్రేతాద్వాపర శబ్దాలు జూదంలో వాడే పాచికల పేర్లేమో! "అర్జునుడు యుద్ధంలోనికి దిగినప్పుడు మీ పాచికలాటలు అక్కడ పనికిరావు." అని మూలభారతభావమేమో! మనకు ఈ తెలుగు నాటకభావం ఇక్కడ ప్రధానం గనుక, నాకు పైవిధంగా వ్రాయటం సమంజసం అనిపించింది. నాది పొరబాటైతే,

*పెద్దలు మన్నించి సవరణ తెలియపరచాలి. )*

సుయోధనస్య యుద్ధాభిమతస్య ప్రథమావలంబనమ్
త్వమేవేతి త్వం చ జానాసి.

**ఏతావత స్త్వం నను ముఖ్యహేతుః!**
**న కేవల స్త్వం తు విపద్యసే உద్య,**
**సర్వే చ నంక్ష్యంతి కృతా త్త్వయా உహో!**
**కిం మిత్రధర్మస్య భువః కథా కా?** **260**

**సుయోధనస్య, యుద్ధ-అభిమతస్య = దుర్యోధనుడి యుద్ధవాంఛకు ప్రథమ-అవలంబనమ్, త్వం, ఏవ, ఇతి, త్వం, చ, జానాసి = మొట్టమొదటి దన్ను నీవే అని, నీకూ తెలుసు.**

**ఏతావతః, ముఖ్య-హేతుః, త్వం, నను! = ఇంతటికీ ముఖ్యకారణం నీవు కాదా! అద్య, కేవలం, త్వం, తు, న, విపద్యసే = ఇప్పుడు మరి, నీవు ఒక్కడవు మాత్రమే చావటం లేదు.**
**అహో! త్వయా, కృతాత్, సర్వే, చ, నంక్ష్యంతి = అయ్యో! నీవు చేసినదానికి, అందరూ చావబోతున్నారే!**
**మిత్ర-ధర్మస్య,కిం? భువః, కథా,కా?= స్నేహధర్మానికేమిలే! లోకం సంగతి ఏమిటి?**
***ఛందస్సు : ఉపజాతి . 2 వ పాదం ఇంద్రవజ్ర - జ త జ గ గ . 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర - త త జ గ గ .***

యది సుయోధన పరిత్యాగే నైతద్యుద్ధం న నివారయసి చేత్, సర్వక్షత్రియకులాంతకస్య, అస్య సమరస్య చ, దేశక్షోభస్య చ త్వమేవ కారక ఇతి దుష్కీర్తిం వ్రజిష్యసి. అతీతావసరః పశ్చాత్తాపో నిష్ప్రయోజనః. తతో உధునైవ ప్రబోధయ

ఆత్మానమ్. మా ప్రతివాక్యం వద.

సుయోధనస్య, పరిత్యాగేన, ఏతత్, యుద్ధమ్, యది, న, నివారయసి, చేత్ = దుర్యోధనుడిని విడచిపోవటం ద్వారా ఈ యుద్ధాన్ని గనుక నివారించక పోయావో,

సర్వ-క్షత్రియ-కుల-అంతకస్య, అస్య, సమరస్య, చ = అన్ని క్షత్రియవంశాలనూ నాశనం చేసే ఈ యుద్ధానికీ,

దేశ-క్షోభస్య, చ = దేశంలో అలజడికీ,

త్వం, ఏవ, కారకః, ఇతి, దుష్కీర్తిమ్, వ్రజిష్యసి! = నీవే కారకుడవు-అన్న అపకీర్తిని మోస్తావు!

అతీత-అవసరః, పశ్చాత్తాపః, నిష్ప్రయోజనః.= తరుణం తప్పిన పశ్చాత్తాపంవలన ఉపయోగం ఉండదు.

తతః, అధునా, ఏవ, ఆత్మానమ్, ప్రబోధయ, ప్రతివాక్యం, మా, వద = కాబట్టి ఇప్పుడే మేలుకో. ఇంక మారు మాట్లాడకు.

**కర్ణ:** నందనందన! న కించిదపి సత్యదూరం తవ వాక్యేషు. సర్వం తథైవ భవిష్యతి యథా త్వం వదసి. ఏతావ జ్ఞానత స్తే కర్ణస్య మనోనిశ్చయో ఽపి కథంనామాగోచరః ? పునః కస్మాన్మాం నిర్బధ్నాసి?

నందనందన! తవ, వాక్యేషు, సత్య-దూరమ్, కించిత్,అపి,న= కృష్ణా! నీ మాటలలో నిజం కానిది కొంచెం కూడ లేదు.

త్వం, యథా, వదసి, సర్వం, తథా, ఏవ, భవిష్యతి = నీవు ఎలా అంటున్నావో అంతా అలానే జరగబోతుంది.

ఏతావత్, జానతః, తే = ఇంత తెలిసి ఉన్న నీకు,

కర్ణస్య, మనః-నిశ్చయః,అపి,కథం, అగోచరః,నామ?= కర్ణుని మనసులో నిర్ణయం మాత్రం ఎలా తెలియకుండ ఉంటుందీ అని!

పునః,కస్మాత్, మాం,నిర్బధ్నాసి?= ఐనా మరి, ఎందుకు నన్ను ఒత్తిడి చేస్తావు?

ప్రాప్తే ఽస్మిన్ నృపనాశనే వయమమీ కాలేన సంచోదితా-
శ్చత్వారః ఖలు హేతవః, కురుపతి, ర్భ్రాతా, సఖా, మాతులః,
నాస్త్యస్మిన్ వ్యతిరిక్త మీషదపి,కిం కుర్యాం ను! వీక్షే ఽహ మ-
ప్యుత్పాతాన్ శకునాని,నిశ్చితఫలం యేషాం కురూణాం క్షయః 261

అస్మిన్, ప్రాప్తే, నృప-నాశనే = ఈ వచ్చిపడ్డ క్షత్రియవిధ్వంసం విషయంలో, కాలేన, సంచోదితాః, అమీ, చత్వారః = యముడు ప్రేరేపించిన ఈ నలుగురం - కురు-పతిః, భ్రాతా. సఖా, మాతులః, వయం, ఖలు ,హేతవః, = రాజు, తమ్ముడు, నేను, శకుని - మేము గదా కారకులం!

అస్మిన్, వ్యతిరిక్తమ్, ఈషత్, అపి, న = ఇందులో కాదనేది సుంతకూడ లేదు.

కిం, కుర్యాం ను! అహం, అపి, ఉత్పాతాని, శకునాని, వీక్షే = ఏం చేసేది! నేను కూడా ఉత్పాతాలూ, శకునాలూ చూస్తూనే ఉన్నా.

యేషామ్, నిశ్చిత-ఫలమ్, కురూణాం, క్షయః = వాటి ఫలితం, నిశ్చయంగా, కౌరవుల నాశనమే.

ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . *12 తర్వాత యతి.*

కాలాన్ను! దైవనియమాన్ను! పురాకృతాన్ను!
నాంగీకరోతి హృదయం మమ పార్థపక్షం.
నశ్యంతు నామ యుధి శస్త్రహతా నరేంద్రాః,
దృష్టాంతవ ద్భవతు సర్వ మిదం జనానామ్. 262

కాలాత్, ను! దైవ-నియమాత్, ను! పురాకృతాత్, ను! = కాలం కొద్దో! విధి కట్టడి వలననో! చేసుకొన్న కర్మవలననో!

మమ, హృదయమ్, పార్థ-పక్షమ్, న, అంగీకరోతి = నా మనసు పాండవుల వైపునకు ఒప్పటం లేదు.

యుధి, శస్త్ర-హతాః, నరేంద్రాః, నశ్యంతు నామ! = యుద్ధంలో పొడుచుకొని రాజులు చస్తే చావనీ!

ఇదం, సర్వమ్, జనానామ్, దృష్టాంతవత్, భవతు! = ఈ కథ అంతా ప్రజలకు ఒక ఉదాహరణ లాగా ఉండిపోతుంది !

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

కృష్ణః (నైరాశ్యం ప్రకటయన్)

పృథివీ ప్రాప్తవినాశా

న తు చే, త్కర్ణో ఽపి నానునేయః కిం?

ప్రాయో వినాశకాలే

హిత మహిత మివాహితం హిత మివాస్తి. 263

(నైరాశ్యమ్, ప్రకటయన్ = నిరాశను సూచిస్తూ)

పృథివీ, ప్రాప్త-వినాశా. = భూమికి చేటుకాలం వచ్చింది.

న, తు, చేత్, కర్ణః, అపి, అనునేయః, న, కిం? = కాకపోతే, కర్ణుడు గూడ నచ్చజెప్పరానివాడౌతాడ! ( = అంకెకు రానివాడౌతాడా!)

*( బండికి కట్టటానికి వీలుగా బండి కాడి కిందకు ఎద్దు రావటాన్ని అంకెకు రావటం అంటారు. ఒకడు తనకు ఇతరులు చెప్పిన మాటలను విని ఆ ప్రకారం చెయ్యటానికి ఒప్పుకొంటే, అంకెకు వచ్చాడు అంటారు . )*

ప్రాయః, వినాశ-కాలే = సాధారణంగా, చేటుకాలం వచ్చినప్పుడు,

హితమ్, అ-హితమ్, ఇవ, అ-హితమ్, హితమ్, ఇవ, అస్తి = మంచి చెడ్డలాగానూ, చెడ్డ మంచిలాగానూ, కనిపిస్తుంది.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

కర్ణ: (అశృణ్వన్నివ) కృష్ణ!

ద్రక్ష్యామి క్షితిపపశౌ రణాధ్వరే ఽస్మిన్

**తీర్ణే త్వాం భువి కుశలో, ముదా కృతార్థః,**

**ఆత్మానం నృపతిఋణా ద్విమోచ్య తృప్తః**

**స్వర్గే వా రణహతవీరవాసయోగ్యే** 264

మమ గంతు మనుజ్ఞాం దేహి.

**(అ-శృణ్వన్, ఇవ = విననివాడి లాగా)**

**కృష్ణ! = కృష్ణా!**

**క్షితిప-పశౌ, అస్మిన్, రణ-అధ్వరే, తీర్ణే = రాజులే బలిపశువులుగా జరిగే ఈ యుద్ధ యజ్ఞాన్ని కడవగా ( = దాటబడగా)**

**కృతార్థః, కుశలః, ముదా, త్వాం, భువి, ద్రక్ష్యామి = కృతార్థుడనై, క్షేమంగా, సంతోషంగా నిన్ను ఈ భూమిమీద  చూస్తాను.**

**నృపతి-ఋణాత్, ఆత్మానమ్, విమోచ్య, తృప్తః = లేదా, నా రాజు ఋణం తీర్చుకొని తృప్తిపడి,**

**రణ-హత-వీర-వాస-యోగ్యే, స్వర్గే, వా, ద్రక్ష్యామి = యుద్ధనిహతులైన  వీరులకు వాసయోగ్యమైన వీరస్వర్గంలో నైనా చూస్తాను.**

***ఛందస్సు: ప్రహర్షిణీ. లక్షణం: మ న జ ర గ.  3 తరువాత యతి .***

**గంతుమ్, మమ, అనుజ్ఞాం దేహి= పోవటానికి నాకు సెలవివ్వు.**

**కృష్ణః** అస్తు. గమ్యతామ్.

**అస్తు, గమ్యతామ్ = సరే, వెళ్ళు .**

**కర్ణ:** **(నిష్క్రాంతః )**

**(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)**

**(తతః ప్రవిశతి దూరతః కుంతీ)**

**(తతః, కుంతీ, దూరతః, ప్రవిశతి = ఆ తరువాత, కొంత దూరంగా కుంతి**

ప్రవేశిస్తుంది.)

**కృష్ణః** **(ఆత్మగతమ్)** అథ యుద్ధం నిశ్చితమేవ. సర్వప్రయత్న మకరవమ్. లోకా మాం న నిందిష్యంతి. **(పరిక్రమ్య, అగ్రతో దృష్ట్వా)** సేయం కుంతీ పాణ్డవ మాతా ఇత ఏవాగచ్ఛతి. మాతృప్రబోధబలేనా ప్యయం నివర్త్యతే వా! **(ఆలోచ్య)** నైవ. కర్ణః ఖల్వయం !

**(ఆత్మగతమ్ = తనలో తాను)**

**అథ, యుద్ధమ్, నిశ్చితమ్, ఏవ. = ఇక యుద్ధం తప్పదు.**

**సర్వ-ప్రయత్నమ్, అకరవమ్. = అంతా ప్రయత్నమూ చేసాను.**

**లోకాః, మాం, న, నిందిష్యంతి = జనం నన్ను తప్పు పట్టరు.**

**(పరిక్రమ్య, అగ్రతః, దృష్ట్వా = నడిచి, ముందు చూసి)**

**సా, ఇయం, పాణ్డవ-మాతా, కుంతీ, ఇతః, ఏవ, ఆగచ్ఛతి. = అదుగో, పాండవుల తల్లి కుంతి ఇటే వస్తూ ఉంది.**

**మాతృ-ప్రబోధ-బలేన, అపి,అయం, నివర్త్యతే,వా!= తల్లి మాటల ప్రభావం ఇతడిని మళ్ళిస్తుందేమో!**

**( ఆలోచ్య = ఆలోచించి )**

**న, ఏవ. అయం, కర్ణః, ఖలు! = కానే కాదు . ఇతడు కర్ణుడు గదూ! )**

**అముం జనన్యా జనకేన వా స్వయమ్**
**ధర్మాత్ పథో భ్రంశయితుం న శక్యతే**
**మృత్యుం యశో వా నతదన్య మిచ్ఛతి.**
**ప్రాణాస్ తృణేనాపి న తోలయత్యసౌ.** 265

**జనన్యా, వా, స్వయమ్, జనకేన, వా = తల్లిచేత గానీ , సాక్షాత్తూ తండ్రిచేతనే కానీ, అముమ్, ధర్మాత్, పథః, భ్రంశయితుమ్, న, శక్యతే = ఇతడిని ధర్మమార్గంనుండి**

**తప్పించటానికి వలను గాదు.**

**మృత్యుమ్, యశః, వా . తత్-అన్యమ్, అసౌ, న, ఇచ్ఛతి.= రూపుమాయటమో, లేక పేరుమోయటమో! వేరొకటి ఇతడు కోరడు.**

**ప్రాణాన్, తృణేన, అపి, న, తోలయతి = ప్రాణాలను గడ్డిపరక పాటిగా కూడ ఎంచడు.**

***ఛందస్సు: ఉపజాతి . 1 వ పాదం వంశస్థం – జ త జ ర , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ ర.***

భవతు. అహం గత్వా యదిహ ప్రవృత్తం తత్సర్వం కుంతీప్రబోధం చ ధర్మజాయ నివేదయిష్యామి. **(నిష్క్రాంతః)**

**భవతు, అహం, గత్వా = సరే కానీ. నేను వెళ్ళి**

**ఇహ, యత్, ప్రవృత్తం, తత్, సర్వమ్, కుంతీ-ప్రబోధం, చ = ఇక్కడ జరిగిన విషయం అంతటిని, కుంతి చేసిన ఉపదేశమునూ,**

**ధర్మజాయ, నివేదయిష్యామి = ధర్మరాజుకు తెలియపరుస్తాను.**

**(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు )**

**కుంతీ.** **(పరిక్రమ్య,ఆత్మగతమ్)** కష్టంఖలు! కింకరోమ్యహమ్? కర్ణార్జునయోః కతరేణ కస్య వధోఽపి మమ దుఃఖహేతు రేవ. తతః కథంచిత్,కర్ణం ప్రతిబోధ్య,తం ధర్మజపక్షం గ్రాహయిష్యామి. అస్మా ద్ధృతే కౌరవయోధానాం కోపి న పాణ్డవానాం భయావహః. కురువృద్ధా శ్చ గురవ శ్చ సర్వే తేషు సదా వత్సలా ఏవ. తదస్య పరివర్తనేన సర్వేషాం భద్రం భవతి. **(నిరూప్య) ఏష మమ ప్రథమతనయో** నదీతటే సూర్యదేవ ముపాస్తే.

**(తతః ప్రవిశతి యథోక్తం కర్ణః )**

(పరిక్రమ్య, ఆత్మగతమ్ = ముందుకు నడిచి, తనలో తాను )

కష్టం, ఖలు! = అపాయం వచ్చిపడిందే!

అహం, కి, కరోమి! = నేను ఏమి చేసేది?

కర్ణ-అర్జునయోః, కతరేణ, కస్య, వధః, అపి, మమ, దుఃఖ-హేతుః, ఏవ= కర్ణార్జునులలో, ఎవరి చేతిలో ఎవరి చావైనా నాకు దుఃఖకారణమే.

తతః, కథం, చిత్, కర్ణం, ప్రతిబోధ్య = అందుకని, ఎలాగైనా కర్ణుడికి తెలియజెప్పి

తం, ధర్మజ-పక్షం, గ్రాహయిష్యామి. = వాడిని ధర్మరాజు వైపు చేర్పిస్తాను.

అస్మాత్, ఋతే, కౌరవ-యోధానామ్, కః, అపి = వీడు తప్ప, కౌరవవీరులలో ఇంకెవ్వడు కూడ,

పాణ్డవానామ్, భయావహః, న = పాండవులకు బెదురు పుట్టించే వాడు లేడు.

కురు-వృద్ధాః, చ, గురవః, సర్వే,చ, సదా, తేషు, వత్సలాః, ఏవ = కురువృద్ధులూ, గురువులూ అందరు గూడ ఎప్పుడూ వాళ్ళమీద ప్రేమ ఉన్నవాళ్ళే.

తత్, అస్య, పరివర్తనేన, సర్వేషామ్, భద్రం, భవతి = కాబట్టి వీడు అటు మారటంతో అందరకూ మేలౌతుంది.

(నిరూప్య=చూసి, నిర్ధారించుకొని)

ఏషః, మమ, ప్రథమ-తనయః, నదీ-తటే, సూర్య-దేవమ్, ఉపాస్తే = ఇడుగో, నా పెద్దకొడుకు నది గట్టున సూర్యుడిని ఆరాధిస్తూ ఉన్నాడు.

(తతః, యథా-ఉక్తం, కర్ణః, ప్రవిశతి = తర్వాత, పైన చెప్పినట్లు కర్ణుడు ప్రవేశిస్తాడు.)

**కుంతీ.** (సమీపం గత్వా తిష్ఠతి)

(సమీపం, గత్వా, తిష్ఠతి = దగ్గరకు వెళ్ళి ఉంటుంది )

**కర్ణ:** (ధ్యానం సమాప్య, ఉత్థాయ,కుంతీం దృష్ట్వా) భవతి!మహారాజ్ఞి! పాణ్డుపత్ని! అధిరథతనయో రాధేయో వసుషేణో ఽహ మభివాదయే. (ప్రణమతి)

**(ధ్యానం, సమాప్య, ఉత్థాయ, కుంతీం, దృష్ట్వా = ధ్యానం ముగించి, లేచి, కుంతిని చూసి)**

**భవతి! మహారాజ్ఞి! పాణ్డుపత్ని! = అమ్మా! మహారాజ్ఞీ! పాండుమహిషీ!**

**అధిరథ-తనయః, రాధేయః, వసుషేణః, అహమ్, అభివాదయే = అధిరథుడి సంతానమూ,రాధ కొడుకూ ఐన వసుషేణుడను, నేను నమస్కరిస్తున్నాను.**

**( ప్రణమతి=నమస్కారం చేస్తాడు.)**

**కుంతీ.** **(ఉత్థాప్య, ఆలింగ్య)** వత్స! కర్ణ! న రాధేయ స్త్వమ్. కౌంతేయ స్తత్రాపి జ్యేష్ఠోఽసి. బాల్యే మమ పాలకపితుః కుంతిభోజస్య గృహే వసంత్యా మయా సమ్యగారాద్ధేనాతిథినా ప్రసన్నేన దుర్వాసోమహామునినోపదిష్టస్య, ఇష్టదేవతానుగ్రహపుత్రలాభ ఫలస్య మంత్రస్య మహిమానం పరిశీలితుమ్ భాస్కరదేవ ఆహూతః. అమోఘాగమనస్య తస్య భగవతః ప్రసాదేనోపలబ్ధం త్వా మహ మనూఢా కౌలీనభీత్యా సమీపస్థాయాం నద్యాం వ్యసర్జయమ్. తేజసైవ ప్రభాకరసంభవత్వం ప్రదర్శయంతం సహజకవచకుణ్డలభాసమానం ప్రథమపుత్ర మపి లోకనిందా భయేన త్యక్తవత్యాః మమాపరాధమ్ మాత్మస్స్నేహేద హృపరిగణయన్, త్వం తవానుజాన్ ప్రాప్య తై స్సహ సుఖం రాజ్యం పరిపాలయస్వ.

**(ఉత్థాప్య, ఆలింగ్య = లేపి, కౌగిలించుకొని)**

**( వత్స! కర్ణ! త్వం, రాధేయః, న = నాయనా, కర్ణా! నీవు రాధ కొడుకువు కాదు. కౌంతేయః. తత్ర, అపి, జ్యేష్ఠః, అసి = కుంతి కొడుకువు. అందునా పెద్దవాడవు. బాల్యే, మమ, పాలక-పితుః, కుంతిభోజస్య, గృహే, వసంత్యా, = చిన్నప్పుడు, నా పెంపుడుతండ్రి కుంతిభోజుడి ఇంట్లో ఉండగా,**

అతిథినా,దుర్వాసః-మహా-మునినా=అతిథిగా వచ్చిన దుర్వాసుడనే మహాముని,

మయా, సమ్యక్-ఆరాద్ధేన, ప్రసన్నేన, ఉపదిష్టస్య = తనను నేను బాగా సేవించినందుకు సంతోషించి నాకు ఉపదేశించినదీ,

ఇష్ట-దేవతా-అనుగ్రహ-పుత్ర-లాభ-ఫలస్య = కోరుకొన్న దేవత దయతో కొడుకును పొందే ఫలితమిచ్చేదీ, ఐన,

మంత్రస్య, మహిమానం, పరిశీలితుమ్, భాస్కర-దేవః, ఆహూతః = మంత్రపు మహిమను చూద్దామని సూర్యభగవానుడిని పిలిచాను.

అమోఘ-ఆగమనస్య,తస్య, భగవతః, ప్రసాదేన-ఉపలబ్ధం, త్వామ్ = వస్తే ఊరక పోని ఆ స్వామి దయ వలన పుట్టిన నిన్ను,

అనూఢా, అహమ్, కౌలీన-భీత్యా = అప్పటికి పెళ్ళికాని నేను, లోకనిందకు జంకి,

సమీపస్థాయాం, నద్యాం, వ్యసర్జయమ్ = దగ్గరలో ఉన్న నదిలో వదలిపెట్టాను.

సహజ-కవచ-కుణ్డల-భాసమానమ్ = పుట్టుకతోనే ఉన్న కవచమూ, కుండలాలతో మెరిసిపోతూ,

తేజసా, ఏవ, ప్రభాకర-సంభవత్వమ్, ప్రదర్శయంతమ్= తేజస్సును బట్టే, సూర్యుడి కొడుకు అనే లక్షణాన్ని చాటుకొంటున్న నిన్ను,

ప్రథమ-పుత్రమ్, అపి = తొలి బిడ్డవైనప్పటికీ,

లోక-నిందా-భయేన, త్యక్తవత్యాః, మమ, అపరాధమ్ = లోకంలో నిందపడతానన్న భయంవలన వదలిపెట్టిన నా తప్పును,

మాతృ-స్నేహాత్, అపి, అపరిగణయన్= తల్లిమీద నీకు ఉన్న ప్రేమనుబట్టి ఐనా పట్టించుకోకుండ,

త్వం, తవ, అనుజాన్, ప్రాప్య, తైః, సహ, సుఖం, రాజ్యం, పరిపాలయస్వ= నీవు నీ తమ్ముళ్ళను జేరి, వాళ్ళతో కలిసి హాయిగా రాజ్యం పరిపాలించుకో.

(ఆకాశే)

సత్యం కుంత్యాః ప్రథమతనయః కర్ణ! వైభాకర స్త్వం,
మాతుర్వాక్యం శృణు తవ హితం సోదరాన్ యాహి పార్థాన్,
సర్వాన్ భూపా నవరణమమును వారయిత్వా విపన్నాన్
ధృత్వా రాజ్యమ్ నృపపరివృతో మాతరం ప్రీణయేథాః 266

(ఆకాశే = ఆకాశాన /ఆకాశంనుండి)

కర్ణ! సత్యం. = కర్ణా! ఇది నిజం!

త్వం, కుంత్యాః, ప్రథమ-తనయః, వైభాకరః = నువ్వు కుంతికి మొదటి కొడుకువు, సూర్యుడిఅంశతో పుట్టావు.

తవ, మాతుః, వాక్యమ్, హితమ్, శృణు.= నీ తల్లి మాట నీకు మేలుచేసేది, విను.

సోదరాన్, పార్థాన్, యాహి = నీ తమ్ముళ్ళైన పాండవులను చేరుకో.

అమును, రణం, వారయిత్వా, విపన్నాన్, భూపాన్,సర్వాన్, అవ = ఈ యుద్ధాన్ని ఆపి, ఆపదలోఉన్న రాజులను అందరనూ కాపాడు.

నృప-పరివృతః, రాజ్యం, ధృత్వా, మాతరమ్, ప్రీణయేథాః = రాజులు చుట్టూ చేరి సేవిస్తుండగా, రాజ్యం చేసి, తల్లిని సంతోషపెట్టు.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తర్వాత యతులు.*

కర్ణ: (ఆకర్ణ్య) పాణ్డుమహిషి! అహం కౌంతేయ ఇతి తవ
వచనమాకాశవాణ్యాచ సమర్థితమ్. యద్యపి,
దుఃఖాకులా పరగృహేషు పరాన్నవస్త్రై-
ర్దీనా త్రయోదశసమా అనయో వ్యథార్తా ;
నోక్త్వా తదైత, దధునా ప్రతిబోధనాయ
ప్రేష్ఠా మయావ నిజలాభరతాఽఽగతాఽసి. 267

(ఆకర్ణ్య = విని)

(పాణ్డు-మహిషి! = పాణ్డుపత్నీ!

అహం,కౌంతేయః,ఇతి,తవ,వచనమ్=నేను కౌంతేయుడనని నీవు చెప్పిన మాట, ఆకాశ-వాణ్యా,చ,సమర్థితమ్.యది,అపి = ఆకాశవాణిచేత కూడ నిరూపితం. ఐనా,

దుఃఖ-ఆకులా, దీనా, వ్యథా-ఆర్తా = కష్టాలకు క్రుక్కి, దిక్కుమాలి, బాధతో కుమిలి, పర-గృహేషు, పర-అన్న-వస్త్రైః, త్రయోదశ-సమాః, అనయః = పరుల ఇళ్ళలో, పరులు ఇచ్చిన తిండి, గుడ్డలతో పదమూడేళ్ళు గడిపావే!

ఏతత్, తదా, న, ఉక్తం = ఈ మాట అప్పుడు చెప్పక,

అధునా, నిజ-లాభ-రతా, మయి-ప్రేమ్ణా, ఇవ = ఇప్పుడు, నీ లాభంకోసమని, ఏదో నా మీద ప్రేమ ఉన్నట్లు,

ప్రతిబోధనాయ, ఆగతా, అసి = తెలియజెప్పటానికి వచ్చావు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

విపత్కాలప్రభావోజ్జృంభితమిదం వాత్సల్యం తవ శ్లాఘ్య మేవాపి,

నద్యాం మాం క్షిప్తవత్యాః శిశుమపి తనయం నిర్దయాయా జనన్యా

వాత్సల్యం నామ కింతే ? విఫలిత మకరో స్త్వం మదీయాభిజాత్యం,

పుత్రోపి క్షత్రియాయా అహ మధిగమిత సూతధర్మాస్ త్వయైవం,

నష్టం క్షత్రత్వ, మద్య ప్రతిశమితరణాత్, కిం పునఃప్రాప్య మేవ? 268

విపత్-కాల-ప్రభావ-ఉజ్జృంభితం, ఇదం, తవ, వాత్సల్యమ్, శ్లాఘ్యమ్, ఏవ, అపి = ఆపత్కాలం దెబ్బకు పొంగిపొర్లిన ఈ నీ ప్రేమ మెచ్చదగ్గదే అనా,

శిశుమ్, అపి, తనయమ్, మాం, నద్యామ్, క్షిప్తవత్యాః= పసిగుడ్డునైన కొడుకును నన్ను నదిలో పారవేసిన

నిర్దయాయాః, జనన్యాః,తే, వాత్సల్యమ్, నామ, కిం? = జాలిలేని తల్లికి నీకు ప్రేమ

అన్నది ఏమిటి?

త్వమ్, మదీయ-ఆభిజాత్యమ్, విఫలితం, అకరోః = నీవు నా కులంగల పుట్టుకనే వ్యర్థం చేసావు.

క్షత్రియాయాః, పుత్రః, అపి, అహమ్ = క్షత్రియస్త్రీకి కొడుకునై ఉండి కూడ, నేను

త్వయా, ఏవం, సూత-ధర్మాన్, అధిగమితః = నీవలన ఇలా సూతవంశపు ఆచారాలలోనికి వచ్చిపడ్డాను .

అద్య, ప్రతిశమిత-రణాత్, = ఇప్పుడు యుద్ధం రాకుండ ఆపినంత మాత్రాన,

నష్టం, క్షత్రత్వమ్,పునః-ప్రాప్యమ్, ఏవ, కిం ? = పోయిన నా క్షత్రియత్వం, మళ్ళీ వచ్చేదేనా?

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య. 7,7 ల తర్వాత యతులు.*

నిష్ప్రయోజన మహం పాణ్డవైర్మిలిత్వా పంచపాణ్డవా ఇతి
లోకరూఢిం నాన్యథాకర్తు ముత్సహే. తదాస్తామ్.

నిః-ప్రయోజనమ్, అహమ్, పాణ్డవైః, మిళిత్వా = ఏమీ ప్రయోజనం లేకుండ నేను పాణ్డవులతో కలిసి,

పంచపాణ్డవాః, ఇతి, లోక-రూఢిమ్, అన్యథా-కర్తుమ్, న, ఉత్సహే = ఐదుగురు పాండవులు అనే జనుల నానుడిని వమ్ము చేయటానికి ఇచ్ఛగించను.

తత్, ఆస్తామ్ = అది అలా ఉండనీ.

రాజ్యస్య దాతు ర్మమ బాల్యమిత్రా-
న్మయ్యేవ సంబద్ధవతో జయాశామ్.
సుయోధనా న్మఖ్యతరా న మే ఽన్యే.
ప్రాణా న్స్వ దేహం చ బిభర్మి తస్మై. 269

మమ, బాల్య-మిత్రాత్, రాజ్యస్య, దాతుః = నా బాల్యమిత్రుడూ, నాకు రాజ్యాన్ని ఇచ్చినవాడూ,

మయి, ఏవ, జయ-ఆశామ్, సంబద్ధవతః, సుయోధనాత్ = గెలుపుమీది తన ఆశను నాతోనే పెనవేసుకొని ఉన్నవాడూ ఐన దుర్యోధనుడికంటె,

అన్యే, మే,ముఖ్యతమాః, న = తక్కినవాళ్ళు నాకు మరింత కావలసినవాళ్ళు కారు .

ప్రాణాన్,చ, దేహం,చ, తస్మై, బిభర్మి = నా ప్రాణాలేమి, నా శరీరమేమి, అతడికోసం భరిస్తూ ఉన్నా.

*ఛందస్సు: ఉపజాతి. 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

తతః కర్ణ స్సుయోధనం త్యక్ష్యతీతి స్వప్నగాథాతుల్యమేవ జానీహి.

తతః, కర్ణః, సుయోధనం, త్యక్ష్యతి, ఇతి = కాబట్టి, కర్ణుడు దుర్యోధనుడిని వదలిపోతాడు అనేది

స్వప్న-గాథా-తుల్యం, ఏవ, జానీహి= కలలో మాటలాంటిదే అనుకో.

**కుంతీ.** వత్స! కింకరోమి తథా దృఢమ్ నిశ్చితే త్వయా? పంచ పాణ్డవా ఇతి లోకరూఢిం నాన్యథా కర్తుముత్సహే ఇతి నన్వవదః! తథైవ మే వరం దేహి.

వత్స! త్వయా, తథా, దృఢమ్, నిశ్చితే, కిం కరోమి? = నాయనా! నీవు అంత గట్టిగా నిశ్చయించుకొంటే, నేనేమి చేసేది?

పంచపాణ్డవాః, ఇతి, లోక-రూఢిమ్, అన్యథాకర్తుమ్, న, ఉత్సహే = 'ఐదుగురు పాండవులు అనే జనం నానుడిని వమ్ము చేయటానికి ఇష్టం లేదు.'

ఇతి నను, అవదః! = అని గదా అన్నావు!

తథా, ఏవ, మే, వరం, దేహి = అలానే నాకు వరమివ్వు .

*( కుంతి కర్ణుడిని ఇలా వరం అడిగినట్లు మూలభారతంలో లేదు. కర్ణుడు తనకు*

*తానే మాటిచ్చినట్లు, ఆ మాటను మరువకని కుంతి ఎచ్చరించినట్లు, మూల భారతం చెప్పింది. తిక్కన గారి అనువాదము ఉద్యోగపర్వంలో అలానే ఉంది కాని, శాంతిపర్వంలో, '...వరంబని కోరి కుంతి... ' అని వ్రాసారు. లోకంలోకూడ, "...వర మడిగిన కుంతి చేత...." అన్నట్లు, కుంతి తానే కర్ణుడిని వరం అడిగిందని రూఢి పడిపోయింది. ఈ నాటకపు కవులు లోకవార్తను గ్రహించారు. నాటకాలలో ఇలాంటివన్ని రసపుష్టితో రంజనంకోసమే.)*

**కర్ణ:** పాణ్డవజనని! తథైవ దదామి.

**లబ్ధానపి న హంతాస్మి**
**పాణ్డవాన్ ఫల్గునాదృతే,**
**మయా వా తేన వా పంచ**
**భవిష్యంతి సుతా స్తవ.** 270

అపి సఫలమ్ తవాగమనమ్? అథ గచ్ఛతు భవతీ.

**(న హంతాస్మ్యర్జునాదన్యాన్ ,శిష్యంతే పంచ తే సుతాః,**
**మయా పంచ హతే తస్మిన్, తేన పంచ హతే మయి.**
**హన్మి నైవార్జునా దన్యాన్, ఆజౌ లబ్ధాన్న్చ పాండవాన్,**
**సార్జునా వా సకర్ణా వా సుతాః పంచ భవంతి తే)**

**పాణ్డవ-జనని! తథా, ఏవ, దదామి = పాండవమాతా! అలానే ఇస్తున్నా.**

**ఫల్గునాత్, ఋతే, పాణ్డవాన్, లబ్ధాన్, అపి, హంతాస్మి, న = అర్జునుడిని తప్ప, మిగిలిన పాండవులను, చేజిక్కినా కూడ చంపను.**
**మయా, వా, తేన, వా,తవ, పంచ, సుతాః, భవిష్యంతి = నాతోగాని, వాడితోగాని, నీకు ఐదుగురు కొడుకులు ఉంటారు.**
***ఛందస్సు: అనుష్టుప్పు .***

తవ ఆగమనమ్, అపి సఫలమ్, అథ భవతీ, గచ్ఛతు = నీ రాక సఫలమైందా! ఇక వెళ్ళు తల్లీ!)

( అర్జునాత్, అన్యాస్, హంతాస్మి, న. తే, సుతాః, పంచ, శిష్యంతి = అర్జునుడు తప్ప తక్కినవాళ్ళను చంపబోను. నీ కొడుకులు ఐదుగురు మిగులుతారు.

తస్మిన్, హతే, మయా, పంచ. మయి, హతే, తేన, పంచ = వాడు చస్తే, నాతో ఐదుగురు. నేను చస్తే, వాడితో ఐదుగురు.

అర్జునాత్,అన్యాస్,పాండవాస్,లబ్ధాన్నపి,న,ఏవ,హన్మి = అర్జునుడిని తప్ప ఇతరపాండవులను, చిక్కినా కూడ, చంపనే చంపను.

స-అర్జునాః,వా, స-కర్ణాః,వా,తే,పంచ,సుతాః,భవంతి = అర్జునుడితో కలిపి కాని, కర్ణుడితో కలిపిగాని, నీకు ఐదుగురు కొడుకులు ఉంటారు.)

**కుంతీ.** **(ఆత్మగతమ్)** ఫల్గునస్య నాస్మాద్భయమ్.**(ప్రకాశమ్)**జాత! ఉపపాణ్డవేషు చ సదయో భవ.

(ఆత్మగతమ్ = తనలో )

ఫల్గునస్య, అస్మాత్, భయమ్, న. = అర్జునుడికి వీడివలన భయం లేదు.

(ప్రకాశమ్ = పైకి)

జాత! ఉప-పాణ్డవేషు, చ, స-దయః, భవ = బిడ్డా! ఉపపాండవులమీద గూడ దయతో ఉండు.

**కర్ణ:** కురుకులవధూమతల్లి! ధర్మజపక్షపరిగ్రహణాదృతే తవ వాంఛితాని సర్వాణి కరిష్యామి.

కురు-కుల-వధూ-మతల్లి! = కురుకులస్త్రీలలో ఉత్తమురాలా!

ధర్మజ-పక్ష-పరిగ్రహణాత్, ఋతే, తవ, వాంఛితాని, సర్వాణి,కరిష్యామి= ధర్మరాజు వైపు చేరటం తప్ప, నీవు కోరినవాటిని అన్నిటినీ చేస్తాను.

కృష్ణార్జునా వేకరథే రణాగ్రే

దృష్ట్వా యథా బిభ్యతి సర్వ భూపాః ,
తథా హసిష్యంతి నిరాదరం మాం
సంపృక్త మాలోక్య చ పాణ్డుపుత్రైః .  271

(రణ-అగ్రే, ఏక-రథే, కృష్ణ-అర్జునౌ, దృష్ట్వా = అని మొనలో (యుద్ధంలో ముందుభాగంలో) ఒకే రథంలో ఉన్న కృష్ణార్జునులను చూసి

సర్వ-భూపాః, యథా, బిభ్యతి = రాజులందరూ ఎలా భయపడతారో,

పాణ్డు-పుత్రైః, సంపృక్తమ్, మామ్, ఆలోక్య, చ = పాండవులతో కలిసిపోయి ఉన్న నన్ను చూసి కూడ

తథా, నిరాదరమ్,హసిష్యంతి = అలా ఎగతాళిగా నవ్వుతారు .

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**కుంతీ.** వత్స! యశః ప్రాప్నుహి. (నిష్క్రాంతా)

వత్స! యశః, ప్రాప్నుహి = నాయనా! కీర్తిగాంచు.

(నిష్క్రాంతా = వెళ్ళిపోతుంది.)

**కర్ణ:** (నిశ్శ్వస్య)

వంశచ్ఛాదనరోషితేన గురుణా ప్రాగ్దత్తవిద్యా హృతా
స్వారాజా కవచం సకుణ్డలయుగం నైజం హృతం మాయయా,
బీభత్సోరితరా న్న హంతు మహితాన్ మాత్రేఽ_ద్య దత్తం వచః.
కర్ణః ప్రాప్స్యతి కీదృశం ఖలు యశో నైకావరుద్ధోద్యమః  272

(నిశ్శ్వస్య = నిట్టూర్చి)

వంశ-ఛాదన-రోషితేన, గురుణా = నా కులాన్ని దాచిపెట్టినందుకు కోపగించుకొని నా గురువు,

ప్రాక్-దత్త, విద్యా, హృతా = అంతకుముందు నాకు నేర్పిన విద్య నాకు లేకుండ చేసాడు.

స్వారాజా, మాయయా, స-కుణ్డల-యుగమ్, నైజమ్,కవచమ్,హృతమ్= ఇంద్రుడు, మాయ చేసి, కుండలాలతో సహా పుట్టుకవచాన్ని కాజేసాడు.

బీభత్సోః, ఇతరాన్, అహితాన్, న, హంతుమ్ = అర్జునుడు తప్ప మిగిలిన శత్రువులను చంపకుండ ఉండటానికి

అద్య, మాత్రే, వచః,దత్తం= ఇప్పుడు తల్లికి మాట ఇచ్చాను ( = ఈయబడినది).

న-ఏక-అవరుద్ధ-ఉద్యమః = పెక్కురు తన ప్రయత్నాలకు అడ్డుపడగా,

కర్ణః, కీదృశం, యశః, ప్రాప్స్యతి, ఖలు!= కర్ణుడు ఏ విధమైన కీర్తి గాంచుతాడో కదా!

*( దీనిలో వచ్చిన మొదటి రెండు సంగతులూ మూడో అంకంలో వివరించినవే. ఈ శ్లోకమూ అమూలకమే.)*

*ఛందస్సు: శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తరువాత యతి.*

(సావష్టంభమ్) భవతు నామ!

రుంధంతు నామ బహుధా బహవో జనా మాం,

నూనం స్వభావనిపుణో ధనురాగమేఽహమ్,

మద్ఘోరవేగశరవర్షవినష్టచేష్టం

హత్వా ఽర్జునం, కురుపతిం పరితోషయామి. 273

( నిష్క్రాంతః )

(స-అవష్టంభమ్ = బింకంగా)

భవతు, నామ = కానీ లే!

బహవః, జనాః, బహుధా, మామ్, రుంధంతు, నామ! = ఎంతో మంది ఎన్నో రకాలుగా నన్ను అడ్డగిస్తే అడ్డగిస్తారు గాక!

నూనమ్, అహం, ధనుః-ఆగమే, స్వ-భావ-నిపుణః = నిక్కంగా నేను విలువిద్యలో సహజనైపుణ్యం ఉన్నవాడను.

మత్-ఘోర-వేగ-శర-వర్ష-వినష్ట-చేష్టమ్, అర్జునమ్, హత్వా = ఘోరమైన వేగంతో పోయిపడే నా బాణవర్షం దెబ్బకు చేష్టలు ఉడిగిన అర్జునుడిని చంపి,

కురు-పతిమ్, పరితోషయామి = దుర్యోధనుడిని సంతోషపరుస్తాను.

*ఈ శ్లోకం కూడా అమూలకమే.*

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)

మార్కణ్డేయప్రసాదస్య పాణ్డవోద్యోగనాటకే

చతుర్థో ఽభవ దజ్కో ఽయమ్ కర్ణభాషణనామకః

ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవోద్యోగనాటకస్య సంస్కృతానువాదే చతుర్థాజ్కః

మార్కణ్డేయప్రసాదస్య, పాణ్డవోద్యోగ-నాటకే = మార్కండేయప్రసాద్ వ్రాసిన పాండవోద్యోగనాటకంలో ,

కర్ణభాషణ-నామకః,అయం,చతుర్థః,అంకః,అభవత్= కర్ణభాషణం అనే పేరున్న ఈ నాలుగవ అంకం ఐపోయింది.

ఇతి,తిరుపతివేంకటకవ్యోః,పాణ్డవోద్యోగనాటకస్య,సంస్కృతానువాదే,చతుర్థాంకః= తిరుపతివేంకటకవులపాండవోద్యోగనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో ఇది నాలుగవ అంకం.

-*-

# పాణ్డవోద్యోగే

## అథ

## పంచమో౽ఙ్కః

(పాణ్డవోద్యోగే, అథ, పంచమ-అంకః = పాండవోద్యోగంలో ఇక ఐదవ అంకం.)

(తతః ప్రవిశంతి పాణ్డవాః కృష్ణ శ్చ )

(తతః, పాణ్డవాః, కృష్ణః, చ, ప్రవిశంతి = తరువాత, పాండవులూ, కృష్ణుడూ, ప్రవేశిస్తారు.)

**ధర్మరాజః** కృష్ణ!

శృత్వా కురూణామ్ సదసి ప్రవృత్తమ్
పరాస్తశంకో ౽స్మి, రిపూన్ యుయుత్సే,
సర్వక్షయో నైవ నివారణీయో,
దైవం న వార్యం ఖలు కేనచి ద్వా. 274

కృష్ణ! = కృష్ణా!

కురూణాం, సదసి, ప్రవృత్తమ్, శ్రుత్వా, పరాస్త-శంకః, అస్మి = కౌరవుల సభలో జరిగింది విని నా అనుమానం తీరిపోయింది.

రిపూన్, యుయుత్సే = శత్రువులతో యుద్ధం చేయదలచుకొంటున్నా.

సర్వ-క్షయః, నివారణీయః, న, ఏవ = సర్వనాశనం తప్పటమేలేదే!

కేన, చిత్, వా, దైవమ్, వార్యమ్, న, ఖలు! = ఎవడైనా దైవాన్ని ఆపలేడు గదా!

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ.*

**భీమః** అగ్రజ! కింనామ దైవకృతమ్? స సుయోధన ఏవ సర్వస్యాస్య మూలకారణం.అయ మేవావసరో ౽స్మాభి శ్చిరాయ నిరీక్షితః.

తదచిరేణైవ,

**అగ్రజ! దైవ-కృతమ్, కిం, నామ! = అన్నా! దైవం చేసింది ఏమున్నదని!**

**సః, సుయోధనః, ఏవ, అస్య, సర్వస్య, మూల-కారణమ్. తత్, అచిరేణ, ఏవ = ఆ దుర్యోధనుడే దీనికి అంతటికీ మొదటి కారణం. కాబట్టి, తొందరలోనే,**

**తస్యౌద్ధత్యస్య హర్తా శతసహజవధం దర్శయిష్య న్నహం తం**
**కృత్వా నామైక శేషం, నిహతరిపుచయం త్వాం మహీశం విధాయ,**
**క్లేశానాం నః  కృతానాం ప్రతికృతిముచితాం తస్య కృత్వా, ప్రియాయాః**
**ఖిన్నాయాః స్థాపయిష్యే ద్రుపదదుహితు రుత్సాహహర్షాభిమానాన్. 275**

**(ప్రవిశతి  కశ్చిత్పురుషః)**

**తస్య, ఔద్ధత్యస్య, హర్తా, అహం = వాడి విరగబాటును అణచిపారవేసే నేను,**
**శత-సహజ-వధమ్,దర్శయిష్యన్=వాడి నూరుగురు తమ్ముళ్ళ చావును చూపిస్తూ,**
**తం, నామ-ఏక-శేషం, కృత్వా = వాడిని పేరు మాత్రమే మిగిలేటట్లు చేసి,**
**నిహత-రిపు-చయమ్, త్వామ్, మహీ-ఈశం, విధాయ =  శత్రుసమూహాని మొత్తం హతం చేసిన నిన్ను రాజుగా నిలిపి,**
**నః, కృతానామ్, క్లేశానామ్, తస్య, ఉచితామ్, ప్రతికృతిమ్, కృత్వా = మనకు చేసిన కీళ్ళకుగాను, వాడికి తగిన ప్రతీకారాన్ని చేసి,**
**ఖిన్నాయాః, ప్రియాయాః, ద్రుపద-దుహితుః = దుఃఖపడి ఉన్న మన రాణి ద్రౌపదికి ఉత్సాహ-హర్ష-అభిమానాన్, స్థాపయిష్యే =  ఉల్లాసాన్నీ, సంతోషాన్నీ, ఆత్మాభిమానాన్నీ, నిలుపుతాను.**

*ఛందస్సు: స్రగ్ధర.  లక్షణం: మ ర భ న య య య . 7,7 ల తర్వాత యతులు.*

**(కః,చిత్, పురుషః, ప్రవిశతి= ఒక రాజపురుషుడు,*అంటే ఒక ఉద్యోగి,* ప్రవేశిస్తాడు.)**

**పురుషః** (ప్రణమ్య) జయతు మహారాజః. దేవ! భవతా ఽఽజ్ఞప్తోఽహం స్కంధావారం  సర్వతో గత్వా ఽపశ్యమ్. సర్వం చ సన్నద్ధం.

అశృణవ మేకస్మాత్ ఫణిహారిణః, కురుపతి రులూక మత్ర కిమర్థం వా ప్రేషయతీతి వార్తామ్. తావదాగచ్ఛతా భవితవ్యం తేన.

( ప్రణమ్య = నమస్కరించి )

మహారాజః, జయతు = మహారాజు గారికి జయం.

*(' మహారాజు జయించును గాక ' అని యథాతథమైన అర్థం. సంస్కృతంలోని ఆ ప్రయోగాన్ని , తెలుగులో ఇట్లా వ్రాయటం ఆచారం. అలాగే 'యత్, ఆజ్ఞాపయతి భవాన్', ' యథా ఆజ్ఞాపయతి దేవః/మహారాజః/భవాన్/' లాంటి వాక్యాలకు తెలుగులో 'చిత్తం మహారాజా' అనో, 'చిత్తం' అనో అనువదించటం అలవాటు.)*

దేవ! భవతా, ఆజ్ఞప్తః, అహమ్ = మహారాజా! తమరు ఆజ్ఞాపించినట్లు నేను స్కంధావారం, సర్వతః, గత్వా, అపశ్యమ్. సర్వం, చ, సన్నద్ధమ్= సేనాశిబిరం అంతా తిరిగి చూసాను. అంతా సిద్ధంగా ఉంది .

కిం-అర్థం, వా, కురు-పతిః, ఉలూకం, అత్ర, ప్రేషయతి, ఇతి, వార్తాం= దేనికోసమో కాని, దుర్యోధనుడు ఉలూకుడిని ఇక్కడికి పంపిస్తున్నాడం- అనే వార్తను, ఏకస్మాత్, ఫణిహారిణః, అశృణవమ్. = ఒక ఫణిహారి ద్వారా విన్నాను.

తేన, ఆగచ్ఛతా, భవితవ్యమ్, తావత్ = అతడు వస్తూనే ఉండవచ్చు.

**కృష్ణః** త్వం గత్వా తం ఫణిహారిణ మత్ర ప్రేషయ.

త్వం, గత్వా, తం, ఫణిహారిణం, అత్ర, ప్రేషయ = నీవు వెళ్ళి, ఆ ఫణిహారిని ఇటు పంపించు.

**పురుషః** యథాజ్ఞాపయతి భవాన్. (నిష్క్రాంతః)

భవాన్, యథా, ఆజ్ఞాపయతి = తమరి ఆజ్ఞ ప్రకారమే.

(నిష్క్రాంతః =నిష్క్రమిస్తాడు.)

**ఫణిహారీ.** (ప్రవిశ్య, ప్రణమ్య) జయతు మహారాజః.

**(ప్రవిశ్య , ప్రణమ్య, = ప్రవేశించి , నమస్కరించి )**

**మహారాజః, జయతు = మహారాజులకు జయం.**

**భీమః** కా వార్తాః కౌరవస్కంధావారస్య?

**కౌరవ-స్కంధావారస్య, వార్తాః, కాః = కౌరవశిబిరపు వార్తలు ఏమిటి?**

**ఫణిహారీ.** విజ్ఞాపయామి. సుయోధనేన ప్రార్థితో భీష్మపితామహః,

ఉభయపక్షయో ర్యోధానాం రథాతిరథసంఖ్యానం కుర్వన్,

**విజ్ఞాపయామి. = విన్నవిస్తాను.**

**సుయోధనేన,ప్రార్థితః,భీష్మ-పితామహః=సుయోధనుడు కోరితే,భీష్మపితామహులు ఉభయ-పక్షయోః, యోధానాం, రథ-అతిరథ-సంఖ్యానం, కుర్వన్, = రెండు వైపుల ఉన్న వీరులలో, రథులు, అతిరథులు , అని శ్రేణులు నిర్ణయిస్తూ,**

**అర్జునః** కి మకరోత్?

**కిం, అకరోత్ = ఏమి చేసాడు?**

**ఫణిహారీ.** కర్ణ మర్ధరథానా మగణయత్.

**కర్ణమ్, అర్ధరథానామ్, అగణయత్ = కర్ణుడిని, అర్ధరథులలో లెక్క వేసాడు.**

***(ఇక్కడ, పాతకాలపు యుద్ధనైపుణ్యాల ప్రమాణాలను బట్టి వీరుల స్థాయిని లెక్కించే విధానం తెలుసుకోవాలి. ఎంతమందితో నైనా ఒంటరిగా పోరాడగలవాడు అతిరథుడు. పదకొండు వేలమంది విలుకాళ్ళతో ఒంటరిగా పోరాడగల వాడు మహారథుడు. సమర్థుడైన ఒక యోధుడితో మాత్రమే పోరాడగలవాడు సమరథుడు. అసమగ్రమైన నైపుణ్యం ఉన్నవాడు అర్ధరథుడు. వీళ్ళలో ఎవరికైనాసరే రథం మీద ఉండి చేసే యుద్ధంలో నైపుణ్యం మాత్రం తప్పనిసరి. అర్జునుణ్ణి గెలువటం కాకపోయినా, కనీయసంగాఎదిరించి నిలువగలిగే అవకాశం కొంతైనా ఉన్నవాళ్ళు కౌరవపక్షం మొత్తానికి, ద్రోణుడు, కృపుడు, అశ్వత్థామ, భీష్ముడు, కర్ణుడు మాత్రమే. అంతటి కర్ణుడిని అర్ధరథుడనటం వింత . అందుకే***

*అది భీష్ముడి పొరబాటని ధర్మరాజు అనబోతున్నాడు. )*

ధర్మరాజః అస్మిన్ పితామహస్యైవ ప్రమాద ఇవ.

సాక్షాత్ స ఏవార్ధరథో ఽస్తిచేత్ పున-

ర్మహారథః కో ఽతిరథశ్చ కోన్వథ!

ఏవం కథం వాగణయత్ పితామహః

కర్ణం దురాసాద మసహ్య విక్రమం? 276

అస్మిన్, పితామహస్య, ఏవ, ప్రమాదః, ఇవ = ఈ విషయంలో తాతదే పొరబాటు లాగ ఉన్నది.

సాక్షాత్, సః, ఏవ, అర్ధరథః, అస్తి, చేత్ = సాక్షాత్తూ కర్ణుడే అర్ధరథుడైతే,
పునః, కః, మహారథః? అథ, అతిరథః, చ, కః ను ? = ఇక ఎవడు మహారథుడు ? మరి అతిరథుడు మాత్రం ఎవరని ?
దురాసాదమ్, అసహ్య-విక్రమమ్, కర్ణమ్ = శత్రువులకు చేరరానివాడూ, సహించలేని పరాక్రమం ఉన్నవాడూ ఐన కర్ణుడిని,
పితామహః, ఏవమ్, కథమ్, అగణయత్,వా?= తాత ఇలా ఎలా లెక్కించాడా అని?
*ఛందస్సు : ఉపజాతి. 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

కృష్ణః పశ్యామః. భద్ర! అర్జునం కస్యాం కక్షాయా మగణయత్?
పశ్యామః = చూద్దాం.
భద్ర! అర్జునమ్, కస్యామ్, కక్షాయామ్, అగణయత్?= ఏమయ్యా! అర్జునుడిని ఏ తరగతిలో లెక్క వేసాడు?

ఫణిహారీ: 'బీభత్సుం పరిగణనాతిదూర శౌర్యం

నిర్ణేతుం విదితబలోపి నోత్సహే ఽహమ్.

ఆత్మానం గణయితు మర్జునో ఽ ప్యశక్తో
నిర్దేష్టుం కథమివ శక్యతే తమన్యైః ' 277
ఇత్యభాషత .

అహమ్, విదిత-బలః, అపి = ' నేను, ఎవరి పరాక్రమం ఎంతో తెలిసినవాడను ఐనప్పటికీ,

పరిగణన-అతి-దూర-శౌర్యమ్, బీభత్సుమ్, నిర్ణేతుమ్,న,ఉత్సహే=లెక్కకు అందని పరాక్రమం ఉన్న అర్జునుణ్ణి గురించి నిర్ణయించటానికి మాత్రం ప్రయత్నించను.

ఆత్మానమ్, గణయితుమ్, అర్జునః, అపి, అశక్తః.= తనను తాను లెక్క వేసుకోవటం అర్జునుడికే చేతగాదు.

తమ్, నిర్దేష్టుమ్, అన్యైః, కథమ్, ఇవ, శక్యతే? = అతడిని, ఇంత అని చెప్పటానికి ఇతరులకెట్ల వీలౌతుంది?'

*ఛందస్సు : ప్రహర్షిణి. లక్షణం : మ న జ ర గ . 3 తర్వాత యతి. )*

ఇతి, అభాషత = అని అన్నాడు.

**అర్జునః** పితామహో ఽ స్మాత్ నతు సూతపుత్రం పున ర్మామే
వావామన్యత. కథమివాహం తేన ద్వైరథం కరోమి?

అస్మాత్,పితామహః, సూత-పుత్రమ్,తు,న= దీనివలన, తాత కర్ణుడిని కాదుగాని, పునః, మామ్, ఏవ, అవామన్యత= నన్నే అవమానించాడు మరి!

తేన, అహమ్, కథమ్, ఇవ, ద్వైరథమ్, కరోమి ? = వాడితో నేను ద్వంద్వ యుద్ధం ఎలా అని చేసేది?

'కర్ణే నార్ధరథేనైవ
గాణ్డీవీ కిల యోత్స్యతే,'
ఇతి వాచో నభోగానామ్
కిం నోత్సాహం హరంతి మే? 278

అర్ధరథేన, ఏవ, కర్ణేన = 'కేవలం అర్ధరథుడే ఐన కర్ణుడితో,
గాణ్డీవీ, పార్థః, యోత్స్యతే, కిల! = గాండీవం ధరించే అర్జునుడు పోరాడతాడట!'
ఇతి, నభోగానామ్, వాచః = అని పైన దివ్యులు అనుకొనే మాటలు,
మే, ఉత్సాహమ్, హరంతి, కిం న? = నా ఉత్సాహాన్ని పోగొట్టవా?
*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** కిం నామ తస్య! త్వయా యోత్స్యమానా స్సర్వే చ కథం
అతిరథా వా మహారథా వా భవంతి?
**కేచిన్మహారథాః స్యుః**
**కేచి ద్యోధా స్తు సమరథా ఏవ,**
**కేచిత్ పర మర్ధరథాః**
**కేచి దతిరథా శ్చ సంకులే యుద్ధే.** 279

తస్య, కిం, నామ! = దానికేమి లే!
త్వయా, యోత్స్యమానాః, సర్వే, చ = నీవు ఎదుర్కొని పోరే యోధులందరూ
అతిరథాః, వా, మహారథాః, వా, కథమ్, భవంతి ? = అతిరథులో మహారథులో
ఎలా ఔతారు?

సంకులే, యుద్ధే = దొమ్మి యుద్ధంలో,
కే, చిత్, యోధాః, మహారథాః,స్యుః = కొందరు యోధులు మహారథులు ఉంటారు.
కే చిత్, యోధాః, తు, సమరథాః, ఏవ, స్యుః, = కొందరు యోధులేమో సమరథులు
మాత్రమే ఐ ఉంటారు.
కే, చిత్, పరమ్, అర్ధరథాః, స్యుః = కొంతమంది మరీ అర్ధరథులె ఉంటారు.
కే,చిత్, యోధాః, అతిరథాః,చ, స్యుః = కొందరు వీరులు అతిరథులు కూడ ఉంటారు.
*ఛందస్సు : ఆర్య (గీతి)*

**నకులః** తత్ సత్య మేవ. కింతు ద్వంద్వయుద్ధం నామ సర్వసమానయో రేవ సమ్మతం సముచితం చ. తతో ఉగ్రజస్య ఖేదో ఽపి యుక్త ఏవ.

తత్, సత్యమ్, ఏవ. = అది నిజమే.

కిం తు, ద్వంద్వ-యుద్ధమ్, నామ = కాని, జంటపోరు అనేది,

సర్వ-సమానయోః, ఏవ, సమ్మతమ్, సముచితం, చ. = అన్నివిధాలా సమానులైన వాళ్ళమధ్యనే ఒప్పుకొంటారు, అది సమంజసం కూడ.

తతః, అగ్రజస్య, ఖేదః, ఉచితః, ఏవ = అందుకని, అన్న బాధ కూడ సరైనదే.

**కృష్ణః** భద్ర! ఆత్మనో నిర్ణయస్య గాంగేయః కాన్ హేతూ నదర్శయత?

భద్ర! ఆత్మనః, నిర్ణయస్య, గాంగేయః, కాన్, హేతూన్, అదర్శయత?= ఏమయ్యా! తన నిర్ణయానికి భీష్ముడు ఏం కారణాలు చూపించాడు?

**ఫణిహారీ.** కర్ణస్య ప్రాక్సంభూతాని గురుశాపాదికాని.

కర్ణస్య, ప్రాక్-సంభూతాని, గురు-శాప-ఆదికాని = కర్ణునికి ఇంతకుమునుపు కలిగిన గురుశాపం మొదలైనవాటిని.

**కృష్ణః** (ధర్మజంప్రతి) పితామహస్య నిర్ణయో న్యాయబద్ధ ఏవ.

త్రినయనభుజసారం దృష్టవాన్ ఫల్గున స్తు,
ప్రధనజితసురారి ర్దేశికప్రీతిపాత్రమ్,
కథమివ గురుశప్త స్సూతజో ఽనేన తుల్యః
స్వగురుభిరభిశప్తా నైవ జేష్యంతి కేఽపి. 280

(ధర్మజం, ప్రతి = ధర్మరాజుతో )

పితామహస్య,నిర్ణయః, న్యాయ-బద్ధః,ఏవ=తాత నిర్ణయం న్యాయానికి కట్టుబడినదే.

ఫల్గునః, తు, త్రినయన-భుజ-సారమ్, దృష్టవాన్ = అర్జునుడేమో, శివుని

**భుజబలం ఎంతో చూసినవాడు,**

**ప్రధన-జిత-సుర-అరిః, దేశిక-ప్రీతి-పాత్రమ్ = యుద్ధంలో రాక్షసులను గెలిచిన వాడు, గురువులకు ఇష్టమైన వాడు.**

**గురు-శప్తః, సూతజః, అనేన, కథమ్, ఇవ, తుల్యః = గురువు శాపం పడిన కర్ణుడు, ఇతనికి ఏ రకంగా సమానుడౌతాడు?**

**స్వ-గురుభిః, అభిశప్తాః, కే, అపి, జేష్యంతి, న, ఏవ = తమ సొంత గురువులచేతనే శాపాలు పడ్డ వాళ్ళు ఎవరైనా, గెలువనే గెలువరు .**

***ఛందస్సు : మాలిని. లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.***

***( అర్జునుడు, పాశుపతాస్త్రంకోసం తపస్సు చేసే సందర్భంలో, మాయ బోయ వేషంలో వచ్చిన శివుడితో పోరి మెప్పించాడు. తర్వాత, ఇంద్రుడి పిలుపు మేరకు స్వర్గానికి వెళ్ళి సముద్రంలో దాగి ఉన్న నివాతకవచులు, అనే రాక్షసులను , మరొక చోట కాలకేయులు అనే రాక్షసులనూ చంపాడు.)***

**ధర్మరాజః** కథమప్యేత త్పితామహయశశ్చంద్రస్య కళంకమేవ లోకా వక్ష్యంతీతి మన్యే. **(ఫణిహారిణమ్ ప్రతి )** అథ కర్ణ స్తూష్ణీం స్థిత?

**కథం, అపి=ఎలాగైనా,**

**ఏతత్, పితామహ-యశః, చంద్రస్య, కళంకమ్, ఏవ, లోకాః, వక్ష్యంతి, ఇతి, మన్యే = దీనిని, తాత కీర్తిచంద్రుడికి మచ్చగానే జనం చెప్పుకొంటారని అనుకొంటాను.**

**( ఫణిహారిణమ్, ప్రతి = ఫణిహారితో )**

**అథ, కర్ణః, తూష్ణీమ్, స్థితః ? = మరి కర్ణుడు మాట్లాడకుండ ఉన్నాడా!**

**ఫణిహారీ.** దేవ! తూష్ణీం కథమాస్తే! ఆక్రాంతపుచ్ఛ ఇవ కృష్ణసర్ప స్సహసా సక్రోధ ముత్థాయ,నిశ్శ్వసన్, “భోః! కురుపితామహ! అవిజ్ఞాత పరసామర్థ్య!

దేవ! తూష్ణీం, కథం, ఆస్తే! = మహారాజా! మాట్లాడకుండ ఎట్లా ఉంటాడు!
ఆక్రాంత-పుచ్ఛః, కృష్ణ-సర్పః,ఇవ, సహసా, స-క్రోధమ్, ఉత్థాయ, నిశ్శ్వసన్ = తోక త్రొక్కిన నల్ల త్రాచులాగ, కోపంతో సర్రున లేచి, నిట్టూర్చుతూ,
భోః, కురు-పితామహ! అ-విజ్ఞాత-పర-సామర్థ్య! = ఓ కురుపితామహా! ఇతరుల శక్తిని ఎరుగని వాడా!)

రాగద్వేష భ్రమితమనసం హాయనై రేవ వృద్ధం
త్వాం రాజాసౌ గణనవిషయేఽపృచ్ఛది త్యేవ దోషః
స్వాతంత్ర్యం తే భవతి ఖలు యత్కిం చ పృష్టే తు వక్తుం !
వక్ష్యంతి త్వా మకుశలమతిం కింన వీరా రథజ్ఞాః? 281

హాయనైః, ఏవ, వృద్ధమ్ = ఏళ్ళు మీరటానినిబట్టి మాత్రమే పెద్దవాడవు,
రాగ-ద్వేష-భ్రమిత-మనసమ్, త్వామ్ = రాగద్వేషాలలో పడి కొట్టుకొనే మనసు ఉన్నవాడవు, ఐన నిన్ను,
అసౌ, రాజా, గణన-విషయే, అపృచ్ఛత్, ఇతి, ఏవ, దోషః = ఈ రాజు వీరులలెక్క విషయంలో అడిగాడు- అనేదే తప్పు.
పృష్టే,తు, యత్,కిం,చ, వక్తుమ్, తే, స్వాతంత్ర్యమ్, భవతి,ఖలు!= అడిగినప్పుడు, ఇక, ఏమి చెప్పటానికైనా నీకు స్వేచ్ఛ ఉంటుంది కదా!
రథజ్ఞాః, వీరాః, త్వాం, అ-కుశల-మతిమ్, వక్ష్యంతి, కిం, న? = వీరుల తారతమ్యం తెలిసిన వీరులు, ముందుముందు నిన్ను మతి చాలని వాడని చెప్పుకోరా ఏం?
*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం:మ భ న త త గ గ. 4,6 ల తరువాత యతులు.*

మూఢాత్మన స్తవమతే ఽర్ధరథోస్మి నామ,
యోత్స్యే న యావ దరిభి ర్యుధి పాతిత స్త్వమ్,
ద్రక్ష్యంతి విక్రమ మమీ మయి నిర్గతే తే
కర్ణస్య భీష్మరహితస్య పరాక్రమం చ 282

ఇత్యుక్త్వా అస్త్రసంన్యాస మకరోత్.

మూఢ-ఆత్మనః, తవ, మతే, అర్థరథః, అస్మి, నామ = మూఢుడవైన నీ ఉద్దేశంలో నేను అర్థరథుడను ఐతే ఔతాను గాక!

త్వమ్, యుధి, అరిభిః, పాతితః, యావత్,న, యోత్స్యే = నీవు యుద్ధంలో శత్రువులచేత కూలేటంతవరకు నేను పోరాడను.

అమీ, మయి, నిర్గతే, తే, విక్రమమ్, ద్రక్ష్యంతి = వీళ్ళందరూ, నేను లేనప్పటి నీ పరాక్రమానినీ చూస్తారు,

భీష్మ-రహితస్య, కర్ణస్య, పరాక్రమం, చ, ద్రక్ష్యంతి = భీష్ముడు లేనప్పటి కర్ణుడి పరాక్రమానినీ చూస్తారు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ.*

ఇతి, ఉక్త్వా, అస్త్ర-సంన్యాసమ్, అకరోత్ = అలా పలికి, అస్త్రసంన్యాసం చేసాడు.

*అస్త్రసంన్యాసం అంటే "యుద్ధం చేయను" అని ఆయుధాలు వదలివేయటం.*

కృష్ణః (ధర్మజం ప్రతి )ఆస్తా మస్త్ర సంన్యాసస్య కథా.

అగ్రే పతిష్యతి పితామహ ఇత్యపేక్ష్యం,
ద్రోణ స్తదన్వితి చ తస్య కుచేష్టితేన,
గర్వీ దురాగ్రహవశో గురుదూషణ శ్చ,
కిం శిష్యతే ఽయ ? మశివం ధ్రువ మేవ తేషామ్ 283

అస్త్ర-సంన్యాసస్య, కథా, ఆస్తామ్ = అస్త్ర సంన్యాసం మాట అలా ఉండనీ.

తస్య, కు-చేష్టితేన = అతడి వెకలి పనినిబట్టి,

అగ్రే, పితామహః, పతిష్యతి, తత్, అను, ద్రోణః, చ, ఇతి,అపేక్ష్యమ్ = ముందు భీష్ముడు పడిపోతాడని, ఆ తరువాత ద్రోణుడని కూడ అర్థమౌతున్నది.

గర్వీ, దుః-ఆగ్రహ-వశః, గురు-దూషణః, చ, అయమ్, శిష్యతే, కిం? = పొగరుబోతు,

మొండిపట్టువాడు, పెద్దలను నిందించేవాడు, ఐన ఇతడు మిగులుతాడా ఏం?

తేషామ్, అశివమ్, ధ్రువమ్, ఏవ = వాళ్ళకు కీడు తెల్లమే. తప్పదు. .

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

**ధర్మరాజః** భవతు, సూతజస్య దురాలాపానాం పితామహః కథం ప్రత్యుత్తర మదదాత్?

**భవతు= సరే,**

**సూతజస్య, దుః-ఆలాపానామ్, పితామహః, కథమ్, ప్రతి-ఉత్తరమ్, అదదాత్? = కర్ణుడి పలుగుమాటలకు తాత ఎలా సమాధానమిచ్చాడు?**

**ఫణిహారీ.** మహారాజ! తత్కాలసంజాతక్రోధం సర్వం చ స్మితీకృత్య,

'రాధేయ! దురభిమానిన్!

**న్యస్తోఽధునా నృపతినా మయి యుద్ధభారః,**

**తస్మాత్ క్షమే చపలతాం, తవ నీచతాం చ.**

**ఏవం న చేత్ తవ గిరాం చ మదస్య చాస్య**

**సద్యఃఫలం వ్రజసి కిం న సమక్ష మేషాం.** 284

ఇత్యవదత్.

**మహారాజ! తత్-కాల-సంజాత-క్రోధమ్, సర్వమ్, చ, స్మితీకృత్య 'రాధేయ! దుః-అభిమానిన్!' = మహారాజా! ఆ క్షణంలో వచ్చిన కోపాన్నంతా చిరునవ్వుగా చేసుకొని, 'రాధేయా! పొగరుబోతా!**

**అధునా, నృపతినా, మయి, యుద్ధ-భారః, న్యస్తః =ఇప్పుడు, రాజు నా మీద యుద్ధభారాన్ని మోపాడు.**

**తస్మాత్, తవ, చపలతాం, నీచతాం, చ, క్షమే = దానివలన, నీ చపలత్వాన్ని నీచత్వాన్ని సహిస్తున్నాను.**

**ఏవం, న, చేత్= ఇలా కాకపోయినట్లైతే,**

**తవ, గిరాం, చ, తవ, అస్య, మదస్య, చ = నీ మాటలకు, నీ ఈ పొగరుకు,**

**ఏషాం, సమక్షం, సద్యః-ఫలం, వ్రజసి, కిం న? = వీళ్ళందరి ముందే, తత్క్షణ ఫలితాన్ని పొందవా ఏం?**

***ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .***

**ఇతి, అవదత్ = అని అన్నాడు.**

**ప్రతీహారీ.** **(ప్రవిశ్య)** జయతు మహారాజః. దేవ! దుర్యోధనదూతః శకునిసూను రులూకః ప్రతీక్షతే.

**(ప్రవిశ్య = ప్రవేశించి)**

**మహారాజః, జయతు = మహారాజులకు జయం.**

**శకుని-సూనుః, ఉలూకః, దుర్యోధన-దూతః, ప్రతీక్షతే= శకుని కొడుకైన ఉలూకుడు, దుర్యోధనుడి దూతగా వచ్చి వేచి ఉన్నాడు.**

**ధర్మరాజః** ప్రవేశ్యతామ్.

**ప్రవేశ్యతామ్ = ప్రవేశపెట్ట వచ్చు.**

**ప్రతీహారీ.** యథాజ్ఞా దేవస్య. **(నిష్క్రాంతః)**

**యథా, దేవస్య, ఆజ్ఞా = మహారాజుల ఆజ్ఞ .**

**ధర్మరాజః** భద్ర! పునరాగచ్ఛ.

**భద్ర! పునః, ఆగచ్ఛ = ఓయీ! నువ్వు మళ్ళీ కనబడు.**

**ఫణిహారీ.** యదాజ్ఞాపయతి దేవః **(నిష్క్రాంతః.)**

**దేవః, యత్, ఆజ్ఞాపయతి = మహారాజుల ఆజ్ఞ.**

**(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు)**

**(ఉలూకః ప్రవిశతి)**

**(ఉలూకః, ప్రవిశతి = ఉలూకుడు ప్రవేశిస్తాడు .)**

ధర్మరాజః (ఆసనమ్ నిర్దిశ్య) తత్రాస్యతామ్.

(ఆసనమ్, నిర్దిశ్య = పీఠం చూపించి )

తత్ర, ఆస్యతామ్ = అక్కడ కూర్చో.

*( ఈమాటకు, " అక్కడ కూర్చుండబడుగాక!" అని అక్షరార్థం. సంస్కృతంలో అకర్మకధాతువులకు ఇలాంటి భావకర్మ ప్రయోగాలు సాధారణం. తెలుగులో ఇవి ఉండవు . కాని, పాత కాలపు వ్యవహారపత్రాలలో- ఉండబడ్డ, కాబడ్డ, జరగబడ్డ, పుట్టబడిన, పోబడిన- మొదలైన విచిత్రప్రయోగాలను చూడగానే మనకు నవ్వు వస్తుంది . ఉదాహరణకు వరవిక్రయం నాటకంలో చూడండి.)*

ఉలూకః (ఉపవిశ్య) యుధిష్ఠిర!

దూతో ఽ స్మి దుర్యోధనభూపతే రహమ్

వక్ష్యామి తస్యైవ వచాంసి కానిచిత్ .

త్వం శ్రోతు మర్హ స్యనుజై రకోపితైః

స్వయం న కుప్య న్చ యదుచ్యతే మయా. 285

(ఉపవిశ్య = కూర్చుండి)

యుధిష్ఠిర! – యుధిష్ఠిరా!

అహమ్, దుర్యోధన-భూపతేః, దూతః, అస్మి. = నేను దుర్యోధనరాజు గారి దూతను.

తస్య,ఏవ, వచాంసి, కానిచిత్,వక్ష్యామి= ఆయన మాటలనే కొన్నిటిని చెపుతాను.

అ-కోపితైః, అనుజైః, త్వం, స్వయమ్,న, కుప్యన్,చ= నీ తమ్ముళ్ళు కోపగించుకోక, స్వయంగా నీవూ కోపగించుకోక,

యత్, మయా, ఉచ్యతే ,శ్రోతుమ్, అర్హసి= నేను చెప్పేది వినాలి.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 4 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

ధర్మరాజః దూతే త్వయి కోపం వోఢుమ్ కిమహం తవ దుర్యోధన ఇతి మన్యసే!

**యది కార్యమస్తి కర్తుం**
**శక్యం తద్వా క్రియేత ; ధర్మరణే**
**దణ్డ్యేత విభుర్వా తవ,**
**దూతం త్వాం బాధితుం తు కో యతతే? 286**

దూతో నామ పరాధీనో నను!

**దూతే,త్వయి, కోపమ్, వోఢుమ్, అహం,తవ, దుర్యోధనః,ఇతి, మన్యసే,కిం?=దూత పైన నీ మీద కోపపడటానికి, నేను నీ దుర్యోధనుడనని అనుకొంటున్నావా ఏం?**

**కర్తుమ్, శక్యమ్, కార్యమ్, అస్తి, యది, తత్, క్రియేత, వా. = చేయటానికి వీలైన పని ఉన్నట్లైతే దానినైనా చేయాలి.**

**ధర్మ-రణే, తవ, విభుః, దండ్యేత, వా= లేదా, ధర్మయుద్ధంలో నీ రాజును దండించనైనా దండించాలి.**

**దూతం, త్వామ్, బాధితుమ్, తు, కః,యతతే? = దూతవైన నిన్ను బాధించాలని ఎవడు చూస్తాడు?**

***ఛందస్సు : ఆర్య (గీతి)***

**దూతః, నామ, పరాధీనః, నను! = దూత అంటే, ఒకరి వశంలో ఉండేవాడే కదా!**

**ఉలూకః** భవతు, ప్రకృతేతరం తత్. అయం కురురాజ సందేశః. శ్రూయతామ్.

**భవతు, తత్, ప్రకృత-అంతరమ్. = కావచ్చు, అది ప్రస్తుతం కాదు.**

**కురు-రాజ-సందేశః, అయమ్. శ్రూయతామ్= కురురాజు సందేశం ఇది. వినండి.**

**'భేత్తుమ్ మమోరూ, మమ సోదరస్య**

రక్తం చ పాతుం ద్వివిధాం ప్రతిజ్ఞామ్
తదా సభాయాం వివశః ప్రజల్ప్య,
కిమద్య తాం సంస్మరతీవ భీమః? 287

తదా, సభాయామ్, వివశః = ఆనాడు సభలో ఒళ్ళు తెలియకుండ,
మమ, ఊరూ, భేత్తుమ్, మమ, సోదరస్య, రక్తమ్, పాతుమ్, చ = నా తొడలు విరుగ గొట్టటానికీ, నా తమ్ముడి రక్తం త్రాగటానికీ,
ద్వి-విధామ్, ప్రతిజ్ఞామ్, ప్రజల్ప్య = రెండురకాల ప్రతిజ్ఞను వదరి,
భీమః, తాం, అద్య, సంస్మరతి, ఇవ, కిం? = భీముడు దానిని ఇప్పుడు తలుచుకొంటున్నట్లైనా ఉన్నాడా!

*ఛందస్సు : ఉపజాతి. 1, 2 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3, 4 పాదాలు ఉఉపేంద్రవజ్ర – జ త జ గ గ.*

న జల్ప మాత్రేణ కృతంహి కార్యం,
యతేత నిర్వర్తయితుం ప్రతిజ్ఞామ్
వికత్థనైః కిం రసనైకసాధ్యైః:
దరిద్రతా కస్య వికత్థనేషు? 288

జల్ప-మాత్రేణ, కార్యమ్, కృతమ్, న, హి! = వాగినంతమాత్రాన, పని చేసినట్లు కాదుగదా!
ప్రతిజ్ఞామ్, నిర్వర్తయితుమ్, యతేత = ప్రతిజ్ఞను నెరవేర్చుకోవటానికి ప్రయత్నించాలి మరి .
రసనా-ఏక-సాధ్యైః, వికత్థనైః, కిం? = నాలుక ఉన్నంత మాత్రాననే సాధ్యమయ్యే డంబాలతో ఏమి లే!
వికత్థనేషు, దరిద్రతా, కస్య? = డంబాలు కొట్టుకోవటంలో దరిద్రం ఎవడికి గనుక?

*ఛందస్సు : ఉపేంద్రవజ్ర - జ త జ గ గ .*

(ప్రత్యేకం పాణ్డవాన్ నిర్దిశన్)

యేషామన్యతమో ఽక్షదేవనపరః సూదో ఽపరో ఘస్మరః ,
షణ్డీభూయ చ నాట్యశిక్షణవిధౌ కాలం నినాయాపరః ,
ఏకో ఽభూద్ధయపాలకః , పశుగణస్యాన్యో ఽభవద్రక్షకః
తే జేష్యంతి సుయోధనం యది, శిలాః కిం న ప్లవంత్యంబుని? 289

(పాండవాన్, ప్రతి-ఏకమ్, నిర్దిశన్ = పాండవులను ఒక్కొక్కళ్ళను చూపిస్తూ )

యేషామ్, అన్యతమః, అక్ష-దేవన-పరః, = ఎవరిలోనైతే, ఒకడేమో పాచికలాటలో మునిగితేలేవాడూ,
అపరః, ఘస్మరః, సూదః, = ఇంకొకడేమో తిండిపోతైన వంటవాడూ,
అపరః, షండీభూయ, చ, నాట్య-శిక్షణ-విధౌ, కాలం, నినాయ = మరొకడేమో నపుంసకుడై నాట్యం నేర్పేపనిలో కాలం గడపిన వాడూ,
ఏకః, హయ-పాలకః, అభూత్, = వేరొకడేమో గుర్రాలను సాకేవాడూ,
అన్యః, పశు-గణస్య, రక్షకః, అభవత్ = ఇంకా ఒకడేమో పశువుల మందలను అరసుకొనే వాడూనో,
తే, సుయోధనమ్, జేష్యంతి, యది, శిలాః, అంబుని, ప్లవంతి, కిమ్, న ? = వాళ్ళే దుర్యోధనుణ్ణి గెలిస్తే గనక, బండలు నీళ్ళలో తేలవూ!

*ఛందస్సు: శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తరువాత యతి.*

కో భీష్మంప్రతి యోత్స్యతే? శరగురుం రోద్ధుం చ కః శక్ష్యతి?
కర్ణం రోత్స్యతి కః? కృపం గురుసుతం నోఢుం సమర్థౌ చ కౌ?
తాన్వీరా నధునైవ నిశ్చినుత, యే పశ్చాన్న వో గోచరాః,
సర్వేషా మపి వో భవిష్యతి వధః శ్వ స్సంగరే సంఘశః: 290

భీష్మమ్,ప్రతి, కః, యోత్స్యతే? = భీష్ముడికి ఎదురుగా పోరే వాడెవడు?

శర-గురుమ్, రోద్ధుమ్,చ, కః,శక్ష్యతి?= శరగురుపైన ద్రోణుడిని ఆపగలవాడెవడు?

కర్ణం, కః, రోత్స్యతి ? = కర్ణుదిని అడ్డగించే వాడెవడు?

కృపమ్, గురు-సుతమ్, సోఢుమ్, చ, కః, శక్ష్యతి ? = కృపుదిని, అశ్వత్థామను తట్టుకొనే వాళ్ళూ ఎవరు?

తాన్, వీరాన్, అధునా, ఏవ, నిశ్చినుత = ఆ వీరులను ఇప్పుడే నిర్ణయించుకోండి

యే, పశ్చాత్, వః, న, గోచరాః = తర్వాత వాళ్ళు మీకు కనపడరు !

శ్వః, సంగరే, వః, సర్వేషామ్, అపి, సంఘశః, వధః, భవిష్యతి = రేపు యుద్ధంలో మీకందరకూ సామూహికంగా చావు రాబోతూ ఉంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తరువాత యతి .*

(భీమాదయః పరస్పరమాలోకయంతః కోపావేశం ప్రకటయంతి)

(భీమ-ఆదయః,పరస్పరమ్,ఆలోకయంతః,కోప-ఆవేశమ్,ప్రకటయంతి= భీముడూ వాళ్ళు ఒకరినొకరు చూసుకొంటూ కోపాన్ని కనబరుస్తారు. )

**కృష్ణః** (సంజ్ఞయా వారయతి)

(సంజ్ఞయా, వారయతి = సైగచేసి వారిస్తాడు.)

**ధర్మరాజః** అపి సమాప్తం వా న వా!

అపి, సమాప్తమ్, వా, న వా? = పూర్తి ఐనదా, కాలేదా?

**ఉలూకః** అసమాప్తమేవ. అధునైవ తవ సహోదరాణామ్ మయి రోష ఉదేతీవ. అతః పరం శ్రోతు మమీ సుతరాం న శక్ష్యంతి ఖలు!

అ-సమాప్తమ్, ఏవ. = ముగియనే లేదు.

అధునా,ఏవ, తవ. సహోదరాణామ్, మయి, రోషః, ఉదేతి,ఇవ = ఇప్పుడే నీ తమ్ముళ్ళకు నా మీద కోపం వస్తున్నట్లు ఉన్నది!

అతః, పరమ్, అమీ, నితరామ్ శ్రోతుమ్, న, శక్ష్యంతి, ఖలు! = ఇకమీద వీళ్ళు ఏ మాత్రం వినసే లేరేమో కదా!

**అర్జునః** (సహాసమ్) ఉలూక!

**అస్మాకం త్వయి కథ మస్తి కోపభావో?**

**బ్రహ్మాస్త్రం కఇవ యునక్తి చాటకైరే?**

**సంతుష్టిం తవ నృపతే ర్విధేహి, దౌత్యం**

**నిశ్శంకం కురు, వద వాచ్య మస్తి యత్ తత్.** 291

**( స-హాసమ్=నవ్వుతో)**

**( ఉలూక! = ఉలూకా!**

**అస్మాకమ్, త్వయి, కోప-భావః, కథమ్,అస్తి ? = మాకు నీ మీద కోపం అనే ఆలోచన ఎలా ఉంటుంది?**

**చాటకైరే, బ్రహ్మ-అస్త్రమ్, కః, ఇవ, యునక్తి ? = పిట్టపిల్ల మీద బ్రహ్మాస్త్రం ఎవడయ్యా తొడిగేది?**

**తవ, నృపతేః, సంతుష్టిమ్, విధేహి. = నీ రాజుకు సంతోషం కలిగించు,**

**దౌత్యమ్, నిశ్శంకమ్, కురు. = నీ రాయబారం నిర్భయంగా కానిచ్చుకో.**

**యత్, వాచ్యమ్, అస్తి, తత్, వద = ఏం చెప్పవలసి ఉన్నదో అది చెప్పుకో.**

***ఛందస్సు : ప్రహర్షిణి . లక్షణం : మ న జ ర గ . 3 తర్వాత యతి.***

**ఉలూకః** **(ఆత్మగతమ్)** అర్జునస్య వచాంసి మాం శూలానీవ బాధంతే.

కింతు అత్ర కోపో న కర్తవ్యః ధర్మజాంకుశేన భీమమత్తగజో న

నిగృహ్యతే తదితరత్రయమివ. **(ప్రకాశం)** శేషం చ వదామి.

**(ఆత్మగతమ్=తనలో తాను )**

**అర్జునస్య, వచాంసి, మాం, శూలాని, ఇవ, బాధంతే = అర్జునుడి మాటలు** నన్ను శూలాలలాగా బాధిస్తున్నాయి.

**కింతు, అత్ర, కోపః, న, కర్తవ్యః = కాని, ఇక్కడ కోపం పనికిరాదు .**

ధర్మజ-అంకుశేన, భీమ-మత్త-గజః = ధర్మరాజనే అంకుశానికి , భీముడనే మదపుటేనుగు,

తత్-ఇతర-త్రయమ్, ఇవ, న, నిగృహ్యతే = మిగిలిన ముగ్గురిలాగా లోబడదు.

(ప్రకాశమ్ = పైకి )

శేషం చ వదామి = మిగిలిన దానిని కూడ చెప్పుతున్నాను.

'తాల మాత్ర మితి గాణ్డివం ధను-
ర్వాసుదేవ మథ వా విలోక్య వో,
రాజ్యలేశ మపి నో దదా మ్యహమ్,
క్షత్రియా భవత తిష్ఠతాహవే. 292

తాల-మాత్రమ్, ఇతి, గాండివమ్,ధనుః,విలోక్య = తాటిచెట్టంత ఉన్నది అని, గాణ్డీవం అనే ధనుస్సును చూసి కాని,

వాసుదేవమ్,అథ,వా,విలోక్య = లేకపోతే కృష్ణుడిని చూసి కాని,

వః,అహమ్, రాజ్యలేశమ్,అపి,నో దదామి = మీకు నేను రాజ్యంలో ముక్క కూడా ఇయ్యను.

క్షత్రియాః, భవత. ఆహవే,తిష్ఠత. = క్షత్రియులు కండి, యుద్ధరంగంలోనిలువండి.

ఛందస్సు *: రథోద్ధతా . లక్షణం : ర న ర ల గ .*

కింస్విన్ను భీతి మస్మాకమ్
మన్యధ్వే సవ్యసాచినః?
భీష్మం ప్రాప్య క్షణాదేవ
స ద్రక్ష్యతి హతో యమం. 293

అస్మాకమ్, సవ్యసాచినః, భీతిమ్, మన్యధ్వే,కిం,స్విత్,ను!= మాకు అర్జునుడంటే భయమని అనుకొంటున్నారా ఏం?

సః,భీష్మం, ప్రాప్య, క్షణాత్,ఏవ, హతః, యమం, ద్రక్ష్యతి = ఆ అర్జునుడు, భీష్ముడిని

చేరి, ఒక్క క్షణం లోనే, చచ్చి యముడిని చూస్తాడు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

పురః పరై స్సదసి కృతం సముద్ధతై-
స్సతీపరాభవ మపి వీక్ష్య , నిస్త్రపమ్
స్థితాన్ భయవ్యపగతధైర్యవిక్రమాన్
భవాదృశాన్ కథమివ సందధా మ్యహమ్? 294

(సదసి, పురః, సముద్ధతైః, పరైః, కృతమ్, సతీ-పరాభవమ్, వీక్ష్య,అపి = సభలో, ఎట్టెదుట, విర్రవీగుతున్న శత్రువులు చేసిన భార్యాపరాభవాన్ని చూసి కూడ, భయ-వ్యపగత-ధైర్య-విక్రమాన్ = భయంతో ధైర్యమూ, పరాక్రమమూ ఉడిగి, నిః-త్రపమ్, స్థితాన్ , భవాదృశాన్= సిగ్గుమాలి, ఊరక ఉన్న మీబోటి వాళ్ళతో, అహమ్, కథం, ఇవ, సందధామి ? = నేను ఎట్లా సంధి చేసుకొనేది?

*ఛందస్సు : రుచిరం. లక్షణం : జ భ స జ గ . 4 తర్వాత యతి.*

(భీమాదయః పునః క్రోధం ప్రదర్శయంతి, కృష్ణః పునరపి వారయతి)

(భీమ-ఆదయః, పునః, క్రోధమ్, ప్రదర్శయంతి. కృష్ణః, పునః, అపి, వారయతి = భీమాదులు మళ్ళీ కోపం చూపిస్తారు. కృష్ణుడు మళ్ళీ కూడ వారిస్తాడు.)

ధర్మరాజః కిముక్తం సర్వం, అథావశిష్టం వా! దూతో ఒసి ఖలు!
నిర్భయం సంపూర్ణం వద.

సర్వమ్, ఉక్తమ్, కిమ్?అథ, అవశిష్టమ్,వా?= అంతా చెప్పావా, లేక ఇంకా మిగిలి ఉన్నదా?

దూతః, అసి, ఖలు! నిః-భయమ్, సంపూర్ణమ్, వద = దూతవు గదా! భయం లేకుండ, చిట్టచివరిదాక చెప్పు.

**ఉలూకః** కించిదేవావశిష్టమ్. శృణుత.

కించిత్, ఏవ, అవశిష్టమ్. శృణుత = కొంచెమే మిగిలి ఉన్నది. వినండి.

'వార్ష్ణేయః  కుటిలమనాః హతస్వబంధుర్-
జ్ఞాతీనాం కలితరణో భవే ద్గతి ర్వః ,
కృష్ణానాం నియుతశతా చ్చ సార్జునానాం
నాస్మాకం భయ మితి వేద్యతాం భవద్భిః 295

కుటిల-మనాః, హత-స్వ-బంధుః = వక్రబుద్ధి, తనబంధువులనే చంపినవాడు,
జ్ఞాతీనాం, కలిత-రణః, వార్ష్ణేయః, వః, గతిః,భవేత్ = దాయాదులకు పోరు పెట్టిన వాడూ, ఐన కృష్ణుడే మీకు దిక్కు ఔతాడు .
స-అర్జునానామ్, కృష్ణానామ్, నియుత-శతాత్, చ = అర్జునులు, కృష్ణులు కోటిమంది కలిసి వచ్చినా సరే,
అస్మాకమ్, భయం, న,ఇతి = మాకు భయం ఉండదు- అని,
భవద్భిః, వేద్యతామ్ = తమరందరూ తెలుసుకోండి .
*ఛందస్సు : ప్రహర్షిణి . లక్షణం : మ న జ ర గ .  3 తర్వాత యతి.*
*(దశ = 10, శతమ్= 100, సహస్రమ్= 1000, అయుతమ్= 10 000,*
*నియుతమ్= 1 00 000, నియుత-శతమ్, కోటి= 1 00 00 000)*

ఇయత్కాలం రాజ్యం త్వయి విలపతి ద్యూతవిజితే
మయా భుక్తం సర్వం, విలప పున రద్యాపి విపినే
వరం  మన్యే శోక స్తవ నృపపదభ్రంశజనితో
మహాశోకా జ్జన్యా దనుజనిధనా త్సంగరభువి.' 296

ద్యూత-విజితే, త్వయి,విలపతి= జూదంలో ఓడిపోయి నీవు లబలబలాడుతుండగా,
ఇయత్-కాలమ్, రాజ్యం, సర్వమ్, మయా, భుక్తమ్= ఇంతకాలమూ రాజ్యమంతా నేను అనుభవించాను .
అద్య, అపి, పునః, విపినే, విలప = ఇప్పుడు కూడ మళ్ళీ అడవిలోనే ఏడువు.
సంగర-భువి, అనుజ-నిధనాత్, జన్యాత్, మహా-శోకాత్ = యుద్ధంలో తమ్ముళ్ళ

చావువలన కలిగే మహాదుఃఖం కంటే,

నృప-పద-భ్రంశ-జనితః, శోకః, తవ, వరమ్, మన్యే = రాజపదవి పోవటంవలన కలిగే దుఃఖమే నీకు మేలు- అనుకొంటా.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

ఇతి సమాసతో యుష్మా నుద్దిశ్య వక్తు మహ మాజ్ఞప్తః.

(ఇతి, యుష్మాన్, ఉద్దిశ్య, సమాసతః, వక్తుమ్, అహమ్, ఆజ్ఞప్తః = ఈ విధంగా మీతో క్లు ప్తంగా చెప్పుమని నాకు ఆజ్ఞ.)

భీమః (సక్రోధ ముత్థాయ, దంతాన్నిష్పీడయన్) అరే దుష్కితవ తనూజ! ఉలూక!

(స-క్రోధమ్, ఉత్థాయ, దంతాన్, నిష్పీడయన్ = కోపంతో లేచి, పళ్ళు కొరుకుతూ) అరే, దుః-కితవ-తనూజ! ఉలూక! = ఒరేయ్! మాయ జూదగాడి కొడుకా! ఉలూకా!

క్షంతవ్యీకృతభాషణ స్త్వ మధునా దూతత్వసంరక్షితః,
మద్దోర్మధ్యగతే రణే తవ విభౌ శ్వః, స్త్వం చ తాత శ్చ తే ,
త్రాతా కోన్వితి బాష్పపూర్ణనయనైః సాశంకితం ద్రక్ష్యథః,
దుర్ద్యూతం విధవం విధాయ యది వాం కోవాఽపి నాహన్స్తదా . 297

త్వం, అధునా,దూతత్వ-సంరక్షితః, క్షంతవ్యీకృత-భాషణః = నీవు ఇప్పుడు దూతవు గాబట్టి బతికిపోయావు, నీ మాటలు క్షమించవలసినవి ఐనవి.

శ్వః, రణే,తవ, విభౌ, మత్-దోః-మధ్య-గతే, = రేపు యుద్ధంలో, నీ రాజు నా చేతులలో చిక్కినప్పుడు,

యది, దుః-ద్యూతమ్, విధవమ్,విధాయ= ఒకవేళ, మాయజూదాన్ని దిక్కుమాలిన దానినిగా చేసి

కః, వా, అపి,వాం, తదా, న, అహన్ = ఎవడో మిమ్ములను అప్పటికే చంపకపోతే.

త్వం, చ, తే, తాతః, చ = నీవూ, నీ అబ్బా, ఇద్దరూ,

త్రాతా, కః,ను,ఇతి, బాష్ప-పూర్ణ-నయనైః, స-ఆశంకితమ్, ద్రక్ష్యథః = కాపాడేవాడు ఎవడా అని, నీళ్ళు నిండిన కళ్ళతో, భయం భయంగా చూస్తారురా!

*అంటే, మీరు తప్ప మాయ జూదం ఆడే నీచులు ఉండరు, మీరు చస్తే ఆ మాయ జూదం దిక్కులేనిదౌతుంది, అని హేళన. మీ రాజు నా చేతిలో చచ్చేటప్పటికి కూడ మీరు బ్రదికే ఉంటే, అప్పుడు మీరు ఏడుపు మొగాలతో చూస్తారు, అని భావం.*

*ఛందస్సు: శార్దూలం. లక్షణం:  మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ధర్మరాజః** అనుజ!యది త్వమేవ కుప్యసి చేత్, అథ సహదేవ స్సహాతే!

అనుజ! యది, త్వమ్, ఏవ, కుప్యసి, చేత్, అథ, సహదేవః, సహతే? = తమ్ముడూ! నీవే కోపపడితే, ఇక సహదేవుడా సహించేది?

**కృష్ణః** (భీమం నిరుద్ధ్య, సక్రోధస్మితమ్) కౌరవదూత! మమ

వచనాదేవం బ్రూహి తవ రాజ్ఞః.

(భీమం, నిరుద్ధ్య, స-కోప-స్మితమ్ = భీముణ్ణి ఆపి, కోపంతో, చిరునవ్వుతో )

కౌరవ-దూత!, తవ, రాజ్ఞః, మమ, వచనాత్, ఏవం, బ్రూహి = ఓ కౌరవదూతా! నీ రాజుతో, నా మాటగా ఇట్లా చెప్పు.

'ఇదం ధార్ష్ట్యం శ్లాఘ్యం ఖలు తవ, రణే దర్శయసి చేత్!
శ్వ ఏవాజిః , కస్మా ల్లఘువచనశూరత్వ మధునా?
వృథా వాచాం గుంభై రబలభయదై స్తర్జయసి కం?
ధ్రువం మృత్యుం జ్ఞాత్వా వ్రజ కురుపతే వీరమరణం. 298

ఇదమ్, తే, ధార్ష్ట్యమ్ రణే, దర్శయసి, చేత్, శ్లాఘ్యమ్ ఖలు! = నీ ఈ దిట్టతనాన్ని, యుద్ధంలో చూపిస్తే గనుక మెచ్చుకోవచ్చు గదా!

శ్వః, ఏవ, ఆజిః. అధునా, లఘు-వచన-శూరత్వమ్, కస్మాత్? = రేపే యుద్ధం. ఇప్పుడే లేకిమాటల శౌర్యం ఎందుకు?

అ-బల-భయదైః, వృథా, వాచాం, గుంభైః, కం, తర్జయసి?= బలహీనులకు మాత్రమే భయం పుట్టించే వట్టి డాబులతో ఎవడిని బెదరిస్తావు?

కురు-పతే! మృత్యుమ్, ధ్రువమ్, జ్ఞాత్వా, వీర-మరణం, వ్రజ = దుర్యోధనా! చావు తప్పదని తెలుసుకొని, వీరుడి లాగ చావు.

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

ఊరుద్వయం చ తవ భేత్స్యతి భీమసేనః ,
పాస్య త్యసృ క్చ హృదయా త్తవ సోదరస్య,
యే నామ వాం సమభిరక్షితు మీశతే తాన్
సంప్రార్థ్య కల్పయ జనా నధునైవ రాజన్!' 299
ఇతి.

(భీమసేనః, తవ, ఊరు-ద్వయం, చ, భేత్స్యతి = భీముడం, నీ తొడలనూ విరుగ గొట్టుతాడు,

తవ, సోదరస్య, హృదయాత్, అసృక్, చ, పాస్యతి = నీ తమ్ముడి గుండెనుండి నెత్తుటినీ త్రాగుతాడు.

రాజన్!, యే, నామ, వాం, సమభిరక్షితుమ్, ఈశతే = రాజా! ఎవరు మీఇద్దరనూ జాగ్రత్తగా కాపాడే మొనగాళ్ళో,

తాన్, జనాన్, అధునా, ఏవ, సంప్రార్థ్య, కల్పయ = వాళ్ళను ఇప్పుడే బతిమాలి తెచ్చిపెట్టుకో.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ.*

ఇతి = అని చెప్పు.

**ఉలూకః** **(ఆత్మగతమ్)** శ్రవణశూలాయమానాని ఖలు వచాంసీమాని!
ఏతాని సహిత్వా జీవనా న్మరణ మేవ వరం నను! భవతు,
సర్వస్యాస్య శ్వ స్సంగరే శస్త్రై రేవ ప్రతీకరిష్యే. **(ప్రకాశమ్)**

ధర్మరాజ! అప్యహం  గచ్ఛాని!

(ఆత్మగతమ్ = తనలో తాను)

ఇమాని వచాంసి, శ్రవణ-శూలాయమానాని,ఖలు! = ఈ మాటలు చెవులకు శూలాలలాగ ఉన్నవి సుమా!

ఏతాని, సోఢ్వా, జీవనాత్, మరణం, ఏవ, వరమ్, నను! = వీటిని సహించి బతకటంకంటె, చావటమే మేలు గదా!

భవతు, అస్య,  సర్వస్య, శ్వః, సంగరే, శస్త్రైః, ఏవ,  ప్రతీకరిష్యే= కానీ, దీనికంతటికీ, రేపు యుద్ధంలో ఆయుధాలతోనే ప్రతీకారం చేస్తా.

( ప్రకాశమ్ = పైకి )

ధర్మరాజ! అహం, అపి, గచ్ఛాని! = ధర్మరాజా! నేను వెళ్ళేదా!

**ధర్మరాజః** అయం గచ్ఛసి. కోఽత్ర! సత్కారవస్తుభాజనమానీయతాం.
దూతోఽయం గాంధారరాజతనయ స్సమ్మాననీయః

అయమ్, గచ్ఛసి = ఇదిగో వెళ్ళుదువుగాని.

కః, అత్ర? సత్కార-వస్తు-భాజనమ్, ఆనీయతామ్. = ఎవరిక్కడ? ఆదరణవస్తువుల పాత్ర తీసికొనిరండి.

దూతః,అయం, గాంధార-రాజ-తనయః, సమ్మాననీయః = దూత ఐన ఈ గాంధార రాజకుమారుడికి మర్యాద చేయాలి.

**భటః** (వస్తూని గృహీత్వా ప్రవిశతి.)

(వస్తూని, గృహీత్వా, ప్రవిశతి = వస్తువులను పట్టుకొని ప్రవేశిస్తాడు.)

**ధర్మరాజః** (ఆదాయ, ఉలూకాయ ప్రదదాతి)

(ఆదాయ, ఉలూకాయ, ప్రదదాతి = తీసుకొని, ఉలూకుడికి ఇస్తాడు.)

**ఉలూకః** (పరిగృహ్య గంతు ముద్యుక్తః)

(పరిగృహ్య, గంతుమ్, ఉద్యుక్తః = అందుకొని, వెళ్ళటానికి సిద్ధమౌతాడు.)

**అర్జునః** ఉలూక! గాణ్డీవీ ఏవ మవద దితి సుయోధనస్యాఖ్యాహి.

ఉలూక!, గాండీవీ, ఏవమ్, అవదత్, ఇతి, సుయోధనస్య, ఆఖ్యాహి = ఉలూకా! గాండీవి ఇలా అన్నాడని దుర్యోధనుడికి చెప్పు.

తే సంత్యమీ సంతి మమేతి కస్మా-
దస్థాన దుర్గర్వ వచో వ్యయ స్తే?
సంఖ్యాఫలా ఏవ భవంతి సర్వే
ఇతి స్వయం జ్ఞాస్యసి శీఘ్రమేవ. 300

మమ, తే, సంతి, అమీ, సంతి, ఇతి = నాకు వాళ్ళున్నారు, వీళ్ళున్నారు, అని, అస్థాన-దుః-గర్వ-వచః-వ్యయః, కస్మాత్, తే ? = అనవసరంగా తెగ పొగరు మాటలు జారటం ఎందుకు నీకు ?

సర్వే, సంఖ్యా-ఫలాః, ఏవ, భవంతి, ఇతి = అందరూ లెక్కకు మాత్రమే పనికివచ్చేవాళ్ళు ఔతారని,

స్వయమ్, శీఘ్రమ్, ఏవ, జ్ఞాస్యసి = నీవే తొందరలోనే తెలుసుకొంటావు.

*ఛందస్సు: ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 4 వ పాదం ఉపేంద్రవజ్ర – త త జ గ గ .*

కిం నో హనామ భీష్మంచ
ద్రోణం చ తవ కారణాత్?
వచశ్శూరః కియాన్ కర్ణో
నిస్సారో హతయోస్తయోః? 301

తవ, కారణాత్, భీష్మం, చ, ద్రోణం, చ, హనామ, కిం, నో ? = నీ కారణంగా, భీష్ముడిని, ద్రోణుడినిమాత్రం చంపక ఉంటామా!

తయోః, హతయోః, వచః-శూరః, నిస్సారః, కర్ణః, కియాన్? = ఆ ఇద్దరూ పడిన తర్వాత, కోతలరాయుడూ, పసలేని వాడూ ఐన కర్ణుడు ఎంత?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

అవధ్యో ఒయం భీష్మో, గురు రయ మజయ్యో, గురుసుతో ఒ
ప్యయం పిత్రా తుల్యో, రిపుభయకరోయం కృప ఇతి,
మహాంతం త్వం దర్పం వహసి ఖలు నో నైవ గణయన్!
సమస్తేభ్య స్తేభ్యో హరి రల మయం కింన జయదః ! 302

(అయం, భీష్మః, అవధ్యః, అయం, గురుః, అజయ్యః, = ఈ భీష్ముడు అవధ్యుడు, ఈ ద్రోణుడు అజేయుడు,

అయం, గురు-సుతః, అపి, పిత్రా, తుల్యః = ఈ అశ్వత్థామ కూడ తనతండ్రి ద్రోణుడంతటివాడు,

అయం, కృపః, రిపు-భయ-కరః, ఇతి = ఈ కృపుడు అరిభయంకరుడు, అని,

త్వమ్, నః, న, ఏవ, గణయన్, మహాంతమ్, దర్పమ్, వహసి, ఖలు! = నీవు మమ్ము లెక్కే చెయ్యకుండ, తెగ గర్వపడుతున్నావు కదా!

జయదః, అయం, హరిః,తేభ్యః, సమస్తేభ్యః, అలం, కిం,న? = గెలుపును ఇచ్చే ఈ కృష్ణుడు, వాళ్ళందరిపాలికీ సరిపోడూ?

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తరువాత యతి.*

అన్యేషాం బల మేవ హి
శరణం తవ, న హి పరాక్రమః స్వీయః,
కురువృద్ధా, గురువృద్ధా
హన్యంతే హంత మూర్ఖ తవ హేతోః! 303

అన్యేషామ్, బలమ్, ఏవ, హి, తవ, శరణమ్.= ఇతరుల బలమే కదా నీకు దిక్కు!

స్వీయః, పరాక్రమః, న, హి ! = సొంత పరాక్రమం లేదు/కాదు గదా!

మూర్ఖ! తవ, హేతోః, హంత! = మూర్ఖుడా! నీ కారణంగా, పాపం!

కురు-వృద్ధాః, గురు-వృద్ధాః, హన్యంతే = మన కురుకులంలోపెద్దలు, గురువులలో

పెద్దలు,. చస్తున్నారు!

*ఛందస్సు : ఆర్య (గీతి)*

తేషాం సామర్థ్యం చ కియచ్చిరం త్వాం రక్షిష్యతీతి అచిరాదేవ జ్ఞాయతే.' ఇతి.

తేషామ్, సామర్థ్యం, చ, కియత్, చిరమ్, త్వామ్, రక్షిష్యతి, ఇతి = వాళ్ళ సామర్థ్యం మాత్రం, ఇంకెంతకాలం నిన్ను కాపాడుతుంది అన్నది,

అచిరాత్, ఏవ, జ్ఞాయతే, ఇతి = తొందరలోనే తెలుతుంది లే. అని చెప్పు.

ఉలూకః (కోపం నిగృహ్య నిష్క్రాంతః. భట శ్చ నిష్క్రాంతః. )

( కోపమ్, నిగృహ్య, నిష్క్రాంతః. భటః, చ, నిష్క్రాంతః = కోపాన్ని అణచుకొని వెళ్ళిపోతాడు. భటుడు కూడ నిష్క్రమిస్తాడు.)

ధర్మరాజః (సస్మితమ్) వసుదేవనందన!

సహాయే త్వయి సంగ్రామే
విరూపీకృత రుక్మిణి,
ప్రాప్స్యామః కిం వయం నోర్వీం
నీరూపీకృతశత్రవః 304

(స-స్మితమ్ = చిరునవ్వుతో)

విరూపీకృత-రుక్మిణి, త్వయి, సంగ్రామే,సహాయే = రుక్మిని వికారరూపుడిగా చేసిన నీవు యుద్ధంలో సహాయుడిగా ఉండగా,

నీరూపీకృత-శత్రవః, వయమ్, ఉర్వీమ్, ప్రాప్స్యామః, కిమ్, న ? = శత్రువులను రూపుమాపిన మేము రాజ్యాన్ని సాధించమా?

*( కృష్ణుడు రుక్మిణిని అపహరించి తెచ్చేటప్పుడు ఆమె అన్న రుక్మి వెంబడించి, కృష్ణుడితో పోరి, ఓడితే, కృష్ణుడు అతన్ని చంపకుండ తల, మీసం మాత్రం గొరిగి వదలిపెట్టాడు.)*

*ఛందస్సు : అనుష్టుప్పు. )*

**భీమః** కృష్ణ! కోత్ర సందేహః ?

**నష్టాన్ సమక్ష మనుజా న్తనుజాన్ సఖీన్చ ,**

**దృష్ట్వా, విషణ్ణహృదయో ధృతరాష్ట్ర సూనుః**

**ఆజ్ఞావలంబిభటమాత్రజనేప్యలభ్యే**

**రోదిష్యతి స్వ బల బంధు కులక్షయార్తః** **305**

**కృష్ణ! అత్ర, కః, సందేహః ? = కృష్ణా! దీనిలో అనుమానమేముంది?**

**ధృతరాష్ట్ర-సూనుః = దుర్యోధనుడు,**

**సమక్షమ్, నష్టాన్, అనుజాన్, తనుజాన్, సఖీన్, చ, దృష్ట్వా = తన కళ్ళెదుట చచ్చిన తమ్ముళ్ళనూ, కొడుకులనూ, మిత్రులనూ చూసుకొని,**

**విషణ్ణ-హృదయః = దిగులు పడ్డ మనసుతో ,**

**ఆజ్ఞ-అవలంబి-భట-మాత్ర-జనే, అపి, అ-లభ్యే = తన ఉత్తరువును పాటించే బంటుపాటి జనం కూడ లేకపోయినప్పుడు,**

**స్వ-బల-బంధు-కుల-క్షయ-ఆర్తః, రోదిష్యతి = తన సైన్యం, బంధువులు, వంశం నశించినందుకు డిల్లపడి భోరున ఏడుస్తాడు.**

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

**కృష్ణః** సత్య ముక్తమ్. యద్యమాయికస్య తవ వచనాన్యేవ అసత్యాని భవంతి చేత్, కిం మాయామయస్య భగవతో వేదవాక్యాని సత్యాని భవంతి? సర్వమిదం భవిష్యద్భారతమహాయుద్ధ సూచన మేవ.

**(సత్యమ్ ,ఉక్తమ్. = నిజం చెప్పావు.**

**అ-మాయికస్య, తవ, వచనాని, ఏవ, యది, అ-సత్యాని, భవంతి, చేత్ = బోళా**

మనిషివి నీ మాటలే అసత్యాలయ్యేటట్లైతే,

మాయామయస్య, భగవతః, వేద-వాక్యాని, సత్యాని, భవంతి, కిం? = మాయతో నిండిన భగవంతుడి వేదవాక్కులు  నిజాలౌతాయా!

ఇదమ్, సర్వమ్, భవిష్యత్-మహాభారత-యుద్ధ-సూచనమ్, ఏవ = ఇదంతా, కాబోయే మహాభారతయుద్ధానికి సూచనే.

ధార్మికాన్ నిజపితృవ్యనందనాన్,
ద్వేష్టి యః  కృతశుభాన్ కృతఘ్నవత్,
తం కృతాగస మభావిదర్శినం
కిం నిహంతి న సుయోధనం విధిః 306

(కృత-శుభాన్, ధార్మికాన్, నిజ-పితృవ్య-నందనాన్ = తనకు మేలు చేసిన వాళ్ళూ, ధర్మపరులూ ఐన తన పినతండ్రి కొడుకులను,

యః. కృతఘ్నవత్, ద్వేష్టి =  ఎవడు కృతఘ్నుడిలాగా ద్వేషిస్తుంటాడో,

అ-భావి-దర్శినమ్, కృతాగసమ్, తమ్, సుయోధనమ్ = ముందుచూపు లేక పాపాలు చేసే ఆ  దుర్యోధనుడిని,

విధిః, నిహంతి, న, కిం ? = దైవం నాశనం చేయకుండా ఉంటుందా!

*ఛందస్సు  : రథోద్ధత .  లక్షణం : ర న ర ల గ .)*

తద్దైవ ఘోషయాత్రాయాం
సమాప్తాస్య కథా న కిం?
సదయో ధర్మజస్త్రాతుం
యది నాప్రేషయద్యువామ్. 307

స-దయః, ధర్మజః, త్రాతుమ్, యువాం, న, అప్రేషయత్, యది = దయగల ధర్మరాజు, కాపాడటానికి మిమ్మ్మ ఇద్దరన గనుక పంపకపోతే,

అస్య, కథా, ఘోష-యాత్రాయామ్, తదా, ఏవ, సమాప్తా, న, కిం? = వీడి కథ

ఘోషయాత్రలో అప్పుడే ముగిసిపోయింది గాదా!

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*( జూదంలో ఓడిన పాండవులు వనవాసం చేస్తూ ఉంటే, వాళ్ళ ముందు తమ ఐశ్వర్యం ప్రదర్శించి వాళ్ళను ఉడికించటానికని, దుర్యోధనుడు అడవులలో ఉన్న తమ ఆలమందలను చూసే నెపంతో సపరివారసైన్యంగా పాండవులున్న అడవిలోనికి వెళ్ళాడు. అక్కడ అతడికి చిత్రసేనుడనే గంధర్వరాజుతో యుద్ధం వచ్చి , గంధర్వులు కౌరవులను బంధిస్తే, కర్ణుడు పారిపోగా, ధర్మరాజు దయతో భీముడిని, అర్జునుడిని పంపి విడిపిస్తాడు. ఘోషం అంటే గొల్లపల్లె ,లేక ఆవుల మందలు ఉండే చోటు. వాటిని చూడటానికి చేసిన ప్రయాణం ఘోషయాత్ర.)*

**ప్రతీహారీ.** **(ప్రవిశ్య)** జయతు మహారాజః. దేవ! విదర్భదేశనాథో రుక్మీ ద్రష్టు మాగతః .

**(ప్రవిశ్య = ప్రవేశించి)**

**మహారాజః, జయతు = మహారాజులకు జయం.**

**దేవ! విదర్భ-దేశ-నాథః, రుక్మీ, ద్రష్టుమ్,ఆగతః= = స్వామీ! విదర్భదేశరాజు రుక్మి దర్శనానికి వచ్చాడు.**

**ధర్మరాజః** **(సస్మితమ్)** కృష్ణ! కిం మన్యసే?

**(స-స్మితమ్ = చిరునవ్వుతో)**

**కృష్ణ! కిం, మన్యసే ? = కృష్ణ! ఏమంటావు?**

**కృష్ణః** **(హసిత్వా, ఫణిహారిణమ్, ప్రతి )** శీఘ్రం ప్రవేశయ.

**(హసిత్వా, ఫణిహారిణమ్, ప్రతి = నవ్వి , ఫణిహారితో)**

**శీఘ్రమ్, ప్రవేశయ = తొందరగా రప్పించు.**

**ప్రతీహారీ.** యథాజ్ఞా . **(నిష్క్రమతి)**

**యథా, ఆజ్ఞా = ఆజ్ఞ ప్రకారం.**

(నిష్క్రామతి = నిష్క్రమిస్తాడు.)

**(తతః ప్రవిశతి రుక్మీ)**

(తతః, రుక్మీ, ప్రవిశతి = తరువాత, రుక్మి ప్రవేశిస్తాడు .)

**ధర్మరాజః** **(పీఠం నిర్దిశన్, సాదరమ్)** తదాసన మలంక్రియతాం భవతోపవిశ్య.

( పీఠమ్, నిర్దిశన్, స-ఆదరమ్ = పీఠం చూపిస్తూ, గౌరవంతో)

భవతా, ఉపవిశ్య, తత్, ఆసనమ్, అలంక్రియతామ్= మీరు కూర్చుండి, ఆ ఆసనాన్ని అలంకరించండి.

**రుక్మీ.** కిమాసనేన! ఆసీనే వా అనాసీనే వా , ఆసీన ఇవైవ. **(అర్జునం ప్రతి)** అర్జున!

ఆసనేన, కిం? ఆసీనే, వా, న-ఆసీనే, వా, అసీనః, ఇవ, ఏవ = ఆసనం తో ఏంటి ? కూర్చున్నా, కూర్చోకపోయినా, కూర్చున్నట్లే.

(అర్జునం, ప్రతి = అర్జునుడితో)

అర్జున! = అర్జునా!

> ఐంద్రం ధను ర్మే విజయాఖ్య ముత్తమం
> జానాసి కింన త్రిజగజ్జయావహమ్?
> అహం విదిత్వా తవ భీతి మాగత-
> స్త్వాం రక్షితుం సాధయితుం చ వో జయమ్. 308

విజయ-ఆఖ్యమ్, మే, ధనుః = విజయం అనే పేరున్న నా ధనుస్సు, ఐంద్రమ్, ఉత్తమమ్, త్రి-జగత్-జయ-ఆవహమ్, జానాసి, కిం, న? = ఇంద్రుడు ఇచ్చినదీ, ఉత్తమమైనదీ, మూడులోకాలనూ గెలవగలిగినదీ. నీకు తెలియదా?

తవ, భీతిమ్, విదిత్వా = నీ భయం తెలిసి,

త్వాం, రక్షితుమ్, వః, జయం, సాధయితుమ్, చ, అహమ్, ఆగతః = నిన్ను

కాపాడడానికీ, మీకు గెలుపు సాధించడానికీ నేను వచ్చాను.

*చందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర. 3 వ పాదం వంశస్థం – జ త జ ర.*

జ్యేష్ఠో గోపో ఉపయాత స్సపది రణభయా త్తీర్థయాత్రామిషేణ,

( కృష్ణంనిర్దిశ్య)

ప్రాప్తే ఉప్యస్మిన్ కథంచిత్, కిమివ తవ రణే గోపకః కర్తు మీశః

బిభ్య త్యేతాదృశేభ్యో నఖలు విమతయః క్షత్రియా గోపకేభ్యః ,

త్వం భీతశ్చేత్ వదాహం యుధి తవ పురతః సంచరన్, త్వామవామి. 309

జ్యేష్ఠః, గోపః, రణ-భయాత్, తీర్థ-యాత్రా-మిషేణ, సపది, అపయాతః = పెద్ద గొల్ల, యుద్ధానికి భయపడి, తీర్థ యాత్ర వంకతో, ఠక్కుమని పారిపోయాడు.

( కృష్ణమ్, నిర్దిశ్య = కృష్ణుడిని చూపించి )

కథం, చిత్, అస్మిన్, ప్రాప్తే, అపి = ఏదో ఒక లాగ ఇతడు వచ్చినప్పటికీ,

రణే, తవ, గోపకః, కిం, ఇవ, కర్తుమ్, ఈశః ? = యుద్ధంలో, నీకు గొల్లడు ఏమి చేయగలడు?

క్షత్రియాః, విమతయః, ఏతాదృశేభ్యః, గోపకేభ్యః,న, బిభ్యతి ఖలు! = క్షత్రియులైన శత్రువులు, ఇలాంటి గొల్లలకు బెదరరు సుమా!

త్వమ్, భీతః, చేత్, వద = నీవు భయపడితే గనక, చెప్పు.

అహమ్, యుధి, తవ, పురతః, సంచరన్, త్వామ్, అవామి = నేను యుద్ధం లో నీ ముందు నడుస్తూ నిన్ను కాపాడుతాను.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య. 7,7 ల తర్వాత యతులు.*

భీమః (క్రోధేన సహసోత్థాయ)అరే! దుష్ప్రలాపిన్! కృతఘ్న !కింనామ!

కృపయా కృష్ణా దస్మాత్

తవ కణ్ఠం ఛేత్తుముద్యతాత్ సీరీ

త్వాం రక్షితవా నితి కిం

జల్పస్యేవం కృతం చ విస్మృత్య! 310

(క్రోధేన, సహసా, ఉత్థాయ = కోపంతో చర్రున లేచి )

అరే!, దుః-ప్రలాపిన్!, కృతఘ్న!, కింనామ ? = ఒరే వదరుబోతూ! మేలు మరచిన వాడా! ఏమన్న మాట?

తవ, కణ్ఠం, ఛేత్తుమ్, ఉద్యతాత్, అస్మాత్, కృష్ణాత్ = నీ గొంతు కోయబోయిన ఈ కృష్ణుడి బారినుండి

సీరీ,త్వాం,రక్షితవాన్,ఇతి,కిం, కృతమ్,చ, విస్మృత్య,ఏవం,జల్పసి?=బలరాముడు నిన్ను రక్షించాడు అనా, మేలు మరచి మరీ ఇలా వాగుతున్నావు?

*భాగవతం ప్రకారం, రుక్మికి అడ్డుపడ్డది రుక్మిణి. రుక్మికి తల,మీసం గొరిగినందుకు మందలించింది మాత్రం బలరాముడు.*

*ఛందస్సు : ఆర్య (గీతి)*

అనాత్మజ్ఞ!

త్రిలోకా ఉద్యతా నామ!

హలినః కీదృశం భయం?

గురునింద్రైకదా సోఢా,

మయా, భూయో న సహ్యతే. 311

న-ఆత్మజ్ఞ! = నీవు ఏమిటో నీకే తెలియని వాడా!

త్రి-లోకాః, ఉద్యతాః, నామ!, హలినః, భయమ్, కీదృశమ్? = మూడులోకాలూ కలిసి ఎత్తిరానీ గాక! బలరాముడికి భయం ఎలాంటిది ?

గురు-నిందా, ఏకదా, సోఢా. భూయః, మయా, న, సహ్యతే = గురునిందను ఒక్క

సారి సహించా. మళ్ళీ నేను సహించను.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** **(భీమం నివార్య)** భీమసేన! కస్మాద్దేష తే ऽప్రస్తుతః కోపః ? కిం చటక ఏవ బ్రహ్మాస్త్రమ్!

**(భీమమ్, నివార్య = భీముణ్ణి ఆపి )**

**భీమసేన! కస్మాత్, తే, ఏషః, అ-ప్రస్తుతః, కోపః?= భీమా! ఎందుకు నీకీ అసందర్భపు కోపం?**

**చటకే, ఏవ, కిం, బ్రహ్మ-అస్త్రమ్? = పిట్టమీదనేనా బ్రహ్మాస్త్రం?**

**ఉన్మత్తే ऽస్మిన్ కిమప్యేవం**
**గర్హమాణే ऽపి సీరిణమ్,**
**కిం ను రోచయతే లోకో?**
**జిహ్వాస్యైవ హి దుష్యతి.** **312**

**అస్మిన్, ఉన్మత్తే, సీరిణమ్, ఏవమ్, కిం, అపి, గర్హమాణే, అపి = ఈ పిచ్చివాడు బలరాముడిని ఇలా ఏదో తిట్టుతుంటే మాత్రం,**

**లోకః, రోచయతే, కిం ను ? అస్య, జిహ్వా, ఏవ, దుష్యతి = లోకం నచ్చుతుందా ఏమిటి? వీడి నాలుకే చెడుతుంది!**

*ఛందస్సు: అనుష్టుప్పు .*

నైకవారం, వారం,వారం నిందతు నామ! మా కుప్య. అహం
కస్మాత్ జోష మస్మీతి చింతయ!

**ఏక-వారం, న, వారం, వారం, నిందతు, నామ, మా, కుప్య.= ఒకసారి గాదు, మళ్ళీ మళ్ళీ నిందించనీ గాక ! కోపపడకు.**

**అహం, కస్మాత్, జోషమ్, అస్మి, ఇతి, చింతయ! = నేనెందుక ఊరకున్నానో ఆలోచించు!**

**భీమః** త్వం తు రుక్మిణీనిమిత్తేన, అగ్రజం నిందంత మేకం తుచ్ఛం సహాసే నామ! నాహం క్షమిష్యే ఽముం.

**అగ్రజమ్, నిందంతమ్, ఏకమ్, తుచ్ఛమ్= అన్నను తిట్టే ఒక పనికిమాలినవాడిని, త్వం, తు, రుక్మిణీ-నిమిత్తేన, సహాసే, నామ! = నీవంటే, రుక్మిణి కారణంగా సహిస్తావేమో!**

**అముమ్, అహమ్, న, క్షమిష్యే = వీడిని నేను క్షమించను!**

**గురోర్నిందితారం సమర్థో ఽప్యహత్వా**
**గురుద్రోహపాపం వ్రజత్యేవ శిష్యః**
**తతో రూక్షవాక్యం రణారంభకాలే**
**నిహత్యైన మాచార్య పూజాం కరిష్యే** 313

**(శిష్యః, సమర్థః, అపి, గురోః, నిందితారమ్, అ-హత్వా = శిష్యుడు చేతైనవాడై ఉండీ, తన గురువును నిందించిన వాణ్ణి చంపక ఉండి ( = చంపకపోతే),**

**గురు-ద్రోహ-పాపమ్, వ్రజతి, ఏవ = తన గురువుకు ద్రోహం చేసిన పాపం, తప్పక మూట గట్టుకొంటాడు.**

**తతః, రూక్ష-వాక్యం, ఏనం, నిహత్య = కాబట్టి, పెళుసుకూతలు కూసే వీడిని చంపి, రణ-ఆరంభ-కాలే, ఆచార్య-పూజామ్, కరిష్యే= యుద్ధానికి మొదట, గురుపూజ చేస్తాను.**

***ఛందస్సు : భుజంగప్రయాతం . లక్షణం : య య య య .***

**రుక్మీ.** **(ఆత్మగతమ్)** పరం దుస్సహాన్యస్య వచనాని. తథాపి, న క్రోధస్యావసరః. అయ మేక స్తు చేత్, న మే శంకావహః.కింతు కదాచిదమీ సర్వేఽపి మయ్యాపతిష్యంతి.**(అశృణ్వన్నివ తిష్ఠతి)**

**(ఆత్మగతమ్ = తనలో )**

**అస్య,వచనాని, పరం,దుస్సహాని= వీడి మాటలు మరీ సైచరానివిగా ఉన్నాయి.**

**తథా, అపి, క్రోధస్య, న, అవసరః = కాని, కోపానికి అదను గాదు.**

**అయమ్, ఏకః, తు, చేత్, మమ, శంకా-ఆవహః, న = వీడు ఒక్కడే ఐతే గనుక,**

**నాకు జంకు ఇచ్చే అంత వాడు కాదు గాని,**

**కదా చిత్, అమీ, సర్వే, అపి, మయి, ఆపతిష్యంతి = ఒకవేళ, వీళ్ళందరు నా**

**మీదికి దూకవచ్చు.**

**(అశృణ్వన్, ఇవ, తిష్ఠతి = వినిపించుకోనివాడి లాగ ఉంటాడు)**

**అర్జునః** అగ్రజ! గురునిందా న సహనీయేతి తవోక్తి స్సర్వజనాంగీకృతా.

కింతు, అయమస్మాకం సాహాయ్యం కర్తుమనాః ఆగతః తతో

ఽముం ప్రహర్తు ముద్యోగోపి నైవ కర్తవ్యః. తతః క్షమ్యతామ్ .

**(రుక్మిణం ప్రతి)** రుక్మిన్!

**(అగ్రజ!గురు-నిందా, సహనీయా, న,ఇతి,తవ, ఉక్తిః,సర్వ-జన-అంగీకృతా= అన్నా!**

**గురునింద సహించరానిది అన్న నీ మాట, జనమంతా ఒప్పుకొనేదే.**

**కిం, తు, అయమ్, అస్మాకమ్, సాహాయ్యమ్, కర్తుమనాః, ఆగతః = కాని, ఇతడు**

**మనకు సాయం చేసే ఉద్దేశంతో వచ్చాడు.**

**తతః,అముమ్, ప్రహర్తుమ్, ఉద్యోగః, అపి, కర్తవ్యః, న, ఏవ = కాబట్టి, ఇతడిని దెబ్బ**

**తీయాలి- అనే ప్రయత్నమైనా సరే చేయనేరాదు.**

**తతః,, క్షమ్యతామ్ = కనుక క్షమించు.**

**(రుక్మిణమ్, ప్రతి = రుక్మిని ఉద్దేశించి)**

**రుక్మిన్! = రుక్మీ!**

**కిం వ్యస్మర స్త్వం పునరుత్థకేశ**
**స్తదా కృతం కేశవిలుంఛనం తే?**
**శౌర్యం న కేశై స్సహ వృద్ధి మేతి,**
**జానంతి సర్వే ఽత్ర తవ ప్రతాపమ్.** 314

పునః-ఉత్థ-కేశః, తదా, తే, కృతమ్,కేశ-విలుంఛనమ్, వ్యస్మరః, కిం?=మళ్ళీ జుట్టు మొలిచిన నీవు, అప్పుడు నీకు గుండు చేసిన విషయం మరచావా ఏం?
శౌర్యమ్, కేశైః, సహ, వర్ధతే, న = పరాక్రమం జుట్టుతో పాటుగా పెరగదు!
అత్ర, సర్వే, తవ, ప్రతాపం, జానంతి = ఇక్కడ అందరూ నీ ప్రతాపం తెలిసినవాళ్ళే.
*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ.*

అన్యచ్చ.
యది భీతోహం నను! మాం
త్రాతుం యోద్ధుం సమీహమాన స్త్వమ్!
కిమపి న భయావహం మే,
ప్రాప్త శ్రీమన్నతీత కాలో మామ్. 315

అన్యత్, చ = ఇంకోటి గూడా ,

అహమ్, భీతః, యది, నను! = నేను భయపడి ఉంటే గదూ,
మామ్, త్రాతుమ్, యోద్ధుమ్, సమీహమానః, త్వమ్? = నన్ను కాపాడడానికి యుద్ధం చేయాలనుకొంటున్నావు నీవు?
మే, భయ-ఆవహమ్, కిం, అపి,న = నాకు భయం పుట్టించేది ఏమీ లేదు.
శ్రీమన్! త్వమ్, అతీత-కాలః, మామ్, ప్రాప్తః = మహాత్మా! నువ్వు తరుణం తప్పి నా దగ్గరకు వచ్చావు .
*ఛందస్సు : ఆర్య (గీతి)*

జిత్వా సురేంద్ర మపి ఖాణ్డవదాహకాలే
హత్వా నివాతకవచాన్ దివి కాలకేయాన్,
జిత్వా విరాటనగరే చ వినా త్వయైవ,

**సో ఽహం రణే ఽద్య తు, కథం తవ సాహ్య మీహే? 316**

**వినా,త్వయా,ఏవ = నీవు లేకుండనే,**

**ఖాణ్డవ-దాహ-కాలే, సుర-ఇంద్రమ్, అపి, జిత్వా = ఖాండవవనం కాల్చినప్పుడు దేవేంద్రుడిని కూడ గెలిచి,**

**దివి, కాలకేయాన్, నివాతకవచాన్, హత్వా = దేవలోకంలో కాలకేయులనూ నివాతకవచులనూ చంపి,**

**సః, అహమ్,అద్య,తు,రణే = అలాంటి నేను, ఇప్పుడు మాత్రం యుద్ధంలో**

**తవ, సాహ్యమ్, కథం, ఈహే ? = నీ సాయం ఎలా కోరుతాను?**

*ఇక్కడ పేర్కొన్న సంఘటనలు ఇంతకుముందు వివరించినవే.*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యథేచ్ఛం గచ్ఛ. నాత్రత్యా స్తవ సాహాయ్యం వాంఛంతి.

**అనాలోచ్య, యథాజిహ్వం**

**శూర వాక్యాని మా వద.**

**కథం గర్జసి నిశ్శంకం**

**రుక్మిణీశస్యచాగ్రతః? 317**

**యథా-ఇచ్ఛమ్, గచ్ఛ. = నీ ఇష్టం వచ్చినట్లు పో.**

**అత్రత్యాః, తవ, సాహ్యమ్, న, వాంఛంతి = ఇక్కడివాళ్ళు నీ సాయం కోరటం లేదు.**

**న-ఆలోచ్య, యథా-జిహ్వమ్, శూర-వాక్యాని, మా, వద = ఆలోచించుకోకుండ, నాలుక వచ్చినట్లు వీరాలాపాలు పలుకకు.**

**రుక్మిణీ-ఈశస్య, అగ్రతః,చ, నిశ్శంకమ్, కథం, గర్జసి ? = రుక్మిణి భర్త ఐన కృష్ణుడి ముందు కూడ, జంకు లేకుండ రంకెలు వేస్తున్నావు!**

*(రుక్మిణి భర్త అని చెప్పటం, ఆమెను ఎత్తుకొనిపోయేటప్పుడు రుక్మికి* కలిగిన

*ఓటమిని, అవమానాన్ని గుర్తు చేయటానికి.)*

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**రుక్మీ.** **(ఆత్మగతమ్)** అయమహం గత్వా సుయోధనస్య సైనాపత్యం ప్రాప్య, ఏతేషాం వచనానాం శ్వ స్సంగరే శరైరేవ ప్రతిదాస్యామి. **(విచింత్య)** సో ఽపి మామేవ మేవ నిరాకరిష్యతి వా? అస్తు, కథమపి, స్వయం తేన, 'అహం పాణ్డవేభ్యో భీతః. మాం త్రాయస్వే' తి ప్రార్థిత ఏవ తస్యాపి సాహాయ్యం కరిష్యామి. న చే న్న కరోమి. **(నిష్క్రాంతః)**

**(సర్వే పరస్పరమాలోక్య హసంతి )**

**(ఆత్మగతమ్ = తనలో తాను )**

**అయమ్, అహం, గత్వా, సుయోధనస్య, సైనాపత్యం, ప్రాప్య = ఇదే నేను వెళ్ళి, దుర్యోధనుడి సేనాధిపత్యం పొంది,**

**ఏతేషామ్, వచనానాం, శ్వః, సంగరే, శరైః, ఏవ, ప్రతిదాస్యామి = వీళ్ళందరి మాటలకూ, రేపు యుద్ధంలో బాణాలతోనే సమాధానం ఇస్తాను.**

**( విచింత్య = ఆలోచించుకొని )**

**సః, అపి, మామ్, ఏవమ్, ఏవ,నిరాకరిష్యతి, వా! అస్తు = అతడు కూడ నన్ను ఇలానే నిరాకరిస్తాడేమో! కానీ!**

**కథమ్, అపి, స్వయం,తేన = ఏదేమైనా, అతడు స్వయంగా,**

**'అహం, పాణ్డవేభ్యః,భీతః, మాం, త్రాయస్వ, ఇతి, ప్రార్థితః, ఏవ = 'నేను పాండవులకు భయపడ్డాను, నన్ను కాపాడు.' అని కోరితేనే**

**తస్య, అపి, సాహాయ్యం, కరిష్యామి. న, చేత్, న, కరోమి = అతనికైనా సాయం చేస్తాను. కాకపోతే, చేయను.**

**(నిష్క్రాంతః = వెళ్ళిపోతాడు.)**

(సర్వే, పరస్పరమ్, ఆలోక్య, హసంతి = అందరూ, ఒకళ్ళనొకళ్ళు చూసుకొని నవ్వుకొంటారు.)

(నేపథ్యే)

యుద్ధాయాత క్షితిపతి బలావాస క్ల్ప్తైర్నివేశై-
ర్భూ ర్భూయిష్ఠం లసతి తరుణీ భూషణాలంకృతేవ,
సైన్యారావః ప్రభవతి మహాన్ దుందుభిధ్వానమిశ్రో
దిఙ్నాగానాం ధ్వనిరివ హరిద్వ్యాపకో బృంహితానామ్. 318

(నేపథ్యే = తెరలో)

యుద్ధ-ఆయాత-క్షితి-పతి-బల-ఆవాస-క్ల్ప్తైః, నివేశైః = యుద్ధానికి వచ్చిన రాజుల సైన్యాలు ఉండటానికి వేసిన గుడారాలతో

భూః, భూషణ-అలంకృతా, తరుణీ, ఇవ. భూయిష్ఠమ్, లసతి = భూమి అంతా, నగలు అలంకరించుకొన్న యువతి లాగా బలే అందంగా ఉంది.

హరిత్-వ్యాపకః, దిఙ్నాగానాం , బృంహితానామ్, ధ్వనిః, ఇవ = దిక్కులకు వ్యాపించే దిగ్గజఘీంకారాల ధ్వని అన్నట్లు,

దుందుభి-ధ్వాన-మిశ్రః, సైన్య-ఆరావః, మహాన్, ప్రభవతి = భేరీశబ్దాలతో కలిసిన సేనల సందడి చెలరేగుతూ ఉంది.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ. 4,6 ల తరువాత యతులు*

సర్వత స్సరభసం దళాధిపాః
ఘోషయంతి సమరః శ్వ ఇత్యమీ.
కృష్ణసారథిక మర్జునం తదా-౨౨
లోకయామ ఇతి చక్షతే దివి. 319

(సర్వతః, దళ-అధిపాః, అమీ, స-రభసమ్ = అన్ని చోట్ల దళపతులు, ఇరుగో, హడావుడి పడుతూ,

సమరః, శ్వః, ఇతి, ఘోషయంతి = 'యుద్ధం రేపే.' అని చాటిస్తున్నారు .

కృష్ణ-సారథికమ్, అర్జునమ్, తదా, ఆలోకయామః,ఇతి = 'కృష్ణుడు సారథిగా ఉండే అర్జునుడిని అప్పుడు చూద్దాం.' అని

దివి, చక్షతే = ఆకాశంలో చెప్పుకొంటున్నారు (దివ్యులు ).

*ఛందస్సు: రథోద్ధత. లక్షణం: ర న ర ల గ .*

నానానృపానీతదళాధినాథ-
యోధాభిషేకాహతవాద్యనాదః
హరిన్మిథోభాషణవత్ ప్రభూతో,
భాను స్తదుద్విగ్నవ దస్త మేతి 320

నానా-నృప-ఆనీత-దళ-అధినాథ-యోధ-అభిషేక-ఆహత-వాద్య-నాదః = ఎందరో రాజులు తెచ్చిన సైన్యాలకు దళపతులుగా యోధులను అభిషేకించేటప్పుడు మోగించిన వాద్యాల చప్పుడు,

హరిత్-మిథః-భాషణ వత్, ప్రభూతః = దిక్కులు, వాటిలో అవి ఒకదానితో ఒకటి చెప్పుకొంటున్న మాటలు అన్నట్లు, మెండుగా ఉన్నది / పుట్టింది .

తత్-ఉద్విగ్నవత్, భానుః, అస్తమ్, ఏతి = దానివలన చిరాకుపడ్డ వాడి లాగా, సూర్యుడు, అస్తగిరికి పోతున్నాడు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ.*

కృష్ణః మహారాజ! సాయంతన మభవత్. అనుమన్యంతాం సర్వే.

మహా-రాజ!, సాయంతనమ్, అభవత్. సర్వే, అనుమన్యంతామ్ = మహారాజా! సాయంకాలమైంది. అందరూ వెళ్ళడానికి అనుమతించాలి.

ధర్మరాజః భవతు.

భవతు= సరే .

(సర్వే నిష్క్రాంతాః )

(యవనికా పతతి)

( సర్వే, నిష్క్రాంతాః = అందరూ వెళ్ళిపోతారు.)

( యవనికా, పతతి = తెర వాలుతుంది .)

మార్కణ్డేయప్రసాదస్య పాణ్డవద్యోగ నాటకే

అఙ్కో౽యం పంచమః కృష్ణ ప్రత్యాగమన సంజ్ఞితః .

ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవోద్యోగస్య సంస్కృతానువాదే పంచమాఙ్కః.

మార్కణ్డేయప్రసాదస్య, పాణ్డవోద్యోగనాటకే = మార్కండేయప్రసాద్ వ్రాసిన పాండవోద్యోగనాటకంలో,

అయమ్, కృష్ణప్రత్యాగమన-సంజ్ఞితః, పంచమః, అంకః = ఇది, కృష్ణప్రత్యాగమనం అనేపేరున్న ఐదవ అంకం.

(ఇతి, తిరుపతివేంకటకవ్యోః, పాణ్డవోద్యోగస్య, సంస్కృతానువాదే, పంచమాంకః = ఇది శ్రీ తిరుపతివేంకటకవుల పాండవోద్యోగానికి చేసిన సంస్కృతానువాదంలో ఐదవ అంకం. )

-*-

# పాణ్డవోద్యోగే

## అథ

## షష్ఠాఙ్కః

( పాండవోద్యోగనాటకే, అథ, షష్ఠ-అంకః = పాండవోద్యోగనాటకంలో , ఇక, ఆరవ అంకం.)

(తతః ప్రవిశతః కృష్ణార్జునౌ రథస్థౌ)

(తతః, రథస్థౌ, కృష్ణ-అర్జునౌ, ప్రవిశతః = తర్వాత రథమెక్కి ఉన్న కృష్ణార్జునులు ప్రవేశిస్తారు.)

కృష్ణః (సర్వతో నిర్దిశన్) పరంతప!

భీష్మం పశ్య , ద్రోణశారద్వతౌ చ,

ద్రౌణిం , రాజ్ఞా భాషమాణం చ కర్ణం,

సంఖ్యాతీతాన్ పశ్య సర్వాన్ నృ యోధాన్,

యోద్ధుం ప్రాప్తాన్ ధార్తరాష్ట్రప్రియాయ. 321

(సర్వతః, నిర్దిశన్ = అంతటా చూపిస్తూ)

పరంతప! = శత్రువులను మాడ్చివేసే వాడా!

*(ఇట్లాంటి సంబోధనలు కావ్యాలలో, మరీ ముఖ్యంగా నాటకాలలో, సహజం. వాటి అర్థాలైతే సందర్భోచితంగా ఉంటాయి గానీ, నిజం చెప్పాలంటే, ఉన్నవి ఉన్నట్లు వాడితే తప్ప, తెలుగులో వాటి ప్రయోగమూ, అనువాదమూ, రెండూ కొంత ఎబ్బెట్టుగానే ఉంటాయి.)*

భీష్మమ్, ద్రోణ-శారద్వతౌ, చ, ద్రౌణిం = భీష్ముడిని, ద్రోణుడిని, కృపుడిని, అశ్వత్థామను,

రాజ్ఞా,భాషమాణం, కర్ణమ్,చ,పశ్య= రాజుతో మాట్లాడుతూ ఉన్న కర్ణుడిని, చూడు.

ధార్తరాష్ట్ర-ప్రియాయ, యోద్ధుమ్, ప్రాప్తాన్ = దుర్యోధనుడి ఇష్టం కోసం పోరటానికి వచ్చిన

సంఖ్యా-అతీతాన్, సర్వాన్, చ, యోధాన్, పశ్య = లెక్కకు మిక్కిలి ఐన వీరులను అందరను చూడు.

*ఛందస్సు: శాలిని. లక్షణం: మ త త గ గ . 4 తరువాత యతి.*

**అర్జునః** (సమంతాత్ పరీక్ష్య, నిరుత్సాహమ్) వార్ష్ణేయ! పశ్యామి.

సర్వాన్ పశ్యామి. యద్యపి, కే నామ సంత్యత్ర!

(సమంతాత్, పరీక్ష్య, నిః-ఉత్సాహమ్ =చుట్టూ చూసి, నిరుత్సాహంగా )

వార్ష్ణేయ!పశ్యామి,సర్వాన్,చ, పశ్యామి=కృష్ణా! చూస్తున్నా. అందరను చూస్తున్నా.

యది, అపి, అత్ర, కే, నామ, సంతి ? = ఐనా కాని, ఇక్కడ ఎవరూ ఉన్నది!

కేచిత్సఖాయో, గురవశ్చ కేచిత్,
పుత్రాశ్చ కేచిత్, సహజాశ్చ కేచిత్,
రాజ్యా దియద్బంధువధైకలభ్యా-
ద్భిక్షాటనం కింన వరం మహాత్మన్! 322

కే, చిత్, సఖాయః, కే,చిత్, గురవః,చ= కొందరు మిత్రులు, కొందరు గురువులును.

కే, చిత్, పుత్రాః, చ, కే, చిత్, సహజాః, చ = కొందరు కొడుకులును, కొందరు అన్నదమ్ములును.

మహా-ఆత్మన్!, ఇయత్-బంధు-వధ-ఏక-లభ్యాత్, రాజ్యాత్ = మహాత్మా! ఇందరు చుట్టాలను చంపితే మాత్రమే దొరకే రాజ్యంకంటె,

భిక్షాటనమ్, వరమ్, కిం, న! = బిచ్చమెత్తుకోవటం మేలు గాదా!

*ఛందస్సు: ఇంద్రవజ్ర. లక్షణం : త త జ గ గ.*

విధ్యామి శత్రుమివ కింను పితామహం మే?
ద్రోణం కృపం పితృసమౌ చ కథం నిహన్మి?

మిత్రే కథం గురుసుతే విశిఖాన్ ప్రయోక్ష్యే?
శల్యం ను హన్మి మమ మాతులమేవ పూజ్యమ్! 323
కథం పితృజ్యేష్ఠసుతాన్ నిహన్మి,
మద్వంశవృద్ధా నపి బాహ్లికాదీన్?
వృద్ధా న్చ్స యూన శ్చ నృపాన్ సఖీ న్మే,
హింస్యాం ను రాజ్యాయ దయాం విహాయ! 324

(శత్రుమ్, ఇవ, మే, పితామహమ్, విధ్యామి, కిం ను ! = శత్రువును కొట్టినట్లు, నా తాత భీష్ముడిని కొట్టేదా!

పితృ-సమౌ, ద్రోణమ్, కృపమ్,చ, కథమ్, నిహన్మి? = నా తండ్రి లాంటి వాళ్ళను , ద్రోణుడిని, కృపుడిని, ఎలా చంపేది ?

మిత్రే, గురు-సుతే, విశిఖాన్, కథం, ప్రయోక్ష్యే ? = మిత్రుడు అశ్వత్థామ మీద బాణాలను ఎలా వేసేది?

పూజ్యమ్, మమ, మాతులమ్, శల్యమ్, ఏవ, హన్మి, ను! = మన్ననకు తగిన వాడు, నా మేన మామ, ఐన శల్యుడినే చంపేదా!

*ఛందస్సు: వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ.*

రాజ్యాయ, దయామ్, విహాయ = రాజ్యంకోసమని, దయమాలి,

పితృ-జ్యేష్ఠ-సుతాన్, కథం, నిహన్మి? = పెదనాన్న కొడుకులను ఎట్లా చంపేది?

మమ, వంశ-వృద్ధాన్, బాహ్లిక-ఆదీన్, అపి, కథం, నిహన్మి = నా ఇంటి పెద్దలైన బాహ్లికుడు మున్నగువాళ్ళను సైతం ఎలా చంపేది?

వృద్ధాన్, చ, యూనః, చ, మే, సఖీన్, నృపాన్, హింస్యామ్, ను? = పెద్దలు, చిన్నలు, నాకు మిత్రులు, ఐన రాజులను చంపేదా!

ఛందస్సు : ఉపజాతి. 1 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 2, 3, 4, పాదాలు –

**ఇంద్రవజ్ర – త త జ గ గ )**

వయం సర్వబంధు నాశనం కర్తు ముద్యతా ఇతి స్మరణాదేవ
మమ శరీరం వేపతే, హస్తాత్ గాణ్డీవః స్రంసతే. యోద్ధు మీష
దపి నోత్సహతే మనః.

